ADUA10373115



శ్రీరస్తు.

# శ్రీమదాంధ్ర భారతము

విరాటోద్యోగపర్వములు.



NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R.I.
Acc. No.
10264

చెన్నపురి

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము.

1939.

All Rights Reserved.

Vavilla Press, Madras.

294.5923
8RI

# విషయసూచిక

## విరాటపర్వము, ప్రథమాశ్వాసము


| విషయము. | | పుట. |
|---|---|---|
| కృతినిర్మాణప్రస్తావన | ... | 1 |
| షష్ట్యంతములు | ... | 4 |
| కథాప్రారంభము | ... | 5 |
| ధౌమ్యుఁడు పాండవుల నూరార్చుట | ... | 6 |
| పాంచాలీపాండవులు దమమెలంగవలయుపనుల నిశ్చయించుకొనుట | ... | 7 |
| ధౌమ్యుఁడు పాండవులకు సేవాధర్మంబు లెఱిఁగించుట | ... | 12 |
| పాండవులు పాంచాలితోడ విరాటునగరంబునకు బయలుదేఱుట | ... | 15 |
| పాండవులు దమయాయుధంబుల శమీవృక్షమునఁ బెట్టుట | ... | 17 |
| ధర్మరాజు సన్న్యాసివేషమున విరటుఁ గొల్వ వచ్చుట | ... | 19 |
| భీముఁడు వంటలవాఁడై విరటుఁ గొల్వ వచ్చుట | ... | 21 |
| అర్జునుఁడు పేడిరూపమున విరటుఁ గొల్వ వచ్చుట | ... | 23 |
| నకులుఁ డశ్వపాలకుఁ డై విరటుఁ గొల్వ వచ్చుట | ... | 25 |
| సహదేవుఁడు గోపవేషంబున విరటుఁ గొల్వ వచ్చుట | ... | 27 |
| ద్రౌపది సైరంధ్రీవేషమున సుదేష్ణఁ గొలువ వచ్చుట | ... | 28 |


## విరాటపర్వము, ద్వితీయాశ్వాసము


| | | |
|---|---|---|
| భీముఁడు మల్లునితో యుద్ధము సేయుట | ... | 34 |
| కీచకుఁడు సుదేష్ణవలన ద్రౌపది తెఱఁగుం గెఱుంగఁ గోరుట | ... | 37 |
| ద్రౌపది గీచకునితోఁ బరుషవాక్యంబులు వలుకుట | ... | 39 |
| కీచకుఁడు ద్రౌపదియందలిమోహంబునఁ బరితపించుట | ... | 42 |
| ద్రౌపది కీచకునింటికిఁ గల్లు చేరం బోవుట | ... | 44 |
| కీచకుఁడు ద్రౌపదిం బట్టుకొనుటకు వెంటఁ దగులుట | ... | 46 |
| ద్రౌపది తనభంగపాటు విరాటునితోఁ జెప్పుట | ... | 48 |
| ద్రౌపది భీమసేనుతోఁ దనభంగపాటు సెప్పి పరితపించుట | ... | 51 |
| ద్రౌపది భీమునితో ధర్మరాజుమహిమ సెప్పుట | ... | 53 |
| ప్రభాతకాలవర్ణనము | ... | 59 |
| ద్రౌపది భీమునితోఁ గీచకుఁడు నర్తనశాలకు రాఁబోవుటం జెప్పుట | ... | 63 |
| కీచకుఁడు ద్రౌపదియందలిమోహంబునఁ బరితాపంబు నొందుట | ... | 65 |
| కీచకుఁ డుద్యానవనంబున విహరించుట | ... | 66 |
| సూర్యాస్తమయవర్ణనము | ... | 68 |
| భీమసేనుఁడు గీచకుని సంహరించుట | ... | 70 |


## విరాటపర్వము, తృతీయాశ్వాసము


| | | |
|---|---|---|
| ఉపకీచకులు ద్రౌపదిం దమయన్నశవంబుతోఁ గట్టి దహింపం గొనిపోవుట | ... | 73 |
| భీముఁ డుపకీచకులం జంపి ద్రౌపదిని విడిపించుట | ... | 75 |
| ద్రౌపది యర్జునునితో సల్లాపంబు సేయుట | ... | 77 |
| దుర్యోధనుని వేగులవారు పాండవుల వెదకి కానక వచ్చుట | ... | 80 |

| విషయము. | | పుట. |
|---|---|---|
| భీష్ముఁడు దుర్యోధనునితో ధర్మరాజు సుగుణంబులఁ జెప్పుట | ... | 82 |
| సుశర్మ దక్షిణగోగ్రహణంబు సేయుట | ... | 85 |
| విరటుఁడు సుశర్మమీఁద యుద్ధము సేయఁ బోవుట | ... | 86 |
| విరాటసుశర్మసైన్యంబులు సంకులంబుగాఁ బోరుట | ... | 89 |
| విరాటుఁడు సుశర్మమీఁదఁ దనరథంబు తోలించి పోరుట | ... | 92 |
| పాండవులు సుశర్మ నోడించి విరాటుని విడిపించుట | ... | 93 |
| ధర్మరాజు సుశర్మను సపరివారంబుగా విడిపించుట | ... | 95 |

## విరాటపర్వము, చతుర్థాశ్వాసము

| | | |
|---|---|---|
| ఉత్తరగోగ్రహణము | ... | 97 |
| భూమింజయుండు గోవుల విడిపింప గౌరవులతోఁ బోరుటకుఁ బో నెన్నుట | ... | 98 |
| ఉత్తరుఁడు బృహన్నలను దనకు సారథిఁగాఁ జేసికొనుట | ... | 100 |
| ఉత్తరుఁడు గురుసైన్యంబు గనుంగొని భయభ్రాంతుం డగుట | ... | 102 |
| అర్జునుఁ డుత్తరునిఁ దనకు సారథిఁగాఁ జేసికొనుట | ... | 105 |
| అర్జునుఁడు శమీవృక్షనిక్షిప్తం బైనగాండీవంబు గొనుట | ... | 107 |
| అర్జునుఁ డుత్తరునకుఁ దన్నెఱిఁగించుట | ... | 108 |
| ఉత్తరుఁడు బృహన్నల నర్జునుఁగా నెఱుంగుట | ... | 111 |
| అర్జునుఁ డుత్తరసారథికం బైనరథం బెక్కి దేవదత్తంబు పూరించుట | ... | 113 |
| దుర్యోధనుఁడు ద్రోణాచార్యుల నధిక్షేపించుట | ... | 115 |
| కర్ణుఁడు కృపాచార్యు నధిక్షేపించి పలుకుట | ... | 118 |
| భీష్ముఁ డర్జునునజ్ఞాతవాసవత్సరవ్యాప్తి నిష్కర్షించుట | ... | 119 |
| ద్రోణాచార్యుఁ డర్జునుం జూచి ప్రశంసించుట | ... | 121 |
| యుద్ధారంభము | ... | 123 |

## విరాటపర్వము, పంచమాశ్వాసము

| | | |
|---|---|---|
| అర్జునుఁ డుత్తరునకు గౌరవవీరుల వేఱువేఱ నిరూపించి చెప్పుట | ... | 125 |
| అర్జునుఁడు గౌరవసైన్యంబుల నుఱుమాడుట | ... | 128 |
| అర్జునుఁడు చిత్రాంగదప్రభృతికురుకుమారుల నిర్జించుట | ... | 132 |
| కర్ణార్జునుల ద్వంద్వయుద్ధము | ... | 134 |
| అర్జునుఁడు ద్రోణాచార్యులతోఁ యుద్ధంబు సేయుట | ... | 136 |
| అర్జునుఁ డశ్వత్థామతోఁ యుద్ధము సేయుట | ... | 138 |
| అర్జునుఁడు కృపాచార్యునితోఁ యుద్ధము సేయుట | ... | 138 |
| అర్జునుఁడు భీష్మునితోఁ యుద్ధంబు సేయుట | ... | 140 |
| అర్జునుఁడు దుర్యోధనునితోఁ యుద్ధంబు సేయుట | ... | 142 |
| అర్జునుఁడు దుర్యోధను నుపాలంభించుట | ... | 144 |
| దుర్యోధనుఁడు పరాజితుం డై మరలి తనపురంబునకుఁ బోవుట | ... | 146 |
| విరాటుఁ డుత్తరుఁడు గురుసైన్యంబు గెలువఁ బోవుట విని చింతించుట | ... | 147 |
| విరాటుండు గంకుని సారెగొని వ్రేయుట | ... | 150 |
| విరాటుఁ డుత్తరుని సమరప్రకారం బడుగుట | ... | 152 |
| అర్జునుఁ డుత్తరకు బొమ్మపొత్తికలుగాఁ గురువీరులశిరోంబరంబు లిచ్చుట | ... | 155 |

| విషయము. | | పుట. |
|---|---|---|
| అర్జునుఁడు విరాటునకుఁ దన మ్మెఱింగించుట | ... | 156 |
| విరాటునకు భీముఁ డర్జును నెఱింగించుట | ... | 157 |
| విరాటునిమంత్రు లుత్తరను బాండవులయొద్దకుఁ దోడ్తెచ్చుట | ... | 159 |
| శ్రీకృష్ణుఁడు బలదేవాదులతోఁ బాండవులఁ జూడ వచ్చుట | ... | 161 |
| అభిమన్యుని వివాహమహోత్సవము | ... | 163 |
| **ఉద్యోగపర్వము, ప్రథమాశ్వాసము.** | | |
| సాత్యకి దుర్యోధనునకడకు దూతం బంపఁ గూడ దని చెప్పుట | ... | 169 |
| ద్రుపదుఁడు దనపురోహితుని దుర్యోధనునకడకు దూతఁగాఁ బంపుట | ... | 172 |
| అర్జునుఁడు శ్రీకృష్ణునిం దనకు సహాయునిఁగాఁ గోరికొనుట | ... | 174 |
| దుర్యోధనుఁడు శల్యసాహాయ్యంబు గోరుట | ... | 175 |
| శల్యుఁడు పాండవులం జూడ నుపప్లావ్యంబునకు వచ్చుట | ... | 177 |
| ఇంద్రుఁడు వృత్రాసురునితో యుద్ధంబు సేయుట | ... | 179 |
| దేవతలు నహుషుని సురరాజ్యాభిషిక్తునిం జేయుట | ... | 181 |
| ఇంద్రుఁడు నహుషతేజోవిశేషంబు సూచి మఱుఁగువడుట | ... | 183 |
| అగ్నిదేవుఁ డింద్రుని వెదకి బృహస్పతికిం దెలుపుట | ... | 185 |
| అగస్త్యుఁ డింద్రునకు నహుషభ్రష్టతఁ దెలుపుట | ... | 187 |
| ధృతరాష్ట్రుఁడు సంజయునిఁ బాండవులయొద్దకుఁ బంపుట | ... | 192 |
| సంజయుఁ డుపప్లావ్యంబున నున్న పాండవులయొద్దకు వచ్చుట | ... | 193 |
| **ఉద్యోగపర్వము, ద్వితీయాశ్వాసము.** | | |
| సంజయుఁడు ధర్మజునిసంధిపల్కులను ధృతరాష్ట్రునకుఁ దెల్పుట | ... | 206 |
| సనత్సుజాతుఁడు ధృతరాష్ట్రునకు నధ్యాత్మతత్త్వంబుఁ జెప్పుట | ... | 215 |
| ప్రాతఃకాలవర్ణనము | ... | 216 |
| సంజయుండు ధృతరాష్ట్రునితోఁ బాండవులతెఱంగు సెప్పుట | ... | 218 |
| సంజయుఁడు ధృతరాష్ట్రునకుఁ గృష్ణుఁడు సెప్పినమాట తెఱింగించుట | ... | 219 |
| భీష్ముఁడు గర్జనిదుర్జయంబు ధృతరాష్ట్రునితోఁ జెప్పుట | ... | 223 |
| ధృతరాష్ట్రుఁడు భీమసేనాదులపరాక్రమంబు దలంచి దుఃఖించుట | ... | 226 |
| దుర్యోధనుఁడు తండ్రితో స్వపక్షవీరులసామర్థ్యంబు సెప్పుట | ... | 228 |
| సంజయుఁడు దుర్యోధనునకు ధర్మరాజునిశ్చయం బెఱింగించుట | ... | 230 |
| ధృతరాష్ట్రుఁడు దుర్యోధనునితో సంధి సేయు మని సెప్పుట | ... | 232 |
| దుర్యోధనుఁడు దండ్రితోఁ దనబలపరాక్రమంబు సెప్పుట | ... | 234 |
| కర్ణుఁడు భీష్మునిపై రోషముచేత నస్త్రసన్న్యాసంబు సేయుట | ... | 237 |
| కృష్ణద్వైపాయనుఁడు ధృతరాష్ట్రునియొద్దకు వచ్చుట | ... | 238 |
| **ఉద్యోగపర్వము, తృతీయాశ్వాసము.** | | |
| శ్రీకృష్ణునిరాయబారము | ... | 243 |
| కృష్ణుఁడు ధర్మరాజుతోఁ గౌరవులదుర్జయంబు సెప్పుట | ... | 246 |
| శ్రీకృష్ణుఁడు భీమసేనునిఁ గౌరవులతోడియుద్ధమునకుఁ బురికొల్పుట | ... | 248 |
| అర్జునుఁడు శ్రీకృష్ణునితోఁ దనయభిప్రాయంబు సెప్పుట | ... | 250 |
| ద్రౌపది కృష్ణునితోఁ దనమున్నుపడినభంగపాట్లు సెప్పుట | ... | 253 |

| విషయము. | | పుట. |
|---|---|---|
| శ్రీకృష్ణుఁడు ద్రౌపది నూరార్చుట | ... | 255 |
| శ్రీకృష్ణుఁడు నారదాదిమహామునులం గని సంభాషించుట | ... | 258 |
| ధృతరాష్ట్రుఁడు విదురుతో శ్రీకృష్ణునిరాక నెప్పి సంతోషించుట | ... | 259 |
| శ్రీకృష్ణుఁడు ధృతరాష్ట్రునిమందిరంబునకుఁ బోవుట | ... | 261 |
| శ్రీకృష్ణుఁడు గుంతీదేవి నూఱడించుట | ... | 265 |
| శ్రీకృష్ణుఁడు దుర్యోధనునితో సంభాషించుట | ... | 266 |
| శ్రీకృష్ణుఁడు విదురుతో సంభాషించుట | ... | 268 |
| శ్రీకృష్ణుఁడు ధృతరాష్ట్రునితో సంభాషించుట | ... | 270 |
| శ్రీకృష్ణుఁడు పాండవులు నెప్పినమాటలు ధృతరాష్ట్రునితోఁ జెప్పుట | ... | 272 |
| కణ్వుండు దుర్యోధనునితో గరుత్మంతునివృత్తాంతంబు నెప్పుట | ... | 274 |
| దుర్యోధనుఁడు నారదాదిమునులమాటలు వినక నిరాకరించుట | ... | 277 |
| భీష్మద్రోణులు దుర్యోధనునకు హితంబు నెప్పుట | ... | 279 |
| శ్రీకృష్ణుఁడు దుర్యోధనునితో మున్నతండు సేసినదుర్ణయంబు నెక్కుట | ... | 281 |
| దుర్యోధనాదులు శ్రీకృష్ణునిం బట్టికొని చెఱ బెట్టఁ దలంచుట | ... | 283 |
| **ఉద్యోగపర్వము, చతుర్థాశ్వాసము** | | |
| కృష్ణుండు గుంతియింటికిం జని యాయనతో మాటలాడుట | ... | 287 |
| శ్రీకృష్ణుఁడు కర్ణునిఁ దనరథం బెక్కించుకొని కొన్నిరహస్యోక్తులు వలుకుట | ... | 289 |
| కర్ణుఁడు శ్రీకృష్ణునకుఁ దగినయుత్తరంబు లిచ్చుట | ... | 290 |
| కుంతీదేవి కర్ణునకు నతండు దనపుత్రుం డగుట దెలుపుట | ... | 293 |
| శ్రీకృష్ణుఁడు ధర్మరాజునకుఁ గౌరవసభం బుట్టినవిశేషంబులు దెలుపుట | ... | 294 |
| ధృష్టద్యుమ్నాదులకు సేనానాయకత్వంబు నిర్ణయించుట | ... | 297 |
| పాండవులు కౌరవులతోడియుద్ధంబునకు వెడలుట | ... | 299 |
| దుర్యోధనుఁడు ద్రోణప్రభృతుల సేనాపతులం జేయుట | ... | 301 |
| బలరాముఁడు పాండవుల వీడ్కొని తీర్థయాత్ర వోవుట | ... | 303 |
| రుక్మివృత్తాంతము | ... | 304 |
| సంజయుండు ధృతరాష్ట్రుని కులూకుఁడు పాండవుల నాడినమాటలు నెప్పుట | ... | 305 |
| భీష్ముఁడు కౌరవసేనలో నతిరథమహారథాదుల నిరూపణంబు సేయుట | ... | 308 |
| భీష్ముఁడు కర్ణుని నర్ధరథుం డని నెప్పుట | ... | 310 |
| భీష్ముఁడు పాండవవీరులం దతిరథమహారథాదుల నిరూపించి చెప్పుట | ... | 312 |
| భీష్ముఁడు దుర్యోధనున కంబోపాఖ్యానంబు నెప్పుట | ... | 313 |
| పరశురాముఁ డంబం దోడుకొని భీష్మునియొద్దకు వచ్చుట | ... | 316 |
| భీష్ముఁడు పరశురాముతో యుద్ధంబు సేయుట | ... | 318 |
| భీష్మునకు వసువులు స్వప్నసాక్షాత్కారంబున మోహనాస్త్రం బిచ్చుట | ... | 320 |
| నారదుఁడు భీష్మున కంబవృత్తాంతంబంతయుఁ జెప్పుట | ... | 322 |
| శిఖండి యక్షునివలనఁ బురుషత్వంబు నొందినవృత్తాంతము | ... | 324 |
| స్థూలకర్ణునకుఁ గుబేరునివలన స్త్రీత్వము గలుగుట | ... | 326 |

శ్రీ

గణేశశారదాగురుభ్యోనమః

# శ్రీమదాంధ్రమహాభారతము

## విరాటపర్వము, ప్రథమాశ్వాసము

యన గౌరి నాఁ బరఁగు[1] చెల్వకుఁ జిత్తము పల్లవింప భ
ద్రాయితమూర్తి యై హరిహరం బగురూపము దాల్చి విష్ణురూ
పాయ నమ శ్శివాయ యని పల్కెడుభక్తజనంబువైదిక
ధ్యాయిత కిచ్చ మెచ్చుపరతత్త్వముఁ గొల్చెద నిష్టసిద్ధికిన్. 1

### కృతినిర్మాణప్రస్తావన

వ. అని సకలబ్రహ్మప్రార్థనంబు సేసి తత్ప్రసా[2]దాసాదితకవిత్వతత్త్వనిరతిశయాను
భావానందభరితాంతఃకరణుండ నగు చుండి యొక్కనాఁ డిట్లని వితర్కించితి.

శా. విద్వత్సంస్తవనీయభవ్యకవితావేశుండు విజ్ఞానసం
పద్విఖ్యాతుఁడు [3] సంయమిప్రకరసంభావ్యానుభావుండు కృ
ష్ణద్వైపాయనుఁ డర్థి లోకహితనిష్ఠం బూని కావించె ధ
ర్మాద్వైతస్థితి భారతాఖ్య మగులేఖ్యం బైనయామ్నాయమున్. 3

క. వేదములకు [4]నఖిలస్మృతి, వాదములకు బహుపురాణవర్గంబులకున్
వా దైనచోటులను దా, మూదల ధర్మార్థకామమోక్షస్థితికిన్. 4

వ. అదియును. 5

ఉ. ఆదరణీయసారవివిధార్థగతిస్ఫురణంబు గల్గి య
ష్టాదశపర్వనిర్వహణసంభృత మై పెను [5]పొంది యుండ నం
దాదిఁ దొడంగి మూఁడుకృతు లాంధ్రకవిత్వవిశారదుండు వి
ద్యాదయితుం డొనర్చె మహితాత్ముఁడు నన్నయభట్టు దక్షతన్. 6

మ. హృదయాహ్లాది చతుర్థ మూర్జితకథోపేతంబు నానారసా
భ్యుదయోల్లాసి విరాటపర్వ మటు యుద్యోగాదులుం గూడఁగాఁ

---

1 చెల్వలఁ...(మూర్తినా). 2 దోడిత...(నురూపానంద). 3 సంయమిప్రవర...మగునా
మ్నాయంబు లేఖ్యంబుగాఁ. 4 నిఖిల...వాదంబులకుం బురాణ. 5 పొందు చుండు (పొంది
యుండు.)

బదియేనింటిఁ దెనుంగుబాస జనసంప్రార్థ్యంబు లై పెంపునం
దుది [1]ముట్టఁ రచియించు టొప్పు బుధసంతోషంబు నిండారఁగన్. 7

క. అని రచనాకౌతుకమున, మన మలరఁగ నీప్రబంధమండలి కధినా
థునిఁగా నేపురుషునిఁ బే,ర్కొ-నువాఁడనో యనుతలంపు [2]గూరినమదితోన్.

వ. ఇంచుక నిద్రించుసమయంబున. 9

సీ. మజ్జనకుండు సమ్మాన్యగౌతమగోత్రమహితుండు భాస్కరమంత్రితనయుఁ
డన్నమాంబాపతి యనఘులు కేతన మల్లన సిద్ధనామాత్యవరుల
కూరిమితమ్ముండు గుంటూరివిభుఁడు కొమ్మనదండనాథుండు [3]మధురకీర్తి
విస్తరస్ఫారుఁ డాపస్తంబసూత్రప్రవరశీలుఁడు సాంగవేదవేది

తే. యర్థిఁ గల వచ్చి వాత్సల్య మతిశయిల్ల, నస్మదీయప్రణామంబు లాదరించి
తుష్టి దీవించి కరుణార్ద్రదృష్టిఁ జూచి, యెలమి నిట్లని యానతి యిచ్చె నాకు.

వ. "కిమస్థి మాలాం కిము కౌస్తుభం వా పరిష్క్రియాయాం బహుమన్యసే
త్వమ్, కిం కాలకూటగ కిము వా యశోదా స్తన్యం తవ స్వాదువద ప్రభో మే."
యని నీవు దొల్లి రచియించిన పద్యంబు [4]గాఢాదరంబున నవధరించి భక్తవత్స
లుం డగుహరిహరనాథుండు నీదెస దయాళుం డై యునికిం జేసి నిన్ను గృతా
ర్థునిఁ జేయం గార్యార్థి యయి నాకలోకనివాసియయిననాకుఁ దనదివ్యచిత్తంబు
నం గలయక్కారుణ్యంబు తెఱం గెఱుంగునట్టిశక్తిఁ బ్రసాదించి నన్ను నాక
ర్షించి కొలిపించికొని వీఁడె విజయుఁ చేయుచున్నవాఁ డనుచుం జూపుటయు
సవిశేషసంభ్రమసంభరితహృదయుండ నయి యవ్వలనుఁ గలయం గనుంగొను
నప్పుడు. 11

సీ. కరుణారసము వొంగి తొరఁగెడుచాడ్పున శశిరేఖ నమృతంబు జాలువాఱ
హరినీలపాత్రిక సురభిచం [5]దనమునగతి నాభి ధవళపంకజము మెఱయ
గుఱి యైనచెలువున నెఱసినలోకరక్షణ మనంగ గళంబుచాయ దోఁపఁ
బ్రథమాద్రిఁ దోఁతెంచుభానుబింబము నా సురమ్మునఁ గౌస్తుభరత్న మొప్ప

తే. సురనదియును గాళిందియు బెరసినట్టి, కాంతిపూరంబు శోభిల్లు శాంతమూర్తి
నామనంబు నానందమగ్నముఁగఁ జేయ, నెలమి సన్నిధి నేసె సర్వేశ్వరుండు.

వ. ఏనును భక్తిమయం [6]బగుసాష్టాంగదండప్రణామం బాచరించి కొండొక
దొలంగి వినయావనతుండ నై లలాటోపరిభాగంబున నంజలిపుటంబు ఘటించి
నయనంబులు నవయవంబులును బ్రమదబాష్పసలిలవిలులితంబులును బులక

---

1 ముట్టుగ రచించు...(జనసంతోషంబు నిండారులుఁ) 2 గొనకొను. • 3 మహితకీర్తి, విస్తారసారుఁ ; విస్తృతిస్ఫారుఁ...నాదరించి... దీపించు కర. 4 గూఢార్థంబు. 5 దన మున్నగతి ...మెఱిసి...క్షీణ మన గరళంబుచాయ (గరళంపుఁజాయ)...మాద్రి నుదయించు...బమునాఁగ నురమునఁ గౌస్తుభ మొల్లసిల్ల...శోభిల్ల శాంత. 6 బుగా...ప్రమోద...విలసితంబులుం.

పటలపరికలితంబులునుం గా నంతంత నిలిచిన నద్దేవుండు. 13

క. అనుకంపాతిశయంబునఁ, దనదక్షిణనేత్రమును సుధారోచియ కా
నను [1]వింత లేక చూచి వ,దనమున దరహాసరసము దళు కొ త్తంగన్. 14

ఉ. వైదిక [2]మార్గనిష్ఠ మగువర్తసముం దగ నిర్వహించుచుఁ
భేదము [3]లేనిభ క్తి మతినిర్మలవృత్తిఁగఁ జేయు చుండుము
త్పాదనిరంతరస్మరణతత్పరభావముకల్మి నాత్మ స
మ్మోదముఁ బొందఁ గావ్యరసముం గొనియాడుచు నుండు దెప్పుడున్. 15

వ. అందును 16

క. పారాశర్యనికృతి యయి, భారత మనుపేరఁ బరఁగుపంచమవేదం
బారాధ్యము జనులకుఁ ద,ద్దారవ మూహించి నీ వఖండిత[4]భ క్తిన్. 17

తే. తెనుఁగు[5]బాస వినిర్మింపఁ దివురు టరయ, భవ్యపురుషార్థతరుపక్వఫలముగాదె
దీని కెడ నియ్యకొని వేడ్క నూని కృతిప,తిత్వ మర్థించి వచ్చితిఁ దిక్కశర్మ. 18

వ. అనిన నద్దివ్యవచనామృతంబు నాయుల్లంబున వెల్లిగొనినఁ బునఁగపునఁగప్రణా
మంబు లాచరించి యప్రమేయప్రభావభావనాతీతుం డయ్యును నప్పరమేశ్వరుం
డాశ్రితులకు నత్యంతసులభుం డని బుధులవలన విని యునికిం జేసి ననుబోఁటి
బాలస్వభావునకు నిట్టిమహనీయమహిమ దొరకొనుటయుం గలుగున కాక
యని తలంచుచు నవ్విభునకు విన్నపంబు సేయువాఁడ నయి కొమ్మనామాత్య
నానను బాలోకించి తదనుమతి వడసి యి ట్లంటి. 19

క. భూరిభవతాకారుణ్య, క్షీరాంబుధి [7]నాదుతుచ్ఛచిత్తంబున వి
స్తారమహితము గ నునిచితి, వారయ నచ్చెరువు గాదె యఖిలాండపతీ. 20

ఉ. ఇంతకు నేర్చునీకు నొకయింతటిలోన మదీయవాణి న
త్యంతవిభూతిఁ బెం పెసఁగునట్టినిసుం గొనియాడఁ జేత దా
[8]నెంతటిపెద్ద నీకరుణ నిట్లు పదస్థుఁడ నైతి నింక జ
న్మాంతరదుఃఖముల్ దొలఁగునట్లుగఁ జేసి సుఖాత్మఁ జేయవే. 21

వ. అని యుపలాలితుం డగుడింభకుండు దనకొలంది యెఱుంగక మహాపదార్థంబు
వేడువిధంబున బ్రహ్మానందస్థితిం గోరి సర్వాంగాలింగితమహీతలం బగునమ
స్కారంబు సేసిన నజ్జగన్నాథుండు. 22

తే. జననమరణాదు లైనసంసార[9]దురిత,ములకు నగపడ కుండంగఁ దొలఁగు తెరువు

---

1. చింత. 2 ధర్మమార్గ...గని, నిర్వ. 3 లేక భక్తిమతి (భక్తి నతి)...చుందు ను, వ్వా (చుండి ము, వ్వా).....బొంది కావ్య. 4 బుద్ధిన్. 5 బాసను నిర్మింపఁ దివురుటయుఁను...కే నియ్య (కెద నియ్య). 6 బున నాయుల్లంబు పల్లవితంబుగాఁ...బునఃప్రణామంబు చేసి...(భావ భావాతీతుం). 7 లోన నాదు...(మహిమముగ). 8 నెంతయుఁ బెద్ద...దలఁగునట్లుగఁ... కృతార్థుఁ. 9 దుఃఖ...కుండు నిమ్మునకుఁ దెరువు (కుండ నిమ్మునను దెరువు).

గనువెలుంగు నీ కిచ్చితి [1]ననిన లేచి, నిలిచి సంతోష మెస నిండ నెలవుకొనఁగ.
వ. [2]మేలుకాంచి. 24
క. ఎలమియు నచ్చెరువును [3]సరి, నెలసి పొదలుమానసమున నెంతయుఁ బ్రొ ద్దేఁ
గలలోనఁ గన్నచందము, దలఁచుచు నుండితిని భ క్తితాత్పర్యమునన్. 25
వ. తదనంతరంబ. 26
ఉ. ఇట్టిపదంబు గాంచి పరమేశ్వరునిం గృతినాథుఁ జేసి యే
పట్టునఁ బూజ్యమూ ర్తి [4]యగు భారతసంహితఁ జెప్పుఁ గంటి నా
పుట్టుఁ గృతార్థతం బొరసెఁ బుణ్యచరిత్రుఁడ నైతి నవ్విభుం
గట్టెదఁ బట్ట మప్రతిముకారుణికత్వమహావిభూతికిన్. 27
ఉ. కూర్చుట నూత్నరత్నమునకుం గనకంబునకుం [5]దగుఁ జనా
భ్యర్చిత మైనభారత మపారకృపాపరతంత్రవృత్తిమైఁ
బేర్చినదేవదేవునకుఁ బ్రీతిగ నిచ్చుట సర్వసిద్ధి నా
నేర్చినభంగిఁ జెప్పి వరణీయుఁడ నయ్యెద భ క్తకోటికిన్. 28
వ. ఇది యనన్యసామా[6]న్యకరణం బగుపరమధర్మప్రకారంబు. 29
ఉ. కావున భారతామృతము గర్ణపుటంబుల[7]నారఁ గ్రోలి యా
ధ్యావలి మోదముం బొరయునట్లుగ సాత్యవతేయసంస్కృతి
శ్రీవిభవాస్పదం బయినచి త్తముతోడ మహాకవిత్వదీ
క్షావిధి నొంది పద్యముల గద్యముల రచియించెదం గృతుల్. 30
వ. అని పూని యీదృశంబు లగుపుణ్యప్రబంధములు దేవసన్నిధిం బ్రశంసించు
టయు నొక్కయారాధనవిశేషం బగుటంజేసి. 31

## షడ్వ్యంతములు

క. ఓంకారవాచ్యునకు నన,హంకారవిరూఢభావనారాధ్యునకున్
హ్రీంకారమయమనోజ్ఞా,లంకారోల్లాసనిత్యలాలిత్యునకున్ 32
క. త్రిభువనశుకదృఢపంజర, విభవమహితునకు సమస్తవిష్టపనిర్మో
కభుజంగపతి కఖిలజగ, దభిన్నరూపునకు భావనాతీతునకున్. 33
క. శ్రుతిసీమంతమణికి నా,శ్రితవాంఛాపూర్తికరణచింతామణి కా
నతదురితతమోద్యుమణికిఁ, గ్రతు[9]భూషణమణికి లోకరక్షామణికిన్. 34
క. పరమశమ[10]నిరతసంయమి, వరమానసకుముదహాసవర్ధనచంచ

---

1 నన్యగ...సిండు. 2 ఇట్లు మేలుకాంచి. ల మని. నెలసి (సరి, యొలసి)...(పొదవు) పొదల...సభక్తి. 4 నయి భార...నేన యవ్విభుం...ప్రతిముకావ్యకవిత్వమహా. 5 దగుఁ ...(రమణీయుఁడ నయ్యెద). 6 న్యాకారం (స్యకారణం). 7 (నానఁ గ్రోలి యాం,ధా)) గ్రోలి సత్క వీం,ద్రావళి...(సంస్కృత, శ్రీవిభవాశ్రితం). 8 పుణ్యప్రస్తావం. 9 భూషామణికి. 10 (నియత)...కమలహంసనర్తన...విస్ఫురణవిచిత్ర.

చ్చరణనఖచంద్రికావి,స్ఫురణాచిత్రప్రకారశోభ్యనకున్. 35

క. హరిహరనాథునకు మరు,త్సరిదాకల్పితమనోజ్ఞచరణశిరస్సుం
దరమూర్తికి భావనత,త్వరచేతోయుక్తభక్తపరతంత్రునకున్. 36

కథాప్రారంభము

వ. ఏను విన్నపంబు సేయుతెఱంగుగా నంతస్సన్నిధిం గలిగించుకొని యమ్మహా
[1]కావ్యంబునర్థంబు సంగతంబు సేసెద. 37

క. శరణాగతసంశ్రితభయ,హరణా సురనికరశేఖరానర్ఘ్యమణి
స్ఫురణాపరిచయరంజిత,చరణా వనమాలికాభుజంగాభరణా. 38

క. అజగవశార్ఙ్గాలంకృత, భుజగర్వనిరస్తదైత్య[2]భూమస్తుత్యా
త్రిజగద్ధారణనిత్యా, భుజగసమాచరితశయన భూషణకృత్యా. 39

క. జలనిధిహిమవద్భూధర, కలితజనన కేళికౌతుకవ్యక్తావ్య
క్తలలితసౌందర్యస్ఫుర, దలఘుతను[3]స్త్రీసనాథ హరిహరనాథా. 40

వ. దేవా దివ్యచిత్తంబున నవధరింపుము. 41

ఆ. కథ జగత్ప్రసిద్ధ గావునఁ బూర్వప,రార్థయుక్తి సేయునట్టియెడల
యత్న మించుకంత యయినను వలవదు, వలసినట్లు సెప్ప [4]వచ్చియుండు. 42

వ. మహాభారతంబు సమస్తదురితాపహంబును నభిమతశుభావహంబునుం గావున
నొక్కమహాఫలంబు గోరి జనమేజయుండు కృష్ణద్వైపాయనమహాముని కారు
ణ్యంబు వడసి తదీయప్రియశిష్యుండయినవైశంపాయనువలన వినినకథ యగు
టంజేసి తత్ప్రకారంబు నడపెద నది యెట్లనినం బరమపవిత్రులగుపాండుపుత్రుల
చరిత్రంబుపాఖ్యానసహితంబుగా వ్యాఖ్యానంబు సేయుచుండ వారలవనవాస
సమ్యగనుష్ఠానంబు సవిస్తరంబుగా విని జనమేజయుండు వైశంపాయనున
కిట్లనియె. 43

చ. మహితసముజ్జ్వలాకృతులు మానధనుల్ జనమాన్యలంగనా
సహితము గాఁగ నేమిగతి సమ్యగుపాయనిగూఢవృత్తిమై
నహితుల కప్రభేద్యముగ నాపదఁమూఁడగునేఁడు మత్పితా
మహులు చరించి రంతయుఁ గ్రమంబున నా కెఱుఁగంగఁ జెప్పుమా. 44

క. అని యడిగిన వైశంపా,యనుఁ డమ్మనుజేంద్రచంద్ర నధికౌత్సుక్యం
బునకలిమికిఁ దనహృదయం,బున గాఢాదరము భరితముగ ని ట్లనియెన్. 45

వ. పాండవులు వనవాసంబు సముచితంబుగా [6]సలిపి పండ్రెండగునేఁటికడపటఁ
దమకు ధర్మదేవతాసమాగమం బయినం దత్ప్రసాదంబున నజ్ఞాతవాససమ
యంబునకు భంగంబు గా కుండ వరంబు వడసి యంతకు మున్న తమవెనుక

---

1 వాక్యంబు. 2 భువన. 3 శ్రీ. 4 వలసి. 5 నిరూఢ...మగు నా...మూఁడవ యేఁడు.
6 జరపి...యంతకు మున్ను.

నడవులం దిరుగుచు నగ్నిహో త్రంబులఁ దోడన కొని వ ర్తిల్లుభూసురో త్త
ములు దమ్ముం బరివేష్టించి యుండఁ దా రసుష్ఠింపం బూనినపని వారల కెఱిం
గింపం దలంచి కర(కమల)ంబులు మొగిచి సవినయంబుగా ని ట్లనిరి. 46

సీ. తెల్లంబు గాదె మీ కెల్ల సుయోధనుచేసినకుటిలవిచేష్టితంబు
లకటి మాతో మీరు నడవుల నిడుములఁ బొందితి [1]రొకభంగిఁ బోయెఁ గాల
మిది పదుమూఁ డగునేఁడు మీ కజ్ఞాతవాసంబు సలుపంగ వలయు నిందు
ధా ర్తరాష్ట్రులు సూతతనయసౌబలులును జెఱుపన వేతురు చిన్నసన్న

ఆ. యెఱిఁగిరేనిఁ జాల నెగ్గు వాటిల్లు న, ట్లగుట మమ్ము నింక నతిరహస్య
వృ త్తిమై నిర స్తవిఘ్నుల రై చరి,యింపుఁ డని యనుగ్రహింపవలయు. 47

వ. అని చెప్పి రట్టిసమయంబున ధర్మనందనుండు విషణ్ణహృదయుం డై. 48

క. ఒకనాఁ డేమును నాపద,లకు విడుమరఁ గాంచి విప్రులం జుట్టలఁ బె
ట్టుకొని సుఖ[2]ముండఁబడయుదు, మొకొయిప్పా టెందుఁగలదె యొరులెవ్వరికిన్. 49

వ. అని డగ్గుత్తిక వెట్టి దుఃఖపరవశుం డగుటయు నమ్మహీసురవరులుం దమ్ములు
నతని నాశ్వాసించు చుండఁ దత్పార్శ్వంబున నున్న ధౌమ్యుండు దదీయవిషా
దాపనోదంబు సేయం దలంచి యి ట్లనియె. 50

ధౌమ్యుఁడు పాండవుల నూరార్చుట

ఉ. ధర్మనిరూపకత్వమున ధైర్యమునఁ మహనీయ[3]వృత్తి స
త్కర్మవిధిజ్ఞతం జతురతామహిమఁ దృఢబుద్ధి నెవ్వరుఁ
ధర్మజుపాటి గా రనఁగ ధాత్రిఁ బ్రసిద్ధుఁడ వైనయట్టినీ
వేర్మికి నీడె దుర్దశల పెల్లునకుఁ దురపిల్లు టారయన్. 51

వ. అట్లుంగాక. 52

క. దేవతల కైన నొక్కొక, చో వలయున కాదె శత్రుసూదనవిధికా
[4]లావా ప్తికి మును దమస,ద్భావంబు లడంచి యుడుగఁబడి యుండంగన్. 53

సీ. నిషధాద్రియం దనిమిషపతి ప్రచ్ఛన్నసంచరణమున వ ర్తించుటయును
నదితిగర్భంబున నవతార మై వామనాకారమున హరి యడఁగుటయును
జననియూరుప్రదేశంబున నతినిగూఢంబుగా నౌర్వుండు డాఁగుటయును
ధేనుశరీరవిలీనుఁ డై యజ్ఞాతచర్య మార్తాండుండు సలుపుటయును

ఆ. వినమె యిట్లు వడినవీరలు పదపడి, తమకు నగ్గ మైన తఱి జయింప
రెట్లు ప్రబలి రిపుల నీవును నాపద, కోర్చి భంగపాటు దీర్చికొనుము. 54

క. అనవుడు నప్పలుకులు విని, తనచి త్తము కలఁక[6]దేఱి ధర్మతనూజుం

---

1 రిబ్భంగిఁ...జెఱుపను జూతురు(చిన్ని)...ట్లగుటఁ జేసి మమ్ము. 2 మందఁ. 3 బుద్ధి...సాటి గా రనఁగ...పి (ల్లు టొప్పునే) ల్ల నేటికిఁ. 4 లావధికిని...ద్భావము (దలఁచి; లడఁచి) కొని యొదిగి పడి. 5 వీరులు...ప్రబల రిపుల. 6 దేఱి.

డనుజస్తులదెసఁ జూచిన, ననిలసుతుం డిట్టు లనియె నాతనితోడన్. 55

మ. భవదాజ్ఞాదృఢబంధ [1] సంయమితశుంభద్వేగ మై కాక నాఁ
డవలీలఁ మనయర్జునద్వీపము గ్రోధావేశదుర్దాంతద
ర్పవిలాసోద్భటభంగి నే పడరి కౌరవ్యాంబుజశ్రేణిఁ జి
క్కువడం జేయదె యొక్కవ్రేల్మిడిన నీకుఁ వేడ్కఁ సంధిల్లఁగన్. 56

వ. అనిన విని ధర్మనందనుండు దెలి వొందిన మొగంబుతోడ శిరఃకంపంబు సేసె నట్టిసమయంబున నవ్విపు్ర లందఱు నొక్కమొగిన మాతలంపునకు దైవం బనుకూలంబు గావుత మని పాండుపుత్రుల దీవించి పునర్దర్శనం బయ్యెడు మనుచు వీడ్కొని [2]నిజస్థానంబులకుం జనిరి తదనంతరంబ బాహ్యపరివారం బెల్లను సముచితప్రకారంబున వీడుకోలు వడసి తమతమపొందుపట్లకుం బోయిన. 57

ఉ. తమ్ములు ధౌమ్యుఁడుఁ సతియుఁ దా నరదంబులతోడఁ గ్రోశమా
త్ర మ్మొకచోటి కల్లఁ జని ధర్మతనూభవుఁ డందు నాఁటిరే
యిమ్ముల [3]సల్పి వేగుటయు నీప్సితకార్యము సేయఁగా విచా
రమ్మున నున్నచో నమరరాజతనూభవుఁ జూచి యి ట్లనున్. 58

క. మన [4]మొకయేవుర మీాయం, గనయుం దో నరుగుదేరఁ గా నెయ్యెడఁ బో
యిన నెఱుఁగ కుండుదురె యి, ద్దినములు గడపంగ నెట్టి దెఱఁ గయ్యెడినో. 59

వ. అనిన [5]నతం డి ట్లనియె. 60

తే. ధర్మ దేవత నీదుసత్కర్మమునకు, మెచ్చి యెంతయుఁ [6] బ్రీతిమై నిచ్చినట్టి
వరముగలుగంగ మనమేమివర్తనమున, నెచట నున్నను నొరులకు నెఱుఁగనగునె.

వ. కురుజనపదంబుచుట్టుం బొంచాల చేది మత్స్య సాళ్వ విదేహ బాహ్లీక దశార్ణ
శూరసేన కళింగ మగధదేశంబులు సుభిక్షంబులు [7]జనాకీర్ణంబులు నతిస్థిరం
బులు నై నివాసయోగ్యత గలిగి యున్నయవి యని విందుము వానియందు
మీాకుం జూడం బోలినయెడఁ దగినచందంబున నిలుచువారముగాక యనినం
బ్రియం బంది ధర్మనందనుం డి ట్లనియె. 62

క. అగు నది యట్టిద దైవము, దగ నిచ్చినరీయవ్వరంబు దప్పునె మనకుఁ
విగతభయవాసయోగ్యం,బుగ నొక్కెడ సెప్పు మిపుడ పోవఁగ వలయున్. 63

ఆ. నాకుఁ జూడ మత్స్యనరపతి[8]సద్ధర్మ,వర్తి సుజనహితుఁ డవార్యబాహు
బలుఁడు గాన నతనిపాల నందఱుఁ దగ, వైనపనుల నిలుచు టభిమతంబు 64

**పాంచాలీపాండవులు దమమెలంగవలయుపనుల నిశ్చయించుకొనుట**

క. మనలోన నెవ్వఁ డెమ్మెయి, పనివెంటను విరటుసునము వడయుద మది యె

---

1 సంశమిత. 2 నిజనివాసం (నిజాస్థానం). 3 నిల్పి. 4 మేవురమును నీయం. 5 నాఖండల నందనుం డి. 6 బ్రీతితో...నుండిన నొరుల. 7 నానాజనా. 8 యట్టిపరము...సెప్పుఁ డిపుడ. 9 సత్పథ...నడచు టభి.

ల్లను నేర్పరించి యందఱుఁ, దనతనమది నున్న తెఱఁగు [1]తథ్యము చెపుఁడా.
వ అనిన విని సవ్యసాచి సవితర్కంబును సవిషాదంబును సగౌరవంబునుం గా
[2]నతని నుపలక్షించుచు ని ట్లనియె. 66

సీ. మహనీయ[3]మూ ర్తియు మానవైభవమును సౌకుమార్యంబును సరళతయును
మార్దవంబుఁ బ్రభుత్వమహిమయుఁ నపగతకల్మషత్వంబును గౌరవంబు
శాంతియు దాంతియుఁ జాగంబు భోగంబుఁ గారుణ్యమును సత్యసారతయును
ధర్మమయక్రియాతత్పరత్వంబును గీ ర్తిధనార్జనక్రీడనంబుఁ
ఆ. గలిగి జనుల నేలఁ గాని యెన్నండును, నొరులఁ గొల్చి తిరుగ వెరవు లేని
యట్టినీవు విరటు నెట్టిచందంబున, ననుచరించువాఁడ వధిప చెపుమ. 67

క. అనినం దమ్మునినెమ్మన,మునఁ బుట్టినవగపు భావమున నెఱఁగియు గీ
టునఁ బుచ్చుచుఁ బ్రస్తుతకా,ర్యనిరూపణదశ[4]య మెఱియ నతఁ డి ట్లనియెన్.
క. సన్న్యాసివేషమున రా,జన్యునిఁ గని యెపుడుఁ గొలిచి [5]సభ్యత్వమునన్
మాన్యుఁడనై పుణ్యకథా, విన్న్యాస మొనర్తు నతనివేడుకకుఁ దగన్. 69
క. శ్రౌతస్మార్తనిమి త్త,జ్యోతిర్విద్యలు [6]వహించి యోగ్యసమయసం
జాతప్రాగల్భ్యుఁడ నై, చాతుర్యము మెఱసి మానసం బలరింతున్. 70
క. ఆతనితో నొక్కొ-కమరి, కాతూహలవృ త్తికిం దగం [7]దొడఁగి మృదు
ద్యూతంబునఁ గ్రీడింతుం, జేతోముద మొదవ [8]నక్షశిల్పప్రౌఢిన్ 71
తే. మణిమయస్తులుఁగలధౌతమయములును సు,వర్ణమయములునాదిగావలయునట్టి
యడ్డ[9]సాళ్లులు గలవు నాకభిమతముగ, వానిఁ గొనిపోయిచూపుదు వరుసతోడ.
వ. మఱియు [10]నవసరోచితంబు లగువినోదంబులం బ్రమోదంబు వుట్టించుచుఁ
బ్రసాదంబునకుం బాత్రుండ నై కంకుం డనునామధేయంబు ధరియించి చరి
యింతు నయ్యుర్వీశ్వరుండు మత్పూర్వవృ త్తనం బడిగెనేనియు ధర్మపుత్రుతోడి
మైత్రిం దగిలి యతనిపాల వసియింతు ననంగలవాఁడ నని చెప్పి యనిలతనయు
నిరీక్షించి తత్కాలజనితం బయినఖేదంబునం దొరఁగ సమకట్టుబాష్పజలంబులు
మగుడ నింకించుచు నిట్టూర్పు లడంచి ధైర్యం బవలంబించి యి ట్లనియె. 73
సీ. కడిమిమై సౌగంధికమున యక్షులమద మడఁచి కృష్ణకుఁ బువ్వ లట్లు దెచ్చెఁ
గిమ్మీరదానవు నమ్మెయి నిర్జించి విగతకంటకము: గావించె వనము
బకదైత్యుఁ దొడరి యూభంగి రూపఱుఁ జేసి రక్షించె నేకచక్రాపురంబు
నప్పాటఁ బ్రబలుజటాసురు నడరి దండితుఁ జేసి మనలఁ బెట్టించుకొనియె

---

1 తప్పక. 2 నయ్యనుతనయుఁ. 3 కీర్తియుం...సరసతయుంను...దాంతియుఁ శాంతియుఁ
త్యాగం...ననుసరించు...వనఘు చెపుమ. 4 మెఱియఁగ. 5 సద్వృత్త. 6 గ్రహించి. 7 గడఁగి.
8 నక్షశిక్షా ; నాల్పశిల్ప. 9 సారెలు. 10 నాతనిచిత్తంబునకుం దగిన తెఱంగున నవస...బాత్రభూ
తుండ (బాత్రంబ)...బాష్పంబులు నిగుడఁగనీక.

తే. నితఁడు వుట్టినకోలెను నెసఁక[1]మెసఁగు, దర్పమునన వర్తిల్లు నుదగ్రహృదయుఁ
డకట యొరుచిత్తమున కెక్కునట్లుగాఁగ, మెలఁగియేమివిధంబునఁగొలుచువాఁడు. 75

వ. అనిన విని భీమసేనుం డిట్లనియె

తే. ఏను వంటలవాఁడ నై యానరేంద్రుఁ, గొలిచి గరగరగాఁ గూడు గూక చిత్త
మునకు వచ్చినచందంబునన యొనర్చి, [2]నేర్చి మెలఁగుదుఁ గరము వినీతి మెఱసి.

ఉ. ఆఱురసంబులం జవులయందలిక్రొత్తలు వుట్ట నిచ్చలుఁ
వే ఱొకభంగిఁ బాకములు విన్నను వొప్పుగఁ [3]జేసి చేసి నఁ
మీఱఁగ బానసీని నొకనిం బురిఁ గాననియట్లుగాఁగ మేఁ
గాతియ వెట్టి యైన నొడికంబుగ వండుదు నెల్లగూరలున్. 77

తే. పటియవాపంగఁదునియఁగావిఱువవలయు, నెడలఁ [4]గాళ్లులఁజేతులఁదొడలఁబట్టి
కడఁగి యనువుగఁ జేసి ప్రాయ్యోడుదుఁగాని, కత్తిగొడ్డలి యడుగ నేఁగట్టియలకు.

క. సూపాధ్యక్షుఁడు గలిగిన, నాపురుషునితోడ సఖ్య మగునట్లుగ నే
నేపాట నైన నడవఁగ, నోపుదుఁ దత్తద్విధప్రయోగములమెయిన్. 79

80

వ. అట్లుంగాక.

తే. జెట్టితండంబుతోడఁ జేపట్టి పాంత, కారి విఱిచినయట్టు లగ్గలిక విఱుతు
లాఁగు వేగంబు మెఱసి బలంబు నెఱపి, మల్లుతనమున మెప్పింతు మనుజవిభుని.

క. పెక్కండ్ర నొక్కపోరను, [6]నుక్కఱ భంజింతుఁ జంపు టుడుగుము రాజుం
దక్కటిచూపఱు లెంతయు, వెక్కసపడఁ జిత్రగతుల విహరింతుఁ దగన్. 82

చ. అదియును గాక కోలుపులి నైనను గారెనుపోతు నైన ను
న్మదకరి నైన నుగ్రమృగనాథుని నైనను గిట్టి ముట్టి బె
ట్టిదముగఁ గాలఁ గేలను గడిందిమగంటిమి యుల్లసిల్లఁ బ
ట్టుదు నడఁగంగ మాత్స్యుఁడు గడ్డు వెఱఁ గందుచుఁ బిచ్చలింపఁగన్. 83

వ. ఇట్లు నానాప్రకారంబుల నతని[7]మనంబు వడయుదు వలలుం డనుసమాఖ్య
వహింతు నమ్మహీపతి నీవెవ్వరివాఁడ వని యడిగెనేనిఁ బాండవాగ్రజునకు
బానసంబు సేయుదు ననంగలవాఁడ ననిన విని ధర్మజుం డమ్మెయికి సమ్మతించి
బీభత్సు వీక్షించి ఘూర్ణమానమానసుం డగుచు నిట్లనియె. 84

ఉ. ఖాండవ మేర్చె దేవతలుఁ గాననియాశ్వయుఁ గాంచె నోర్వబలో
ద్దండమహాసురప్రతతిదర్ప మడంచి ప్రియం బొనర్చి యా
ఖండలుఁ డున్నగద్దియసగంబున నుండె మహానుభావుఁ డీ
తం డొకమర్త్యుఁ జేరి యనుదాత్తత [8]నెమ్మెయిఁ గొల్చువాఁడొకో. 85

---

1 మెసఁగ...వర్తిల్లె నుదగ్రమూర్తి. 2 నిచ్చ. 3 సంఘటించి న, స్నీతినబానసీ నొకరునిం. 4 గాళ్లను...ప్రోవిడుదుఁ. 5 యట్ల యగ్గ లీల నగ్గ...చలంబు. 6 నొక్కెడ...జంప నొల్లక రాజుం. 7 మన్నన...డనునామధేయంబు...డమ్మాటలకు సమ్మ. 8 నెట్టులుఁ.

క. అనుమాటలు విని సం క్ర ం,దననందనుఁ డిట్టు లనియె ై వంబుకతం
బున నాకు నొక్క-చందం, బను వై యున్నయది [1]దీని నోఁగా దనుఁడా. 86

వ. అమరనగరంబున కరిగినయెడ నూర్వశి నన్ను నపుంసకుంగా శపియించిన నాకు నాకేశుండు గరుణించి యా[2]శాపఫలంబు భవదజ్ఞాతవాసవత్సరంబున ననుభ వించి తదనంతరంబ శాపమోక్షంబు వడయు మని దీవించెం గావునఁ బేడి తనంబు దాల్చి బాహులదీర్ఘ్యత్వంబునకు గుణకిణంబులకుఁ గంచుకంబును శంఖవలయంబులును మాటు సేసికొని విరాటుకడకుం జని. 87

క. ఉ త్తమకన్యా[3]జనులకు, నృ త్తము గఱపంగ నాకు నేర్పు గలదు త
ద్వ్యా త్తమునకు న న్నేలుము, చి త్తమునకు నెక్కఁ బనులు సేసెద నందున్. 88

క. అని కొలిచి యే బృహన్నల, యనునామముతోడఁ గన్యకాంతఃపుర[4]వ
ర్తన మొనరించుచు లాసిక,తనమున నిపుణుండ నై యతని మెచ్చింతున్. 89

క. [5]మానవపతి న న్నెక్కటి, దానవు నీ వనియె నేని ద్రౌపదికడ స
మ్మానంబు వడసి మెలఁగుదు, నానగళుల నృత్యగురువ ననఁ గలవాఁడన్. 90

తే. అనిన నిది వోలు నని యియ్యకొని యజాత,వైరి యల్లన నకులునివలను సూచి
నెమ్మనంబున నుమ్మలికమ్ము గదుర, నెలుఁగుచందంబు వేఱుగా నిట్టు లనియె. 91

ఉ. ఒప్పెడు మేనుఁ బెంపు గలయుల్లము నాగరికంపుఁజందమున్
జెప్పక చూప కీతనివి శేషముఁ దెల్పెదుఁ గొల్చు టెంతయున్
డెప్పర మేమి సేయుదుఁ గడిందివిచారము వుట్టె నె ట్లితం
డప్పురి సంచరించునొకొ యన్య లెఱుంగక యుండునట్లుగన్. 92

వ. అనిన నప్పలుకులకు నకులుం డి ట్లనియె. 93

ఆ. అశ్వశిక్షకుండ నై మత్స్యభూవిభుఁ, గొలుచువాఁడ గుట్టములకు వలయు
లెఱుఁగు లెల్లఁ [6]జాల నెఱుఁగుదు రూపుగా, నరయ నేర్తు వాని ననుదినంబు. 94

సీ. గోడిగజాతిలోఁ గొదమపెంటుల నేర్చి మావుల హ త్తించుమార్దవంబుఁ
[7]ద్రాళ్లఁ బట్టింపంగఁ దఱి యైనకొదమలసంచంబు లెఱిఁగి శిక్షించునేర్పుఁ
గళాన్యలఁ బదిలంబు గానిగుట్టంబులఁ గ్రొ తముట్టున కియ్యకొలుపువెరవుఁ
బెనఁగుశూకలముల బిరుదుతనంబులఁ జలము డింపక తీర్పుఁ జాలుటయును

తే. నలవరించినవాఁడ లాయమునన్న,యపుడు దొడ కించుకయు లేనియట్లుగాఁగ
మాటిమాటికిఁ బరికించి మందడీల, కెల్ల నూఱట యగుచు వ ర్తిల్లనేర్తు. 95

క. దామగ్రంథి యనఁగ నొక, నామము వెట్టుకొనువాఁడ నాతో ంటివిధం
బామనుజేశ్వరుఁ డడిగిన, నే మిూకడవాఁడ నందు నిది దెఱఁగధిపా. 96

---

1 దాని కాఁ...డీ. 2 శాపంబు ఫలం...గుణకిణాంకంబులకుఁ. 3 జనముల. 4 న, ర్తన. 5 ఆనరపతి...నా నెలఁతకు నా నగరున నృత్త. 6 జూచి యెఱుఁ. 7 ద్రాళ్లను ద్రాడులఁ బట్టంగఁ ...సంచు లెఱిఁగి...గళ్లెలఁ...బిరుసుఁదనం...దొసఁ గించుక.

క. అనినఁ గడు లెస్స యని నె,మ్మనమున నూఱడి విభుం డమానుషతేజో
ధనుఁ డగుసహదేవుఁ గసుం,గొని యిట్లను వగలు మిగిలి కొందలపఱుపన్. 97

చ. అకుటిలుఁ డార్యసమ్మతుఁ డహంకృతిదూరుఁడు నీతినిర్మలా
త్మకుఁ డనవద్యశీలుఁ [1]డు సధర్మ్యుఁడు దాంతుఁడు గొంతి ముద్దునే
యకొడుకు మేను లేఁత దనయుల్లము మె త్తన యిట్టియాతఁ డె
ట్లొకొ యెరు నాశ్రయించు విధి యోపడె యెవ్వరి నెట్లు సేయఁగన్. 98

క. అనుడు నతఁడు దనచి త్తం,బునఁ దోఁచినవిధము ధర్మపుత్రునితో ని
ట్లని చెప్పె నాతనికిఁ బు,ట్టినయు త్తలపాటు గొంత డిందుపడంగన్. 99

క. కీలారితనమునకు నే, జాలుదు నని కొలిచి మత్స్యజనపాలుకడ
మే లగునడవడిఁ దంత్రీ,పాలుం డనుపేరితోడఁ బరఁగుదు నధిపా. 100

సీ. వంజలనైనను వల నేర్పడఁగ నొకభంగిఁ జేఁపఁగఁ జేసి [2]పాఁడి గొనఁగ
బడుగుల నైనను బాటించి పరికించి గోమున మైఁ గండ్రొవ్వు దేఱఁ
దెవులుగొంటుల నైనఁ దేర్చుసంకటమున కోపి ముందటియట్ల రూపుసేయ
నట్టుల నైనను నలు వైనవెరవున ముట్టె యంటఁగ బట్టి కట్టి విడువఁ

ఆ. బిదుకఁ గదుపు సేర్వ బెదరు వాపఁగ నీరు, మేపు గలుగు నెడకు మెలఁగ వెలువ
మెకము నరయ మ్రుచ్చు మెలఁగిన వెలకొట్ట, నేర్తుఁ బసికిఁ జాలఁ గూర్తు నేను. 101

వ. నన్ను విరాటుండు మున్ను నీ వెం దుండు దని నిరూపించెనేని యుధిష్ఠిరగోష్ఠం
బుల కధిష్ఠాతనైయుండుదు ననియెద నని పలికినఁ గొంతేయాగ్రజుం డిది యు
క్తం బగు నని యనుమతినేసి పాంచాలి నాలోకించి ఖిన్నాంతఃకరణుం డగుచు
నిట్లనియె. 102

చ. ఇది గడుముద్దరాలు పను [4]లేమియుఁ జేయఁగ నేర దెంతయున్
మృదు వొకకీడుపాటునకు మేకొనఁ జాల దుదాత్తచిత్త యొం
టి దిరుగుదాని కోర్వ దొకటిం దనుఁ దా సవరించుకొ ప్పెఱుం
గదు తగ నొంటులం గొలువఁ గా వెర వెమ్మెయిఁ గల్గు నక్కటా. 103

క. అనిన నతనిచి త్తంబున, వెనుఁబా టంతయును బాయువెరవుకలిమి యె
ల్లను దెలియునట్లుగా ని, ట్లనియెం బాంచాలి యుచిత మగుచందమునన్. 104

క. సైరంధ్రివేషంబునఁ, జేరుదు నంతఃపురంబుచెంతకు నన్నా
భూవరమణు దేవి యెంతయు, గారవమునఁ బిలువ నంపఁ [5]గా వినయమునన్. 105

---

1 డసమానుఁడు దాత్తుఁడు; శాంతుఁడు...విధి యొప్పదె. 2 పాలు...దీర్చి సంక... నఱివల...నలవున వెర...; నట్టావులను సైన నలు...నెడల మెలఁగమలుప, మృగము నరయ...రేవ గఱులు గొట్ట; పగలు రేలరికట్ట. 3 తరంగుం. 4 లెవ్వియుఁ...జాలదు భీతచిత్త యొం, టిది దిరుగాడ నోర్వ నొకటేనియుఁ దా సవరించు; దొకటిం దను దాన వరించు...తగ నొడ్డనుం గొలువఁగా. 5 గాఁ గలదు దగఁ ; గాఁ జెలు వమరఁ.

క. కని కొలువు సేసికొని మా,లిని నాఁ జని సాధ్వి యిది మలీమసవృత్తం
బునపొంతఁ బోవ దెన్నఁడు, ననుబ్రేఁకఁదనంబు దోఁచు నట్లు చరింతున్. 106

సీ. కలపంబు లభినవగంధంబులుగఁ గూర్చి తనువున నలఁదుదు ననువు గాఁగ
మృగమదపంకంబు మృదువుగా సారించి తిలకంబు వెట్టుదుఁ జెలువు మిగులఁ
బువ్వులు బహువిధంబులఁ గట్టి ముడి కొక్కభంగిగా నెత్తులు వట్టి యిత్తు
హారముల్ మెఱయ నొయ్యారంబుగా గ్రుచ్చి యందంబు వింతగా నలవరింతు

ఆ. వివిధశిల్పములఁ బ్రవీణ నై మఱియును, వలయుపనుల వెంట మెలఁగ నేర్తు
మత్స్యరాజమహిషిమనమున మక్కువ, నెలకొనంగ నిట్లు గొలువ నేర్తు. 107

క. మును నీ వెచ్చో నిలు తే, పని మెయి వర్తిల్లు దనినఁ బాంచాలికి నే
ననుచారిణి నై తగఁ బం,చినగరువపుఁబనులు నేర్చి చేయుదు నందున్. 108

వ. అనవుడు ధర్మనందనుండు ద్రుపదనందన కిట్లనియె. 109

క. మనవంశం[1]బును వృత్తం,బును బెంపును గానఁ జాలుపుణ్యసతివి దు
ర్జను లగుతులువలతలఁపులు, గనుఁగొని యేమఱుక మెలఁగఁగా వలయుఁ జుమీ.

వ. అనిన విని యాజ్ఞసేని యనాదరమందస్మితసుందరవదనారవింద యయి యతని
కిట్లనియె. 111

క. ఆరయ నెందును గౌరవ, భారం బెడలంగ నీక పాతివ్రత్యా
చారముమై వర్తింతురు, సైరంధ్రీజాతివారు సౌజన్య[2]మునన్. 112

క. కావున నుచితము లగు నా, కావెంటం గొలిచి తిరుగునప్పుడు మితభా
షావిరచనమును వ్రతసం,భావనమును గౌరవంబుఁ బాపభయంబున్. 113

క. అని చెప్పిన విని యగుఁ బొ, మ్మని కైకొని ధర్మతనయుఁ డందఱమును ని
ట్లనపాయత వర్తిల్లుద, మని తమ్ములతోడ నిశ్చయంబుగఁ బలికెన్. 114

వ. ఇవ్విధంబునఁ గార్యంబు నిర్ణయించి మనయగ్నిహోత్రంబుల నెల్ల ధౌమ్యులు
రక్షించువారు వంటలవారును మహానసాధ్యక్షులును బాంచాలీపరిచారికలును
ద్రుపదపురంబున నిలుచువారు రథంబులు గొని యింద్రసేనాదు లైనసారథులు
ద్వారకానగరంబున కరుగువారు వీరెల్లను ద మ్మెవ్వరైనను మనవార్త లడిగి
రేని ధ్వైతవనంబున మమ్ము విడిచి పోయి రట యెఱుంగ మనం గలవా రని
చెప్పి యిత్తెఱంగున నభ్యంతరపరివారంబు నెల్ల [3]నియోగించి వీడుకొలిపె
నయ్యవసరంబున ధౌమ్యుండు పాండుకుమారుల కిట్లనియె. 115

ధౌమ్యుఁడు పాండవులకు సేవాధర్మంబు లెఱిఁగించుట

క. ఎఱఁగెడువారికి నైనను, గఱపక తక్కఁ రుచితప్రకారము శుభముం
గొఱలు హితు లట్లగుట నం,దఱకును జెప్పంగ వలయుఁ దగియెడుఁబుద్ధుల్. 116

వ. అదియునుంగాక. 117

---

[1] బున వృత్తం...తులువలమనములు. [2] నిధీ. [3] నిలువ నియోగిం.

తే. కౌరవాన్వయజాతు లై గారవమునఁ, బెరిఁగినట్టిమీ రొండొకనరునిఁ గొలిచి
[1]మసలి వర్తిల్లి మానావమానములకు, నోర్చి యడఁకువతోడన యునికి యరిది.

క. వాలి వివిధాస్త్ర[2]విద్యా, జ్వాలల వెలుఁగొందుపాండవజ్వలనం బా
భీలత మండం దొడరినఁ, గాలవిరోధంబు మఱచి కార్యముఁ దప్పున్. 119

వ. కావున మీకు నప్రమాదార్థంబుగా నానేర్చినవిధంబున నుపదేశం బవశ్య
కర్తవ్యంబు రాజులం గొలిచి యెమ్మెయి నయినను బ్రదుకుజనంబులు గీడుసుం
[3]బొరయ కుండునట్టిసాధారణనీతి సంక్షేపరూపంబున నెఱింగించెద సావధా
నుల రయి వినుండు. 120

క. తగఁ జొచ్చి తనకు నర్హాం, బగు నెడఁ గూర్చుండి రూప మవికృతవేషం
బుగ సమయ మెఱిఁగి కొలిచిన, జగతీవల్లభున కతఁడు సమ్మానుఁ డగున్.

క. నరనాథుఁ గొలిచి యలవడఁ, దిరిగితి నా కేమి యనుచుఁ దేఁకువ [4]లేమిఁ
మరియాద దప్ప మెలఁగినఁ, బురుషార్థంబునకు హాని పుట్టక యున్నే. 122

ఉ. రాజగృహంబుకంటె నభిరామముగా నిలు గట్టఁ గూడ దే
యోజ నృపాలుఁ డాకృతికి నొప్పగువేషము లాచరించు నే
యోజ విహారముల్ సలుప నుల్లమునం గడువేడ్క సేయు నే
యోజ విదగ్ధుఁ డై పలుకు [5]నొడ్డులకుం దగ దట్లు సేయఁగన్. 123

క. పుత్రులు పౌత్రులు భ్రాతలు, మిత్రు లనఁగ రాజు లాజ్ఞ [6]మిగిలినచోటన్
శత్రులకాఁ దమయలుకకుఁ, బాత్రము సేయుదురు నిజశుభస్థితిపొంటెన్. 124

క. చనువానిచేయుకార్యం,బున కడ్డము సొచ్చి [7]నేఁపునమెలఁగుచుఁ దా
ననుబయిఁ బూసికొనుటఁ దన,మును మెలఁగిన మెలఁకువకును ముప్పగుఁ బిదపన్.

ఆ. రాజునొద్దఁ బలుపురకు సంకటము గాఁగఁ, దియగుపనుల కెంత తేజ మయిన
వాని బుద్ధిగలుగువా రొల్ల రది మీఁదఁ, జేటు దెచ్చు కెట్లు సిద్ధ మగుట. 126

క. ఊరకి యుండక పలుపుర,తో రవ మెసఁగంగ బలుకఁ దొడరుపక మటిం
జేరువ గలనాగరికులుఁ, దారుఁ గలసి పలుక వలయు ధరణీశుకడన్. 127

క. వేఱొకతెఱఁగున నొరులకు, మా ఱాడక యునికి లెస్స మనుజేంద్ర [8]కడం
దీఱమి గలచోటులఁ దా, మీఱి కడఁగి వచ్చి పంపు మెయికొన వలయున్. 128

చ. ధరణిపుచక్కఁగట్టెదురు దక్కి పిఱుందును గానియట్లుగా
నిరుగెలనం దగం గొలిచి యే మనునో యెటు సూచునొక్కొ యె
వ్వారిదెస నెప్పు డేతలఁపు వచ్చునొ యీతని కంచుఁ జూడ్కి సు
స్థిరముగఁ దన్ముఖంబునస [9]చేర్చుచు నుండుట నీతి గొల్వునన్. 129

క. నగళులలోపలిమాటలు, దగునే వెలి సుగ్గడింపఁ దన కేర్పడ నొం

---

1 మలసి. 2 శస్త్ర...గ్రాలువిరోధంబు నుచితకార్య. 3 దొరయ. 4 కమ్మరి. 5 నొడ్డకు
నుం. 6 మీఱిన. 7 యేరుపున...బూనికొనుటఁ ; బూనికొనిన. 8 నకుం. 9 చేరిచి.

డుగడం బుట్టినఁ బతి విన, నగుపని నెప్పెడిది గాక యాతనితోడన్. 130

క. అంతిపురముచుట్టుటకిం, బెంతయుఁ గీ డంతకంటె నెగ్గు తదీయో
పాంతచరకుబ్జవామన, కాంతాదులతోడిపొందుకలిమి భటునకున్. 131

ఆ. ఉ త్తమాసనములు నుత్పృష్టవాహనం,బులును గరుణఁ దమకు భూమిపాలుఁ
డీక తార యెక్కు టెంతటిమన్నన, గలుగువారి కైనఁ గార్య మగునె. 132

క. మన్నన కుబ్బక యవమతి, ద న్నొంచిన స్రుక్కఁబడక ధరణీశుకడ్డ
ము న్నున్న యట్ల మెలఁగిన, యన్నరునకు శుభము [1]లొదవు నాపద లడఁగున్.

క. జనపతి యెవ్వరినైనను, మనుపఁ జెఱుపఁ బూని యునికి మదిఁ దెలియ నెఱిం
గినయేనిఁ దాను వెలివు,చ్చునె మునుము న్నెట్టిపాలసుండును దానిన్. 134

ఉ. ఎండకు వాన కోర్చి తనయిల్లు ప్రవాసపుఁజోటు నాక యా
కొండు నలంగుదుఃఖ నిదురకుం దటి దప్పెడు డప్పి పుట్ట నో
క్కండను యెట్లొకో యనక కార్యము ముట్టినచోట నేలినా
తం డొక[2]చాయ చూపినను దత్పరతం బనిసేయు టొప్పగున్. 135

క. తా నెంతయాప్తుఁ డైనమ,హీనాయకు సొమ్ము పాము నెమ్ములుగా లో
నూనినభయమునఁ బొరయక, మానిసిఁగా కేల కలుగు మానము బ్రదుకున్.

ఆ. ఆవులింత తుమ్ము హాసంబు నిష్ఠీవ,నంబు గుప్తవర్త[3]నములు గాఁగఁ
జలుపవలయు నృపతి గొలుపున్న యెడల బా,హిరము లైనఁ గెలని కెగ్గు లగుట.

క. వైరులదూతలు నెర వగు, వారు నిరాకృతులుఁ బాపవర్తులుఁ దమకుం
జేరువగా వర్తించుట, నేరమి తుదిఁ బోయి చేటు నిందయు వచ్చున్. 138

ఆ. వసుమతీశుపాల వర్తించు నేనుంగు, తోడ నైన [4]దోమతోడనైన
వైర మగు తెఱంగు వలవదు తా రెంత, పూజ్య లైన జనులపొందు లెస్స.

క. కలిమికి భోగముల కదా, ఫల మని [5]తను మెఱసి బయలుపడఁ బెల్లుగ వి
చ్చలవిడి భోగింపక వే,డ్కలు సలుపఁగ వలయు భటుఁ డడంకువతోడన్. 140

వ. అని యిట్లు పురోహితుండు సేవాధర్మం బెఱింగించిన ధర్మజభీమార్జుననకుల
సహదేవులు ప్రసన్నచిత్తులై యి ట్లనిరి. 141

క. తల్లియుఁ దండ్రియు దైవము, నెల్లసుహృజ్జనము మీర యిట్లు గొలిచి వ
ర్తిల్లెడు తెఱంగు లెంతయుఁ, దెల్లము సేసితిరి బ్రదికితిమి మీకరుణన్. 142

ఆ. అనిన ధౌమ్యుఁ డిట్టు లనియె నీవత్సర, [6]మొకఁడు నెట్టులయిన నుడిగి మడిఁగి
సంకటముల కోర్చి చరియించి యాపద, నిస్తరించి పిదప నెగడ వలయు. 143

క. అనవుడు నట్టుల చేసెద, మని వారలు భక్తియుక్తి నతనికి నభివం
దన మొనరించినఁ దగుదీ,వన లిచ్చె నతండు గాఢవాత్సల్యమునన్. 144

---

1 లొలయుఁ. 2 చోటు. 3 నంబు. 4 మైత్రి దొడరవలయుఁ. 5 తా. 6 మొకటి...నడిఁగి మడిఁగి.

క. భూదేవోత్తము నాశీ,ర్వాదంబులఁ బ్రీతిఁ బొంది వారలు ప్రస్తా
నాదరపరు లగుటయు స, మ్మోదావహపుణ్యకర్మముల కుద్యతుఁ డైన్ 145

ఆ. అతఁడు నియతితోడ నగ్నిసముజ్జ్వలం,బుగ నొనర్చి [1]కామ్యపూజ దీర్చి
యానసమయమంగళార్థంబు లగుమం త్ర, సంచయములు దగ జపించుచుండె.

పాండవులు పాంచాలితోడ విరాటునగరంబునకు బయలుదేఱుట

వ. తదనంతరంబ హుతహవనకుం బురోహితునకుం బ్రదక్షిణంబు సేసి యమ్మహీ
సురవరేణ్యు ననుమతి వడసి పాండవులు పాంచాలిం బురస్కరించుకొని యాతం
డును దోడన యరుగుదేరం గదలి శుభనిమి త్తంబులు గైకొనుచుం జని దశార్ణ
దేశంబున కుత్తరంబునఁ బాంచాలజనపదయామ్యదిగ్భాగంబున సాళ్వశూరసేన
విషయంబులలోనం గాళిందీదక్షిణతీరం బొరసికొని పశ్చిమాభిముఖప్రయా
ణంబుల నెడనెడ వనాశ్యహారంబుల శరీరయాత్రలు నడపుచు నానా[2]మృగవివిధ
విహారంబులను మనోహరకుసుమకదంబగంధమకరందబిందుసందోహసుందరతరు
చ్ఛాయాసేవనంబులను గమలపరాగపరంపరాధూసరితభాసురజలాశయసమవ
గాహనంబులను సరిత్సంగమస్నానాద్యనుష్ఠానంబులను బహుప్రకారపాదప
గుల్మలతావలోకనంబులను బక్షికులప్రకరానేక భంగివిరుతాకర్ణనంబులను
వినోదించుచుఁ గాననమార్గంబుల నరిగి మత్స్యమండలంబుగడి సేరి ధామ్యుని
వీడుకొని రవ్వీప్రవరుండును నొకపుణ్యాశ్రమంబున వసియించె వారు మఱి
యు నూళ్లసొరక యడవితెరువుల నడచి విరాటునగరంబున కనతిదూరం బగు
కాంతారంబునం దఱిమి పోవుసమయంబునఁ బథిశ్రమంబు నూని యాజ్ఞసేని
యి ట్లనియె. 147

ఉ. డప్పి జనించె వ్రేళ్ళులపుటంబులు పొక్కఁ దొడంగె గోళ్లలోఁ
జిప్పిలఁ జొచ్చె నెత్తురులు చిత్తము నాకుఁ గడుఁ బ్రవశంబు గా
దప్పుర [3]మిచ్చ టచ్చ టనునాసల వచ్చితి నెంతదవ్వొకో
యిప్పటిభంగి నొక్కడుగు నేఁగెడుదానికి నోర్వ నెమ్మెయిన్. 148

వ. అనవుడు. 149

క. తనమదిఁ గరుణము ఖేదం,బును [4]బిరిగొను చుండ ధర్మపుత్రుఁడు నకులుం
గనుఁగొని ద్రుపదనృపతినం,దనదెస యాతనికిఁ జూపి తగ ని ట్లనియెన్. 150

ఆ. అకట మనము వచ్చినది గడుదవ్వు నేఁ, డప్పారంబు సొత్త మని తలంచి
[5]తటిమి నడచితిమి లతాతన్వి యిది వడ,గొనియె మోచి తెమ్ము కొంతదవ్వు.

క. అనిన విని [6]పూని గ్రక్కునఁ, జనుదేరమి నతఁడు డస్సెఁ జాలం డని నె

---

1. కాల్య. 2 మృగవివిధవధవిహరణంబు...ప్రవరానేక...మండలంబు గదిసి ; కదిసితి మని. 3 మిచ్చొ టచ్చొ...మెంతదవ్వొ...నోప నెమ్మెయిన్. 4 బురికొను..(ద్రుపరాధిపనం) ద్రుపదాత్మజ నా, తని కొయ్యనఁ జూపి. 5 తడవు. 6 యితఁడు.

మ్మనమున నెఱిం గి యాతని, యనుజన్మునిఁ [1]బనిచె నతఁడు నలసుం డయినన్.
వ. సవ్యసాచిం జూచి. 153
ఉ. ఇమ్మహిరాజ్యం డన్నె మన కీనడుమ్మ విడియంగ నొండుచో
టిమ్మును గాదు నిక్క[2]మున కేమును డస్సితి మట్లు గాన నీ
వెమ్మెయి నైన దీని భరియించి పురంబుసమీపభూమికిం
దె మ్మని చెప్ప నాతఁడును దెచ్చెఁ బ్రియంబునఁ బుష్పకోమలిన్. 154
క. మోచికొని వాసవాత్మజుఁ, డాచెలువం దేర నిట్టు లరిగి పురము దృ
గ్గోచర మగుటయుఁ దమ్ములఁ, జూచుచు వారలకు ధర్మసుతుఁ డిట్లనియెన్. 155
క. చక్కనిచిక్కనిమేనులు, నిక్కోదండములు నైన నెఱుఁగరె మన మీ
చక్కటి నిలుతమె శస్త్రము, లొక్కెడ దాఁచుటకు వేష యోజనములకున్. 156
వ. అనిన నది కార్యం బని మధ్యమపాండవుం డాసుమధ్య నొక్కశీతలసికతాతలం
బున డించెఁ దక్కినవారలు నట్లచేయుద మని నిలిచి రట్టియెడం బాండవాగ్ర
జుండు గాండీవిచేతివి ల్లుపలక్షించి యతని కి ట్లనియె. 157
క. మనశస్త్రాస్త్రంబులు ద,క్కినయవి యొకభంగి [4]వీటికిని గాండివమున్
గొనిపోయితిమేని సుయో,ధనునకు నగపాటు నిశ్చితం బూహింపన్. 158
వ. [5]అనఘుడు. 159
చ. ఇది పెనుఁబామురందమున నెంతయు భీషణ మై జనంబుల
బెదరఁగఁ జేయు న ట్లగుటఁ బెట్టి చనఁ వలయుం [6]దలంచి నా
హృదయము దీనిఁ బాయుటకు నియ్యకొనం జొర దెట్లు నెప్పినం
దుది నొకచోట వైచుటయ తోఁచినకార్యము నయ్యెడుం గటా. 160
వ. అని వితర్కించుచుం గిరీటి యురియాడుచిత్తంబును త్తలం బుడిపికొని నిశ్చ
యించి యాయుధంబులు నిక్షేపించుటయ కర్జంబుగాఁ బలికి యోగ్యస్థలనిరూ
పణంబునకు నలుదిక్కులుం బరికించి ప్రేతభూమిపరిసరారణ్యంబునందు. 161
సీ. [7]నెగసినకొన లేచి నిగిడి యంతంతకు నవులఁ ద్రోవఁగఁ దనరారుదానిఁ
జాఁగినశాఖ లాశాచక్రమునకొలందులు బారవెట్టంగఁ బొలుచుదానిఁ
గవట లొండొంటితోఁగదియుచునెడములు మ్రింగి ప్రబ్బఁగసొంపుమిగులుదాని
లోనిజొంపము పవలును బెనుజీఁకటి నొదవించి పొదలంగ నొప్పుదానిఁ
తే. గనియెఁ బవమానవివిధన ర్తనకళానువ ర్తిఁ గాకఘూకారవసూచ్ఛ ర్తిజాత
భీతిపరిసరవ ర్తి నాభీలభుజగ, చండమూ ర్తి శమీతరుచక్రవ ర్తి. 162
వ. కని యమ్మహావఁహీరుహంబు ధర్మనందసునకుం జూపి యి ట్లనియె. 163

---

1 బనిచె నాతఁ డవశుం. 2 ముగ నే...చెప్పె...లన్. 3 లుఁ జూచి. 4 విచటికిని. 5 ఆనవుడు నర్జునుం డి ట్లనియె. 6 దలంప నా;దలంచినన్...నొకచోట వైచుటయుఁ; నొకభంగి వైచు టది. 7 నిగిడిన; నెరసిన...ద్రోచుచుఁ...వివిధవ ర్తన.

శా. పక్షివ్యాకులమున్ బరేతనిలయోపాంతోత్థముక్ డాకినీ
రక్షోభూతపిశాచగోచరము [1]దుర్గస్థంబు నై చూడఁ జి
త్తక్షోభం బొనరించు నట్లగుటఁ జెంతం జేర రా దీశ్వరా
వృక్షం బెవ్వరి కిందుఁ బెట్టుదమె పృథ్వీనాథ శస్త్రాస్త్రముల్. 164

క. [2]పెనుఁబొడుపుఁ బఱపు జొంపఁమ్మును గలయది దీన నెల్లపురుషులకుఁ బ్రయో
జన మొకఁడు లేదు సేరం, జనఁ జూడఁగ నరయ నెక్క సమకట్టంగన్. 165

ఉ. కావున దీనియం దిడుట కార్యము గైదువు లెల్లఁ గేశవ
స్వావృతసంచయంబుగ శవాకృతిగా నొనరించి కట్టినం
బోవరు దీనికి కొక్కిరులు భూవర నెమ్మది నూఱడిల్లు మె
చ్చో వసియించినం బిదపఁ జొప్పడుఁ గ్రమ్మఱ వచ్చి కైకొనన్. 166

పాండవులు దమయాయుధంబుల శమీవృక్షమునఁ బెట్టుట.

వ. అని చెప్పిన నందఱు నత్తెఱంగున కియ్యకొనుటయు నతండు గాండివం[3]బు
నవలోకించి. 167

చ. అనిమిషదానవాంబరచరాదికజాతుల నెల్లఁ బోర నీ
ధనువునఁ గాదె [4]గెల్తు సముదగ్రవిరోధి భయావహంబు దీ
నిని నొకక్రమ్రానఁ గట్టి చను నిశ్చయముం దగఁ జేసె దైవ మే
మనఁ గల దట్ల కాక యని యాత్మ నలందురి మందచేష్టుఁ డై. 168

వ. ఎక్కు డించినఁ బాండవాగ్రజుండు. 169

క. దనుజకులత్రాసకరం,బును రిపుభంజనము రత్నభూషితరూపం
బును గురుదేశాహ్లాదన, మును నగునిజకార్ముకంబుమో పెడలించెన్. 170

వ. తదనంతరంబ భీమనకులసహదేవులదెసఁ గనుంగొని. 171

సీ. సైంధవయమకపాంచాలత్రిగర్తుల దీనన యోర్చితి మానధనుఁడ
సౌరాష్ట్రినాథాదిశత్రులు దీనిచేఁ గాదె మర్దితు లైరి ఘనభుజుండ
కాళింగపాండ్యమాగధుల నిర్జించుచో నిదియ కైదువు నీకు విదితయశుఁడ
యని క్రమంబున వార లందఱవిండ్లులు పెం పెసలార వేర్వేఱ పొగడి

ఆ. గొనయములు వదల్వ ననుమతి నేయుఁడు, వారు నట్ల చేసి తేరఁ జూప
ములును దొనలు వర్మములు నసిముద్గరా,ద్యాయుధములుఁగూడ నతఁడు గట్టె.

వ. ఇట్లు పూర్వోక్తప్రకారంబునం బొదివి మహోరగంబులం బెట్టియలంబెట్టి కట్టు
చందంబున బంధించి వానిం గొనుచు నయ్యజాతశత్రుండు ధర్మదేవతాదత్త
వరుం డగుటంజేసి నిశ్శంకం బైనయంతఁగకరణంబుతోడ శమీవృక్షసమారో
హణం బొనరించి. 173

---

1 దుర్గంధంబు. 2 కనుఁబొడుపు. 3 ఱుపలఱేంచి. 4 గెల్చుట యుదగ్ర ; గెల్చితి నుదగ్ర. 5 దేవా

తే. బ్రహ్మవిష్ణుమ హేశదిక్పాలచంద్ర
సూర్యవనదేవతాపిత్రస్తుతు లొనర్చి
దివియు భువియును జూచి ప్రార్థించి యొక్క-
విపులశాఖ నాయుధములు వ్రేలఁ గట్టె.

వ. ఇట్లు గట్టి తదీయాధిదైవతంబుల నుద్దేశించి నమస్కరించి. 175

క. నరునకు నాకుం దక్కఁగ, నొరులకు మీరూపు సూప [1]కున్నది విషవి
స్ఫురితభుజగభంగి భయం,కరమూర్తులు దాల్చియుండఁ గా వలయుఁ జుఁడీ.

ఉ. భీముఁడు థార్త[2]రాష్ట్ర కులభీషణరోషుఁడు చిత్త మెప్పు డె
ట్లై మన మెత్తునో యతనియాగ్రహవృత్తికి లోను గాక మీ
రేమెయి నైన వంచన వహించి తొలంగుట మత్సమీహితం
బేమఱ కుండఁ గా వలయు నివ్విషమాబ్దములోన నాతనిన్. 177

వ. అని వేఁడికొని వృషుంబు డిగ్గి దానికిం బ్రదక్షిణంబు వచ్చి ప్రణమిల్లి భీమ
సేనుదెస మరలి చూచి సాంత్వనవచనసమేతంబుగా నతనిం గౌఁగిటం జేర్చి యను
నయించి తమచేసినవిధంబు దత్ప్రదేశవర్తు లయినగోపాలాదిక్షుద్రజనంబులకు
మఱుగువెట్టం దలంచి వారల కభిముఖు లై పాండునందను లందఱు ని ట్లనిరి.

చ. ఇది [3]శతవృద్ధ మాజనని యిప్పుడు మృత్యువుఁ బొందె నిట్లు నే
యుదుము కులప్రయుక్త మగు చున్నసనాతనధర్మ మిట్లైఅం
గ దహనకర్మ మొల్ల మది గానిది గా మును నిశ్చయించి మా
మొదలిటివా రొనర్చువిధమున్ గొనియాడితి మేము నియ్యెడన్. 179

వ. అని యిట్లు పలుమఱుం దెలియఁ బలికి శస్త్రాస్త్రంబుల నిక్షేపణంబు నిగూ
ఢం బగుటకు నూఱడిల్లి యచ్చేరువం జచ్చినపసరంబు వడి యున్నం జూచి సహా
దేవుం బనిచి ధర్మతనయుండు దానిచర్మం బొలిపించి శీతాతపవర్షపరిహారంబుగా
నాయుధంబులం బొదివించి మఱియును దత్సమీపంబున నొక్కశుష్కశవంబు
నవలోకించి యిది యుంఛవృత్తి యైనమానవుకళేబరంబు గావలయు ననుచు
నదియునుం గైదువులకట్టపయిం బెట్టి కట్టించె నివ్విధంబున నత్యంతగుప్తి యాచ
రించి దీనిదుర్గంధంబున వనచారు లెవ్వరుం జేర రని నవ్వుచు వార లచ్చోటు
వాసి విరాటపురాభిముఖు లై చనుచుండి యజ్ఞాతవాసకాలంబునం దమరహా
స్యవ్యవహారంబునకు ననువుగా నేవురపేళ్లును గ్రమంబున జయుండును జయం
తుండును విజయుండును జయత్సేనుండును జయద్బలుండు ననిసంకేతించుకొని
యాజ్ఞసేనీపురస్సరంబుగాఁ బుణ్యనదీతీర్థావతరణంబు సేసి తదీయస్నానంబునం
బథిశ్రమం బపనయించి దేవపితృతర్పణమంగళజపహోమథాన్యాదనుష్ఠానంబు

---

1 'ఉన్నది=ఉండునది;' కున్నత...భుజంగౌఘభయం. 2 రాష్ట్రనెడ. 3 యొక వృద్ధ...కులప్రవృత్త; శతవృద్ధు

లొనర్చిరి తదనంతరంబ యక్కొంతేయాగ్రజుండు ప్రాఙ్ముఖుం డయి నిర్మల
చిత్తంబున ధర్మదేవతం దలంచి యిట్లనియె. 180

ఆ తండ్రి నీవు నాకు దయతోడ నిచ్చిన, వరము చిత్తగించి వలయు తెఱఁగు
సమయసముచితముగ సమకట్టు మయ్య యీ,రాకుమారు లవిధిఁబోక యుండ.

వ. అనుచు ననుజులదెసకుఁ దూర వగచి డగ్గుత్తిక వెట్టి మఱియును. 182

ఉ. అంబరవర్తి వైనఁ గని [1]యక్షత నీ కగపడ్డవీరిప్రా
ణంబులు మున్ను ని న్నడిగి నల్వురకుఁ నయవిక్రమప్రభా
వంబులు వేఁడికొన్న నతివత్సలభావముఁ బొంది యాదరా
ర్ద్రం బగుచూడ్కితోఁ బ్రియహితస్థిరభాషల నూఱడింపవే. 183

వ. అని తారు మున్ను భూసురవరునరణి దేర నరిగిననాఁడు సరోవరతీరంబునం దనకు
ధర్ముండు సేసినమన్నన దోఁప నతనికి విన్నవించినవాఁడై కరకమలంబులు మొగిచి
ఫాలభాగంబునం గదియించి సంప్రార్థనంబుగా వినయవినమితమస్తకుం డగు
టయుఁ దదనుగ్రహంబునఁ బొండవాగ్రజుం డున్నయునికిన సన్న్యాసిరూపం
బలవడి ధాతుపటదండకమండలుకలితమూర్తి యయ్యె నయ్యవసరంబున వా
రందఱు మహాద్భుతం బంద వారివారికి నయ్యైవేషంబుల కనుగుణంబు లగునం
బరాభరణమాల్యాద్యుపకరణంబులు సన్నిహితంబు లయినం జూచి సంతసిల్లి
యెల్లవారిం గలయం గనుంగొని క్రమంబున నొంటిమైఁ జనుదెం డని నియో
గించి యతండు నానావిధంబు లగునక్షంబులముడి కక్షంబున నిడికొని చని
దైవయోగంబున విరాటుండు వెడలి వచ్చి బయలికొలు విచ్చుటం జేసి తదా
స్థానంబు సేరం బోవునప్పుడు. 184

ధర్మరాజు సన్న్యాసివేషమున విరటుఁ గొల్వ వచ్చుట.

ఉ. దవ్వులఁ జూచి మత్స్యవసుధాపతి యీచను దెంచుచున్న వాఁ
డెవ్వఁడొ నాదుచూడ్కులకు నెంతయు ప్రేఁ గయి తోఁచె [2]నెట్లితం
డివ్విధిఁ బొందెనో జగము లెల్లను నేలఁగఁ జాలుతేజ మీ
మువ్వురతోడిజోడి యగుమూర్తి యతీంద్రునియొప్పు గంటిరే. 185

సీ. కరచరణాద్యంగకంబు లేలొకొ రత్నభూషణప్రకరంబుపొందు దొఱఁగె
నుభయపార్శ్వంబుల నిభఘట లేలొకో చనుదేవు సమదాళిసమితి మొరయఁ
బాయు తొలంగు మంచాయతవేత్రహస్తులమొత్త మేలొకో తోడ రాదు
ధవళాతపత్రముల్ దఱుచుగా నేలొకో పట్టరు మూర్తికప్రభలు వెలుఁగ

తే. నితఁడు రా జగు రాజనునింతమాత్ర, గాదు మూర్ధాభిషిక్తవర్గంబుఁ దనదు
చరణయుగ్మంబు గొలిపింపఁ జాలు సార్వభౌమపదవికిఁ దగియెడుభంగి వాఁడు.

---

1 యక్షునిచే నగ...మఱివిక్రమ...వత్సలతం దగ నిచ్చి. 2 నిట్టి (ట్టి) తం, డెవ్విధిఁ... తోడ జోడయిన; జోడగుసు ; సాటి యగు.

క. మనకడకు నేమిటికి వ,చ్చెనొకో యే నిమ్మహాత్ముచెప్పినపను లె
ల్లను జేయువాఁడఁ గోరిన, కనకాంబరమణులు దలఁపు గడవ[1]ఁగ నిత్తున్. 187

ఆ. మత్స్యవిషయరాజ్యమహిమ[2]కు యుక్తుండు, గాఁ దలంచెనేని గారవమున
నట్ల చేసి భ క్తి ననుచరింతు నమాత్య, సుతసుహృద్భటార్యయుతము గాఁగ.188

వ. అని సమ స్తజనంబులుఁ దదభిముఖు లయి భ క్తియు క్తిం బ్రత్యుత్థానంబుసేయం
దానును గద్దియ డిగ్గి యెదురు సని నమస్కరించి యతనియాశీర్వాదంబులు
గైకొని సగౌరవంబుగాఁ [3]దోడ్కొ ని చనుదెంచి సమంచితసమున్న తాసనంబున
నునిచి వినయావనతుం డయి. 189

ఉ. ఎయ్యది జన్మభూమి గుల మెయ్యది యెయ్యది యున్న చోటు పే
రెయ్యది మీర లిందులకు నిప్పుడు వచ్చినదానికిం గతం
బెయ్యది నాకు నంతయును నేర్పడఁగా నెఱిఁగింపుఁ డున్నరూ
[4]పయ్యది నావుడుఁ నరవరాగ్రణి కయ్యతిముఖ్యుఁ డి ట్లనున్. 190

ఆ. ఉన్నరూప పలుకునన్నరు లెక్కడఁ, గలరు తోఁచినట్లు పలుకు వలుక
నైనచంద మయ్యె నంతియకా కంత, పట్టి చూడఁ గలరె యెట్టివారు. 191

వ. అని మందహాసంబు సేయుచు మఱియును. 192

క. నానావిధభూతమయము, మే నతిచంచలము మనము మెయికొని నిక్కం
బేనరునకుఁ జెల్లింపం, గా నగు సత్యంబు నడపుక్రమ మ ట్లుండెన్. 193

వ. అనుచు మత్స్యమహీపల్లభు నవలోకించి. 194

క. ద్విజుఁడఁ గురువిషయజాతుఁడ, సుజనప్రియుఁ డైనధర్మసుతుసఖుఁడఁ బరి
వ్రజనాశ్రమకలితుండ మ,నుజవల్లభ యోగ్యబహువినోదక్రియుండన్. 195

క. చ్యూతక్రీడకుఁ గొండొక, నేతుం గపటమున [6]నొవ్వనిజనంబులు నా
చేతిధన మెల్లఁ గొని పరి,భూతి యొనర్చిన విర క్తి పుట్టి వెడలితిన్. 196

చ. నృపనయవిద్యకుం దగిననే ర్పలనడ్డది గొంత కొంత ధ
ర్మపరులసంగతిం దగిలి మచ్చిక నుండుదుఁ జేరు కంకుఁ డే
వపుఁగొలు వైన నాకు నిలువక మది గొల్పదు గాన నిన్ను భూ
మిపతులలోన సాధుజనమిత్రుఁడు నా విని కొల్వ వచ్చితిన్. 197

తే. వత్సరంబునఁ గడచనువ్రతము నాకు, దాని నీపాలఁ జల్వి యుత్సాహవృత్తి
[7]మెఱయ నాకుఁ గృతఘ్నత నెఱపి తొల్లి, యెగ్గు సేసినవారి జయింపఁ బోదు. 198

వ. అనిన విని సంప్రీతచేతస్కుం డై విరాటుం డతని కి ట్లనియె. 199

తే. అట్ల చేయుఁడు రుచిరోన్న తాసనములు

---

1 నొసఁగుదుఁ. 2 ము (ద్యుక్తుండు) నీశుండ...ననుసరిం...టా (శి) ద్యయంతము. 3 తోడు కొని సభకుఁ దెచ్చి సముచితాసనం. 4 పయ్యెడు. 5 పరుండఁ. 6 నోర్వని; నొప్పని...పొడమి వెడ. 7 మెఱసి నీకుఁ గృతజ్ఞత.

[1]వాహనమ్ములు వస్త్రముల్ వలయుభోగ
ములును మఱి యెల్లవర్తనములును బ్రీతి
నాకు నెట్లువ్విధమ మీకు నడపువాఁడ. 200

క. నాయనుచరులం దెవ్వఁడు, మీయెడ భయభక్తి లేక మిగిలి మెలఁగె నే
నాయధమునిఁ దండితుఁగాఁ, జేయుదు నతఁ డెంతయుం బ్రసిద్ధుం డయినన్. 201

వ. అట్లుం గాక. 202

చ. వెలయఁగ మత్స్యరాజ్యపదవీపరిపాలన సేయఁగా మదిం
దలఁచుట యెంతయుం బ్రియము దమ్ములుఁ బుత్రులు బంధులుం బ్రధా
నులును బలంబు నేను సుమనోవిభుతుల్యుఁడ వైననిన్ను మి
క్కిలి యగుభక్తిఁ గొల్చి కృతకృత్యతఁ బొందుదు మట్ల చేయవే. 203

వ. అనిన విని దరహసితవదనుం డగుచుఁ బాండవాగ్రజుం డతని కిట్లనియె. 204

క. ఏను హవిష్యమ కుడుతును, భూనాయక నాకు శయ్య భూమియ యిమ్మో
బూని వ్రతంబులు సలిపెదు, వానికి నిన్నియును నిట్లు వలయునె చెపుమా. 205

ఆ అనిన విరటుఁ డిట్టు లనియె నెత్తెఱఁగున, నడవ నిష్ట మట్ల నడచి మీకు
మనసు వచ్చినన్ని దినములు సలుపుఁ డి,చ్చోట నదియ మాకు శోభనంబు. 206

క. [2]ద్యూతజ్ఞులదెసఁ గొండొక, ప్రీతియుఁ గల దట్లుఁ గాక పెద్దల రగుమీ
రే లెఱఁగున విహరించినఁ, జేతోమోదంబు దగ వసింపుఁడు నెమ్మిన్. 207

వ. అని పలికి కౌంతేయాగ్రజు నత్యంతసంతుష్టాంతరంగుం జేసి. 208

చ. పొరిఁ బొరిఁ [3]బ్రీతి రెట్టిగ నపూర్వవిలోకన మాచరించుఁ ద
త్పర మగుసద్వివేకమున భావనిరూపణ సేయుఁ గౌతుక
స్ఫురణఁ గరంబు దత్కరముఁ బొంద నయంబునఁ జేర్చి వాక్యవి
స్తరచతురత్వ మేర్పడఁగ సల్లపనం బొనరించు నర్థితోన్ 209

వ. ఇట్లు మత్స్యమహీవల్లభుం డతనిం గలిపికొని పరివారంబును దానును దదీయ
సంభావనాతత్పరుఁ [4]డై యుండె నంత. 210

### భీముఁడు వంటలవాఁడై విరటుఁ గొల్వ వచ్చుట.

సీ. చట్టువం బొకచేతఁ బట్టి ఖడ్గము సంక దగిలించి సురియతో బిగియ ద్రిండు
గట్టినను(నుఁ)జేల[5]క ప్పెంతయును జెన్ను సేయంగ దాపలిచేతియందు
బెడిదంపుఁగోలలు బెడఁగొంద బహువర్ణచిత్రితాజినము పైచీర గాఁగఁ
జూపఱెల్లను దనరూపంబు చూడ్కికి ప్రేఁ గైన నత్యంతవిస్మయంబుఁ

తే. బొందుచుండ సమీరణపుత్రుఁ డగ్ర,జుండు వోయినదెసఁ దప్ప నొండువలన

---

1 వాహనములు భోజనములు వస్త్రములును, వలయుఁభోగంబులును నెల్లవర్తనములు, నాకు నెట్లట్ల మీకును. 2 ద్యూతాదుల...వర్తించినఁ, జేతో. 3 బ్రీతికిం దగ న...ద, త్పరమతి స... జేర్చు వా. 4 రు లై యుండి రంత. 5 క ట్టెంత.

సమదవారణపతిగమనమున మత్స్య,ధరణివల్లభుసభ సేర నరుగుటయును. 211

వ. అంతంతం గనుంగొని. 212

క. ఉలుకును వెక్కసపాటును, దలకొనునెమ్మనముతోడ ధాత్రీరమణుం
[1]డలఘుభుజవిపులవక్ష,స్థ్సలరేఖాక్రాంతిఁ బరవశత్వముఁ బొందెన్. 213

వ. ఇ ట్లతనిరూపాతిశయంబున కోటువడి చూచుచు నిజాంతర్గతంబున. 214

క. విహరింప మానవాకృతి, సహితంబుగ మహికి నర్థిఁ జనుదెంచినప
ద్మహితుఁడో హిమకరుఁడో శచీ,గృహమేధియొ కాక యితఁడు కేవలనరుఁడే.

క. ఏమిగులంబునవాఁడొకొ, నామం బెద్ది యగునొకొక్క నాభృత్యులలో
నీమనుజో త్తముఁ దొల్లియు, నే మెఱుఁగుదు మనఁగ నిచట నెవ్వరు గలరో.

క. అను చుండ ననతిదూరం,బున కల్లన వచ్చి పవనపుత్రుఁడు మనుజేం
ద్రునకు జయశబ్దయుతముగ, వినయంబున మ్రొక్కి విన్న [2]వించె నిభృతుఁ డై.

శా. దేవా నాలవజాతివాఁడ నిను నర్థిం గొల్వఁగా వచ్చితిఁ
నేవాదక్షత నొండుమై నెఱుఁగ నీవి త్తంబునఁ [3]మెచ్చున
ట్లే వండం గడు నేర్తు బొనసమునం దిచ్చోటనే కాదు న
న్నేవీటఁ మిగులంగ నెవ్వఁడును లేఁ డెబ్బంగులం జూచినన్. 218

క. వేరు వలలుండు గూడుం, జీరయు నిడి సాకతంబుసేసినఁ జాలుం
గోరినవంటకములు నా, నేరిమిఁ దగ నెఱపి కొలుతు నిశ్చలభక్తిన్. 219

చ. అనవుఁడు మత్స్యభూరమణుఁ డాతని కిట్లను నెట్లు శూద్రుఁ గా
[4]నినుఁ దలఁపంగవచ్చు ధరణీభరణక్షమమూర్తి వీవు నీ
కనుగుణ మైనయానమును నాసనముఁ రుచిరాతపత్రముం
జనవరికొల్వ నిచ్చెద గజవ్రజముం బరికింపు పెంపుతోన్. 220

క. అనుటయు మోఱుకుచందం,బున మో మడ్డము గదల్చి భూవిభుఁడు సభా
జనులు విన ననిలసుతుఁ డి, ట్లనియెం బ్రస్ఫుటనిరర్గళాలాపములన్. 221

ఉ. నా కవి యెల్ల నేల నరనాథులకుం బ్రియ మొందునట్లుగాఁ
బాకము నేయ నేర్తు జనపాలక ధర్మసుతుండు పెద్దయుం
జేకొని యుండు బొనసము నేయువిధంబున కిచ్చ [6]మెచ్చి పు
ణ్యాకరమూర్తి వైననిను నాతనిఁ గొల్చినయట్ల కొల్చెదన్. 222

చ. వలసిన నేలు మేను బలవంతుఁడఁ గా రెనుబోతు దంతి బె
బ్బులి మృగనాథునిం దొడరి పోరుదు శూరత యుల్లసిల్లఁగా
[7]దరమును లావు విద్య మెయి దర్పముఁ బేర్చి పెనంగు జెట్టిమ

---

1 డలఘుభు. 2 వించెం బ్రీతిన్. 3 వచ్చున, ట్లే; మెచ్చఁగా, నే. 4 నిను మదినమ్మవచ్చు... జను పరిగొ; వరికొల్వ. 5 టయును మొఱుకు; టయుం వేఁబోక చందం,బున మో మడ్డముగ వంచి. 6 మెచ్చుఁ బు,ణ్యా. 7 బలమును...బంటుతనంబునఁ బేర్చి జెట్టి.

ల్లుల విఱుతుఁ వడిఁ గడియలోనన చూడ్కికి వేడ్క సేయుదున్. 223

క. కొలువు [1]గొన నొల్ల కుండుట, గలిగినఁ బొమ్మనుట యంతకంటెను మే లే
వలసినకడ కేఁగెద నీ, తలఁ పెయ్యది యానతిమ్ము ధరణీనాథా. 224

వ. అనిన విని భూనాథుండు సానునయంబుగా ని ట్లనియె. 225

ఉ. ఇమ్మహనీరూప[2]మును యే ట్లెఱఁ గన్నొని వేడ్క నీకు యో
గ్య మ్మగుభంగిఁ జెప్పితిమి గాని నరో త్తమ యొండు గాదు నీ
వెమ్మెయి నైన నిల్చుటయ యిష్టము వంటలమేరవాఁడ వై
యిమ్ముల నుండు సూదజన మెల్లను నీ దగుపంపు సేయఁగన్. 226

క. అని హర్షోత్కర్ష ంబున, మన మలరఁగఁ బల్కి మత్స్యమనుజాధీశుం
డనిలసుతు నేలె నాతఁడుఁ, దనమనమున నూఱడిల్లెఁ దదవసరమునన్. 227

అర్జునుఁడు పేడిరూపమున విరటుఁ గొల్వ వచ్చుట.

సీ. కాళ్లయొప్పిద మాఁడుకట్ట నుజ్జ్వలము నేయంగ సంకులబాహు లంద మెడలఁ
గంచుక మంగంబుకాంతికి మాటుగా మెడ హేమపట్టిక మెఱయ కుండ
వదనంబుకొమరుభావనఁ జేసి వేఱుగా నుదుటి[3] పెం పలకలఁ బొదువఁ బడఁగఁ
బవడంపుజొత్తులఁ జెవులు రూ పడఁగంగఁ బాపటఁ దలకట్టుభంగి దప్ప

ఆ. మంచుమఱుఁగువడినమార్తాండుఁడునుబోలె, సీఱు గవిసియున్న నిప్పుఁబోలె
వేషధారి యైనవిష్ణుండుఁబోలె న,ద్వీరటుకొలువు సేర నరుఁడు వచ్చె. 228

క. చనుదెంచి పేడితనమును, వనితారూపంబు నమర వాసవసుతుఁ డా
మనుజాధీశునకు సభా, జనులకుఁ దనుఁ జూపి మందసంచారమునన్. 229

వ. మెలంగినం గనుంగొని మత్స్యజనవిభుండు దనయొద్దివారలతో ని ట్లనియె.

మ. వనితావేషము గల్గియున్నయది చెల్వం బాఁడుచందంబు గా
దు నిరూపింప మహానుభావతయు నిర్దోషత్వముఁ రాజసం
బును శోభిల్లెడు నెవ్వఁ డే నొకజగత్పూజ్యుండు గ్రీడార్థ మి
ట్లొనరం దాల్చినరూపు గావలయు మీ రూహింపుఁడా యట్లగున్ 231

తే. అనినఁ బరిజనంబులు విస్మయంబు గదుర, నిశ్చయము నేసి పలుకంగ నేర్పులేక
చూచు చుండఁగ నాసవ్యసాచి సేరఁ, జని విరాటనృపాలుతో సవినయముగ.

క. నిన్నుఁ గొలువంగ వచ్చితిఁ, గన్నియలకు [4]నాట గఱపఁ గా నోపుదు వి
ద్వన్నుత మన్నాఁటంబు బృ,హన్నల యేఁ బేడి ననుడు నతఁ డి ట్లనియెన్.

ఉ. ఆయతబాహులుఁ వెడఁద యైనసమున్నతవక్షముఁ సరో
జాయితలోచనంబులుఁ బ్రసన్నముఖంబు నుదాత్తరేఖయుం
గాయజుఁ గ్రేణి సేయు ననఁ గౌశికు మీఱు ననంగ విభ్రమ

---

1 గొను మొల్ల. 2 మును నే; మునకే .....నిల్చుట యభీష్ట...సూపకరు లెల్ల సూద జను లెల్ల 3 సొం పలకల(ఁబొ)నొదుగఁ ...భంగి గప్ప ...నివుఱు 4 నాట పాట గఱపుదు.నో వి, ద్వ.

శ్రీయును బెంపునుం గలుగఁ జేసి విధాతృఁడు వేడిఁ జేసెనే. 234

శా. మతోత్కదండచయంబులోన నొకసహ్మానార్ఘ్యచాపంబు భా
స్వత్కాండంబులు [1]హేమచంద్రకకనద్వర్ష్మంబు నీ కెంతయున్
సత్కారంబున నిచ్చి వాహనపరిష్కారాంకసంభావ్యసం
పత్కల్యాణునిఁ జేసి వైభవము దర్పంబున్ విజృంభింపఁగన్. 235

క. ఏము నిను మత్స్యరాజ్య, శ్రీమహిమకు నెల్ల యుక్తుఁ జేయఁ దలంపం
గా మామనోరథమునకు, నీమాట విరుద్ధ మయ్యె నిది యెట్లొకో. 236

వ. అనిన విని యహ్మహీపతికి బృహన్నల యి ట్లనియె. 237

ఉ. ఆఁడుదనంబు నిక్కమున కొరసి చూచిన లేదు పుంస్త్వమున్
బోఁడిమి దప్పి యున్నది నపుంసకజన్మ మవశ్యభోగ్య మై
వాఁడిమి గల్గుశాపమున వచ్చెఁ బురాకృతకర్మభావ్య మే
వ్వాఁడును నేర్చునే తొలఁగ వైవఁగ నోర్వక పోవ వచ్చునే. 238

వ. కావున. 239

తే. ఒండుపనులకు సెలవు లే కునికిఁజేసి, యభ్యసించితి శైశవ మాది గాఁగ
దండలాసకవిధమును గుండలియును, [2]బ్రెక్కణంబు తెఱంగును బేరణంబు.

క. విశ్రుతవాద్యంబులు మం,జుశ్రుతిసంభావ్యగీతసుగతులు సదాభ
వాశ్రయములుఁ దజ్జన్యర, సాశ్రయములు నైనయభినయంబు లెఱుఁగుదున్.

తే. ఇన్ని తెఱఁగుల శ్రమము సేయింతుఁ జతుర, తావిహీనము లైనపాత్రములనైన
నట్టువొజ్జనై మెలఁగుదు నగళులందు, నిపుణనై పథ్యవిధులకు నేర్తు నధిప.

చ. అనుడు విషణ్ణ మైనహృదయంబున గారవ మొంద నైపుణం
బున నుచితంబుమై నరసి పొచ్చెము లేమిఁ దదీయసేవ గై
కొనుటకు నిశ్చయించి తనకూఁతు విరాటుఁడు పిల్వఁ బుచ్చె న
ర్తనమునకై బృహన్నలకుఁ దత్పరతం దగ నప్పగింపఁగన్. 243

వ. ఇట్లు రావించిన. 244

సీ. అల్లదనంబున [3]యసువు మైకోనఁ జూచు నడపు కాంతికి వింతతొడవు గాఁగ
వెడవెడ నూఁ గారి వింత యై యేర్పడు దేరనివళులలో నారు నిగుడ
నిట్టలు ద్రోచుచు నెలవులకలమేర లెల్లను బిగి యొక్కి యేర్పడంగఁ
దెలుపును గప్పును వెలయంగ మెఱుఁ గొక్కుతారకంబులఁ గల్కితనము దొడరఁ

ఆ. జరణములును నడుమును జన్నులుఁ గన్నులు, జవ్వనంబు చెన్ను నివ్వటిల్లు
చునికిఁ దెలుపు చుండ నుత్తర సనుదెంచె, నలరువిలుతుపువ్వుటమ్ము వోలె. 245

ఆ. వచ్చి కొలువుసొచ్చి నెచ్చెలిపిండు నం,తంత నిలువఁ బనిచి యల్లనల్లఁ
గదిసి ప్రౌఢవనితకైవడి ముద్దియ, ముద్దు పుట్టఁ దనకు మ్రొక్కుటయును.

---

1 హేమచిత్రితలసద్ధర్ష్మం. 2 బ్రేంఖణంబు...బ్రేరణియును 3 కనువు...జిగి యొక్కి

చ. తిగిచి కవుంగిలించి జగతీవిభుఁ డక్కమలాయతాక్షి నె
మ్మొగము మొగంబునం గదియ మోపుఁ గరాంగుళులం గపోల మిం
పుగఁ బుడుకుం బొరిం బొరి నపూర్వవిలోకన మాచరించుఁ గ
ప్పగుమృదుమాళి నుజ్జ్వలనఖాంకురచేష్ట యొనర్చు నర్మిలిన్. 247

వ. ఇవ్విధంబునం దనగాదిలికూఁతు నుపలాలించి బృహన్నలదెసం గనుంగొని సాదర దరహసితరుచిరాననుండై యిమ్మగువ నీకు నాటగఱపం దగుపాత్రం బగునే యని యడిగి తత్ప్రీతివచనంబులయందలి నాగరికత్వంబునకుఁ జిత్తంబు రంజిల్ల మధుర సల్లాపంబునేసి కర్పూరసహితం బగుతాంబూలంబు వెట్టి చిత్రంబు లగు చీనాంబ రంబు లిచ్చి మణిమయంబు లగునాభరణంబు లొసంగి సంభావించి యవ్విభుండు.

అ. నీవు చతురమతివి నీకు నిక్కన్నియ, నప్పగింప నేల యైన నాదు
హృదయ[1]మతులు దీనియెడఁ గడు నార్ద్రమై,యుండుఁ గానఁ జెప్పకుండరాదు.

క. నెచ్చెలులతోడ నెంతయు, మచ్చిగఁ దనయిచ్చ నాడ మరగినయది యై
విచ్చలవిడి నింతకు ము, న్నిచ్చెడియ మెలఁగుశీఁ యొఱుఁగుదు సుమ్మీ. 250

ఆ. బాల గేళిమాఁదిభరము గ్రమంబున, విడువఁ గళలయందు వేడ్క సొనిపి
నయముతోడ నర్తనంబుల శిక్షింపు, నెలఁత కేడుగడయు నీవ కాదె. 251

చ. అని యుచితంబుగాఁ బలికి యంగనహస్తముఁ బట్టి తక్కరం
బునఁ గదియించి నీగురువుఁ [2]బోల్తి తగం గొనియాడు మెట్లు సె
ప్పె నటుల భక్తిమై నడపు పెం పెస లారఁగఁ గూడుగూర చం
దనకుసుమాదులుక నడపి తప్పక యూరసి గారవింపుమీ. 252

ఆ. ఎల్లచుట్టములును దల్లియుఁ దోడును, జెలియుఁ బరిజనంబుఁ జెలువ నీకు
గురువ యింక నొక్కకొఱఁతయు లే దిందుఁ, జేరి బ్రదుకు బుద్ధిగౌరవమున. 253

క. మనయింట నిచ్చ టచ్చో, టన కెచ్చట నైన నీబృహన్నల మెలఁగం
జనియెడుమానిసి దనమన,మున కిమ్మగునట్టిచరితమున వర్తించున్. 254

నకులుఁ డశ్వపాలకుఁ డై విరటుఁ గొల్వ వచ్చుట.

వ. అని యిత్తెఱంగున నయ్యురువుర నొండొరులకు నప్పగించి పుచ్చినయనంతరంబ నకులుండు. 255

ఉ. అంబుజముల్ సముద్యదరుణాంశునిఁ గన్నవిధంబునఁ వికా
సంబున నుల్లసిల్లి జనచారువిలోచనముల్ నిజోజ్జ్వలాం
గంబున కర్థిమై నభిముఖంబులుగాఁ జనుదెంచి దైవయో
గంబున భూవిభుండు దురగంబులఁ దేరఁగఁ బంచి చూడఁగన్. 256

వ. ఆస్థానంబున నేర వచ్చి భూటకంబుల నుపలక్షించుచున్న నన్న రేంద్రుండు గనుం
గొని పరిజనంబుల కతనిం జూపి. 257

---

1 మలరు. 2 బోటి.

క. ఇతఁ డెవ్వఁ డొకొ్కరూపు ని,గతిశయమై మనమునకుఁ బ్రియం బొసఁగెడుఁ జూ
చితిరే చి త్తంబు నుదా, త్తత గానఁగ నయ్యోడుక వదనమునభంగిన్. 258

క. తురగంబులఁ జూచువిధం, బరయఁగ నితఁ [1]డశ్వవిద్యయందు నిపుణతా
స్ఫురణము గలవాఁ డగు బం,ధురమూ ర్తి పరా క్రమాన్వితుఁడు గా నోపున్.

క. మీ రెఱిఁగినఁ జెపుఁ డీతని, పే రెఱుఁగనియట్టు లైనఁ బెం పారంగాఁ
జేసం జని యల్లన యొకఁ, డారసి యెఱుఁగంగ వలయు ననుసమయమునన్.260

క. చేరఁ జనుదెంచి పాండవ, వీరుఁడు మత్స్యాధిపునకు వినతుం డై దే
వా రాజవాహనము లగు, వారువముల నరయ నేర్తు వల నేర్పడఁగన్. 261

వ. దామగ్రంథి యనువాఁడ నాకు నశ్వవిషయం బయినవిచక్షణత్వం బెల్లనుం గల
దవధరింపు మని యి ట్లనియె. 262

సీ. అవయవలక్షణం బాయుఃప్రమాణంబు గర్భంబు లింగితాకారములును
మా త్రాంతరము వయోమానంబు దేశకాలోచితాహారప్రయోగభంగి
జాత్యనురూపశిక్షావిధి క్రమగతి వ్యాయామ[2]సాత్మ్యప్రవర్తనంబు
ప్రమదవిషాదాదిబహువిధచి త్తధర్మము పోషణప్రకారము చికిత్స

ఆ. పరిచితములు ధరణిపాల నీముందట, రూపురేఖ మెఱయఁ జూప నేర్తు
బవర మైన నాకుఁ బని యేమి యనఁ జేతి, బలిమికలిమి నెఱపఁ దలఁపు గలదు. 264

క. నీకుఁ దగుపదవి యిచ్చెద, నాకలిమికి నెల్ల రక్షణం బొనరింపం
గాక హయశిక్ష[3]కుఁడ వగు, నాకొలఁదియె యిట్లు పలుకు టనుచిత మరయన్.

ఆ. అనుడు నకులుఁ డిట్టులను దేవ తమతమ, నేర్చుపనులవెంట నెగడి బ్రదుక
వలయుఁ గాక [4]నగరఁదలపు దప్పినమెలం, కువల కలుపు లియ్యకొనుట దగునె.

ఉ. ధర్మసుతుండు వెంచె ననుఁ దాన తురంగమశాస్త్రశిక్షకుం
గర్మథుఁ జేసి యాత్మశురగంబుల కెల్లను నన్ను యుక్తుఁ గా
నర్మిలి నిల్పి యీగియుఁ బ్రియంబును నాయెడ [5]నాఁటినాఁటికిం
బేర్మి వహించుచుండ నడపెం దనతమ్ములలోనివానిఁగాన్. 267

క. ఆవిభుఁడు రాజ్యసుఖలీ,లావిముఖత వెడలి బంధులం దొఱఁగి యథే
ష్టావాసత బ్రుంగుడువడి, పోవుట నెచోట్టఁ గడుపుఁ బ్రోతునొ యనుచున్.

క. తిరిగి తిరిగి లోకో త్తర,చరితుఁడు సుజనుండు మత్స్యజనవిభుఁడు యుధి
ష్ఠిరునట్ల యనఁగ విని నినుఁ, గర మనురాగమునఁ గొలువఁగా నియ్యెడకున్.

క. చనుదెంచి కాంచి నానే,ర్చిన తెఱఁగున విన్నపంబు సేసితి నన్నుం
బనిగొనఁ దలఁచిన డినేలె, దనుమానము గలిగెనేని నరిగెద నధిపా. 270

---

1 డశ్వళిక్ష. 2 సత్వ ; సాత్వ (ధ్య). 3 కుండ (న)ను, నా. 4 (నగరె)...కల్పు (వ్రాత ప్రతులం దలఁపు లనియ యున్నది.) 5 నాఁడు నాఁటికిం.

వ. అనవుడు. 271

ఉ ఆనరనాథుఁ డి ట్లనియె నశ్వములం బరికించి యున్కి యిం
పేనిఁ దురంగశాలలకు నెల్లను ముఖ్యుఁడ వై తదీయనా
నానియతప్రకారకరణంబులఁ ద్రిమ్మరు చున్నవారి ము
న్నే నెటు లట్ల నీ వరసి యిచ్చెమెయిం బనిగొమ్ము నెమ్మితోన్. 272

క. అని చెప్పి యధికసమ్మా,ననపూర్వముగాఁగ మత్స్యనరపతి మాద్రీ
తనయుఁ దగ నిలిపె నాతఁడు, దనమదిఁ బ్రియ మందె నతనితమ్ముం డంతన్. 273

సహదేవుఁడు గోపవేషంబున విరటుఁ గొల్వ వచ్చుట.

క. [1]భావన శాంతత్వము నిజ,భావంబున నూష్మలతయుఁ బ్రకటంబులు గా
నావిధుఁడు మనుజవేషం, బై వచ్చెనొ శిఖి శరీరి యయ్యెనొ యనఁగన్. 274

క. [2]తలుగులపొది యొకదెసఁ బె, య్యలదామెన యొక్కవలన నను వై యుండన్
మొల మోపి పెకుక్కచుట్లన్, బలుద్రాటం జుట్టి గోపభావం బలరన్. 275

చ. నునుసెలగోల సేకొని మనోహర మై తన మేను రాజుచూ
పును బ్రజనూధ్కూలం దిగువఁ బుష్కరపత్త్రనిభంబు లైనలో
చనముల మూర్తి దెల్వఁగ ససంభ్రమతం జనుదెంచె నల్ల న
ల్లన వెడభీతి దోఁప జనులన్ వెగ డయ్యెడుదృష్టిఁ జూచుచున్. 276

వ. ఇట్లు వచ్చి మత్స్యమహీవల్లభు నంతంతం జేరి వినయావనతుం డగుచు ని ట్లనియె.

క. నీపసులఁ గావఁ బెట్టుము, [3]భూపాలక నన్ను నేను బూని యరసినన్
గోపంక్తులు రుజ వడ వొరు, చేపడ వెన్నఁడును డప్పిఁ జేడ్పడ వెచటన్. 278

తే. తొఱఁగుపో కుండ మెకములు గఱవ కుండఁ
బాఁడి దఱుఁగక యుండ నాపాటిగొల్ల
లిచ్చు మెచ్చు నీదృష్టికి నెక్కఁ గదుపు
నరయ నేర్తు న న్నేలుము ధరణినాథ. 279

వ. అనిన విరాటుండు పాండవావరజున కి ట్లనియె. 280

ఉ. ఎక్కడిమాట గొల్లతన మించుక యేనియు లేదు నీదెసం
జక్కనిమేను నీగఱువచందముఁ గాంతియుఁ జూడ వచ్చినన్
నిక్కవ మీవు సూర్యశశినిర్మలవంశజు లైనరాజులం
దొక్కమహానుభావుతనయుండవు గా వలయున్ నరోత్తమా. 281

ఆ. వలయుపదవియందు నిలిచి నారాజ్య మం,తయును జక్కఁబెట్టి నయము విక్ర
మంబు నడపునంతమానిసి నై యుండి, కుచ్చితంపుబ్రదుకు గోరఁ దగునె. 282

వ. ఉత్తమవాహనంబులు మహనీయాయుధంబులు నిచ్చెద మత్స్యదేశంబున భవ
దభిమతస్థలం బొసంగెద మదీయమండలనేనాపరిపాలనంబు నేసి వర్తిల్లుము 283

---

1 పావనశాంత. 2 పలుపుల. 3 భూపతిలక ... జేడ్పడ వెందున్,

క. అనవుడుఁ బొండునృపాలక, తనయుఁడు మ్రొక్కుచు విరాటధరణీశున కి
ట్లను హీనకులుఁడ బాలుఁడ, మును నాగరికంపుఁగార్యములవెర వెఱుఁగన్. 284

ఆ. పసులఁ గాచి కాని బ్రదుకఁ గౌరవులప్రాఁ, తలము మున్ను నేను ధర్మపుత్ర
పశుగణంబు నెల్లఁ బాలింతు నమ్మహీ,వరునిచిత్తమునకు వచ్చువాఁడ. 285

వ. తండ్రిపాలుం డనం బరఁగినవాఁడ నాచేతం గ్రేపులు పురాణించుటంజేసి కొం
డొకకాలంబునన కడుపులం బెనుతు నే నగు నని క్రైకొనిన యాఁబోతుపంచి
తంబు మూర్కొనినను బైగాలివీచినను గొడ్డున క్రైనం జూలు నిలుచు నుంగిడి
యదురుఁ ద్రిక్క యనువానికి నావేరు నెప్పినం జాలు మఱియును బసికి
వలయు తెఱంగులెల్ల నెఱుంగుదు వే యొక్కపనికిం గాను గాని యే నీవెంట
నీమనసు వడయం జాలుదు నావలనం బ్రయోజనంబు గొనపలయు నేని నొండు
మాటలు దక్కి పసులం బరికింప నియోగింపుము. 286

చ. అనుటయు నెట్టకేలకు ధరాధిపుఁ [1]డట్టుల కాక యంచు నా
తనివదనంబు సూచి యుచితం బగునేనిఁ బ్రియంబ యేని నె
ట్లును గురుకార్యవర్తనములుఁ రుచియింపక యుండునేని గో
ధనముల కెల్ల రక్షణముఁ దత్పరతం దగఁ జేయు ముఖ్యతన్. 287

క. మున్ను గలగోపవర్గము, నిన్నుం గని కొలిచి భక్తి నీపని సేయఁ
మన్ననమానిసి వై నీ, వున్నం గడు మేల కాక [2]యొప్పమి గలదే. 288

వ. అని పలికి యతనియభిమతంబు సలిపి నిలిపె న ట్లయ్యేవురును విరటుం గొల్చిరి
తదనంతరంబ. 289

క. గారవమున నిజదేశా,చారము మై [3]సల్లి యున్నజడ యగుకబరీ
భారంబు విచ్చి తిరముగ, సై రంధ్రీజాతివేషసముచితభంగిన్. 290

క. వలపలిదిక్కునఁ కించుక, మలఁగంగాఁ [4]దుఱు మిడి కుఱుమూపుడుఁబుట్టం
బలవడఁ గట్టి జరఠవ,ల్కలమున నెవ్వోఁగుఁజన్నుఁగన గప్పి తగన్. 291

క. పరిచారికాత్వరేఖా, పరిణతి దనమేన నచ్చు [5]వడుభావనకుం
దిర మై తలకొనునంతగ,కరణముతోఁ బురము ద్రుపదకన్యక సొచ్చెన్. 292

వ. ఇట్లు సొచ్చిన. 293

సీ. పఱమొయిల్ గప్పినఁ బొడతీ నునుఁగాంతి గదలినయమృతాంశుకళయుఁబోలెఁ
బెనుమంచు మూఁదఁ బర్వినవికాసము దప్పి చెలువు గుందినసరోజినివిధమున
ధూమంబు వొదివినఁ దుఱుఁగలిమెఱుఁగులు నలఁగి మాసినదీపకళికపగిది
ధూళి వ్రైఁ బొరసినఁ దొంగలించుట మాని లావణ్య మెడలినలతికభంగి

---

1 డట్టగుఁ గాక. 2 యొప్పగునదియుఁ. 3 నమరి...విచ్చి తుఱుముగ. 4 దుఱుము కుఱుచ (లు) ...జటావ,ల్కల...నవ్వోఁగుఁజన్నుఁ; నునుబిగువుఁజన్నుఁ. 5. పడ.

తే. గంధకారికా వేషంబుకతన మూ ర్తి,యుజ్జ్వలత్వంబు మఱునడి యుండఁ బొండు
తనయమహిషి యంచితగతిఁ జనఁగ రాజ,వీథిఁ బౌరజనంబు లవ్వెలఁదిఁ జూచి.

ఉ. రోహిణి యొండె నొండెను నరుంధతి గాక మనుష్య [1]జాతియే
యీహరిణాక్షిచెల్వమున యే డ్తెఱ చూడ్కులు నాఁచికోల కా
దా హితగౌరవం బగుశుభాంగముఁ దేజముఁ జూడ బుద్ధిసం
దేహముఁ బొందుచున్నది సతీజన మిట్టిదె యొజ్జగంబులన్. 295

వ. అనుచు నంతంతం జేరి 296

క. నీ వెవ్వ రేమిపనికై, [2]యేవలనికిఁ బోవు చునికి యిది నావుడు న
ద్దేవియు సౌముఖ్యము సం,భావనముం దోఁప నుచితభంగిం జెప్పెన్. 297

ఆ. ఏను గట్టువాలుదాన నా కెవ్వరు, గడుపుకూడు వెట్టి కట్టఁ జీర
యిచ్చి సాకతమున నేలుదు రట్టివా, రలకుఁ బనులు నేసి మెలఁగుబుద్ధి. 298

క. వచ్చితి ననవుడు విని జను, లచ్చెరువును సందియంబు [3]నడ రెడుమదితో
నిచ్చెలువ గడుపుకూటికి, నెచ్చట నే నిలుచునట్టి యిది పలు కగునే. 299

వ. అనుచుం గనుంగొనుచు ముసరికొ(ని చ)ను చుండం బొంచాలరాజనందన
రాజమందిరంబుచక్కటికి నరుగునవసరంబున 300

క. ముద మొదవ రమ్యహార్మ్యము, తుదినిలువునఁ బ్రణయసఖులతోడ విహారా
స్పద మగునెలవున మెలఁగెడు, సుదేష్ణ తజ్జాలకములఁ జూచెం బ్రీతిన్. 301

వ. ఇత్తెఱంగున మత్స్యరాజమహిషి ద్రౌపదీదేవి నాలోకించి కుతూహలంబున.

ఉ. ఎక్కడనుండి యెక్కడకు నేఁగెడినో యిది యొక్కకాంత రూ
పెక్కుడుపెంపుసొంపు మన కేర్పడుచున్నది దా వినీత యై
స్రుక్కుచు నీచభామినులచొప్పునఁ బల్కెడుఁ బౌరులుం గడుఁ
వెక్కస మంది చూచెదరు వేగమ తోడ్కొని రండు నెమ్మితోన్. 303

క. అని పలికి పనుపఁ బ్రౌఢాం,గన లిరువురు వోయి ద్రుపదకన్యకతో ని
ట్లనిరి విరాటుమహిషి నినుఁ, దనపాలికిఁ బిలువఁ బంపె దయ [4]పెం పెసఁగన్.

వ. అనవుడు 305

క. [5]తనతలసీర యరసి య,వ్వనితారత్నంబు వినయవైభవము సతీ
తను వొందినచందంబునఁ, జనియెం గేకయసుతానుచారికలబడిన్. 306

---

1 మాత్రయే...గాచికోలు ... సతీజను లిట్టిరె 2 యేవలనం: యేవెంటం ...స,ద్భావంబును. 3 నండెడు; నలరెడు...నైన నిలుచునటె యిది తగ వగునే. 4 చిగురొత్తఁ.

5 'తన పిలిచినపనియారసి', 'తనతలఁపు నెరసె నని' అని యొకటిరెండు నూత్నముద్రితములు. 'తన తలసీర యరసి' అనునది మూలమున 'ఏకవాససమ్' అని యుండుటచేతను, అందు మేలిముసుఁగు ప్రస్తావమే లేనందునను, తలసీరలోని సాదేశాశ్లిష్టముచేతను సమంజసము కాదఁట. 'అవ్యాజేప' న్యాయముచేఁ గూడ నిది బాగేకాని 'ఏకవాసం' అను నియతి 'వలపలిదిక్కునకు' అను పద్యముతో

వ. ఇవ్విధంబునం జని సౌధంబు నుపరిభాగం బెక్కి. 307

సీ. పదతలంబులకెంపు పరఁగినతలము కుంకుమలి ప్త మైనచందము వహింప
నంగంబునునుఁగాంతి యడరినగోడలు వేదులు మణిమయవిధము నొందఁ
దనుఁగవ మెఱుఁగులు [1]గదిరినముందర పుష్పోపహారంబుపొలుపు దాల్ప
వేనలికప్పు పఱ్వి న మీఁదు నీలదుకూలంబు మేల్కట్టుకొమరు వడయఁ

తే. దాను జొచ్చినకతన మత్స్యకీతీశు, నింట నిమ్మెయిఁ గ్రొత్తయొ స్పెసకమెసఁగ
నమ్మహాదేవి యున్నెడ కల్ల నల్లఁ, బొండు రాజతనూభవపత్ని యరిగె. 308

వ. కేకయరాజనందనయును. 309

చ కనుఁగొని గారవంబును మొగంబునఁ గేలఁ బురగ్రప్రసారముం
దనువున నమ్రభావమును దంతమరీచుల సామినిర్గమం
బును దనలోఁ గడల్కొనఁగ భూరితరాదరరేఖ నిందు ర
మ్మనవుడు నంత నంత ద్రుపదాత్మజ నేరి వినీతి నిల్చినన్. 310

క. ఆపాదమస్తకము త, ద్రూపము వీక్షించుచుం గుతూహల మడరఁ
భూపాలమహిషి యి ట్లను, నాపాలఁతుకతోడ నుచిత మయ్యెడుభంగిన్. 311

ఆ. ఎది కులము నామ మెయ్యది యెవ్వరి, దాన వేమిపనికిఁ బూని యిప్పు
[2]డెచటు బుద్ధిదలఁచి యేఁగెద వింతయు, నెఱుఁగఁజెప్పు మాకు మెఱుఁగుఁబోడి.

వ. అనిన విని యాజ్ఞసేని యి ట్లను నేను సైరంధ్రీజాతిసంభూత నభిధానంబు
మాలిని పురుషపంచకసనాథ నై యుండుదు నొక్కకారణంబున నుద్ధతు లగు
విరోధులచేతం బతులసన్నిధిం దలపట్టి యీడ్వంబడి వనంబున కరిగి వ్రతంబుమై
వల్లభసహితంబుగా వన్యాహారంబులం గాలంబు గడపుచు బ్రహ్మచర్యంబు నడ
పితి నిటమీఁద నియమాచరణంబునకు నొక్కసంవత్సరంబు గొఅంత గలదు
నీవు ధర్మవర్తిని వని వినుటంజేసి నానేర్చుపనులవెంట నీకడ నిలువం దలంచి
యిందు వచ్చితిఁ ననవుడు సుదేష్ణ యి ట్లనియె. 313

క. సురగరుడఖచరవిద్యా, ధరకిన్నరయక్షసిద్ధతరుణులలో నీ
వరయఁగ నొక్కత వగు ది, ప్పురికిం జనుదేరఁ గతము బొంకక చెపుమా. 314

క. అనుటయు దరహసితముమో, మునకుఁ దొడవుగాఁగఁబలుకు ముద్దియ యేఁ గృ
ష్ణునిదేవి సత్యభామకుఁ, బనిసేయుదుఁ దొల్లి పిదపఁ బాంచాలికడన్. 315

తే. తగవుమైఁ బరిచారికాధర్మములకు, నెల్లఁ జాలి వర్తించితిఁ దల్లి వినుము
[3]నాకుఁ బ్రాణంబు ప్రాణమైఁ ననున్ను దన్న, కాఁగ భావించి యా దేవి గారవించు.

---

వగళితమగుట చేతను, సుదర్శానుగుణ్యమునుబట్టియుం తలసిరలోనే యాచితి మెఱియుం చున్న దని సూక్ష్మదృక్కులమతము. మఱియుఁ బంచమాశ్వాసముందలి 260 వచనముపలనను పరివ్రాడ్రూపమున్నట్లు దృఢమగుచున్నది.

1 గదిరినముందల. 2 డెటకు బుద్ధి:; డెచట నుండఁ...నిగుయఁబోఁడి. 3 నాదు ప్రాణంబు.

వ. నీవును. 317
క. నీచము లయ్యోడుపనులకు, నాచాలమి యెఱిఁగి మన్ననకుఁ బాత్రముగా
నీచిత్తంబునఁ గైకొని, యాచారము దప్పకుండ నరయుము నన్నున్. 318
వ. అని యిట్లు దేవజాతి యనుసంధియంబు వాయం బలికి మఱియును. 319
క. కలపములు గూర్ప బహువిధ,తిలకంబులు వెట్ట వింత తెరువునఁ బలు[1]పు
వ్వులు గట్టి కట్టి ముద్దుగఁ, దల ముడువఁగ సరులు గ్రువ్వఁ దద్దయు నేర్తున్.
మ. అనినం గేకయరాజనందన ప్రభూతాశ్చర్యమై యిట్లనున్
విను నీరూపము సూచి మానృపతి యువ్విళ్లూరు నే నెమ్మెయిం
బనిగొందుం దగ నింతలుం దగిలి నీపైఁ జూడ్కి నెక్కొల్పి నె
మ్మనముల్ విస్మయ మందఁ జూచెదరు భామా పల్కు లిం కేటికిన్. 321
క. దుర్భర యగునినుఁ గర్కటి, గర్భము ధరియించునట్లు గైకొని నాకై
నిర్భరవిధ్వంసదశా,విర్భవము దెచ్చుకొనుట వెర వై యున్నే. 322
ఆ. అనిన నీతలంచినట్ల కా దేర్పడ, వినుము నాదుపతులు వెరవు లావు
నలఘువిక్రమంబుఁ గలుగుగంధర్వ లే,మఱిరు నన్ను నొక్కమాత్ర యైన 323
క. నీచమతి నన్ను నెవ్వఁడు, సూచిన నారాత్రిలోనఁ జూతురు దెగఁ దా
రాచపలు హరిహరాదులు, గాచిన బలవిక్రమము లఖర్వము లైనన్. 324
క. బంధుశతంబులు శౌర్యము,దాంధము లై శక్తిసంపదాభీలత మై
సింధురసదృశత నున్నను, సంధులసంధు లెడలించి చంపుదు రతనిన్. 325
వ. కావునఁ బురుషులు నాకడం దేఁటి చూడను వెఱతు రదియునుం గాక. 326
క. నాచిత్తము దాదృశులకు, గోచర మే యస్మదీయకులజన[2]సంశి
తాచారమహిమ యట్టిది,యే చెప్పకు తద్విథాతిహీనవచనముల్. 327
చ. మనమున నూఱడిల్లు మనుమానము మానుము సన్ను నేలు మే
పనులు నుదాత్తనాగరికభంగుల నీమఱి కెక్కునట్లు నే
ర్పును భయభక్తులుఁ మెఱయ రూపుగఁ జేసెదఁ దజ్జ్ఞ లైనస
జ్జనులు నుతింప వర్తనము సాధులు వృద్ధులు మెచ్చఁ జల్వెదన్. 328
క. ననుఁ గుచ్చితంపుఁబనులకుఁ, బనుపక యెంగిలికి లోనుపఱుపక తగుమ
న్ననతోడ నరయువారల, కనురాగము నెఱపి [3]నడతు రస్మత్పతులున్. 329
ఆ. అనిన సంతసిల్లి యద్దేవి సైరంధ్రి, నూఱడిల్లఁ బలికి యునిచికొనియె
నంతిపురముచరిత కలవడ మెలఁగుచు, నుండె నవ్వధూటియును ముదమున 330
క. ఇవ్విథమున నయ్యోవురు, నవ్వెలఁదియు సకలజనుల కజ్ఞాతముగా
నవ్విరటుబ్రోలఁ బ్రమదము, నివ్వటిల వసించి రుచితనిభృతత్వముఁనన్. 331
వ. అనిన విని వారలవర్తనం బటుమీఁదఁ జెల్లినతెఱం గెఱింగింపుమని యడిగిన. 332

---

1 ప్రువ్వుల. 2 సంరక్షాచార. 3 కొలుతు.

ఉ బాంధవశాత్ర వాకలితభావభవా భవపాశ[1]బంధసం
బంధవిరామరామ పరిపక్వవివేకనిరూఢభ క్తిహృ
ద్గ్రంథివిభేదనా పరమకారుణికా పరిమాణమూర దుగ్ధ
ఖేంధనపావకాయితసమీహిత చైత్యమహాద్భుతప్రదా. 333

క. అన్నమయత్వాదివిరా, మోన్నత వాజ్ఞనసమూర యోగిస్తో రా
[2]భిన్నాభిన్నాకార, చ్ఛన్నాత్తీయప్రకార జగదాధారా. 334

మాలిని. కమలభవకిరీట గ్రామపద్మావలీసం
గమసుభగపదాబ్జా గాఢశిభ క్తిప్రకార
ప్రముదితమునిశేష్వ ద్భావనాగమ్యరమ్య
క్రమపరిణతమూ ర్తి శ్రేతశాఖాగ్రవ ర్తి. 335

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున విరాటపర్వంబు
సందుఁ బ్రథమాశ్వాసము.

---

1 వల్లికా...ద్గంధవిభేదనా...నిత్య చైత్య మహాద్భుతప్రదా. 2 భిన్నాకారచ్ఛన్నా.
చ్ఛన్నాత్తీయ (నిరూపించినచో రెండును తుల్యార్థకములే). 3 శక్తి.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః

# శ్రీమదాంధ్రమహాభారతము

## విరాటపర్వము, ద్వితీయాశ్వాసము

మదపాంగాలోకన
ధామసకృత్సంగరూఢతాదృశవిభవో
ద్దామాశ్రితలోకా లో
కామయనిర్వారణనిపుణ హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్టియెడ ధర్మసూనుండు సభా జనంబులయుల్లంబులు రంజిల్ల రాజునకు వినోదంబులు వివిధోదాత్తప్రకారంబులఁ జలుపుచు నొక్కొక్కమాటు మధురప్రసంగంబుగా నాడిన నెత్తంబున గెలిచినవిత్తంబులు దమ్ముల కొసంగుచుండు వాయునందనుండు వంటకు మిగిలిన మాంసంబు లమ్మునెపంబున నిచ్చలు సహోదరులకు నిచ్చుచుండు విఖ్యాచ్చుండు సంగీతప్రసంగంబున మెచ్చువడసినకనకాంబరాదులు సోదరులకుం జేర్చుచుండు నకులుండు [1]దురంగంబులగ్రాసంబులం గనినధనంబులు తోడంబుట్టువులకుఁ బెట్టుచుండు సహదేవుండు గోవులం జూచి భూవల్లభుండు సంతసిల్లినసమయంబున సముపార్జితంబు లగుపదార్థంబు లన్నియు నన్నలవశంబు సేయుచు వారలకు గోరసంబులం దృప్తి సలుపు చుండు ద్రౌపది దన్నరసికొని తిరుగు చున్నవీరలం గన్నులారం జూచుచు నుచితంపునడవడి మెలంగు చుండు. 2

తే. ఇట్లు దమతమవర్తిల్లునెడల సకల
జనములకు హృదయానురంజన మొనర్చి
తాల్మి పుయిలోట యడఁకువ తగవు మెలపు
నెఱిదెఱింగు వాటింపంగ నేర్పు గలిగి. 3

క. ఉన్నతఱి వివిధదేశో,త్పన్నులు నద్భుతవిధాయిబలవిక్రమసం
పన్నులు నగుమల్లులు విభ,వోన్నతుఁ డగువిరటుపాల నుద్భటవృత్తిన్. 4

---

1 దురంగప్రసంగంబులం.

క. తమలోన మాటలాడెడు, సమయంబున నొక్కరుఁడు విశాలోరస్కుం
డమితబలుఁడు పంచానన, సమమూర్తిస్ఫూర్తి యధికసంరంభమునన్. 5

వ. అన్నరపతికట్టెదుర నిల్చి మ్రొక్కి భుజాస్ఫాలనంబు నేసి యి ట్లనియె. 6

తే. నేలనాలుగు సెఱఁగుల నృపులకొలుపు, లందు నేను వర్తించితి నవనినాథ
[1]యగ్గలించి నాయెదుర బాహపళించి, కడఁగఁ జాలెడుమల్లులఁ గాన నెందు. 7

చ. అనునెడ వానియుగ్రసమదాకృతియుం బటువాక్యవృత్తియుం
గని విని మల్లులెల్ల భయకంపితమూర్తులు దాల్చి మాఱు వ
ల్కను గను విచ్చి చూడను మొగం బెగయింపను జాల కున్న న
జ్జనపతివేడ్క మ్రోడుపడుచందము గాంచి యుధిష్ఠిరుం డనున్. 8

క. వీనికి మారొక్కనఁ జాలెడు, దానికిఁ దగువాని ధర్మతనయునిపురిలో
నానానియుద్ధలంపటు, నే నొక్కనిఁ గంటి [2]నిపుణుఁ డిందుల కతఁడున్. 9

క. మనబాహసీఁడు వలలుం, డనుశూద్రుఁడు నాకుఁ దెల్ల మధికబలులఁ నో
ర్చినవాఁ డనేకమల్లుల, నిను మెచ్చింపంగఁ జాలు నిజ మిది యధిపా. 10

క. అనవుడు భూపతి పిలువం, బనిచె నతని నతఁడు నపుడ భయభక్తులతోఁ
జనుదెంచి మల్లవర్గముఁ, గని మై వెఱుగంగ నిలిచెఁ గౌతూహలి యై. 11

వ. ఇట్లు నిలిచినపవనతనయు నవలోకించి యవనీవల్లభుం డమ్మల్లముఖ్యుం జూపి
యితనితోడియుద్ధంబునకు సన్నద్ధుండవు గమ్మనిన నతండును ధర్మతనయుకను
సన్న గనుంగొని యమ్మత్స్యవిభునకు వినయంబుతో ని ట్లనియె. 12

తే. అధిప ధర్మజుపాల సున్నప్పు డతని, వేడుకకుఁ దగఁ బెనఁగుదు వింత లైన
[3]జెట్టిమల్లులతో నిప్పు డట్టువోలె, నీదువేడ్కకుఁ బెనఁగెద నేర్చినట్లు. 13

### భీముఁడు మల్లునితో యుద్ధము సేయుట.

వ. అని మెత్తన యియ్యకొని గర్జించి గజాలస్యంబునం బ్రాంగణంబు సొచ్చి భూ
పాలునిముందట భుజాస్ఫాలనంబు నేసి మ్రొక్కి మరలునెడ నంతకు మున్నయ
మ్మల్లవరుండు నరపతియనుమతి వడసి కృతపరికరబంధుం డై యరుగుదెంచి
యచ్చట నునికిం జేసి యతండును ననిలసుతుండును బరస్పరమూర్తుల నవలో
కించి యుద్ధరంగంబుమన్ను ఫాలప్రదేశంబున ధరియించి శరీరంబులపైఁ జల్లు
కొని రెండుచేతుల మునివ్రేళ్లను గొండొక వుచ్చికొని యొండొరులదెసకు
వైచి యున్నతంబు లగునపసవ్యకరంబుల నాకుంచితసవ్యబాహుతలంబుల
నప్పళించుచప్పుళ్లు గలసి యొక్కరుండ మల్లసూచినచందంబున వీతేర వింత
తానకంబుల నిలిచి కదిసిన యప్పుడు వృకోదరుండు. 14

---

1 యగ్గలించియుం బాహువు లప్ప ; యగ్గలించి నాయెదుర చే యప్ప...కడవఁ జాలెడు.

2 నిప్ప డిందుల (నతఁడున్). 3 యట్టె...డట్లవోలె ; జెట్టి...గూడ నట్లవోలె.

సీ. ఉపతాయిలోఁ [1]దన కొదవినతోరహత్తము సూపి ప్రేయక సమదవృత్తిఁ
బాసి క్రమ్మఱఁ జేరు బలువిడి వాఁడు పై నదరిన జరగక యవనిఁ గ్రుంగి
నిలుచు నొత్తొరవున వలచినయప్పుడు గొనిపోవు నవలీలఁ గూల వైచు
జలికి పట్టిస మనుసన్న పునిన్నాణములు దొరకొన్నను ముట్టఁగొనఁడు
తే. కాలిదెసఁ జొర వచ్చుట గానిపించి, యుడుగు సీసానఁ బట్టియు నుప్పళించుఁ
బోవ నిచ్చు మగుడ నేచి పోరఁ జేరు, నెడల సరిసేయ నగుతడ వీక హత్తు.

వ. మఱియు ననేకగతుల యోజలు మెఱయుచుఁ గొండొకనేపు విరాటునకు వినోదంబు సలిపి. 16

ఆ. కచ్చ యమరఁ బట్టి కాళ్లును జేతులు, ప్రేల మత్తగజములీల మెఱయ
ముష్టిబలువు నెఱయ ముక్కొన వాతను, నెత్తు రొలుక మల్లు నెత్తి వైచె. 17

వ. ఇవ్విధంబున విసరి నేలతో ద్రెసి వీపున మండివెట్టిన. 18

క. పెలుకుఱి తాళం బీ మఱిఁ, దలఁచి యనువుగాక ధరణితలముఁ గరతలం
బుల నప్పళించె వాఁడ, క్కొలు వార్వఁగ నీచి మెఱసెఁ గుంతీసుతుఁడున్.

వ. ఇవ్విధంబున మహాబలుపట్టి యాజెట్టి నెట్టన గెల్చిన మత్స్యపతి మెచ్చి తన కిచ్చినధనంబు లచ్చటి(యర్థి)జనంబుల కిచ్చి నిజనివాసంబునకుం జనియె మఱియు నిత్తెఱంగున నతనికి వేడ్క, సలుపు చుండుఁ జిక్కనిమల్లులు లేనితఱి నంతిపు రంబునింతులు సూడ నయ్యవనీకాంతుండు పోరింప శార్దూలశుండాలాదుల తోడ నీడంబోక పెనంగి భంగంబునకుం దెచ్చి మెచ్చించు చుండు. 20

క. పెఱవారలు దమమెలఁగెడు, తెఱఁగులు దొరఁకొన్న వింతతెరువులనేర్పుల్
మెఱయుచుఁ బతిచిత్తము గొన, నొఱపు గలిగి మాన్యవృత్తి నుండుదురు దగన్.

వ. ఇట్లు పాండవులు పాంచాలీసహితంబుగా విరాటునగరంబున వర్తించుచుఁ గతి పయదినంబులు గొఱంతగా నేఁడుకాలంబు గడపినసమయంబున మత్స్యపతి మఱందియు దండనాథుండును గీచకాగ్రజుండును రూపాభిమానియు నానా భరణధరణశీలుండును దుర్వినదగ్ధుండును బలగర్వితుండును నగుసింహబలుండు దనయప్పసుదేష్ణకు మ్రొక్కం జనువాఁ డద్దేవి కనతిదూరంబున నున్నద్రుపద రాజనందనం గనుంగొని. 22

ఉ. అక్కజ మైన[2]చెల్వమున నాత్మకు ప్రేఁ గయి పొల్చుపొ ల్తిపై
నెక్కొనుచూడ్కిఁ గ్రమ్మఱుప నేరక యూరక నిల్చెఁ గాముచే
జిక్కిననెమ్మనంబుఁ గడుఁ జేడ్పడ మానముఁ జేష్టితంబులం
దక్కినయంగముం దలఁకుదైర్యము నై యతఁ డప్పు డయ్యెడన్. 23

---

1 గొన కొద...నడరినఁ బెఱుగక...వలసినయప్పుడు...పోయి యవలీలఁ...మఱ్ఱిగొనఁ ...గానిపించు, నుడుగు; గానిపించి, యడుగు...నప్పళించిఁ...లేచి పోవఁ జేరు, వెడల...నగు నెడ వీఁక. 2 రూపమున.

తే. ద్రౌపదీరూప మనునురిఁ దగిలి తనదు,హృదయ మనుమృగమ త్తఱినుదిలగొనుచుఁ
గాముఁ డనుబల్లిదపువేఁటకానిబారిఁ, బడుటకెంతయు నాసింహబలుఁడు దలరి.

వ. నిజాంతర్గతంబున. 25

ఉ. ఎందును నిట్టిరూపు నరు [1]లెవ్వరుఁ గాంచిరె నాక కాదు సం
క్రందనసూతికిం దగిలి కన్గొనఁ జాలదె దీన నిందిరా
నందనునాజ్ఞ యేచి భువనంబులఁ బ్రబ్బదె యిత్తలోదరిం
జెందఁగఁ గాన్పు గాదె ఫలసిద్ధి పురాతనపుణ్యబుద్ధికిన్. 26

సీ. [2]ఇయ్యింతిప్రాపున నయ్యనంగుఁడు పార్వతీశు నైనను దక్క నేల కున్నె
యిన్నాతిచెలువంబు గన్నశచీప్రియుం డైనను గనుకలి నవయ కున్నె
యిత్తన్వి కెన లేమి కెదిరి పన్నిదము భాషావిభుతో నైనఁ జఱువ రాదె
యిత్తలోదరిజీవితేశున కిందిరాపతి నైన మెచ్చక పలుకఁ జనదె

తే. కుసుమబాణునిబాణముల్ గూడ నైదు, గరఁగి నేరిమి వాటించి కరువు గట్టి
పోసి చేసి చైతన్యసంపుటము దగ ఘటించెనో కాక యిట్టిచేడియలు గలరె.

క. ఈనెలఁతఁ గన్నమన్మథుఁ, డైనఁ జిగురుగొడుగుఁ బువ్వుటమ్ములపొదులుక్
లోనుగ [3]సెజ్జలు నేయం, దా నియఁపండె విరహతాపముపేర్మిన్. 28

వ. అని వెండియు. 29

సీ. దీనిజన్మంబునఁ దేజంబు నొందిన యింతియుఁ బతియును నెవ్వరొకొక్క
దీనినామాకృతిగా నోఁచి పడసిన యిం పగువర్ణంబు లెవ్వియొకొక్క
దీనివల్లభుఁ డనఁగా నిల సొబగుసొం పెసఁగ వర్తిల్లువాఁ డెవ్వఁడొకొక్క
దీనివసించుటఁ దా నొప్పి పెంపున నేపారుమందిరం బెద్దియొకొక్క

ఆ. దీనిఁ బొందఁ గాంచుతెఱఁగు నా కెయ్యది, యొకొక్క యిట్టిపనికి నూఱ [4]డిల్లి
తోడుకొనఁగ నిచట నీ డగుచుట్టంబుఁ, దడవి యెట్టులొకొక్క పడయువాఁడ.

చ. అని యని యుగ్గడించు ధృతి యల్లల నాడినఁ దల్లడించుఁ బై
కొనుతలపోఁత నించు మదిఁ గోర్కలు పేర్చిన నప్పళించు నె
ట్టన తెగ నగ్గలించు నచటఁ జనులం బరికించు బుద్ధి దూ
లిన వెస నెంతయుం గళవళించు మనోజవికారమగ్నుఁ డై. 31

క. మాసినచందముఁ దనుఁ గని, రోసినడెందంబుఁ గల[6]తరుణి నెఱుఁగఁడ బి
ట్టేసినమదనునిచే ధృతి, వాసిన బెగ డొందు సింహబలుఁ డట్టియెడన్. 32

సీ. వెఱవక ననుఁ జూచె వీఁ డని యెదఁ గలుషించిన నొండొండ చెమట వొడమ

---

1 లెక్కడఁ...దీని సిందిరా...వృద్ధికిన్. 2 ఈయింతి...నాయనంగుం డేచి పార్వతీశ్వరు నైన నోర్వకున్నె...గనుకని నలి(ల)య...పోసి విధిచేసి చైతన్యపుటము; ప్రోదిచేసి చైతన్యసంపుటము. 3 సజ్జలు. 4 డిల్ల; డించి తోడు గాఁగ. 5 పోరగించు...బుద్ధి మాలిన దెస; వెస. 6 తరుణిచేఁ గడు బి,ట్టేసిన.

ననుచితకృత్యంబు లాచరించువిధాతృబలిమికి నివ్వెఱపాటు దోఁప
నిచ్చట దిక్కు లే రెవ్వరు నా కనుభయమున మేనఁ గంపంబు వుట్టఁ
జేయంగ నేమియుపాయంబు లేమి నాననమున వెల్లఁదనంబు గదుర
తే. నున్న పాంచాలిఁ గనుఁగొని యన్న రాధ
ముఁడు వివేకవిహీనుఁడై ముదితుఁ డగుచు
మదనవికృతియకాఁ దనమదిఁ దలంచి
రాగసాగరపూరనిర్మగ్నుఁ డయ్యె. 33

వ. అయ్యవసరంబున. 34

చ. పొలఁతుకకాంతి యింత పొలి వోవఁగ నీ [1]కెసలారఁ దార ని
శ్చలతఁ గడంగి క్రోలికొనఁ జాలుటఁ గీచకముఖ్యలోచనం
బులు నయనం ప్రధాన మమపూర్వవచస్థితి దప్ప కుండఁగా
నెలమి వహించె దక్కుఁ గలయింద్రియవర్గము ధిక్కరించుచున్. 35

క. అప్పయుఁ బరిజనములుఁ దనుఁ, దప్పక కనుఁగొనుచు నుండఁ దగ వేది కరం
బొప్పనితమకము చిత్తముఁ, గప్పికొనుట నుత్తలంబు గదురఁగ నచ్చోన్. 36

సీ. తన్వంగిమవ్వంపుఁ దనులత నెసఁగెడు నునుఁగాంతివెల్లువ మునుఁగఁ బాఱఁ
గిసలయహస్తకెంగేల నేపారుక్రొమ్మిం చనులే యెండ మిగులఁ బర్వఁ
గమలాస్యముద్దుమొగంబులేమెఱుఁగుల మొత్తంబుపరి చుట్టు ముట్టికొనఁగ
ధవళాక్షితొంగలితఱచుతెప్పలచెన్ను కప్పనుచీఁకటి గవియుదేర
తే. బెగ్గలం బంత కంతకు నగ్గలింప, నొదవుచెమటతోఁ జిత్తంబు నెదరి యొందు
మెలఁగఁ దలఁపేదియాసింహబలుఁ డసంగు, పట్టియాడెడుజంత్రంబుపగిదినుండె.

### కీచకుఁడు సుదేష్ణవలన ద్రౌపది తెఱం గెఱుంగఁ గోరుట.

వ. ఇట్లు కందర్పదర్పగోచరుం డైనకీచకుండు నిజసహోదరివలన నక్కోమలికల
రూపు దెలియం దలంచి దానిదెసం దగిలినదృష్టి యెట్టకేలకుం దిగిచికొని చని
యద్దేవికిం బ్రణమిల్లిన. 38

క. కాంచనపీఠము వెట్టఁగ, బంచి ప్రియము చూడ్కి ముసుఁగువడఁ దను సంభా
వించునెడ నాతఁ డప్పకుఁ, బొంచాలిం జూపి [2]వేగపడి యిట్లనియెన్. 39

ఉ. ఇయ్యరవిందగంధికుల మేమి చరిత్రముచంద మెట్లు వే
రెయ్యది నాథుఁ డెవ్వఁ డిది యెచ్చట నెప్పుడు నుండు నిప్డు దా
నియ్యెడ కేఁగుదేవలయు టేపని నేయఁగఁ బూని దీనిపై
నెయ్యముకల్మి యేకొలఁది నీమది కింతయు నాకుఁ జెప్పుమా. 40

క. అనవుడు నయ్యంగన యితఁ, డనంగశరదళితహృదయుఁ డయ్యె నకట యీ
తనిచిత్తవృత్తి మరలుప, ననురూపం బగునుపాయ మది యెయ్యదియో. 41

---

1 కటు పెంపుతోడ. 2 వెగడుపడి.

వ. అని తలంచుచుఁ గీచకునిమాటలు గీటునం బుచ్చి యొండుపలుకులు జరపిన నతండును స త్త్వహీనుండు గావున సత్వరం డై క్రమ్మతి ద్రౌపది యున్నయె డకుం జని యాసమీపంబున నట్లాడుచు నమ్మానవతితో ని ట్లనియె. 42

క. ఇవ్వాసుమతి నేపొలఁతుల, కివ్విధమునఁ జెలువు గలదె యెన్నండును నీ
వెవ్వారితనయవు నీపతి, యెవ్వఁడు వే రేమి సెప్పు మిందునిభాస్యా. 43

వ అనిన నప్పలుకులు వినియు వినమి భావించి యప్పాంచాలి నిర్వికార యై యూర కున్న నచ్చపలుండు వెండియు ని ట్లనియె. 44

సీ. తెలిగన్నుఁగవకాంతి పొలు పార నించుక గను విచ్చి చూచినఁ గాదె యబల
చెలువంపునెమ్మోము నెలమిసొం పినుమడి గా నల్ల నవ్వినఁ గాదె యింతి
దంతమా క్తికరుచి దలకొన మఱుమాట వలికినఁ గాదె యుత్పలదళాక్షి
యుల్లంబుసరసత దెల్లంబుగా లీలఁ గైకొన్నఁ గాదె పంకరుహావదన

ఆ. యనుచుఁ జూచుఁ [1]జేరు నమ్ముగ్ధపలుకులు, వినఁగఁ గోరుఁ గేలు దనదుకేలఁ
గీలుకొలుపఁ దలఁచుఁ గీచకాధముఁడు ని,జానుర క్తి దెలుప నప్పళించు. 45

వ. ఇట్లు దాన తమకంబున [2]వడిగొనుచు నిప్పు డయ్యంగన యింగితం బూహింప వెరవు మాలి మఱియును 46

సీ. సుదతి [3]నీమై చక్కఁజూచుట కోడెదఁ గనుఁబాటు వొరయునో యని తలంచి
మదిఁ బొనర్చిమాట మగువ నీపెంపునఁ గుదిసి నానాలుకతుదికి రాదు
పడఁతి నీకరములు పట్టంగఁ దివిరి శంకించి వడంకెడుఁ గేలు సూడు
నెఱి నిట్టి దని యింతి నీనెమ్మనం బెన్ని భంగుల నరసినఁ బట్టువడదు

తే. చెలువ యింక నొక్కించుకసేపు నీ వ
నాదరంబున నెప్పటియట్ల యున్న
మస్మథుఁడు సమయించిన మగుడ నన్నుఁ
బడయ వచ్చునె యెన్నియుపాయములను. 47

వ. అని తనయభిలాషంబు దేటపడం బలికిన నబ్బోటి కలుషించియు దుర్వారం బైనపరిభవవికారంబు దోఁప కుండఁ దన్నుం దాన యుపశమించుకొని వీఁడు దురభిమాని యై యున్నవాఁడు వేగిరపాటు వలను గాదు [4]వెరవుతోడన తప్పించుకొనవలయు నని తలంచి యతని కి ట్లనియె. 48

క. నాయున్న బౌము దలఁపవ, యీయొడ లీచీర యిట్టి యేవపుఁజందం
బోయన్న మదనవికృతిం, జేయు ననుట యెంతయును నిషిద్ధము గాదే. 49

తే. చనునె యిమ్మాట లాడ సజ్జనుల కాఁడుఁ, బుట్టువులతోడ నీవును బుట్టినాఁడ
వట్లుఁ గాకయు హీనవంశాభిజాత, [5]నై పతివ్రత నగు నన్ను నడుగఁ దగునె.

---

1 గేరు. 2 మల్లడిగొనుచు. 3 ని నెమ్మోము...మది నిగిర్చిక...పడఁతి నీ కెంగేలు. 4 నెరుపు తోడ. 5 (నైన పతివత్ని...) నై పవిత్రతను నగు నాకు నడవఁ దగునె; నై పతివ్రత...నట్లు దగునె.

క. అని వీడఁగఁ బల్కిన న,మ్మనుజాధముఁ డంతఁ బోక మదనోన్మాదం
బునఁ దన్ను నెదిరి నెఱుఁగక, వనితకు ని ట్లనియె గారవంపుఁబలుకులన్. 51

సీ. నెత్తమ్మిరేకుల మెత్తఁదనము దెచ్చి యచ్చునఁ బెట్టిన ట్లంద మొంది
చక్రవాకంబులచందంబు గొని వచ్చి కుప్పలు నేసిన ట్లొప్పు మెఱసి
చందురునునుఁగాంతికం దేర్చి కూర్చి బాగునకుఁ దెచ్చినయట్లు గొమరుమిగిలి
యళికులంబులకప్పు గలయంతయును [1]దెచ్చి నారు వోసినభంగి నవక మెక్కి-

తే. యంఘ్రితలములుఁ గుచములు నాననంబుఁ
గచభరంబును ని ట్లున్న రుచిరమూ ర్తి
యనుపమానభోగములకు నాస్పదంబు
కాదె యీ త్రిప్పు లేటికిఁ గమలవదన. 52

తే. నీవు దుర్జాతి గామికి నీవ సాక్షి, పరసతీసంగమున వచ్చుపాపమునకు
నోరుతును గాని నైరింప నోపఁ బచ్చ, విలుతుతూపులతాఁకున కలరుఁబోఁడి.

క. [2]అనునప్పలుకుల కయ్యం,గన కోపము గదిరి నీచుగావున జంకిం
చినఁ గాని మెత్తఁబడి పోఁ, డని మనమునఁ దలఁచి యిట్లు లనియెం బెలుచన్.

### ద్రౌపది గీచకునితోఁ బరుషవాక్యంబులు వలుకుట.

శా. దుర్వారోద్యమబాహువిక్రమరసాస్తోక ప్రతాపస్ఫుర
ద్దుర్వాంధప్రతివీరనిర్మథనవిద్యాపారగుల్ మత్పతుల్
గీర్వాణాకృతు లేవు రిప్పు నిను దోర్లీలక వెసం గిట్టి గం
ధర్వుల్ మానముఁ బ్రోణముం గొనుట తథ్యం బెమ్మెయిం గీచకా. 55

తే. అనుఁడు నతఁ డిట్టు లనియె నా[3]యతులబాహు
బలముఁ జెనయంగ భవదీయపతుల కారు
మూఁడులోకంబులందు నెవ్వాఁడు లేమి
నిక్కువం బింత నమ్ముము నీరజాక్షి. 56

వ. అనిన విని సైరంధ్రి సైరణ దక్కి ధిక్కరించి యి ట్లనియె. 57

క. చనుఁ జన దని చూడక యం,దనిమ్రాఁకులపండ్లు గోయఁ దలఁచుట హితమే
మును చెడినరావణాదుల, విని యెఱుఁగవె యెన్నఁడును వివేకవిహీనా. 58

తే. ఇవ్విధంబునఁ బలికిన[4]యింతిపలుకు, గాన నేరక తమయప్పకడకు మగుడ
నరిగె నెవ్వగమనమునఁ బిరిగొనంగఁ,జిన్నఁబోయిన మొగముతో సింహబలుఁడు.

క. చని మదనాగ్నిజ్వాలలు, దనుకఁగ నిట్టూర్పుగాడ్పుదందడి నిగుడం
దను నూఁర్పఁగ సఖి దోర, కొనమికి వెనుఁబడుచుఁ గీచకుం డాసతితోన్. 60

వ. ఏ నప్పుడు నీకుం జూపి యన్యాయనామధేయంబు లడిగినయప్పాలఁతివలనం

---

1 బుచ్చ. 2 అనుపలుకుల కయ్యంగన, ఘన కో; అని పలికిన పలుకుల కం, గన కో. 3 యలఘు...లేఁడు, నిక్కువం. 4 నింతపట్టు...మనముతో సింహ.

జిక్కి చి త్తం బు త్తలపడు చున్నయది యిట మీఁద నీవ యెఱుంగు దయ్యింతి
యింతసేపు నీచేరువ నుండి యిప్పు డెట మెలఁగె నని యడిగిన విని యతని
వేగిరపాటు సూచి శిరఃకంపంబు సేయుచు సుదేష్ణ నిజాంతర్గతంబున. 61

తే. రాగరసమగ్నుఁడయ్యైరంధ్రిఁ జూచి,యకటదీన[1]నింకేమియపాయ మగునొ
వలదు తగదన్న నుడిగెడువాఁడె వీఁడు, మాయఁదైవమ యే నేమి సేయుదాన.62

వ. అయిన నా నేర్చుకొలందిఁ దగినతెఱంగున వారించి చూచెదం గాక యని
యూహించి యి ట్లనియె. 63

సీ. లలితంబు లగుమట్టియలచప్పు డింపార నంచకైవడి [2]నడ నల్ల వచ్చి
యెడమేనినెత్తావి సుడియంగఁ బయ్యెద సగము దూలించి పై మగుడఁ దిగిచి
సోలెడు నెలదీఁగెలీలఁ గ్రాలుచు వింతచెలువంబు దలకొనఁ జేరి నిలిచి
తెలిగన్నుఁగవకు నెచ్చెలి యైనలేతన వ్వాలయంగ సరసంపుఁబలుకు వలికి

తే. మెఱయు[3]చెయ్వాలరాగంబు మెయికొనంగ
నెడద సొగయించుమాటల నెలమి మిగుల
నిన్ను ననుర క్తిఁ గొలుచునన్నెలఁత లుండ
నీరసాకార సైరంధ్రిఁ గోరఁ దగునె 64

వ. అనిన నప్పలుకులదెస ననాదరంబుసేయుచు నచ్చేడియం జూచి కీచకుం డిట్లనియె.

క. నాకొలువువార కా ర, న్నా కేశుం గొలుచునంగనలలో నైన
లే కునికి నాకుఁ దెల్లం, బాకొమ్మకు నీడు వోల్ప నయ్యెడుసుదతుల్. 66

సీ. గండుమీలకుఁ బుట్టి కావుబాణములతోఁ గలసి యూడెడునట్టికన్నుఁగవయు
బిసకాండములశిక్షుఁ బెరిఁగి లేదీగల మెచ్చక యున్నట్టిమృదుకరములుఁ
జిగురులతో సంధి సేసి యంబుజములపై నెత్తి చనునట్టిపదతలములుఁ
గలకంఠములచేతఁ గఱచినవిద్య వీణల కిచ్చునట్టితిన్ననియెలుంగు

తే. నత్తెఱంగున రేఖయు నవ్వితంబు, గరువచందంబు నమ్మెయికలికితనము
నట్టిచెన్నును సైరంధ్రియంద కాక, కలవె యొరులకు నెఱుఁగక పలికి తబల. 67

వ. కావున నాయెలనాఁగ నేమియుపాయంబున నైన నన్నుం జేర్ప వై తేనిఁ గంద
ర్పదర్పంబున నలందురి [4]వందుదు ననిన నవ్వోలంది వెండియు ని ట్లనియె. 68

తే. ఆయురైశ్వర్యకీర్తుల నపహరించు
పరసతీసంగమము ధర్మపథమునందుఁ
బరఁగువారలు పరిహరింపంగఁ గనియు
వినియుఁ దెలియవె యిది దుర్వివేక మగుట. 69

సీ. పతి యెఱిఁగినఁ దనప్రాణంబుపై వచ్చు ననుభయంబున నుల్ల మదరు చుండ
జనులుగాంచినమానుషముదూలుఁ దనకనుపుయిలోటమున మోముపుల్లగిలఁగ

---

1 నపాయ మే మగునొ యింక. 2 నల్ల. 3 రాగంబుఁజెయ్వాల. 4 వ్రందుదు.

బోఁటికిఁ దోఁచినఁ బొలియుఁ దేఁకువ యనువెగడునఁ జెయ్వులు వీడుపడఁగ
బంధుల కగపడ్డఁ బాయు ననువయ మనుకలఁకమైఁ జెమటలు గ్రమ్ముదేరఁ
తే. గ్రీడదెసఁ గౌతుకం బురియూడ రతుల, చవులు గొనియూడ నేరని జారపొందు
హృదయమున కింపు సేయమి నెఱుకగలుగు, వారుదీనిసుఖంబుగాఁ గోర రెందు. 71
వ. అదియునుం గాక.
క. బలవిక్రమసంపన్నులు, గల రేవురు దానిపతులు గంధర్వులు వా
రలఁ దలఁచిన నాచిత్తము, దలఁకెడు నది యేల నీకుఁ దమ్ముఁడ చెపుమా. 72
తే. కానితెరవునఁ బోయినఁ గలుగునయ్య, బ్రదుకుచవి యెంతయైన నపథ్యములకు
వేడ్క సేయుదురయ్య వివేకు లెవ్వి, ధమున నాబుద్ధి వినవయ్య తమక ముడిగి.
క. అనవుడు నమ్మాటలు దన, మనమునకు సహింప రామి మల్లడిగొనుచుఁ
మనసిజపరతంత్రత ని, ట్లని పల్కె సుదేష్ణతోడ నతఁ డుద్ధతుఁ డై. 74
మ. వనితా యే నొకపల్కు వల్కెదఁ జతుర్వాక్రాశిమథ్యంబునఁ
ఘనబాహాబల మొప్ప నన్ను నెదురంగా నొక్కఁడుఁ లేమి యె
వ్వనికిం దెల్లము గాదె దానిమగలఁ వజ్రాహతిం గూలుశై
లనికాయం బని మద్భుజాసమదలీలఁ గీ టడంగించెదన్. 75
ఉ. బుద్ధులు సెప్పు చెల్ల నటు వో విడు మెమ్మెయి నైన సౌఖ్యసం
సిద్ధి యొనర్పు నాకు నెడ సేసినఁ దాపము రూపుమాపు నా
వృద్ధియ కోరుదేని నవివేకివి నీ వని నన్ను ని ట్లసం
బద్ధము లైనవాక్యములు వల్కఁక వే పిలిపింపు [1]కోమలిన్. 76
తే. అనుచు దైన్యంబు లొందెడునాననంబు, తోడ దిగ్గన లేచి యత్తోయజాక్షి
చరణపీఠంబుకడఁ జక్కఁజూఁగిమొక్కి, యున్ననద్దేవి గనుఁగొని చిన్నఁబోయి.
ఉ. ఆవల వచ్చునాపదల కన్నిటి కోర్చి లతాంగిఁ గూర్చి కా
కీవెడమాటలఁ మరలఁ డెన్నివిధంబులఁ [2]జూపి చెప్పినం
గావల మైనవీఁడు దగుకార్యము వట్టునె వీని కెమ్మెయిం
జావు నిజంబు మన్మథునిశాతశరంబుల నైన నక్కటా. 78
క. అని మనమునఁ దలపోయుచుఁ, దనతమ్ముని నల్ల నెత్తి దండడి దొరఁగం
జనుదెంచునశ్రుపూరము, కనుఁగవలో మ్రింగికొనుచుఁ గామిని పలికెన్. 79
ఆ. ఇంత [3]దలర నేల యెమ్మెయి నైనను, గొమ్మ నలవరించి కూర్చు టరుదె
యుమ్మలంబు దక్కఁ యూరటతోడ నీ, వేఁగు మసలవలవ దింక నిచట. 80
క. ఆసవమున కని నీదుని, వాసమునకు [4]దివములో నవశ్యంబును నే
నాసుదతిం బుత్తెంతు ని, జాసక్తి ఫలింపఁ గొఱలు మభిమతకేళిన్. 81

---

1 కామినిన్. 2 జూటి...కావర మైన; కావలుఁ డైన. 3 దలఁక. 4 దినము... సలుపు (కొలు) మభిమత.

కీచకుండు ద్రౌపదియందలి మోహంబునఁ బరితపించుట.

వ. అనిన విని కీచకుండు ముదితహృదయుం డయి నిజసదనంబునకుం జని వివిధ మధురసంబు లొనరించి సముచితఖాద్యంబులు సమకట్టి తత్ప్రదేశంబు విజనం బు గావించి యొక్కరమ్యస్థలంబున నుండి పాంచాలివలనితగులు చిత్తంబు ను త్తలపఱుపం దలరి నెవ్వగల కగపడి తలపోఁతలకుం జొచ్చి దుర్వినదగ్గుండు కా వున నమ్ముగ్గకుం దనసన్నిధిఁ గామవికారంబు వుట్టుట గలుగ భావించుచు. 82

సీ. కేళిమై నొక్కఁట లీలఁ [1]గ్రేళ్లుఁ జీకెడువాలుగుసోగల నేలుదెంచి
కరునలిసుడియమిఁ గరలక చెన్నొందునెఱివిరితమ్ముల నుఱక తెగడి
బెడఁ గొందఁ దుడిచిమైఁ దొడసినవలరాజువాలికతూపులఁ దూలఁ దోలి
పొలపంబు మెఱసి దిక్కులఁ గాంతిపూరించుక్రొక్కారుమెఱుఁగుల నుక్కడంచి
తే. తనవిలోచనములు నాదుమనము నాఁచి
కొనఁగ నయ్యింతి ననుఁ గనుఁగొనియె నాత్మ
లైకొనియె రాగరసమునఁ గడలుకొనియె
మదనవికృతి బయల్పడ నుదిలకొనియె. 83

ఉ. చిత్తము మెచ్చి నావలనఁ జిక్కఁగ వెండియు నాలతాంగి య
చ్చొత్తినయట్లు నాకుఁ దనయుల్లము దెల్లము సేయ కున్క దా
నత్తఱిఁ గ్రొత్తకా న్పగుట నడ్డము సొచ్చిన సిగ్గుపెంపు [2]న
న్నుత్తల మందఁ జేయుటకునో తలపోసి యెఱుంగ నయ్యెడున్. 84

తే. అనుచుఁ గొందలపడుకోర్కి లగ్గలించి
చిట్టు మొట్టాడు చుండ నచ్చెలువచెలువుఁ
దగిలి తనయిచ్చఁ బొదుచిత్తంబుపజ్జ
నరిగి యి ట్లను నక్కీచకాధముండు 85

సీ. లీల నామముందట నాలేమ వొలసినఁ జూడ్కికిఁ జుబ్బనచూఱ గాదె
కను విచ్చి నన్ను నాతనుమధ్య సూచినఁ దనువున కమృతసేచనము గాదె
చిఱునవ్వు బెరయ నచ్చెలువ నాతోడఁ బల్కినఁ జెవులకు రసాయనముగాదె
యెలమి నమ్మెలఁత న న్నెలయింపఁ దివిరిన నెడఁద కానందంబు నిక్కగాదె
తే. యానితంబిని మక్కువ ననఁగి పెనఁగి, యింపుపొంపిరివోవ న న్నేలికొనఁగఁ
దలఁచి పొందిన నది జన్మఫలము గాదె, యనుచు వలరాజుబారికి నగ్గమయ్యె. 86

వ. మఱియు ననేకభంగుల ననంగవిభ్రమంబుల కనుగూపంబు లైన [3]బహువిధ ప్రలాపంబుల బ్రొద్దు గడపుచు నమ్మదిరాక్షిరాక కెదురుచూచు చుండె నక్క డఁ బాంచాలి రావించి సుదేష్ణ తృష్ణ భావించుచు ని ట్లనియె. 87

---

1 బెళ్లె (గ్రేళ్లె) సఁగెడు ..దుడిచిచేఁ (దుడిచినఁ) 2 త న్నుత్తల. 3 బహుప్రకారంబులం.

క. ఒదవెడుతృషపెల్లిదమున, వదనము వఱువట్లు వచ్చె [1]వాసితరాజ
న్మదిరారస మానఁగ నా, హృదయంబున వేడ్క యొసక మెసఁగెడుఁ దరుణీ. 88

క. కీచకునియింట నెప్పుడు, వాచవి యగు బహు[2]విధములవారుణి గలుగుఁ
బే చని యిచటికిఁ గొని ర,మ్మా చూతముగాని నీగమనవేగంబున్. 89

వ. అనవుడు. 90

ఉ. ఉల్లము దల్లడిల్లఁ దను వుద్దతఘర్మజలంబు దాల్చుచుఁ
డిల్లపడంగ నా కిది గడిందివిచారము వుట్టె నందుఁ బో
నొల్ల ననంగ రా దచటి కూరక పోవను రాదు నేర్పు సం
ధిల్లఁగ దీనిఁ బాపికొనుదీమస మెట్టిది యొక్కొ దైవమా. 91

వ. అని తలంచుచు డోలాందోళితమానస యగుచు నమ్మానిని సుదేష్ణ కి ట్లనియె.

ఉ. ఉత్పలగంధి న న్ను[3]డుగు మొడ్డను బంపుము కల్లు దేర నే
సత్పథవృత్తి నీకడన సంతతముఁ బహుమానపాత్ర మై
తత్పరతం జరించి యుచితంపుఁబనుల్ దగఁ జేయఁగాక దు
ష్కృత్పరివార యోగ్యపరిచారము మైఁ జనునట్టిదానవే. 93

క. అతివ తగునమ్మ నీగృహ, మతినిర్మలచరితభరిత మని యీయెడ మ
త్పతులయసన్నిధి నైనను, మతి నూఱడి యున్న చోట మన్నన దప్పన్. 94

ఉ సాధులు నేరి [4]నెమ్మిగ నిజస్థిరవృత్తము దుష్టకోటిచే
బాధలఁ బొంద కుండఁ దమపాల వసించినఁ బెద్దవారు ది
క్కై ధరియించి వారి కొకయాపద వుట్టక యుండఁ గాచు టొ
ప్పై ధరఁ గీర్తి కెక్కుదె యపాయము సేసిన నింద వుట్టదే. 95

ఆ. [5]ఎవ్వరేనియింటి కెద్దియే నొకటికి, నన్నుఁ బంపఁ దగునె నిన్ను నాఁడ
కొలుచునెడ నసుజ్ఞ గొననె నీచము లగు, పనుల కేను జాల కునికి నెప్పి. 96

క. అనిన విని యసుచితంబున, కనయము శంకించియును లతాంగి మదిం ద
మ్మునివలపంత దలఁచి యి, ట్లనియెం బొంచాలితోడ సాదరవృత్తిన్. 97

ఉ. అక్కట యేను వేడ్కపడి యానెడునాసవ మర్థిఁ జేరఁ [6]గా
నొక్కనికృష్టఁ బంచుటకు నోపక చెప్పిన దీని నీవు గో
నెక్కుఁగఁ జేసి నిన్ను నతిహీనవిధాననియుక్తఁ జేతఁ గా
నిక్కమ యుమ్మలించి తిది నెయ్యము తియ్యము కల్మి యే సఖీ. 98

క. అది లాఁతియిల్లె నినుఁ దమ, హృదయంబుల నెవ్వరేని నెఱుఁగరె యేఁ జె
ప్పుదు నీదుపెంపు నినుఁ గ,న్నది మొదలుగ నెల్లవారి కయ్యెభంగిన్. 99

---

1 వాడెడు. 2 విధంపువారుణి. 3 డిగి యొడ్డుల ; డుగు మొడ్డుల. 4 నమ్మిగ... వచ్చిన నింద. 5 ఎవ్వరింటికేని యె...బుచ్చుఁ దగునె. 6 నొండొక్కని...నెయ్యముకల్మియె యెప్పుమా సఖీ.

క. అని మఱియుఁ బెక్కు-భంగులఁ, దనుఁ బ్రార్థింపంగ ద్రుపదతనయకుఁ జిత్తం
బున నింకఁ బెద్ద పెనఁగం, జన దీయమతోడ ననువిచారము పుట్టెన్. 100
వ. ఇట్లు దోఁచినతలంపునం జేసి. 101

### ద్రౌపది కీచకునింటికిఁ గల్లు దేరం బోవుట.

చ. మన మురియాడు చుండ ననుమానముతోన సుదేష్ణఁ జూచి నీ
వనయముఁ గోరినట్టిపని యర్థి మెయిం జని చేయుదానఁ గా
కనుతనమాట కప్పాలఁతి హర్షము బొందుచు నంది యిచ్చుకాం
చనచషకంబు వుచ్చికొని చారువిలోచన యార్తమూర్తి యై. 102
వ. చను చుండి నీచహృదయుం డగుకీచకుండు దన[1]యెదుర నప్పుడాడిన కర్ణశూలం
బు లగుమాటల మోఁదం బిడుగు పడినవానిఁ గొఱవిం జూఁడిన తెఱంగున సు
దేష్ణ ద న్ననుచితవ్యాపారంబునకు నియోగించుటకు నిర్వేదనంబునం బొంది.
చ. అలమటఁ బొందు [2]మాయవిధియా యని దైవము దూఱు నిత్తఱిం
గలరొకొ నాకు ది క్కను మొగంబున నశ్రులు వెల్లిగొల్పుఁ దొ
ట్రిలఁబడు జల్లనం జెదరుడెందము గూడఁగఁ దెచ్చి నన్నుఁ గే
వలమున ముట్ట నెవ్వరికి వచ్చు ననుం గలఁగుఁ గా వెనుంబడున్. 104
వ. అట్టియెడ. 105
సీ. దైన్యంబుతలపోఁత దలకొన్నఁ జెలువ కాననమున [3]వెల్లఁదనంబు గదిరె
భయరసవేగంబు పైకొని ముట్టినఁ గాంతకుఁ దనులతఁ గంప మడరె
బెగ డంత కంతకు మిగిలిన నింతికిఁ బదముల నటఁ దొట్రుపాటు బెరసెఁ
దల్లడం బొందినఁ దన్వికి నవయవంబుల నెల్ల ఘర్మాంబుకళిక లెసఁగెఁ
ఆ. దలఁకు వుట్టెఁ గొంకు గొలఁదికి మీఱె వెం,బాటు దోఁచె ముట్టుపాటు దొడరె
వెఱఁగుపాటు దనికె నెఱి నాడె నొవ్వు నె, వ్వగలు వగల నీనె దిగులు వొదివె.
వ. ఇవ్విధంబున ద్రుపదపుత్రి దురవస్థం బొందుచు మహాపదలకుం బరిహరణంబు
హరిస్మరణంబ యని తనహృదయపుండరీకంబునం బుండరీకాక్షు నిక్షేపించు
కొని సుదేష్ణమందిరంబు వెలువడి దినకరుం గనుంగొని వినయవినమితో త్త
మాంగ యై నిజాంతర్గతంబున. 107
తే. పాండుపుత్రుల కేను దప్పనిమనంబు, గలుగుదాననయేని యోకమలమిత్ర
కీచకుని[4]దెస న న్నొకకీడు తెఱువు, వొరయ కుండఁగ రక్షింపు కరుణతోడ. 108
వ. అనుచుం గేలు మొగిచిన. 109
క. తరణియు దుగ్గిత యగున, త్తరుణిం గాచుటకు నత్యుదగ్రభుజావి

---

1 యెదురెదుర నప్ప...ద న్ననిచిన యనుచితవ్యాపారంబునకు నిర్వే. 2 మూలవిధి హా యని...వెతంబడున్. 3 వి(చి)న్నదనంబు...గంప మొందె...బదములఁ దొట్రిలపాటు బెరసెఁ ...దలఁకు ముట్టెఁ...నెఱి వాడె నొప్పు నె. 4 బారి.

స్ఫురణాఢ్యు నొక్క [1]రక్కసుఁ, గరుణార్ద్రమనస్కుఁ డగుచు గ్రక్కున బనిచెన్.
వ. వాఁడును బని పూని యంబరతలంబున నదృశ్యాకారుం డై వచ్చి నిలిచె.
తే. ఇట్లు ప్రార్థించి పాంచాలి యెట్టకేని, సింహబలుమందిరం బల్లఁ జేర నరిగి
యొల్లఁబోవుచు బెబ్బులియున్న పొదరు,సొచ్చు[2]లేడిచందంబునఁ జొచ్చుటయును.
ఉ. అంబురుహాక్షి వచ్చు తెరు [3]వారయఁ గీచకముఖ్యుఁ డప్డు దె
ల్లంబుగఁ జూచి యుల్లముకలంకయు వాపక మేన వెమ్మ్ తా
పంబును డిగ్గ ద్రావి గరుపాఱుచు నుత్కటసంభ్రమంబు హ
ర్షంబుఁ బెనంగొనంగ నతిచంచలభావపరీతమూర్తి యై. 113
క. చిడిముడిపడుచు నెదురుచనఁ, గడఁగుచు హారములు సక్కఁగాఁ ద్రోచుచు మ
ల్లడిగొనుచు [4]దుర్వ్యాసం, బొడలికి నొడఁగూర్చు చుండ నుగ్మలి యంతన్.
వ. [5]తత్ప్రదేశంబునకుం జని. 115
తే. దేవి దృష వుట్టి వారుణి దేరఁ బనుప, నరుగుదెంచితిఁ బోయింపుఁ డనిన నింతి
నెమ్మొగంబున దృష్టులు నిలిపి తమక, మడర ని ట్లను నాకీచకాధముండు. 116
క. దేవితృష దీర్పఁ [6]బూనితి, వావెలఁదిసహోదరుండ నగునాతృష లీ
లావతి నీదుసరససం,భావనమెయిఁ దీర్ప కునికి పాడియె చెపుమా. 117
సీ. కాంతి దళ్కొత్తు నీకడకంటిచూడ్కితోఁ బొందఁ గా ననిమేనుపొగులుటయును
దీపారు నీపల్కు దెల్లంబుగా వినఁ గాననివీనులు గందుటయును
[7]నిం పగునీచెయ్వు లెలమిమ్మైఁ గొనియాడఁ గాననికోర్కులు గలఁగుటయును
సొగయించునీకేళిఁ దగిలి యానందంబుఁ బొందఁ గాననిమది గుందుటయును
తే. బాయ నా దగుజన్మంబు ఫలము నొంద, భావజస్తునిపూనిక పార మెయ్య
నన్ను బంటుగా నేలుము నలినవదన, యింక నీసిగ్గు దెరయోల మేల నీకు. 118
వ. అనవుడు. 119
తే. చెలువ యప్పలుకులు పెడచెవులఁ బెట్టి
ధీర గావున విగతవికార యగుచు
మదిర వోయింపుఁ డద్దేవి యెదురు[8]చూచు
నలుగుఁ దడవైన మగుడఁ బో వలయు ననిన. 120
చ. మదిర సుదేష్ణపాలి కొకమాత్రన పుచ్చెద నొడ్లచేత నిం
పొదవెడునట్టిదీనిచవి యుల్లము సొక్కఁగ నాను మీవు నీ

---

1 యసురం. 2 లేటి. 3 వారఁగఁ; వారయుఁ...గ్రమ్మ (పెల్లు) తాపంబు. 4 దుర్వికారం. 5 తదనంతరంబ ద్రుపదపుత్రి కీచకుం డున్నతత్ప్ర. 6 బూనితి; బూనితి...నీ (విలసితసం.) దువిన యసం, భావ. 7. నింపారు చెయ్వుల నెలమి గైకొని...చూడ్కులఁ (గోర్కులఁ) గనలుటయును ...నన్ను (నీ బంటుగా నేలు) బంటుగా నేలుమీ...యింక సిగ్గది యది యెల్ల మేల నీకు; యింక సిగ్గేల నీకు నోయింతి యనియెం. 8 చూచి, యలుగుఁ...మగుడి పో.

వదనసరోజ[1]సౌరభ మవారణ నన్నును గ్రోల నిమ్ము బె
ట్టిదుఁ డగుకామతూపులఁ దొడింబడ కుండఁగఁ గావు మిత్తఱిన్. 121

క. కరితురగరథసమితిఁ బొం,పిరివోయెడునాదులట్లు పెంపున కెల్లన్
[2]సరసిరుహవదన నీవ కు,దురుగా నొనరించెదం గుతూహల మెసఁగన్. 122

క. రుచిరమణిభూషణంబులు, నుచితవిహారప్రకార యోగ్యా[3]గార
ప్రచయము సుందరగణికా,నిచయ ము నొప్పించువాఁడ నీకుం దరుణీ. 123

క. [4]నాకులకాంతల నెల్లను, నీకుం బని సేయఁ బనిచి నెయ్యంబున నే
నీకనుసన్నన మెలఁగెద, నేకార్యం బైన నడపు మీవ తగంగన్. 124

వ. [5]అనుచు సింహబలుండు దనయంతరంగంబున నంత కంత కగ్గలించుతమకం
బునఁ దన్నుదా నెఱుంగక పయిం బడి పట్టికొనిన. 125

క. [6]తనుఁ గాచి వెనుక వచ్చిన, దనుజుమహాబలము దనదుతను వొందిన నా
తనిచే విడిల్చి రభసం,బున దన్మందిరము ద్రుపదపుత్రిక వెడలెన్. 126

వ. ఇట్లు ద్రోచిపోయినం గీచకుండు వెనువెంటం దగిలిన నమ్మగువయు మరలి చూచి
భయభ్రాంత యై యెవ్వలనికిం బోదునో యని తలంచి దైవయోగంబున వి రా
టుం డప్పుడు [7]గొలు పునికింజేసి తత్సభాభాగంబు దెసకు వెసం బోవినం గామా
యత్తచిత్తుండును గరోన్మత్తుండును గావున జనసమూహంబు సరకు సేయక
రహస్యప్రకాశవిభేదవిచారంబు దక్కి. 127

కీచకుఁడు ద్రౌపదిం బట్టుకొనుటకు వెంటఁ దగులుట.

సీ. సమదవారణము జంగమలత వెనుకొని సరభసంబునఁ బట్టఁ జనువిధమునఁ
గ్రూరదానవుఁడు భూచారినిర్జరకాంతఁ బొదువ రయమ్మునఁ బోవుభంగి
ఘోరగృధ్రము సుకుమారనాగాంగనఁ బటుగతి నొడియంగఁ బొదుకరణిఁ
బ్రబలబిడాలంబు బాలశారికమీఁద నడరి సత్వరముగ నరుగుమాడ్కి

తే. సింహబలుఁ డత్యుదగ్రతఁ జిగురుఁబోఁడి
పజ్జఁ గడువడిఁ దగిలి కోపంబు గదుర
నొడిచి తలపట్టి తిగిచి మహోగ్రవృత్తిఁ
గొంకు కొసరించుకయు లేక కూలఁ దాచె. 128

వ. అట్టియెడఁ బొంచాలీరక్షకుం డైనరాక్షసుం డతని డొల్ల వ్రేసిన. 129

క. కీచకుఁడు వ్రేటువడి తన, నీచపుదెస యొరు లెఱుంగ నేరక యుండన్

---

1 (సౌరభము వారక; 'వారుణి') సౌరభ మవారణఁ గ్రోలఁగ నిమ్ము నన్ను బె, ట్టిద మగు. 2 సరసిరుహానన; సరసిరుహానయన. 3 చార. 4 నాకుఁ గలకాంత లెల్లను. 5 అనుచు లేచి సింహ...గ నెఱుంగక. 6 తనుఁ గావ...నాతని (చేయి డుల్చి) చే యదల్చి. 7 బయ(లికొలు వు)లు కొలువు నను...ప్రకారవిభేదనవివేకంబు దక్కి. 8 దగ్రుఁ డై...కూలఁ (ద్రోచి) దన్నె. 9 రక్షకుం డై వచ్చిన రాక్ష.

[1]లేచి వెనుకఁ జని విస్మయ, గోచరుఁ డై యసురకతనఁ గుంతితుఁ డగుచున్.130

వ. ఒడుపు దప్పినమహానాగంబునుంబోలె నిట్టూర్పు నిగుడ నిట్టలం బగుకోపంబు పెల్లున మల్లడిగొను చుండె నయ్యవసరంబున. 131

క. తానును నన్నయు నయ్యా,స్థానమ్మున నుండి పవనతనయుఁ డసహ్యం
బై నమనోవల్లభయవ,మానము నాసింహబలునిమదజృంభణమున్. 132

చ. కనుఁగొని కోపవేగమునఁ గన్నుల నిప్పులు రాల నంగము
[2]ల్గనలఁగ సాంద్రఘర్మసలిలంబులు గ్రమ్మ నితాంతదంతపీ
డనరటదాస్యరంగవికటభ్రుకుటీచటుల ప్రవృత్త న
ర్తనఘటనాప్రకారభయదస్ఫురణాపరిణద్ధమూర్తి యై 133

సీ. నేలయు నింగియుఁ దాళముల్ గాఁ జేసి యేపున రేఁగి వాయించి యాడఁ
గులపర్వతంబులు [3]గూల్చి యొండొంటితోఁ దాఁకంగ వీఁకఁమై దన్నియాడ
నేడుసాగరములు నిక్కడక్కడఁ బెట్టి పలుచనిరొంపి మై నలఁదికొనఁగ
దిక్కులు నాలుగు నొక్కచోటికిఁ దెచ్చి పిసికి పిండలి సేసి పిడుచగొనఁగ

తే. మిగిలి బ్రహ్మాండభాండంబు పగుల వ్రేయ
నప్పళించుచుఁ బ్రళయకాలానలమున
గండరించినరూపంబుకరణి భీముఁ
డతిభయంకరాకారత నతిశయిల్లె. 134

వ. ఇట్లు పేర్చినగోపాటోపంబున నవిచారితసమయవర్తనుం డయి వృకోదరుండు గీచకుని గీటడంగింపఁ జూచి తత్సంబంధబద్ధుండును నాజ్ఞాపరిపాలకుండును గావున మత్స్యపతిఁ [4]దనయలుకలోనివానినకాఁ దలంచుచు నచ్చెరువ నున్న యున్నతవృక్షంబు నిరీక్షించి యాననంబు పల్లటిల్ల ధర్మతనయుం గనుం గొనిన నతండు దననయనాకారంబున వారించి యి ట్లనియె 135

మ. [5]వలలుం డెక్కడఁ జూచె నొండెడ నసేవ్యశ్మౌజముల్ పుట్టవే
ఫలితం బై వరశాఖ లొప్పఁగ ననల్పప్రీతి సంధించుచున్
విలసచ్ఛాయ సుపాశ్రితప్రతతికిన్ విశ్రాంతి గావింపఁగాఁ
గలయీభూజము వంటకట్టియలకై ఖండింపఁగా నేటికిన్. 136

తే. అని నిగూఢభాషణముల నయ్యజాత,శత్రుఁ డనిలజుకోపరసంబు పేర్ప
నెఱిచె నయ్యన్నదమ్ములచేష్టితములు, దెల్లముగ నప్డు సూచుచు నల్ల లేచి. 137

సీ. ఎలదీఁగఁ గప్పిన లలితపరాగంబు క్రియ మేన మేదినీరేణు వొప్పఁ
జంపకంబున నవసౌరభం బెసఁగెడుకరణి నాసిక వేఁడిగాడ్పు నిగుడఁ

---

1 లేచి వెను చనక (తనమదిని) విస్మయ. 2 ల్గనఁగ...పీడనవికృతాస్య...ప్రగల్భభయద. 3 గూర్చి...పిడిచికొనఁగ...కాలానలంబు; గందళించిన; గం డడంచిన; గం డెసంగిన. 4 మను దనయులుకలోనివాఁడకాఁ...దనయాకారంబున. 5 వలలా యెక్కడఁ జూచె దొండెడ.

దో యజదళములతుది మంచు దొరఁగెడుగతిఁ గన్నఁగవ నశ్రుకణము లురుల
నిందుబింబముమీఁదికందుచందంబునఁ గురులు నెమ్మొగమున నెరసి యుండ
తే. సర్వజనవంద్య యైనపాంచాలి సింహ,బలునిచే నివ్విధంబున భంగపాటు
దనకు వచ్చిన నెంతయు దైన్య మొంది, యవ్విరాటునిసభఁ జేర నరిగి నిలిచి.

ద్రౌపది తనభంగపాటు విరాటునితోఁ జెప్పుట.

ఉ. పంబినకోపముఁ బ్ర సమయభంగభయంబును నగ్గలించి యు
ల్లంబు పెనంగొనంగఁ బతులం దగ సభ్యులఁ జూచుమాడ్కి రూ
ఢిం బగుచూడ్కి నా[1]ద్రుపదుకన్నియ సూచి సభాజనప్రతా
నంబును మత్స్యనాథుఁడు వినంగ నెలుంగు సలింప ని ట్లనున్. 139

సీ. నిఖిలధర్మాధర్మనిపుణంబు లైనశుద్ధాంతరంగంబుల నతిశయిల్లి
శిష్టసంరక్షణదుష్టనిగ్రహముల నీతి వాటింపంగ నేర్పు గల్గి
సకలశస్త్రాస్త్రసంచయములఁ బరమాద్భుతంబు సేయు పరిశ్రమంబు దాల్చి
దుర్దమప్రతిభటమర్దనక్రీడమైఁ జతురులు నా నెందు సుతికి నెక్కి
తే. యున్నగంధర్వులేవురు నన్ను నిట్టు, లొకఁడు వఱుపంగ నూరక యునికి సూడ
నచ్చెరువుగాదె యెవ్వరియాండ్రు రింకఁ, బరిభవంబునఁ బొందక బ్రదుకువారు.
క. ఈనరపతియాస్థానము,లో నొక్కరుఁ డైన ధర్మలోప[2]భయమునం
బూని తగ వైనవెడపలు,కైనను బలుకంగఁ జాలఁ డయ్యెడు సకటా. 141
ఉ. ఇందఱుఁ జూడఁగా నిచట నిమ్మెయి నన్నుఁ [3]బవిత్రతాగుణా
స్పందితవర్తనం బరమసాధ్వి ననిందితశీలఁ గీచకుం
డెందును నెట్టియంగనల నెవ్వరుఁ జేయనియట్లు సేయఁగాఁ
గొందఱు కైన నిష్ఠ కృపకుం దటి గా దఱె యేమి సెప్పుదున్. 142
ఉ. ఐనను మత్స్యదేశమునయాజ్ఞ కితం డొడయుండు గాన నా
కీనరనాథు దూఱుఁ దగు నెయ్యదియేని నధర్మ మెవ్వ రెం
దైన నొనర్చినం బ్రభువు లారసి దండన మాచరింతు రి
చ్చో నను[4]దన్నుఁ గీచకునిఁ జూచియు నూరక యున్కి పాడియే. 143
చ. అనుడు విరాటుఁ డుల్లమున నక్కటికం బొలయంగ నంగనం
గనుఁగొని కీచకుం గినియఁగాఁ దగుసత్త్వము లేమిఁ జేసి సాం
త్వనములు వల్కి రోషభరితస్థితిఁ గంపితమూర్తి యైనయా
తనిమదిఁ[5]కుందు వాపిన నతండును బోయె నివాసభూమికిన్. 144

వ. అట్టియవసరంబున. 145

సీ. శుభలక్షణాంగి యీసుందరి సైరంధ్రి యగుఁ బెట్లొకో యని వగచువారు

---

1 ద్రుపదకన్యక. 2 భయంబుం, బూని; భయమునన్, మానుగఁ దగ దనియెడుపలు.
3 బవిత్రతా...కైన నిందు. 4 దన్ను కీచకునిఁ. 5 కందు.

నిమ్మేని కక్కట యిట్టిది నేనెనే [1]మాయదైవం బని మఱుఁగువారు
నింతకీ డొనరించెనే రాజు సూడ నీదుష్టాత్మకుం డని దూఱువారు
దేవియుపేక్షయ చూవె యీయాయమకు నిప్పాటు వచ్చుట యని ప్రందువారు
తే. నగుచు సభవార లంనఱు నంత నంత, నల్లనల్లన గుజగుజ లాడు చుండి
ర్రుల్లమున నిండి ఖేదంబు వెల్లివిరిసె, నాఁగ మోములవిన్నఁదనంబు గదుర
ఉ. అప్పుడు ధర్మసూతి హృదయంబు గలంగ లలాటభాగముం
గప్పఁగ ఘర్మవారి యధికం [2]బగురోషము నొంది యుండియుం
దప్పఁగఁ ద్రోచికొంచుఁ దనధైర్యము పెంపున నిర్వికారుఁ డై
యెప్పుడుఁ దాను బల్కనెలుఁ గేర్పడ ద్రౌపదితోడ ని ట్లనున్. 147
సీ. జననాయకుండు నీసభవారు నీ దగుతెఱఁ గెల్ల నెఱిఁగిరి తెఱువ యింక
మానక యీపలుమాట లాడఁగ నేల చనుము నీవు సుదేష్ణసదనమునకు
నీపరాభవమునఁ గోపింపఁ నేరరే గంధర్వులకుఁ దతి గాదు గాక
సమయ మెయ్యదియేనిఁ దమకును [3]నీకుఁ గల్గినయట్టు లై నను గినియ రిచటఁ
తే. గాన నాథుల చూఱంగఁ గాదు వినుము, సతికిఁ దానెంత వడియును సభలలోన
దడవుగా నిల్చి యిట్టు లుదగ్రవృత్తి, శంక సెడి ధిక్కరింపంగఁ జనునె చెపుమ.
వ. అని యిట్లు సెప్పినధర్మతనయునిపలుకులు విని వెండియు సైరంధ్రి యచ్చోటు
గదలక నిలిచి యెద్దియేనియుం బలుకం దలంచినం [4]జూచి యతండు మఱియు
ని ట్లనియె. 149
క. పలువోకలఁ బోవుచు వి,చ్చలవిడి నాట్యంబు [5]సూపుచాడ్పున నిచటం
గులసతులగఱువచందము, దొలఁగఁగ ని ట్లునికి దగునె తోయజవదనా. 150
వ. అనిన విని పాంచాలి సాభిప్రాయంబుగా నతని కి ట్లనియె. 151
ఆ. నాదువల్లభుండు నటుఁ [6]డింత నిక్కంబు, పెద్దవారియట్ల పిన్నవారుఁ
గానఁ బతులవిధమ కాక యే శైలూషిఁ, గా ననంగ రాదు కంకభట్ట. 152
వ. అ ట్లగుటంజేసి నాకు నాట్యంబును బరిచితంబ మత్పతి శైలూషుండ కాఁడు
కితవుండునుం గావున జూదరియాలికి గఱువతనం బెక్కడియది యనుచు నచ్చో
టువాసి తనచిత్తంబున. 153
ఉ. న న్నిటు లాదురాత్మసదనంబునకుం జను మన్న జంత కీ
బన్నము లన్నియుం [7]దెలిపి ప్రయ్యెడనే యని పోయె నార్త యై
కన్నుల బాష్పపూరములు గ్రమ్మఁగ మోమున దైన్య మొందఁగా

---

1 మాల ... (వ్రందు ; వందు; పలుకు) వారు...రుల్లముల నుండి. 2 బుగ రోష రసంబు నొందియుండ్. 3 నీకును, గఱిగిన యట్లైనఁ గల...విల్చి యుండి యుదగ్ర. 4 జూచి యక్కాంతకు మఱియుఁ. 5 సలుపు. 6 డొట..., పతులవిధమె కాక సతులకు శైలూషిఁ. 7 దెలిపి (పల్కెదఁ గా కని) ప్రాయిడనే యని పోయె ; దెలియఁ బల్కెదఁ గా కని.

నన్నలినాక్షి తోఁట్రిలుచు నంగము దూల సుదేష్ణపాలికిన్. 154

తే. చనిన నయ్యెలనాఁగయు సంభ్రమంబు
దెచ్చికొని తా నెఱుంగనితెఱఁగు దాల్చి
శాశ్వమున సుమ్మలించి పాంచాలితోడ
నెలుఁగు వే ఱొకభంగిగా నిట్టు లనియె. 155

సీ. ధరణిపరాగంబు వొరసి ధూసరిత మై చేడియ నీమేను చెన్నుఁ దఱఁగె
జిత్తంబు తలపోఁతచే వాడు పొదవిన చెలువ నీనెమ్మోము చిన్నఁబోయెఁ
బ్రస్వేదమునఁ దోఁగి ఫాలంబుతో నంటి యుగ్మలి నీకురు లొప్పు గందెఁ
గన్నీరు వట్టోడి కాంతి యెంతయుఁ గొన్న వెలఁది నీకనుఁగవ విన్ననయ్యె
ఆ. నేది కారణమున నెవ్వ రెచ్చోటి నీ, కేమి కీ డొనర్చి రెట్టిపాటి
సాహసికులొ వారిఁ జంపుదు నొంపుదు, భంగపఱుతు[1]నిడుమపఱుతుఁ జెఱుతు.
వ. ఇత్తెఱంగు నాకుం జెప్పు మనిన నీ వెఱింగియు నెఱుంగమి భావించిన నింక
నే మని పలుకం గలదాన నైనను విను మని సైరంధ్రి యి ట్లనియె. 157
మ. నను నీ వప్పుడు సూతమందిరమున న్మద్యంబుఁ దె మ్మన్నఁ బో
యిన నాతం డవినీతి సేసినను జే యీ కేను మత్కాన్యవనీ
శునియాస్థానముదిక్కు వే చనిన నచ్చోఁ దీవ్రకోపంబున
న్వానుకం గూడఁగ ముట్టి పట్టికొని తన్నెం బల్కు లిం కేటికిన్. 158
వ. అని యేర్పడం బలికిన. 159
ఉ. ఖేదము దక్కు మీక్షణమ కీచకు దండితుఁ జేసి నీకు నా
హ్లాద మొనర్తు నే నని [2]నయంబునఁ గేకయరాజపుత్రి య
త్యాదరవృత్తితో ననునయం బొనరించిన నయ్యసత్యసం
వాదినిఁ జూచి పాండుసుతవల్లభ యూలము సేసి యి ట్లనున్: 160
క. నీ వింత యలుగ నేటికి, నావంతయుఁ బౌరజనమనఁగఖేదము నొ
ఱ్ఱావంత ద్రిక్క కుండఁగ, లావంతులు మత్పతులు గలరు పగ వీర్వన్. 161
క. అనిన సుదేష్ణయుఁ దత్పరి,జనములు [3]వెఱఁ బొంది యెన్ని సాంత్వనములు సె
ప్పినఁ దేఱిద మజ్జనభో,జనములకుం జొరద ద్రుపదసంభవ యెట్లున్. 162
వ. అట్టియెడ [4]సుదేష్ణ సేయునది లేక నివ్వెఱఁ గంది యుండెఁ దక్కటియంగనలును
గీచకునినీచత్వంబు దలంచి [7]వానిచేటున కొడంబడిరి పరిభవానలసంతప్తయైన

---

1 జెఱుతుఁ బఱుతు ననుచు. 2 భయంబునఁ. 3 పగఁ...దెరలక మజ్జన. 4 సుదేష్ణ యుఁ బరిజనంబులు...యుండిరి. 5 " వానిచేటున కొడంబడి రనిన విని జనమేజయుండు వైశం పాయనున కిట్లనియె నయ్యా కీచకుం డేవంశంబునవాఁ డెవ్వం డనిన నమ్మునివరుం డాజనపతి కిట్లని చెప్పె బ్రాహ్మణియందు క్షత్రియునివలనం బుట్టినవాఁడు సూతుం డనం బరఁగుఁ బ్రతిలోమజా తులలోన నద్విజుం డనంబరఁగి క్షత్రియునికంటె నించుకతక్కువయు వైశ్యునికంటె నధికుండు నై ప్రాతిలోమ్యంబున రాజసంబంధార్హుం డగునట్టిసూతునివంశంబున సూతవిషయాధీశుండును రాజ

పాంచాలి నిజశయనస్థానంబునకుం జని తల్పంబుపై మేను వైచి యపాంగం బులం దొరఁగుకన్నీరు చెవులకొలంకులు నిండ నెవ్వగలు నివ్వటిల్లం దలపోయు చుండి. 163

క. ప్రబలుం డారయ నాసిం,హబలుం డాతని జయింప ననిలతనయుబా
హుబలంబ గూడఁ దగుఁదై,నబలంబును [1]నాతనికి నవశ్యముఁ గల్గున్. 164

ద్రౌపది భీమసేనుతోఁ దనభంగపాటు సెప్పి పరితపించుట.

వ. ఇట్లూహించి రాత్రిసమయం బగుటయు సమస్తజనంబులుఁ గ్రమంబున నిద్రింపం దొడంగినం దానును శయ్యాతలంబు విడిచి మేనిధూళి గడిగి ధౌతపరి ధాన[2]పరీత యై మహానసగృహంబున సుప్తుం డైనవృకోదరుకడకుం జని. 165

ఉ. నన్నుఁ బరాభవించి సదనంబునకుం జని కీచకుండు ము
న్నున్న తెఱంగు దప్పక సుఖోచితశయ్యను నిద్ర సేయ నీ
కన్ను [3]మొగుడ్చునూఱటకుఁ గారణ మెయ్యది భీమసేన మీ
యన్నపరాక్రమంబు వల దన్ననొకో దయమాలి తక్కటా. 166

వ. అనుచు మందమందసంభాషణంబుల సంబోధించుపాంచాలిపాణిస్పర్శనంబున మేలుకని యిది యెప్పు డనవుడు నే ననునమ్మానినియెలుం గెఱింగి భీమసేనుండు యాజ్ఞ సేని కీచకుదురాచరణంబు నాకుఁ బ్రకటించి వాని నిర్జింప నియోగించు నది యై యయగుదెంచెం గావలయు నత్తెఱం గిత్తెఱవ దాన చెప్ప విందు నని తలంచి. 167

తే. ఇంతప్రొ ద్దేల యిచ్చోటి కేఁగుదేరఁ, గారణం బేమి యెవ్వరుఁ గాన కుండు
నట్లుగాఁ జనుదెంచితె యంబుజాక్షి, యనిన నయ్యింతి యిట్లను నతనితోడ.

చ. ఎఱిఁగి యెఱింగి న న్నడుగ నేమిటి [4]కప్పు డెఱింగి యింతకు
న్మఱుచుట గల్గెనే నది వినం బని లే దటుగాక యున్నరూ
పెఱిఁగియు నేన చెప్ప విన నిష్టము గల్గుట చాల లెస్స య
త్తెఱఁ గెఱిఁగించెదఁ వినుము తెల్లముగా మొదలింటనుండియున్. 169

చ. అధిపుమఱింది సింహబలుఁ డప్పకు మ్రొక్కఁగ వచ్చి నన్ను న
త్యధికమనోజరాగమతి యై కనుఁగొంచుఁ గడంగి [5]యెన్ని యే
విధములఁ బల్కఁ నాకుఁ దనవిన్నను వెల్లను జూపి చెప్పి మా

---

కన్యాసముద్భూతుండును సగుకీచకుం డనువాఁడు గలండు వానికి మాళవియందు నూటయార్వురు కీచకులు పుట్టి రం దగ్రజుండు బలవంతుండై యుండి కేకయరాజపుత్రి యగుతమతల్లిచెలియలి కూఁతు సైనసుదేష్ణకుం బరిచరించుచు విరాటనగరంబున నుండు వానితమ్ములు నూటయేవురును వానిన యనుసరించి యుండుదు రని యిట్లు సూతవంశప్రకారం బెఱింగించి యిట్లనియె నంతం బరిభ వానలసంతప్త" అని కొన్నిప్రతులలో నున్నది.

1 సీపనికి. 2 పరీవృత. 3 మొగుడ్పు. 4 కిప్పు డెఱిఁగి. 5 యెన్నియేఁ... నొప్పఁగ జూపి చేరి మా.

నధనవిహీనతం జెనకినం గడు నేవము వుట్టి యయ్యెడన్. 170

క. [1]విడియం బలుకఁగ వెండియు, నుడుగక కీచకుఁడు మన్మథోన్మాదము ద
న్నడరిన న న్నడుగుటకుం, దొడరినఁ గోపించి వానితో ని ట్లంటిన్. 171

శా. దుర్వారోద్యమబాహువిక్రమరసాస్తోకప్రతాపస్ఫుర
ద్గర్వాంధప్రతివీరనిర్మథనవిద్యాపారగుల్ మత్పతు
ల్గీర్వాణాకృతు లేవు రిప్డు నిను దోర్లీలఁ వెసఁ గిట్టి గం
ధర్వుల్ మానముఁ బ్రాణముం గొనుట తథ్యం బెమ్మెయిం గీచకా. 172

వ. అనిన విని వాఁడు గొన్ని ప్రల్లదంబులు వలికిన నేనునుం దత్కాలోచితవచనం
బులం ద్రోచిపుచ్చినం బోయెఁ బదంపడి పాపాత్మయైనసుదేష్ణ దనకు మదిరార
సంబు దేరం గీచకనివాసంబునకు నన్నుం బనిచినం బోవుట కొడంబడక యెన్ని
సెప్పిన నన్నింటికి నన్ని సెప్పి నిర్బంధించినం బెద్ద పెనంగ నొల్లక నామనంబున
నన్నెవ్వరికి నేమి సేయ వచ్చునని మీలావు నచ్చి సూతునింటికి సురకుంబోయిన.

క. కొన్ని వెడమాట లాడుచు, నన్ను నతఁడు సెట్ట వట్టినం ద్రోచి వెసం
జన్న వెనుకొనుటయును మీ, యున్నెడ కే నపుడు సంభ్రమోపేతగతిన్. 174

తే. పాఱు దెంచిన నక్కలపాంసనుండు, గోప మడరంగ [2]వెనుకన కూడ ముట్టి
నట యెఱుంగుదు నీవు మీ యన్న పెద్ద, తనముఁ జూచితి నే మందు ననిలతనయ.

ఉ. మీసుభటత్వముఁ బలము మిన్నక పోవఁగ దుస్సనేనుఁ డ
ట్లాసభలోన నఁ బఱిచె నంతియ కాక జయద్రథుండు సం
త్రాసభరంబు లే కనుచితం బొనరించినఁ జెల్లి పోయె నేఁ
డీసభికుల్ గనుంగొనఁగ ని ట్లయితిఁ వగ నాకు వింతయే. 176

ఆ. అకట యాఁడుకూయు నాలకూయును లాఁతి, వారికైన నరయ వలయు ననిన
నన్నుఁ గీచకుండు దన్నంగ నెట్టులు, సూడ నేర్చె ధర్మసూనుఁ డపుడు. 177

వ. అనిన విని యతం డి ట్లనియె. 178

ఉ. కీచకుఁ డట్లు మీఁదు పరికింపక తన్నుఁ బరాభవింపఁగాఁ
జూచి మహోగ్రకోపవివశుం డగునన్నును జూచి ధైర్యహే
మాచలుఁ డైనధర్మసుతుఁ డమ్మెయి వారణ సేయ కున్న నే
[3]నీచత వాని మత్స్యవిభునిం బరివారము నుగ్గు సేసినన్. 179

వ. [4]ఆసంరంభంబున సమయభంగంబుగా జనంబులు మనల నెఱింగిరయేని. 180

క. ముందటిభంగిన కానల, యందుఁ [5]జరింపంగ వలదె యది నీవును నే
నుం దెచ్చినయాపదగా, నిందింపరె యెల్లవారు నీరజనయనా. 181

వ. కావున సత్యవ్రత[6]నిష్ఠుం డగుయుధిష్ఠిరుండు పొగడ్తకుం దగువాఁడు గాని

---

1 విడియఁగఁ బల్కిన మఱియును. 2 వెనుకొని కూడ ముట్టి, తన్ను దెఱుఁగుదు. 3 నా చపలాత్మ...నాపరివారము. 4 సమయంబున. 5 వసింపంగ. 6 గరిష్ఠుం.

దూఱు వడ నర్వ్రాండు గాఁ డని వెండియు ని ట్లనియె. 182

క. పరిభవకరుఁ డగుకీచకుఁ, బరిమార్చుట [1]యిపుడు గడవఁ బడియెనె యిమ్మై
దురపిల్ల నేల వ్రేల్మిడిఁ, బొరిగొని నీమనముకలఁక వుత్తు లతాంగీ. 183

వ. మనల నెవ్వరు నెఱుఁగ కుండునట్టి తెఱంగు దలపోయ వలయుఁ గాక [2]పగ
తుని భంజించుట యెంతటిపని యనిన విని యవ్రూనిని యి ట్లనియె. 184

క. గొంతికి నంత వెఱవ మీ, కంత వెఱవ వైవమునకు నంత వెఱవ న
వ్యంతకలుషాత్మ విరటుని, కాంతకు నే వెఱతుఁ బనులు గావించునెడన్. 185

చ. కినుకకుఁ జాల కెంతయును [3]గీడ్పడి నాపడుపాటు లెల్ల వ
మ్మునఁ గలయంగ నిట్టు లొకమూర్ఖునిచేఁ దుది బోయి కోలుపో
యెనె యభిమాన మన్వగపు నేడ్తెఱ డెందము గొందలంబుఁ బొం
దిన ధృతి మాలి యేఁ బలికితిం దగ వెల్ల నెఱింగి యుండియున్. 186

### ద్రౌపది భీమునితో ధర్మరాజుమహిమ సెప్పుట.

వ. ఇట్టిద కాని సమస్తజనస్తవనీయుం డగుపాండవాగ్రజు నిక్కంబ నిందించిన
దానం గా నని పలికి మఱియును. 187

క. ధర్మతనూభవుసంతత, ధర్మనిరతి మనము బ్రదుకఁ దలఁచుట యరుదే
నిర్మలుఁ డగునాతని[4]స,త్కర్మంబునఁ గాదె బ్రదుకు ధాత్రికి నెల్లన్. 188

సీ. చనునె వేఱొకని కజాతశత్రుం డనువేర దిగ్విజయంబు పెంపు దాల్ప
రాజసూయమహాధ్వరము గోరి చేయంగఁ దీఱునే పెఱధరిత్రీపతులకు
ధర్మైకనిరతుఁ డాతం డొక్కరుఁడచూవె యనఁ జన నొరులకు నలవి యగునె
నిత్యవ్రతంబుగా సత్యంబు [5]పాటింప వచ్చునె యొరుల కెవ్వారికి నైన

తే. నయ్యధిష్ఠిరగాంభీర్య మతనిధైర్య, మరయ నొండెడఁ గలుగునె యతఁడుకీర్తి
ధరుఁడుగరుణోత్తరుఁడు మహీసురసమృద్ధి,కరుఁడు నిజవంశకరుఁ డుపకారపరుఁడు.

క. కలిమికి నొ ప్పగునీగియు, బలిమికిఁ [6]దొడ వైనయట్టిబలఁగము నై లో
కులచిత్తములకు వ్రేఁ గగు, కొలఁది మనఁ గొంతెపెద్దకొడుకున కమరున్. 190

సీ. ఎవ్వనివాకిట నిభమదపంకంబు రాజభూషణరజోరాజి నడఁగు
నెవ్వనిచారిత్ర మెల్లలోకములకు నొజ్జ యై వినయంబునొఱపు గఱపు
నెవ్వనికడకంట నివ్వటిల్లెడుచూడ్కి మానితసంపద లీను చుండు
నెవ్వనిగుణలత లేడువారాసుల కడపటికొండపైఁ గలయఁ బ్రాఁకు

తే. నతఁడు భూరిప్రతాపమహాప్రదీప, దూరవిఘటితగర్వాంధకారవైరి
వీరకోటీరమణిఘృణివేష్టితాంఘ్రి,తలుఁడు గేవలమర్త్యుఁడె ధర్మసుతుఁడు. 191

---

1 కిపుడు. 2 పగతుర. 3 గీడ్పడు...ధృతి దూలి. 4 స,ద్ధర్మంబున. 5 పాలింప వచ్చునే యెందు నెవ్వారి కైన; పాలింప వచ్చునె యొడ్డు లెవ్వ...యతుల కీర్తి, పరుఁడు. 6 దోడైన...కొలఁది మనను,

ఉ. అట్టిమహాత్ముఁ డొక్కనికి నాశ్రితుఁ డై వెడగూడు జీరయుం
బెట్టఁగ నిల్చి వాని మదిప్రీతికి నీ డగువృత్తిఁ బేరుసుం
బుట్టును మాలి యిప్పు డిటు బ్రుంగుడుపాటునఁ బొందఁ జూచి నా
కెట్టు మనంబు వట్టు ధృతి యెమ్మెయిఁ దూలక నిల్చుఁ జెప్పుమా. * 192

ఉ. నీవలమూఁపులావు మును నేల వహించిననాగకూర్మగో
త్రావనిభృద్దిశాకరుల కారయ నూఁటపట్టు గాదె సం
భావన భూజనంబులకుఁ బండువు గాదె మహోగ్రకోపరే
ఖావిభవంబు వైరులకుఁ గాలముచేరువ గాదె పావనీ. 193

తే. బకహిడింబకిర్మీరులబాహుబలము, నాజరాసంధుసుగ్రదర్పాతిశయము
లోకభీకరములు విజయాకరములు, నైన నీకరములకు లోనయ్యెఁ గాదె. 194

ఆ. అట్టినీవు వంటకట్టియలకు లావు, సూపు చుండ నెపుడుఁ జూచి చూచి
వగతు నదియుఁ గాక తగ వేది యమ్మత్స్య, మేదినీశ్వరుఁడు వినోదమునకు. 195

మ. మహిషవ్యాఘ్రిగజాదిసత్త్వచయముఁ మల్లవ్రజంబుం గృపా
రహితుం డై యెదు రొడ్డుచుఁ వరుసఁ బోరం జూచు ని న్నెప్పుడుఁ
మహనీయం బగునీశరీరము జగన్మాన్యంబు నీచక్రియా
విహితం బైనకుజీవనంబు విధి గావించెం గటా దీనికిన్. 196

వ. అని మఱియు ని ట్లనియెవివేకహీనుం డగువిరాటుండు నిన్నుం బోరించునప్పుడు
నిజాంతఃపురకాంతలకు వినోదంబు నేయ వారల రావించిన నేనును సుదేష్ణతో
నరుగుదెంచి చూచు చుండుదు నయ్యవసరంబున. 197

క. భ్రమున నీపోరెడునెడఁ, బరమవిషాదంబు నీవు బలిమి మెఱసి యు
ద్ధురవృత్తి జయముగొనినం, బరితోషముఁ బొందు నన్ను భావించి మదిన్. 198

వ. ఊహించి సుదేష్ణయుఁ దత్పరిజనంబులుం [1]దమలోన. 199

క. వలలునిదెస మాలినిచూ, డ్కులతెఱఁ [2]గెడపొందుఁ దెలిపెడుం గంటిరె వీ
రలు వచ్చినసమయంబును, దలఁపఁగ నొక్కటియ యివ్విధం బెట్లొకో. 200

వ. అనుచుం గలదు లే [3]దని పెక్కువిధంబులం దలపోసి గుజగుజలు వోవు
చుండుదు రట్టియెడ. 201

తే. [4]మరగి నీమూర్తిపైఁగన్ను మనముఁదగిలి, యుండ నేమఱియుండియొక్కొక్కమాటు
దలఁచికొనివారి దెసమదినిలుపునప్పు, డెఱుఁగనగువారునా తెఱఁ గెఱుఁగు రెల్ల 202

వ. కావున మదీయపరిభవాతిరేకంబునకు నీ వుద్రేకించినజనంబులు మనల భేదింతురు
నీకుంబోలినభంగి రహస్యభంగంబు గాకుండ నరిభంగంబు నేయు మని వెండియు.

సీ. తొడరినహారు నైన దోర్బలంబునఁ దన్ను మిగులంగ నీఁ డను మేటిమాట

---

* దిని వెనుక—వ. అని మఱియుం. 1 బెక్కువిధంబులం దమ. 2 గెడ. 3 దను సందియంబులం బెక్కు. 4 మఱియు నీమూర్తి.

యమరేంద్రునర్ధాసనమునకు నైన నర్హుం డెంతయును ననురూఢిమాట
జమునిల్లు సొచ్చిన జంతువు నైనను గాచు నెమ్మెయి ననురాచమాట
దనుఁ గోరి యూర్వశి దాన వచ్చిననైన లోలుండు గాఁ డనుమేలిమాట
తే. శౌర్యవైభవప్రాభవ[1]శౌచములకు, నొరుల కైనఁ గైవార మై యుల్లసిల్లు
నొక్కరుని కివి యెల్లను నిక్క మట్టి, యెందుఁ గలుగునె యర్జును నీడువాఁడు.
క. ఆపార్థుఁడు భరతాన్వయ,దీపకుఁ డమరేంద్రసుతుఁడు దేజోనిధి వి
ద్వ్యాపారగుం[2]డు విసుత, వ్యాపారుం డాపదలకు నగ్గం బయ్యెన్. 205
చ. అరయ నతండు మానధనుఁ డక్కట రంగమునందు నిల్చిసుం
దరులకు నాట సూపెడువిధం బతిదీనము దానిఁ జూచి యేఁ
బురపురఁ బొక్కుదుం గడుపుఁ బ్రోచికొనఁ లఘువృత్తి కిమ్మెయిం
జొర నగువాఁడె దేవపతిసూనుఁడు దైవముచేత సూచితే. 206
చ. మగలకు మేటి యైనబలమర్దననందనుఁ బేడిఁ జేయఁ గాఁ
దగునె విధాత నీకు నని దైవము దూఱుదు నోర్వ రానిసె
వ్వగ దలకొన్న నెంతయును వందుదు నిద్దురవస్థ యెన్నఁడో
తెగు టని సంతతంబును మదిం దలపోయుదు నేమి సేయుదున్. 207
సీ. తనకియె ప్పెదురఁగన్నఁ దగిలియెవ్వరికైన మలఁగి క్రమ్మఱఁజూడ వలయువాఁడు
దనవర్తనము విన్న మునిజనంబుల కైన నలవరించికొనంగ వలయువాఁడు
దనబంటుతన మాజిఁ గనిన మార్తర కైనఁ బలుమాఱు నగ్గింప వలయువాఁడు
దనవితరణకేళి వినినఁ గల్పకతరువుల కైనఁ దల యూప వలయువాఁడు
తే. నకులుఁ డొరులకు నశ్వశిక్షకుఁడు గాఁగ, నగునె యాతనిదుస్థిన్నతి యనుదినంబుఁ
గాంచి కన్నీరు డించుచుఁ గడవ రాని, దైవఘటనకు నొత్తుఁ జిత్తంబులోన.
శా. ఆరూపం బవికార మాభుజబలం బత్యంతనిర్గర్వ మా
శూరత్వంబు దయా[4]రసానుగత మాశుంభత్క్రియాజ్ఞాన మా
ర్యారంభప్రతికూలవాదరహితం బాయీగి సమ్మానవి
స్తారోదాత్తము మాద్రిపిన్నకొడు కేతన్మాత్రుఁడే చూడఁగన్. 209
క. సుకుమారుఁ డతఁడు గోపా,లకవృత్తి వహించి యడవులం గ్రుమ్మరు చు
న్నికి నాక కాదు పగవా,రికి నైనను నకట మన [5]మురియ దే వగలన్. 210
ఉ ఏనును మీరుఁ గానలకు నేఁగునెడఁ ననుఁ జేరి యెంతయుఁ
దీనత దోఁపఁ గుంతి సహదేవుని నిల్లడ [6]వెట్టి నాకు న
మ్మా నిసు నమ్మి చాల విషమం బగునివ్వనవాస మీతఁడుం

---

1 శౌచములను. 2 డుదారుం, డాపదలకుఁ దాన యిప్పు డగ్గం బయ్యెన్. 3 యొప్పి దముఁ...విని కల్పతరు వైనఁ దలయూఁచి కొనియాడ వలయువాఁడు...కన్నీ రడంచుచు... నోర్తుఁ. 4 నుసారగత. 5 మెరియ. 6 వెట్టె.

బూనఁగ నియ్యకొంటి నని బోరన నశ్రులు గ్రమ్ము చుండఁగన్. 211

వ. మఱియును. 212

చ. కడుఁబసిబిడ్డ వీఁ డొకటి గా దవు నా నెఱుఁగండు ముంబరె
య్యెడ నొకపా టెఱుంగఁ డెద యెంతయుఁ గోమల మెప్పు డైన నేఁ
గుడువఁగ బిల్తుగాని తనకుం గలయాకటిప్రొద్దెఱుంగఁ డీ
[1]కొడు కిటు వోకకుఁ మనము గుందెడు నిఁ గని యూఱడిల్లెడున్. 213

తే. ఎప్పు డెయ్యెడ నేమిట నెట్టు లరయ, [2]వలసె నమ్మెయి నారయు మరసి డస్సి
నొచ్చియైనను నేమఱి కిచ్చఁ దలఁచి, తడమి నాచేత దీవన వడయు మమ్మ 214

వ. అని యప్పగించె నేనును వనవాసకాలంబున నానేర్చువిధంబున మీకు నెల్లను
[3]గారా మైనతమ్ముని నమ్మెయిం బరికించికొని వచ్చితి నిపు డజ్ఞాతవాసాయాసి
తుం డగునతని నాకు ననుసరింప వెరవు గామిం జేసి జేయునది లేక చింతిల్లు
చున్నదాన నాతెఱంగు వినుము. 215

సీ. ద్రుపదభూవిభుఁడు పుత్రులకంటె నెంతయుఁ జెంపు నేయుచు గారవింపఁ బెరిఁగి
కుంతీమహాదేవికోడండ్రలోపల నగ్గలంబుగఁ గొనియాడఁ బరఁగి
ప్రాణంబులకు నెల్లఁ బ్రాణంబుగా మీరు నెయ్యంబుతియ్యంబు నెఱప నడచి
మదిఁ దల్లిదండ్రులమాఱుగాఁ గొని జను లనిశంబు భక్తినేయంగ నెగడి

తే. రూపగుణవిక్రమంబులరూఢి కెక్కి, నట్టికొడుకులఁ గని భరతాన్వయంబు
నందు నాయిల్ల యిల్లుగా నతిశయిల్లి, తగవుమైబాంధవులచేతఁ బొగడు వడసి.

మ. వినుతింపం దగురాజసూయమునఁ బృథ్వీదేవతాకోటి కె
ల్లను [4]సంతృప్తి యొనర్చి వారిదయఁ గల్యాణాత్మ నై పుణ్యవ
ర్తన పాండుక్షితిపాలుకోడ లనఁగా రాజన్యమాన్యప్రియాం
గనలం దెల్లఁ బొగడ్త గంటి నతిలోకం బైనమీమన్ననన్. 217

ఉ. వీను మనంబు పెంపు నెడి యిప్పుడు [5]నీచతరప్రచారమున్
బూని నికృష్టనై యుదరపోషణకై తగ వేది యెంతయున్
దీనతఁ బొంది యిమ్మెయి సుదేష్ణపనుల్ గనుసన్నఁ జేయుచున్
హీనత నున్కి మీకు వగ వేమియుఁ జేయద యేమి సేయుదున్. 218

క. పని వంపఁ గాని యొకతకుఁ, బని సేయ నెఱుంగ నన్నుఁ బనిగొనునెడఁ బాం
డునియగ్రమహిషి గొంకుచుఁ, బని గఱపెడుచందమునన పనుచు నెఱుఁగవే.

ఉ. ఒల్లరు రాజుదేవులును నొడ్డులు రాచినచందనంబు మే
నెల్లఁ జెమర్పఁగా నలయ కేను శ్రమంపడి నిల్చి నిల్చి య
ల్లల్లన మార్దవం బొనరునట్లుగ నెట్టకునేని రాచి మీ

---

1 కొడు కని పోకఱున్. 2 వలయం నెమ్మెయి...తడవి నాచేత. 3 గారాబ మైన...యా సగతుం. 4 సంప్రీతి. 5 నీచతరప్రకారమున్; నీచతనమ్ము నిమ్ములన్.

తల్లికి భక్తిఁ బెట్టెడువిధంబునఁ బెట్టుదు బ్రహ్మదిట్టుదున్. 220

ఉ. నున్నఁదనంబుగా నలుఁగు నూరియుఁ జందన మట్లు రాచియుం
బన్నుగఁ గ్రొత్త లైనకలపంబులు గూర్చియు నాసుదేష్ణకుం
గన్నులసన్నలం బనులు గైకొని [1]వారక చేయు చుండుటఁ
మున్నటు లున్న పాణితలముల్ [2]బలుగాయలు గాచెఁ జూచితే. 221

క. అనుచుం దొరఁగెడునశ్రుల, మునిఁగినమో మతనివక్షమునఁ జేర్చిన న
వ్వనితయవస్థయ తాల్చుచు, ననిలసుతుం డడలె [3]డెంద మలమటఁ బొందన్.

తే. అట్టియెడఁ దన్నుఁ దాన యూరార్చికొనుచు
[4]నంబుజానన నెమ్మొగ మల్లఁ దుడిచి
యనునయించి తత్కరములు దనమొగంబుఁ
గదియఁ జేర్చుచు నిట్టూర్పుగాడ్పు నిగుడ. 223

వ. చింతాక్రాంతుం డైనకౌంతేయునకు నయ్యింతి యి ట్లనియె 224

తే. ఇందఱకు నిన్నిభంగుల నిడుమ గుడువ, వలసె ధర్మతనూభవులనఁ జేసి
దాయ లొడ్డినమాయజూదంపుటురులఁ, బడి కులంబున కాతఁ డిప్పాటు దెచ్చె.

ఉ. అక్కట మోసపోయి యడియాసలఁ జావక యున్న దాన ము
[5]న్నొక్కఁడనే దురంతదురితోత్కటబాధలఁ బెట్టి యున్ననా
కెక్కడిదుఃఖశాంతి గడ యెయ్యెడ యెమ్మెయిఁ గల్గ నేర్చు మీ
ముక్కున నూర్పు గల్గ నొకమూర్ఖునిచేఁ బడితిఁ సభాస్థలిన్. 226

క. మీ రేమి సేయుదురు లై,వారంభము గాక శుభము నశుభంబును సం
[6]సారులఁ దనతనతఱి నని,వారణఁ బొందంగ మాన్ప వచ్చునె దానిన్. 227

ఉ. కావున మీర లభ్యుదయగౌరవ మొందుట యాత్మఁ గోరి యే
నేవిధి నైన నాపదల కెల్లను నోర్చెద దాని కేమి యీ
[7]కావర మైనకీచకుఁడు గామనిపీడితుఁ డై యలంతులం
బోవక యేచి పట్టుకొనఁ బోయిన దూఱెదఁ గాక యిమ్మెయిన్. 228

తే. వానిఁ దెగఁజూడ వైతేని వాయుపుత్ర, నీవు గనుఁగొన నురి నైన నీర నైన
నగ్ని [8]నైన విషంబున నైన నేను, మేను దొఱఁగుదు నెట్టు నీయాన సుమ్ము.229

వ. అనిన వృకోదరుండు చిరునవ్వు నవ్వుచు ని ట్లనియె. 230

చ. జలజదళాక్షి కీచకునిఁ జంపుట కిమ్మెయి ముట్టఁ బల్కఁగా
వలయునె యేను జూడ ననివారణ నిన్నుఁ బరాభ[9]వించి వాఁ

---

1 పాయక. 2 వలిగాయలఁ. 3 దేహ. 4 తోయజానన మొగ మల్లఁ దుడిచి తుడిచి. 5 న్నొక్కఁతెనే; న్నొక్కరినే...దుఃఖవార్ధి గడ యీదుట. 6 సారులకుం దమతఱి... వానిఁ. 7 కావల...వేచి పట్టు...దూతెదఁ. 8 నైనను నే విషమాని యైన. 9 వించె వాఁ.

[1]డిల మన నింక నాంద్రకును నెవ్వారు భంగము నీఁగఁ జాలువా
రలఘుమదీయబాహుబల మప్పుడు చూపనితప్పు సాలదే. 231

తే. ఎల్లి యెల్లవిధంబుల నెందుఁ జొచ్చె,నేని నాధర్మతనయుండు దాన వచ్చి
యడ్డపడెనేని నీవ పెంపారుకరుణఁ, గాచితేని నాచేఁ బడుఁ గీచకుండు. 232

వ. వానిదెసం జింత యావంత వలవ దమ్మాటలు విడువు మని యూఅడిల్లం బలికి
దుర్దశల నలందురునవ్వెలంది [2]డెందంబుకుందు వాపం దలంచి యి ట్లనియె. 233

సీ. చ్యవనునివాంఛ [3]కు సంయాతినందన యిడుమలఁ గుడువదె యడవిలోన
రాఘవుతోడ నరణ్యవాసము సేసి సంతాప మందదె జనకతనయ
కుంభసంభవునకై ఘోరదుర్గముల లోపాముద్ర యలజడిపాలుగాదె
నలునిపిఱుందఁ గానల కేఁగి దమయంతి మనుజులు వడనియుమ్మలిక వడదె

తే. వారు సైరణ సేసి దుర్వార [4]మైన, నిరతిశయదుఃఖభారంబు నిస్తరించి
సౌఖ్య మొందరె నీవు నాచందమునన, యాపదల కోర్చి సంపద లనుభవింపు.

వ. దురోదనదుశ్శాసనకర్ణశకునిసైంధవప్రముఖం బగుదుష్టలోకంబు నధోలోకం
బున కనుచునంతకు మదీయాంతరంగంబు చింతాభరభగ్నంబును నవమాన
పంకమగ్నంబును గోపోద్విగ్నంబును నై వేగిరపడుచున్నయది ధార్తరాష్ట్రు
లకుం గాలావసానం బైనయట్లు సమయకాలావసానం బయ్యె నజ్ఞాతవాసంబు
నకుం జొచ్చి పదునొకండునెలలు సని పండ్రెండవనెల వర్తిల్లుచున్నది దీనికొ
అంత దీరిన నీదువంతయుం దీఱు నూఅడిల్లి యుండుము సింహబలుండు నిన్నుఁ
బరిభవించి [5]మై మైతోనయునికిం జేసి యెల్లియుం జెనకవచ్చు నీవుం గ్రమంబున
నొడంబడుట భావించికొని వానికి నర్తనశాల సంకేతప్రదేశంబుగాఁ జెప్పి
యొంటిమెయిం జనుదేర నియమింపుము వాఁడు వచ్చిన నాసొబగునిం దెగఁ
జూచి నీకుం జూపి నీచిత్తంబు వడనెద నిత్తెఱంగుదప్ప నొండువిధంబు గర్జంబు
గా దిదియ నిశ్చయం బిట్ల చేయువార మిమ్మాటలవలనం దప్పవు గాని వేగుచు
న్నయది జనులు మేలుకాంచి మనలం గాంచిరేని వంచన బయలుపడినం
గార్యంబు దప్పుఁ గీచకవధంబునకుం బూనిన నామనోరథంబు దుడిముట్ట
వలయు నిజశయనస్థానంబునకుం బో మ్మని శయ్యాతలంబు విడిచి యత్తన్విం
దటేమి కొన్ని యడుగు లనిచి మరలి మారుతాత్మజుండు గలుషితాత్ముం
డగుచు నెజ్జకు వచ్చి నచ్చెలువయుం దననిద్రించునెడకుం బోయి పర్యంకభా
గంబునం దనువు వైచి యంకిలి దేఱనిడెందంబు గొందలంబుతోడి నిశ్వ
యంబుఁ బొరయ నిద్రం బొరయనికనుదోయి మొగిడ్చి యుండె నంత. 235

---

1 డిల మగ లింక. 2 డెందం బలరునట్లుగా. 3 కై శర్యాతి. 4 ఘోర. 5 మెయి గాత (మెయితోడన...దెగటార్చి...మిమ్మాటల (వలనం దలంపముగాని) వెలిపుచ్చమిం దలంపు గలిగి సేయందముగాని.

## ప్రభాతకాలవర్ణనము.

తే. ద్రుపదనందన పరిభవదుఃఖమునకు, నుల్లమున దురపిల్లుచు నున్న సరసి
వేఁడినిట్టూ[1]ర్పులో యన వెడలెఁ గ్రొత్త,తావి మూతులు విచ్చునెత్తమ్మివిరుల.

క. విచ్చెం దిమిరము గాఁపులు, వచ్చె మధుపకులము లబ్జవనముల కురులం
జొచ్చె విరులు తరులతికల, నిచ్చె రథాంగములు నంత యెల్లఁ దొగలకున్. 237

సీ పెనఁకువఁ[2]దనిసినతనువు లొండొంటితోఁ గీలించి నిద్రించి మేలుకాంచి
తరుణులుఁ బతులు వాతాయనంబుల నల్లఁ బొలయు వేఁబోకటి మలయపవను
నింపారుచోఁకున నిగురొత్తుచిత్తంబు లెలసి యొండొరులపైఁ బొలయుచూడ్కి
లాదట నుపకరణావలి వెడవెడ యాదరించుట రాగ మడరఁ దొడరి

తే. కేళి సలిపిరి భవనదీర్ఘికలతమ్మి, విరులనెత్తావి నెనయంగ బెరసి చెమట
పొడము మేనులతనికంపు వోర్చి తఱచు, టూర్పుగాడ్పులపరిమళ ముల్లసిల్ల 238

తే. రాలి యున్నపుష్పప్రకరము విదిర్చి, చెన్నుగా నున్న నేసినసెజ్జ యనఁగ
వేగుటయుఁ జుక్కలన్నియు విరిసి విశద,భాతిఁజెలువొందెఁ జూడ నంబరతలంబు.

వ. [3]తదనంతరంబ యల్ల నల్లన తెఱపి యిచ్చి యవు లవులం జనునంధకారంబు
దూరంబులయందును లే కునికివలనం గడ ళ్లిప్పళించి నెరసి విరసినం బొలు
చుకలుకట్టలుం బోనిదిక్తటంబులును దమపాసినకందువలు రోసి యొత్తినమె
డలును బచరించినచూడ్కులు వేడ్కలం గ్రందైనడెందంబులుం గలిగి
మెలంగుచు నొండొంటి బిట్టు గాంచి యొదవుసమ్మదంబునం బొదలుమేనులు
బెరయించి పరమానందంబునం జొక్కుచు జక్కవకవలు గలసి పొలసి నలి
రేఁగి చెలంగుచు రేయింటియాఁకటిపెల్లున గొదగొని కమిచి చంచువులం
దిగిచి త్రుంచి యానుచు నిక్క డక్కడఁ బఱచినం జిక్కువడి యున్న మృ
ణాళశకలంబులవలన బొలచంద్రశతాభిరామంబు లగుశంభుజలమూర్తివిశేషం
బులుం బోనినరోవరంబులును జీఁకటి వాసినం బ్రభాతం బనువింతమానిసి
మెలంగి ముసుంగు వుచ్చినట్లు మేలుకని యెఱుకలు వొదల విదిర్చి కూర్చికొని
కలగొనం బలుకుపులుఁగులయెలుంగులవలన నొండొంటిం దెలుపుకరణి
నొప్పుధరణీరుహంబులును బరఁగునరుణోదయరాగపటలంబు నెనయు కెం
జాయ రంజిల్ల వికసిల్లురక్తారవిందంబుల దండడి నెగసి చరించుచంచరీకంబుల
యెఱుకలనెఱుల గిఱికొని క్రొత్తయగుకాంతిప్రవాహంబులం గడలుకొల్పు
పుప్పొళ్లు డుల్చి రాల్చుచుం బొలయుమలయానిలంబునం గ్రాలుమవ్వంపుఁ

---

1 రుపో...తావి మూతలు. 2 దనియని (దనరిన)...మలయం వేఁబోకటి...సోఁకున...లొలసి..నాదరించుచు...క్రొత్తావి...దొడరుమేనుల తగుకంపు ; తనిగప్పు; తఱిగంపు ; తగునింపు.
3 తదవసరంబున...నెగసి విరిసి (నం బొలుచు చుక్కలకట్టలుం; నం బొలుచు కలువకట్టలుం) నచాలు చుక్కలకట్టలుంబోని...పెల్లునం దగ గొని కదిసి...కలగొని పలుకు...రక్తారవిందంబుల

దీవలఁ గడివోయి తోరఁగినవిరులవలన మానకేతనపురాతనబాణశాలలుం
బోనిలతామండపంబులును మొగిడియు జగంబుసంధ్యాంజలిపుటకరణంబుల
ననుకరించువిధంబునం దర్శనీయంబు లగుకుముదవనంబులును నేమేనినెపంబున
నొండొరుల మేలుకాన్పురమణరమణీజనంబుల నర్మాలాపంబులఁ బెరయు
దరహాసంబులకాంతిఁ దెలుపెక్కునట్లు వెలరారుదీపంబులును మునుకడ వచ్చి
యెఱుక సేయమికి వాతాయనపవనునిపయిం బుట్టినయలుకవిధంబున వేగుఁ
బోకట నంకురించుమదంబునఁ గెంపు గదురుట నిద్ర లేమి నని శంకింపక
యింపునం గదియువిదగ్ధవిటజనంబులమనంబులం దిగుచు లలనాలోచనంబు
లును రేపకడ వనలక్ష్మి పురశ్రీనలంకరించువడువున నెడపడక యెల్లెడల నిగు
డువిభాతకుసుమకదంబపరిమళంబును నై యున్నంత. 240

సీ. నీరజాకరములు నిష్ఠమైఁ జేసిన భవ్య[1]తపంబులఫల మనంగ
దివసముఖాభినందితచక్రయుగ్మకంబులయనురాగంపుఁబ్రో వనంగ
హరిహరబ్రహ్మమహానుభావంబు లొక్కటి గాఁగఁ గరఁగినగట్టి యనఁగ
నతులవేదత్రయలతికాచయము పెనుపొందఁ బుట్టెడుమూలకంద మనఁగ
తే. నఖిలజగముల కన్దెఱు యగుచు జనస,మూజకరపుటహృదయసరోజములకు
ముకుళనంబును జృంభణంబును నొనర్చి, భానుబింబంబు పూర్వాద్రిపై వెలింగె. 241

వ. ఇట్లు సూర్యోదయ మగుటయు సమయసముచితకరణీయంబులు వేగిరంబ
నడపి [2]వేగిరపాటుతో సింగారంబు సేసికొని సింహబలుండు. 242

క. తనమదిఁ గదిరినతమకం,బునఁ జిడిముడి పడుచు ద్రుపదపుత్రికపై నూ
నినవేడ్క దిగువ [3]నొకటియుఁ, గనుఁగొన వినలేక మదనకంపితుఁ డగుచున్. 243

వ. అతిత్వరితంబ సుదేష్ణమందిరంబున [4]కరుగుచు నంతరంగంబున. 244

ఉ. చయ్యన నేఁగి యంబుజవిశాలవిలోచనఁ గాంచి ప్రీతిమై
నయ్యెడ నేకతంబ హృదయం బలరం దగఁ బల్క [5]యొక్కమై
నియ్యకొనంగఁ జేసి యెలయించెద నిక్కకుఁ దార్చి నేర్పునన్
శయ్యకుఁ దెచ్చెదం గుసుమసాయకుపూనికి నేడ తీర్చెదన్. 245

క. అని యనువ్విళ్లూరుచు వెసఁ, జని కేకయరాజపుత్రిసదనంబున న
య్యనిమిషచారువిలోచన, [6]యనురూపవిధాననిరత యై యుండంగన్. 246

చ. కనుఁగొని యప్డు గ్రొత్త యగుకౌతుకవృత్తి మునింగి పల్లటి

---

నందంద దండడినెఱసి...విడిల్చి రాల్చు (ఱరల్చి రాల్చు) చుం...దీవల వాసనలం గడివోయి... పురాణబాణ...జనంబుల...కరంబుల...లలనాలోకనం...నెడపక.

1 తపగిపుణ్యఫల; తపంబున ఫల...గుట్టి యనఁగ; ఘటిక యనఁగ...వేదత్రయీ...కట్టెఱి యగుచు. 2 గాచిడముడిపాటు. 3 నెద్దియుఁ; నొంటిం. 4 కరిగియుఁ. 5 యుక్తిమై...నిక్కకుఁ దాఁచి. 6 యనురాగవికాసనిభృత.

ల్లినధృతితోఁ గ్రమం బరయ లేనిమనంబు చలింప నచ్చటన్
[1]జను లెడ యాట గాంచునెఱి సాలక గ్రక్కున నింతఁ జేరఁగాఁ
జనియె విధాత్రలుబ్ధకవశంబునఁ బోవుమృగంబుచాడ్పునన్. 247

క. చనుటయు ద్రౌపది యతనిం, గనియుం గాననివిధంబు గైకొని చిత్తం
బున బెదరక తనముందటి, [2]పనివెరవున నుండు భీముపలుకులయూఁతన్. 248

249

వ. అట్టియెడ.

సీ. ఎవ్వరితో నైన నెలుఁ గెత్తి యొక్కింత [3]పని లేనివెంగలిపలుకు పలుకు
మట్టియ లొండొంటి బిట్టు దాఁకఁగ నేల నందంద మునిగాళ్ల నప్పళించు
గడు వికారంబుగా నొడ లెల్ల విఱుచుచు మలఁగి రిత్తకు రిత్త నెలఁగి నవ్వుఁ
దాళంబుగాఁ గరతలమునఁ బెలుచఁ గంబంబు ద్రెయుచు వెడపాట వాడు
తే. మలయు నంతంతఁ జేరువఁ బొలయు నింతి, దన్నుఁ జూడమి కెంతయుఁ దల్లడిల్లు
నిక్కడక్కడవడుఁదగు లినుమడింపఁ, జూచు నత్తన్విఁ బొరిఁ బొరిఁ గీచకుండు.

వ. ఇట్లు బహుప్రకారంబు లగు[4]దుర్వికారంబులు సేయుచు నద్దురాత్ముండు ద్రుప
దనందన డాయంబోయి. 251

ఉ. భాగ్యము గాదె నీచరణపద్మము లెప్పుడుఁ జేరి కొల్వఁగా
యోగ్యత గల్గెనేని ననుఁ నొక్కని నొల్లవొ కామసౌఖ్యవై
రాగ్యము నీమనంబునఁ దిరంబొ నిజం బెఱుఁగంగఁ జెప్పు సౌ
భాగ్యము [5]గుందునే మగలపై నొకయించుక చూడ్కి నిల్పినన్. 252

ఉ. ఆలము సేసి నాతగుల మాఱుడి పుచ్చఁగ నేల బేల న
న్నేలి యనంతభోగముల నిచ్చలమెయ్యి విహారింపు నిత్యల
క్ష్మీలతికాలవాల మగుజీవన మంతయు నీమొగంబ కాఁ
బాలన సేయు మిప్పురముభామిను లెల్లను నిన్నుఁ గొల్వఁగన్. 253

ఉ. రాజుల నెల్ల నుగ్రసమరంబుల వ్రేల్మిడి నోర్చి పేర్చి యీ
భూజనకోటి నా దగువిభుత్వసమగ్రత [6]నాదరింప వి
భ్రాజితరాజ్యతంత్రములు పాలనసేయుదు నేన వీటికిఁ
రా జనఁగా నెపం బిడి విరాటునకుం దగఁ గూడు వెట్టుదున్. 254

255

వ. కావున.

క. నీ వొకత వేల యిలఁ బది,వేవుర నే వలచి పట్టి వెదకిన నడ్డం
బై వచ్చి వలదు నా నిం,[7]దేవాఁడు మగండు దీని నెఱుఁగవ కంటే. 256

చ. విరటుఁడు సూచు చుండ నిను వేవురముందట [8]నట్లు ద్రోవ నొ

---

1 జను లెడయోల (జను లెడయాట)...ముగ్ధమృగంబు. 2 యనువున నట్లుండె భీమునాశ కలుగుటఁ. 3 పస...లీలఁ గంబంబు. 4 దుర్వికారం. 5 గం (మ్రం) దునే. 6 నాదరించి. 7 దేవాఁడి మగండు (దేవాఁడు గలండు). 8 నట్లు తాఁప.

క్కఁడును గాదు గూడ దనఁ గల్గెనె పోటరు లైనభ ర్తలే
వురు గల రంటి వారియలవుం జఁలముం [1]గడగంటి నింక నె
వ్వారు గల రెట్లు దప్పె దనివారణఁ బట్టెద నెందుఁ జొచ్చినన్. 257

వ. అనిన నవ్వొలంది వీఁడు దమకించి యున్న వాఁడు నాయం త్రించుమాటలకు మున్న
కదియంబడినఁ గర్జంబు దప్పు నని విచారించి. 258

తే. బహువిధంబుల నమ్మెయిఁ బలుకునతని
పలుకు లేర్పడ విని మె త్తఁబడినయట్లు
సుభగ మెయివడిమూపుగాఁ జూచి తనదు
హృదయ మెఱిఁగించు తెఱఁగున నిట్టు లనియె 259

చ. వల దని యెంత నెప్పినను [2]వావిరి వై కడువేగపాటుమైఁ
బలుమఱు నెల్లెడం దొడరఁ బాఱెదు నీహృదయంబునట్లకాఁ
దలఁపు మనోజ్ఞతూపులకుఁ దక్కటిచి త్తములం గడంగి వి
చ్చలవిడి నేత గర్జమె విచారము గోర్కికిఁ గానివావియే. 260

క. మగ లడఁకువ [3]నుండక తమ, తగులమ పాటింతు రెట్టితగులం బైనఁ
మగువల యెడలన యడఁగుం, దగవు విడిచి యడిచిపడరు ధైర్యముఁ జేర్మిన్. 261

ఆ. ఇట్టు లగుట యెఱిఁగి యెల్లభంగుల రహ,స్యంబు గోలుపోనియట్లు గాఁగ
నడరునీదుకోర్కి కనురూప మెట్టిది, యట్టిభోగభంగి ననుభవింపు. 262

చ. అనవుడుఁ గీచకుండు హృదయంబునఁ బొంగి లతాంగితోడ ని
ట్లను భృశఁ గోలుపుచ్చెఁ గుసుమాయుధుఁ డేటివిచార [4]మిట్టు లేఁ
ప నగునె యైన నీ దయినపం పెదఁ గైకొని చేయువాఁడ నే
యనువున నెప్పు డెయ్యెడ నిజాభిమతం బొడఁగూర్తు చెప్పుమా. 263

క. అని పలికినఁ బొంచాలియుఁ, దనయురులం గీచకుండు దగులుట భావం
బున నిశ్చయించి యి ట్లను, ననురాగాయ త్తచి త్త యైనదివోలెన్. 264

ఉ. ఉ త్తర లోనుగాఁ గలపయోజముఖుల్ పగ లెల్లఁ బ్రీతితో
నృ త్తముఁ జేసి పోవఁ గమనీయరహస్యవిధిఁ [5]నిశీథినీ
వృ త్తము గోరువారలకు వేడ్కకుఁ బ ట్టగుచుండునాగృహం
బు త్తమ మి త్తెఱంగునకు నొంటిమెయిం దగ నీవు వచ్చినన్. 265

క. అనిన నతఁడు వికసిల్లుచు, ననుఁ నమ్మెయి నేలికొనిన నలినానన నీ
యనుమతి సేయనె యొక్కఁడఁ, జనుదెంచెద నేఁటిరాత్రి సమ్మదలీలన్. 266

తే. [6]ఇదియ నిశ్చయ మిమ్మాట వదల కుండు, మనిన నీ వొక్కరుండవ యరుగుదేర

---

1 దగఁ గంటి. 2 వావిరి మై...బాఱెదు నీహృ...గరంగి విచ్చలవిడి 3 నూడక...యెడఁ దన. 4 మింక. 5 గడంగి యా. 6 ఆ...నిశ్చయార్థ...వదలక, యుండు మనిననీవు నొక్కరుండ, వరుగుదేరవలయు నటుగాకయున్న నే, నిలుచుదానఁ గాను నిక్కవంబు.

వలయు లే కున్న నయ్యెడ నిలుచుదానఁ, గాను జూ నిక్కువం బని పూని పలికి.

క. మన మియ్యెడఁ బెద్దయుఁ బ్రొ, [1]ద్దనుమానము లేక మాట లాడుట దగ దీ
పును బొ మ్మేనును నా దగు, పని సేసెద ననియెఁ గమలపత్రాననయున్. 268

చ. సమయము నిర్ణయింన విని చంద్రనిభాననపల్కు లప్డు చి
త్తమునకు నింపు వెంపఁగ ముదంబునఁ గీచకముఖ్యుఁ డాత్మ గే
హమునకుఁ బోయె నమ్ముదిత యచ్చట వెండియుఁ బ్రస్తుతక్రియా
సముచితవర్తనంబుఁ దగఁ జల్పి మహానసశాలలోనికిన్. 269

ద్రౌపది భీమునితోఁ గీచకుఁడు నర్తనశాలకుఁ రాఁబోవుటం జెప్పుట.

క. చని వెడ వికసిల్లెడునా, ననపద్మముతోడ ననిలనందనునకు ని
ట్లనియెఁ జతురోక్తిరీతి య,తనిగూఢక్రోధవహ్ని దరికొల్పంగన్. 270

క. నాకొఱఁత దీర్చి వచ్చితి, నీకొఱఁతయ యింక సూతునిం దెగఁ జూడఁ
లోకము వంచింపను దగు, చీఁకటిరే యొదవ నేమి నేసెదో చెపుమా. 271

వ. అనిన విని దరహసితవదనుం డగుచు వృకోదరుం డి ట్లనియె. 272

క. న న్నడుగ నేల నీవును, నన్నీచుఁడు నేమిమాట లాడితి రది నా
కున్నట్టు లెఱుఁగఁ జెప్పుము, ని న్నే మెచ్చించు నాఁడ నీరజవదనా. 273

వ. అనినఁ బొంచాలి సుదేష్ణమందిరంబునం దా సుచితాచరణంబున సునికియు సింహబలుండు సింగారించుకొని వచ్చుటయు రేయింటిమాటలవలనం దాను బెదరమియు వాఁడు సామభేదదానదండంబులు సూపి వలుకుటయు దానికి మెయికోలు భావించుకొని క్రమంబునం దగినసంభాషణంబుసేసి నాట్యమండ పంబు సంకేతస్థలంబుగాఁ జెప్పి యొక్కరుండ వచ్చువాఁడ వని నియమించు టయు నద్దురాత్ముండు ప్రముదితాత్ముం డగుచు రాత్రిసమయంబున నయ్యెడకు నొంటిమెయిం జనుదెంచువాఁ డై చనుటయుఁ దెలియం జెప్పిన నతండు పర మాహ్లాదంబునం [2]బొంది. 274

శా. క్రోధం బప్రతికార మై హృదయముం గుంపింప నత్యంతచిం
తాధూతాత్ముఁడ నైననాకుఁ బరమోత్సాహంబు సంధిల్ల దు
స్సాధం బైనవిరుద్ధకార్య మిటు లాసన్నంబుగా సంఘటిం
తే ధర్మాత్మజుఁ డాత్మ మెచ్చుఁ బగ సాధింపంగఁ గా న్వల్ప మే. 275

వ. అని పలికి కొండొక విచారించి. 276

క. వెఱవక సంకేతించిన, తెఱఁగున నయ్యెడకు నరుగు దెంచునొకో కొం
దఱఁ దెచ్చునొకో వెడఁ గై, యటమునకే వెలివుచ్చునొకొ రహస్యం బెల్లన్.

ఉ. [3]అట్టిద యేల చేయు ననయంబు నయం బొడఁగూడఁ బల్కి నీ
విట్టితెఱంగు సేయు మని యేర్పడఁ జెప్పిన వాని కత్తటిం

---

1 ద్దనయము కెడ లేక...పత్రీక్షణయుక్. 2 బొంగి. 3 అట్టిని.

బుట్టినసంతసంబు ననువుం బరికించితి కాదె యింక ని
ట్ట ట్టనఁ డెట్టు లైన హృదయంబున నెక్కడిశంక వానికిన్. 278

ఉ. వచ్చు మదాంధవృత్తి ననివారణ [1]నొక్కఁడు నాట్యశాలకుం
జొచ్చు నవశ్యముక్త వెదకి చూచి ననుం గని యప్డు సంగరం
బిచ్చు మదీయబాహుబలహీనబలుం డయి నీకుఁ బ్రీతిగాఁ
జచ్చు నసంశయం బిది విచారము లిన్నియు నింక నేటికిన్. 279

వ. అని నిశ్చయించి వృకోదరుండు వెండియు ని ట్లనియె. 280

మ. బలియుం డాసొబగుండు భావభవసంపర్వప్రాంతుఁ డై వచ్చి ని
శ్చలసర్వాంగత నున్నన న్నరసి నీచందంబు గాకున్న నా
కులతం బొందెడు నప్డు మండపము సంక్షోభింపఁగా [2]లేతుఁ గ
ట్టలుకఁ బెబ్బులి గోలఁ బ్రేసినటు లుగ్రాకార మేపారఁగన్. 281

క. ఎఱఁగి పిఱుసనిన వెసఁ బై, కుఱుకుదు సాళువము గాకి నొడిసినభంగిన్
వెఱచటవం బొదువుదుఁ బటి, పటి సేయుదు నీదుపూన్కి పారం బెయిదన్.

ఆ. నాదుబాహుబలమునకు మాఱుకొనఁ జాలు, భుజబలంబు గలిగి పోక [3]చిక్కఁ
బెనఁగి నన్నుఁ గొంత గినియింప నోపెడు, చంద మైన విసుము సరసిజాక్షి.

మ. అవనీచక్రము సంచలింపఁగ దివం బల్లాడ నాశాచయం
బవధూతంబుగ గోత్రశైలనికరం బాకంపముం బొంద న
ర్ణవముల్ ఘూర్ణన మొందఁ గ్రోధము గృతార్థత్వంబు నొందించి చి
త్రవధఘ్నోక్తి వహించి సూతునకు రౌద్రం బేర్పడం జూపెదన్. 284

వ. అనినం బొంచాలి సంచలితస్వాంత యై నిజాంతర్గతంబున నతనితీవ్రక్రోధంబు
గుప్తసాధనంబునకు బాధకం బగు నని బోధింపం దలంచి యి ట్లనియె. 285

ఉ. ఒవ్వనివారు నవ్వ మహిమోదధి ధర్మసుతుండు దీనికిన్
నెవ్వఁగ బొంద భూజనులు నింద యొనర్పఁగ నే నొనర్చునీ
చివ్వకు నీవు నల్క మెయిఁ జేసినయాపని గూఢవృత్తికిన్
ద వ్వగునేని [4]నియ్యభిమతం బొడఁగూడియు నిష్ఫలం బగున్. 286

క. కావున వంచన బాహిర, పోవక యుండంగ మనరిపుం బరిమార్పం
గా వచ్చునేని నట్టిద, నావల పటు గాక తక్కినను వలదు సుమీ. 287

వ. అనిన విని ద్రుపదనందనకుం బొండునందనుం డి ట్లనియె. 288

చ. మదమునఁ గీచకాగ్రజుఁడు మార్కొని నిల్చిన వీఁక మై మెయిం
గదిసితిమేని నప్పుడు ప్రకాశరహస్యవిభేదబుద్ధి నా
కొదవునె యైన నేఁ దలఁచి యోపినభంగి నిగూఢవృత్తిమో

---

1 నొక్కఁడ. 2 నేతుఁ...గోల నేచినటు. 3 చిక్కఁ, పెనఁగి. 4 నాయభి. 5 కాధముఁడు ...వీఁక మై వడిం, గదిసితినేని.

బదిలము గల్గి తిన్ననియుపాయమునం దెగఁ జూతు నాతనిన్. 289

క. అనవుడు జయలక్ష్మిం జే,కొను మని దీవించి యింతకుం గేకయనం
దన నన్నుఁ దడవుఁ దడయం, జన దియ్యెడ నని లతాంగి సనియెం బ్రీతిన్. 290

వ. మారుతసుతుండును గృతనిశ్చయుం డై యుండె నట గీచకుండు గంధర్వ దర్వ
గోచరుం డై పరిజనంబుల వంచించి యేకాంతస్థలంబున. 291

కీచకుఁడు ద్రౌపదియందలి మోహంబునఁ బరితాపంబు నొందుట.

సీ. వామాక్షిరుచిరలావణ్యంబు భావించుఁ దన్వంగిరూపు చిత్తమున నిలుపుఁ
గంబుకంధరచెన్నుకైవడి దలపోయు నంగనసౌకుమార్యము దలంచు
భామినిసహజవిభ్రమ మెదఁ గీలించుఁ బడఁతిచెయ్యులు మదిఁ బట్టుకొలుపు
మానినిగరువంపుమాటపొం దూహించు దళితాబ్జముఖితిన్నఁదనము మెచ్చు
తే. నడరికోర్కులు చిట్లుముట్టాడ వెడఁగు, పడినయుల్లంబు పట్టునఁ బఱుపఁ దనకు
వశముగా కున్న నెంతయువంతఁబొందుఁ, జింతయెసకంబు వడిగొనిచిక్కువఱుప.

చ. తలరు నలందుర్ద [1]నవయుఁ దాపభరంబున వెచ్చనూర్చు మే
నలయఁగ నొల్లఁబోవు వెగ డందుఁ గలంగుఁ బరిభ్రమించుఁ గొం
దలపడుఁ దల్లడం బడరి ధైర్యము దూలిన బెగ్గడిల్లు వి
చ్చలవిడిఁ బేర్చు నెవ్వగలసందడి డెందము గంది చేడ్పడున్. 293

వ. ఇవ్విధంబున [2]మదనవేదనాదూయమానమానసుం డగుచు నిట్లని వితర్కించు. 294

సీ. పడఁతి న న్నూఁఅడఁ బలికినభంగిన నిచ్చమై నిక్కువ వచ్చునొక్కొ
వచ్చి తొల్లిటియట్ల వడిఁ ద్రోచి పోవక పొలఁతి యింపెసలారఁ బొందునొక్కొ
[3]తలపోఁత గలిగి యమ్మలఁత వచ్చుటకు నొండొకవింత పుట్టక యుండునొక్కొ
గంధర్వ లేవురు గల రని చెప్పె నన్నెలఁతుకమాటలు నిక్కమొక్కొ
తే. తెఱవ చిడిముడిపాటు సుదేష్ణ యెఱిఁగి
వేడ్కఁ బని వంచు టుడిగి రా విడుచునొక్కొ
మదనుఁ డింతికి నొజ్జ యై మతకములును
నదను నెఱిఁగించి నాకడ కనుచునొక్కొ. 295

ఉ. నిక్కమపోలె నప్పు డొక నేరిమిమై ననుఁ ద్రోచి పుచ్చఁగా
నక్కమలాక్షి పొందు దగ నాడి తుదిన్ నిజ మేది నేఁటిరే
యిక్కకు రాక తక్కిన సహించునె [4]నన్ మరుఁ డట్టు లైన నా
కెక్కడిప్రాణ మేటితను వెయ్యది నిల్కడ యేమి నేయుదున్. 296

క. అ ట్లేల రాక తక్కుం, గట్టిఁడియే యాలతాంగి గామాతురు నన్
బెట్టి యచటఁ దానికి మన, నెట్టు నిలుచుఁ దగవు విడువ నెట్టులు నేర్చున్. 297

---

1 సొగ (ల) యుం...వెఱి గందు...మాలిన బెగ్గ...డెందము గుందుఁ. 2 మదనకదనదో
ధూయ. 3 (తలఁ పాత్మఁ గలిగి)...దా, నొండువింతలు పుట్టకుండునొక్కొ. 4 మన్మథుఁ.

ఉ. దానికి నేటినిక్కము వృథా పరితాపము దక్కి [1]బాసమై
పూనికి డిగ్గఁ ద్రావి వెసఁ బోయెద నిప్పుడ పోయి ముట్టి య
జ్ఞానఁ బట్టి తెచ్చి హృదయం బలరంగ ననంగతంత్రవి
ద్యానిపుణత్వ మేర్పఱిచెదం బ్రమదాంబుధి నోలలార్చెదన్. 298

ఆ. అనుచు సంచలించు నడియాసఁ గ్రమ్మఱఁ, బాసఁ దలఁచి ధృతికిఁ బట్టువెట్టు
మరుని కోహటించి యురియాడుఁ [2]దుదిముట్టఁ,గాన నిశ్చయించుఁగలఁగుఁ దేఱు. 299

వ. [3]మఱియు నకోమలివలనిప్రేముడిం దగిలి. 300

సీ. పొడసూపిన స్తన వడిఁ బట్ట [4]సమకట్టి పరికించి కానక బమ్మరించు
మెలఁగినయ స్తనఁ బలికింపఁ [5]దలఁచి నిరూపించి లేమి నశ్రులు వహించుఁ
గడిసినయ స్తనఁ గౌఁగిలింపఁ [6]గడంగి యూరసి బొం కైన నలఁత నొందు
నొడఁబడ్డయ స్తన నడరి పైకొనఁ [7]జూచి చెన్నఁటి యగుట నిశ్చేష్టఁబొరయు
తే. లలితవివిధవిహారంబులకు లతాంగి, యెలసి పొలసినయ స్తన నెలమిఁ గలసి
యభిమతక్రీడ సలుపంగ నప్పళించి, వెదకి [8]రిత్తబయల్ గని విహ్వలించు. 301

కీచకుఁ డుద్యానవనంబున విహరించుట.

వ. ఇట్లు బహుప్రకారంబు లగుమన్మథవికారంబుల కగపడి వెగ డంది యమంద సంతాపభరితాంతఃకరణుం డగుచు సింహబలుండు పరిచారికాప్రార్థనం జేసి మజ్జనభోజనంబు లొకభంగి నడపినవాఁ డై తదనంతరంబ మనోవేదనాపనోద నార్థంబు మందిరారామభూమికిం జని తత్ప్రదేశంబున. 302

చ. కమలవనంబుపొంత నునుగా డ్పొకయించుక యూదరించుఁ జి
త్తమునకు దానఁ దల్లడము దన్కుటయుం జని గారవంపుఁజూ
తమునకడ నిల్చు నిల్చి యది తాపముఁ బెంచిన లేఁతతీవజొం
పముఁ జొరఁబాఱు నం దలఁత పైకొనినఁ వెడలుఁ వెనుంబడున్. 303

ఆ. సుడియుగాలిఁ బువ్వుఁబొడిఁదన్నుఁ [9]గప్పునో, యనుచు బెగ్గలించు నగ్గలముగఁ
గురియుతేనియలకుఁ గొంకులతాగుల్మ, తరుసమీపములకు నరిగి యరిగి. 304

వ. ఇ త్తెఱంగున నొక్కయెడ నయినను గా లూఁదక లీలోద్యానంబు గలయం
గ్రుమ్మరుచు. 305

సీ. [10]ఇంపైనప్రియ కాన నిచ్చి నిల్చినమధు వాదట నానుమత్తాలివిభునిఁ
జెట్టుపల్ పచరించి చుట్టుఁ గ్రుమ్మరి మనోరమ నియ్యకొలుపుమరాళవిభుని

---

1 నాసమై. 2 మనమూఁత. 3 మఱియుమఱియుం. 4 సమకట్టు. 5 దలఁచు. 6 గడంగు (గి) యూఅడి పోఁ కైన. 7 జూచు. 8 తా రిత్తబయ లని. 9 గప్పిన, బెగ్గలించు మిగుల. 10 ఇంచిన ప్రియకాంత కిచ్చి...; ఇంపారఁ బ్రియకాంత యిచ్చినమకరంద మాదట.

ఫలరస మొండొంటి కెలమిఁజంచులనిచ్చు మెయిన చొక్కెడుశుకమిథునములను
గమిఁ బాసి తలిరుజొంపమునకు మెయి మెయిఁ దాఁకంగఁ జనుపికదంపతులను
తే. జూచి చూచి యుల్లంబున నేచి కోర్కి-
లడరఁ జిడిముడిపడు బ్రానుపడు వెడంగు
పడు వెనుంబడుఁ దల్లడపడు దురంత
చింతబారికి నగపడు సింహబలుఁడు. 306

వ. ఇట్టివలవంత నిక్కడక్కడ వడిఁ దిరిగి తిరిగి. 307

క.. వగ ముట్టికొనినఁ జిత్తము, వెగ డొందఁగ మేను గలయ వెమ్మఁగ ధృతిపాఁ
తగల నొకతీవయింటికిఁ, దగియుండెడుచంద్ర కాంతతల్పము సేరెన్. 308

క. అం దొరగి కీచకుం డా, యిందీవరనయన నాత్మ నిడి వేడ్కఁ మెయిన్
డెందము చన విచ్చలవిడిఁ, గందర్పుఁడు వెట్టిఁ జేయఁ గా ని ట్లనియెన్. 309

సీ. కెంగేలు గేలితోఁ గీలించి నెయ్యంపుమాటలఁ దగుమఱుమాట లార్త్తి
గుచము లురంబునఁ గుదియించి క్రమమున నిఱిసినకౌఁగిట నిం పొనర్త్తి
నంగుళంబుల నల్ల నలకలు గబళించి కెమ్మోవి యాని [1]యొక్కింతుఁ గాయ్వ్వి
మనము మనంబునఁ బెనఁచి కేళికిఁ జొచ్చి సతిఁ దేల్తు సౌఖ్యరసంపునిట్టఁ
తే. దనివు మొద లైనఁ జిగురొత్తు తమకమునకుఁ
బ్రాఁకు వెట్టుచు మగుడఁ బైఁ బడుచు నింతి
వింతభంగుల కెలయించి వెకలిఁ జేసి
యభిమతక్రీడనములకు నలవరింతు. 310

వ. అనుచు వెండియు నిగుడుమనోరథంబులను భావరతంబుల శిశిరోపచారంబులఁ
బ్రొద్దు గడపి కడ గానక. 311

క. మాయరవి యేల క్రుంకఁడొ, కో యను నిట్టుల తడసెనో యనుఁ గ్రుంకం
బోయెడుఁ జూ యిప్పుడ యను, [2]దాయ వఱచె ననుమనోజతాపముపేర్మిన్.

ఆ. దివమ కాని యింక [3]భువనంబునం దిట, వట్టి రాత్రి లేనియట్టు గాఁగఁ
జేసెనొక్కొ విధి విశేషించి నాకకా, నేఁడ దివముసాఁగి నిలిచెనొక్కొ. 313

తే. అనుచుఁ గ్రుంకింప రానిప్రొ ద్దరసి యరసి, శిశిరపర్యంకమున మేను సేర్చి చేర్చి
వంతఁ దలపోసి తలపోసి వనరి వనరి, మిగుల వందురి వందురి పొగిలి పొగిలి.

సీ. తనికెడునారటంబున నంత కంతకు వెమ్ముచు నునికికి విడుమరయును
గోలుమసంగెడుకోర్కుల వెనువెంటఁ బొలుచు నునికికి నూఱటయును
వావిరిఁ [4]బొదివెడువగలసందడిఁ బడి యురియుచు నునికికి నుడుకువయును
నందంద కదిరెడుకొందలపాటుచేఁ దలఁకుచు నునికికి నిలుకడయును

---

1 చొక్కింతుఁ గళల...బడుదు సింతి...నళ్పళింతు. 2 దాయ వెఱచె. 3 భువనంబులం... సాల నిలిచె. 4 బొదవెడు.

ఆ. లేమిఁ దాల్మిగొనఁగ లేక యలందురి,తనువు నింద్రియములు మనము ధృతియుఁ
దనవశంబు గాక తల్లడపడి సింహా,బలుఁడు విషమబాణుబారిఁ [1]బాఱె. 315
క. [2]ఇమ్మెయిని నధికపరితా,పమ్మునఁ బడుసూతుహృదయపద్మం బలఁగం
దమ్మికొలంకుల మొగుడ వ,నమ్ములు సోలంగ దివసనాథుఁడు గ్రుంకెన్. 316
వ. తదనంతరంబ 317

## సూ ర్యా స్త మ య వ ర్ణ న ము.

క. ఇనుఁడు దనకడకు నేతెం,చిన రాగముఁ బొందు టిది యుచిత మనఁగాఁ గైం
పున మెఱసి పశ్చిమాశాం,గన జనసంభావనముల గౌరవ మొందెన్. 318
ఉ. చుక్కలు తోడుతోడఁ దలచూపఁ దొడంగె మనోభవుండు వి
ల్లెక్కిడి చక్రవాకములయిక్కలు రోయఁగఁ జొచ్చె నేల కెం
పెక్కుచు వచ్చె దీవియలయేడ్తెఱ సోయగ మొందె సందడుల్
దక్కెఁ బురంబువీథుల [3]మదం బొలసెన్ విటచిత్తవృత్తులన్. 319
వ. పదంపడి జారచోరజనంబులమనంబు ललరం జంద్రాస్తమయం బగుటయు. 320
క. పెనుమి ట్టిది పల్లం బిది, యన కుండఁగ నోలమును బయలు నొక్కటిగాఁ
గనువిచ్చుటయును మోడ్చుట,యును సరిగాఁ దమము పర్వి నుర్విం దోడ్తోన్. 321
వ. అప్పు డాకృశోదరి వృకోదరుకడకుం జని సమయం బయ్యె ననవుడు. 322
తే. అతఁడు పెండ్లికిఁ బిలిచినయట్లు వికచ,హృదయుఁడై తలచీర యాయితము సేసి
ద్రుపదనందనఁ జూచి నాతోన వెనుక, నల్ల నంతంత నరుగుదెమ్మని కడంగి 323
చ. గమనముఁబీఁక వేఱొకవికారము వుట్టక సంగరోత్సవో
ద్యమరభసాతిరేకము బయల్పడు టించుక లేక రోషసం
భ్రమ మొకయింత యైనఁ బరభావనిరూప్యము గాక ద్రౌపదీ
రమణుఁడు వోయె విక్రమధురంధరతం దగ నాట్యశాలకున్. 324
వ. చని వివేకరహితహృదయంబునుంబోలెఁ దమోదూషితంబును విదగ్ధవనితా
ప్రేమంబునుంబోలె దుర్నిరూపంబును ఘోరాటవీభాగంబునుంబోలె నిర్గ్ర
హ్యంబును గాపురుషలక్ష్మీవిలాసంబునుంబోలె ననుపయోగ్యంబును ననభ్య
స్తశాస్త్రంబునుంబోలె దుర్గమంబును స్వప్నలబ్ధపదార్థంబునుంబోలె నదృష్టి
గోచరంబును విషమకావ్యంబునుంబోలె నస్పష్టాలంకారంబును బాలిశురా
జ్యంబునుంబోలె జారచోరహృద్యంబును నైవయూనర్తనాగారంబు ముఖభాగ
స్థలంబు సేరి. 325
క. కెలఁకులుఁ బితీందిదెసయుం, గలయం బరికించి తనయఖండితబాహా
బలగర్వమ యచ్చట ముం,గలిగా మదమత్తభద్రగజసదృశగతిన్. 326
శా. థ్వాంతాకారితకుడ్యకుట్టిమఘన స్తంభావలీరూపముఁ

---

1 బడియె. 2 అమ్మెయిని నధిక మగుతా...సాలంగ దివస. 3 మదం (బెసఁగెఁ) బొలసెఁ బిటబోటి కెంతయుఁ.

[1]భ్రాంతాదిప్రవిభాగబోధరహితప్రాగ్ద్వారమున్ గాతర
స్వాంతత్రాసకరంబు నై దురభివేశం బైనయాలోను ని
శ్చింతుం డై సతికేలు వట్టికొని చొచ్చెన్ భీముఁ డత్యుగ్రతన్. 327

వ. ఇట్లు సొచ్చి తటీయం జని మధ్యప్రదేశంబున విరాటనందనలీలాపర్యంకం బరసి కని దాని కనతిదూరంబునం బొంచాలి నోసరిల నునిచి తా నాతల్పంబున నుండె నంతం గీచకుండు. 328

క. కైకేసి మదవికారో,ల్లాసంబున మేను వొంగ లఘుగతి నుత్కం
ఠాసవ[2]పానవిధాన, వ్యాసంగతరంగితాంతరంగుం డగుచున్. 329

శా. సింగం బున్న గుహానికేతమునకున్ శీఘ్రింబునన్ వచ్చుమా
తంగంబుం బురుడించుచుం బవనపుత్రస్వీకృతం బైనయా
రంగాగారము సేర వచ్చి మదిలో రాగంబు ఘూర్ణిల్ల నిం
తిం గామున్ డిటఁ దేఁడె యింత కని [3]యుద్వృత్తాంగజోన్మాదుఁ డై. 330

ఉ. స్వాంతము బాహ్యగర్వఘనసంతమసాంధము గాఁగ శంక [4]యొ
క్కింతయు లేక కీచకుఁ డహంకృతి ముంగలి గాఁగ మండపా
భ్యంతరభూమిఁ జొచ్చి తటీయం జని యారసి నెజ్జ గాంచి య
త్యంతముదావహం బగుడు నందు రయంబునఁ గేలు సాఁచినన్. 331

చ. ఘనతరకోపవేగమునఁ గంపము నొందునిజాంగకంబులం
దనధృతిపెంపుసొం పచలితంబులఁ జేయ సమీరకుమ్రినం
దనుఁడు దదీయచేష్టలును దద్వచనంబులఁ జొప్పు నేర్పడం
గనుమతి నూర కుండె నవికారనిగూఢనిజప్రకారుఁ డై. 332

ఆ. కీచకాధముండు గిమ్మీరవైరిపైఁ, గేలు సాఁచి యావిశాలనయన
గాఁ దలంచి మేను గరుపాఱ నిట్లను, మదనఘూర్ణమానహృదయుఁ డగుచు.

చ. వనిత మనోహరంబు లగువస్తువు లెల్లను వేడ్క నేఁటి నీ
కని నియమించి తెచ్చితిఁ బ్రియంబునఁ గైకొను మెప్డు నంగనా
జనములు నన్నుఁ జూచి మరుసాయకముల్ దమచిత్తవృత్తు లే
చినఁ గొని వచ్చి యిత్తురు విశిష్టధనంబులు నాకు లంచముల్. 334

సీ. నాదురూపంబు మనంబునఁ జిక్కినతరుణి దక్కొఱ నేల సరకుసేయు
నాదులావణ్యంబునకు నిచ్చ మెచ్చినయెలనాఁగ పైఁబడ కేల నిలుచు
నావిలాసంబులు భావింపఁ బడసినయింతి పుష్పాస్త్రుచే నెట్లు బ్రదుకు
నావివేకమున కానందింపఁ గనినయంగన యెట్లు [6]నిలుపునఁ గ్రాఁగ కుండు

తే. మెఱయ నాయాడుమాటలు దెఱవపిండు,సుల్లములకు నింపారెడుసురులుగావె

---

1 (భ్రాంతాదిప్రతిభాగ)... ప్రాగ్భాగముం 2 విశేషపాన, వ్యాసంగ. 3 యుద్రిక్తా.
4 యొ,వంతయుఁ. 5 సొంపు. 6 విరహాగ్నిఁ... సాతోడిమాటలు.

యిట్లు నీ వొక్కతవె నన్ను [1]నేలుకొంటి,గాక మాట లిం కేటికిఁ గమలవదన.
క. అనవుడు మనమున నిస్సీ, యని యుచితనిగూఢభంగు లగుభాషణముల్
దనప్రియ వినిపించుట కి, ట్లనియెఁ మృదురీతి భీముఁ డాతనితోడన్. 336
తే. ఇట్టివాఁడవు గావున నీవు నిన్నుఁ, బొగడికొనఁ దగు నకట నాపోల్కియాఁడు
దాని వెదకియు నెయ్యెడనైన నీకుఁ, బడయ వచ్చునె యెఱుఁగక పలికి తిట్లు.
ఉ. నాయొడలు సేర్చినప్పుడ, నీయొడ లె ట్లగునొ దాని నీ వెఱిఁగెదు న
న్నేయబలలతోడిదిగాఁ, జేయఁ దలంచితివి తప్పు సేసితి గంటే. 338
క. నను ముట్టి నీవు వెండియు, వనితలసంగతికిఁ బోవువాఁడవె యైనం
దను వేఁ బడసినఫల మే, కనియెద విదె చిత్తభవవికారము లెల్లన్. 339
మ అనుచుఁ గ్రక్కున లేచి రోషకలితం బౌహాస మాసూతునె
మ్మున ముద్యోగముఁ బొందఁ జేయ బల[2]సామగ్రి సముజ్జృంభణం
బున వానిం దల వట్టి వంచుటయు నేపుం జేవయుం దోఁప వాఁ
డనుమానింపక బెట్టదల్చికొని కోపాటోపదీప్తాంగుఁడై: 340

◆ భీమసేనుఁడు గీచకుని సంహరించుట. ◆

వ. గంధర్వుం డనుతలంపున. 341
చ. పవనతనూజబాహువులు పాణియుగంబునఁ బట్టి వీఁక మై
నవనిపయిం బడం దిగిచి యంగముఁజానుల నూఁదినం గడుఁ
జవమున దండతాడితభుజంగముభంగి సముద్ధితాంగుఁ డై
యవయవముల్ ప్రకోపరభసాతిశయంబునఁ బొంగ నుద్ధతిన్. 342
మ. మగుడం గీచకుఁ బట్ట వాఁడును బలోన్మాదంబునఁ బౌహగ
ర్వగరిష్ఠుం డగునాహిడింబరిపుఁ దీవ్రక్రోధుఁ డై పట్టి బె
ట్టుగఁ ద్రోపాడఁగ నిద్దఱుఁ భుజబలాటోపంబుమై నొండొరుఁ
మిగులం జూలక కొంతసేపు వడి మేమేఁ బోరి రుగ్రాకృతిన్. 343
వ. అట్టియెడ. 344
క. తనయగపా టొరు లెఱుఁగుదు, రని సూతుఁడు సమయభంగమగుటకు భీము
డును గొంకుచుఁ జప్పుడు సే,యనిగూఢవిమర్దనప్రహారములఁ దగన్. 345
వ మల్లయుద్ధనైపుణ్యంబు మెఱయం గడంగి. 346
సీ. తిగిచిన నడుగులు దెరలక యొండొరుఁ గ్రమ్మఱఁ దిగుచుచుఁ గడిమి మెఱయఁ
బొడిచిన వెస బీఱు వోవక యొండొరు నందంద పొడుచుచు నవనిఁ బెట్టి
యొత్తిన బెగ్గలం బొందక యొండొరు బలువిడి నొత్తుచు నలవు మిగిలి
యడఁగంగఁ బొదివిన నడిచిపా టించుకయును లేక వీఁక నొండొరుల నడరి
తే. యడఁగ బొదువుచు నలుక యంతంత కగ్గ

---

1 నేలకుంటి. 2 సామగ్రీసమ...దీప్తాత్ముఁ డై. 3 సంధుల నూనినవి.

లించి యాయముల్ నొంచి దోర్లిల నెఱపి
యుల్లసిల్లిన స్రుక్క కొం డొరులరౌద్ర
వృత్తి నొంచు చొండొరులకు [1]వెక్కసముగ. [గొం

క. కదియుచుఁ బాయుచుఁ బట్టుచు, [2]నదలుచుచుం బడుచు లేచు చడఁగుచు వడి
చొదవెడుకినుకం గడుబెట్టిదముగఁ బెనఁగిరి చలంబు డింపక కడిమిన్. 348

ఆ. ఇవ్విధమున నేచి యిరువురుఁ బెద్దయుఁ, బ్రొద్దు పోర వాయుపుత్రబలము
దోడుతోడఁ బెరుఁగఁ దొడఁగె నాకీచకా,ధమునిలావు పిదపఁ దఱుఁగఁజొచ్చె

ఉ. దాని నెఱింగి యెంతయు నుదగ్రత నాబకవైరి గ్రక్కునన్
వాని నడంగఁ బట్టి పడవైచి మహోగ్రత నాక్రమించెఁ బం
చానన మేణముం బొదువున ట్లుతఁ డూర్జితశక్తి [3]నుద్భటుం
డై నెగసెన్ సమీరసుతునల్కకుఁ బ్రాఁ కిడినట్లు వీఁకతోన్. 350

క. నెగయునెడ నగ్గ మైనను, [4]బిగి యారుచుఁ బిఱుఁదుసనినఁ బిడికిట గొఱసం
ది గడు బెడిదముగఁ బొడిచెం, బగతుఁడు గను మిడిసి నేలఁ బడి తన్నికొనన్.

ఆ. పల్లవప్రసూన ఫలభరితం బగు,వ్రానుఁ గూలఁ ద్రోచుమత్తగజము
[5]పోల్కి వివిధరత్నభూషణభూషితుం, డైనసూతుఁ గూల్చె ననిలసుతుఁడు 352

చ. వికృతపుఁజూవు సంప మది వేడుక వుట్టినఁ గిట్టి పట్టి మ
స్తకమును బీనదీర్ఘభుజశాఖలుఁ బాదయుగంబె మేనిలో
నికిఁ జొర నుగ్గుగాఁ దుఱిమి నించినగ్రంతలతిత్తి యైనకీ
చకు ధరణీస్థలిం జదిపి చక్కనిముద్దగఁ జేసెఁదుష్టుఁడై. 353

క. తనకడిమికలిమి నచ్చియు, మనమునఁ దలఁ కడర సూతుమరణంబు గనుం
గొనుటకుఁ దల్లడపడుప్రియ,వనిత కతనిచావు సెప్పి వడిఁ దన్మాత్రన్. 354

చ అనలము గూఢయత్నమున నయ్యెడకుం గొని వచ్చి దానిఁ జ
య్యన వెలుఁగొందఁ జేయుటయు నచ్చెరువున్ భయమున్ బ్రియంబునుం
బెనఁగొనఁగాఁ గనుంగొనియె భీతమృగేక్షణ భీము డాయఁ గాఁ
జని కడునక్కజం బయినచందమునం బడి యున్న పీనుఁగున్. 355

ఉ. చూచుచుఁ జేరి వ్రేల్మిడుచుచుం దల యూఁచి [6]విలక్షచిత్త యై
యాచపలాక్షి ముక్కుపయి నంగుళముం గదియించి దీనికై
కీచక యింత నేసితి సుఖిత్వముఁ బొందుదుగాక యింక న
ట్లైచిన నిట్లు గా కుడుగునే యనుచున్ వెఱఁ గందు చుండఁగన్ 356

క. పూనిక నెఱపితి సతియవ,మానముఁ బరితాపభరము [7]మాన్పితి నిపు డి

---

1 వెగ్గలముగ. 2 నొదలుచుచుం...చుడుగుచు వడిఁ గెం, బొదవెడు ; లేచు చలుగుచు నెడఁదం, బొదలెడుకినుకం...బోరి. 3 నుద్ధతుం. 4 బిగి యాఁడుచు...భీకరుఁ డై బెట్టుగఁ బొడిచె నపుడు భీముఁడు; బిఱుదుసనని పిడికిట ఘోరం,బుగఁ బొడిచెను వడి భీముఁడు, పగ. 5 పోలె. 6 విదగ్ధ ; విషణ్ణ. 7 మాన్పించితి ని.

ట్లే నని మదిఁ బొంగెడుపవ,మానసుతుం డిట్టు లనియె మానినితోడన్. 357

శా.చింతాశల్యము వానెనే భుజబలోత్సేకంబు నీ కెక్కనే
శాంతిం బొందెనె రోషపావకుఁడు దుశ్చారిత్రునిం జూచితే
సంతోషించితె యిట్లు గాక బ్రదుకఁ శక్యంబె దుర్వృత్తి నీ
చెంతం జేరినయట్టి [1]వీరులకు నాచేతం బయోజాననా 358

క. అనిన విని సింహబలమ,ర్దను నవలోకించి ద్రుపదరాజతనయ యి
ట్లనుఁ దనమదమున నిండా,రినసమ్మోదంబు వెలి విరిసి బెరయంగన్. 359

సీ. కొలువులోపల నిన్న కోపమ ట్లెత్తినఁ దలఁకక నిలిచినధైర్యమహిమ
నేఁ డిందుఁ జనుదెంచి నిర్వికారతఁ బ్రజ కన్నులు[2]గప్పినగౌరవంబు
మనవారిలోన నొక్కని నైనఁ బిల్వ కుత్సాహంబు నేసినసాహసంబు
లోకదుర్జయుఁ డగునీకీచకునిని ద్రేల్మిడి రూపు మాపినకడిమిసొంపు

తే. సూడఁ దలపోయ మెచ్చు సంస్తుతి యొనర్ప, నాదలంబె నీయుత్తమనాయకత్వ
మెఱిఁగి నినుఁ గొనియాడ నే నెంతదాన, మహిత విస్మయానందనిర్మగ్న నైతి.

క. అనుపలుకులు కర్ణరసా,యనము లగుడు నయ్యుధిష్ఠిరానుజుఁడు ముదం
బునఁ దేలి యింకఁ దడయం, జన దని ద్రౌపదికిఁ జెప్పి చయ్యన నేఁగెన్. 361

క. అనిన విని కీచకుఁడు స,చ్చినపిమ్మటఁ [3]బుట్టినవ్విశేషము లెల్లన్
వినువేడుక మన మలరెడు, ననఘూ యేర్పడఁగఁ జెప్పు మనుటయుఁ బ్రీతిన్.

చ. పరమకృపావిధేయ నిరుపాధికచిన్మయకాయ [4]గాఢవి
స్తరనిగమైకవేద్య గుణతత్త్వవికారనియత్యభేద్య సం
స్మరణనిరస్తతాప ఘనసంసృతిసంతమసప్రదీప ని
ష్ఠురభుజసారదానవనిషూదన భక్తజనప్రమోదనా. 363

క. చతురానందమయా దు,ర్గతిరోగోద్గమచికిత్సకా భువనభవ
స్థితిసంహారకరా ని,ర్వృతిపణ్యాపణపదారవిందవికాసా. 364

మాలిని. [5]సురపరివృఢచూడా శోభిరత్నాంశువీచి
స్ఫురణసుభగపాదాంభోజసంచారకేళీ
పరిచయకలనాలబ్ధవ్యయాతీతసౌఖ్యో
త్తరమునిజనహృన్మాదవ్యన్మరాళప్రతానా. 365

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయినశ్రీమహాభారతంబున విరాటపర్వంబునందు ద్వితీయాశ్వాసము.

---

1 వారలకు. 2 గట్టిన...నాతరంబు నియుత్తమ...మహితగుణపూజ్యసంతోషమగ్న.
3 బుట్టు 4 గూఢము,స్తర.. నిరస్తపాప. 5 సురపతిధృత (దృఢ).

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః

# శ్రీమదాంధ్రమహాభారతము

## విరాటపర్వము, తృతీయాశ్వాసము

త్వశివాత్వాలంబన
తత్త్వాశ్లేషా త్తశబలతాసంగతక
ర్తృత్వాది[1]కలీలా త్తమ
హత్త్వాహంకారభావ హరిహరనాథా. 1

ఉపకీచకులు ద్రౌపదిం దమయన్నశవంబుతోఁ గట్టి దహింపం గొనిపోవుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియెఁ బవనతనయుం డట్లు సని మహానసమందిరంబు పరిసరంబున శరీరప్రక్షాళనంబు సేసికొని యనులేపనంబున [2]నసృగ్గంధం బుడిపికొని కృతకృత్యండై శయ్యాతలంబునం గూర్చుండె నిట యాజ్ఞసేనియు భీమసేనుం డింతకు వంటయింటికిం బోయి నిశ్చింతంబున నుండు నని నిశ్చయించి నర్తనశాల వెలువడి కావలివారలం బిలిచి. 2

క. నాపతు లగుగంధర్వుల, చే పడి మృతిఁ బొందె వీఁడె సింహబలుం డీ
పాపాత్మునిఁ జూడుఁడు దు, ర్వ్యాపారఫలంబు గాంచె ననిపలుకుటయున్. 3

ఆ. వారు సంభ్రమించి వడిఁ[3]గోలదివియలు, గొనుచు నులివు మిగులఁ గూడఁబాఱి
నృత్తశాలఁ జొచ్చి రత్తటి నాకల,కల మెఱుంగి కీచకవ్రజంబు. 4

చ. [4]కడువెస వచ్చి రూపఱినకాయము నున్న తెఱంగుఁ జూచి బి
ట్టడలు మనంబులం గదిరి హా యనువారును జోద్యమంది వ్రా
ల్పడియెడువారు నగ్రజునిపైఁబడి మూర్ఛలఁ బొందువారు న
య్యెడ కరుగంగ నోర్వక మహిం బెఱిచోఁ బలవించువారు నై. 5

వ. ఉన్నంత బంధుజనంబు గూడం బాఱి కీచకశవంబు గనుంగొని. 6

ఉ మానవకోటి నిట్టిదోవిసుమానపుఁబీనుఁగు లైనవారి నెం
దైనను గంటిమే యకట యాఁఱడి వమ్మయి పోయె దుర్జయం

---

1 విలాసమయమ (విలాసోత్తమ) హత్త్వాలంకార. 2 నస్ర (విస్ర) గంధం... వంటకంబునిం టికిం. 3 గాలుదివియలు ; దివ్వెకోలలు. 4 కడువడి లే కసుమాలపుఁ.

బై నబలంబు గానితెరు వై తన కిత్తఱిఁ దోడు [1]గాద యు
క్కి-నిమనంబు గీడు పరికించునె క్రోవ్వినఁ జేటు దప్పునే. 7

వ. అనుచు డాయం జని. 8

తే. కరము లెయ్యవి శిర మేది గాళ్ళు లెచటఁ, జొచ్చె గంధర్వవరులచేఁ జచ్చువార
లెల్ల నిట్టుల యగుదురో యితనితోడి, యలుకఁ జేసిరొ యిది గడు నక్క-జంబు.

వ. అని వెండియు బహుప్రకారంబులం బలుకుచు శోకవిస్మయపరీతచేతస్కు-లయి
యున్నంత నొక్క-యుపకీచకుండు నిజసహోదరులం జూచి. 10

క. మన మెంత [2]పనవి పిలిచిన, విన నేర్చునె సింహబలుఁడు వేగము యితనిం
గొనిపోవఁగ వలయుం గాఁ కని యందఱిఁ దేర్చె ననునయాలాపములన్. 11

ఉ సూతులు దాని కియ్యకొనుచుం దమయన్నకు నగ్ని [3]యేర్చువా
రై తగ వాచరించునెడ నల్లన ద్రౌపది వీరిచందముల్
సూతము గాక యంచు నొకచోఁ దమచేరువ నున్నఁ గాంచి సం
జాతమహోగ్రకోపు లయి చారువిలోచనఁ బట్టి క్రూరతన్. 12

క. పెడకేలు గట్టి పాపపుఁ, దొడ వగు నిది గాదె యితనిఁ బొడ వడఁగించెఁ
గెడగూడ దీని నీతని, యొడలిపయిం బెట్టి కాల్చు టుచితం బరయన్. 13

వ. అని విరాటున కెఱిఁగించి చేయువారై యంతకు మున్న యీవృత్తాంతం బంత
యు విని సంక్షుభితహృదయుం డై యున్న యతనిపాలికిం బోయి. 14

తే. ఎల్లభంగుల సైరంధ్రి నేము సింహ,బలునితోఁ జంపువార మై తలఁచి నీకు
నెఱుఁగఁ జెప్పంగ వచ్చితి మీవు నింత, వట్టు మన్నన మాకు నీవలయు ననిన.

వ. అతండు దనమనంబున నియ్యుపకీచకులచందంబు సూడ నేను వారించితినే
నియు నుడుగం గలవారు గా రని (యు గంధర్వులు బలవంతులు గావునఁ
దద్రక్షిత యైనసైరంధ్రి కపాయంబు వొంద దని) యు నూహించి వారలం
గలయం గనుంగొని యట్ల కాక మీకుం బోలినతెఱంగు నేయుం డనిన నదియ
యనుమతిగాఁ గైకొని సరభసంబునం జనుదెంచి. 16

ఉ. అంగజరాగమత్తుఁ డగునన్నకు నిమ్మెయి సైనఁ బ్రీతిసే
యం గలవార మీజఱభి యాతనితోడనఁ దీఱుఁ గాక యం
చుం గొనిపోయి [4]ధైర్యమున సూతునిపీనుఁగుమీఁదఁ బొండుపు
ద్రాంగనఁ బెట్టి కట్టిరి దయాపరివర్జితచిత్తవృత్తు లై. 17

చ. అశుచియుఁ గష్టుఁడుఁ లఘువు నైననిజాగ్రజుమేనితోడ ని
త్యశుచియుఁ బుణ్యశీలయు సుదాత్తయు నాఁ జనునింతిఁ గొంచుఁ గ
ర్కశమతిఁ గీచకు బహుముఖంబుల బాంధవవిప్రలాపముల్

---

1 గాక. 2 పనరి పలికి. 3 యిచ్చు...నల్కక ద్రౌపఁ. 4ధైర్యమున (హీనమగు) ...వర్జితు లై రయంబునక్.

దిశ లద్రువం జెలంగఁ గరదీపనికాయము ప్రజ్వరిల్లఁగన్. 18

క పితృవణముదెసకుఁ జన న,య్యతివ భయభ్రాంతచిత్త యై బాష్పజలో
ద్గతి మొగముఁ గప్ప ని ట్లని, యతిరావముగా నొనర్చె నాక్రందనమున్. 19

ఆ. అనద నైతి నిచట నాలికుయ్యాలింపుఁ, డకట మీరు గలుగ నాక్రమించి
నన్నుఁ గట్టి సూతనందను లిమ్మెయి, వెఱపు లేక భంగపఱచు[1]వారు 20

ఉ. ఆనతవైరి యోజయ మహాద్భుతవిక్రమ యోజయంత దు
ర్జ్ఞానవిఘూర్ణమానరిపుమర్దన యోనిజగూభిధాన తే
జోనిహతాహితప్రకటశూరగుణప్రతిభాస యోజయ
త్సేన విరోధిబాహుబలజృంభణభంజన యోజయద్బలా. 21

సీ. [2]తొడఁగినపని చలం బెడపక యతిదుష్కరం బైనఁ గడతేర్చుప్రభువులార
పెనఁగిన వైవస్వతుని నైనఁ గడిమిమై వ్రేల్మిడిఁ బరిమార్చువీరులార
శరణార్థి యగుదుష్టశాత్రవు నైనను గరుణ రక్షించుసత్పురుషులార
యర్థికిఁ బ్రాణంబు లైనను డాఁపక తమకించి యిచ్చునుదారులార
తే. నాథులార గంధర్వరత్నంబులార, నన్ను నుపకీచకులు దమయన్నశవము
నందు బంధించికొని వెస నరుగు చున్న,వారు రక్షింప వేగ రావలయు మీరు.

భీముఁ డుపకీచకులం జంపి ద్రౌపదిని విడిపించుట.

చ. అని పలవించునయ్యలుఁగు లాపనమానతనూజుఁ డేర్పడ
విని మది నాదువల్లభకు [3]వీండ్రును గ్రమ్మఱ నింత నేసిరే
యనుచు సరోషసంభ్రమత నాయిత మై వెసఁ బాఱి వప్రలం
ఘన మొనరించె గుప్తముగ గ్రక్కున ముట్టెడుదానికిం దగన్. 23

తే. ఇట్లు లంఘించిపోయి పరేతభూమి,యొద్ద నలుదిక్కులను జూచి యొక్కయున్న
తావనీజంబు వెఱకి రౌద్రాతిరేక, మడర [4]భుజశిఖరంబునయం దమర్చి. 24

మ. వికటభ్రూకుటిఘోరఫాల[5]కలితస్వేదోద్భటుండుం జల
ద్వికృతోష్ఠద్వయుఁడుం బ్రమర్దనదశావిర్భావసంభావితాం
గకుఁడుం జిత్తవిదాహదోహలసమగ్రక్రోధవేగుండు నై
బకవిధ్వంసకుఁ డయ్యెడన నిలిచె శుంభన్మూర్తివిస్ఫూర్తితోన్. 25

వ. తదనంతరంబ. 26

ఆ. సూతుశవముతోడ నేతెంచు [6]నెరవులు, దవ్వుదవ్వులన యుదగ్రరూప
కలితుఁ డైనభీముఁ గనుఁగొని నడవక, నిలిచి రంత నంతఁ గలఁగఁ బాఱి. 27

మ. ఇదె గంధర్వులు వచ్చి ముట్టికొని రిం కెట్లొకొ్క యంచున్ భయం

---

1 వారె. 2 తొడరిన...బెడఁగలక...చెనకిన వైవ...వీరె యరుగు. 3 వెండియుం వీండ్రును. 4 నిజభుజశిఖరంబునం. 5 ఘటితస్వేదో (ద్గమం) ద్భటుండుం...బ్రవర్ధనదశా..విధ్వంసనుఁ. 6 కీచకుల్ (వారలు).

బొదవం బల్లములందు డాఁగియు సమీపోర్వీజముల్ వ్రాఁకియుం
జెదరం బాఱియు నీరు సొచ్చియును నిశ్చేష్టం బదద్వంద్వముల్
గుదివడ్డం బెగడొందియుఁ భరితసంక్షోభాత్ము లై రత్తఱిన్. 28

ఉ. సూతులు భీతు లై ద్రుపదసూతిసమేతము గాఁగ నగ్రజ
ప్రేతము వైచి వీటిదెసఁ బెల్లుగఁ బాఱఁ దొడంగినఁ వడిఁ
వాతసుతుండు ముట్టికొని వారి బడల్పడ వ్రేసి యందఱం
జేతులతీఁట వో సుఱుముసేసె విశృంఖలవిక్రమంబునన్. 29

వ. ఇవ్విధంబున నూటయేవు రుపకీచకులను సమయించి శమితక్రోధుం డై వచ్చి పాంచాలీబంధమోక్షంబు గావించి యింక నిశ్చింతంబున సుదేష్ణమందిరంబున కుం జను మని యవ్వెలంది వీడుకొలిపి తానును వే ఱొకమార్గంబున మహానస గృహంబున కరుదెంచెం దత్సమయంబున విరాటుండు గీచకానుజులు గంధర్వులచేత నిరవశేషంబుగా మృతిం బొంది రని విని చకితచేతస్కుం డగుచు సహోదరమరణశోకాయత్తచిత్త యయినజీవితేశ్వరి నుచితాలాపంబుల ననునయించి యి ట్లనియె. 30

ఆ. చంద్రవదన యింక నైరంధ్రి నిచ్చోటు, వాప వలయు నేమిభంగి నైనఁ
గాన నాడుపలుకుఁ గాఁ జెప్పు వెడలుట, కనుగుణముగ నమ్మృగాక్షితోడ. 31

ఆ. పురుషు లాలతాంగిపొరుఫునఁ బోయినఁ, జేటు వచ్చుఁ గానఁ జెప్ప నేను
వెఱతు నాఁడువార [1]వెరవుతో మృదువచో,రచనఁ జెప్పు టరయ నుచితవృత్తి. 32

ఉ. ఆకమలాక్షీరూపమహిమాతిశయంబు మనోహరంబు భో
గైకపరాయణులో పురుషు లంగజుఁ డప్రతికారచేష్టిత
స్వీకృతలోకుఁ డట్లగుటఁ జేటు పురంబునవారి కెప్పుడుం
గా కెటు లుండు నిట్టియవగాఢపుఁబొత్తు మనంగ వచ్చునే. 33

క. అని నిశ్చయించి పలికిన, విని కేకయరాజపుత్రి విభుతలఁపు మనం
బునకుఁ బ్రియం బగుటయుఁ గై,కొని యాపని యట్లచేతకుం బూనెఁ దగన్.

క. అంతం గుంతీనందన, కాంతాచింతామహాంధకారముతో న
త్యంతంబు మచ్చరించెనొ, సంతమసం బనఁ బ్రభాతసమయం బయ్యెన్. 35

వ. పదంపడి పద్మినీప్రమోదసంపత్కరుం డగునరుణకిరణుం డుదయించె నట మున్న పాంచాలి సచేలస్నానంబు నేసి రాగాదివికారనిరాసనంబునం బ్రసన్న యయిన బుద్ధియుంబోలె సింహబలప్రభృతికీచకవిధ్వంసనంబునం దెలి వొంది మందమందయానంబునం బురంబు సొచ్చి రాజవీథి నరుగుదెంచునప్పుడు. 36

సీ. మనకీచకుల కెల్ల మారి యై పుట్టిన సుదతి వోయెడు నని చూచువారు
నద్దిరా నీకుఁ గ్రొవ్వుగదే ఁ జూతు గా కని తల సూపక యడఁగువారు

---

1 తెఱఁగుతో.

నలవోక గనుఁగొని యంతరంగము బిట్టు [1]బెదర మాఱుమొగంబు వెట్టువారు
నెదురుగా వచ్చిన నెంతయేనియు దవ్వు గలుగ వేఱొక త్రోవఁ దొలఁగువారు
తే. ముట్టఁబడి మేనఁ గంపంబుపుట్ట నొదిఁగి,యుండువారుఁ గరంబున సుదరమప్ప
ళించి యమ్మరొ రక్కెసయంచు నుల్ల, ములుకువారునై పురజనంబులు దలంకి 37
చ. పులిఁ గనుఁగొన్న [2]లేడులునుబోలె విభీతిఁ గలంగఁ బాఱి న
న్నెలఁతుక యంతరంగమున నిండినహాస్యరసంబు మోమునై
వెలి విరియంగ నీక చని వేచి మహానసశాలవాకిట
నిలిచినభీమసేనుఁ గని నెయ్య మెదం జిగురొత్తు చుండఁగన్. 38
క. తనయంతన యటు వలుకుచుఁ, జనువిధమున నతనిదిక్కు చక్కనిచూడ్కిం
[3]గనుఁగొనక ద్రుపదనృపనం,దన యిట్లను నిజకృతార్థతం దెలుపుటకున్. 39
తే. కీచకులదెసఁ బుట్టిన కిల్బిషంబు, పాచి నన్ను రతిం చినపరమధర్మ
రతికి గంధర్వపతికి నిరంతరంబు, భక్తియుక్తిమైఁ బ్రణమిల్లి బ్రదుకుదాన. 40
వ. అనిన విని యనిలనందనుండు నిగూఢవచనచాతుర్యధుర్యుండై యిట్లనియె. 41
చ. అతివ యపాయమున్ బొరయునప్పుడు గానక తక్కినేనినా
పతి పతియే తలంప మగపాడియె లోకముపాడియే భవ
త్పతు లిటు లాచరించుట గదా భవదీయమనోనవజ్ఞన
స్థితి [4]కుచితంబు వారల నుతింపఁగ నేల నిసర్గవృత్తులన్ 42

ద్రౌపది యర్జునునితో సల్లాపంబు నెఱపుట.

తే. ఇట్లు దమ్ము నిరూపింప నితరజనము,లకు నశక్యంబు గాగ సల్లాపసమ్మ
నుభవించుచు నల్లనల్లన లతాంగి, యరిగె నర్తనమండపాంతర్భాగంబు. 43
వ. చని విరాటకన్యకలయాటఁ జూచుచందంబున నందుఁ బురందరనందనుం గనుం
గొనునప్పాంచాలి నాలోకించి యతండునుం దారును దదభిముఖంబుగా వచ్చి
యక్కన్నియ లిట్లనిరి 44
ఉ. కీచకకోటిచేత నొకకీడును బొందకవచ్చితమ్మ ని
న్వోచినదుర్మదుండు జమునిం గొలువం జనెనమ్మ యంతఁ బో
కేచినసూతు లీయొడలి కింతయపాయ మొనర్తురమ్మ వే
కాచి విరోధులం దునుమఁ గా నిటు ముట్టుదురమ్మ నీపతుల్. 45
వ. అని తారు మున్ను విన్నకీచకవృత్తాంతంబున కనుగుణంబుగా నుపచారంబులు
వలుకు చుండ నాబృహన్నల సైరంధ్రి కిట్లనియె. 46
క. ఆపాపాత్ముల నీచ, వ్యాపారక్రమము వార లందఱు మృత్యు

---

1 బెదరి...రక్కసి. 2 లేళ్లగమిఁ (బోలెయు) బోలెఁజి ; భీతిఁ (గలంగిపాఱి) గలంగువాఱి.
3 గొన నీక ద్రుపదనందన, యనియె నిజకృతార్థవృత్తి యంతయుఁ దెలియన్. 4 యుఁ చితంబు
వారికి...(వృత్తములన్).

ప్రాపితు లైన తెఱంగుమ, నీపలుకుల నెఱుఁగ వలయు నెలఁతుక [1]చెపుమా. 47

వ. అనిన విని సైరంధ్రి సాభిప్రాయంబుగా బృహన్నల కి ట్లనియె. 48

తే. కన్నియల కాట గఱపుచు నున్న నీకు, నకట సైరంధ్రి యిప్పు డేమయ్యెనేని
ఖేద మెద నించుకయు లేమిఁ గాదె సస్మి,తాననంబుతో న న్నిటులడుగు టెల్ల. 49

వ. అనిన బృహన్నల యి ట్లనియె 50

క. [2]నీ వలుగులపడుటకు దుగ్ధ,ఖావేశము వొందనే నిరర్థక మగుని
య్యేవపుఁబుట్టువు వుట్టిన, నావగ సెవ్వరికి నెక్కు నలినదళాక్షీ. 51

క. నీతోడిపరిచయము [3]లే,దే తలపోయఁగ ననింద్య వెందును నీ వి
ట్లాతుర వగుటకు నామది, నేతాపము లేదు నైజ మెఱుఁగవు గంటే. 52

వ. అని తాను నిజసహోదరులయట్లపోలె వేషాంతరంబు దాల్చినయంతియ కాక యూర్వశి యిచ్చినశాపం బనుభవించుటకు శరీరాంతరపరిగ్రహంబు సేయుటం జేసి రిపుమర్దనంబు తనకు వెరవుగా కునికి గుప్తసాభిజ్ఞానంబుగాఁ దెలిపినబల సూదనసూనుపలుకులు విని పాంచాలి యంతస్స్నేతకమనీయకపోల యగుచు ,ని ట్లనియె. 53

ఆ. అట్ల కాక యింత యన నేల నీమది, తెఱఁగు గొంత యేను నెఱుఁగ కున్న
దానఁ గాను నగరఁ దగవుమై నీవు వ, ర్తించుటయ కరంబు ప్రియము నాకు. 54

వ. అనుచుం గన్యకాజనపరివృత యై యరిగి యంతఃపురంబు సొచ్చి సహోదర మరణ[4]శోకాతుర యగుకైకేయికడకుం జనునప్పుడు. 55

సీ. ముదమున నెలమిసొం పొదవి నెమ్మొగమునఁ దోఁపంగ వచ్చినఁ ద్రోచి త్రోచి
లలి నుల్లసిల్లుచు లలితలోచనదీప్తి లడర నుంకించిన నాఁగి యాఁగి
సంతసంబున బాలిశము లగుచెయ్వాలు డొడరఁ [5]జూచినఁ జేయ కుడిగి యుడిగి
మనమున నుబ్బు మై మాట నాలుకకు రాఁ గడఁగిన నాడక కడపి కడపి

తే. ధీర యై యిట్లు సమ్మదపూరమునకు, గఱువతన మనుబలితంపుఁగట్ట వెట్టి
వెలఁదియెఱుఁగనియదివోలె వికృతిలేక, యల్లనెప్పటియట్టుల యరుగుటయును.

క. భయశోకంబులు దనదుహృ,దయమునఁ [6]బిరిగొన విరాటధరణీనాథ
ప్రియ సంభావన నేసె వి,నయపూర్వము గాఁగ ద్రుపదనందనకుఁ దగన్. 57

వ. ఇట్లు సంభావించి యత్తరుణిం దనపరిసరంబున నునిచికొని తదీయవదనం బవలోకించి. 58

తే. నీవు చక్కనిదానవు నెలఁత ధైర్య
రహితచిత్తులు మగవారు రాజు దీనిఁ
దలఁచి భయ మంది నిన్ను నీవలచునెడకు

---

1 మాకుఁ. 2 నీవు వగలఁ ; నీ వలజడిఁ ; నీ వలమటఁబడు...వొంద నే. 3 లే, నేతల.
4 శోకాయత్తచిత్త యగుకేకయరాజనందనకడకుం. 5 వచ్చినఁ...మదమున నబ్బు. 6 బురిగొన.

నరుగునట్లుగఁ బ్రార్థించి యనుపు మనియెఁ. 59

వ. అని తనమనంబునం గదిరినయనుజవియోగతాపం బుత్కటం బగుటయు వెండియు నిట్లనియెఁ. 60

క. [1]బిరుదు గలమగలు గల రని, తరమిడి చంపింపఁ జూచెదవు జనములు నీ
పొరువునఁ బోఁ వెఱుతురు మా, పురమును రాష్ట్రంబు వెడలి పొమ్మం చైనన్. 61

వ. అనిన విని విరాటవల్లభకు సైరంధ్రి యిట్లనియెఁ 62

ఉ. ముందటియట్ల యింకఁ బదుమూఁడుదినంబులమాత్రకుఁ భవ
న్మందిరవాస మియ్యకొనినం గడతేఱు మదీయవాంఛ యం
తం దగఁ దోఁచి మత్పతు లుదాత్తమతిఁ భవదీయవాంఛితం
బుం దలకొల్పఁ జాలుదు రపూర్వమనఁగ్రప్రమదంబు నేకుఱున్. 63

క. కృత మెఱుఁగుదు రుపకార, ప్రతమున వర్తింతు రెపుడు [2]వదలరు కరుణా
న్వితు లీనరపతికి శుభ, ప్రతిపాదకు లగుదు రేమిభంగుల నైనన్. 64

వ. కావున. 65

క. సైరంధ్రి యిట్టు లనుటకుఁ, [3]గారణము దలంప నేమిగా నోపునొ యం
చారసి బహుప్రకారవి, చారములకుఁ జొచ్చు టుడుగు సరసిజవదనా. 66

క. ఇదియేమియైన నే మగు, మది నా [4]కీచింత యేల మన్ననయెల్లం
దుదిఁ జెఱుపక ప్రార్థన సే, యుదుఁ గా కని నిశ్చయించు టుచితమె నీకున్. 67

చ. అనిన సుదేష్ణ యిట్లనియె నం తవునంతకు మద్గృహంబునం
దునికికి సమ్మతించితి నిజోచితవృత్తిఁ జరింపు నాదునం
దనుల మదీయవల్లభు నుదాత్తమతిం బరికించికొమ్ము నీ
మనమున కెట్టు లూఱట సమస్తము నట్టుల చేసెదం దగన్. 68

క. అని యూఱడిల్లఁ బలికిన, విని తొల్లిటియట్ల యుచితవృత్తిఁ ద్రుపదనం
దన యుండె నట్టియెడ ని,ట్లని మ్రొక్కిరి జనులు పురమునందును భూమిన్. 69

చ. విరటు మఱంది కీచకుఁడు విక్రమదుర్దమఁ డన్యసైన్యభీ
కరమహనీయమూర్తి బలగర్వసముద్ధతచిత్తుఁ డెందు నె
వ్వరు సరి లేరు వీని కన [5]వాలినదండిమగండు సూడ న
చ్చెరు వగుచావు సచ్చె నటు సేసినవా రట యెట్టివీరులో. 70

తే. సింహబలుఁడు గంధర్వులచేత నొక్క, సతికిఁగా నిట్లు ఘోరంపుఁ జావు సచ్చె
నకట రిత్తకు రిత్త మత్స్యావనీశు, లావు గోల్పోయె సూతకులంబు వొలిసె. 71

వ. ఇవ్విధంబునం బ్రవర్తిల్లుజనవాదంబు గ్రమక్రమంబున సమస్తదేశంబుల [6]నెఱసి చెల్లుచుండె నట్టియెడ. 72

---

1 బిరుదు లగు. 2 వరగుణ...రెన్నిభంగుల. 3 గారణ (మిది యేమి యేమి) ము మ
ఱేమి యైనఁ. 4 కింతేల యనుచు...టుచితము. 5 వ్రాలిన. 6 నెగసి.

దుర్యోధనుని వేగులవారు పాండవుల వెదకి కానక వచ్చుట.

ఉ. పాతకి యై సుయోధనుఁడు పాండుతనూజులు సల్పు చున్న య
జ్ఞాత[1]విధి వ్రతంబు గలుషంబుగఁ జేయఁ దలంచి పంచినన్
భూతల మెల్లఁ జూచి మును వోయెడునప్పుడు సెప్పుకొన్న సం
కేతపుఁజోటఁ గూడఁబడి ఖేదముఁ బొందుచుఁ జారు లందఱున్. 73

వ. మగుడి వచ్చి హ స్తిపురంబు సొ త్తెంచి. 74

సీ. వరుస నేనుంగులు గురిసినదానధారావలి దగుకలయంపి గాఁగ
రాజులసందడి రాసినతొడవులు మురిసి రాలినపొడి మ్రుగ్గు గాఁగఁ
గాంతలసంకులగతిఁ ద్రెస్సి తొరఁగినహారముల్ పుష్పోపహారములుగ
నే మేమ యని [2]యోలి నెత్తినపరదేశిదొరలపావడములు తోరణముగ
తే. సహజ మైనయలంకారమహిమ నతిశ,యిల్లి మహనీయవైభవ మెసకమెసఁగ
వఱలునరపతిమందిరద్వారభూమి, సేర నరిగి యావేగులవారు ప్రీతి. 75

వ. సముచితంబుగాఁ బ్ర వేశించి. 76

తే. ద్రోణగాంగేయభానుమత్సూనుకృపసు,శర్మ[3]దుశ్శాసనులు సర్వసైన్యపతులు
నార్యజనములుఁ గొలువ మహార్హ కాంచ,నోన్న తాసనమునఁగొలువున్న వాని. 77

స్రగ్ధర. మౌళిస్రక్సంగరంగన్మధుకరపటలీమానసాకృష్టివిద్యా
శాలిస్ఫారాబ్జరేఖాంజలిపుటఘటనాచారుఫాలస్థలశ్రీ
పాలశ్రేణీవిశాలాంబకకుముదవనీబాంధవాయత్తచంద్ర
శ్రీలీలాగాఢకాంతిస్మితవదనరుచిస్ఫీతు నాగేంద్రకేతున్. 78

వ. కని జయజయశబ్దపూర్వకంబుగా సాష్టాంగదండప్రణామంబు సేసి. 79

క. మొగిచిన చేతులు ముందల, [4]నిగిడించి నితాంతవినయసిరతిం జారుల్
దగ విన్నవించి రి ట్లని, జగతీశ్వరునకు నిజప్రచారం బెల్లన్. 80

క. దేవరయానతిఁ బాండవు, లేవురు ద్రౌపదియు నున్నయెడ యే మరయం
గా వెడలి వారు సనినమ,హావిపినంబులకుఁ దొలుత నరిగితిమి వెసన్. 81

వ. అందు. 82

ఆ. [6]పరఁగు పొదరు పొదరు పల్లంబు పల్లంబు, మ్రాను మ్రాను దుర్గమంపుఁజోటు
దుర్గమంపుఁజోటు దొన దొన గుహ గుహ, యాదిగాఁగ నెందు నరసి యరసి. 83

వ. ఒక్కయెడ నరదంబు లరిగినచొప్పు గాంచి దానివెంబడిం జని చని. 84

క. కేవలసూతులతోడన, పోవుట గని వానిఁ జేరఁ బోవక యవి యిం
కేవంకఁ బోవునొకొ యను, భావనఁ బోయితిమి వానిసజ్జన యేమున్. 85

వ. అవియును ద్వారకానగరంబున కరిగిన. 86

క. అందుల నుండుదు రనునా,సం దెల్లముగాఁగఁ బెక్కుచందంబుల ము

---

1 వృథా. 2 యొగి. 3 గురుసుతశకునిదుశ్శాసనులును. 4 నిగుడించి. 5 బునకు. 6 పరఁగ.

ట్టం దిరిగి తడవి కుంతీ,నందనులం గాన లేక నానాభంగిన్. 87

వ. విచ్చి పోయి సమస్తదేశంబులుం గలయం గ్రుమ్మరి కొండొకయు నుపేక్ష లేక [1]వెరవుతోడిదకాఁ బరికించుచు బయలను నాలస్యంబు దక్కఁ బోలంబునట్లు శోధించుచుఁ గీడయిన నుదాసీనతయు నుడిగి మేలిచందంబునం భావించుచు వివిధప్రకారంబు లయినబహుప్రదేశంబులు రోసి కౌంతేయులం గానక సంకేతస్థలంబునం గూడికొని మావర్తించిన తెఱంగు దేవరకు నెఱింగించి యట దివ్యచిత్తంబున నవధరించినభంగి సేయువార మై చనుదెంచితిమి మాకుం జూడఁ బాండవులు పొడవడంగి లేక పోయిరి గాని యీలోకంబున నునికి గలిగిన నగపడకుండ నేర రిది యిక్కార్యంబు నున్నరూపు మఱియొక్కవిశేషంబునం బ్రియం బంది వచ్చితిమి చిత్తగింపుము. 88

సీ. మత్స్యదేశాధీశుమఱఁదిఁ గీచకునిఁ బుణ్యోజ్జ్వలాకృతి యగునొక్కవనిత
కతమున నడుచేయి గంధర్వ లతిరహస్యప్రకారంబునఁ జంపి రదియు
నక్కజం బాయుధ[2]వ్యవహార మేమియు లేదు శిరంబుగా ల్గేలు డొక్క
లోనికిఁ జొరఁ ద్రోచి పీనుంగు ముద్దగాఁ జేసి వైచిరి దుష్టచిత్తు లైన
తే. యతనితమ్ముల నొక్కరి నైనఁ దప్పి, పోవ నీక యారాత్రియ పొడివి చిత్ర
నిహతిఁ దెగఁ జూచి యనిరూపణీయదుర్ని,వారవృత్తిమై నరిగిరి కారవేంద్ర.

వ. [3]విరాటుండు పగతుండు గావునఁ దదీయవ్యసనం బెఱింగింప వలయు ననివిన్నవించితి మది యట్లుండెఁ బాండవుల నన్వేషించుపని యిటమీఁదం జిత్తగించుతెఱం గాన తిచ్చునది యనిన విని యట్ల చేయుదముగాక యని వారలఁ బోవంబనిచి కొంతసేపు చింతాక్రాంతుం డై యమ్మహీకాంతుండు మంత్రులం జూచి యిట్లనియె. 90

తే. సమయసముచితకృత్యంబు చక్కఁజేసి
పాండవులు రాజ్యమున కాస పడక మున్న
యరసి యెఱిఁగి యరణ్యంబునందుఁ దొంటి
యట్ల యిడుమలఁ గుడువఁ బో నడుపవలయు. 91

క. ఎఱుఁగుట దుర్ఘట మెవ్విధి, నెఱుఁగంగా వచ్చు మీర లెల్లను మీమీ
యెఱిఁగినచందంబున నా, కెఱిఁగింపుఁడు వారి వెదకి యెఱుఁగు తెఱంగుల్. 92

వ. అనిన రాధేయుం డిట్లనియె. 93

ఆ. వివిధదుర్ని రూపవేషముల్ గైకొని, నిఖిలదిశలయందు నిపుణవృత్తి
[4]నెఱుఁగునట్లుగా ననేకులఁ బుచ్చిన, నెల్లి నేటిలోన నెఱుఁగఁబడరె. 94

---

1 పరువు...గీడు నుదాసీనతయు. 2 వ్యాపార. 3 విరాటుండునుం బ్రతిభటుం డైభంగించుటుండుం గావునఁ దదీయ...యిఁక మీఁదం. 4 నేఁగునట్లుగా...నెఱుకపడరే.

క. అనుపలుకులు విని దుశ్శా,సనుఁ డేమియు సరకుగొనక [1]సమద విలాసా
ననుఁడై నిజాగ్రజన్మునిఁ, గనుఁగొని యి ట్లనియె గాఢగర్వస్ఫూర్తిన్. 95

చ. వలవదు రోయఁ బొండవుల [2]వా రొక యూఁటు లేని త్రిమ్మటఁ
బల మతి వన్యసత్త్వములపాల్పడి చచ్చినచోటఁ బూరియు
న్నొలవడె యింత కిం కిట మనోముద మస్ఖలితంబు గాఁగ వి
చ్చలవిడి రాజ్యలక్ష్మిఁ దగుచందమునం గొనియాడు మున్నతిన్. 96

వ. అనిన విని దరహసితవదనుం డగుచుఁ గుంభసంభవుం డి ట్లనియె. 97

ఉ. పుత్రసమగ్ర లార్యసుతగౌరవదీప్తులు వర్ణనీయసౌ
భ్రాత్ర లుదాత్తదైవబలభవ్యలు దివ్యసమాను లాపృథా
పుత్రులు వారి నాపదలు వొందునె [3]యోపిన నింక నైన నీ
ధాత్రిఁ గడంగి యూరయువిధంబులు సెప్పుఁడు నేర్పు లేర్పడన్. 98

భీష్ముఁడు దుర్యోధనునితో ధర్మరాజసుగుణంబులఁ జెప్పుట.

వ. అనిన నాతనిమాట లాదరించి భీష్ముం డి ట్లనియె. 99

ఉ. నల్లవొ నిక్క మాడె నృపనందనుముందట ద్రోణుఁ డొక్కఁడుం
దెల్లము వారు బాహుబలధీబలదైవబలంబు లొప్ప వ
ర్తిల్లుదు రమ్మహాత్ముల కరిష్టము లేమిట నెందు నేల పా
టిల్లెడు వారిఁ [4]గాన్పను గడింది తదీయమహానుభావతన్. 100

క. వారలును వీరలును నా, కారయఁగా నొక్కరూప యైనను గార్యం
బీ రెఱిఁగింప వలయు నని, కౌరవపతి నన్ను నడిగెఁ గాన యితనికిన్. 101

క. కలరూ పెఱిఁగింపంగా, వలయుం జెప్పెద మదీయవచనములు హితం
బులు గాఁగ నిశ్చయస్థితిఁ, దలఁచి యసుష్ఠింప బుద్ధి [5]దలకొను నేనిన్. 102

సీ. బ్రాహ్మణభక్తియుఁ బరహిత[6]శక్తియు నిర్మలమతియును నీతిరతియు
సత్యభాషణమును సాధుపోషణమును జీవితరణమును సేవ్యగుణము
సన్మార్గరక్షయు సున్మత్తశిక్షయు నంచితోదయముఁ గృపాతిశయము
బంధుసంప్రీతియు భవ్యవిభూతియు శాస్త్రోపగమము నస్ఖలితదమము

తే. సజ్జనస్తవనీయసౌజన్యములును, ధర్మసంచితబహుధనధాన్యములును
గలుగు నతీతపుణ్యదోహలుఁడు ధర్మ,సూనుఁ డున్న దేశంబున మానవులకు.

క. మతియును నొక్కవిశేషం, బెఱిఁగించెద నతనియున్నయెడ గోధనముల్
మెఱుఁగెక్కి పాఁడి [7]నేమిం, గొఱఁతవడక యుండఁ జేపి కురియుచునుండున్.

వ. కావున నిట్టిదేశం బిప్పు డెయ్యది యగు నందుఁ గుంతీతనయుల నరయం బనుప

---

1 సమ్మదలీలా ; సమదవికాసా. 2 వారక యుండుక్కవ; యిక్కువ; యూఁకువ లేని పిమ్మటక్ ...గొని యేలు. 3 యొందును. 4 గాంచుట. 5 దారొక్కను. 6 యుక్తియు...శాస్త్ర (ధి) నుగమము. 7 నేమిటఁ, గొ.

వలయు ననినఁ గృపాచార్యుం డి ట్లనియె. 105

క. అరయఁగ నయ్యెడు తెఱఁగుల, నరయుట కార్యంబు వారి నాలస్యము లే
కరయునది పెక్కుభంగుల, నరసినఁ దోఁచెదరుగాక యది యట్లుండెన్. 106

ఉ. వారలు పూనినట్ల వనవాసము సల్పిరి [1]వీరు వేచి త
న్మూరయఁగా బయల్పడనియట్లుగ సుండెడువత్సరంబునుం
జేరువచేరువల్ గడచిఁ జి త్తములుం గలుషంబు లమహా
వీరుల కీనృపాలునెడ వీరికి నూరక యున్కి గర్జమే. 107

క. అలు చైనను బగతునిదెసఁ, దలఁపు గలుగ వలయు ననిన దర్పోజ్జ్వలదో
ర్బలు లగుకౌంతేయుల మన, మెలమికలిమి నచ్చి యిట్టు లేమఱి నగునే. 108

చ. మనబల మెంత యంతయు సమగ్రసముద్యమదుర్దమంబుగా
మునుమును గూర్చి తోడుపడుమూఁకలకుం దగుమైఁ గ్రమక్రమం
బున నెఱఁగించి రాఁ బనిచి భూరిసముజ్జ్వలసైన్యజృంభణం
బున [2]నెర వొంది యున్కి కురుభూపతి కిప్పటికార్య మూరయన్. 109

ఆ. పాండురాజసుతులు బొసమై నడవడి, గడచి కయ్యమునకుఁ గాలుద్రవ్వ
కున్నయట్టు లైన [3]నన్నరనాథుతో, సంధి సేయు టొప్పు సముచితముగ. 110

క. [4]ఏచి చలంబున నొంటికిఁ, జూచిన నప్పటికి మనకుఁ జూడం గార్యం
బేచందంబునఁ దెఱఁ గగు, నాచాలుట కోర్వవలయు నది య ట్లుండెన్. 111

క. వారలు [5]లేరట పో పెఱి,వారలఁ దగుభంగి మనకు వశ్యులఁ జేయ
భూరిబలయుతుల మగుటయు, కారణ మను టనుమతంబు గాదే మనకున్. 112

తే. ఇవ్విధంబునఁ దమతమయెఱుఁగు తెఱఁగు
లందఱును జెప్ప విని కురునందనుండు
దగ విచారించి కార్యంబు తెగువ గాంచి
యెలమి వారలఁ గనుఁగొని యిట్టు లనియె. 113

ఆ. సింహబలుఁడు భీమసేనుండు శల్యుండు, హలధరుఁడు సమానబలమువార
లొండొరులను గెలుచునుత్సాహమునుగల, [6]రుద్ధతులును బాహుయుద్ధపరులు.

క. ఈనలువురభుజశక్తుల,తో నెనయఁగఁ జాలునట్టిదోర్బల మెందుం
గానము గావున వీరల, లోనన యొండొరుల కని గెలుపు సమకూరున్. 115

ఉ. తక్కినవార లాతనికి దవ్వులచోటులవారు వాయుజుం
డొక్కఁడ యింక సింహబలునుద్ధతి మాన్పిన మాన్పువాఁ డతం
డక్కడ నిల్చెఁ గావలయు నాసతి ద్రౌపది గాఁగ నోపు వే

---

1 వైరు లేచి...నుండిరి వత్సరం...జేరువసేరువం. 2 వెర వొంది; నెఱి వొంది. 3 నిన్నర. 4 ఏచిన చలమునఁ బోరఁగఁ, జూచిన; ఏచి చలంబున నేటికిఁ. 5 వేఱట పో. 6 యుం (రు) ద్ధతులు క్షుణ్ణసమిద్ధబలులు.

ఱొక్కరుఁ డాజిఁ గీచకుల నోర్వఁగఁ జాలమి మీ రెఱుంగరే. 116

క. గంధర్వ లనునెపంబున, నంధతమసగూఢవృత్తి ననిలసుతుఁడు గ
ర్వాంధమతి యైనసూతు స,బాంధవముగఁ జంపెఁ గాక పరులకు వశమే. 117

వ. పితామహుం డుపదేశించినలక్షణంబు లద్దేశంబునం గలిగి యుండు నని విందు
ము పాండవులు ప్రచ్ఛన్నవేషంబున విరటుప్రోల వసియించినవారు గావలయు
నతండును బ్రతిభటుం డయి భంగించు చుండుం గావున నతనిపయి నెత్తిపోయి
తదీయగోధనంబుల గ్రహించిన ధర్మతనయుండును దమ్ములు నడ్డపడం బఱతెం
తు రయ్యవసరంబున మనము సమయభంగంబు సెప్పి వారలం గ్రమ్మఱఁ బండ్రెం
డువత్సరంబులు వనవాసంబు సలుపం బుత్త మట్లైన నప్రతిహతంబుగాఁ జతు
రంతభూచక్రంబాక్రమించి కీర్తనీయులమై వర్తిల్లుదుము కుంతీనందను లందు లేక
తక్కిన మత్స్యపతి సమస్తవస్తువులును జూఱగొంద మదియును లాభంబ యెల్ల
భంగుల నిప్పటి కిదియె కార్యంబు మీకు నందఱకుం జూడఁబోలునేని దీని కను
రూపం బగునుద్యోగంబు సేయుం డనినఁ ద్రిగర్తాధీశ్వరుం డగుసుశర్మ దొలుతఁ
గర్ణదుశ్శాసనులతోఁ గొండొక ప్రసంగించి వారలయనుమతి నవనీపతితో
ని ట్లనియె. 118

క. కేకయ[1]సాల్వులు దోడుగ, నాకీచకుఁ డాజి నన్ను నపజితుఁ జేసెం
జా కుండ మున్న యొక[2]పరి, నా కాతనితోడ భండనము లే దయ్యెన్. 119

ఉ. భంగముతోడ నున్నననుఁ బంపు [3]విరాటునిమీఁద భూమికిం
జెంగట నుండు నా దయినజీతపుటూళ్లును సంతతంబు వా
నిం గడు గాసిసేయు నతనిం జెఱుపం దఱి యయ్యె ముట్టి స
ప్తాంగముఁ జూఱఁదెచ్చెద నహంకృతి యెల్ల నడంచి వచ్చెదన్. 120

ఆ. ఉద్ధవిడిన పసుల నూఁచముట్టుగఁ దెత్తు, నతఁడు వెనుక వచ్చి యడ్డపడిన
చోటఁ బాండురాజసూనుల సరయుదు, నెల్లభంగి దీని కేన తగుదు. 121

వ. అనవుడుఁ గర్ణుం డి ట్లనియె. 122

క. బరవసముమైఁ ద్రిగర్తే,శ్వరుఁ డి ట్లను టుచిత మింక జననాయకుఁ డె
ప్పరుసున నానతి యిచ్చెను, దొర లే మని రట్ల చేయఁ దుదిఁ గార్య మగున్. 123

చ. అనుటయు నినసూనుమాట విని యందఱఁ గన్గొని పెద్ద లెల్ల ని
న్ననుమతి సేయ సైన్యముల నన్నిటిఁ బన్నఁగఁ బంపు రెండఁ మై
ల నడత మీత్రిగర్తులబలంబుల ముందటఁ [4]బంచి వానిపో
యినమఱునాఁడు పోద మనియెం గురునాథుఁడు దుస్ననేనుతోఁ. 124

చ. అనుటయు ఫాలభాగకలితాంజలి యై యతఁ డట్ల చేయువాఁ

---

1 సాల్వరు. 2 మరి. 3 విరాటుని భూమిమీఁదికిం...టూళ్లలు. 4 ఱుచ్చి.

డ ననిన మేదినీశుఁడు దృఢం బగునిశ్చయ మెల్లవాయఁ గై
కొనుటకుఁ గార్య[1]బోధమునకుం దగఁ జుట్టల సున్న వారలం
గనుఁగొని యాదరాధికసగౌరవభావనతోడ ని ట్లనున్. 125

ఉ. ముస్ను సుశర్మ దాను బలముం [2]జని గోవులఁ బట్టువట్టినఁ
వెన్నడి వచ్చు మత్స్యపృథినీపతి సేనల నెల్లఁ గొంచు శౌ
ర్యోన్నతి సూపువాఁ డయి సముద్ధతిమై నిట వేఱ కౌరవుల్
గొన్నిటిఁ బట్టఁ గయ్యమునకుం బఱ తెంతురు పాండునందనుల్. 126

ఉ. కందువ నెప్పి యొక్కెఁడఁ ద్రిగర్తులు [3]దాడికిఁ గూడువారు మీ
రందఱు వేఱ యొక్కయెడ నాజికి సేనల గూర్పుఁ డెల్లవాఁ
డుం దనవారిఁ దోఁగొని కడుఁక రభసంబున గూడి వా ర్తకుఁ
ముందర పోయి గోధనమున ముట్టుకొనఁ బలయుఁ మహోగ్రతన్. 127

వ. అని చెప్పి వెండియు సుశర్మం జూపి 128

క. బహుళాష్టమి నీతఁడు స,న్నహనముతోఁ బసులఁ బట్టు నవమిని మనగో
గ్రహణ మని నిశ్చయించిన, నహికేతనుపలుకులకు మహాహ్లాదమునన్. 129

వ. సమస్తపరిజనంబులును సముద్యుక్తు లై రట్టిసమయంబున. 130

ఆ. పాండురాజసుతులుఁ బాంచాలియునుదమ్ము, నొరులెఱుంగకుండఁ దిరఁగవలయు
దుష్కరంపుఁజేఁడు దుది సేరఁ బాఱె నె,వ్వరును దీనిఁ [4]దలఁపవలను లేర. 131

సుశర్మ దక్షిణగోగ్రహణంబు సేయుట

వ. సుశర్మయు నేలినవానిపనిఁ బూని జోడుపక్కెర కైదువు బిరుదు రవణంబు
మొద లైనసవరణంబులం జూడ నక్కజంబుగాఁ గూడి పరదేశం బాపోశ
నంబు గొనం దమకించుతనబలంబులగజిబిజి యుడిపికొని గోగణంబులయగపా
టూహించి జతనంబుతో నడచుచుండియు వెసగుందక వేగిరంపుఁబయనంబు
లయ్యను బ్రజల నోలాకుపడ నీక యెత్తెడుచోట్లను విడిదలలయందును లోను
గా నిస్సాణాదు లైన యుద్భటచిహ్నంబులు ప్రకటింపక దాడిమెయిం జని
వేగులవారివలన విరాటుతొట్టు లున్నయెడ యెఱిఁగి గ్రద్దనం గదుపుల
[5]గార్చిచ్చుచందంబునం బొదివి వెలిచిన. 132

శా. కూడం బాఱి సముద్ధతిం గడఁగి తద్గోపాలకుల్ మూఁక ల
ల్లాడం డాఁకి నిశాతసాయకపటువ్యాపారఘోరంబుగా
నీడం బోక పెనంగినం గని త్రిగర్తేశుండు చే వీఁచుడుం
గ్రీడాభూతనిరూఢి నాశ్వికులు వారిం దున్మి తూఁటాడినన్. 133

---

1 భార ...జుట్టు...భాషలతోడ. 2 గొని ...వెన్నడి వచ్చి ...సూపువాఁ డటు.
3 దాడిగఁ...దోడొక్కని...ముందుగఁ బోయి. 4 దలఁప వెరవు లేర ; దలఁపవలను లేదు దలఁచువారు లేర. 5 గాంతారంబుఁ గార్చిచ్చుపొదువుచందంబున.

వ. [1]వారలలోన. 134

చ. అసదుగఁ దాఁకి మేనఁ దఱి చై పొరి నెత్తురు గ్రమ్ముపోటులఁ
వస మఱి తూలు చుండియును వారనిభీతిఁ బదంబులం గడుఁ
[2]వెస కలిమిం బురంబునకు వేగమె కొందఱు వాఱి మత్స్యనా
థసభకు నేఁగి దీనదశతోఁ బ్రణమిల్లుచు నార్తమూర్తు లై. 135

క. కారణ మెయ్యది యగునొకొ, వీరలదురవస్థ కనుచు [3]వెఱఁ గందెడునా
భూరమణుఁడు సభయును విన, నీరెలుఁగు దలంక బల్కి రిట్లని గోపుల్. 136

చ. హయరథదంతిసంతతి నిరంతరదుర్దమలీలఁ బేర్చి నే
ల యవిసి మూఁగిన ట్లగుబలంబులతోడఁ ద్రిగర్తు లెంతయుఁ
రయమున గోవులం బొదివి రక్షకు లొక్కఁట నార్చి తాఁకినఁ
భయదమహాస్త్రశస్త్రపటుపాతపరంపరఁ దున్మి యుద్ధతిన్. 137

క. గోవులకు వెనుక యై వెసఁ, బోవుచు నున్నారు గడవఁ బోవక యుండం
బో వలయు నడ్డపడియెడు, దీవస [4]మెదఁ గలిగెనేని దేవర కడఁకన్. 138

వ. అనిన విని విరాటుం డదరిపడి. 139

శా. ఏమీ నిక్కమె ము న్నెఱుంగఁడె త్రిగర్తేశుండు మద్గోధన
స్తోమంబుం గొనిపోవు తెంపునకు నుద్యోగించెనే మేలు మే
లామై తోడనె పోవుఁ గాక యని వీరాలాపముల్ వల్కి యు
ద్దామక్రోధశిఖాకలాపవికటోద్యద్భ్రికుటిస్ఫూర్తి యై. 140

విరటుఁడు సుశర్మ్మోఁద యుద్ధము సేయఁ బోవుట.

చ సచివులఁ జూచి యిప్పుడ వెసఁ మన [5]మెయ్యక తక్కినం బశు
ప్రచయము దప్పి పోవుఁ దుది భంగము సేగియు వచ్చుఁ గాన మీ
రుచితవిధానోసత్వరత నుద్ధత మోఘసమగ్రవాహినీ
ప్రచలితభూమిభాగముగఁ బన్నఁగఁ బంపుడు దండనాథులన్. 141

వ. అని నియోగించి. 142

శా. యానప్రక్రమసూచకంబు లగుతూర్యంబుల్ దిశాపాటన
స్థానస్వైరవిహారజల్పితసముద్రక్షోభముల్ గా ధరి
త్రీనాథుండు రణోచితోద్యమము సంధిల్లంగ శస్త్రాస్త్రవ
[7]ర్త్మానీతిక్రమచక్షులం బనిచె నయ్యెవారికిఁ గ్రక్కునన్. 143

ఉ. సారథిఁ జూచి నీవు రభసంబునఁ బూన్పుము ఘోటకంబులం
దేరఁ దదీయవర్త్ముఁ లతిస్ఫుట [8]బంధముగాఁగఁ బెట్టు నీ
వీరవచోవిలాసములు విందుము మున్ని దె పచ్చె గయ్య మే

---

1 వార లాలోన. 2 వెస కడిమిం. 3 వెగ డొందెడు. 4 మేడ్తెఱియుఁ గలుగు. 5 మేఁగక. 6 తత్పరత...భాగమునఁ. 7 ర్త్మానీక 8 బద్ధము.

పారఁగఁ జూపు నీ దగునహంకృతికిం దగుధైర్య మియ్యెడన్. 144

వ. అని పనిచి తానును మోఘవీరోచితప్రకారంబున సింగారంబు సత్వరంబుగాఁ జేసికొని ఖచితకాంచనబిందు[1]సందోహం బగుసన్నాహంబు వెట్టికొని విరచితాలంకారచక్రంబును బద్ధపరికరకూబరాక్షయుగాద్యవయవంబును బ్రతికల్పిత తురంగంబును సన్నివేశితవివిధాయుధంబును సన్నద్ధసారథికంబును నైన రథం బెక్కి గోగణహరణప్రదేశంబు పశుపాలకులం దెలియ నడుగుచు వెడలునప్పు డమ్మత్స్యపతియనుజస్తుండు 145

శా. లోకస్తుత్యవిభూతి నన్యపృతనాలుంటాకబాహాబల
శ్రీకల్పిత రథదంతిఘోటకభటశ్రేణీసముద్దాంతనే
నా[2]కల్పధ్వజనిభ్రమంబున సుహృద్యప్రోద్యముం డై శతా
నీకుం డుద్ధతి నేఁగుదెంచె నఖిలానీకంబు సుప్పాంగఁగన్. 146

ఉ. ఆతనితమ్ముఁ డైనసేమదిరాశ్వుఁడు గర్ణఝళంఝళాసము
ద్ధూతబలోత్థరేణుపరిధూసరితాంబర మైనవారణ
వ్రాతము గొల్చి రాఁ గడఁగి వచ్చె సముజ్జ్వలహేమవర్మని
ర్ఘాతరుచిచ్ఛటాపటలరంజిత హేతిమహోగ్రసైన్యఁ డై. 147

తే. అతనియనుజుండుసూర్యదత్తాహ్వయుండు, సమదసైనికనానాస్త్రశస్త్రబహుళ
దీప్తిజాలక ప్రతిహతదినకరాంశు, రాజి యై చనుదెంచె సంరంభ మెసఁగ. 148

ఉ. తెల్లనిజోడు వెట్టుకొని తీవ్రగతిం జనుదెంచె మత్స్యభూ
వల్లభునగ్రనందనుఁడు వైరిమదాపహవిక్రమ[4]ప్రకా
రోల్లసితుండు వన్యబల ముద్ధతిఁ గొల్చుమృగేంద్ర రేఖ శో
భిల్లుచు నుండ శంఖుఁడు విభీషణశంఖనినాద మొప్పఁగన్. 149

వ. మఱియు ననేకయోధవీరులు వివిధవాహనారూఢులై గాఢసన్నాహంబు లగు నిజవ్యూహంబులతో నేతెంచు చుండిరి విరాటుండు బలంబులం గూర్చికొను తలంపునం బురబహిరంగణంబునం గొండొకసేపు నిలిచె నట్టిసమయంబున ధర్మతనయుం డనిలతనయమాద్రీతనయుల నంతంతం బొడసూపి నిలువుం డని నిపుణంబుగా నియోగించి తానును మత్స్యమహీవల్లభు నల్లన చేరి యిట్లనియె.

చ. ఒకబుషిచేత నాయుధసముత్కర మెల్లను [5]సప్రయోగమం
త్రకముగ నభ్యసించి సమరంబునకుం గొఱ యైనవాఁడ గో
ప్రకరములక మరల్చుటకు బంధులు నీవును బోవ నాకు నిం

---

1 సందోహసుందరం బగు (సన్నాహంబు) మై మఱువు వెట్టికొని విరచితవీరపతాలంకార...బ్రకల్పిత. 2 కల్పోజ్జ్వలవి(భ)క్రమంబున మహోద్యతోల్బ్యముం డై. 3 మదిరా(స్యుఁ)డుఁడు. 4 ప్రభావోల్లసితుం (ప్రకాశోల్లసితుం) డసంఖ్యబల...గొల్వ మృగేంద్రరేఖ...శంఖుఁడరిభీషణ. 5 సంప్రయోగ.

టికడన యున్కఁ పాడియె ఘటింపఁగఁ బంపు రథంబు సయ్యనన్. 151

క. అనిన విని యియ్యకొనున, మ్మనుజాధీశ్వరునితోడ మఱియు నతం డి
ట్లనుఁ బవనతనయుఁ గవలం, గొని సమరంబునకుఁ బోవఁ గోరెడుమితోన్. 152

సీ. మనవలలుండు లావున బంటుతనమున జను లెఱుంగఁగ సడిసన్న వాఁడు
మంచిమగండు దామగ్రంథి యసమసంగ్రామకేళిగాఢకౌతుకుండు
వినుము తండ్రి పాలుఁడును దుర్దమారాతిమర్దనచాతుర్యమహితభుజుఁడు
మున్ను ను వీరలు మువ్వురకడఁకలగొలఁదు లే నెఱుఁగుదుఁ గొంతకొంత

తే. యొక్కఁదగునట్టియరదంబు లిచ్చి వీరి, ననికిఁ దోకొని పోక గార్యంబు నాకుఁ
జూడ ననవుడు మేదినీశుండు హర్ష, నిర్భరాత్మకుఁ డై శతానీకుఁ జూచి. 153

వ. కంకవలలదామగ్రంథితండ్రిపాలురం జూపి యి ట్లనియె. 154

మ. రథముల్ మంచివి గాఁగ నాలు[1]గతిశీఘ్రవ్యాప్తిసత్త్వంబులం
బ్రథితం బైనతురంగమోత్కరము సంగ్రామార్హచాపంబు ల
శ్లథవర్మంబులు వీరి కిమ్ము రణలీలాదక్షతఁ మన్ననో
రథముం దీర్పఁగ వీర లోపుదురు దోర్దర్పం బఖర్వంబుగన్. 155

వ. అనిన నతం డట్ల చేయుదు నని వారలం దోడ్కొని చని సమస్తంబును సన్నద్ధంబు
గావించి యంగరాగమాల్యాంబరాభరణంబుల నలంకృతులం జేసినం గైకొని
తమయంతవట్టునుం గూడుకొని సూతకృత్యంబులకుం దార చాలి రథంబులు
దోలికొని చనుదెంచిరి తదనంతరంబ. 156

సీ. గంధదంతావళకర్ణమారుతహతిఁ గాంతారములు చాఁపకట్టు వడఁగ
రథఘోషమునఁ బ్రతిరవ మిచ్చునద్రులు భయమున వాపోవుభంగి నుండఁ
దురగఖురోద్ధూతధూళి [2]ద న్నెరసినవననిధి పిండలివండు గాఁగ
బహుళపదాతిదుర్భరభార మడరిన సుగకూర్మంబు లొండొంటిఁ బొంద

తే. సైన్యముల నడపించె సుత్రాహలీల, యతిశయిల్లంగ సంరంభ మగ్గలింప
బరవసము మిక్కుటంబు గఁ బసులు సన్న, జూడ గైకొని యమ్మత్స్యజనవిభుండు. 158

వ. ఇట్లు సని కూడ ముట్టిన. 158

క. విరటుబలంబుఁ ద్రిగర్తే,శ్వరబలముం జెలఁగ నార్చి వడిఁ దాఁకె భయం
కరనాదమేదురము లగు, శరనిధు లొండొంటిఁ దాఁకుచందం బమరన్. 159

మ. గుణరావంబుఁ గృపాణఘట్టనరవక్షోభంబునుం గింకిణీ
క్వణనో[3]వ్యాప్తహేషితస్వనములుఁ ఘంటానినాదాత్తపో
షణనానాపటుబృంహితధ్వనియు శశ్వద్ధాఢ్య మై పేర్చినఁ
రణనం బించుక దోఁప లేద బహుతూర్యశ్రేణి నాసేనలన్. 160

---

1 వతి. 2 ద న్నొరసిన. 3 వ్యాపి(పృ)త...ఘోషణ...దోఁప దయ్యె బహు.

### విరాటసుశర్మలసైన్యంబులు సంకులంబుగాఁ బోరుట.

వ. అట్టిసమయంబున. 161

సీ. ఒండొంటితోఁ దాఁకి మండెడునవియును జిందముల్ పొడిపొడి సేయునవియు
గట్టిమైమఱువులు దట్టముల్ గావించునవియును నెఱను నో నాడునవియు
[1]నెట్టుపైఁ బడిమేని నెగయించునవియును దల నేల డొల్లంగఁ దాఁకునవియు
నిరుమెయిఁ దొలిచి బెట్టిలఁ దూఱునవియును నలువుర నేవుర నాఁటునవియు

తే. నైనశరములు గనుఁగొని యూఁది యూఁది, నారదుఁడు విచ్చలింపంగ వీరకేళి
సలిపె నుద్ధతిమై ధనుర్బలము లడరి, లావు వెరవును నెఱయఁ జలంబు మెఱయ. 162

వ. అప్పుడు సుభటులు గడంగి. 163

ఉ. ఏటుల మ్రొగ్గువారిఁ గని యించుక కొంకక [2]యమ్మపెంపునం
బోటులవాతఁ బోవుభటపుంగవులఁ బదిమెచ్చుచుఁ వడిఁ
ద్రేటులఁ గ్రీడ సల్పి పృథివిం బడువీరులఁ ద్రొక్కికొంచు నె
చ్చోటుల నైన నగ్గలికఁ జొత్తురు నెత్తురు వట్టు నేయుచున్. 164

సీ. ఒక్కఁడు పెక్కేండ్రఁ గెక్కిన విచ్చియుఁ బొదివి [3]చెఱొకపోటు వొడుచునెడలుఁ
బలువు రొక్కనిమీఁదఁ బఱపిన సైరించి నళికి పైఁబెట్టక నిలుచునెడలు
దళము దళంబుతోఁ దాఁకి యగ్గలికమై నీడఁ బోవక ద్రేటులాడునెడలు
నోహరిసాహరి నుయ్యాలచేరుగా వెనుకొంచుఁ దెరలుచుఁ బెనఁగునెడలు

ఆ. నై యనేకభంగి నాశ్వికసేనలు, బొమ్మ లాడినట్లు పోరు చుండె
నమరగణము సిద్ధసమితియు వేడుకఁ, జదల నిలిచి చూచి సంస్తుతింప. 165

వ. ఒక్కయెడ. 166

ఉ ఒండొరు మీరుకోర్కిమెయి నొక్కట [4]బాసలవారు సొచ్చినఁ
రెం డయి పాయ యిచ్చినయరిప్రకరంబులు వేఱువేఱ యు
ద్దండభుజాబలం బలరఁ దాఁకిన సంగడిఁ బాఱు చుండఁగా
గం డమరంగ నిల్చి చెలికాండ్రయి క్రమ్మఱ వత్తు రిద్దఱున్. 167

సీ. కరశీకరంబులు గరటగళద్దానతోయంబులును ధరాధూళి మ్రింగఁ
[5]బొడవులసడి సన్న యొడళుల దెంచనమ్ములపెంపు గగనంబు గొలఁదివెట్ట
బృంహితధ్వనులును బృథులఘుంటావలీరవములు దిక్కుల నవులఁ ద్రోవ
రోషారుణాక్షులరుచులును సిందూరకాంతియు రవిదీప్తిఁ గ్రమ్మఁజేయ

తే. జోదులొక్కట వాలంపసోనగురియ, రౌద్రరసమూర్తులఁదాల్చిరణమొనర్చి

---

1 నేటు...నెరియించు...(నరుమేను లుచ్చి) నిరుమెయి గెలచి బెట్టిలఁ దూలు...నైగొని. 2 యమ్మపెంపునం, బోటులచేతఁ. 3 చెఱొకపోటు (వేఱొక) ... బఱపిన సైరించిన (నలఁగి) నల మి పైఁ. 4 బాసటవారు...సందడిఁ బోరు చుండఁగా. 5 బొడువుల...యొడళులుఁ (దెంచి యమ్ముల) డెక్కియమ్ముల.

కరణి నత్యుగ్రముగఁ గరిఘటలుగడఁగి, కలను పీనఁంగు పెంటగాఁగలయబెరసె.
ఉ అక్కజమైనశౌర్యమును నద్భుతసంపద నొందుశక్తులుం
జిక్కనిమేనులుక్క మొనకుఁ జెల్వగుకైదువులుం [1]దగంగ ను
క్కొక్కనయట్టిమేటిమగ లించుకవారణ లేక ఖేచరు
ల్వొక్కస మంద నొచ్చియుఁ జలింపక పోరిరి పెక్కుభంగులన్. 169

సీ. నొగనొగతోఁ దాఁకి [2]పగులంగ నరదంబుఁ బఱపి యాతేరిపై కురుకువారు
రథ్యముల్ వడ్డి విరథు లయ్యు నసిముద్గరాదుల నడరి పోరాడువారు
సారథి నొచ్చినఁ దేరును గడపుచు నేయుచుఁ గయ్యంబు సేయువారు
నరదంబుపై వ్రాలి యాలోనఁ దెలిసి త న్నేసినాతనిఁ బడ నేయువారు
తే. నగుచు రథికనికాయంబు లడరి యప్ర,మత్తనిజచిత్తవృత్తు లై మగతనంబు
ఘోరమూర్తులు గైకొని పోరునట్లు, సలిపె సంగ్రామకేళి సంకులము గాఁగ. 171

వ. ఇ ట్లిరువాఁగును నరవాయిగొనక పెనంగు చుండ.

ఉ. భీకరబాణవర్షముల పెల్లున వైరులు [3]పెల్లగిల్ల మూ
ర్ఛాకృతగర్జితంబు పృథివీవియదంతర మెల్ల నిండ ను
గ్రాకృతి కల్పసంక్షయమహాభ్రముచందము నొందుచుఁ శతా
నీకుఁడు దాఁకెఁ గంకటమణిద్యుతి విద్యుదుపాంతకాంతి యై. 172

తే. అతఁడు నానాప్రకారశస్త్రాస్త్రనిహతి, నతులవిక్రమవిభవ మనర్గళముగ
యోగసారథియుగ్యసంయుతముగాఁగ, నూఱురథములు వ్రేల్మిడి నుగ్గుచేసె

మ. *మదిరాశ్వుండు గడంగి యన్నకు బలోన్మాదంబు [4]రెట్టింప స
ప్రదరజ్యాలతికాక్రియాసమభిహారక్రీడనం బప్పు డొ
ప్పిద మై యోగవియోగసంధులు నిరూపింపంగ రా కుండఁ గ
ర్ణదళో పాంతము వింతసేయ నడరెఁ రౌద్రంబు శోభిల్లఁగన్. 174

క. అడరి వడి రథచతుశ్శ్రుతి, పొడిసేసి పరాక్రమం బపూర్వం బై యే
ర్పడఁ గరిహయనరనికరము, బడలువడం దఱిమె నలినభశ్చరు లార్వన్. 175

ఉ. మండలచారి యై రథ మమానుషవిక్రమలీల నొప్ప ను
ద్దండభుజాబలంబు ప్రథితంబుగ నత్తఱిఁ దాఁకి సూర్యద
త్తుం డనివార్యశౌర్యగుణధుర్యుఁడు వీఁడ యనంగఁ బేర్చి వే
దండఘటావిపాటనవిదగ్ధతఁ బొల్చె రణాంగణంబునన్. 176

ఉ. అప్పుడు శంఖుఁ డెంతయుఁ [5]బ్రియంబునఁ బెండ్లికిఁ బోవునట్లు మో
మొప్పుగ నస్త్రశస్త్రములయుల్లసనంబున శత్రునేత్రముల్

---

1 జెలంగ. 2 పగుల బెట్టిదముగా; పగులంగ బెట్టుగా (పగులంగ బెడిదంబు)...సారథి చచ్చినఁ...యంబు లప్రమత్త, మహితనిజచిత్త. 3 దల్లడిల్ల. * 'మదిరాక్షుండు' సం. భా. 4 సిద్ధింప(సు)సం, ప్రదర...రౌద్రం బుదగ్రంబుగఁ. 5 రయంబున.

గప్పఁగఁ జీఁకటుల్ రణముఖంబు సమస్తముఁ దానయై రథం
బుప్పరవీదిఁ దోలికొని యుగ్రగతిం బఱతెంచి తాఁకినన్. 177

తే. మందరాచలచటులవిమర్దనమున, ఘూర్ణమాన మై గాఢసంక్షోభ మెసఁగఁ
దలఁకుజలనిధి నాఁ ద్రిగర్తక్షితీశు, బలము దిరుగుడువడియె సంకులము గాఁగ

వ. అయ్యవసరంబునం దక్కినదొరలును దలపడి యతి[1]భీమంబుగా సంగ్రామంబు
సేయం దొడంగిన. 179

చ. అనుజతనూజమంత్రిసుభటాప్తజనంబులపోరు సూచి నె
మ్మనమునఁ బొంగి మై వెనిచి మత్స్యమహీరమణుండు సారథిం
గనుఁగొని [2]యల్ల కంచె మొనఁ గ్రాలుచు నున్నత్రిగర్తనాథుకే
తనమునచక్కటిక్ మనరథంబు వెసం జన నిమ్ము నావుడున్. 180

క. అగ్గలిక నతఁడు హయముల, పగ్గంబులు సడల విడిచి [3]పటురయమున నా
మొగ్గరము దటీయఁ బఱపిన, మ్రగ్గెను రథపంచశతము మత్స్యాధిపుచేన్. 181

మ. అవనీనాయకుఁ జూచి యేచి [4]నలి వీరావేశదుర్దాంతమై
కవిసెఁ గుంతభుశుండితోమరగదాఖడ్గాదిశస్త్రాస్త్రతీ
వ్రవిహారంబు విరోధిదుర్విషహసంరంభంబుగా నొక్కఁ బె
ట్ట వడిం దద్బల మెల్ల నారదుఁడు వేడ్కఁ గుంచె సారింపఁగన్. 182

వ. ఇవ్విధంబున విరాటుండు దానును సేనయుం జేయం గలవారును బరవసంబు
సేసి యొక్కమ్మడి నడరుటయుం దెరలి మరలిననిజసైన్యంబు దైన్యంబు గల
యం గనుంగొని కోపాటోపంబునం గెంపు గదురులోచనంబులుం [5]బెంపొల
యుభుజశిఖరంబులుం గలిగి సుశర్మ తానుం దమ్ముండును సంగడంబుగాఁ గోల్ల
లసేసి రథసమూహంబుతో విరాటవ్యూహంబు నెదురుకొని. 183

క. బలవిక్రమములు మెఱయఁగ, దలపడి రథదంతిహయపదాతిచయంబుల్
[6]గలను సుడివడఁగఁ దామర,కొల నేనుఁగు సొచ్చినట్లు గురువుగఁ జొచ్చెన్.

ఉ. ఏలినవానిఁ గాంచి మొన లెల్లను నెంతయు దర్ప మెక్కి యా
భీలనిశాతహేతిరుచి భీకరలీలనెదిర్చి మత్స్యభూ
పాలకసైన్యరాజిఁ దలపడ్డ మహోగ్రతఁ బేర్చి యా సమి
తేళి వియచ్చరప్రతతికిఁ వెఱఁ [7]గందఁగఁ జేసె నెంతయున్. 185

తే. కడిమిఁ[8]మెఱయంగఁ బోరుత్రిగర్తనాథు,రథముఁ గనుఁగొనికడఁగివిరాటవిభుఁడు
[9]వరవునకు నల్గినట్టుల సరకుగొనక, యతులరభసాతిరేకత నతనిఁ దాఁకె. 186

---

1 భీషణంబు. 2 యల్ల గట్టి...కేతనమునకై రథంబు వెస దండడిఁబోవఁగ నిమ్ము నావుడున్. 3 బలిమి మెఱయ. 4 యతి ..గుంతముసుండి 5 బలు బొలయు. 6 గలఁగి...గూల్పఁగఁ జొచ్చెన్. 7 బొందఁగఁ. 8 నెఱయంగ. 9 పరువునకు.

విరాటుఁడు సుశర్మ మీఁదఁ దనరథంబు తోలించి పోరుట.

వ. ఇట్లు దలపడి. 187

మ. పటువేగం బగుశాతభల్లచయసంపాతంబునఁ మింట మి
క్కుటమై మంట ధగద్ధగద్ధగ యనం గోపంబు రూపంబు లై
చటులక్రీడఁ జరించున ట్లిరువురుఁ శౌర్యోన్నతిం బోరి రు
త్కటదర్పోద్ధతు లై పరస్పరజయాకాంక్షం బ్రచండంబుగన్. 188

క. తదవసరంబున నొక్కటఁ, బదియస్త్రులు దొడి త్రిగర్తపతివక్షంబుఁ
బదనంబు సేసి విరటుఁడు, మదమునఁ దురగముల నేసె మఱియుఁ బదింటన్.

క. ఇంచుకయు నీడఁ బోవక, కాంచనపుంఖప్రకాండకాంతి[1]స్థాయ
త్పంచాశద్బాణంబులు, నించె నతఁడు మత్స్యమేదినీపతి మేనన్. 190

తే. దొరలుదలపడ్డనాహవదోహలమున, నుభయబలములుఁ దమకించి [2]యోర్వలేక
కలయ బెరసి భూరేణువుకతన రాత్రి,గాక మున్న యొండొరువులఁ గానరైరి.

క. ఋతములఁ బెల్లు దొరఁగుశో,ణితము రజగిపటల మడఁచి నెఱపిన నరుణ
ద్యుతిఁ దమము వాపువేకువ, గతిఁ దత్సమయం బతిప్రకాశత నొప్పెన్. 192

ఉ. దానికిఁ జిత్తవృత్తులు ముదంబునఁ బొందఁగ మేను లుబ్బఁగా
సేనలు రెండు నుద్భటవిజృంభణతఁ వివిధాస్త్రఘట్టన
స్థానము దిక్కులం బరఁగఁ దాఁకి రణం బొనరించె నత్తఱిఁ
భానుఁడు పశ్చిమాద్రిఁ గనుపట్టఁ దలిర్చినమావిమ్రో కనన్. 193

క. సమరంబున భటులు గడు, న్నిమ మొందిరి తమము గవిసినం గాని సము
ద్యమసంరంభ ముడుగ రిది, సమయం బని తొలఁగినట్లు సవిత్రుఁడు గ్రుంకెన్.

వ. తదనంతరంబ. 195

క. ముఱిముఱిచీఁకటి యప్పుడు, నఱిముఱి భటు లుడుగ కడరి యని సేయంగా
నెఱసి తమ మెల్లయెడఁ గ్రి,క్కిఱిసిన మఱి పాసి నిలిచి రింతను నంతన్. 196

వ. ఇట్లుభయసైనికులు సాంధ్రసంతమసంబునం జేయునది లేక సంగ్రామంబు
దక్కి తమకం బెక్కి నొక్కింతసే పూర కున్నంత. 197

క. తనమనుమలు పాండుతనయు, లని నేఁతకు వేడ్కసేయ టాత్మఁ గని తమం
[3]బున వారు మెఱయ రని వ,చ్చినక్రియ శశి పూర్వశైలశిఖరం బెక్కెన్. 198

క. వెలుఁగు గని కడఁగి యిరువాఁ,గులుఁ బోరికి జొచ్చె మత్స్యకుంజరుఁడును న
గ్గల మగుమగఁటిమిసొంపునఁ, దలపడియె సుశర్మతోడఁ దదనుజుతోడన్. 199

చ. తలపడి పోర వారియరదంబు లనేకము లొక్కపెట్ట యి
ట్టలపురయంబునం బొడివి డాసెఁ గడంగి వడిం ద్రిగర్తనా
థులు నిరుదేరుఁ దద్రథముతోఁ గదియించి తదీయసారథిన్

---

1 స్థ్యాయత్పంచాశ. 2 యోట. 3 బున మెఱయ నేర రని.

బలువిడిఁ గూల్చి రథ్యములప్రాణములుం గొని రుగ్రమూర్తు లై. 200

వ. ఇవ్విధంబున విరాటుండు విరథుం డగుటయు. 201

చ. అతిరభసంబుమై నడరి యాతనిఁ బట్టి సుశర్మ పెల్చ నా
ర్చి తనరథంబుపై నిడి యశేషబలంబులు [1]నల్దెసఁ భయ
ద్రుతగతిఁ బాఱఁగ విజయదుందుభు లొక్కట మ్రోయ విక్రమో
ద్ధతివిభవంబునఁ బదిమందం బొలయఁ మరలెఁ మహోద్ధతిన్. 202

వ. అట్టియెడ ధర్మతనయుం డనిలనందను నవలోకించి సత్వరం బగుచిత్తంబుతో
మత్స్యవిభునివలను సూపుచు నిట్లనియె. 203

తే. ఇతనియాశ్రయమున మన మెల్ల బ్రతికి, యున్న వారము గావున నుగ్రరిపుల
పాలువడకుండవిడిపింపఁబోడియితని, నెయిదు మెయిదుమురథరయ మెసక మెసఁగ.

చ. అనవుడు మేను వెంచుచు మహాబలనందనుఁ డప్పు డన్న కి
ట్లను నిదె సాలవృక్షము రయంబున దీన నరాతిసేన డొ
ల్ల నడిచి యీసుశర్మనిబలంబుఁ జలంబును మాన్పి యవ్విరా
టుని విడిపించెదఁ రణపటుత్వము వైరులు పిచ్చలింపఁగన్. 205

తే. నీవుఁ దమ్ములు నొక్కెడ నిలిచి చూచు
చుండుఁ డని పల్కుటయుఁ బయిలోటతోడఁ
గీచకారాతిఁ దప్పక చూచి నగుచు
నతని కిట్లని చెప్పె ధర్మాత్మజుండు. 206

క. తరువు వెసఁ బెఱికికొని నీ, పురవడిమైఁ గవిసితేని నుభయబలము న
చ్చెరు వందుచుఁ జూచి వృకో,దరుఁడ వగుట యెఱుఁగ కున్నె తద్విధ మేలా.

వ. కవలు నీకుఁ జక్రరక్షకులుగాఁ లోకసామాన్యంబు లైనచాపకృపాణగదాదు
లగునాయుధంబుల విరోధివధం బాపాడించి వేవేగ విరాటు విడిపింపుము. 208

చ. అనుపలు కంకుశంబునక్రియం గుదియించిన నిల్చి భూరుహం
బున దెస వోక మత్తగజపుంగవుచందమునఁ సమీరనం
దనుఁడు శరీర[2]దోళనవిధాపరిశోభితవిక్రమోద్యమం
బున విలసిల్లి యిట్టు లనుభ్రూకుటి ఫాల మలంకరింపఁగన్. 209

క మీపనిచినట్లు చేసెద, నేపారినవైరిబలము నెల్లను బాహా
టోపమున నోర్చి మత్స్యమ,హీపతి విడిపించి తెచ్చి యిచ్చెద మీకున్. 210

వ. అనిన విని కౌంతేయాగ్రజుండు సంతసిల్లి తమయంతవట్టునుం గూడుకొని. 211

పాండవులు సుశర్మ నోడించి విరాటుని విడిపించుట.

తే. తాను మున్నుగ శాత్రవసేనమీఁద
రథము లొక్కటఁ బఱపిరి పృథివి యద్రువ

---

1 నల్దిసఁ ; బల్దెసఁ. 2 డోలన.

నుఱక యేచి త్రిగ ర్తులు నుద్ధతముగఁ
జెలఁగి మారొక్కొ ని పొదివి సంకులము గాఁగ. 212

క. ఏయుచుఁబొడుచుచుఁ ద్రేయుచు, డాయుచునుద్వృత్తిఁదఱుముటయుఁ[1]బొడిసేసె
న్వాయసుతుఁడు రథముల నిరు, వేయిటి రథిరథ్యసూతవితథంబులుగాన్. 213

తే. ఏడునూఱురథంబుల నేపుమీఱె, నకులుఁ డప్పుడు మున్నాటినామ మడఁచె
నతనియనుజుండు గుంతీసుతాగ్రజుండు, రథికముఖ్యుల వేపురఁ బృథివిఁ గూల్చె.

వ. అతండు మఱియును 215

చ. తఱిమి సుశర్మఁ గిట్టి యతిదారుణభంగి రణంబు సేయ వాఁ
డుఱక నిశాతసాయకము లొక్కమొగిం బది మేనియందుఁ గ్రి
క్కిఱియఁగ జేసి నాలుగిట నేసెఁ దురంగములన్ యుధిష్ఠిరుం
డఱిముఱిఁ జంపె సారథిఁ దదశ్వములన్ [2]వరబాణపాణి యై. 216

వ. అయ్యవసరంబున మత్స్యమహీనాథుండు జనితోత్సాహుం డై. 217

ఆ. ఆసుశర్మ తేరియందున్నఘనగదా,దండ మెత్తికొని యుదగ్రవృత్తి
జరఠదేహుఁ డయ్యుఁ దరుణవయస్కున, ట్లనని [3]కుఱికి పోయి యతని ద్రేసె

క. అట్టిసమయమునఁ గరువలి, పట్టి త్రిగ ర్తేశురథముపై కుఱికి వెసం
బట్టికొని యతనిఁ బెడగే, లట్టి బెలుచ నార్చెఁ దద్బలము వెల్లగిలన్. 219

వ. ఇట్లు సుశర్మం బరాజితుం జేసినఁ జక్రరక్షకుం డైనశోణాశ్వుండు మొదలుగా
నాప్తభృత్యవర్గంబు ననుజుం డైనసుశర్మ లోనైనబంధుజనంబులు నాదిగాఁ
గలపరివారంబు పలాయనపరాయణం బగుటయు వెనుకొని యెయిది గోధనవ
ర్గంబు మరల్చి కరితురగరథంబులం దలమోఁది పొదివి తెచ్చి యన్నపాలికి వచ్చి
తాను మున్ను త్రిగ ర్తేశురథంబుకడ నిలువ నియోగించి యున్నతమ్ములం గూ
ర్చుకొని తమయంతవట్టును నొక్కట విరాటునకుం బొడసూపిన. 220

క. ఆదరము సంభ్రమంబును, మోదంబును దనమనమున ముప్పిరిగొన నా
భూదయితుఁడు వివిధప్రియ,వాదంబుల గారవించె వారల నెల్లన్. 221

వ. ఇట్లు సంభావించి పాండవాగ్రజు నవలోకించి. 222

క. మానముఁ బ్రాణముఁ గాచితి, దీనికి సరి గాఁగ నీమదికిఁ బ్రియ మెసఁగం
గా నాకుఁ జేయ నయ్యెడు, దాని నెఱుఁగఁ గాన మత్పదము గైకొనవే. 223

తే. ఒడలు సిరియును నాకు నీయొసఁగినవియ, కాన [4]దగ సమర్పించెదఁ గరుణ నీవు
సమ్మతించి యిమ్మత్స్యదేశంబుఁ గావు, పంచి పనిగొని నన్ను రక్షించికొనుము.

వ. అనిన విని యజాతశత్రుం డతనికి ట్లనియె. 225

చ. మనుజపరేణ్య నావలనిమన్ననయట్టిద కాదె శత్రుమ

---

1 వడిఁ బేర్చె ... వేయింటిని రథ్యసూతవీతం. 2 పటు. 3 కెఱఁగి. 4 నీకు నర్పిం
చెదఁ గరుణ నీవు; దగ సమర్పించెదఁ గరుణ నీకు.

ర్దన మొనరించి మత్స్యనగరంబున కుత్సవ ముల్లసిల్ల నీ
చనుటయు నాకుఁ దేజమును సంపదయుం గరిమంబుఁ గాక యి
ట్లనఁ దగునయ్య [1]యే నిచట నైనది యేటిది యింత యేటికిన్. 226

క. అనుపలుకులకును విస్మయ,మును సంతో[2]షమును జిత్తమునఁ బెనఁగొన నా
జనపతి ధర్మతనూభవుఁ, గనుఁగొని యి ట్లనియె మతియు గౌరవ మెసఁగన్. 227

క. ఉపకార మొ బంటుతనమొ, కృపయో పెంపో సమగ్రకీర్తిప్రియమో
రిపుదుస్సహ మగునీరణ, నిపుణతకుం గారణంబు నెయ్యమొ యెఱుఁగన్. 228

ఉ. మంటయుఁబోనిశాత్రవసమాజము నించుక యేని శంక లే
కంటఁగఁ దాఁకి [3]వెండి తెగటార్చె మహాద్భుతశక్తిశాలి యీ
వంటలవానిచేసినయవార్యపరాక్రమ మొండుచోటులం
గంటిమె వింటిమే యితఁడ కాఁడె వెస గెలిపించె నన్ననిన్. 229

క. [4]కంధరములు దెగి తలలు వ,సుంధర నతిపక్వతాలసుభగఫలాళీ
బంధురత రాలు దామ,గ్రంథి పగఱమీఁదఁ గినిసి కవిసినయెడలన్. 230

క. ఎక్కడఁ జూచినఁ దానై, యక్కజ మగుకడిమికలిమి నరిసేనఁ గరం
బుక్కఱిఁ దంత్రీపాలుం, డొక్కఁడ [5]పొలియించె నీరణోత్సాహమునన్. 231

క. ఈనలువురు దక్కఁగ మన, సేనల నొక్కరుని నైనఁ జేడ్పడనిభటుం
గానం జెలి కెడ రైనం, బూని [6]తలుగునతఁడ చూవె పురుషుం డెందున్. 232

ఉ. కావున మీకు దంతిహయకాంచనరత్నవిభూషణంబులున్
దేవనితంబినీజనసదృక్షమృగాక్షులు నాది గాఁగ నా
నావిధవైభవంబులు మనంబులవాంఛలకుం దగంగ నీ
కేవిధి నీఁగువాఁడ ఋణ మెయ్యది యేనియు వేఁడుఁ డిచ్చెదన్. 233

క. అనవుడుఁ బొండుతనూభవు, లనఘా యి ట్లెంతయుం బ్రియంబున సంభా
వన సేసితి మా కిది [7]యా, ధనము పడయుదానికంటెఁ దక్కువె చెపుమా. 234

### ధర్మరాజు సుశర్మను సపరివారంబుగా విడిపించుట.

వ. మ మ్మెఱవుగాఁ దలంచి యియ్యెడ నిట్ట ట్టన వలవదు పురంబున కరిగి యయ్యెడ
నీ కెట్లు ప్రియం బట్లు మన్నింపు మని రందుఁ గంకుండు మతియు ని ట్లనియె.

క. తగ నొక్కటి వేఁడెద నిను, జగతీశ్వర యిచ్చు టొప్పు సరథగజాశ్వం
బుగ విడిచి పుచ్చు మిప్పుడ, త్రిగర్తపతి నిదియ నాకుఁ బ్రియ మెబ్బంగిన్. 236

వ. మననగరంబునకు జంఘాలురం బంపుము పురంబున వారలువోయి భవద్విజయ
ఘోషం బాచరించి శోభనధ్వజోన్నయనంబును మంగళతూర్యనాదంబులును

---

1 యీ విచట. 2 షంబు నాత్మముప్పిరిగొనఁగా 3 చెండి (వేగ)...వంటలవాఁడు ...విడిపించె. 4 కంధరలు ద్రెవ్వి...రాలె. 5 పొదలించె...హుంబుక్. 6 తలఁగు. 7 యే, ధనము.

బరస్పరగంధసలిలసేచనంబులును గీతవాద్యన్మృత్తంబులును నాదిగాఁ గలవివిధ శుభాచారంబులం బ్రవర్తింప నియోగింపవలయు ననిన విరాటుండును బనిచినం [1]గాలరులు వేఁగునంతకు వీటికిం జని గెలుపు ప్రకటించి పట్టణాలంకరణప్రముఖ నిఖిలభద్రవిధానంబులు సేయించి రిట పాండవులును మత్స్యమహీవల్లభుండును సమస్తసేనాసమేతులై విభవం బెసఁగ విలసిల్లుచు లజ్జావనతాననుం డగుసుశర్మ సపరిచ్ఛదంబుగా విడిచి పుచ్చి గుత్తులకొలందికిఁ గృత్తంబు లయిపడి యున్న పాదంబులవలనం గెందలిరులసెజ్జలచందంబు లగుచోట్లును దునిసి చిక్కువడి యున్న యూరుకాండంబులవలన మదగజంబులు సొచ్చినకదలీవనంబులుం బోని యెడలును బ్రోవులు గొనియున్న ప్రేవులవలన లావు గలయంచపిండు పేరాఁకలి నటిమిటిం బెటికినఁ గుటుకులు గట్టినమృణాళనాళంబుల నొప్పుకమలాకరోద్దేశం బులఁ గ్రేణిసేయుప్రదేశంబులును నంగుళియకరుచు లడర నెటిం జాఁగిపడి యున్న బాహుదండంబులవలన నురగనివాసంబుల ననుకరించుతలంబులును గీలాల జలంబులపయిం దేలుచు నవ్వినట్లున్న శిరంబులవలన వికచారవిందదీర్ఘికలవిడం బించుతావులును నవయవభేదంబు లడంగునట్లుగాఁ దుత్తునియ లై పడిఁయున్న గాత్రంబులవలనం గృతాంతమహానసశాలలపగిది నొప్పునట్లును గలపాలికలను గలయం గనుంగొనుచు వెడలి చంద్రికాసుందరం బగునొక్కసైకతస్థలంబున నారాత్రి వుచ్చి రని చెప్పిన విని మఱునాఁటివృత్తాంతం బెట్లయ్యెనో యని సాదరంబుగా నవలోకించిన. 237

చ. అపరిమితప్రకార వినిరస్తసమస్తవికార షట్ప్రిమా
ణపరమదూర గాఢభజనక్రమగత్యనుభావ్యసార దే
వపితృపథప్రవర్తన వివర్జననిర్మలచిత్త[2]చోర శాం
తిపరమహాత్మసంసరణతీర నిరంజన భక్తరంజనా. 238

క. విజ్ఞానానందరసా, భిజ్ఞహృదయకమలహంస భీమదురితమ
ర్దజ్ఞవివిధాభిధానా, యజ్ఞాత్మకరూప నిశ్చలావ్యయదీపా. 239

మాలిని. త్రిజగదవననిత్యక్రీడనోద్యత్ప్రమోదా
రజనిచరవిధూతారంభలీలావినోదా
భజననిరతసౌఖ్యప్రాప్తిజాగ్రత్ప్రసాదా
నిజతనువిభవతోన్మీలనాచ్ఛిన్ననాదా. 240

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తికవనసోమయాజిప్రణీతం బయినశ్రీమహాభారతంబున విరాటపర్వంబునందుఁ దృతీయాశ్వాసము.

---

1 కాలరు లగుచారులు. 2 బోధ.

శ్రీ

గణేశశారదాగురుభ్యోనమః

# శ్రీమదాంధ్రమహాభారతము

## విరాటపర్వము, చతుర్థాశ్వాసము

మదరేఖవిషాదవి
రామూహితగాఢశమధురానిర్భరని
ష్టామర్దితవివిధవికా
రామలచేతోనివాస హరిహయనాథా. 1

ఉత్తరగోగ్రహణము.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కి ట్లనియె. 2

క. సూర్యోదయావసరమున, దుర్యోధనుబలము ప్రబలదోర్బలలీలా
ధుర్యగతి నడచె భీష్మా,చార్యరవిసుతాదియోధసంఘోద్భట మై. 3

వ. ఇట్లు నడచి మత్స్యనగరంబున కనతిదూరంబున విరాటుపశుగణంబులం [1]బొ
దివె నట్టియెడ మ్రుక్కడిమూఁకలు సని యొక్క డొక్కడ యని తలపడినం గృపా
శ్వత్థామ శకుని దుశ్శాసన కర్ణ వికర్ణ దుర్ముఖ ప్రముఖరథికజనంబులు గోపాల
వర్గంబు ననర్గళప్రసారం బగుశరాసారంబునం గప్పినం గని కౌరవబలం బగుట
యెఱింగి బెగ్గలించి గవాధ్యక్షుండు రథంబు దోలికొని యార్భోశించుచుం
బురంబున కరుగుదెంచి రాజమందిరద్వారంబుఁ జొచ్చి రథావతరణంబు సేసి
యంతఃపురంబున నున్న భూమింజయు గాంచి ససంభ్రమంబుగా ని ట్లనియె. 4

మ. ధరణీచక్రము సంచలింపఁగ సముద్ధ్వాంతంబు లై గ్రక్కునం
గురుసైన్యంబులు వచ్చి ముట్టికొనియెఁ గోవర్ధమ్ము వేగమై
మరలం దెచ్చుటకుం గడంగుము రిపుత్రస్తాపాలలోకంబు నీ
శరజాలంబులపాలు సేయుము భుజోత్సాహంబు శోభిల్లఁగన్. 5

ఆ. తేరుఁ బూన్పఁ బంపు తెప్పింపు దృఢతను, త్రాణ ముగ్ర చాపబాణపూర్ణ
తూణఘనగదాసితోమరచక్రాదు, లనువుగా నొనర్పు మతిరయమున. 6

చ. విరటుఁడు నిన్ను [2]నెప్పుఁ బదివేవురమొందటఁ జెప్పు బాహువి

---

1 బొదివిపట్టె నట్టి. 2 నెప్పుడును వేవురముందఱ.

స్ఫురితుఁడు శౌర్యశాలి కులభూతివిశేషవిధాయకుండు భూ
భరణవిశారదుండు జనభవ్యతపగిఫలసంభవుండు గా
తరపరిరక్షకుం డనుచు దానికి నీడుగఁ జేయు మిత్తఱిన్. 7

క. అని కాంతాజనములలోఁ, దను నగ్గించుటయుఁ బొంగి దరోద్ధతి ని
ట్లను నుత్తరుండు దనమన,మున సంగరకౌతుకంబు ముడివడు చుండన్. 8

భూమింజయుండు గోవుల విడిపింప గౌరవులతోఁ బోరుటకుఁ బో నెన్నుట.

ఉ. [1]ఎత్తునఁ గొందుఁ గౌరవుల నెల్లను మార్కొనిరేని గోపులం
దెత్తు ముహూర్తమాత్రమునఁ దేరికి సారథి లేమిఁ జేసి నా
చిత్తమునఁ విచారదశ నెందెడు నెవ్వఁడు గల్లునొక్కొ నా
కిత్తఱి నేఁ గదా కడప నెంతయు నేర్తు రథం బనం బురిన్. 9

క. తగుసారథి దొరకొనినం, బగతుర [2]భంజించు నెంతపని కదుపుల ద
వ్వుగఁ గొని పోదురొకో యి, ట్లగునె కలండేని సూతు నరయుం డెందున్. 10

చ. కురుపతిభీష్మకర్ణకృపకుంభజముఖ్యులు [3]మత్సముద్యమ
స్ఫురణము సూచి పార్థుఁ డనుబుద్ధిఁ గలంగఁగ బెట్టు గిట్టి సం
గరమున నోర్చి యేఁ బసులఁ గ్రమ్మఱఁ దేరక యున్న నన్ను భూ
వరుఁడు సుహృజ్జనంబుఁ బరివారముఁ జిత్తములందు మెత్తురే. 11

వ. అనునప్పుడు తత్పరిదేశంబున నునికిం జేసి. 12

క. విని ద్రుపదధరణిపతినం,దన సామస్తాపహాసతరళహృదయ యై
చని తద్వృత్తాంతము [4]మె, త్తనిపలుకులఁ జెప్పె నింద్రతనయునితోడన్. 13

వ. అతండు నజ్ఞాతవాసవత్సరం బతీతం బగుట నిరూపించి పాంచాలి కిట్లనియె నీవు
వోయి వారలతో ని ట్లనుము మనబృహన్నలకు సారథ్యంబు నేయుసామర్థ్యం
బు గలదు దొల్లి ఖాండవదహనంబునం బాండవమధ్యమునకు సారథి యై
యతనిచిత్తంబు పడసె మఱియుఁ బెక్కెడలం దదీయం బగురథంబు గడపఁ
దానయై యుండు నేను నెఱుంగుదుం దత్సాహాయ్యంబునం గురుసైన్యంబుల
జయింపవచ్చుటకు సంశయంబు వలవ దనుము వా రే మనిరేని మఱియుం దగ
నాడి నన్నుం బిలిపించునట్టి తెఱంగు గావింపు మన నట్లు చేయుదు నని సైరంధ్రి
యుత్తరయున్నయెడకుం బోయి. 14

చ. జనపతినందనుండు దగుసారథి నారయు చున్నవాఁ డెటిం
గినపని సెప్పఁగా వలయుఁ గ్రీడి మనంబున మెచ్చునట్టినే
ర్పును భుజశక్తియుం గలిగి రూఢికి నెక్కినసూతవృత్తిమై
నని సడి సన్న యేఁ డ్రెఱి బృహన్నలకుం గల దంబుజాననా. 15

---

1 ఎత్తెల; ఎత్తర; ఎత్తెర...రథంబు నా (ని) పురిక్. 2 నిర్జించు; సాధించు...నే కలఁ
డేని సూతుఁ డర్హుఁడు నాకుక్. 3 మద్భుజాబల. 4 నా, తనిపలుకులుఁ.

తే. అర్జునునకు ఖాండవదహనాదు లైన, విక్రమము [1]లాబృహన్నల వెరవులాపు
గాదె జయ మొనరించె లోకంబు లెఱుఁగ, నువిద దీని నెఱిఁగింత ముత్తరునకు.

క. అని యమ్ముదితయుఁ దానును, జని యతనికి నత్తెఱంగు సముచితముగఁ జె
ప్పిన నక్కుమారవరుఁ డి, ట్లనియెం బొంచాలితోడ నల్లన నగుచున్. 17

తే. అకట సైరంధ్రి నన్ను ని ట్లాలిగొనఁగ, నేల చక్కఁగఁ గను విచ్చి యేను బెడిఁ
జూడ రోయుదు రణమున సూతకృత్య,భరముదాల్చుట కెమ్మెయిఁ బనుచువాఁడ. 19

వ. అదియునుం గాక. 19

చ. కురుబల మేఁగుదెంచె [2]నట గోవుల బి ట్టిఱఁ బట్ట దానిపైఁ
బరిగొని శౌర్యసంపదయు బాహుబలంబును జూపఁ బూని యే
నరిగెద నట్లు తేరికి బృహన్నల సారథి యైన దీని న
వ్వారె పురిలోన నింతకఱవా రథచోదకు లింత యేటికిన్. 20

వ. అనిన విని సైరంధ్రి యతని కి ట్లనియె. 21

ఉ. కారవసేన గాదు త్రిజగంబులు నొక్కట నెత్తి వచ్చినం
దేరు బృహన్నలావశగతిం జరియించిన గెల్వ వచ్చుఁ ద
ద్వీరగుణంబుసొంపు పృథివీవరనందన ము న్నెఱుంగుదుం
గారణజన్మ మై తనువికారము [3]వచ్చినఁ బెంపు దప్పునే. 22

వ. అనవుడు. 23

క. మన మురియాడుచు నుండఁగఁ, దన కొరు లప్పటికి లేమి ధరణీశ్వరనం
దనుఁడు బృహన్నలఁ బిలువం,బనుచుట కొడఁబడినపలుకు వలుకుటయుఁ దగన్. 25

వ. సైరంధ్రి దెసఁ గనుంగొని యేను బోయి తోడ్కొనివచ్చెద ననిన పూని. 25

సీ. అడుగులనునుఁగాంతి నయ్యెడ పద్మరా[4]గంబులనెలకట్టుకరణి నొప్పఁ
బాలిండ్లు దను వెడ వ్రాలింపఁ జెన్నొందునసదుఁగౌఁదీఁగె యల్లాడు చుండఁ
దఱివేచి వెనువెంటఁదగులుకామాంధకారములీలఁ గ్రొవ్వెదగొమరు మిగులఁ
గర్ణభూషణమౌక్తికప్రభాడోలన మీఱుణదీప్తుల నినుమడింప

తే. నందియలమొరపంబున కరుగుదెంచి, ప్రోది రాయంచ రయమునఁ బోవునవ్వి
థంబు దగ నభ్యసించుచందమునఁ దోన, చనఁగ నుత్తర నర్తనశాల కరిగె. 26

ఆ. మెఱుఁగుమోగిలుసొచ్చు తెఱుఁగున నాట్యమం,దిరముసొచ్చి తనదు గురువుకడకు
నరిగి నెమ్మి నిట్టు లను నింతి ప్రార్థనా, వినయసంభ్రమములు పెనఁగొనంగ. 27

క. ఇచ్చట నొకకయ్యంబునఁ, జచ్చె మదీయాగ్రజన్మసారథి తగువాఁ
డెచ్చోటి లేమి నాతం, డచ్చుపఱుపఁ డయ్యె నీక్రియకు నొండొకనిన్. 28

---

1 లీబృహన్నల. 2 నట...నరిగెద నంట (నట్టి). 3 వొందిన. 4 గములఁగట్టిన నేల
కరణి...బాలిండ్లఁ తను పెద...వ్రేఁ గైనవేనలి వెనువెంటఁ దగులుకా,మాంధకారములీల నతిశ
యిల్ల...మీఱుణరోచుల; లే మొగులు; మెయములు.

వ. అది య ట్లుండె నేఁడు కౌరవులు పసులం బట్టి రని కూయి వచ్చిన [1]నన్న సన్న
ద్ధుం డై వెనుకం దగుల సమకట్టి సారథ్యంబు నేయువాఁడు లేమికి విషాదంబు
నొందిన నీకందువ సైరంధ్రి సెప్పినం బ్రియం బంది నిన్నుఁ దోడ్తేర నన్నుఁ బని
చిన నేనును నీపాల నాకుఁ జనవు గలుగుటం జేసి యెల్లవిధంబులం దెత్తు నని
పూనివచ్చితి నీవును నాపలుకులు గుఱుచసేయక నీపెంపునుం బ్రకటంబుగా
నయ్యుత్తరకుమారునకు రథంబు గడప నియ్యకొని యియ్యాపదఁ దలుగ
పలయు నిట్లొడంబడక తక్కుట నావలని వాత్సల్యంబు గొఱంతపఱుచుట
యనిన నమ్ముద్దియపలుకులు ముద్దు సేసి. 29

క. నగుచు బృహన్నల యి ట్లను, జగతీశ్వరపుత్రి నాకు సారథ్యము నే
ర్పు గలదె నీమాటకు నే, మిగులంగా వెఱతుఁ [2]బొదము మీఁ ద ట్లుండెన్. 30

క. భవదీయప్రార్థనచేఁ, దివిరి పరమదుష్కరములు దీర్చి యయిన ను
త్సవ మొనరించెద సార,థ్యవిధం బొకఁ డనఁగ నేల యంబుజవదనా. 31

వ. అనుచు సంగీతనిలయంబు వెలువడి సలీలంబుగా మెత్తమెత్తన నడతెంచు
మత్తశుండాలంబునుంబోలె. 32

ఉత్తరుఁడు బృహన్నలను దనకు సారథిఁగాఁ జేసికొనుట.

తే. [3]అరుగు దెంచుబృహన్నల నంత నంతఁ, గని నృపాలసుతుం డను గారవమునఁ
గౌరవులతోడఁ గయ్యంబుగలిగె నాకుఁ,గడఁగి నేఁడు రథ మ్మీవు గడపవలయు.

క. [4]వే రమ్ము మైమఱువుఁ దొడి, తే రెక్కుము దప్పఁ గ్రుంకఁ దీఱదు నీకున్
సైరంధ్రి సెప్పె నీ దగు, బీరమ్మును బెంపు లావు వెరవును మాకున్. 34

చ. అనుటయు నాటపాట గలయప్పటికిన్ ననుఁ గోరి పిల్వఁ బం
చినఁ దగుఁ గాక సంగరమునేఁతకు సారథి గమ్ము రమ్ము నీ
వను టుచితంబె యేల్లెడల నారసి బాహుబలాఢ్యుఁ డైనయొ
క్కని రథ మేఁ డ్తెఱుం గడపఁగా నియమింపుము రాజనందనా. 35

వ. అనిన విని వైరాటి గిరీటి కి ట్లనియె. 36

ఉ. ఖాండవ మేర్చినప్పుడు దగన్ రథచోదకవృత్తి సల్పి యా
ఖండలసూతికిన్ జయము గల్గ నొనర్చినయట్టిబుద్ధియున్
దండితనంబు నీయెడన తక్కినె నాదెస మైత్రి పెన్పు మిం
కొండొకమాట దక్కుము రణోత్సహనం బొనరింపు గ్రక్కునన్. 37

తే. అనిన నాతనిమాటకు నడ్డ మాడ, వెఱచినట్టితెఱంగు భావించి యల్ల

---

1 సమరసన్నద్ధుఁ...దోడ్తెత్తు నని బూని వచ్చితి. 2 బోదు మీఁ దె ట్లుండెన్. 3 ఆ. అరుగుదెంచు నాబృహన్నల నంతంత, గని నృపాలసుతుఁడు గౌరవమున, గౌరవులకు నాకుఁ గయ్యం
బు గల దీవు, గడఁగి నేఁడు రథము గడపవలయు. 4 నేరము (ధీరత) మై మఱు (వుం దొడి) వు దొడిగి...వీరత్వము బాహుబలము.

నియ్యకొనుటయు నమ్మసుజేంద్రసుతుఁడు,దృఢతనుత్రాణ మతనికిఁ దేరఁబనిచె.

క. తెప్పించి తీడుగు మీ వని, యొప్పించిన నిట్టు నట్టు నొఱవలుగా మైఁ
గప్పికొని యాబృహన్నల, యప్పుడు [1]నగుపించె నచటియబలాజనమున్ 39

క. ఉత్తరుఁడు సత్వరంబుగఁ, దత్తనువున మఱువు [2]దొడిగి తానును హృద్యో
దాత్తం బగుకంకట మిడి, చిత్తము పసిఁ గ్రమ్మఁజింపఁ జిడిముడిపడఁగన్. 40

వ. బృహన్నల నవలోకించి. 41

క. హయములఁ బూన్పుము రథమున, రయమున సిడమెత్తు మిపుడ రావలయును గో
చయము గొని యస్తదీయవి,జయ మభినందింపఁ బురముజను లెదురుకొనన్.

తే. అనిన నీవేమి పనిచిన నట్ల చేయ,వలయు నీ వున్న యెడ నుండ వలయు నీవు
సన్న దెసఁ జనవలయు నా శక్తియెఱిఁగి, పంచి పనిగొని కడిమిమైఁ బగఅగెలుము.

వ. అని పలుకుచు మనంబున ముదం బొదవ నాధనంజయుండు. 44

క. కాంచనమాలాలంకృత, చంచత్తనులీల [3]మెఱయ జవనాశ్వములం
బూన్పి రథంబున మణిమయ, పంచానన కేతు వెత్తె బంధురభంగిన్. 45

వ. ఇట్లు సన్నాహంబు మెఱసినసారథిం జూచి యుత్తరయుం జెలులు ని ట్లనిరి.

క. కురువీరుల గెలిచి తదం,బరములలోఁ జిత్రవర్ణభాసురములు గాఁ
దర మెఱిఁగి లోచనోత్సవ,కరములుగా బొమ్మపోత్తికలకుం దెండీ. 47

క. అనుడు బృహన్నల యిట్లను, జనపాలకనందనుండు జయలక్ష్మిం జే
[4]కొను నటె చీరలు దెచ్చుట, పనియే యటు సూడుఁ డెల్లభంగులఁ దెత్తున్.

వ. అనుచు ధనుస్తూణీరకృపాణముద్గరాదివివిధసాధనంబులు రథంబుపైఁ బదిలంబు
గా నిడి నొగలెక్కి పగ్గంబుల స్రుక్కి సక్కంజేయ నుత్తరుండును బసులం
బట్టినదెస [5]గోపాలకు నడిగిన వాఁడు పితృవణంబువల నని చెప్పిన వినుచు రథా
రోహణంబు నేసి వెడలి పౌరవృద్ధపురాణ్యంగనాభూసురసమూహంబులు బృహ
న్నలం జూచి తొల్లి ఖాండవదహనంబున నర్జునునకు నీకతంబున నయిన మాం
గల్యం బెట్టి దట్టిద భవత్సాహాయ్యంబున భూమింజయున కయ్యెడు మని దీవిం
చి నేసలు సల్లం బురంబు నిర్గమించి నిరర్గళపరాక్రముం డయినయాఘల్గునునైపు
ణంబున వల్లదశ్వం బగురథంబు రయంబునకు మెచ్చుచుం బరేతనిలయప్రాంత
ప్రదేశంబు సేరం జని. 49

సీ. అభినవజలధరశ్యామంబు లగునెడ లాకుజొంపంబుల ననుకరింప
సాంధ్యరాగోపమచ్ఛాయంబు లగుపట్లు కిసలయోత్కరములఁ గ్రేణిసేయ
రాజమరాళగౌరము లగుచోటులు దఱిచుఁబూఁబొదలచందంబు నొంద
హారిద్రరుచిసమానాకృతు లగుతావు లడరెడు[6]పుప్పొడులట్లు మెఱయఁ

---

1 నగి(పిం)యించె. 2 దొడిపి. 3 మెఱయు. 4 కొను(టే)డే చీరలు. 5 గోపాలకుల నడిగినవారు...వినుచు వలగొని రథా. 6 పుప్పొళ్ళకడిమి.

తే. గలయ నెగసి ధరాధూళి లలితవనము
దివికి [1]నలిఁ గాఁపువోయెడు తెఱఁగు దాల్ప
గోగణము ముంగలిగ నేల గోడివడఁగ
నడుచుకౌరవరాజసైన్యంబుఁ గనియె. 50

ఉత్తరుఁడు గురుసైన్యంబు గనుంగొని భయభ్రాంతుం డగుట.

క. కని యుత్తరుండు గరుపా,తీన మేనును దలఁకుమనము తెచ్చువడినచూ
పును నై తొట్రుపడుచు ని, ట్లనియె దిగులు సొచ్చి యాబృహన్నలతోడన్.

శా. భీష్మద్రోణకృపాదిధన్వినికరాభీలంబు దుర్యోధన
గ్రీష్మాదిత్యపటుప్రతాపవిసరాకీర్ణంబు శస్త్రాస్త్రజా
లోష్మస్ఫారచతుర్విధోజ్జ్వలబలాత్యగ్రం బుదగ్రధ్వజా
ర్చిష్మత్త్వాకలితంబు సైన్య మిది యేఁ జేరంగ శక్తుండనే. 52

క. అకృతాస్త్రుఁడ బాలుఁడఁ గా,ర్కకవిద్యాప్రౌఢిమై నిరూఢు లయినయీ
శకుని జయద్రథ దుర్ముఖ, వికర్ణ కర్ణాదియోధవీరుల కెదురే. 53

క. ఇట్టగు టెఱుఁగక వచ్చితి, మెట్టొకొ మనభంగి వీర లిందఱును గడున్
బెట్టిదులు మనకు మార్కొ-ను, నట్టికొలఁది గాదు భీతి యడరెడుఁ దోడ్తోన్.

ఉ. కౌరవసేనఁ జూచి వడఁకం దొడఁగెఁ మదితోన మేను నీ
వూరక పోవు చున్క- యిది యొప్పునె యిప్పటిభంగిఁ జూచిన
స్వీరల నేను మార్కొ-నమి నిశ్చయ మ ట్లగుటఁ రయంబునం
దేరు మరల్పు ప్రాణములు దీ పన ముఁ [2]వినవే బృహన్నలా. 55

వ. [3]అనిన దరహసితవదనుం డగుచు శతమఖతనయుం డతని కి ట్లనియె. 56

చ. అసదృశలీలఁ బొల్చురథికావలిమ్రోఁద జనంగ వెట్టినే
మసలక యామిషంబు గొని మార్గము వట్టినతుచ్ఛసైన్యముఁ
వెసఁ జని ముట్టి గోధనము వేగ మర ల్తము గాక యిమ్మెయిం
బసు లటు వోవఁగా మరలఁ బాడియె నీకు నరేంద్రనందనా. 57

ఉ. అంతిపురంబులోనఁ గలయంగన లెల్లను నెమ్మనంబులఁ
సంతస మందఁగాఁ బసులఁ జయ్యనఁ దెచ్చెద నంచుఁ బూని నీ
వెంతయు మేటి వై యరద మెక్కి రయంబున వచ్చి యిచ్చటఁ
దంతితురంగసద్భట[4]కదంబముఁ జూచి కలంగు టొప్పునే. 58

ఆ. అనినపలుకులకు బృహన్నలఁ గనుఁగొని, యెల్లుఁగు [4]వడఁకి నాతఁ డిట్టు లనియెఁ
బసుల దయ్య మెఱుఁగుఁ బడఁతులసంతోష, మేల నాకు ననికిఁ జాల నేను. 59

వ. అనవుడు. 60

---

1 పెసఁగాపు (నరిగాఁపు). 2 విన మే. 3 అనిన విని మందస్మితముఖుం డగుచు ననిమిషపతి తనయుం డతనికి. 4 రథంబు(ను) లఁ. 5 వడఁగ.

చ. తనభుజశ క్తియు రిపులదర్పము నేర్పడఁ జూచి చూచి యె
ట్లును దెగ కున్నఁ బోక యిది లోకముచక్కటి శూరు లైన దీ
నిని మది మెచ్చ రీబలము నీదెసఁ దేఱియుఁ జూడ దింతకున
మును భయ హేతు వైనవిధముం దగఁ జెప్పుము నాకు నిత్తఱిన్. 61

సీ. దెసలు బీటలు వాఱఁ దివురు[1]చిందంబుల కోలాహలములకుఁ గుదియఁబడక
యురవడి సేనలు దెరలఁ బైఁ దోఁతెంచుధూళి పె ల్లడరినఁ దూల పోక
చతురంగబల మతిసాంద్రతఁ గవిసిన యగ్గలికమునకు బెగ్గడిలక
శస్త్రాస్త్రములు రథ్యసారథివర్త్మాంగతతి నాఁటుతఱిచునఁ దల్లడిలక

తే. బహువిధంబులఁ బగతుర బరవసమున, నిత్తెఱంగునఁ గలుగు క్రందెల్ల నోర్చి
నిల్చి గెల్చిన సతీర్తి నెగడుఁగాక, దవ్వుదవ్వుల నిక్కిన నవ్వ రెట్లు. 62

చ. అనుదివిజేంద్రనందనున కమ్మను[2]జేంద్రతనూజుఁ డి ట్లనుఁ
వినుము త్రిగర్తవాహినులు విక్రమసంపద సొంపు మీఱ గో
ధనములఁ బట్టినం బతి యుదగ్రత సైన్యము లెన్ని యన్నియుం
గొని యట వోయెఁ గాన మనకుం బురి బాసట లేర యెవ్వరున్. 63

తే. ఒంటిఁ దలపడి కురుసేన నోర్చువాఁడ, నే యిదేటికి వెడమాట లిట్టు లాడ
వారు గానక [3]ముందఱ తేరు దోలు,కొని రయంబునఁ బురి కరుగుటయ నీతి.

వ. అనినం బార్థుండు పార్థివనందనున కి ట్లనియె. 65

క. [4]వెగ డొంది యిట్లు వలుకఁగ, నగునే పగతురు ప్రమోద మందఁగఁ బసులన్
దిగ విడిచి పురజనంబులు, దెగడంగా మగిడి పోక దీనత గాదే. 66

వ. ఇట్లుం గాక. 67

మ. ననుఁ గైరంద్రి గడంగి పేరొక్కనియె దానం బెంపుమైఁ బిల్చి తో
డని తోడ్తెచ్చితి వీవు బంటుతన మ ట్లగ్గించి పో రాలి దీ
వన లిచ్చెం దుదిఁ బోయి కౌరవులు గోవర్ధంబుఁ గొంపోవఁగాఁ
గని యేఁ గ్రమ్మఱి రిత్త వోదునె భయోత్కంపంబు నీ కేటికిన్. 68

తే. చిత్తవృత్తి యొక్కించుక చిక్కఁ బట్టు, మిపుడ కౌరవసైనికు లెల్లఁ జూచి
వెఱఁగుపడ వేగమునులావు వెరపు మెఱయఁ,గదుపుఁ బెట్టించిపోదము గ్రమ్మఱంగ. 69

వ. అనుచు వివ్వచ్చుండు గడంగి తేరు వోవ నిచ్చుటయు నాననంబు పల్లటిల్ల
మానసంబు దల్లడిల్ల నాభూవల్లభుకుమారుండు. 70

క. దవ్వుల విఱిగినఁ బొరులు, నవ్వుదు రటె మేలుమేలు నను నాఁగకు నీ
క్రొవ్వుఱుగ దేనిఁ దలపడు, మెవ్విధిఁ జని తేని యనుచు నెత్తినభీతిన్. 71

క. శరములు శరాసనము స, య్యురదముపై డిగ్గ విడిచి యతిరభసమునన్

---

1 చిందములో,లాహలంబులకుఁ గలంగఁ బడక...దెరలుపైఁ దోఁతెంచు. 2 జేశ్వరసూనుఁ.
3 మున్న యీ తేరు. 4 బెగడొంది...మగుడి.

ధరణికి లంఘించి వెసం, బురిదెసకును లజ్జ వీటిఁ బోవం బాఱెన్. 72

వ. ఇట్లు వాఁడీనం దనమనంబునం గుత్సించుచు బీభత్సుండు యుగ్మంబులపగ్గం బుల నొగల ముడిచి రథంబు డిగ్గ నుఱికి లంబకేశభారుండును నాందోళిత రక్తాంబరయుగళాంచలుండును నగుచు నతనివెనుకం బఱచుసమయంబున నిలిచి కనుంగొనుకౌరవబలంబునందు. 73

ఉ. అజ్ఞులు కొంద అప్పు డపహాసము సేయుచు గూఢరూపరే
ఖాజ్ఞత లేమిఁ దద్వికృతకాయముమీఁదను [1]దృష్టు నిల్పఁగాఁ
బ్రాజ్ఞులు మూర్తిసౌమ్యతయు బాహులదీర్ఘతయుం భటత్వత
త్త్వజ్ఞతయుఁ గతిస్ఫురదుదాత్తతయుం గని సంశయంబుతోన్. 74

తే. ఆఁడుచందంబుఁ బురుషసమాకృతియును
గలిగి యున్నది యెప్పు నూష్మలతసొంపు
వికృతవేష[2]కృతంబు లై వెలయ కితఁడు
నిప్పుఱు గవిసిన మెఱియనినిప్పువోలె. 75

ఉ. బాహులచాయయుఁ గమనభఁగియు నర్జునునట్లు దీన సం
దేహము లే దితండు దనతేజము డాఁపఁగ మత్స్యభూమిభృ
ద్గేహమునందుఁ బేడి యనఁ గీడ్పడి యుండెనొ కాక యీకురు
ప్రాహమతోడికయ్యమున కొండొకరుం డిటు లొంటి వచ్చునే. 76

చ. విరటుఁడు [3]దక్షిణంబునకు వీరుల సారథులఁ నిజాజికై
పురిఁ గలవారి నెల్లఁ గొనిపోయిన నొండులు లేమిఁ జేసి యు
త్తరుఁ డిట వచ్చు చుండి యరదంబు దగం గడపంగ నెవ్వరుం
దొరకొన కున్నఁ దా నితనిఁ దోడ్కొని వచ్చినవాఁడు సూడఁగన్. 77

చ. పరి సనుదెంచి గోగణముఁ [4]బట్టి రనఁ వినిపిన్న గాన మీఁ
దరయక రాజనందనుఁ డహంకృతిమైఁ బఱతెంచి సైన్యవి
స్ఫురణముఁ జూచి భీతిఁ దనబుద్ధి గలంగినఁ బాఱఁ జొచ్చె ని
ప్పురుషునిశౌర్యసంపదయు భూరిబలంబు నెఱుంగఁ డేమియున్. 78

వ. అనుచు నిశ్చయాహితహృదయు లగు చుండ శుండాలరయలీలాసమరేఖం
బగుగమనంబునం బురుహూతపుత్రుండు పదశతమాత్రప్రదేశపలాయితుం
డైనభూమింజయు నెయిది పట్టికొనిన నతండు.

సీ. [5]వెలవెలఁ బాఱుచు వెగ డొందుఁ బెదవులతడియారు నెంతయుఁ దల్లడిల్లు
జల్లన నంగంబు లెల్ల నిండఁ జెమర్చుఁ బదములుఁ గరములుఁ గుదియ వడఁకు

---

1 దృష్టి...బటుత్వతత్త్వజ్ఞత. 2 వృతంబు లై వెలయ కితఁడు. 3 పట్టుదట్టముగ ; బెట్టుదిట్టముగ ; దండుదట్టముగ...నొండొరు లేమిఁ. 4 బట్టె నన. 5 వెలువలఁ...బెదవులఁ, దడపుచు...గుమలువడఁగ ; గుదిలవడఁగ ; గుదువవడఁగ.

హృదయంబు దటతట నదరంగఁ బెలుకుఱుదీనదృష్టుల మోముఁ జేతి చూచు
నెలుఁగు గద్గదికఁ దొట్రిల నేడ్చు నిడు మని ప్రార్థించు మాటఁ గీడ్వాటు దోఁప
తే. నిష్కశతశుద్ధ హేమంబు నిర్మలోజ్జ్వ
లాష్టవైడూర్యములుఁ దురగాఢ్యరథముఁ
గరటిదశకంబు నొకయూరుఁ బురము సొచ్చి
నపుడ Iయిచ్చెద నీ కను నార్తుఁ డగుచు. 80

క. నాతోడిప్రేముడిం గడు, నాతుర యై యెదురుచూచునంబకుఁ జేతఁ
ప్రీతిగఁ జని యాయమఁ బొడ, సూతుం బో నీఁగదే విశుద్ధచరిత్రా. 81

అర్జునుఁ డుత్తరునిఁ దనకు సారథిఁగాఁ జేసికొనుట.

వ. అని మఱియు నానావిధదీనాలాపంబులం బ్రార్థించు చుండం బార్థుండు నగుచు
నతనిం దేరు సేరం దెచ్చి. 82

చ. వెఱవకు మన్న పోటు కురువీరులతోడ నశక్యమేని న
త్తెఱఁ గది యేల నీ 2కుడుగు తేరికి సారథి గమ్ము నాకుఁ జి
చ్చుఱపిడు గెట్టు ల ట్టడరి శూరులమొ త్తము నుగ్గు సేసెదం
బఱపెద సేన రాజుధృతిఁ బాపెద గోవులఁ గ్రమ్మఱించెదన్. 83

క. అనుచు నొడఁబాటు లే కున్న ను నయుత్తరుని నొగల నడుకొన నిడి తా
ను ను రథ మెక్కి రథికుఁ డయి, చనియె నరుఁడు జమ్మి నేర సమ్మదలీలన్. 84

వ. ఇట్లు సవ్యసాచి నిక్షిప్తాయుధం బైనశమీవృక్షసమీపంబున కరుగునవసరం
బున ం గ్లిబరూపచ్ఛన్నుం డయ్యను బ్రస్ఫురణవిశేషభీషణుం డగునతనిం గను
గొని కౌరవసైనికులు గలంగినమనంబులతోడ నివ్వెఱపడి యుండ వారలం
గనుంగొని తోఁచునుత్పాతంబుల నాలోకించి గురుం డిట్లనియె. 85

క. మాసె నభోమణి నక్కలు, గూసెం గలయంగ దెసలకుం బలుసాయల్
3సేసెం బఱమొయిళు లడరి, మ్రోసెం దమయంతఁ దూర్యము లపథ్వను లై.

క. ఇగ్గజములు మిన్నకయును, మ్రొగ్గెడు నుత్తమతురంగములు బాష్పజలం
బగ్గలము విడుచు చున్నవి, 4దగ్గెడుఁ గారణము లేక తడఁబడి పడగల్. 87

క. దగ్ధము లై నట్టులు స,మగ్ధైర్యము లెడలె మండె నాయుధచయముల్
దిగ్ధూమం బెసఁగె నసం,దిగ్ధము మన కాజి యగుట దీనికిఁ దగఁగన్. 88

క. మొన 5లొఱపుగఁ దీర్చికొనుఁడు, దనతనవాహనము లాయుధము లెల్లజనం
బును ననువుసేసికొనుఁ డో,పినయంతయుఁ గాచికొనుఁడు బెదరక పసులన్. 89

వ. అని చెప్పి తా నప్పు డర్జును నెఱిఁగినవాఁడు గావున నతనికి నజ్ఞాతవాససమయ

---

1 యిచ్చెద ననుఁ గడు నార్తుఁ. 2 వుడుగు. 3 సేసెఁ బఱమొగులు గీడ్రై. 4 త్రగ్గెడు కారణ...తడఁబడె. 5 లొప్పుగఁ.

భంగం బగునో యనుభయంబున సురనదీసూనువదనం[1]బు వీక్షించి సన్నవాఁ
ని ట్లనియె. 90

చ. [2]వెరవరి గాక వీఁడు కురువీరులకుం బొడసూపువాఁడె య
చ్చెరు. వొక మ్రానిపేర నిట సేరఁగ వచ్చుచు నున్నవాఁ డహం
కరణమ కాని యొం డొకటి గానఁడు మూ ర్తివిశేష మారయ
సురపతియట్ల వీనిమది చొ ప్పది యెట్లో యెఱుంగ నయ్యెడున్. 91

క. అనిన విని యెఱిఁగికొని యా,తనిమది సందియము మాన్పఁ దలఁచి నరేంద్రుం
గనుఁగొనుచు నతనితోఁ జె,ప్పినభంగి నిగూఢవృ త్తి భీష్ముఁడు వలికెన్. 92

క. తలఁపఁగ రిపులకు ని మ్మగు, కొలఁది గడచి వచ్చితివి యకుంఠితబాహా
బలము నెఱిఁగి దఱి యయ్యెను, జలింప వల దింక మనకు శత్రులవలనన్. 93

వ. అనవుడు నాచార్యం డయ్యర్థంబు [3]గనికొని పార్థునకు సమయభంగంబువలని
సంకటంబు లే కునికి మనంబునం బ్రియం బంది మొగంబునం దోఁప నీక
పుయిలోట దక్కి యి ట్లనియె. 94

శా. సింగం బాఁకటితో గుహాంతరమునం జేడ్వాటుమై నుండి మా
తంగస్ఫూర్జితయూథదర్శనసముద్యత్కోపి మై వచ్చినో
జం గాంతారనివాసఖిన్నమతి నస్మత్సేనపై వీఁడె వ
చ్చెం గుంతీసుతమధ్యముండు సమరస్థేమాభిరామాకృతిన్. 95

ఉ. ఈతనితోడికయ్యమున కియ్యకొనం దగువార లస్మదీ
యాతతసేనలోఁ గలుగు టారయ [4]సంశయ మెల్లభంగి గో
వ్రాతనివర్తనంబు సుకరంబ కిరీటి కితండు రుద్రునిం
బ్రీతునిఁ జేసె నా వినమె పెం పెస లారెడుబాహుసంపదన్. 96

వ. అనుపలుకు లాకర్ణించి కర్ణుండు గటకటంబడి కుంభసంభవున కి ట్లనియె. 97

ఉ. పాండవపక్షపాతమునఁ బ్రొల్కుఁడు నోరికి వచ్చినట్లు ని
న్నొం డన రామిఁ జేసి యిది యొప్పునె కౌరవసేన కెల్ల నొ
క్కండవ మేటి వీబలము గర్వముఁ గుందఁగ నిట్లు శత్రుదో
శ్చండిమ కోహటించితి నిజంబునకుఁ నరుఁ డింతయొక్కఁడే. 98

ఆ. అతఁడు వచ్చెనేని నస్మచ్ఛిలీముఖ, పాతచలితహృదయపద్ముఁ జేసి
వెగడుపఱిచి యోధవీరుల కెల్ల ను,త్సవ మొనర్తు బాహుదర్ప మొప్ప. 99

వ. అనిన విని సుయోధనుండు రాధేయున కి ట్లనియె. 100

ఆ. తప్పఁ బలికి తీవు నెప్పెద విను మితఁ, డర్జునుండ యేని నడవి కేఁగి
భ్రాతృయుతము గాఁగఁ బండ్రెండువత్సర,ములును నంద నిలువవలయు మగుడ.

క. ఒరుఁ డయ్యెనేని మామక, శరాసనోత్పతీత్పసాయకపంక్తిం

---

1 బుపలక్షించి. 2 వెరవిఁడి...మ్రానిసేరి యిట. 3 గనుంగొని. 4 దుర్లభ. 5 లెక్కు.

బరిమార్చెద వ్రేల్మిడి న, చ్చెరువుఁ బ్రమోదంబు నొంది సేవలు వొగడన్. 102

క. అనుపలుకులకును భీష్ముం,డును ద్రోణుఁడు ద్రోణసూనుఁడును గృపుఁడును మే
లని యియ్యకొనిరి హృదయా, ననురూపము లైన[1] తెలువు లాస్యముఁబొందన్.

అర్జునుఁడు శమీవృక్షనిక్షిప్తం బైన గాండివంబు గొనుట.

వ. అట్టియెడ శమీవృక్షసమీపంబున నరదంబు నిలుపం బంచి పార్థం డుత్తరున
కి ట్లనియె. 104

క. ఇన్నగమునందు గాండివ, మున్నది యది గాని మద్భుజోద్రేకవిలా
సోన్నతి కోర్వవు పెద్దయు, నన్నువ లీవింట్లు గుఱుచ లలఁతిబలంబుల్. 105

క. ఇవి నీతెగకొలఁదివి వీ,రవినోదము నప్పు డధికరభసము లగుమ
ద్వివిధాటోపములకుఁ జా,లవు విల్లది నూఱువేలలా వరయంగన్. 106

క. [2]వీనిఁ గొని గట్టిమైమఱు, వేనుంగును మఱియు నెట్టి వేనియుఁ దునియం
గా నేయ నగునె కైదువు, లేనియలపుకలిమి పోర లెస్సై నమున్నే. 107

వ. కావున నిమ్మహీరుహం బెక్కి యమ్మహనీయచాపంబు దెచ్చి యిమ్ము ధర్మజ
భీమార్జుననకులసహదేవులు దమతమసమస్తాయుధంబులుఁ గూడంగట్టి యిందుఁ
బెట్టినవా రాకట్ట విడిచి యందు గాండీవంబు వుచ్చికొని [4]తక్కటియవి యెప్పటి
యట్ల బంధింపు మని చెప్పి శవాకారంబున నున్న శస్త్రాస్త్రసంచయంబు సూపిన
భూమింజయుం డతని కి ట్లనియె. 103

క. పీనుఁగు నంటఁగ నగునే, భూనాథతనూజుఁ డనక పుయి లోడక న
న్నీనీచపుఁబనిఁ బనుపం,గా నీకుం దగునె పాపకర్మము గాదే. 109

వ. అనిన విని ధర్మనందనానుజుం డత్యాదరంబున. 110

ఆ. మనుజు లంట కుండ మఱువడఁ జేసిన, యస్త్రశస్త్రసంచయంబు గాని
శవము గాదు మత్స్యజనపాలతనయ యే, నట్టి దైనఁ బనుతు నయ్య నిన్ను.

క. నమ్ముము కైదువుమో పగు, జమ్మి వెసం బ్రాఁకి విడిచి చాపము నా కం
ది మ్మనుడుఁ జేయునది లే, కమ్ముగ్ధుం డమ్మహీజ [6]మలసత నెక్కెన్. 112

వ. ఇ ట్లుత్తరుండు సమారూఢశమీవృక్షుం డగుటయు నరదంబుపయి నిలుచుండి
పాండవమధ్యముండు వేవేగ విడువు మనవుడు నతండు నాయుధసంచయబంధం
బెడలించిన. 113

క. మెఱసి యుదయించుగ్రహముల, తఱుచుప్రభలఁ గ్రేణిసేసి దశదిశలం గ్రి.
క్కిఱిసి వెడలె [7]నావిండ్లక, మెఱుఁగులు నృపతనయుదృష్టు లమిమిట్లుగొనన్.

వ. అట్టియెడ నయ్యాయుధంబులు. 115

---

1 తెలుపు. 2 దానిఁ; (దీనిఁ)...నేయ నగును. 3 యెలవు. 4 తక్కిన. 5 పుత్ర. 6 మల్లన. 7 నావిండుల.

క. సెనుఁబౌములచందంబున, మునికికి భయ మంది వడఁకు నుర్వీశసుతుం
గని తగుమాటలఁ గుంతీ, తనయుఁడు వెఱ వాపుటయు నతం డచలితుఁ డై.

వ. [1]పొదువు విరియం దట్టి కనుంగొని నిరూపించి సారథీ యని సవ్యసాచిం బిలిచి యి ట్లనియె. 117

క. ఇది యొకచాపము విస్మయ, మొదవించుచుఁ గొండచిలువయొకో నాఁ దగియు
న్నది ఖచితకనకకమలస, ముదయద్యుతిసముపగూహనోజ్జ్వల మగుచున్. 118

వ. దీనిం బాండవులయం దెవ్వరు ధరియింతు రని మఱియు బహువిధంబు లగు నాయుధంబు లుపలక్షించి వేఱువేఱ వానిచందంబు లుపన్యసించి యివి యెవ్వరెవ్వరి వని యడిగిన నర్జునుం డి ట్లనియె. 119

తే. తొలుత నీవు న న్నడిగినదొడ్డవిల్లు,గాండివము ఘల్లునున ట్లేడుగడయు నదియ
సమరమున దేవదానవసమితినైన, గెలుచు నశ్రమమున దానివలన నతఁడు. 120

క. ఆదృశ్యపురుషోపలాలిత, ముద్దీప్తితరోచిరుద్ధమోగ్రం బరిని
ర్భేద్యము దివ్యజనన మన,వద్యం [2]బిది కార్ముకైకవరము గుమారా. 121

వ. [3]ఇమ్మహనీయచాపంబు బ్రహ్మశతసహస్రవర్షంబులు ప్రజాపతి చతుష్షష్టిసహస్ర వర్షంబులు నింద్రుండు పంచాశీతిహాయనంబులు సోముండు పంచశతాబ్దంబులు వరుణుండు శతశరత్సమితియుఁ గ్రమంబున ధరియించిరి వరుణుచేత నగ్ని దేవుఁడు వేడుకపడి పుచ్చికొని పదంపడి ఖాండవదహనంబున నద్భుతకర్మంబునకు మెచ్చి వివ్వచ్చున కిచ్చె నతండును నటువదే నేండ్లు ధరియింపం గలవాఁ డి ట్లిది త్రిలోకపూజ్యమహిమ నొప్పు చుండు. 122

సీ. నీలోత్పలచ్ఛాయ నెరసి సౌవర్ణవృషావలి నొప్పుబాణాసనంబుఁ
దాళప్రమాణసుందర[4]మునై భర్మశాఖామృగాంచిత మగుకార్ముకంబుఁ
దీవ్రకృశానుసందీప్తాకృతియుఁ గనత్కనకమత్స్యంబులుఁ గలుగుధనువు
మెఱుఁగారుసారంబుమెఱయుకాంచనమయూఖములశోభిల్లుచాపమును వరుసఁ

ఆ. బాండవాగ్రజుండుఁ బవనపుత్రుఁడు నకు,లుండుఁ దదనుసంభవుండుఁ బట్టు
నవి కుమార యగ్గవాజినకోశమ,హాశరంబు పార్థునదియ చూవె. 123

క. ఎద్దెసలం దనరుచులు స,ముద్దీప్తము లగుచు నుండ నుజ్జ్వల మగున
య్యుద్దండగదాదండము, పెద్దయు [5]నెడ మెచ్చి పట్టు భీముఁడు పోరన్. 124

అర్జునుఁడు ఉత్తరునకుఁ ద న్నెఱిఁగించుట.

వ. అని చెప్పి మఱియు బాణకృపాణతనుత్రాణాదు లగువివిధసాధనంబులు వేఱువేఱ నిరూపించి గ్రక్కున నెఱిఁగించె నప్పుడు ఉత్తరుండు పాండవోత్తము నెఱుంగమి ని ట్లనియె. 125

---

1 పొది. 2 బది. 3 అమ్మహనీయ. 4 మైన...ఖామృగఖచిత మా; (ఖావృతాంచిత మగు) ...మెఱియఁ గాంచన...నతని యవరజుండు బట్టు. 5 నెడ.

క. ఈయెడ ని ట్లిమ్మహానీ,యాయుధమును వెట్టి యెచటి కరిగిరి మనకౌం
తేయులు బృహన్నలా తగ, నీయెఱిఁగినయంతవట్టు నిక్కము సెపుమా 126
వ. అని సస్నేహంబును సగౌరవంబును సవిషాదంబునుం గా మఱీయును. 127
క. ఏ నమ్మహానుభావుల, మేనల్లుఁడ వార లార్యమిత్రులు శత్రు
క్షౌనాయకగర్వతమో,భానులు బంధుహితకార్యపరతంత్రాత్ములో. 128
తే. అయ్యధిష్ఠిరుఁ డెచ్చట నడఁగి యున్న,వాఁడొ భీముని పార్థునివర్తనంబు
లెయ్యెడల నేమిచందంబులయ్య నక్క,టా విధాతృండ కవ లెందుడాఁగిరొక్కో. 129
క. భూపాలవల్లభాజన, దీపిక యనఁ జాలు ద్రౌపదికి నెయ్యెడలం
దేపాటులు వాటిల్లెనొ, కాపురుషులవలన నిట్టికాతియ వుట్టెన్. 130
క. కపటద్యూత మొనర్చిన, నృపతియు దురోదనాదినీచుల[1]వలఁ బా
ఱి పడియెఁ గడుఁ బెక్కిడుమల, రిపుమర్దనవీర్యభుజగరిష్ఠుం డయ్యున్. 131
క. వినఁబడ రెచ్చోటను దమ, వినుతమహీ రాజ్యమహిమ విడిచి చనుట నే
మని వినియెదనో నీచే, ననుడు నతం డిట్టు లనియె నాతనితోడన్. 132
వ. వారలకు వగవ వలవదు విధివశంబున వచ్చినయాపదకు నోర్చి బాస దప్పక
తారును బాంచాలియు నొక్కటఁ బండ్రెండేండ్లు వనంబున వసియించి పదు
మూఁ డగునేఁ డజ్ఞాతవాసంబు సలుప వలయుఁట నిట వచ్చి మనవీట [2]నవ్యా
పన్ను లై యున్నవారు వినుము వారి నెఱిఁగించెద. 133
క. కంకుఁడు ధర్మసుతుఁడు వల,లాంకుఁడు భీముండు గవలు హయశిక్షకగో
కింకరులు సెప్పఁ దొడఁగితి, నింకఁ గొఱంత వెట్ట నేల యే నర్జునుఁడన్. 134
తే. అధిపనందన మాలిని యనఁగఁ బరఁగు, కాంత ద్రౌపది దానికై కాదె సింహ
బలునిఁ దమ్ముల గంధర్వపతులు సంపి,రనఁగఁ జంపె మహోగ్రత ననిలసుతుఁడు. 135
వ. అనిన విని భూమింజయుండు సంభ్రమాశ్చర్యసంశయంబులు మనంబున ముప్పిరి
గొనం దప్పక చూచి సవ్యసాచికి వెండియు ని ట్లనియె. 136
క. చిరకీర్తిప్రియుఁ డగున, న్నరునకుఁ బది గలవు భవ్యనామములు మనో
హరముగ నవి సెపుమా యిం, డరయక యే నమ్మెదను బృహన్నల నిన్నున్. 137
వ. అనుడు నతండు సస్మితాననుం డగుచు నర్జునుండు ఫల్గునుండు పార్థుండు కిరీటి
శ్వేతవాహనుండు బీభత్సుండు విజయుండు జిష్ణుండు సవ్యసాచి ధనంజయుండు
నను నివి పదియును నా పేళ్లనవుడు ను త్తరుండు పాండవమధ్యమున కి ట్లనియె. 138
క. [3]ఏమికతంబున ని ట్లీ, నామంబులు సంభవిల్లె నరునకు నవి చే
తోమోదంబుగఁ జెప్పుము, నీమదిఁ ద త్తద్ధ్వనంబు నిశ్చిత మేనిన్. 139
వ. అనుటయు నట్ల చేయుదు నని యతం డి ట్లనియె. 140
ఆ. ధరణి యెల్ల గెలిచి తగ ధనంబులు గొని, యునికి నే ధనంజయుండ నైతి

---

1 చే నోటు (భార; బాధ) పడియెఁ. 2 నత్యాస(ప)న్ను లై. 3 ఏమేమికతంబుల నీ.

నెట్టివారి నైన నెదిరినఁ బోర జ,యంబు గొనుట విజయుఁ డండ్రు నన్ను. 141

తే. తెలుపు లగువాహనములు నా[1]తేర సమర
భూములం దెప్డు నియతిమైఁ బూన్కిఁజేసి
శ్వేతవాహననామవిఖ్యాతి నాకు
సకలజనసమ్మతంబుగ సంభవించె. 142

చ. రవి యుదయించునట్లు సమరంబున నాతలమీఁదఁ గాంతిమూ
ర్తి వెలుఁగు నింద్రుఁ డిచ్చినకిరీట మభేద్యమహోగ్రసుస్థిర
త్వావిభవరూఢిమై జనులు దానన నన్నుఁ గిరీటినామసం
స్తవనవిశేషపాత్రముగ సమ్మతిఁ జేసిరి మాత్స్యనందనా. 143

తే. వీరులకుఁ జూడ బీభత్సవిధము గలుగ, నట్టికార్యంబు [2]సేఁతకు నెట్టిసమర
భంగులను దడఁబడక బీభత్స సేయ, దాన బీభత్సుఁ డనునభిదానమయ్యె . 144

క. భండనమున నిరుగేలను, గాండీవము దివియ నేర్పు గలిగిన నం దు
ద్దండ మగుసవ్యకరముప్ర,చండతఁ బరగుదును సవ్యసాచి యనంగన్. 145

తే. ధరణి దుర్లభ మగునవదాతవర్ణ,మారఁ గలుగుట నర్జునుఁ డండ్రు నన్ను
ఫల్గునాహ్వాయ ముత్తరఫల్గునీవి,శిష్టకాలసంజననతఁ జేసి కలిగె. 146

క. అని మొన మారొక్కని వ్రణ మేఁ, గనుఁగొన ధర్మజునిమేనఁ గావింపఁగ న
య్యనిమిషులుఁ జాల రెవ్వరుఁ, జెనకినఁ బరిమార్తుఁ గాన జిష్ణుఁడ నైతిన్. 147

క. పృథ యనుపేర మదంబకుఁ, బ్రథితం బై యునికిఁజేసి పార్థుఁడ నైతిఁ
వృథయుగఁ బలుకుదునే యవి, తథవచనుం డైనధర్మతనయుననుజుఁడన్. 148

వ. ఈపదివేల్గును నివి కారణంబులుగాఁ బ్రకాశంబు లయ్యె సకలసురనికరంబు లడ్డపడినం బుండరీకాక్షసహాయుండ నై ఖాండవం బేర్చినప్పుడు మెచ్చి భద్ర మూర్తు లైనరుద్రవిరించులు సన్నిధిసేసినం బెన్నిధి గన్న వేదచందంబున సంభ్రమించునాకుం గరుణించి కృష్ణుం డనునేకాదశనామంబును నప్రతిహత బాణంబు[3]లు నొసంగిరి వారలయనుమతి నింద్రాదు లయినవిబుధులును వివిధంబు లగుదివ్యాస్త్రంబు లిచ్చిరి పదంపడి గీర్వాణులకు నోర్వరానియట్టివారి వరదానగర్వితుల నివాతకవచు లనియెడుదైతేయుల మాతలిసారథికం బగు నైంద్రస్యందనం బెక్కి యొక్కండన మూఁడుగోట్ల నిర్జించితి దుర్జయు లగు హిరణ్యపురనివాసుల నటువదివేవురు దేవారాతుల వారాశితీరంబునం బరిమార్చితి నప్పుడు ప్రీతుం డై గిరిభేది కిరీటం బొసంగె దేవసంఘుంబు శంఖం బిచ్చె నది గతంబుగా నచ్చిందంబు దేవదత్తం బనం బరఁగె మఱియు నెయ్యెడల నెవ్వరు దొడరినం బొలివోనిబలిమికలిమి వెలుంగుదు గాంధారీ

---

1 తేరు...నియతమైఁ. 2 సేఁత కే నట్లు సమర...బీభత్సుఁ జేయ. 3 లక్షయతూణీరంబు లొసంగిరి..

నందనుండు గంధర్వరాజుచేతం బట్టువడినయప్పుడు పదునాలుగువేల గంధర్వుల జయించి యతని విడిపించితి నీ వోడకు మీకూడినకురుబలంబుల గెలిచి కర్ణగాంగేయకృపద్రోణద్రౌణిదుర్యోధనులు గనుంగొను చుండఁ గదుపులం గ్రమ్మఱించెద నని సత్వరంబుగాఁ జెప్పిన విని యుత్తరుండు చిత్తంబున [1]నద్భుతహర్షంబులు వొదువ మ్రానుడిగ్గనుఱికి సర్వాంగసంగతోర్వీతలం బగుదండ ప్రణామం బాచరించి చేతులు మొగిచి నిలిచి యిట్లనియె. 149

ఉత్తరుఁడు బృహన్నల కర్జునుఁగా నెఱుంగుట.

ఉ. బాహుసమగ్రశత్రుమదభంజనశౌర్య సమస్తలోకచే
తోహరమూర్తి నీ విటులు దోఁచుట నాకుఁ బ్రసన్నవిస్ఫుర
ద్దేహముతోడ భాగ్యమయదేవత సన్నిధిసేఁత గాదె స
మ్మోహము వాసెఁ జిత్తము ప్రమోద [2]రసత్వముఁ బొంది పొంగెడున్. 150

క. నిన్నెఱుఁగకయే నేమే, నన్నపలుకు లెల్ల మఱచి యాశ్రితరక్షా
సన్నద్ధభావ మేర్పడ, నన్నుం గృపఁ జూడవే సనాథుఁడ నగుదున్. 151

క. [4]అన వినుచుఁ దేరు డిగి గ్రక్కునఁ గౌఁగిటఁ జేర్చె విరటుకొడుకును గుంతీ
తనయుఁడు సమ్మదమునఁ దన, కనుఁగవఁ గడు నశ్రువారి గడలుకొనంగన్.

వ. ఇట్లు సమాలింగితుం డై. 153

చ. మనము కలంక దేఁటె రిపుమర్దనవిక్రమ యెక్కఁ తేరు నీ
ఘనభుజశక్తిప్రాపున నఖండితశౌర్యమహోన్నతుండ నై
యని మొన సారథిత్వమునహత్వము వైరులు మెచ్చుఁ జూపెదఁ
ననుఁ బనిగొమ్ము లెమ్ము కురునాథు [5]నదల్పు మరల్పు గోవులన్. 154

క. మనమునఁ గోరుదు నే న,ర్జునునకు సమరమున రథ్యచోదకభావం
బున బనిసేయ వలయు నని, యనిశము విధికరుణ నాకు నది సిద్ధించెన్. 155

వ. అని పలుకుచు త్తర నత్యాదరంబునం జూచి సవ్యసాచి యతని కిట్లనియె. 156

మ. ప్రియ మత్యుణము నాకు నీదెస మదిఁ భీతి [6]ప్రదోద్వేగసం
శయముల్ నేరఁగ నీను నీకు ఘనరక్షాకల్పనాబుద్ధిని
శ్చయసంపాదిని నాదుదృష్టి నిను నశ్వ్రాతముం జోఁక గా
లియు రా నీను దృఢీకరింపు రిపు దోర్లీలాసముల్లాసమున్. 157

వ. అనిన విని భూమింజయుండు సవినయంబుగా ని ట్లనియె. 158

క. నిను నర్జునుం డని యెఱిఁగినయంతన పాసె నెల్లకిల్బిషములు నీ
తను వేల షండభావం, బునఁ బొందెనో యెఱుఁగ వలయుఁ బుంస్త్వాభరణా.

---

1 నద్భుతహర్షలజ్జలు. 2 రసంబునఁ. 3 లేక యమ్మెయి; కయే నమ్మెయి...సనాథుఁడ నైతిఁ.
4 అనిన విని లేరు...కనుఁగవఁ నశ్రువారి; కనుఁగొనఁ బ్రమదాశ్రువారి, 5 దెరల్పు మరల్పు.
6. భ్రమోద్వేగ...దృఢీకరింతు.

చ. అనవుడు నాతఁ డి ట్లను మదగ్ర జుపంపున బ్రహ్మచర్య వ
ర్తనకయి పూర్వశాపవిహితం బగురూపముఁ దాల్చి యేకహా
యనపరిపాలనీయ మగునట్టివ్రతంబు సమా ప్తిఁ బొందఁ జ
ల్వినజతనంబు లోకులకుఁ బేడితనం బయి తోఁచె నిమ్మెయిన్. 160

వ. అదియును నిట మీఁద లే దనినఁ బ్రమోదమానమానసుం డయి మత్స్య
పతిసూనుండు పాండుసూనున కి ట్లనియె. 161

ఆ. ఇట్లు దెలియఁ జెప్పు టెల్ల నాదెస దయ, పెంపుతోడికూర్మి పేర్మిఁ గాదె
యింక సురల కైన శంకింతునే భవ,ద్బాహువప్రగు ప్తి[1]బలుపు గలుగ. 162

వ. నాకుం బని యెయ్యది పనుపు మనిన నతండును గాండీవంబును గాంచనపుం
ఖంబు లగు[2]బాణంబులు గలతూణీరయుగళంబును మదీయతనుత్రాణకృపాణం
బులును బుచ్చికొని తక్కినవాని నెప్పటిభంగిన కట్టి పెట్టి ర మ్మని నియోగించిన
నాతండు నట్ల చేయుటయు నమ్మహాత్ముండు నియతాత్ము డయి యధిదేవత
లకుం బ్రణమిల్లి భ క్తితోడ దివ్యకోదండాదు లగుసాధనంబులు గైకొని సవి
శేషస్ఫూ ర్తియగుమూ ర్తి నత్యంతదర్శనీయత్వంబు నొంది. 163

క. బలరిపుఁ డిచ్చినకుండల,ములు నుష్ణీషంబుఁ జి త్తమున భ క్తిమెయిం
దలఁప నవి వచ్చె వెండ్రుక, [3]లలవడఁగాఁ బాచి ముడిచె నమర దృఢముగన్.

క. తలచుట్టు [4]చుట్టఁ గుండల,ములు వెట్టెను ద్రిండు గాఢముగఁ గట్టఁ గరం
బుల వలయంబులు గనుఁగొని, యెలన వ్వొలయంగ నెక్కి నేడ్తెఱ రథమున్.

వ. అట్టియెడ వరదానమహానుభావంబునం జేసి. 166

క. పెట్టక కట్టక మాలిం, బుట్టినక్రియ దీధితులు నభోభాగంబున్
ముట్టి వెలుంగఁగ నింద్రుని,పట్టి కిరీటంబు వొలిచెఁ బ్రస్ఫురితం బై. 167

వ. ఇవ్విధంబున సన్నద్ధుం డై యతిరథశ్రేష్ఠుండు రథం బెక్కి యం దాయుధం
బులు పదిలంబుగా నిడి తనుత్రాణతలత్రాణంబులు దాల్చి కవదొనలం బూని
గాండీవంబుఁ బుచ్చికొని యెక్కువెట్టి ముష్టి నలవరించి గుణధ్వని సేసిన. 168

తే. పక్షిమృగజాతు లెల్లను బ్రమసి యిట్టు,నట్టుఁగలగొనఁజెదరెవ్వఁ డాళియదరెఁ
గురుబలంబును బెదరె నంబరము దిశలు, బూరటిల్లంగఁ దొడఁగెఁ దదారవమున

వ. తదనంతరంబ యగ్ని దేవుం దలంచిన నతండును దననరంబున మున్న కలిగి
విశ్వకర్మనిర్మితంబును మాయామయంబును వానరాకారంబును నగుమహా
గ్ర కేతనంబును దదాశ్రితంబు లైనవిక్రతాభీలనానావిధభూతంబులఁ బు త్తెంచిన
నుదా త్తచిత్తుం డయి యు త్తగుసింహ[6]పతాకశమిూవృక్షంబునం బెట్టించి నిజ
ధ్వజంబు రథంబునం గట్టించి దివ్యంబు గావున దేవద త్తంబు చి త్తజ్ఞత్వంబున

---

1 బలము. 2 బాణంబులతూణీర ; బాణంబులపొదియుఁ దూణీర. 3 లలవడఁ బాచి ముడి
వెట్టె. 4 చుట్టి...గట్టి. 5 జేలఁగెఁ. 6 పతాకంబు.

సన్నిధి నేసిన సవినయంబుగాఁ గైకొనియె నక్కుమారుండును నాయితం బై
నొగ లెక్కి పగ్గంబు లమర్చికొని యగ్గలికతోడం దురంగంబులయంగంబులు
దొడయుచు వానిజవసత్త్వంబులు వేఱువేఱ వర్ణించిన. 170

ఆర్జునుఁ డుత్తరసారథికం బైనరథం బెక్కి దేవదత్తంబు పూరించుట

చ. తడ వగుదెంచె జమ్మికిఁ బ్రదక్షిణవృత్తిగఁ దేరు వోవ ని
మ్మెడ గలుగంగఁ బోయెఁ బసు లిప్పుడ కూడుద మన్న నాతఁడుఁ
నడపఁ దొడంగుడుఁ మనమునఁ రణకౌతుక ముల్లసిల్లఁగాఁ
బిడుగులపిండు బి ట్టులియు [1]పెల్లునఁ బార్థుఁడు శంఖ మొత్తినన్. 171

మ. కలఁగెం దోయధిసప్తకంబు గిరివర్గం బెల్ల నూటాడె సం
చలతం బొందె వసుంధరావలయ మాశాచక్ర మల్లాడెఁ గొం
దల మందెం ద్రిదశేంద్రుపట్టణము పాతాళంబు ఘూర్ణిల్లె నా
కుల మయ్యెఁ గ్రహతారకా[2]కులము సంక్షోభించె నవ్వేధయున్. 172

తే. అపుడు నిశ్చేష్టితంబు లై హయము లవనిఁ, జాపకట్టుగఁ బడియె మత్స్యక్షితీశ
నందనుండును నొగలపైఁ ద్రుంచినట్లు, [3]మ్రొగ్గతిలఁ జాఁగిబలితంపుమూర్ఛఁబొందె. 173

చ. కనుఁగొని ఫల్గునుండు దురగంబులవాఁగెలు వట్టి యెత్తి త
త్తనువులు నూలొక్కొనఁ నివిరి తత్పరతం దగ మత్స్యభూమిభృ
త్తనయుని నూఁది పట్టి వికృతం బగురూపము చక్కఁజేసి నె
మ్మన మొకభంగిఁ దేర్చి గరి[4]మంబుగఁ గౌఁగిటఁ జేర్చి యిట్లనున్. 174

తే. శంఖభేరీరవంబులు సామజముల, బృంహితంబులు వింతలే పృథులసైన్య
పరివయోదాత్తు లగునరపాలసుతుల, కెలమిఁ బొందుము దీనికి నింత యేల. 175

చ. అనవుడు మత్స్యరాజసుతుఁ డాతని కిట్లనుఁ దొల్లి శంఖని
స్వనములు విందు భేరులరనంబులు విందుఁ గరీంద్ర బృంహిత
ధ్వనులును విందు నద్భుతవిధంబుగ నిట్లవి యెల్లఁ జిత్తమో
హన మొనరింపఁ జాలునె మహానినదం బిది యోర్వ వచ్చునే. 176

చ. చెవు లవిసెఁ దిశల్ దిరిగెఁ జిత్తము నీ అయి పోయె నాకు నీ
రవమున నిమ్మహోగ్రకపిరాజపతాకయుఁ జూడ్కిఁ జీఁకటుల్
గవియఁగఁ గ్రాలెడుఁ భవదఖండితతేజము పర్వి యాత్మకుఁ
వివశతఁ జేయుచున్నయది విహ్వలభావము మాన నేర్చునే. 177

క. అన విని తగుమాటల నా,తనిగొందలపాటు పాండుతనయుండు గ్రమం
బున డిందుపడిచి యరదము, సనఁగా నెక్కించి పట్టె శంఖము మఱియున్. 178

వ. ఇత్తెఱంగున నయ్యుత్తరకుమారు ధీరుం గావించికొని పాండవవీరుఁడు రథనేమి
నిస్వనజ్యానాదమేదురం బగుశంఖారవంబు సెలంగ నడచుసమయంబున

---

1 బెట్టుగఁ. 2 గణము. 3 మ్రొగ్గడిలఁ. 4 మంబున.

నాచార్యుండు దుర్యోధనున కి ట్లనియె. 179

సీ. శ్రవణపుటంబులు వ్రయ్యంగఁ దాఁకి సంక్షోభంబు [1]గావించె గుణమ్రోఁత
బ్రహ్మాండభాండంబు వగిలించి భూతనిశ్చైతన్య మొనరించె శంఖరవము
గగనభాగం బెల్లఁ గప్పి క్రాలుచు బెగ డడరించె నుగ్రంపుఁబడగపఱపు
మిఱుమిట్లు గొని చూడ్కి పఱివోవ వెలిఁగి పరిభ్రాంతి నేసెఁ గిరీటకాంతి
తే. తెల్ల మిది గాండివంబును దేవదత్త,మును గపిధ్వజమును వాసవునివరమునఁ
గన్నమకుటంబు నగువేఱు కొన్నియైన,నుజ్జ్వలాద్భుతభంగులై యున్నెయిట్లు. 180

ఉ. అచ్చెరు వైనవిక్రమమునగ్గలికఁ సమరంబు గోరి యీ
వచ్చుచు నున్న వాఁడు బలవద్రిపుభీషణ[2]బాహుఁ డైనవి
వ్వచ్చుఁడ యింక మిన్నక వివాదము సేసినఁ బోవ దియ్యెడం
బొచ్చెము లేనిబల్మగలఁ బోరి కమర్పుము దర్ప మేర్పడన్. 181

వ. అని కృపాశ్వత్థామాదియోధ[3]ముఖ్యుల ననలోకించి. 182

క. మన మొనల దుర్నిమిత్తము, లనేకములు వుట్టఁ దొడఁగె న ట్లగుట జయం
బనుమానం బొకకార్యము, వినుఁడా మీ కెల్లఁ జూడ వెర వగునేనిన్. 183

ఉ. ముందర రాజుఁ బుచ్చి బలముల్ గలయంబడి గోవ్రజంబుల
దందడివెట్ట కుండఁ బిఱుఁదన నడపింపఁగఁ బంచి గట్టిమై
నందఱు నింతకున్ వెనుక యై మొన లేర్చి చనంగ నెప్డు సం
క్రందనసూతి డగ్గఱియెఁ గయ్యము సేయుట కప్పు డిమ్మగున్. 184

వ. అనిన విని సుయోధనుండు భీష్మ కృప కర్ణ వికర్ణులదెసం గనుంగొని [4]మున్ను
నుం జెప్పితిన కాదె జూదంబునం బరాజయం బొంది పాండునందనులు పం
డ్రెండువత్సరంబులు వనంబున వసియింపను బదుమూఁడగునేఁడు జనపదంబున
మనమెఱుంగకుండఁ జరియింపనుం బూని కాదె భూమి వెలువడిరి యీపదు
మూఁడవయేఁటి కొఱంత గలుగం బార్థుండు ద న్నెఱింగించికొనియె నేని
నెప్పటియట్ల వనవాసంబునకుల జనవలయు [5]నిది మనము మోహంబునం
గానమి నొండె వారు లోభంబున వచ్చుట నొండె నగుం గావున నెక్కువ
దక్కువలు నిరూపించి భీష్ములు దీని నిశ్చయింప నర్హులు రిత్తయుత్తరుండ కాక
గాండీవియు నగుట మనకార్యంబు సఫలంబు సుశర్మ నక్కడ గోవులం బట్టం
బనిచి యిక్కడ మనమును బట్టుట మత్స్యనగరంబునం గొంతేయు లున్నవా
రని శంకించి వారలు గూయివచ్చినం గనుటకుం గాదె యిట్లు నిశ్చయించి
చేసినపనికి నిపుడు విచారం బేల యని పలికి వెండియు ని ట్లనియె. 185

ఉ. అర్జునుఁ డైన నేమి సుర లైనను నే మగు విద్విష[6]చ్ఛిదో

---

1 నొందించె...దిగ్భ్రాంతి నేసెఁ గిరీటకాంతిసొంపు. 2 రోషఁ. 3 వీరుల. 4 మున్న చెప్పితిం గాదె. 5 నది...గానమి యొండె...వచ్చుట యొండెఁ గావలయుం గావున...గాండీవియు వచ్చుట. 6 చ్ఛిరో.

పార్జిత మైనగోగణముఁ బట్టితి మెవ్వరు వచ్చి రేని వి
స్ఫూర్జితబాహుసంపదలు సూపుద మొండొరు మీఱి నిర్మలా
తూర్యర్జితకీర్తికారణరణోద్ధతి వెల్వోలఁ బాఱ నేటికిన్. 186

చ. [1]మనసుల నూలుకొల్పి యనుమానము లెల్లను బాచి యేచి వా
హనములు నాయుధంబులును నాయిత మయ్యెడుభంగిఁ జేయుచుఁ
మొనలకు నెహచ్చుగా మనము మున్ను గడంగినఁ గాక శత్రులం
గనుఁగొని యిట్టు లొండొరుమొగంబులు సూచుచు నున్నఁ బోవునే. 187

దుర్యోధనుఁడు ద్రోణాచార్యుల నధిక్షేపించుట.

ఆ. హరుల హేషితములు ననుకూలవాయుసం,చారములును మనకుజయముకలిమిఁ
దెలుపు చున్న యవి యుధిష్ఠిరానుజుఁ డొక్కఁ, డీబలంబు గెలువ నెట్లు నేర్చు.

క. ఎవ్వరు వినినను దీనికి, నవ్వుదు రని యెఱుఁగఁ డకట నాయెదు రెదురఁ
బవ్వళ్చుఁ జూపి సేనలు, గ్రొవ్వాఱఁ బలుపలుకు లిట్లు ద్రోణుఁడు వలికెన్. 189

తే. రోష మొండెను రాజ్యాభిలాష మొండెఁ, గాక యీతనిరాకకుఁ గారణంబు
[2]పెఱయెఱుంగమ యెదిరిని బెద్దఁ జేసి, పూని పందివిధంబునఁ బొగడ నేల. 190

వ. [3]ఆచార్య లైనవారలు కార్యంబు దవ్వులం గనియెడువారు గాన కయ్యంబు
తెఱంగువారల నడుగ వలవదు బుద్ధిమంతు లిండ్లకడనుండి భోజనావసరంబుల
నాయుధశ్రమసమయంబుల నీతిశాస్త్రగోష్ఠికాలంబుల నుచితాలాపంబులు వలుకు
దురుగాని పోట్లాడెడువారు గారు వారిం గలనం గలసి నిలువ నీక పిఱిందిఁ దెస
నిలిపిన మనకు వారు విజయంబు గోరుచుండుట లెస్స యనిన విని యశ్వత్థామ
యతని కిట్లనియె. 191

ఉ. కావలివారిఁ దోలి యెసకంబున గోవులఁ [4]బట్టికొంటి నం
చీవెడమాట లేల ధరణీశ్వర యింతకు మున్న వీటికిం
[5]బోవవు శత్రునే పుడిపి పోయెడువాఁడవు గావు నీవు సై
న్యావలి యైనఁ జేడ్పడక యాతల కెద్దుట లేదు నేనియున్. 192

క. సమరమున గెల్చి యెరువా,జ్యము గొనియును సుజనుఁ డిట్టు[6]లాడఁడు సిరి జూ
దమునఁ గొని రజ్జు లేటికి, సమయం బరుదెంచెఁ దొంటిచందము గలదే. 193

ఉ. పాండవవీరులం గలన బాహుబలంబున నోర్చియే సము
ద్దండత నీవు దొల్లి ద్రుపదక్షితిపాత్మజఁ గొల్వులోనికిం
దెం డని పుచ్చి తద్దెసకుఁ దెచ్చుట సౌబలునీతిఁ గాదె యా

---

1 మనముల...నుబ్బుగా మనము...నుండఁ బోలునే. 2 బీర మెఱుఁగమి. 3 ఆచార్యులు దవ్వులఁ గార్యంబు తెఱంగుఁ గనియెడు...కయ్యం బిచ్చు తెఱంగు...విజయంబు (గోరుచుందు; గోరుట; గోరుదు రది) లెస్స. 4 దెచ్చికొంటి. 5 బోవవి...బొల్పడక యాతల (కేదుట) లేదయేనియున్. 6 లాడు నె.

తండ మరల్చుఁగాక సముదగ్రత వచ్చువిరోధి నిప్పుడున్. 194

వ. అబ్బంగి నవమానింపఁబడిన[1]వాఁడు గావున ధార్తరాష్ట్రకులధూమకేతు వగు కపికేతనుండు దోఁచె నీకు దుర్మదంబున ద్రోణాచార్యుల నధిక్షేపింప వచ్చు నంతియకాక దేవదానవుల కయినను దుర్జయుం డగునర్జునునకుం దలసూప వచ్చునే నయవిక్రమంబుల నతిలోకుం డగునతని నెవ్వారి కేనియుం బొగడ వలయు ననినం బుత్రనిర్విశేషుం డగునిజప్రియశిష్యుని నగ్గించుట గురునకుం గొఱంతయె యింక సిగ్గుమాలి రణంబు సేసెనేనియు ద్రోణుండ సేయుంగాని యే నిట్టిదాని కోర్వ నదియునుంగాక. 195

క. ప్రళయాంతకుండు బడబా,నలమును మృత్యువును నెదిరినం గొఱఁతవడ్డ
నిలిపినను నిలుపు మార్కొని, చెలఁగిననరుశరము [2]లనవశేషము సేయున్. 196

ఆ. కుటిలబుద్ధు లిచటఁ గొనవు నెట్లున ఘన,దోర్బలంబు మెఱసి తొడర వలయు
నతఁడు గాండివమున నడ్డసాళులు వైవఁ, [3]డురుల నంపవాన గురియుఁ గాని.

క. వినుమట్టులు గా కున్నం, దనగోవులవెనుక మత్స్యధరణీశుఁడు వ
చ్చిన [4]మార్కొందుము నరుఁడేఁ,పునముట్టిన నతనిపొంతఁ బోదుమె యధిపా.

వ. అనిన విని రాధేయుండు సక్రోధుం డై యోధవీకలోకంబు నాలోకించి. 199

చ. వడిగొని గోగణంబుఁ బొదువం బఱతెంచితి రెల్లవారు ము
న్నొడఁబడి పాండునందనులయున్నెడ యిమ్మెయిఁ గాన వేఁడి యి
ప్పుడు నరుఁ గాంచి మీ రతనిపోటు నుతించుచు భీతి నిట్లు [5]వా
విడిచి యనేకభంగిఁ బృథివీపతి వీఱిడిఁ జేయుటొప్పునే. 200

చ. వెఱచితిరేని నిల్వుఁ డొకవీరున కొక్కఁడ చాలుఁ గాక యెం
దఱు వలయుం గపిధ్వజము దవ్వుల వ్రేల్మిడిఁ ద్రుంచి వైచెదం
బఱపెదఁ దత్పికాచముల భగ్నముసేసెదఁ దేరు సారథిన్
నెఱిఁకులు నొంచెదం బొదులు నించెద నర్జునుగాత్ర [6]శాలలోన్. 201

శా. జ్యాఘోషం బతిభీషణం బయి దిశాచక్రంబు నిండన్ శర
వ్యాఘాతంబున శాత్రవుండు వికలస్వాంతుండు గా నారద
శ్లాఘాపాత్రము నై యనర్గళభుజాసంరంభతన్ రౌద్రరే
ఖాఘోరాకృతి యేన [7]చూపెద నశంకం జూడుఁడీ యేర్పడన్. 202

క. క్రోధజ్వాలలు నిగుడ వి,రోధిబలేంధనముఁ బొదువు క్రూరతమై దు
స్సాధ మగునర్జునాగ్నిని, సాధించెద [8]నేన పూని శరవర్షమునన్. 203

వ. పాండవమధ్యముంగను పదుమూఁడువత్సరంబులు పూఁచి పట్టి కయ్యంబునకు వచ్చె నతనిలావును బీరంబును లోకంబునకు నెక్కు యున్నయవి యేనును గురు

---

1 వాఁ డగుటంజేసి ధార్త...కపికేతువు. 2 నిరవశేషము. 3 డరుల. 4 మార్కొందము. 5 వో విడిచి...జేయఁ బాడియే. 6 శాలలన్. 7 చూపెదను జక్కం. 8 నేన యనిని.

సేనయందు శక్తిశౌర్యంబులు గలవాఁడనపోలె వర్తించెదం గావున నే మిరువు
రము నొండొరులకు బాహుబలవిలాసంబును విక్రమక్రీడాకౌశలంబును బ్రక
టించుట యుచితంబు గాదె యని వెండియు ని ట్లనియె. 204

సీ. అనుదినంబును నంత కంతకుఁ [1]బెరిఁగెడి యధిపతిమన్ననయప్పు దీర్ప
నర్జును నోర్చెద ననిలోన నే నని యతనితోఁ బలికినప్రతిన నెఱపఁ
గర్ణార్జునులయందు ఘనుఁ డెవ్వఁడగునొక్కొ యనుజనంబులసందియంబు మాన్ప
జమదగ్ని సుతకృపాశ్రయమునఁ బడసినవిలువిద్య గలహూపు వెలయఁ జేయఁ
ఆ. గనుట నేఁడు పుణ్యదిన మయ్యె నాకు మీ, కెల్లఁ బోరు సూడ నిష్ట మేనిఁ
జూడుఁ డట్లుగాక వేడుక లేదేని, సంతసమునఁ బసులజాడఁ బొండు. 205

వ. అనిన నమ్మాటలు విని కృపాచార్యం డతని కి ట్లనియె 206

ఆ. కయ్యమునక యెపుడుఁ గాలుద్రవ్వుదు కార్య, గతికిఁ జొరవు నీతియుతులు సమర
మధమసాధనముగ నాడుదు రర్థసం, సిద్ధిఁ బొందు తెఱఁగు నేయు నెడల. 207

క. అగు దేశకాలబలయుత, ముగఁ జేసినపోర నర్థములు మోఱకు లై
తెగఁబాఱి తమ్ము నెదిరిని, వగవక తొడరుటలఁ గీడు [2]వర్తిల్లుఁ దుదిన్. 208

వ. అక్కిరీటి యొక్కరుండ కాఁడె యని తలంతు మేని. 209

సీ. శక్రాదిసురులతో సంగ్రామ మొనరించి ఖాండవం బేర్చె నొక్కరుఁడ కాఁడె
యాదవబలమెల్ల [3]నాఁగఁ ద్రోచి సుభద్రఁ గడిమిమ్రోఁ దెచ్చె నొక్కరుఁడ కాఁడె
దిగ్విజయంబునఁ దేజంబు సేసె నిక్కురువంశమునకు నొక్కరుఁడ కాఁడె
బలముతో గంధర్వపతి నోర్చి విడిపించెఁ గౌరవేశ్వరుని నొక్కరుఁడు కాఁడె
ఆ. యని నివాతకవచు లనుదానవుల నాతఁ, డొక్కరుండ కాఁడె యుక్కు మడఁచె
నమరులకు నజేయు లగుకాలకేయుల, నొక్కరుండ కాఁడె యొడిచెఁ గర్ణ. 210

క. భూవరు లెల్లను నొక్కట, ద్రోవదికై తొడరి యతనితోఁ బెనఁగి కడుం
జేవ నెడి పోవు నప్పుడు, నీ వచ్చటఁ గలవొ లేవొ నిక్కము చెపుమా. 211

శా. కుంతీనందను లొక్కఁ డొక్కఁడ రిపుక్షోభంబు సంధిల్ల దు
ర్దాంతస్థైర్యపరాక్రమంబులు మహోత్సాహంబునం జేసి ధ
ర్మ్యంతోదగ్రతఁ బల్కఁ దీ విచట బాహాశక్తి యిమ్మేదినీ
కాంతుం డియ్యకొనంగఁ [4]బూనితి వృథాగర్వంబు నీ కేటికిన్. 212

తే. ఏచి మున్నీరు సేయూఁత నీఁద నగ్ని, నుఱుక వాసుకికోఱలు వెఱుకఁ గడఁగి
నట్లు గాదె రాధేయ నీ వర్జునునకుఁ, బోర నెక్కటి మార్కొనఁబూను టరయ.

క. బలుగాలిఁ బేర్చుదావా, నల మొక్కరుఁ డార్వఁ బోయినను దీఱునె నీ
చల ముడుగు సాహసమునం, గలదే మే లెట్లు నధిపుఁ గావఁగ వలదే. 214

---

1 నెక్కెడు నధి...మీ కేల పోరు. 2 వాటిల్లుఁ 3 నాఁగి త్రోచి...యుక్కుమడిచె.
4 బూపుము; బూపితి; జెప్పితి.

తే. కురువిభుండును భీష్ముండు గురుఁడు గురుత,నూభవుండును నీవు నేనును గడంగి
కూడుకొని తాఁకుదముగాక క్రీడితోడ,నొంటి మార్కొనవశమె ముక్కంటికైన.

కర్ణుఁడు కృపాచార్య నధిక్షేపించి పలుకుట.

క. అని పలికిన సంరంభం,బున నినసుతుఁ డిట్టు లను రిపులయెడఁ జిత్తం
బున నీవు ప్రియము గలుగుటఁ, గని కని నినుఁ దోడు పిలువఁగా బతి జేలే.

క. ఏలినవానిధనంబులు, బొలుపు బంధువులుఁ దారు బ్రదికినదినముల్
[1]వేలారిచి తిం ద్రాతని, యోలము గని పిదప భీతి నొందుఁగుదు రాజిన్. 217

క. జన్నములు సేయునెడఁ బ,క్వాన్నంబులు గుడుచు [2]చుండు మధిపతి నిన్నున్
జన్నియ విడిచె రణముతఱి, మిన్నక కినువడక పొమ్ము మీగృహమునకున్. 218

తే. ఏను విల్లందుకొనిన నీరేడుభువన,ములును వడవడ వడఁకు నాయలఘుబాహు
బలముఁ దలఁపక పలికితి పార్థుఁ డనఁగ, నెంతవాఁ డొక్కరథికున కింత యేల.

వ. అనియె నిత్తెఱంగున నందఱుఁ బలుకులకు లెల్ల వినుచు గాంగేయుండు
గౌరవేశ్వరు నుద్దేశించి ధర్మార్థసంగతంబును సువిహితంబుగా నిట్లను ద్రోణా
చార్యుండు నీతిపథంబునంబలికె నాచార్యతనయువచనంబు లుచితంబులు గృపా
చార్యుం డాడినచందంబును దెఱంగు వడియున్నయది మన్నన గలమానిసి
యగుట నంగరాజునకు సంగరపాటవంబుమాటలు దగుంగాక మాన్యుల నధిక్ష
కరింప నగునే యని వెండియు. 220

ఆ. నేల ప్రొద్దెఱింగి చాలుమానిసి రణో,ద్యమ[3]మొనర్చి కాక తగినవారి
చెవికిఁ జేఁదు గాఁగ నవమానవాక్యంబు, లుడుగ కిట్లు వలుకు టొప్పు నెట్లు.221

క. బీరము లావును [4]మిగులఁగ, వైరులు దఱి యైనఁ దొడర వచ్చినచోట్ల
దూరమున వెరవుతోడివి,చారము గలుగు టిది దగదె సద్బుద్ధులకున్. 222

ఆ. అరులగుణము లైన నగ్గింతు రెప్పుడుఁ, [5]గలయ బెరసినపుడు గలితనంబు
మెఱయుదురు మహత్తు లెఱుఁగడు తుదిమొద, లెట్టివారి నితఁడు బెట్టు పలుకు.

వ. ఆచార్యు లైనవారలు పూజావాక్యంబుల కర్హులుగాక గర్హ్యంచుటకు విషయం
బె యనుచుఁ గృపాశ్వత్థామలకరంబులకు నిజపాణిపుటంబులు సాఁచి యి ట్లనుఁ
బని సాలినంత గలదు వివ్వచ్చుండు వచ్చుచున్నవాఁడు విరోధంబునకు సమయం
బుగాదు మన మందఱముం గూడికొని కయ్యంబు సేయుదము బలవద్వ్యసనంబు
నందు భేదంబు గలుగు టొప్ప దని బుధులు సెప్పుమరు వేదంబు లొక్కవలనను
ధనుర్వేదం బొక్కవలనను గలమీయట్టిమహానుభావు లెందునుం గలరె కురుబ
లంబున[6]కొకటివుట్టినం బ్రసిద్ధులరు గావున నది మీతలన నిలుచునట్లగుటం జేసి.

క. ఱుమియింప వలయు నొకఁ డెఱుఁగమి నేమే నన్న నంతఁ గటకటఁబడి భూ

---

1 మెలఁతొని...; మే లరసి తిందు రాతని. 2 చుండు నధిపతి...కినుక వడక చనుము పొమ్ము.
3 మొనర్చుగాక. 4 గలిగెడు, వైరులు పో టొడ్డి తొడర...సద్భటులకునున్. 5 గలన. 6 కొకకీడు.

రమణునికార్యస్థితి చి,త్తములం దెడ సేయునట్టితరమే [1]మీఱల్. 225

వ. అనిన విని వార లి ట్లనిరి. 226

క. ఱుమియింప నెవ్వరము భూ,రమణునికార్యమున కెవ్వరము ద్రోణులచి
త్తము శాంతివొందఁ జేయుట, మముఁదెలఁచుటయిట్టు లేలమాకొలఁదులకున్.

వ. అనిన విని గాంగేయకర్ణులం గూర్చికొని కురుపతి గురునిం బ్రార్థించి యశ్వ
త్థామను వేఁడికొని కృపాచార్యులం దేర్చినం బ్రసన్నుం డయి యోధవీరులం
గలయం గనుంగొని ద్రోణాచార్యుం డి ట్లనియె. 228

తే. అలుక భీష్మని[2]పలుకులయపుడ పోయె,మీఁదికార్యంబు నడపుఁడు మీర లింక
మోహసాహసములఁ గురుముఖ్యదెసకుఁ,గీడు రాకుండఁ దగఁ బరికింపవలయు.

క. వాసవనందనుఁ డెంతయు, గాసిలి యున్నాఁడు మనలఁ గని యించుకయుం
దా సైరణ సేయఁడు గను, మోసము లేకొక్క మొగిన [3]ముసరఁగవలయున్.

వ. అప్పుడు కురుపతి సమయకాలవిషయంబుగా నాడినమాటయుం గలదు దాని
నిరూపించి యున్నరూపు గాంగేయుండు సెప్ప నశ్వ్థాఁడనిన నతండు దుర్యో
ధనున కి ట్లనియె. 231

భీష్ముఁడర్జునజ్ఞాతవాసవత్సరవ్యాప్తి నిష్కర్షించుట.

సీ రెండవయేఁట నొక్కం డధిమాస మి ట్లెక్కి నయన్నెల లెల్లఁ గూర్చి
కొనఁ బదుమూఁడు హాయనములు దప్పక నిన్నటితోడన నిండె నింత
యెఱిఁగియ తమపూని,్కయెల్లను దీర్చితి మని పొడసూపె నర్జునుఁడు నేఁడు
పాండుపుత్రులు ధర్మపరులు ధర్మాత్మజుం డేరి కధిష్ఠాత వారు ధర్మ

తే పథము దప్పుదురే యన్ని పాటు లట్లు, పడినవారలు దఱియంగఁ బాఱి నేర్తు
రెట్లు దమకించి నీతివిహీనవృత్తిఁ, దమకు నొకకీడు వచ్చువిధంబు గాఁగ. 232

ఉ. అట్టిద యైన నాఁడ తఱియంబడి మూర్ఖతనంబు సేయరే
నెట్టన ధర్మపాశముల నిచ్చిరి కాలము వేచి యుండి రిం
కెట్టును వారు గొంత తమయేడ్తెఱ సూపక మాన నేర్తురే
ముట్టఁగ వచ్చి రేని మనముం దగ నోర్తము గాక దానికిన్. 233

ఉ. వచ్చినవాఁడు ఫల్గునుఁ డవశ్యము గెల్తు మనంగ రాదు రా
లచ్చికినై పెనంగినబలంబులు రెండును గెల్వ నేర్చునే
హెచ్చగుఁ గుం దగుం దొడరు కొల్లవిధంబుల [4]కోర్చు టట్లు గా
కిచ్చుఁ దలంచి యొక్క మెయి నిత్తఱిఁ బొం దగుచేఁతయుం దగున్. 234

వ అనిన విని కురుపతి దరహసితవదనుం డగుచు ని ట్లనియె. 235

ఆ మనకుఁ బొండురాజతనయపర్వమునకు, నెట్లు వొందు [5]గలుగు నేను రాజ్య
భాగ మీను సమరభంగిక విక్రమ, నిరతిఁ బూను టిదియ నిశ్చయంబు. 236

---

1 మీఱుట. 2 పలికినయపుడ. 3 మూఁగఁగ వలయున్. 4 కోర్చుఁ డట్లుగా. 5 పొసఁగు.

వ. అనిన నయ్యురువురవచనంబు లాకర్ణించి గురుం డిట్లనుఁ గార్యగతిఁయును గయ్యంబు భంగియు భూపతికంటె మిగులం గనియెడువారు లే రయినను నా యొతేంగినయంత నొక్కతెఱంగు సెప్పెద నీబలంబున నాలవపాలు గొని మహీపాలుండు సత్వరంబుగా ముందర పోవ వలయు నంతియసేన తదనంత రంబ కదుపులం బొదివికొని చన వలయుఁ దక్కటిసగంబుతో మనము నిలిచి మోహరించి యల్లనల్ల నరుగ వలయుఁ గవ్వడి యెయ్యెడం గనిసె నయ్యెడన తలపడ వలయు నిట్లైన మానవేశ్వరుండు సుకతీతంబుగా సందడిం బడక నడచు గోవులు [1]నిన్నెలం గడచు మనమును ధనంజయునకుం జాలినయప్పుడ యట దోడుపడ నెవ్వరు గలిగినను వారికిం జాలి నిలుత మనిన విని సురనదీ సూనుండు దాని కియ్యకొని రాజన్యునకు సైన్యంబు బంచి యిచ్చి పుచ్చి పసు లకుం దో డగుభాగంబునుం బంచి యున్నంత వట్టు చతురంగంబుల నియతి నేసికొని యాచార్యుండు నడుమను గృపాచార్యుండు వలపటను నాచార్య పుత్రుండు దాపటం గర్ణుండు ముందట వికర్ణ దుశ్శాసన శకుని సైంధవ సోమ దత్త బాహ్లికభూరిశ్రవః ప్రభృతియోధవీరు లెల్ల నెడ నెడం గలయ నిలుచు నట్లుగా మోహరించి మహోత్సాహంబున సన్నాహసౌందర్యంబు నొంది తాలధ్వజం బెత్తించి మెఱసి తాను వెనుక యయి నడపించుచుండె నట్టి సమయంబున. 237

చ. అరుదుగ నిట్టు లొక్కనికి నంతబలంబునకుఁ మహోగ్రసం
గర మగుడుఁ మనం బతులకౌతుక మొంది కనుంగొనఁ సురే
శ్వరుఁడు సుదర్శనం బనఁ బ్రశంసకు నెక్కువిమాన మెక్కి యం
బరగతి వచ్చె దేవమునిపుంగ్తులు సిద్ధగణంబుఁ గొల్వఁగాన్. 238

వ. అద్దివ్యయానరత్నంబునందు. 239

తే. స్వర్గమున నున్న రాజులుఁ జక్రవర్తు,లును [2]యథోచితచ్ఛత్త్రంబులును నిజార్హా
చామరంబులుఁ జెలువొందఁ జారులీలఁ, గొలిచియుండిరి వేడ్కలు గొనలునిగుడ.

క. పాండుమహీపాలుం డా,ఖండలుచేరువన పెద్దగద్దియ నమరీ
మండలి వీ చోపు లిడఁగ, నుండి కనుంగొనుచు నుండె నుజ్జ్వలభంగిన్. 241

వ. అంత. 242

సీ. దేవదత్తాభీలరావంబు వెసఁ [3]గర్ణముల దీటుకొన లేటమొగము వడుచు
రథనేమిదళితధరాధూళి యంగంబు లెల్లఁ గప్పఁగ వెలువెల్ల నగుచు
బహుళకపిధ్వజప్రభలు లోచనములు మిఱుమిట్లు గొనఁ బర్వ మేడుపడుచు
నుద్భటాకారసముద్ధతి మనము లుత్తలపాటు దోఁపంగఁ దల్లడిలుచు

---

2 నిన్నెలవు...జాలుద (జాలితి; జాలింత) మనిన. 2 నిజోచితచ్ఛ. ల కర్ణములు...వెలవెల్ల ...బ్ర్వ మెండుకొనుచు...లుత్తలపడఁ.

తే. నడచుకౌరవరాజసైన్యంబుఁ గదిసెఁ, దీఁగ దిగిచినగతిఁ దనతేరు మెఱయ
రయముమైఁ జని ప్రళయభైరవసహస్ర, [1]గర్జనోద్గ్రతర్జనుఁ డర్జునుండు. 243

వ. ఇన్నిధంబునఁ గురుబలంబులఁ [2]గ్రోశద్వయంబునం గూడ ముట్టి క్రీడి తల
యెత్తిచూచి యుత్తరున కిట్లనియె. 244

చ. ఇది యొకపెద్దగట్టిమొన యీమొనముందట గోగణంబుతో
నడె యొకయల్పసైన్య మట [3]యాతల వేఱొకకొంతసేన య
ల్లదె యిటు వంచి పెట్టఁ జనునంతటిలోన వృథాభిమానదు
ర్మదబహుభాషి యైనకురురా జెచటం జనుచున్నవాఁడొకో. 245

క. అరయుదము గాని యిమ్మో,హరమునకును డాపలించి యరదముఁ బో ని
మ్మురవడి నతనిక యుఱికెద, నరుదుగ నెబ్బంగి నెవ్వ రడ్డం బైనన్. 246

ఉ. ఆతఁడు సిక్కినేని బల మంతయు విచ్చు మరల్ప వచ్చు గో
వ్రాతము [4]నట్ల యైన సుకరంబుగ నంతట నెల్లఁ దీఱు నీ
యాతతసేనయం దతని నారసి కానక యున్న వీరి ని
ట్లీతల డించి యాకదుపు నెయ్యఁగఁ బోదము గాక వ్రేల్మిడిన్. 247

క. విచ్చి చన కుండఁ బసులం, దెచ్చుట మునుమున్న వలయు తెఱఁ గాపనికిం
జొచ్చి యది చక్కఁ బెట్టఁగ, నచ్చోటన దాయ మనకు నగపడెడు బలే. 248

క. అనిన విని యుత్తరుఁ డ,మ్మొనవలపటఁ బెట్టి యరదమును బోవఁగ ని
చ్చిన సరస కరిగి కవ్వడి, కను విచ్చి బలంబు నెల్లఁ గలయఁగఁ జూచెన్. 249

వ. ఇట్లు గలయం గనుంగొని మధ్యదక్షిణవామాగ్రపశ్చిమోత్తరభాగంబుల
నిట్టిట్టివారలు నడచు చున్నవా రని సారథితో నేర్పడం బలికి వీకలలో నురగ
కేతనుండు లేఁ డతండు గోవులం గొనిపోవనోపు [5]నిరామిషం బైనయీసేనతో
నని నేయం బని లేదు వీర లెయిది యడ్డపడి తడవు నేయకుండునట్లుగా ముట్టి
కొని పసులఁ బెట్టించి దొరయును నెల గడవం బోవక యుండఁ బొదువ వలయు
నని చెప్పి యతని నద్దెసకుఁ దేరువఱుపం బనిచి గురుకృపగాంగేయులకుఁ జరణ
సమీపస్థలంబుల నిలువ రెండును గర్ణాభ్యర్ణప్రదేశంబులం జన రెండునుగా నా
లుగేసి యమ్ము లేసిన నాసవ్యసాచిం జూచి యాచార్యుండు పరిసరవర్తు లగునాప్త
జనంబులతోఁ నల్లనయర్జునుం డింత యొప్పియుండునే యని యగ్గించి వెండియు.

ద్రోణాచార్యుఁ డర్జునుం జూచి ప్రశంసించుట.

మ. విలసద్దాండివచాలనోద్ధతి గనద్విద్యుల్లతాలీల గా
నలఘుస్ఫారకపిధ్వజధ్వని సముద్యద్గర్జచందంబు గా

---

1 గర్జనోగ్రతర్జనుఁ డగునర్జు. 2 క్రోశద్వయమాత్రంబునం. 3 యావల...జనె నన్నిటిలోన.
4 (నట్టు లైన) సుకరం బగు. 5 నిరామిష యైన...వీ రియ్యెడనె యిది...దొరయును గడవం.

జలదాకాతర [1]నొందెఁ దే రితఁడు పర్జన్యాకృతుం బొల్చె దో
ర్బలతీవ్రారినిదాఘదుర్విషహగర్వస్ఫూర్తినిర్మూర్తిగాన్. 251

వ. ఇప్పుడు నాకుఁ బ్రణామంబులుగాఁ బాదంబులమొదలం బడ రెం డమ్ము లేసి పెద్దకాలం బేనిఁ బాసి యున్నవాఁడు గావునఁ గుశలప్రశ్నంబుగాఁ జెవులు సోఁకియుం జోఁకములుగా రెం డమ్ము లేసె నని పలికి వెండియు ని ట్లనియె. 252

క. ఇడుమలఁ బడుమూఁ [2]డేండ్లుం, బడి కడుఁ గోపింబి వచ్చె బలువిడి నీక
వ్వ్యడి దతీయ నుతీకి వడి ని,ప్పుడ యిమ్ముఁబ్రోవు నెల్లఁ బొరిగొనెడు బలే.253

తే. విపినవాసంబు నజ్ఞాత [3]విధమువర్త
నంబు గడపి నవాభ్యుదయంబు నొంది
రాత్రిఁ బుచ్చి తో తెంచుమార్తాండుమాడ్కిఁ
జూడ నుజ్జ్వలుఁ డగుచు నర్జనుఁడు వొలిచె. 254

వ. అనియెఁగృపాచార్యభీష్ములుపార్థబాణపాతప్రకారంబులు ప్రణామకుశలప్రశ్నం బులు గా నంతరంగంబులం గనికొని సంతసిల్లిరి ధనంజయుండును దక్కిన వారికి దుర్నిరీక్ష్యం డగుచు నమ్మోహరంబుదెస ననాదరంబు సేసి గోవుల పజ్జం బోవు చుండె నతనిం జూచి సురనదీసూనుండు కురువీరులతో ని ట్లనియె.

క. చిరకాలమునకుఁ గంటిమి, నరు నక్కట వీఁడు సజ్జనప్రియుఁడు సుహృ
త్వరతంత్రుఁడు బాంధవహితుఁ, డరిభీకరుఁ డిట్టివార లవనిం గలరే. 256

క. మనచూడ్కికి ప్రేఁ గయి యీ,తనియతులితమూ ర్తి యత్యుదా త్తతఁ గడునొ
ప్పినయది గంటిరె జగ మె,ల్లను నేలఁగఁ దగుసముజ్జ్వలత యూహింపన్. 257

క. వెనుకదెస వచ్చి కదిసియుఁ, దనరథము దొలంగ నిచ్చి తతీయఁ బడుట కొ
ల్లనితలఁపు గలిగి క్రేఁగం,టన మనలం జూచుచుం గడచి యట నడచెన్. 258

క. మొనఁ గలయఁ జూచి యూరక, చను టధిపతి నరసి తా నిచటఁ గానక యా
తనిపజ్జ నరుగుతెఱఁ గగు, ననుమానము లేదు క్రోధ మగ్గలము మదిన్. 259

చ. మనకును గౌరవేంద్రునకు మధ్యముఁ జొచ్చినయేని నాతఁ డ
ర్జునునకు [4]నొంటి సాలఁ డని రుద్రుఁడు నెక్కటి మార్కొనంగ లేఁ
డనిన నొరుండు శక్తుఁడె రయంబుమెయిన్ మన మెల్ల నిప్పు డా
తనికడ సేరఁగాఁ జనుట దప్పినఁ గార్యము దప్పు నెంతయున్. 260

ఆ. వాసవాత్మజుండు వసుధేశనందను, ముట్టికొనిన నొకటి పుట్టెనేని
మనప్రయోజనంబు మఱియేమి పసు లవి, యేటి కొండుధనము లెల్లనేల. 261

వ. అని పలికి *బలంబుఁ బురికొల్పికొని యతండు రాజరక్షణతత్పరత్వంబున నర

---

1 నొప్పెఁ...స్ఫూర్తి (ను) మన్మూర్తిగాన్. 2 డేఁడులు, వడి...యిమ్ముఁ బ్రోవు (మ్ముఱి ప్రోవు). 3 వివిధవర్త. 4 నొంటిఁ జాల. * 'బలంబు' (కొన్నిప్రతులలో లేదు).

దంబు సత్వరంబు సేసిన [1]సేనాపతిం గని సైనికనికాయంబులుం గడఁగి చనం
దొడంగె నిప్పాట నమ్మేటి మొనయును వేసం బోవ గోపులకావలిమూఁకయు
వానిం దఱిమికొని యతిరయంబున నరుగం దానును గెలనఁ గ్రోశద్వయ
మాత్రంబు నడచి పురుహూతపుత్రుం డుత్తరున కిట్లనియె. 262

మ. ఇదె గోవర్ధము నేర వచ్చితిమి పో నిం కేల సైన్యంబులుం
గదియ వే చనుదెంచె రెంటినడుమం గాఁ జొచ్చి యీవచ్చును
న్నదవీరావలికిఁ భుజావిభవవిన్యాసంబు గాన్పించి మా
న్నెవ గర్వంబు మరల్చెదం బసుల నాచేఁ జిక్కఁ రా జెమ్మెయిన్. 263

## యుద్ధారంభము.

క. అనుటయు విరాటతనయుఁడు, మొన కడ్డముగాఁగఁ దూర్పు మొగమై రథముం
గొని కఱ్ఱెదిరికిఁ బోయినఁ, దనమూఁపులు రెండు నపుడు దలకుం గడవన్. 264

వ. తేరు సమ్ముఖంబు సేయించి వేరు వాడి క్రీడి కరతలం బెత్తి నిలునిలు మని
యదల్చిన ఘోషంబుతోడన వెడలునిశితశరపరంపరల దట్టంపుఁబఱపున నంబ
రంబు నీరంధ్రం బగుటయుఁ దదంధకారంబును భయతిమిరంబునుం గవిసి
గుండియ లవిసి కురుబలంబు లెదురు నడవను మరలం బఱవను మఱచి వెఱ
చఱచి హరితనయహస్తలాఘవప్రశస్తి దక్కుం దక్కిన చేష్టలు దక్కియుండె
నతండు గోపులవెనుకం బోవు నల్పబలంబు బెదరి తూర్పుదెసకుం [2]జెదరు
నట్లుగా నరదంబుఁ బఱపించి తెఱపి సూపి వెలిచీర సారించి దేవదత్తంబు
పూరించినం గేతుకపి గర్జిల్లం దదీయభూతంబు లార్వ మౌర్వీరవంబును రథ
నినదంబును బ్రతిపతాకినీతుములంబును గగనంబునం బొగడునమరులయెలుం
గులును నొక్కటఁ జెలంగ సముదితసాంద్రసంరావంబు రోదసీకుహరంబు
నిండిన నొండొండ మట్ట లెత్తుకొని నేలమ ట్టవియుచు నద్రువం బసులు
వెసం దిరిగి మున్ను వివ్వచ్చుండు వచ్చినజాడ గైకొని దక్షిణదిశకుఁ గెరలు
వొడుచుచుం దెరలం బాఱిన. 265

క. గోపులతోఁ బొదువంబడి, పోవుచు నున్నట్టిగోపపుంజంబు దదీ
యావసరంబున సరభస, మై వానిపిఱుందఁ [3]దిరిగి యమ్మెయిఁ బఱచెన్. 266

ఆ. అప్పు డర్జునుండు దప్పక చూచి యీ, బలము పసుల కడ్డపడక యుండ
నెడ సొరంగ వలయు నిట [4]యెద్దుకొనుమని, పనిచె మత్స్యభూమిపాలసుతుని.

క. పనిచిన నాతఁడు నమ్మెయిఁ, జన నిచ్చె రథంబు గోపసంఘముఁ దిరమై

---

1 సేనాపతి సైనికనికాయంబులం గడచి చనం...గెలపటు; గెలనిపట్ల క్రోశ. 2 జేరునట్లు ...విలునారి సారించి...మంట లెత్తుకొని నేలమ ట్టవిసి యద్రువం...దెరలుపొడుచుచుఁ; జెరలు వొడుచుచుఁ, జిట్లలువొడుచుచుఁ. 3 దగిలి. 4 యెదురొక్కను మని.

కొని పొండు పసుల నోడక, యని తా [1]నెలిఁగించి వీటికై నూల్కొలిపెన్ 268
వ. అట్టిసమయంబున. 269
క. కరితురగసమితిఁ [2]గారొక్కని, కురువీరుల మొనలు మొగులుకొమరునఁ గవియ
శరవేగంబున నరుఁ డు,ద్ధురమారుతచండభంగి దోఁపఁ దెరల్చెన్. 270
క. కదిసినబలములు విచ్చినఁ, గదుపులఁ జెదరంగ నీక గాండీవి వెసం
బొదివి యట కడపె నవియును, గొదగొని తమపాలముసొచ్చె గోపాలురతోన్. 272
వ. అని చెప్పిన విస్మయంబు నొంది. 272
ఆ పసులు వట్టువడిన పదపడి నరుఁ డెద్ది, యాచరించుఁ గౌరవాధినాథుఁ
డేమి నేసె బలము లె ట్లయ్యె భీష్మాది, వీరు లెవ్విధంబువార లైరి. 273
వ. అనవుడు. 274
మ నవతాదూర పురాణతానుపగతా నానాత్వసంశోభితా
వివిధత్వాపగమోజ్జ్వలా బహుకళావిర్భావశాలీ సము
ద్భవరాహిత్యనిరూఢ సూక్ష్మతర సంభాసా మహాస్థూలమూ
ర్తివిశేషా నిరుపాధికా గుణమయా ధీవర్తకా నిష్క్రియా. 275
క. అంతఃకరణచతుష్టయ, శాంతిసముద్యద్వివేకసంపద్వేద్యా
చింతాతంత్రత్రుటనా,త్యంతవిదగ్ధైకభజనతత్పరహృదా్యా. 276
మాలిని. ప్రణమదవనవిద్యాప్రౌఢసంరూఢకాంతి
ప్రణుతచరణపద్మా పద్మజాతిత్యసత్పో
షణచతురదయావిస్ఫారితాలోకలోకా
పణనిపుణజనాంచద్భక్తివిక్రీతమూర్తీ. 277
గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బయినశ్రీమహాభారతంబున విరాటపర్వంబునందుఁ
జతుర్థాశ్వాసము.

---

1 నెలుఁ గిచ్చి. 2 గా (దా) రొక్కని, కురువీరులు మొగులగములకొమరున; గూరొక్కని ... మొగులు గవియంగొమరున. 3 బోధితా...సూక్ష్మతరసం (భాషా) భావా...ధీవర్తనా.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః

# శ్రీమదాంధ్రమహాభారతము

## విరాటపర్వము, పంచమాశ్వాసము

సంపాదనచాతు

ర్వ్య సేవ్యపదారవింద యోగికవిద్యో

[1]ద్భాసితమూ ర్తిమయాత్మ

వ్యాససమాసై కరూప హరిహరనాథా 1

అర్జునుఁ డుత్తరునకు గౌరవవీరుల వేఱువేఱ నిరూపించి చెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నివ్విధంబున విరోధివర్గం బుక్కఁ దక్కి వెక్కసపడి చూచుచుండ నిరర్గళభుజార్గళసంరంభవిజృంభణంబు శోభిల్లఁ బసులఁ బెట్టించి యనతిదూరవర్తి యగుకౌరవచక్రవర్తిదెసం గనుం గొని ధనంజయుండు భూమింజయు నక్కడఁ దేరు వఱుపం బనుప నప్పళించు నప్పుడు కురువీరులు గూడుకొని మూఁడువేలరథంబులతోడను గాంగేయకర్ణ లొక్కొక్కరుండు వేయింటితోడను దలకడచి రాజున కడ్డపడి కవ్వడివిక్కు మొగంబుగాఁ దిరిగి రట్టియెడఁ గదుపులు వట్టువడుటకు నిట్టూర్పు [2]నిగిడించుచు మగిడి మనుజపతియు ననుజసహితుం డై సహస్రస్యందనంబులతోడ వెన్ను దన్ని నిలిచె నంతఁ దక్కటిబలంబులు నెయిదికొని యమ్మెయిన దళంబుగాఁ గవిసిన. 2

క. కనుఁగొని యెలన [3]వ్యోలయు వ,దనమున గరువంపుఁ జెస్ను దలకొనఁగా న
ర్జునుఁడు విరాటసుతున కి, ట్లనుఁ గేవలవీరరసమయాత్మకుఁ డగుచున్. 3

సీ. కాంచనమయ వేదికాకనత్కేతనోజ్జ్వలవిభ్రమమువాఁడు కలశజుండు
సింహలాంగూల[4]భూషితనభోభాగకేతుప్రేంఖణమువాఁడు ద్రోణసుతుఁడు
గనకగోవృషసాంద్ర కాంతిపరిస్ఫుటధ్వజసముల్లాసంబువాఁడు కృపుఁడు
లలితకంబుప్రభాకలితపతాకావిహారంబువాఁడు రాధాత్మజుండు

---

1 ద్భాసితమూ ర్తిమయాసం (శ్రీ; సద్) వ్యాససమాసైకరూప; ద్భాసితమతి (గుణ) మూ ర్తి మయా, వ్యాససమాసైకరూప; ద్భాసి...యాత్మ, వ్యాస...సైకరూప. 2 నిగుడించుచు మగుడి...య మెయి సరభిసంబుగాఁ; యమ్మెయిన దళం. 3 వ్యోలయ. 4 భాసిత...కాంతిపరిస్ఫుర,ద్ధ్వజ.

తే. మణిమ యోరగరుచిజాలమహిత మైన, పడగవాఁడు కురుక్షితిపతి మహోగ్ర
శిఖరఘనతాళతరు వగుసిడమువాఁడు, సురనదీసూనుఁ డేర్పడఁ జూచికొనుము.

క. గురునకుఁ బ్రదక్షిణంబుగ, నరదముఁ బో నిత్త మిమ్మహాపురుషు నెడం
బరిభవము వలవ దీతఁడు, కురుకులనృపతనయశిక్షకుఁడు సు మ్మనఘా. 5

క. శస్త్రప్ర కారనిపుణుం, డస్త్రవిదుఁడు దూరపాతనాభీలుఁడు వ
ర్చస్త్రాసితరిపుఁడు ధను,శ్శాస్త్రపరిజ్ఞానఘనుఁ డసదృశుఁడు శ క్తిన్. 6

ఉ. ఈతనితోడికయ్యమున కియ్యకొనం దగ దేను దుష్పథ
ద్యూత[1]జయోద్ధతుం డగుసుయోధనునిం బరిమార్పఁ బోపుచో
శాతశరోత్కరం బితఁడు చక్కఁగ నేయునొ నన్ను నేయఁడో
చూతము దాన ము న్ననికిఁ జొచ్చినఁ జొ త్తముగాక పిమ్మటన్. 7

క. గురుపుత్రుఁడు తేజోనిధి, సురాసురుల కైనఁ దేఁటి చూడ నరిది సం
గరమున [2]నీతని నీశ్వర, వరజనితుఁడు మేటి కౌరవప్యూహమునన్. 8

క. [3]ధైర్యధనుఁ డితఁడు ద్రోణా,చార్యుల కెన వచ్చు దివ్యశరవిదుఁడు గృపా
చార్యుఁడు మత్పితృసఖుఁ డా, చార్యక మొనరించె మాకు శైశవముతఱిన్. 9

తే. వీర లిరువురు మాన్యులు వీరితోడి, కయ్యమున కిప్డు మన మంత గాలుద్రవ్వ
వలవ దెచ్చోట నెదురుగా మెలఁగి రచట, మనరథం బల్ల నల్లన చనఁగ నిమ్ము.

శా. యోధాగ్రేసరుఁ డిద్ధతేజుఁడు రణోద్యోగానురక్తుండు దు
స్సాధప్రక్రమబాహుపీర్యుఁడు గురుత్రోపాలవాల్లభ్యల
క్ష్మీధామాత్ముఁడు జామదగ్న్యకలితశ్రేష్ఠాస్త్రవిద్యాఢ్యుఁ డీ
రాధేయుం డొకచీరికిం గొనఁడు వీరవ్రాతముం బోరులన్. 11

క. శౌర్యాటోపంబున దో,ర్వీర్యంబున నస్త్రశస్త్రవిత్త్వమునను మా
త్సర్యంబు సేయు నాకును, దుర్యోధనుఁ డెపుడుఁ ద న్నెదురు సేయంగన్. 12

చ. అతిదృఢవేది పేరు గలయట్టిమగండు రణంబు గల్గె నే
డితనికి నాకుఁ దెల్లముగ నిట్టియెడం బరికించి చూడుమీ
మతి గలఁగంగనీక యనుమానము వాయఁగ నీవు సాయకో
ద్ధతిఁ బ్రకటించుచో బహువిధంబుల నిద్ధఆతారతమ్యముల్. 13

క. [4]ఈయెడ ననుఁ గని వారణ, సేయుడు నితఁ డగ్గ మైనఁ జిచ్చుఅపిడు గై
పోయి పయిఁ బడుదు నీ వర,వా యించుక లేక పఱపవలయు రథంబున్. 14

ఉ. ఉగ్రుఁ డనూనమానమహిమోన్నతచిత్తుఁ డజయ్యవిక్రమో
ద్యగ్రుఁడు హస్తలాఘవసమన్వితుఁ డేయునెడ సమగ్రకో
పాగ్రహబుద్ధి మూడెస ననార్యుఁడు గార్యమునందు థార్తరా
ష్ట్రాగ్రజుఁ డీతనిం గదిసినప్పుడు పండువు నాకు నుత్తరా. 15

---

1 జయోన్నతుం. 2 సీతం డీశ్వర. 3 శౌర్యధనుఁ. 4 ఈయన ననుఁ గని వారణ, సేయం డితఁ.

తే. అరసికొని యెన్ని భంగులనైన నితని, తేరు మనబారి కగపడు తెఱఁగు గాంచి
యడరిబాసటయై యెవ్వరడ్డపడిన,[1]మెఱపు మెఱచినచాడ్పునఁదఱియఁజొరుము.

క. అస్త్రపితామహుం [2]డతి, విస్మయజనన ప్రతాపవిభవాగ్నిశిఖా
భస్మీభూత ప్రతిప,ఱుస్మయకాననుఁడు ప్రథమగణ్యుఁడు బుద్ధిన్. 17

క. బహుమహితాయుధవిద్యా, రహస్యసంవేది థార్తరాష్ట్రులకును మా
కు హితంబ కోరు సముఁ డై, [3]సహాయ మగు వారలకు నచటఁ దా నునికిన్.

క. వివిధము లగులక్ష్యంబుల, నవలీలం దునియ నాఁటు నవియఁగ [4]నేర్చున్
భువనైకధన్వి నత్యు,గ్రవిచేష్టితు నోర్చెఁ బరశురాముం బోరన్. 19

క. శంతనునందనునరదము, పొంతం బో వలవ దలుక పుట్టి యతఁడు భూ
[5]కాంతునకు సైన్యమునకుం, జెంతలఁ జేరంగ నీక సిలుగులఁ బెట్టున్. 20

వ. అని యిట్లు వేఱువేఱ చూపి క్రమంబున నేర్పడం జెప్పి సవ్యసాచి సమరో
న్ముఖుం డగుసమయంబున [6]సస్మితుం డగుచు నశ్వత్థామ రవితనయు నవలోకించి
యిట్లనియె. 21

క. నిను నీవ పొగడికొని పలి,కినపలుకులు పెక్కు గలవు క్రీడి యనికి వ
చ్చినవాఁ డిదె పులివలె మా,రొక్కన [7]రాదే కర్ణ సేనకుం బ్రియ మెసఁగన్. 22

క. తలఁకు గల దేని శకునిం, బిలిచి విచారింపఁ బొమ్ము పృథ్వీపతి నీ
తలన మనకార్యఖడ్గం, బులమో పెక్కించె రిత్త వోవునె నీకున్. 23

వ. అనిన విని యతండు క్రోధఘూర్ణమాన[8]తారకుం డగుచు ని ట్లనియె. 24

చ. తలఁకెడువానికిఁ [9]మగఁడఁ దా నటె న న్నడిఁకించువాఁ డిసీ
పలుకకు భీతున ట్లొదుఁగఁ బాఱునె శూరుఁడు నిన్ను నచ్చియే
కలనికి వచ్చితిఁ నరుఁడ కాఁ డట వాసవుఁ డైన నేమి నా
బలముఁ జలంబు నేరిమియు బంటుతనంబును నీవ చూడుమీ. 25

క. అని [10]కడఁగునినసుతునకు,న్మును ద్రోణుఁడు ద్రోణనందనుఁడుఁ గృపుఁడును శాం
తనవుఁడుఁ గడఁగుట దురో,ధనుఁ డవలోకించి యత్యుదగ్రతఁ గడఁగెన్. 26

వ. ఇవ్విధంబున నయ్యోవురుదొరలును ధరణీశుండును సరభసంబుగా బరవసంబు
నేసిన దుశ్శాసన దుష్పృహ దుర్ముఖప్రముఖ నిఖిల కురుకుమారనికాయంబును
శకునిసైంధవప్రభృతిబంధునివహంబును బాహ్లికసోమదత్తాదిసామంతనికురుం
బంబును మఱియునుం గలవివిధయోధపీరనిచయంబును నొక్కటఁ గరటిఘటా
ఘోటకథట్టరథయూథపదాతివితతి సంరంభశుంభత్సేనాసమూహసహితంబుగాఁ
ద్రోచి నడచిన. 27

---

1 మెఱుఁగుమెఱసిన. 2 డరి. 3 సహాయుఁ డగు నచటఁ దాను సన్నిధి యగుట. 4 నేయఁ. 5 కాంతుడెస...జెంతం. 6 మందస్మితాననుం. 7 వలదే. 8 మానసుం. 9 మగఁడు తా నటె...భీరున ట్లొ...ధీరతయు బంటు. 10 కడఁగెడునినజూనకుఁ...దగ్రత నడరెఁ.

చ. ధరణి వడంకె ధూళి దివిఁ [1]దన్నిన భానుని గానరాద బం
ధురవివిధప్ర కారపటుతూర్యరవంబులఁ బొంగె దిక్కు లా
స్ఫురితమహాయుధో గ్ర రుచిపుంజవిజృంభణఘోర మయ్యె నం
తరము సహా స్ర నేత్రముఖదైవతమండలదుర్నిరీక్ష మై. 28

అర్జునుఁడు గౌరవసైన్యంబుల నుఱుమాడుట.

వ. అట్టియెడ నుద్భటహాసోల్లాసభాసురముఖుం డగుచు శతమఖతనయుండు. 29

చ. గుణమున ల స్తకంబునను గోటియుగంబునఁ [2]గేలఁ దార భీ
షణముగ నుప్పతిల్లి రభసంబున రేఁగినమాడ్కిఁ దీవ్రమా
ర్గణనికరంబు లొక్కట నరాతిబలంబులఁ గప్ప గాండివ
క్వ్రణనము రోదసీకుహరకర్పరముం బగిలింప నుగ్రతన్. 30

క. తలపడి తలమీఁటినకా,ల్బలములఁ బొడిసేయు మతియుఁ బైపైఁ బీనుం
గులద్రొక్కికొనుచు వెస ముం,గలిమొనఁ[3]గవియుటకు వేడ్క గడలుకొనంగన్.

క. తనదృష్టియు ముష్టియుఁ దగ, ననువున మున్నెత్తి యేయునతఁ [4]డప్పుడు డిం
చినగాయముల సపాటం,బునఁ బదియుఁ బదేను నుచ్చి పోయెం గోలల్. 32

చ. ఉడుగక నెంచియుఁ సుభటు లొక్క మొగిఁ వెస నంటఁ దాఁకి క
వ్వడిపటుబాణభాస్వదనివార్యసముద్ధతిఁ జేసి మంటలో
మిడుతలు సొచ్చిన ట్లయిన మేటిమగల్ గని యూడఁబోక బ
ల్వడి మతియుఁ వడిం బొదువ వ్రేల్మిడిఁ ద్రుంచె నతండు దోడుతోన్. 33

తే. అంత కంతకుఁ గదిసి సైన్యములు సుట్టు,ముట్టి శస్త్రాస్త్రసంచయమున నభంబు
దీటుకొనునట్లు సేయఁ గిరిటి గాండి,వంబు పరిచాలనంబు దీవ్రంబు గాఁగ. 34

సీ. గోరఁ [6]బోఁజినమాడ్కిఁ గొన్నింటిఁ జక్కసాఁబాలుగా వ్రయ్యలు వాపి పాపి
బాడిస నఱికినభంగిఁ గొన్నింటిఁ దుత్తునియలుగా బిట్టు త్రుంచి త్రుంచి
వెస అంపమున నిడ్డవసిగఁ గొన్నిటి నిసుమంతలుగా నుఱుమాడి యూడి
పనివడి ఓలఁ గొట్టినలీలఁ గొన్నింటిఁ జిఱునుగ్గుగాఁ బొడిసేసి చేసి

తే. యడరిపొదివినబలమునానాయుధములఁ, బ్రతిహతంబులఁగావించె నతిరయమున
నక్షతధ్వజసూతహయత్వలసద, ఫల్గురథవల్గనుం డగుఫల్గునుండు 35

క. ఆమెయిన వివిధ[7]వర్మ, స్తోమం బఱుపుళ్లు నేసి సునిశితబాణో
ద్దామప్రసారవిభవ, శ్రీ మార్తుర కద్భుతంబు నేసెం గడిమిన్. 36

క. గర్జద్గుణుఁ డై పగతుర, జర్జరితాంగులుగఁ జేసె సాయకజాల
స్ఫూర్జన చూపఱు వొగడఁగ, నిర్జరవరనందసుండు నిమిషార్ధమునన్. 37

---

1 దన్కిన (దాఁకిన; దాఁకెను) భానుఁడు గానరాఁడ. 2 గ్రేళ్లు వాఱ; కేల ధార. 3 గదియుటకుఁ గడఁక. 4 డపుడు ని(గు)గి, డ్చిన. 5 ఱుదగ్రంబు. 6 బీరిన...(వ్రక్కలు)...(బాడిత(ద)నఱికిన)...బెట్టు త్రుంచి...నిడ్డవసినఁ; నిడ్డపసగఁ. 7 మర్మ.

శా. శక్తిస్ఫారధనంజయాయతభుజాసంరంభగాండీవని
ర్ముక్తక్రూరశరావలీదళితశత్రువ్రాతముల్ శోణితా
సిక్తాకారతఁ బొంది సాంద్రకుసుమశ్రేణీవికాసోల్లస
ద్రక్తాశోకతరువ్రజంబులక్రియ రంజిల్లి యొప్పెం గడున్. 38

చ. తదవసరంబునఁ దొర లుదగ్రతఁ ద్రోచిన [1]వజ్రఘట్టముల్
మదమున నొక్కఁ బెట్ట బలమర్దనుసూనురథంబు గ్రక్కునం
బొదివెఁ దురంగకింకిణులభూరిరవంబుఁ గరీంద్రఘంటికా
భ్యుదితనినాదముఁ రథవరోత్థితఘూోషము నుత్కటంబుగాన్. 39

తే. అట్టియెడ వేల్పు [2]వచ్చినయట్ల మేను, వొంగ నలిరేఁగి పాండవపుంగవుండు
మత్స్యనృపనందనునిబలుమాటతోడి, యేపు సెవికిని జూడ్కికి నింపు నొసఁగ. 40

క. మేదురదీర్ఘతరం బగు, నాదం బెడతెగక గుణమునను వడి [3]నిగుడం
గోదండము సంతతవల, యోదాత్తస్ఫురణ వెలుఁగు చుండఁగ నేసెన్. 41

మ. ఒకమాత్రఁ వితతప్రసారనిబిడాతుల్యగ్రాస్త్రసంతానముల్
సకలానీకములందుఁ బర్వ నరుభాస్వన్మూర్తి శోభిల్లె దీ
ప్తికలాపంబులు లోక మంతటను విస్తీర్ణంబు లై యొగపఁ
దద్వికృతవ్యాప్తి వెలుంగ నొప్పెసఁగుమార్తాండుఁ విడంబించుచున్. 42

క. నరు లొరులు దృశ్యములపైఁ, బరఁగింపఁగఁ జూడ్క లెట్లు వడుఁ దప్పక య
ప్పరుసున నరుఁ డేయునిశిత, శరములు లక్ష్యములు దప్పి చన వించుకయున్. 43

క. గజఘోటకరథసూత, ధ్వజకంకటయోధగాత్ర [4]తతియుం దెచటఁ
విజయధనుర్ముక్తశర, వ్రజములు దవులంగఁ బడ కవారణ నిగుడున్. 44

చ. కవదొన లేల పూనునొకొ కవ్వడి నా వల దుగ్రసంగరో
ద్ధవమున సవ్యపాణి నపసవ్యకరంబున మార్చి మార్చి గాం
డివము ధరింపఁగా శరపటిష్ఠతయుం బొరిఁ జేయి మార్చి చూ
పువెరవుతోన వీడ్వడక పోం దొడఁగూడెడు [5]నెప్డు సూచినన్. 45

క. సమవిషమవినిమ్నోన్నత, సమీపదూరస్థలములు సదృశములు గఁ [6]జి
త్రముక్రియ నవిహతగతులను, సమరమహిం గ్రీడిరథము సను నవితథ మై. 46

వ. వెండియు నతండు 47

మ. బల మెల్లఁ [7]వెఱి రెండుపాయలు గ శుంభద్వేగుఁ డై చొచ్చి యా
వలగా నడ్డము వచ్చి నాలువు గ దుర్వారోద్ధతిం బోయి మూ
లల నానాశికలాకృతిం బొరయ లీలాయానదుర్దాంతుఁ డై

---

1 పోల్చుఘట్టముల్...పర్దనుసూతి...రోద్ధత...నుద్భటంబుగాఁ. 2 సోఁకిన; వట్టిన. 3 నిండం. 4 (తతులం దెల్లఁ)...దవులంగఁ బడవ...డఁ. 5 నెప్డు సూడఁగఁ; నేపు సూచినన్. 6 చిత్రముక్రియ (నవహిత). 7 వెస.

వలయంబుల్ సని చించి చిక్కువఱుచుఁ వైకల్య సంపాది య్యె. 48

వ. ఇవ్విధంబున నంబుధిలోన మహామత్స్యంబు విహరించుచందంబునఁ దదీయ రథంబు గౌరవసైన్యంబునందు సంచరించునయ్యవసరంబున. 49

ఆ. రత్న కేతనములు రాజిత[1]శేఖరం,బులును రుచిరఘంటికలును బార్థు
బాణనిహతిఁ దునిసిపడుఁ గౌరవులచేటు, దెలుప డుల్లు నుల్క-కలునుబోలె. 50

క. నఖ[2]భల్లంబుల నగ్రిమ,చరణంబులు ద్రెస్సి మ్రొగ్గుజవనాశ్వంబుల్
కరుణమెయి రాహుతులకుఁ, శరణం బగుమనుచు మ్రొక్కుచందంబొందెన్. 51

క. దంతిఘటాసంతానము, కుంతీసుతునారసములఁ గూలినతఱి న
త్యంతనిబిడాభ్రముల దివి, యెంతయు సొంపారుభంగి నిల సెలు వొందెన్. 52

క. పలుపులుఁ [3]గాండ్లుం బగ్గం,బులుఁ దనయస్త్రంబు లడరి పొడిసేసిన వి
చ్చలవిడిఁ బాఱెడురథ్యం,బుల నేయఁడు దివిజరాజపుత్త్రుఁడు గృపతోన్. 53

ఆ. అర్జునాస్త్రఖండితాతపత్ర ధ్వజ,చామరములు గాలిఁ జదలఁ దూలఁ
జిహ్నములవిభూతిఁ జెందంగఁ గని యొప్పె, నప్పు డాడుచున్నయట్ట లచట 54

క. ఒకమరి కిరీటికచ్ఛిది,రికి [4]నుఱుమునఁ బోయి రేని రెండవమా టి
య్యకొనుట కోర్వఁగ లేరై, రొకళ్లుఁ గురురాజుసేన యోధులలోనన్. 55

సీ. మండితధ్వజదండమండలంబులఁ గిట్టి [5]విటతాటనంబుగా విఱిచి విఱిచి
చటులఖురోద్భటాశ్వశ్రేణిఁ బొదివి రయంబుఁ దునిమి తూఁటాడి యాడి
రాజితబహువిధరథసమూహముఁ జొచ్చి గలిబిలి యగునట్లు గలఁచి కలఁచి
మదభరభీషణమాతంగముల ముట్టి చిందఱవందఱ చేసిచేసి

ఆ. పటుపదాతిచయముపై రౌద్రరసముహో,గ్రముగ నడరి నేలఁ జఱుపి చమరి
సవ్యసాచిబాణసంఘంబు మత్తశుం,డాలఘోరలీలఁ గేలి సలిపె. 56

ఉ. శిక్షితచిత్రసంగరవిశేషములం బ్రతిహేతిఖండనా
దక్షతపెంపుసొంపునను దైవబలంబున నత్తఱిఁ సహ
స్రాక్షతనూజుసారథిరథాశ్వచయధ్వజముల్ పరాస్త్రశ
స్త్రక్షతి లేక యొప్పెఁ గురుసైన్యము [6]వెక్కసమంది బెగ్గిలన్. 57

క. తేజోధనుఁ డగునరుఁ డు,ద్భాజితగతి నడుమ మెఱసి బడబాగ్ని దళం
బై జలనిధిఁ ద్రెక్కొ-నియెడు, నోజం గురుబలము పేర్మియుడిపెం దోడ్తోన్. 58

తే. కాలపక్వంబు లైనలోకముల జముఁడు, బారిసమరెడుచాడ్పున మారి మసఁగి
యుగ్రరూపుఁ డై శౌర్యసమగ్రబాహు,సంపదుద్దాముఁ డగుక్రీడిసంపె రిపుల.

---

1 శిఖరంబు లును సురుచిరఘంటలును గిరీటి...(నుల్క-ములును). 2 బాణంబుల తాఁకు నఁ...దునిసి మ్రొగ్గు...(రాపుకులకుఁ). 3 గాడులు...(పుత్త్రుండు గృపఁ.) 4 నఱుమఁగఁ; నఱిముఱిఁ; నిమ్మగఁ. 5 పీటతాటంబుగా...గజిబిజి యగు. 6 నిక్వాఱఁ గంది.

వ. అట్టియెడ మున్ను తురంగమ[1]ఖురాదులం దూలిన కెంధూళియుం బైపయి నెగ
యఁ బరబలంబు నెత్తుట జొత్తిల్లుచు నుచ్చి చనువివ్వచ్చు నిశితశరపరంపరలు
సైనికశరీరంబులపై సుడిసి తడిసి రుధిరశీకరనికరవికీర్ణరవికిరణపరిణతం బగుసమీ
రణంబును, థారాళకరాళరక్తసరిషిక్తవిశ్వంభరాభాగంబునుం గలయం గెంపు
సంపాదించి యకాలసంధ్య నావహించినం దదుచితవ్యాపారపారంగతంబు లై
పొడసూపినయుడుగణంబులుంబోలెఁ బొలుచుభనంజయసాయకదళితకుంజర
కుంభవికీర్ణ మూక్తికవిసరంబులవలనను, సముదీర్ణమదవేగదుర్నివారవారణవిదా
రణంబు లగునర్జునాస్త్రపాతంబుల బెదరి తేం ల్లగయుట పొగలెగయుటయుం,
బ్రతిభటబాణఘట్టనంబునం బాండవమధ్యము కాండప్రకాండంబుల నిబిడ
జ్వాలలు నిగుడుట మంటయునుగా, మూర్తం బగుతదీయక్రోధదవానలంబు
చటచ్చటాశబ్దంబులచాడ్పునం జెలంగు చున్నయుధిష్ఠిరానుజు నతినిష్ఠురభల్లభ
జ్యమానబలవదరాతిఖరాస్థినిస్వనంబులవలనను, దొట్టి తొట్టి యెడనెడ మడు
ఫులు గట్టుశోణితంబు నీళ్లునందుఁ బడి తేలాడు వెలిగొడుగులు పుండరీకంబు
లును, వింజామరలు మరాళపుంజంబును నై కొలంకులచందంబు నొంద వాని
కెఱఁగెడుకొదమతుమ్మెదపదువులపగిదిఁ దొరఁగు నాఖండలతనయఖండితపర
వీరకాలాయసనారాచశకలంబులవలనను, గిరీటిశరపాటవపరిస్ఫోటితరిపుకపాల
గళితమస్తిష్కపలలపంకంబునను, నలుదెసల నంతంతఁ గదియం జూఁగి పడి
యున్న కృత్తకరచరణంబులను, వెదపదనికి రొంపి గలంచి వరుజులు పదిలం
బుగా నమర్చిన కేదారంబు తెఱంగు దోఁచుటకు నీ డై చతురహాలికుండు సల్లు
పరువంపు మొలకలచెలువునఁ బెల్లు డుల్లుఫల్గునాశుగసంతాడనవికీర్ణశత్రుశేఖర
వజ్రవ్రజంబులవలనను, సంగ్రామం బభిరామం బయ్యెను ఘోరప్రకారంబయ్యె
నమ్మహాభయంకరసంకులసమరంబున 60

చ. ఉఱక విరోధిసైన్యముల నుక్కుమడంగఁగ నుల్లసద్గతిం
బఱప రథద్విపాశ్వములు పాండవమధ్యము తేరివీథియం
దఱవఱ లై పడం గని భయంపడి యిద్దెస వచ్చెనేని న
త్తెఱఁ గయి పోమె యంచు [2]నెడ తెంపిగఁ గొందఱు వాయఁ బాఱఁగన్.

క. వాలమ్ములు దాఁకి ధరన్, వ్రాలుభటులఁ జూచి [3]యెదలు వడఁకఁగ మేనుల్
దూలఁగఁ దముఁ దాఁకకయును, నాలము సాలించి కొంద ఱవలఁ జనంగన్.

తే. ప్రొద్దు గ్రుంకిన మఱి కాని పోవఁడొక్కొ, క్రీడి యనికొందఱాజికి నీడఁబోవ
బలమునెల్లను దెగటాఱఁ బఱపికాని, తక్కఁడెట్టులు ననుచుఁ గొందఱు చలింప.

---

1 ఖురంబులం...శితవిశిఖపరంపరలు...లయకాలసంధ్య...కరగెడు కొదమ...నిక్కృత్తచర
ణంబు లను...పటలంబునను. 2 నెడతెంపుగఁ; నెడత్రెవ్వఁగఁ...పాయవాఱఁగన్. 3 యె
డలు...ఱువుల చనంగన్.

క. తరతరమ ప్రజలఁ దునిమెడు, నరునప్పటియె త్తికోలునకు సురవిద్యా
ధరఖేచరులును భీతిం, బొరసిరి తమదెసకు నేమి పుట్టునో యనుచున్. 64

క. తమతమయొద్దిబలంబులు, గ్రమవిగళము లైనదొరలు గాండివిపై ను
గ్రముగఁ దఱుముటయు నాతఁడు, సమరోల్లాసమున దివ్యశరతత్పరుఁ డై. 65

సీ. ఆచార్య డెబ్బది యమ్ముల నాచార్యపుత్రు నేడింటఁ గృపునిఁ బదింట
దుష్ప్రిహుఁ బండ్రెంట దుశ్శాసనునిఁ బదియేనింట సౌబలు నెనిమిదింట
నమరనదీసూను నఱువదింటను నేసి రవిసుతురథ్యసారథుల నొంచి
వర్మమంతయుఁ ద్రుంచి వైచి మర్మాస్థిబంధములు భేదించి విక్రమము నెఱపి

ఆ. యిట్లు దొరలు నొవ్వ నేడ్తెఱఁ దనచేతి,కొలఁది సూపి క్రీడి సెలఁగి దేవ
దత్త మొత్తుటయును దత్తైన్యములు సెడ, విఱిగి పాఱె భీష్మమఱువు సొచ్చి.

క. గాంగేయుఁ డవష్టంభో,త్తుంగతసుం డగుచు నిట్లు దూలినకురుసే
నాంగంబులఁ బురికొలిపి సు,సంగతములు సేసె సమరసమ్ముఖములుగాన్. 67

వ ఇట్లు భగ్నభలసమాశ్వాసనోద్భాసి యగుభీష్మభుజబలంబుప్రాపున [1]మాతంగ
తురంగస్యందనసందోహంబులతోఁ గుంభసంభవకృపాశ్వత్థామకర్ణవికర్ణప్రము
ఖనిఖిలయోధజనంబులు సుయోధనుముందటఁ బన్ని నిలిచినం జూచి సవ్యసాచి
ప్రత్యేక ప్రథనకుతూహలాయత్తచిత్తుం డగుచు నుత్తరున కిట్లనియె. 68

ఉ. కందము లప్పళించి తురగంబుల నించుక నిల్పు వైరి సే
నం దెలియంగఁ జూడుము ఘనప్రకరంబునుబోలెఁ గాఱుకొం
చుం దఱి చైనదంతి[2]భటసుందరకేతనరాజి గ్రాలఁగా
ముందట నిల్వఁ గట్టెదిరిమోహర మున్నవిధంబు గాంచితే. 69

ఆ. కర్ణకేతనంబు గ్రాలెడు [3]నల్లదె, యాతఁ డాజికేళికౌతుకమునఁ
గడఁగి వచ్చుటయును గలిగియున్నది మున్న,తొడరవలయు నతనితోడ మనము.

వ. అని మఱియును. 71

చ. రయమునఁ గిట్టి [4]యీతనిపరాక్రమలీల యడంచి నొంచి దు
ర్జయుఁ డని నమ్మి యున్నకురురాజునకుఁ వగ వుట్టఁ జేసెదఁ
హాయములఁ బోవ ని మ్మనుఁడు నాతఁడు నాతనిలావు నచ్చి ని
ర్భయమునఁ దేరు వోఁ బఱపె భాస్కరసూతికి సమ్ముఖమ్ముగన్. 72

అర్జునుఁడు చిత్రాంగదప్రభృతికురుకుమారుల సిర్జించుట.

వ. ఇవ్విధంబున వృషభంబున కాదికొనుబెబ్బులియునుంబోలె రాధేయుఁడెస నడచు
కవ్వడిం గని చిత్రాంగదుండును జిత్రరథుండును సంగ్రామజిత్తును దుష్ప్రిహుం

---

1 నేచి మాతంగ...వికర్ణదుర్ముఖప్రముఖ. 2 రథ; ఘట...సుందర సిల్చి కట్టెనిరి; ముందర గట్టి మై నిలిచి. 3 జూచితె (నిం దిదె), యాఁడఁ...నితని (వీని) తోడ. 4 యాతని ...దేరు వే నడపె.

డును జిత్రసేనుండును వివింశతియును దుర్ముఖుండును దుర్జయుండును వికర్ణుం
డును శత్రుంతపుండును దుశ్శాసనుండును లోనుగాఁ గలకురుకుమారవర్గంబు
నిరర్గళప్రకారంబు లగురథచిత్రప్రచారంబులు మెఱయ మొనకుం దలకడచి
చటులపటుబాణవేణికాపరంపరలు నిగుడ నొక్కపెట్టి కవిసిన నతండును
గుణధ్వని తంత్రీనాదంబుగా నావిండ్లవా రొత్తుకారుగా గాండీవంబు వీణగా
వినోదంబు సలిపె నట్టియెడ విరాటపుత్రుండు. 73

క. తలమీఁది నిశితశరమం,డలిఁ గప్పెం బార్థు నుత్కటక్రోధమునఁ
విలు విఱుగ నేసి యతనిం, దొలఁగంగాఁ జేసె నరుఁడు దోర్బలలీలన్. 74

క. [1]ఇంతయుఁ గనుఁగొనియును శ,త్రుంతపుఁ డోసరిల కాజి దోహల మలరం
గాంతేయుతోడఁ దలపడి, వింత లయినకూర్మనఖరవిశిఖము లేసెన్. 75

వ. అర్జునుండును. 76

క. సూతుఁ బదింటను నైదిట, నాతనియంగంబు నొంచి యంత నిలువమిఁ
[3]ఘాతఘునశరము వేకొని, యాతల వెడలంగ నేసి యసువులఁ బాపెన్. 77

తే. ఇట్లు శత్రుంతపునిఁ ద్రుంచి యివ్విధమున
నొక్కఁ డొక్కఁడ తలపడు టుడుపఁ దలఁచి
వివిధబాణపరంపర వెల్లిగొలిపె
భయరసమువట్టు పెట్టునఁ బగఱు వాఱ. 78

క. అందఱు రథికులు పఱవఁగ, నిం దేటికి మున్ను వచ్చి [3]తిస్సీ యని సం
క్రందనసుతు మార్కొనియెఁ ద,గం దెగి సంగ్రామజిత్తు గర్వోద్ధతుఁ డై. 79

క. తలపడి వాలమ్ములు పై, నల వేర్వడ నినుచుటయును నలుక వొడమినం
దల దునిమి వైచె నాతని, బలసూదనసూనుఁ డొక్కపటు [4]భల్లమునన్. 80

తే. అపుడు రాధేయుఁ డిమ్మెయి ననుజుపాటుఁ, జూచి యేనుంగునకు సిల్లుసూపినట్లు
కవిసి హయముల మత్స్యభూకాంతుతనయు, నేసి పండ్రెండుశరములనేసె నరుని. 81

ఉ. కేసరివిక్రముండు కపికేతనుఁ డత్తఱి వైరివీరసం
త్రాసకరప్రకార మగుదర్వ మెలర్పఁగ బాణజాలవి
న్యాసమునఁ వెసం బొదివె నర్కసుతుఁ గరుడుండు పాము ను
ద్భాసితపక్షుఁ డై పొదువుభంగి సురావలి పిచ్చలింపఁగన్. 82

క. ఇరువురు వీరులు ని ట్లొం,[5]డొరువులఁ దలపడుట సూచి యుత్కట మగున
చ్చెరువాటుఁ గొతుకంబు న,డర నూరక యుండె నయ్యిడం గురుసేనల్. 83

మ. ప్రళయాంభోధరముక్తసాంద్రవిసరత్సాపాణవర్షంబు మి
క్కిలి యై శైలముఁ గప్పునట్లు నరు నత్యుగ్రాస్త్రసంతాన మి

---

1 అంతయుఁ...దోహల మడరం. 2 ఘాతఘునశరము చేకొని; ఘాతశర ముద్ధతిం గొని, యాతత వేగమున నేసి. 3 రిస్సీ. 4 బాణమునఁ. 5 డొరులం...యుండి రయ్యిడం గురువీరుల్.

ట్టల మై కప్పినఁ దీవ్రమారుతము గాఢవ్యాప్తిజీమూతమం
డలిఁబోలెఁ విరియించె భానుజుఁ డవష్టంభోజ్జ్వలాకారుఁ డై. 84

క. విల్లును దానును శిఖ రా,జిల్లఁగ వెలుఁగొందువహ్ని చెలువంబున శో
భిల్లుటఁ గని కురుసైన్యము, లెల్లను దూర్యములు మ్రోయ నేడ్తెఱఁ జెలఁగెన్.

క. రవితనయుబాణములు వా,సవనందనుఁ బొదివినపుడు సంతోషముఁ ద
ద్విధాస్త్రము లాతనిపైఁ, గవియ విషాదంబు నొందుఁ గౌరవసేనల్. 86

వ. ఇవ్విధంబున నేఁ ట్లాడుచుం గదిసి గాండీవి కర్ణున కి ట్లనియె. 87

ఆ. సభలఁ బలుకు దీవు సరి [1]లేరు నా కని, యిదె రణంబు వచ్చె నెల్లవారి
కెఱుఁగవచ్చు దీనఁ బెఱచోట రజ్జైన, యట్లు పూరగింప నగునె యిచట. 88

క. మాటలు పె క్కాడితి వీ,పోటుమగలు వినఁగ నింకఁ బోవుట దగ దె
ప్పాట నది గాక తమ్ముని,పాటును గన్నారఁ గంటి పాఱకు మింకన్. 89

ఆ. పలుక వచ్చుఁగాక పలికినయట్టుల, చేయ వచ్చునెట్లు దాయ యొందుఁ
బోయె దట్లు ద్రుపదపుత్రిక[2]ఁ బఱుపంగఁ, గాంచి నగినఫలము గందు గాక. 90

క. ఏ నపుడు ధర్మపాశా,ధీనుఁడ నై కోపమునకు దీ కొనరింపం
గా నేరకున్న మెయిమెయిఁ, బో నయ్యెం గాక యింకఁ బొమ్మా యిచటన్. 91

వ. అనిన విని రాధేయుం డి ట్లనియె. 92

ఉ. అప్పుడు ధర్మహానికి భయంపడి [3]నిల్చితివో కడంకతో
నిప్పుడు వచ్చినాఁడ విట యెల్లను జేయుదుఁ గాక యన్నపైఁ
దప్పు ఘటించి నీవు నొకతాలిమి గల్గినవాఁడ వై నెపం
బొప్పినఁ జెల్లె నీదునిలుపోపును జూతము గాక యిచ్చటన్. 93

క. సమయంబు నడపినను రా,జ్యముభాగం బీరె [4]యెట్లు ననునాస నర
ణ్యమున వసించితి గాక ని,జమునకు నీయందు ధైర్యసారము గలదే. 94

క. మును నీ వచట నచటఁ జే,సినబంటుతనంబు లెల్లఁ జెప్పఁగ విందుం
గనినఁ గదా నమ్ముదు నవి, యనుమానము నాకు నీభయస్థితిఁ గనుటన్. 95

## కర్ణార్జునుల ద్వంద్వయుద్ధము.

వ. అనుచు వాలమ్ములు గురిసిన నర్జునుండును [5]గుపితుం డై గాండీవవిక్షేపక్షోభిత
సభోభాగుం డగుచుం గానీనుపై నానానిశితవిశిఖంబులు నినిచె న ట్లయ్యిరువు
రును దేవాసురసంగ్రామసాదృశ్యవిక్రమప్రక్రియం బొలిచి రట్టిసమయంబున.

క. రవిదీప్తులు సొర నేరమిఁ, గవిసెం జీఁకట్లు పవనుగమనం బడఁగెఁ
వివిధాస్త్రంబుల నంబర, మవిరళముగఁ బొదువఁబడుట నద్భుతభంగిన్. 97

ఉ. అప్పుడు కర్ణుసైన్య మమరాధిపనందనుఁ జుట్టు ముట్టఁ దే

---

1 నాకు లే రని. 2 నొలువంగ. 3 నిల్చితివో...నినిలువు (పు) నోపును. యనుచు నాసమెయి నర...ధర్మసారము. 4 బ్రీతుం డై.

రుప్పరవీది మై వలయ మొప్ప వెసం బఱిపించి క్రీడి పెం
గుప్పలుగా రథావలిని ఘోటతతిం గరిరాజిఁ గూల్చుచుం
దప్పక భానుసూనుమెయి దాఁకఁగ నేయుచు నుల్లసిల్లినన్. 98

వ. రాధేయుండును. 99

తఱిమి పయి నడరుటయు విలు, విఱుగంగా నేసె నరుఁడు విక్రమలీలం
గొఱఁతవడ నీక కర్ణుఁడు, మెఱుఁగు లడరుశక్తి సురలు మెచ్చుఁగ వైచెన్. 100

ఆ వైచుటయును సవ్యసాచియుఁ గౌరవుల్, విస్మయంబుతోడివెఱపు వొంద
నధికరయము మెఱయ నది వెక్కుదునియలు, చేసె నంతరమున శితశరముల. 101

వ. అట్టియెడ నినతనయు మన్నించుజోదులు దెగి [1]పయిం బడినఁ గ్రోధారుణనయ
నపల్లవితంబును దంతకాంతి స్తబకితంబును గుంభస్థలఫలితంబును నగుతదీయ
కరటి ఘటావికటవిటపిపటలంబు నాత్మీయవిశిఖవ్యాపారమహావాతంబునఁ
బడలువడం గూల్చి చండమూర్తి దాల్చి శోభిల్లుబీభత్సం గని యతండు
బొమముడివడ నెక్కొని వే ఱొక్కవి ల్లెత్తికొని. 102

క. తురగముల నాలుగిట ను, త్తరు నాఱిట నెనిమిదిట రథముఁ బడిటను వా
నరు నఱువదిశరముల న,న్నరునంగంబులను బెలుచ నాఁటఁగ నేసెన్. 103

వ ఇత్తెఱంగున. 104

సీ. రోషంబు భీషణరూప మై చెలు వొంద నతులకేతువు శిఖ యై వెలుంగ
శరజాలములు పటుజ్వాల లై నిగుడ నర్కతనూభవోగ్రాగ్ని [2]ప్రజ్వరిల్లు
సుద్ధతి సైఁపక యుజ్జ్వలదివ్యపతాక మెఱుంగు గా దళితధరణి
రథనేమిరవము గర్జనము గ శరపరంపరలు ధారలు గాఁగఁ బరఁగి యడరె

ఆ. నర్జునాంబుదం బనన్యసామాన్యస,ముద్యమమున ముఖపయోరుహాముల
కాంతి దఱిఁగి యపుడు కౌరవసేనాస,రోవరంబు దీనభావ మొంద. 105

క. వెండియు నుడుగక రవిసుతుఁ, డొండొండ నిశాతసాయకోత్కరము సము
ద్దండతఁ బై నించిన నా,ఖండలనందనుఁడు గెంపు గనుఁగవఁ గదురన్. 106

క. శిరము లలాటంబును గం,ధరమును బాహువులు నురము దండడి ప్రయ్యన్
గిరిపైఁ బిడుగులు దొరఁగెడు, పరుసున దృఢదీప్తశాతభల్లము లేసెన్. 107

క. అతిమునఁ నంగము లెల్లను, నుఱుముగ ని ట్లుడరు నర్జునునియమ్ములకుఁ
బెఱ చఱచి సూతపుత్రుఁడు,పఱచెఁ బుడమియద్రుపమత్స్యపటసుతుఁ డార్వన్.

వ ఇట్లు కర్ణుండు [3]గయ్యంబు విడిచి పాఱినఁ బార్థుండు దేవదత్తంబు పూరించి
యుత్తరున కి ట్లనియె. 109

క. వీఁ డొకఁడు కురుబలంబున, వాఁడిమగం డనఁగ జాలువాఁ డిబ్బంగిం

---

1 తఱిమి పయిం. 2 ప్రజ్వరిల్ల. 3 కయ్యంబున లజ్జ విడిచి.

బో ఁడిమి నెడియొను ద్రోణుల, వే ఁడిమి [1]యిట మనకు మునుము వి క్ర మమునకున్.
వ. అనుచు వీరావేశంబున ఁ గౌరవానీకంబు నాలోకించునప్పు డు త్తరుండు. 111
ఉ. వె క్క-సపాటు భీతియును విహ్వలభావము నొంది యి ట్లను
న్నిక్కి-లి యైన [2]శౌర్యమును నిర్భర తేజము నంత కంత కి
ట్లె క్కె-డులావు ఁ జూచి మది యెంతయు బెగ్గిలె మీను చేష్టలం
ద క్కె- నశక్య మింకిట రథవ్యవహారము నిర్వహింప ఁగన్. 112
ఆ. పుట్టినంతనుండి [3]యిట్టివి యొన్న ఁడుఁ, గాన నెందు నట్లు గాన చోద్య
మంది యంతరంగ మవశత ఁ బొందిన, కతన నింద్రి యములకడ ఁక ద క్కె-. 113
తే. అనిన ఁ గొండొక న వ్వాలయంగ ఁ జూచి, యింద్ర నందనుఁ డాతని కిట్టు లనియె
నేను గలుగంగ నీ కేని యెలమివాహ,నముల కుబ్బుగ సం[4]చోదనంబు సేయు.
క. అనుటయు నాతఁడు దగ నూ,ల్కొ-నినం దా నుదితనినదకోదండుం డై
యనితరసులభోద్యమముగ, ధనంజయుం డిట్టు లను నతనితో మఱియున్. 115
క. అరుణాశ్వంబుల ఁ బూనిన, యరదంబున వీ ఁడె నిడుపులగుచేతులు బం
ధురకంధరంబు వెడలుపు, టురమును నై ద్రోణుఁ డొ ప్పె ను త్తర కంటే. 116
వ. అని చూపి వెండియు ని ట్లనియె. 117
ఆ. సకలకురుకుమారచాపశిక్షాచార్యుఁ, డాజిదుస్సహుం డు సాంగవేద
వేది నీతిశాస్త్రవిదుఁడు దివ్యాస్త్రకో,విదుఁడు సుజనహితుఁడు విమలబుద్ధి. 118
వ. అని యగ్గించి. 119
క. తనతనయుకంటె నెమ్మన,మున నాకుం గూర్చు [5]భావమున గురులకు మా
ర్కొ-నియెదము రాచధర్మం,బునకీడునఁ జేసి యింత వుట్టఁగ వలసెన్. 120
చ. ఎదురుగఁ బోవ నిమ్ము రథ మీతని తేరికి నన్న నాతఁడుం
బదిలముతోడ రథ్యములపగ్గము [6]లేడ్తెఱ నూలుకొల్పి యు
న్నదగతి నట్ల చేసిన నమానుషవిక్రముఁ డైన ద్రోణుఁడుం
గదిసి యిభం బిభంబుఁ జెనకిం జనుదెంచినలీల వచ్చినన్. 121
వ. నరుఁడు నమస్కరించి గురున కి ట్లనియె. 122
క. అడవులఁ బెద్దయుఁ గాలం, బిడుములఁ గుడిచితిమి మాకు నిది దటే యని యి
ప్పుడు వచ్చితిమి విపన్నుల, యెడఁ గృప సేయుటయ లెస్స [7]యీ రలుగకుడీ.

అర్జునుఁడు ద్రోణాచార్యులతో యుద్ధంబు సేయుట.

క. మును వెఱతు నేయ మీరలు, నను నేసినఁ గాని యనుడు నాకేశసుతుం
ధనురాచార్యం డిరువది, సునిశితభాణముల నేసెఁ జూపఱు వొగడన్. 124

---

1 యిఁకమీఁద మనకువిక్ర. 2 ము స్వరుస నిర్భర...ట్లెక్కడు. 3 యిట్టిది...టాడనట్లు గాన...యంతరంగ మిప్పు డవశతఁబొందిన,...(కణఁక(యఁడిగె)దటేఁగె). 4 బోధ 5 బాపమున. 6 లేర్పడ...గదలి. 7 యిపు డలు.

ఆ. అర్జునుండు వాని నన్నింటి నడుమన, తునియ సేయుటయును ద్రోణుఁ డడరి
శతసహస్రసంఖ్య శరములు గప్పిన, నతఁడు నతనిఁ గప్పెఁ బ్రతిశరముల. 125

చ. అతిరథు లస్త్రశస్త్రవిదు లద్భుతబాహుబలుల్ పరాక్రమో
ర్జితయశు లిట్లు దాఁకి గురుశిష్యులు గౌరవసేనలోనిభూ
పతిసుతకోటికిఁ వెఱఁగుపా టొనరించిరి బాణజాలసం
వృతగగనాంగణం బగునవీనమహాహవ[1]విక్రమంబునన్. 126

వ. అట్టియెడఁ గురుసైన్యంబుజనంబులు. 127

క. [2]గురుఁ డొక్కరుండపు దక్కఁగ, నరుఁడు గడఁగినపుడు మార్కొనం జాపధరుం
డొరుఁడు గలఁడె మఱి వెదకిన,హరుఁడు గలం డింకఁ గలుగు ననరా దెందున్. 129

క. ద్రోణుఁడు రయమున నేసిన, బాణము లెడతెగక యొక్కబాణమపోలెఁ
శ్రేణి యయి వోవఁ బార్థుఁడు, రేణువు గావించుఁ గంటిరే చిత్రగతిన్. 130

క. గురుశరములు సితపక్షు, స్ఫురణంబున నంచపిండుపొలుపు వహించెఁ
నరుబాణతతి ఘనావలి, కరణి మిగుల నొప్పె నల్లగఱులచెలువునన్. 131

వ. అనుచుం గనుంగొను చుండ. 132

శా. శ్రావ్యం బై చెలఁగఁ గభీరమధురజ్యానాద ముద్దామవీ
రవ్యాపారనిరూఢతం బ్రతిశరారంభంబు మర్దించుచుఁ
సవ్యప్రౌఢి దృఢాపసవ్యగతి నాశ్చర్యంబుగా నేయుచుఁ
దివ్యాస్త్రంబులఁ బోరి రిద్దఱును సాదృశ్యం బదృశ్యంబుగన్.

వ. ఇంద్రాగ్నివాయువరుణైవత్యంబు లగుశరంబులు గురుం డేసిన నరుండును
దత్తద్దేవతాకంబు లగునంబకంబులఁ బ్రతిహతంబులు నేయుచు వచ్చె నయ్యి
రువురుఁ బ్రయోగించు సాయకంబు లంతరిక్షణంబున దలంపై సంతమసంబు గలిగి
యునికి నేబాణం బెక్కడఁ బాఱుటయుం దోఁప కుండె నట్టియెడఁ గుంభ
సంభవుబలంబు సరభసంబుగా నతని కడ్డంబు సొచ్చిన విచ్ఛిండు ప్రేల్మిడిం
బొడినేసి సకేయూరంబు లగుబాహుదండంబులను సకుండలంబు లగుకర్ణపా
శంబులను సకిరీటంబు లగుశిరోభాగంబులను భూభాగం బలంకరించి యప్పు
డావహిల్లిన రుధిరసాగరంబునకు రత్నాకరత్వం బలవరించె నిట్లు దుర్జయుం
డగునర్జునుండు సైన్యంబు ద్వైన్యంబు నొందించుచు నాచార్యునకు భరం
బుగ నేఁ ట్లాడు చున్నం జూచి యతండు విస్మితుం డై. 133

క. అర్జునుని నాహవంబున, నిర్జింపఁగ [3]నగునె ఫాలనేత్రున కైనం
బర్జన్యసుతుఁడు శరవ,ర్షోర్జితమూర్తి యగు టరయ నుచితమ కాదే. 134

వ. అని మఱియును దగినపలుకుల నగ్గింప నిలింపనికరంబు. 135

తే. ఇంతప్రొద్దు కిరీటికిఁ బ్టెదుర నిలువ, వెఱవ కున్నప్డు ద్రోణుండ వింటివాఁడు

---

1 విభ్ర. 2 నరుఁ...గురుఁడు...మాఱుకొనఁ జాప...(మఱి గలఁడె వెద). 3 వశమె.

నల్లవో తనయున్న సేనకు నొకండ, బలిమిఁ దలమీఱునే యిట్లు నిలువ వలదె.
మ అనుచుండం ద్రిదశేంద్రసూనుఁడు రయం బత్యంతఘోరంబుగా
ఘనశాతోజ్జ్వలదుర్ని వారవిలసత్కాండంబులఁ ద్రోణువా
హనసూతధ్వజదేహముల్ వొదివె ని ట్లస్త్రాబ్ధినిర్మగ్నుఁ జే
సిన హాహానినదంబు లొక్కమొఁగి జేర్చెఁ సర్వసైన్యంబులన్. 137
క. ఈమెయి నిజజనకుభుజో,ద్దామబలము దోడుతోడఁ దఱుఁగుటయు రథ
స్తోమంబుఁ దాను నశ్వ,శ్రామ వెసం దాఁకె బాండుతనయునితోడన్. 138

అర్జునుఁ డశ్వత్థామతో యుద్ధము సేయుట.

చ. అతఁడును దీవ్రబాణముల నాతనిఁ గప్పుచు మారుకొన్న నా
శతమఖవృత్ర సంగరముచందము దోఁచె వడిం జటచ్చటా
యితరవ మప్పు వేణువులనేర్చుదవానలు మ్రోఁతభంగి ది
క్తతిఁ బరఁగెఁ మహాద్భుతము గౌరవసేనకు నావహిల్లఁగన్. 139
వ. అట్టియెడ. 140
చ. ఉఱుక నరుండు ద్రోణసుతుయుగ్యములఁ వెస నొంచె నాతఁ డుం
దెఱపి యొకింత గాంచి ఘనతీవ్రశరంబున నారిఁ ద్రుంచి క
న్నిఱిపినమాత్రలోన నతనిం బటుబాణచతుష్కయుగ్మ మే
ర్తెఱఁ దొడి మార్వి గ్రమ్మఱ ఘటించునెడఁ వడి నేసి యార్చినన్. 141
క. కురుసేనలోన నిట్లె,వ్వరుఁ జేసిన వారు లే రవార్యభుజావి
స్ఫురణోద[1]గ్రుండు గదే, గురుపుత్రుం డనుచు నమరకోటి నుతించెన్. 142
చ. చిఱునగ వొప్ప గాండివము సెచ్చెర సజ్యము సేసి సేన లు
క్కఱి రభసంబుమై నడరెఁ గవ్వడి ద్రౌణియు నీడఁబోక య
త్తఱిఁ దఱుమంగ నస్త్రములు దందడి [2]మారొక్కని మండుచుండెఁ జి
చ్చఱపిడుగుల్ వడిం దొరఁగుచాడ్పున నంబరవీథి నుగ్ర మై. 143
వ. ఇవ్విధంబున ధనంజయుం[3]డు రయంబున నేయ వేగంబున నేయు ద్రోణతనయు
తూణీరంబులు శరశూన్యంబు లయ్యెఁ దనతూణీరంబు లక్షయబాణంబు లగు
టం జేసి యంతకంతకు నతిశయిల్లుపెల్లున నేయుచు నధికుం డగునప్పాండవమ
ధ్యముం గనుంగొని కృపాచార్యుండు సెంగటిం దలమోఁపిన. 144

అర్జునుఁడు కృపాచార్యునితో యుద్ధము సేయుట.

క. గురుపుత్రునిరథము విడిచి, సరభసముగ నందు సవ్యసాచి గవియుడుం
దిరమై యాతఁడు శితశర,పరంపరలు గురిసె నుగ్రబంధుర[4]గతులన్. 145
వ. పాండుపుత్రుండును జిత్ర[5]సంచారంబుల మెఱయుచు.

---

1 గ్రుఁడు గదె యా, గురు. 2 దారొక్కని...జి, చ్చుఱు...చొప్పున నంబర. 3 డేయు వేగంబున నేయుటయు ద్రోణ. 4 భంగిన్. 5 ప్రచారం.

క. పటువిశిఖపం క్తి [1]యత్యు,త్క టరయమున నిగుడఁ జేయఁగా నవ్విధ మూఁ
దుట యైన మండె దీప్తో,ద్భటభంగిఁ గృపానలంబు బలములు వొంగన్. 147

వ. ఇట్లు [2]మండి శిఖిఁబో లెడికనకలి ప్తఘునబాణంబు వనచరకేతువుం దాఁకించి వేఁడిమి సూపి వివిధాస్త్రజ్వాలలు గవియించి దిక్కు లు సెలంగ నార్చినం గోపంబున నాటోపంబు మిగిలి బలసూదనసూనుం డతనికేతనంబు దనిమి తరణికిరణానుకారపారంగతంబు లగునారాచంబులు దదీయాంగంబుల నినుపం దొడంగిన రథచక్రరక్షకు లగుచంద్రకేతుండును జిత్రాశ్వుండును మణిమంతుం డును మంజుమాళియు హేమవర్మయును సురథుండును సుషేణుండును నరిష్టుం డును సుకేతుండును నుక్కు మెఱయ నొక్కటం దాఁకిన. 148

ఆ ఉన్ని వెడఁదవాతియమ్ము లద్భుతముగ, నొక్కముష్టిఁ దొడిగి [3]గ్రక్కనంగ
నతఁడు లీలఁ దునిమె నందఱితలలును, ఘోరభంగి రక్తధార లెగయ. 149

సీ. తునిమి తోడన యొక్కసునిశితశరమునఁ గాఁడియు రెంట నక్షములఁ ద్రుంచి
హరుల నాల్గిటఁ జంపి యాలంపు[4]ఁగోలతో నొగలు మూఁ డమ్ముల నుగ్గుసేసి
ధనువును సూతునితలయుఁ జెఱొక్కట నఱికి లోచనముల నవ్వు నెఱయఁ
గృపుని నాలోకించి క్రీడి తద్వక్షఃస్థలంబునఁ గ్రూరభల్లంబు నాఁట

ఆ. హతరథుండు నిపతితాశ్వుండు సంఛిన్న, చాపుఁడును నిక్తసారథియును
నయ్యె నొచ్చియును భుజార్గళసంరంభ, మతిశయిల్ల శక్తి నతఁడు వైచె. 150

ఉ. మండుచు [5]వచ్చుదానిఁ బదిమార్గణముల్ గొని వేగ మొప్ప నా
ఖండలనందనుండు గడికండలు సేసినఁ జూచి యప్పు డా
తం డుడివోక లేక సమదంబున ఖడ్గము ఖేటకంబు ను
ద్దండతఁ గొంచుఁ దేరు డిగి తాఁ గవిసెఁ రయ ముల్లసిల్లఁగన్. 151

వ. ఇట్లు గవిసిన. 152

క. పలుకయు వాలును నింతిం,తలు దునియలు సేసె బాణతతిఁ బొండవుఁ డి
ట్టల మైనవెఱఁగుపాటున, నిలిచి కృపుఁడు ద్రోణపుత్రునిరథం బెక్కన్. 153

ఆ. అప్పు డే పడంగి యన్ని సేనలు భీష్మ, రథముపొంత కొదిఁగె రౌద్రరసవి
నోది యైనయర్జునుఁడు ధనుశ్శాలన,దీప్తమూర్తి యగుచుఁ దిట్టకుఱికె. 154

వ. ఇత్తెఱంగున నుఱక తఱియ నుఱికిన. 155

క. బలములు దొరలుఁ బొదివి సం, కుల[6]యుద్ధము సేయ గ్రోధఘోరాకృతి యై

---

1 యం దు,త్క టం...యై మండెం దీప్తో. 2 మండెడు శిఖివోలెఁ గనలి దీప్తఘున ; మండెడు శిఖిబోని కనకదీప్తఘునబాణంబులఁ గపికేతువుం...దిక్కు లు (గలంగ) పెల్లగిల్ల...నొక్క మెయిం దాఁకిన. 3 యంక్కు మెఱయ...ధార లులియ. 4 టెలుఁగుతో...తలయుం (జేతో క్కటి) నొఁొక్కటి. 5 బోవుదానిఁ...వోక యెక్కుడుమదంబున ; వోక వెక్కసము దనర్పఁగ. 6 సమరము.

యిలఁ బ్రోవుగఁ జతురంగం,బుల వ్రేల్మిడిఁ బొండురాజపుత్రుఁడు గూల్చెన్.

ఉ. చేతులతీఁట వో నిటు ల శేషబలంబుల నుగ్గునేసి మాం
సాతతపంక మై బహువిధాయుధమానము లొప్పఁ జామర
వ్రాతము ఫేనభంగి గ నిరంతరవీరశిరస్సరోరుహా
స్థితవిభూతిఁ బొల్చునది సేసె రణస్థలియందు నెత్తుటన్. 157

తే. ఇట్లు కౌరవానీకంబు నెల్లఁ గలఁచి, యూడి భీష్మునిదెసఁ [1]బోవ్రుక్రీడిఁ దాఁకెఁ
గొండతోఁ దాఁకుతగరునుద్దండవృత్తి,దోఁప వృషసేనుఁ డాహవదోహలమున. 159

వ. విజయుండును.

తే. భల్ల మొక్కటి నాతనివిల్లు దునిమి, యైదునారసములు వక్షమూడ నేసె
నతఁడు సైరింప రానినొ వ్వడరుటయును, బెగ్గలంబున నరదంబు డిగ్గి పాఱె. 161

వ. అట్టియెడ దుశ్శాసనశకునిదుర్ముఖవివింశతి[2]వికర్ణులు దన్నుం బొదివికొనిన వా
రలరథరథ్యకేతువర్మంబులు జర్జరితంబులుగా నేసి గాసిచేసిన నందఱుం గనుక
నిఁ బఱవం దొడంగినఁ బార్థుండును బ్రహాసోల్లాసభాసి యగుచు నుత్తరుం
గనుంగొని. 163

తే. కనకమయతాలకేతువు గ్రాలఁ జిరత,టిల్లతాలీలఁ గలిగి శోభిల్లునంబు
దంబుచాడ్పున సురనదీతనయుఁ డున్న,వాఁడు సూచితె మత్స్యభూవరతనూజ. 164

### అర్జునుఁడు భీష్మునితో యుద్ధంబు సేయుట.

క. బలువిడి [3]మనదివ్యాస్త్రం,బులచవి సూపంగవలయుఁ బో నిమ్ము రథం
బలసగతి నతనిదెస కని, పలికిన నతఁ డట్ల చేసెఁ బరమప్రీతిన్. 165

ఉ. శాంతనవుండు నప్డు నిజశంఖము గౌరవరాజసైన్యముల్
సంతస మంద నొత్తుచు ససంభ్రమలీల నెదుర్కొనంగ దు
ర్దాంతభుజాబలప్రకటదర్ప మెలర్ప నరుండు నొత్తె ది
గ్దంతినికాయకర్ణపుట [4]దారణవిత్తము దేవదత్తమున్. 166

తే. మలసి అంకెలు వైచుచు మాఱుకొనిన
వృషభములభంగి నక్కురువృషభు లిట్లు
సమదగతిఁ జేరునెడఁ జూచి రమరు లర్థి
ననిమిషత్వంబు దమ కప్పు డచ్చుపడఁగ. 167

వ. ఇవ్విధంబునం గనుంగొనుచు వారలు దమలోన. 168

క. మనలను దానవులను గడ,చినయవి భుజబలము లస్త్రశిక్షావిధముల్
గొనియాడఁ గొలఁది గా [5]దీ,తని నాతఁడ యతని నితఁడ తగుఁ జెనయంగన్.

---

1 బోవ. 2 వికర్ణులు మొదలుగాఁ గలదొరలు...బ్ర (హాసో)హర్షోల్లాసభాసురముఖుం డగుచు. 3 నాదివ్యా. 4 దారుణవృత్తము. 5 దీ,తని కాతఁడ యతని కితఁడ తగుఁ.

సీ. అనుచుండ సైన్యంబు లార్పులుఁ బెడబొబ్బలును దూర్యనాదంబు[1]లుల్లసిల్లఁ
జేర్చి యొక్కుమ్మడి భీష్ము నగ్గింపంగ నతఁడు నిశాతబాణాష్టకమునఁ
బడగపై హనుమంతునొడలను బహుశరంబుల నందుఁ జెలఁగెడుభూతములను
దశవిశిఖములరథ్యములను సారథి నేసె వాసవియును నెసక మెసఁగు
తే. నగ్గలిక గాండివంబు చక్రాకృతిప్ర,కాశవహ్నిస్వరూపత గలిగి విడుపు
తెఱపి గానంగ రా కుండ మెఱసి యొప్పు, సాంద్రసాయకతతి నాకసంబు గప్పె. 169

తే. [2]అర్జునుండు గవించిన యంప మూడ, మంచు దళముగఁ గప్పినమార్గణాంశు
జాలముల వెస విరియించె శాంతనవప,తంగుఁ డుద్యోతమానప్రతాపలీల. 170

క. అమరేంద్రతనయుఁ డుగ్రా,స్త్రములు [3]వడిం గురియుఁ గురియుఁ దరమిడి వానిం
దుమురుగఁ జేయుచు వచ్చెను, సమరోల్లాసంబు మెఱయ శంతనుసుతుఁడున్.

క. అర్జునుఁడు దివ్యబాణ,స్ఫూర్జితదోశ్శక్తి దనకుఁ జూపిన నతఁ డ
త్యూర్జితబలుఁ డై నియమో, పార్జితఘోరాస్త్రవితతిఁ బ్రతిహతిఁ జేసెన్. 171

క. కవ్వడి యెమ్మెయి నేసిన, నవ్విధమున [4]నాశరంబు లన్నియు దాఁదా
దవ్వులన నిలువరింపఁగ, వివ్వచ్చుఁడు గినిసి యేసె విలు విఱుగంగన్. 172

మ. తనకోదండము ఖండితం బగుడుఁ గ్రోధంబార మందాకినీ
తనయుం డప్పు సటాంవిలుంఛనసనుద్యత్కోపసింహాకృతిఁ
ధను వొం డుద్ధతలీల నెత్తికొని యస్త్రశ్రేణిఁ బర్వించె న
ర్జునుపైఁ దాఁకిరి చక్రరక్షకులు నార్పుల్ నింగి ముట్టఁ వడిన్. 173

చ. విజయుఁడు వారినెల్ల నొకవ్రేల్మిడిఁ ద్రుంచియు భీష్మసాయక
వ్రజము నడంచియుఁ రథమువాజుల నొంచియు నాజికేళియం
దజితవిలాసముల్ మెఱయ నప్పుడు విస్మయ మందు చుండెఁ గుం
భజముఖయోధవీరతతి ప్రస్తుతి సేసిరి సిద్ధఖేచరుల్. 174

క. కొండొకయెడఁ గని శాంతన,వుం డాఖండలతనూభవునిడామూఁ పు
ద్దండభుజబలము మెఱయఁ బ్ర,చండాస్త్రకృతము సేసె సరభసవృత్తిన్. 175

చ. కినుక మనంబునం గదిరి క్రీడి పితామహుఁవిల్లు వ్రేల్మిడిం
దునిమి [6]నితాంతగాఢరయదోర్విభవంబున నొండువిల్లు గై
కొనియెడుసందునఁ నినిచేఁ గ్రూరశరంబు లురంబునందు గ్ర
క్కున నతఁ డొల్లఁ బోయి రథకూబర మూఁతగ నిల్చె సోలుచున్. 176

క. కనుఁగొని సూతుం డరదము, గొనిపోయెం దొలఁగ నపుడు కుంతీతనయుం
డనిఁ దనివి సనక గుంపులు, గొని యున్నెడ లరసేఁ గలయఁ గురుసైన్యమునన్.

---

1 లును జెలంగ...రూపత గడల విద్రువ (వ). 2 అర్జునుఁడు గవించిన యంపమూఁడు. 3 వడిం దొరుఁగఁజేయ ; వడిం గురియ నడుమఁ. 4 నారసంబు లన్నియు నతఁడుఁ. 5 విలుం (ట) తను. 6 నిశాతకాండరయ.

వ. ఇ ట్లట్లైత్తి చూచి గాండీవంబు దొడసి గుణంబు సారించి కవదొనలు బిగియించి.

క. ఆచార్యసూర్యతనయకృపాచార్యప్రభృతిరథికు లందఱు [1]దస్నుం
జూచుచు నుండఁగ నద్దెస, కేచి భుజాబలము మెఱయ నింద్రజఁ డరిగెన్. 179

వ. అప్పు డశ్వత్థామ గర్ణున కి ట్లనియె. 180

ఆ. [2]వీఁడె వచ్చు చున్నవాఁడు పార్థుఁడ మన, మేమి సేయువార మీవు దక్క
నొరులు నిలువరింప నోపెడువారు లే, రోట లేక తాఁకి యోగ్యవలయు. 181

క. అని తను నుల్లసితమాటకుఁ, గినిసి యినతనూజుఁ డేను గ్రీడి నిచట మా
ర్కొనువీఁకఁ గన్నులారం, గనుఁగొనుమీ నిలిచి యనుచుఁ గవిసెం బెలుచన్.

క. దొరలును సుభటులుఁ గర్ణుని, యనదమునకు మున్న పొడివి రర్జును నచటం
గరి [4]సొచ్చుతుంగమడుపున, పరుసున మెఱ చాఁపకట్టు వడియె నతనిచేన్. 183

తే. ఇవ్విధంబునఁ బోరెడు నింద్రతనయు, నుక్కుఁలావును నంతంత కెక్కుఁడయ్యె
[5]నలసిమేనులు దూలాడ నిలిచి రంత, నంత నయోధముఖ్య లాహవముదక్కి.

వ. అట్టియెడ నుత్తరుండు నరున కి ట్లనియె. 185

చ. [6]ఉసుకువ లేనికయ్యమున కోర్వఁగ వచ్చునె నాకు డప్పి వు
ట్టెడు నొకమాటు నాగ్రహము డింపవు నీవును జక్కఁ నేసి ప
చ్చడి గలపంగ వెండియును జండితనంబున వచ్చి వచ్చి పో
రెడు మొన లింకఁ జాల నొనరింప భవద్రథసూతకృత్యమున్. 186

వ. అనిన విని కవ్వడి నవ్వుచు నేను గలుగ నీకు నోహటింప నేల యంతియ వలసి
నం దురంగంబులఁ దోడు గడపెద నించుక సైరించి నిలువ వలయు నెల్లపను
లును జక్కనయ్యె రా జొక్కరుండు గొఱంత [7]యాతం డభిమాని మనలం
గని సరకు గొనఁ డిప్పు డున్నచందంబు మనతోడం దలపడం గడంగుట
దోఁచుచున్నయది తమ్ములు నాప్తభృత్యులు నిరుగెలంకుల నగ్గలిక మెఱసి
డగ్గఱి యున్నవా రని కౌరవేశ్వరునిగట్టి మోహరంబు సూపి యతనిం బురి
కొల్పి యద్దిక్కు డేరు వోవని మ్మనుటయు నతండును దలకొని యట్లు చేయ
నడరి యెడనెడ నడ్డపడుకురువీరులం జిఱునగవు గెడ నిగుడ మెఱుంగు
వాలమ్ములఁ దొలంగ జడియుచుం గదిసిన నమ్మేదినీవల్లభుండు.

## అర్జునుఁడు దుర్యోధనునితో యుద్ధంబు సేయుట.

క. పులి గోల వేసిన ట్టి,ట్టులపురయంబునఁ గడంగుటయుఁ దద్వాక్
స్థలమునఁ గిరీటి రెం డ,మ్ముల నాఁటఁగ నేసె బొమలు ముడివడఁ జుండన్.

---

1 మ్రొడ్డై; ప్రొవై. 2 చూడు వీఁడె వచ్చుచున్నాఁడు పార్థుఁ డే, మేమిసేయు... (వారలే, యోట లేక తాఁకి) వారు లే, రోర లేక తాఁకి. 3 మాడినఁ. 4 సొచ్చినతుంగమ డువు, పరు. 5 (సొలసి) మేనులు తూఁగాడ. 6 ఉడుగ వడేమికయ్యమున కోపఁగ. 7 యాతండు దురభిమాని.

. ఋతములఁ బెల్లు దొరఁగుశో,ణితధారలు మదముగా [1]వినిర్గళకరిమూ
కృతిఁ గవిసి యతం డేసెను, శతమఖసుతుఫాలతలము శాతశరమునన్. 189

తే. [2]రక్తధారయు వెడలంగ రశ్మి వెలుఁగఁ
బొలుచు బాలార్కచాడ్పునఁ జెలువు మిగిలి
ఫల్గునుండు ప్రతాపసంభరితమూర్తి
యగుచు శరకిరణంబులు నిగుడఁ జేసె 190

శా. వానిం దీవ్రశరంబులం దునిమి గర్వం [3]బెక్కఁ నానాస్త్రసం
తానంబుల్ గురిసెఁ సుయోధనుఁడు దుర్ధాంతాకృతిఁ గోత్రభి
త్సూనుండుం బటుసాయకోత్కరమునం జూసెఁ భుజాటోప మి
ట్లైనుం గేనుఁగుఁ దాఁకునట్లు సమరం బేపారఁగా నయ్యెడన్. 191

తే. హస్తిపురిఁ బేరు గల [4]మదహస్తి నెక్కఁ, క్రాలుకావలిరథములు గవియుదేర
నభ్రగజముపైఁ బర్జన్యఁ డనఁగ నంప,వాన పరఁగ వికర్ణుండు వచ్చి తాఁకె 192

ఉ వీఁక నెదిర్చి యిట్లు కురువీరులకుం బ్రమదం బొనర్చుచుం
దాఁకినఁ గ్రోధవేగసముదగ్రత నెట్టి చూడ్కిఁ జూచి వే
రాఁకలితోడ నున్నజనునాకృతి భీషణరేఖ యొప్పఁగా
వ్రేఁకనినారసంబు దొడి క్రీడి కరిఁ దృఢముష్టి నేసినన్. 193

ఆ ఫాలకుంభసంధిఁ బడి వాలమున [5]దెస, నుచ్చిపోవుటయును నుర్వి యద్రువఁ
గూలె నగ్గజంబు గులిశచండాహతిఁ, బడుమహానగంబుభంగిఁ దోఁప. 194

క. అరుణమణిమాలికావి,స్ఫురణంబున దంతితనువు సూడఁగ నొప్పెఁ
[6]ధరణిఁ బడియున్న బహుముఖ, పరిగతదావాగ్నిఁ బొల్చుపర్వతమూక్రియన్.

వ. ఇవ్విధంబున నేనుంగు పీనుం గైన వికర్ణుండు వెఱచఱచి పఱచి వివింశతిరథం
బెక్కఁ నాలోనన యట్టినారాచంబున రారాజునురంబు నో నాట నేసినఁ గరీం
ద్రుంపు వడుటయు నరేంద్రుండు నొచ్చుటయుం గని యేచ్చవడురథికుల విచ్ఛ
చ్ఛం డనర్గళప్రసారం బగుమార్గణాసారంబున ముంచిన వెగడుపడి విఱిగి పాఱి
రిత్తెఱంగునఁ దనచుట్టును బయ లైన నయ్యరగకేతనుండును మరలె నిట్లు
[7]దొరయును విఱిగి కలను వాసి కాలుద్రోసిపోవుటయు నతిరథమహారథు లెల్లం
జెల్లాచెద రగుటయుం జూచి సైన్యంబు లున్నవి యున్న చోటన తెరలి కనుకనిం
బఱవం దొడంగిన. 196

తే. యూథపతితోడిదంతిసముత్కరంబు, వెనుకఁ దగిలెడుసింగంబువిధము గోఁప

---

1 వినిద్రకరీంద్రాకృతి ; వినిర్గతకరియూకృతిఁ...శాత్రశరములన్. 2 రక్తధారలు వెడలంగ (రక్తధార వెడల నొక) ...బాలార్కబింబంబు చెలువు మిగుల...యొగచి శర. 3 బెక్కఁ. 4 మద హస్తి...కావలిమూఁకలు ; కావలిరథికులు. 5 వెస...కులిశధారాహతిఁ, 6 ధరఁ బడియున్నను 7 దొరలును విఱిగి (దొర విఱిగి) కాలు దూసి.

నార్పు నాదంబుగా నేరుఁ డంటఁ దాఁకె, రాజుఁ దారును బాతెడురథికవరుల.

క. వెనుకొని కర్ణునిపెడతల,యును దుశ్శాసనునివీఁపు నొక్కొక్కశరం
బున నేసె నప్పు డయ్యిన,తనయుం డి ట్లనియె నతిరథశ్రేష్ఠులతోన్. 198

ఆ. కూడి ముట్టఁ గ్రీడి కురువంశమున కెల్ల, మూలకంద మీనృపాలుఁ [1]డతని
నిచటఁ గాచికొనుట యెల్లపౌరుషములుఁ, జేత నిలిచి లావు సేయవలయు. 199

క. అనవినుచుఁ గురుపితామహుఁ,డును ద్రోణుఁడు ద్రోణపుత్రుఁడును గృపుఁడును గ
ర్ణునిమాట సరకు సేయక, చను చుండఁగ దీనవృత్తి జనపతి వలికెన్. 200

క. లోకంబుతోడిహారుగ, మీకుం జనునయ్య మగఁటిమిని గుఱి గాదే
నా కెడ నైనయెడం దగఁ, జేకొని యది [2]మీరు చక్కఁజేయుట యరయన్. 201

వ. అనిన విని వారలు వెనుక యై యాశ్వాసవచనంబులు వలుకుచుం బోవం బోవు
చున్నయన్న రేంద్రు నెలుం గెత్తి పిలిచి పార్థుం డి ట్లనియె.

### ఆర్జునుఁడు దుర్యోధను నుపాలంభించుట.

ఉ. క్షత్త్రియుఁ డోడునే తగదు కౌరవరాజ యొకండ నేఁ బృథా
పుత్త్రులలోనఁ బిన్న నినుఁ బోరికిఁ బిల్వఁగ [3]మాని నాఁగ ని
ధాత్రిఁ బ్రసిద్ధి కెక్కి బలదర్పసమగ్రుఁడ వైననీవు నీ
మిత్త్రులుఁ గూడ ని ట్లయిన మెత్తురె వత్తురె కొల్వ భూభుజుల్. 203

సీ. ఏనుంగు నెక్కి పె క్కేనుంగు లిరుగడ రాఁ బురవీథులఁ గ్రాలఁ గలదె
మణియమం బైనభూషణజాల [4]ముల నొప్పి యొడ్డోలగంబున నుండఁ గలదె
కర్పూరచందనకస్తూరి కాదుల నింపు సొం పార భోగింపఁ గలదె
యతిమనోహర లగుచతురాంగనలతోడినంగతి వేడ్కలు సలుపఁ గలదె

తే. కయ్యమున నోడి పోయినఁ గౌరవేంద్ర, వినుము నాబుద్ధిమరలి యీతనువువిడిచి
సుగతి వడయుము తొల్లింటిచూఅగలదె, జూద మిచ్చట నాడంగరాదుసుమ్ము.

వ. అని వెండియు. 205

క. నీయట్టివాఁడు నిస్సీ, పోయెడిదే యిట్లు వోకు పోకు మనుఁడు భూ
నాయకుఁడు మరలి పటుకో,పాయత్తతఁ ద్రొక్కఁబడ్డయహిగతిఁ గవిసెన్. 206

వ. ఇట్లు గవిసి రథంబులం గడచి కవ్వడిం దలపడియె భీష్మద్రోణాదియోధవీరులు
నొక్కుమ్మడి మగిడి యధిపతితోడన నిగిడి క్రీడియరదంబుఁ బొదివిరి తక్కిన
బలంబులు నంతకు మున్న కౌంతేయుదెస మరలి చూచుచుం బౌఅు చునికిం
జేసి యేలినవాఁ డఅుముటయును దొరలు దెగి తిరుగుటయుం గని తెంపు
సేసి కూడికొని రభసంబునం జుట్టు ముట్టి యతనిపైఁ గ్రందుకొన నడరె నివ్వి

---

1 నితని. 2 మీకుఁ. 3 బోక పాడియే, ధాత్రిఁ...భూజనుల్. 3 ములు దాల్చి యొనరఁ బేరోలగం బుండఁ గలదె...నోడి పాఅినఁ.

థంబున వివిధవ్యూహంబు లగుబహుయోధ[1]యూథంబులు గురిసినయనేకాస్త్ర శస్త్రంబులు నానాప్రకారంబులఁ గుప్పంగూరలుగాఁ దొరఁగినం బెరిఁగినశౌ ర్యసంరంభంబున విజృంభించి విజయుం డాశ్చర్యధుర్యనిరతిశయరయభరితకర యుగళుం డయి రథరథ్యసారథిస్వాంగంబులు గాచికొని తనతోడంబుట్టువుల ప్రతిన లూహించి యొండుసేయ నొల్లక సపరివారంబుగా ధార్తరాష్ట్రుల భంగపెట్టం దలంచి యింద్రదైవత్యంబును సత్యసంవాదనంబును నరాతి సైన్యదైన్యసంపాదనంబును నగుసమ్మోహనాస్త్రంబుఁ బ్రయోగించిన. 207

ఆ. ఆయుధములువిడిచి యంగముల్ సోలంగఁ, దలలు మెడలుఁ [2]జక్కనిలువకొఱగ
నెల్లవారు నెఱుక నెడలి చొక్కెక్కి ని,ద్రాతిశయము గూరినట్టు లైరి. 208

వ. అప్పుడు పాండవోత్తముం డుత్తరమాటలు దలంచి యుత్తరుం గనుంగొని.

సీ. ఇక్కురుసైన్యంబు సొక్కఁ దక్కకమున్న గ్రక్కునఁ జనుము రారాజు ద్రోణ
తనయుండుఁ జుట్టినతలచుట్లు నల్లనియవి సూతపుత్రుశిరోంబరంబు
[3]పచ్చనియది కుంభభవకృపాచార్యులయుష్ణీషములు వెల్ల లుఱుక నీవు
దెమ్మింతవట్టును దేవనదీసూనుఁ డియ్యస్త్రమునకు మా తెఱుఁగుఁ గాన

ఆ. యతఁడు దెలిసియుండు నాతనిదెస వోకు, మనిన మత్స్యరాజతనయుఁ డెలమి
దొలఁక నొగలఁ బగ్గములు గట్టిచని వాని,నెల్లఁ దెచ్చి యరద మెక్కుటయును.

వ. ఈరథబ్బందంబులయిఱికటంబు వెడలి నిలుత మని కదలినం గిరీటిం డాఁకి గురుపితామహుండు శరవర్షంబులు గురిసిన. 211

క. ఆతనిరథ్యంబులఁ ద,త్సూతుని నొప్పించి సాంద్రసునిశితబాణ
వ్రాతంబు మేన నించి పృ,థాతనయుఁడు నిలిపి వెడలె దర్పో[4]జ్జ్వలుఁడై. 212

వ. [5]ఇవ్విధంబున నరదంబులయిఱికటంబు గడచి యెడ గలుగ నిలిచి రాహు నిగ్రహనిరాసభాసురుం డగుభానుండునుం బోలె వెలుంగు చున్నంత బలం బులు దెలిసిన. 213

ఆ. కౌరవేశ్వరుండు గను విచ్చి దిక్కులు, గలయఁ జూచి పార్థుఁ గాంచి కడఁగి
యదరఁ జూచుటయును నమరనదీసూనుఁ, డతని కిట్టు లనియె నల్ల నగుచు.

క. ఇంత యెఱుంగవు సైన్యము, లింతవడిం దలలు చీర లెఱుఁగక మోహా
క్రాంతంబులయ్యఁ బని దెగుఁ, గొంతేయుఁడు సొరఁడుగాని క్రౌర్యంబునకున్.

క. మెడ యొఱుగఁ జేతికైదువు, వడ నిను నీ వెఱుఁగ కున్నభంగి గవియుఁ గ
వ్వడి యూర కుండు నటె చె,ప్పెడుకొలఁదియె వానికరుణపెంపు కుమారా.

వ. అతండు మనప్రాణంబులపైరానొల్లక నిలిచిన మన మింతట నిలుచుట కార్యంబు.

---

1 యూథంబులు గవిసి యనేకాస్త్ర...గుప్పఁగూరుగాఁ దొరఁగించినం...భుజయుంగతుం.
2 గాళ్లు...నెఱుక యొ(లె)డలి. 3 పచ్చన కుంభసంభవ. 4 ద్ధతుఁ డై. 5 ఇత్తెఱంగున ...రాహుగ్రహణ.

ఉ. మోహనబాణపాతమున [1]ముం దలచీర లెఱుంగ కున్న యీ
బాహుబలంబుతోఁ గడఁగి పార్థునిఁ దాఁకెదుబుద్ధి గ్రమ్మఱ
సాహసవృత్తిఁ జేసి యవిచారతఁ బోయితి మేని వాఁడు పూ
ర్ణాహుతి సేయఁడే మనల నందఱి నొక్కట మార్గణాగ్నికిన్. 218

వ. కావున. 219

క. మనదేశమునకుఁ బోదము, మన [2]మల్లన తెరువు వట్టి మత్స్యవిభునిఁగో
ధనముఁ గొని యతఁడు ప్రీతిం, జనుఁ గా కటు మనకు నంతచల మేమిటికిన్.

దుర్యోధనుఁడు పరాజితుఁడై మరలి తనపురంబునకుఁ బోవుట.

వ. అని చెప్పినపితామహాహితవచనంబు లాకర్ణించి సంగ్రామాతికామియుం గో
పాటోపపూర్ణమానమానసుండు నగునమ్మానవేశ్వరుండు నిట్టూర్పు [3]నిగిడించి
యుద్రేకంబు దక్కి నిలిచెం దక్కటివారలు నూర్జితం బగు నర్జునాననంబు నా
లోకించి ధార్తరాష్ట్రిరక్షణతాత్పర్యంబున శౌర్యంబు సాలించి భీష్మవాక్య
ప్రకారంబు సేసి రిట్లందఱు ముందర దమవచ్చినవంకన తిరిగి యరుగు చున్నం
గని కిరీటి శంఖరవజ్యానాదంబులు సెలంగఁ గొండొకదవ్వు వెన్నడిం దటిమి
బిరుదులతోడిగొడుగులును నడియాలంబులతోడిసిడంబులును వైపించుకొని
తృప్తిం బొంది మరలువాఁడై యెల్లవారును వినం బెద్దయెలుంగునం బోయి
వచ్చెద నని చెప్పి గాంగేయద్రోణకృపాచార్యులకుఁ బ్రణామబాణంబు లేసి
వారి వీడ్కొనినవాఁడై మిట్టకోలల రారాజుమకుటంబుమణులు డుల్చి యతని
కిం జెప్పినవాఁడై యఖర్వగర్వనిర్వహణంబు మెఱయ నప్పుడు మధ్యం
దినమార్తాండప్రచండుం డగుచుండఁ గౌరవవీరు లతనిం దేఱి చూడనుం జా
లక చని రతండును జూపఱిం దోలి నిలిచిన[4]మదపుటేనుంగుచందంబున నిలిచి
విరాటతనయున కిట్లనియె. 221

ఆ. పసులు మరలె శత్రుబలములు పీనుంగు, పెంట లయ్యె రాజుఁ బెద్దదొరలుఁ
జీర లొలువఁ బడిరి సిగ్గఱి బిఱ్ఱదులు, వైచి రింక మగుడ వలదె మనకు. 222

క. హయములు మరల్పు మాత,ల్లియు బంధులు నెడలు సంచలింప గుమురు గ
ట్టి యెదురుసూతురు వారికిఁ, బ్రియముగ శీఘ్రమ్మునం బురికిఁ బోవలయున్.

వ. అనిన నతండు రథంబు [5]మగిడించినం జని చని. 224

తే. కాలుతక్కువ[6] వారలు గలయఁ జెదరి,వెనుకఁబడిపోవునెడఁ దన్నుఁగనిభయమునఁ
బ్రాణదానంబు వేడినఁ బార్థుఁ డభయ,హస్త మిచ్చుచు దయ పెనుపారఁబలుకు.

వ. ఇట్లు నానావిధదీనదశాదంభహ్యమాను లగుకృపణులం దనకృపామృతంబునం
దడిపినం దేఱి వారు దీవించుచుం బ్రణమిల్లుచుం బొగడుచుం బోవ చుండ

---

1 ముంచిన లజ్జ. 2 మియ్యెడ మసల నేల మత్స్య. 3 (నిగుడించి)...నర్జునాననంబు.
4 మదము నేనుంగుచందం. 5 (మగుడించినం). 6 గలవారు.

ధనంజయుండు భూమింజయుం జూచి. 226

ఆ. కురుబలంబు గెలిచి గోవులఁ గ్రమ్మఱఁ, దెచ్చు టెల్ల నీయుదీర్ణ బాహా
బలముకాఁగ నీవు పలుకుము వెలిఁబుచ్చు,టుడుగు మధిపుపాల నొండు దెఱఁగు.

క. అనవుడు నీచేసినయా,పని నాచేఁ గాకయునికి పతి యెఱుఁగఁడొకో
జనులు నిజము సేయుదు రే, నిను నెఱిఁగింపకయ చెప్ప నేర్తునె పొసఁగన్. 228

వ. అని యుత్తరుండు మఱీయును. 229

క. నీ[1]వలచినయప్పుడ థా,త్రీవల్లభుఁ డెఱుఁగునట్టి తెఱఁగు నడపెదఁ
దేవేంద్రపుత్ర యే ననఁ,గా వేఱొకపేరు గలదె కార్యము నడపన్. 230

వ. అనువచనంబు లియ్యకొనుచుం జని శమీవృక్షసమీపంబున నిల్చి గాండీవాది సాధనంబులు పూర్వప్రకారంబున నిక్షేపింప నియోగించి కపిధ్వజ దేవదత్త కిరీటాది దివ్యపరికరంబుల సవినయంబుగాఁ బ్రార్థించి యంతర్ధానంబు సేయించి యెప్పటిసింహపతాక రథంబున బంధింపం బనిచి విరాటతనయుండు నిజాయుధంబులు గైకొని రథికుం డయి వచ్చునట్లుగాఁ జేసి తొంటిచందంబునం దలచీర యలవరించికొని సారథి యై సవ్యసాచి నొగ లెక్కి నట్టిసమయంబునఁ బురందరాది బృందారకులును దేవమునిసిద్ధగంధర్వాదులును బొండుప్రముఖ రాజలోకంబును నాశ్చర్యహర్షాయత్తచిత్తు లయి సమరవిషయంబు లయిన మాట లాడుచు నిజనివాసంబుల కరిగి రిట నరుండు నుత్తరు నాలోకించి నీవిజయంబు పురంబున ఘోషింప గోపాలురం బుచ్చు మనిన నతం డడి దెఱుంగుగాఁ గైకొని యట్ల చేయ నిట్లు నిగూఢంబుగాఁ బట్టణంబునకుం జనుచుండ నంతకు మున్న మత్స్యమహీవల్లభుం డాహవజయదర్పితవాహినీపరివృతుం డై నగరంబు సొత్తెంచి. 231

తే. మందిరాభ్యంతరమున కానందలిఁ, బొండుపుత్రులుఁ దక్కటిబంధుజనులుఁ
దానుఁ జని విప్రులును వనితా[2]జనంబు, నేస లొలుక సింహాసనాసీనుఁ డయ్యె. 232

వ. ఇవ్విధంబునం దనవిజయంబు గొనియాడ వచ్చిన వారి నెల్ల నభినందించి యుత్తరుం డెచ్చట నున్నవాఁ డని యడిగి వారలవలనం గురునాథుండు భీష్మద్రోణకర్ణకృపాశ్వత్థామాదియోధవీరులు బెరసినబలంబులతోడ నడచి యుత్తరంబునఁ బసులం బట్టిన నతండు బృహన్నల సారథింగాఁ గైకొని యొక్కరుండ కుయివోవుట విని విషాదవేదనాదోదూయమానమానసుం డగుచు మంత్రులమొగంబు సూచి యి ట్లనియె. 233

విరాటుఁ డుత్తరుఁడు గురుసైన్యంబు గెలుపఁ బోవుట విని చింతించుట.

చ. అసమున మీఁ దెఱుంగక మహాగ్రహవృత్తిఁ గడంగి చెచ్చెరం

---

1 వలసిన... వేఱొక (మాట) పట్టు గలదె ; వేఱొక్కఁడనె తలఁపఁ గార్య. 2 గణంబుఁ.

బసులకుఁ గూయిగాఁ జనియెఁ [1]బాపఁడు కౌరవసేన యేడ యొం
టి సనుట యేడ నా కిది గడిందివిచారము పుట్టె సైన్యముల్
వెసఁ జని తోడు గావలయు వేగమ పంపుఁడు సాలునట్లుగన్. 234

చ. అనుటయుఁ గంకుఁ డి ట్లనియె నక్కడ వచ్చి సుశర్మ యోడెఁ గా
పున నిట వీరికిఁ జయ మవ్వఁ వెఱి పేటికి నీకు నుత్తరుం
డన నొకరుం[2]డు నాకుము బృహన్నల సారథి గాన గెల్చు న
య్యనిమిషకోటి నైన నతఁ డద్భుతవిక్రమజృంభణంబునన్. 235

చ. అన వినుచుం గలంగుహృదయంబునఁ దాపము నివ్వటిల్ల ని
ట్లను మఱియుఁ విరాటుఁడు రణావనియందుఁ ద్రిగర్తసేనచే
ననయము నొచ్చినట్టిజను లందఱుఁ దక్కఁగ [3]నేటుఁ బోటుఁ దాఁ
కని ఘనయోధకోటి సనఁగా వలయుఁ బలుమై రయంబునన్. 236

క. చని యక్కుమారుఁ డే మ,య్యెనొ యత్తెఱఁ గెఱిఁగి మనకు నెయిదించుట పు
ట్టినకార్యమునకుఁ దగియెడు, పని యట విధి [4]గెలువ వసమె బ్రహ్మకునైనన్.

వ. అనుచు నుత్తలపడు నయ్యవసరంబున నుత్తరుండు వుత్తేంచినగోపాలురు పఱి
తెంచి యతనిం గాంచి. 238

చ. కురుబలముఁ జయించి మనగోవుల నెల్లను గ్రమ్మఱించి యు
త్తరుఁ డిదె తాను సూతుఁడు నుదగ్రత వచ్చుచు నున్న వాఁడు త
త్తురగరథధ్వజాలి నొక తుప్పుడు రాలదు మమ్ముఁ బిల్చి వే
పురి [5]నెఱిఁగింపుఁ డన్న నృపపుంగవ వచ్చితి మేము నావుడున్. 239

తే. అంతరంగంబు నిండి రెండఱువులందు
వెడలుసంతోషపూరంబువిధము దోఁప
గన్నుఁగవ సమ్మదాశ్రులు గడలుకొనుచు
గండపులకాంకురములతోఁ గ్రమ్మ దేర. 240

క. ఏమేమీ యని గోప,స్తోమముఁ బలుమాఱు నడుగుచుఁ మెయి వొదలఁ
భూమీశుఁ డపుడు మంత్రుల,మోములు గనుఁగొని సగర్వమున ని ట్లనియెన్.

శా. వీటఁ వీథుల నెల్ల నేనుఁగులపై విస్ఫారఘంటాధ్వనిం
జాటం బంపుఁడు వేర్మి నుత్తరుజయాశ్చర్యంబుఁ బుణ్యాంగనా
కోటిం బుచ్చుఁ డెదుర్కొనంగ మహితక్షోణీసురవ్రాతమున్
ఘోటస్యందన[6]వారణప్రతతులం గూడఁ సతూర్యంబుగన్. 242

క. ఉత్తమకన్యాజనములు, నుత్తరయును గంధమాల్యయుక్తముగఁ గుమా

---

1 (బాతఁడు). 2 డనాకుము ; డు కాకల. 3 నాటుఁ బోటు...బలు (మై) మై. 4 గడవ వశమె (నగునె) బ్రహ్మాదులకున్. 5 కెఱిఁగింపుఁ. 6 హస్తిసైన్యతతులం ; చారణ ప్రతతులం.

రో త్తము నెదురొ్కొనం దగు, న త్తెఱఁగున సంఘటింపుఁ డభిరామముగాన్.

వ. అని నియోగించి గోపాలురకుం గట్టి నిప్పించి కంకు నాలోకించి నెత్తం బొక పలుక యాడుద మే యన్నియుబ్బుమై మాటగాఁ బలికిన నతండు నీవు [1]సుమాళం బున నున్న వాఁడవు నేఁడు సీతోడ నాడి జయింప రాదు వెఱతు ననిన విరా టుండు నగుచుఁ దత్పరిదేశంబున మెలంగుసైరంధ్రిం గనుంగొని సారెలు దె మ్మని పనిచి పలుక ముందటికిఁ దిగిచికొనుచు నిందు ర మ్మనవుడుఁ బొండవా గ్రజుండు జూదం బొడుట యెంతలెస్స యనుచుం జేరి యాడం దొడంగు నప్పుడు మఱియు ని ట్లనియె. 244

ఆ. జూద మాడి ధర్మసూనుండు రాజ్యంబు, ననుజులను బ్రియాంగనను బణంబు
గాఁగ నొడ్డి యాడి కాఱియఁ బడఁడె య, ట్లగుట దీనితోడి[2]యర్థి గీడు. 245

వ. అని పలికి యాడు చుండుసమయంబున. 246

మ. నరనాథుండు ప్రమోదసంపదుదితోన్మాదంబుమై ని ట్లనుం
గురుసైన్యంబుల ముట్టి గెల్చి యెలమిఁ గోవర్ధనుం దెచ్చె ను
త్తరుబాహాబలశౌర్యసారము లుదాత్తంబుల్ గదే యెందు నె
వ్వరు నెక్కాలము నిట్లు సేసిరె కులైశ్వర్యం బవార్యంబుగన్. 247

వ. అనిన విని కంకుం డతని కి ట్లనియె. 248

చ. కురుపతి భీష్మ కర్ణ కృప కుంభజముఖ్యమహోగ్ర యోధవి
స్ఫురణము నోర్వఁ జాలి రణభూమి భుజాబల ముల్లసిల్ల ను
త్తరుఁడ జయించెనేని వసుధావర యింతటికంటె నింక న
చ్చెరువును గల్గునే ధరఁ బ్రసిద్ధికి నెక్కఁడె యాతఁ డొక్కఁడున్. 249

తే. అనినఁ గటకటఁబడి యిట్టు లాడు టెల్ల, నతనివిజయము సందియ మనుటగాదె
యింతవట్టును సైరించి తీవు గాన, యింక నీమాట లుడుగుము కంకభట్ట. 250

వ. అనుచు విరాటుండు గటంబు లవరఁ గన్నులఁ గెంపు గదురఁ బలుక చప్పుడగ్గ
లంబుగా నాడుచున్న సరకు నేయక యుధిష్ఠిరుండు వెండియు ని ట్లనియె. 251

చ. కురుబల మేల దైత్యసురకోటులు వచ్చిన గెల్వ రాదె యు
త్తరునకు నాబృహన్నల రథంబుపయిం బరవాహినీభయం
కరభుజసారమున్ మెఱయఁ గాఁ దతో[4]గాంచితి నంచు విక్రమో
ద్ధురగతి నాజికేలినిగతుం డయి దుర్దమలీల నుండఁగన్. 252

వ. అనిన విని సక్రోధహాసోల్లాసవికృతాననుండై మత్స్యమహీనాథుండు. 253

ఉ. వింతలు సాల నీవలన వింటిమిగాని ధరిత్రి నెందు నే
మింతకు మున్ను సారథుల నెవ్వరిఁ జూడమె వైరివీరదు
ర్దాంతభుజావిలాస మలరం దెగి పోరుల నస్త్రశస్త్రవి

---

1 సుమాణంబున. 2 దధిప గీడు. 3 సంపద. 4 గాంచి మహోగ్రవిక్రమో.

క్రాంతిఁ గడంగువారి నని కన్నుల నిప్పులు రాలు చుండఁగన్. 254

క. నాకొడుకు[1]పోటుమాటలు, నీ కేటికిఁ బొసఁగ నాడ నేరవు మార్కో
ద్రేకమునఁ బలుకు చుండుట, మాకు సహింపంగరాదు మానుము విప్రా.

క. అనినం జలమునఁ గుంతీ, తనయాగ్రజుఁ డిట్టు లనియె దరహాసం బా
ననమున ముసుఁగువడఁగ న, జ్జననాయకుతోడ [2]ని ట్లశంకితభంగిన్. 256

ఉ. ఆహవకేళి వేడుక బృహన్నలచిత్తమునం [3]దెలర్చినఁ
సాహసవృత్తి నుత్తరుని సారథిఁగాఁ గొనిపోయి కౌరవ
వ్యూహము నోర్చి నీపనుల నొక్కఁడు దక్కక యుండ సత్వరో
త్సాహతఁ దెచ్చెఁ గా వలయుఁ దప్పదు నాపలు కట్ల చూడుమీ. 257

క. అని యంతట నిలువక య,మ్మనుజేశ్వరు మొగముఁ జూచి మఱియును నతఁ డి
ట్లనుఁ బురములోనఁ జాటం, బనుపు బృహన్నలజయంబు భవ్యవిచారా. 258

### విరాటుండు గంకుని సారెగొని వ్రేయుట.

ఆ. అనిన రౌద్రరసము మనమున నడరంగఁ, బడగ యెత్తునురగ[4]పాలురేఖ
నెనయు చేతిసారె గొని వ్రేసెఁ బతి వేడి,గడనయుడుగు మన్న నుడుగ వనుచు.

వ. ఇవ్విధంబున వ్రేటువడి యజాతశత్రుం డలుక గదురనిహృదయంబుతోడం
బాంచాలిదెసం జూడ్కి మలఁగ నూర కుండె నన్నారీరత్నంబును రయంబునం
జేరి వ్రేటుగంటిం దొరఁగురుధిరంబుఁ దనయుత్తరీయంబున మెత్తన యొత్తి
యచ్చేరువ నున్న కనకకలశంబుజలంబులం గరతలంబు దడిపికొని తుడుచునప్పు
డు మత్స్యమహీవల్లభుం డీశోణితంబు పైచీరం బట్టుటకుఁ గతం బేమి యని
తన్నడిగిన నతని కి ట్లనియె. 260

తే. విమలవంశంబునను బుణ్యవృత్తమునను, వఱలునీతనిరక్తంబు వసుమతీశ
ధరణిపై నెన్ని బిందువుల్ దొరఁగె నన్ని,[5]వర్ష ములుగల్గు నిం దనావర్షభయము.

వ. అని చెప్పి యుత్తమద్విజలోహితపాతం బెట్లునుం గీడు గావున నీకు నొకహాని
వుట్టుటకుఁ జాలక యిబ్భంగిం జేసితి నని వెండియుఁ గొండొకకీలాలంబు దొరఁ
గం దొరఁగం దుడుచు చుండె నంత నట యుత్తరు నెదురొక్కానం బోయి. 262

క. మంగళతూర్యరవములు సె,లంగఁగ మౌక్తికవిమిశ్ర[6]లలితాక్షతవృ
ష్టిం గురిసిరి విప్రులుఁ బు,ణ్యాంగనలును భద్రవాక్ప్రయంబులతోడన్. 263

ఉ. అత్తఱిఁ గన్యకాజనసహస్రముఁ [7]దానును జేరి వేడ్కమై
నుత్తర చందనార్ద్రికుసుమోత్కరముఁ నవరత్నసంచయో
ద్దాత్తసువర్ణపుష్పములు దండడి చల్లెఁ గిరీటిమీఁద న

---

1 నోపు. 2 ఁదగ నశంకితబుద్ధిన్ ; ఁదగ నశంకితభంగిన్. 3 దలిర్చినఁ...నొక్కటి ద్రిక్కక యుండ...నావచనంబు జూడుమీ. 4 ఫాలరేఖ. 5 వర్షము లగు ననావృష్టివలని భయము. 6 లాజాక్షత. 7 గొల్వఁగ.

య్యుత్తరుపైఁ బ్రమోదకలనోత్కటసంభ్రమసంభృతంబుగన్. 264

ఉ. తక్కటివాకలుం గని ముదం బలరారఁగఁ గౌఁగిలించుచున్
మ్రొక్కుచు నాదటం దనదుమోమునయిం దనివోనిచూడ్కులం
గ్రిక్కిఱియించుచుం బొదివి గెల్పు నుతింపఁగ రాజపుత్రుఁ డ
[1]య్యెక్కుడుమాట కోరువక యి ట్లను నర్హాజనంబుతోఁ దగన్. 265

చ. కురబలముల్ జయించుటయు గోవులఁ దెచ్చుటయున్ బృహన్నలా
స్ఫురితభుజాబలంబునన చూవె నిజం బిది నాక యేల [2]యె
వ్వరికిని నెవ్వరిం గెలువ వచ్చున యిట్టిసహాయసంపదం
బొరయక యున్న మీ కెఱుఁగఁబోలునె నాబ్రదు కెట్టిభంగియో. 266

వ. అని సారథ్యప్రశంసాప్రకారంబుగా నక్కుమారుం డత్యుపచారవచనంబుల
చందంబున సంక్రందననందను నుతించుచుం జనుదెంచి రాజమందిరద్వారంబుఁ
జేరునవసరంబునఁ బ్రతిహారి ససంభ్రమగతిం జని భూవల్లభునకుం బ్రణమిల్లి
భూమింజయప్రవేశంబు తెఱంగు విన్నవించిన నారథికసారథులం జూచువేడ్క
మనంబు వేగిరపెట్టుడు నయ్యిరువుర నియ్యెడకుం జయ్యనఁ దోడితె మ్మనువిభుని
పలుకులు విని ధర్మతనయుండు పణిహారితో నల్లన యి ట్లనియె. 267

క. ఇన్నెత్తురు గనుఁగొనిన బృ,హన్నల గోపించు నన్ను నతిభక్తిమెయిన్
మన్నించుఁ గాన రాజుం, దన్ను విచారింప కేమి [3]దప్పుఁ దలఁచునో. 268

వ. ఇది లెస్సగాఁ దుడుచునంతకుఁ దదీయప్రవేశం బించుకవడి వారింపుము
పదంపడి రా నిత్తు గాని యంతకు నుత్తరుం డొక్కరుండు వచ్చునట్లుగాఁ
జేయుము. 269

క. అని చెప్పి హర్షసంభ్ర,మున నజ్జననాయకుండు మునుఁగుట నది యే
మని యడుగఁ దలంపమిఁ దన, [4]కను వై కార్యము ఘటించి యతనిం బుచ్చెన్.

చ. అతఁడును బార్థు నిల్పి వినయంబున నుత్తరుఁ దోడితెచ్చినం
బితృచరణాంబుజంబులకుఁ బ్రీతిమెయిం బ్రణమిల్లె నాతఁ డా
పతియును జిక్కఁ జేర్చె గరుపాతెడుమేనును హర్షబాష్పసం
ప్లుత మగునాననంబు నయి పుత్రునిఁ బెద్దయుఁ బ్రొద్దు గౌఁగిటన్. 271

వ. ఇవ్విధంబున నాలింగితుం డయి భూమింజయుండు పునఃపునఃప్రణామంబు సేసి
కంకునిం గనుంగొని సగౌరవంబుగా నమస్కరించి మొగంబుగంటి సూచి యిది
యేమి యని యడిగిన. 272

క. ఏ నీవిజయము వొగడఁగఁ, దా నప్పుడు పేడిఁ బొగడె దానం గోపం
బూనిన సైరింపక నా, చే నడిచితి సారె గొని విశృంఖలవృత్తిన్. 273

---

1 య్యెక్కువమాట. 2 నెవ్వరికిని గెల్వ వచ్చునె భువంబుగ నిట్టి ; నెవ్విధిం గెలువ వచ్చునె...బొరయఁగఁ గన్న. 3 దప్పుఁ. 4 కను వగు.

క. 'అని పతి పలికిన విని నె,మ్మనమున భయసంభ్రమములు మల్లడిగొన న
మ్మనుజేం ద్రనందనుం డి, ట్లను నత్యాదరము మెఱయ నాతనితోడన్. 274
తే. తప్పు సేసితి రిట్టులు దగునె వీర, లేమిగతిఁ బల్కినను నది యెల్ల మనము
గైకొనవలయుఁ గా కిట్లు గాదు గూడ, దని నిషేధించు టొప్పునె మనుజనాథ.
వ. అని మఱియును. 276
క. సవినయముగఁ బ్రార్థింపుఁడు, పవిత్ర చారిత్రు లైనపరమద్విజు లి
ట్లవనతు లై కోపించిన, నవనీశుల కేల కల్గు నాయువు సిరియున్. 277
వ. అనిన విని యమ్మాటలు పాటిగాఁ బట్టి విరాటుండు భయభక్తియుక్తంబుగా
వేఁడికొనినం బొండవాగ్రజుండు నగుచు నాకు నలుక యొక్కఁడిది యితండును
గీడు తెరువువాఁడు గాఁడిది యొక్క ప్రొద్దు[2]కీడున నయ్యెం గాని యని తాను
రాజు దెసఁ బ్రసన్నుం డగుట దెలియునట్లుగా నుత్తరుతోడం బలికిన నమ్మహీ
వల్లభుండు సంతసిల్లి తదవసరంబునఁ బ్రవేశించి కాంచినయాబృహన్నల నాద
రించి నిజనందను నాలోకించి యి ట్లనియె. 278

◆ విరాటుఁ డుత్తరుని సమరప్రకారం బడుగుట. ◆

ఉ. ద్రోణుఁడు భీష్ముఁడుం గృపుఁడు ద్రోణసుతుండును గర్ణుఁడుం బశు
త్రాణపరాయణత్వమున [3]దర్పసముజ్జ్వలభంగి నుల్లస
ద్బాణపరంపరల్ గురియఁ బార్థివుఁడుక వెను దన్ని చూడ న
క్షీణజవంబునం గవియుసేనకు మారొకొన నగ్గలించితే. 279
ఉ. బాసట లేదు క్రొవ్వడర బంటుతనంబునఁ దాఁకి తేనియుం
బాసినచోట వాయుఁ బెఱపట్టులవీరు లుదగ్రవృత్తిమై
మూసికొనంగ వత్తు రొకమోహర మమ్ముల మ్రగ్గనేని నా
సాసల నొక్కరుండ యనునాగ్రహవృత్తి బలంబు పైఁ బడున్. 280
ఆ. ఒకఁడు పరశురాము నోర్చినవాఁ డొక్కఁ,రుండు ధనువునకు గురుండు దాన
హారువరమునఁ బుట్టి యక్షీణబలవిక్ర,మముల నొక్కఁ డొప్పు మాఱు లేక.
ఉ. తక్కటివారలుక సురలు దైత్యుల నైనను బోర గెల్చువా
రక్కరుసేన మేటిమగ లాధృతరాష్ట్రితనూజు లాజి నొ
క్కొక్కఁడ ధాత్రియంతయును నోర్వఁగఁ జాలుదు రట్టివారి నీ
వెక్కటి దాఁకి నొవ్వకయు నెమ్మెయి గెల్చితి నాకుఁ జెప్పుమా. 282
ఉ. గోపుల నెట్టు లాఁగితి వశుంఠితవిక్రముఁ డైనరాజరా
జేవిధి మానభంగమున కెల్లను నోర్చి పలాయమానుఁ డై
నీవిజయంబు సైఁచి ఘుననిందకు నియ్యకొనంగఁ జాలెఁ బు

---

1 అని యిట్లు నృపతి పలికిన, మన ; అని పలికిన విని తన నె,మ్మన. 2 కారణంబున ; గుణంబున. 3 దర్ప మెలర్పఁగఁ జే (ర్చి) రి యుల్లస.

త్రా వెఱఁ గయ్యెడుఁ రణవిధం బఖిలం[1]బు నెఱుంగఁ జెప్పుమా. 233

చ. అనవుడు నాతఁ డిట్లనియె నక్కుఱసేనల నేను గెల్వ గో
ధనమును నే మరల్ప మనదైవబలంబునఁ జేసి దేవసం
జనితుఁడు నాగ నర్హ మగుచందమువాఁడు మహాత్ముఁ డొక్కుఱుం
డని ననుఁ గాచెఁ గౌరవుల నందఱి గెల్చె మరల్చె గోవులన్. 284

వ. అత్తెఱంగు వివరించి విన్నవించెద నవధరింపుము. 285

తే. ధూళిపెల్లుగ నెగయంగ నేల గోడి, వడఁగఁ జుమూఁకఁ గని వడవడ వడంకి
పాఱుతేరంగ నమ్మహాభాగుఁ డప్పు, డోడ కోడకు మని నన్నుఁ గూడ వచ్చి. 286

వ. పట్టుకొని మగుడం గొనిపోయి రథంబుపైఁ బెట్టిన నే నతనియాజ్ఞకు మిగుల
కుండితి. 287

ఉ. కౌరవసేన గోగణముఁ గైకొని పోవ నతండు ముట్టి యం
దారసి రాజుఁ గానక యుపాంతమునం దొలఁగించి వేగ నా
తే రట దోలి యడ్డపడి తీవ్రశరంబుల నబ్బలంబుదు
ర్వారరయంబు మాన్చి పశువర్గము నిద్దెస వెల్చె నార్చుచున్. 288

ఆ. చెదరకుండఁ బసులఁ బొదివి యించుక మేర, యిక్కడరుగు దెంచి యెలమి [2]మగిడి
కడచి పోవుచున్న కౌరవపతి ముట్ట, నడరినంత సేన లతనిఁ గూడె. 289

మ. కురురాజున్ సబలంబుగాఁ గవిసిన ఘోరాహవం బయ్యె నం
దరదంబుల్ నుఱు మయ్యె నశ్వములు ను గ్గయ్యెం గరివ్రాతముల్
ధర దంతంబుల యూఁతగా నొఱగె సుద్యద్బాహుదృప్తద్భటో
త్కరముల్ దిట్టినయట్లు గూలెఁ గలయం దద్బాణపాతంబులన్. 290

క. శత్రుంతపాదు లగునృప, పుత్రులుఁ బేరు గలయోధపుంగవులును ద
చ్చిత్రశరనిహతి సంగర, [3]ధాత్రిఁ బడిరి వారి నెన్నఁ దడ వై యుండున్. 291

తే. మొనలు దెరలినఁ గర్ణుండు ముంచి తాఁక
నమ్మహావీరుఁ డాతని[4]తమ్ముఁ జంపి
హరుల నొప్పించి సూతు నో నాడ నేసి
యంగముల బాణములు నించి యతనిఁ బఱపె. 292

క. గురుఁడు దలపడిన నతఁ డ, చ్చెరువుగ దివ్యాస్త్రవితతిఁ జిక్కువఱిచి త
ద్వ్యరసుతుఁడుఁ గృపుఁడుఁ దాఁకినఁ, దెరలిచి భీష్మునకుఁ గవిసె దృఢరభసమునన్.

మ. అతనిం దీవ్రశరంబులం బొదివి నానాస్త్రంబు లేసెన్ నదీ
సుతుఁడుం దత్సమయంబునం [5]గినిసి యాశూరుండు చాపంబు ద్రుం

---

1 ఱు మాకుఁ జెప్పుమా. 2 మగుడి. 3 ధాత్రిం బడి రెన్నఁ జూడఁ దడ, 4 యనుజుఁ
5 గదిసి.

చి తదీయాంగము నొంచినఁ విపశుఁ డై చేడ్పడ్డచో సూతుఁ [1]డు
ద్ధతభీతిం దొలఁగంగఁ దోలె రథముం దత్ప్రణరక్షార్థి యై. 294

క. తమతమబలములతో ని, ట్లమితభుజావీర్య లై నయారథికవరుల్
గ్రమమునఁ దలపడి యోడిన, సమరవిహారమునఁ దనివి సనక యతండున్. 295

మ. ధరణీనాథుఁడు దానుఁ దమ్ములును దుర్దాంతోద్ధతిం గూడి మో
హర మత్యూర్జితభంగి నేర్చికొని యుద్యద్విక్రమం బొప్ప బం
ధురసంరంభత నున్నఁ జూచి [2]బలవద్దోస్తంభలీలాభయం
కరరేఖావలమానచాపుఁ డయి వీఁకం దాఁకె నాసేనతోన్. 296

క. కారవపతియనుజస్తుల, దూరమునఁ విశిఖినిహతిఁ దొలఁగ జడియుచుం
జేరి వికర్ణునికరి నొక, నారసమునఁ గూల్చి కదిసి నరపతి నేసెన్. 297

తే. రాజు నొచ్చిన విజేగిరి రథికవరులు, విభుఁడు దోడన [4]తిరిగె నవ్వీరుఁ డపుడు
దోలి యాచిక్కుమూఁకలతోడఁ గూడ, నతని దవ్వుల నడవికి నడిచి మగిడె. 299

వ. ఇది యమ్మహాపురుషుచేసినవిధం బనిన విని యచ్చెరు వంది విరాటుండు. 299

ఆ. ఆతఁ డెవ్వఁడొక్కొ యమ్మహాత్మునిఁ గనుం,గొనఁగఁ గోఁగిలింప వినయ మొప్ప
నర్ఘ్యపాద్యవిధుల నర్చింప భక్తిసం,యుక్తి నెపుడుఁ గొలిచి యుండ వలయు.

క ఎచ్చోటి నున్నవాఁ డతఁ, డిచ్చోటికి నేల రాఁడొ యిప్పు డనుడుఁ దా
నచ్చట నంతర్హితుఁ డై, యిచ్చుఁ జనియెఁ దోఁచు నేఁటియెల్లిటిలోనన్. 301

ఉ. దేవకుమారకుండ యగుఁ దేజముచందము సూడ నాతఁ డీ
గోవులఁ గ్రమ్మఱించుటకుఁ గూడినయంతియ కాదు నాకు సం
భావన సేయువత్సలతభంగులఁ దా మనవంశ మంతయుం
గావను బ్రోవనుం దలఁపు గల్గుట దెల్లముసేసె నెంతయున్. 302

వ. అనిచెప్పి యుత్తరుం డతనిం బ్రమోదాయత్తచిత్తుం జేసె నట్టిసమయంబునఁ
గౌంతేయాగ్రజుండు ముఖప్రాంతంబు పైచీరచెఱంగునం బొదివికొని ధనంజ
యునిఁ జక్కం జూడక యుండె విరాటుండు గిరీటిపరాక్రమంబు గ్రమంబున
నిట్లు దనతనయునివలన వినియునుం దెలియక యెప్పటినపుంసకత్వబుద్ధితోడన
సంభావించి పోవం బనిచిన బృహన్నలయును జతురంబుగాఁ బలికి తిదియ
తెలుపు తెఱంగు ధర్మనందసునకు నింతకు మిక్కిలి యెఱిఁగింపకుండునది యని
వైరాటితోఁ నల్లన చెప్పుచుం జనియె నజ్జననాయకుండును గంకునిం బొమ్మని
యుచితపరివారవృతుం డయి భూమింజయు నంతిపురంబునకుం దోడ్కొని
యరిగి సుదేష్ణాసందర్శనసమాచరణంబు నడపి యతం డడుగఁ ద్రిగర్తపతి
నోర్చినతెఱం గెఱిఁగించె నట నరుండు నాట్యశాలకుం బోయి. 303

---

1 డుద్ధతభీతిం. 2 ప్రచల. 3 తతులఁ ; పం క్తిఁ. 4 (నరిగె) ... దోలఁబడి (దోడువిడి)...,
దవ్వుదవ్వుల నతనిని దగిలి మగి (గు) డె. 5 రుఁ డాతఁ డగుఁ.

అర్జునుఁ డుత్తరకు బొమ్మపొ త్తికలుగా గురువీరులశిరోంబరంబు లిచ్చుట.

తే. చెలులు దానును నుత్తర యెలమిఁ దన్నుఁ
గాంచుట[1]యుఁ బ్రీతి యెసలార గారవించి
బొమ్మపొ త్తిక లడిగితి కొమ్మ యింద
మనుచు నిచ్చోఁ దాఁ దెచ్చినయంబరములు 304

వ. ఇవ్విధంబునఁ గృతకృత్యుం డయి యథాపూర్వంబుగా మజ్జనభోజనంబులు సలిపి ధర్మతనయునివాసంబునం దేకాంతస్థలంబునఁ దా రేవురును ద్రౌపది యును గూడఁబడునట్టితెఱంగు సంఘటించి సమాగమసముచితప్రకారంబు నడపి గోగణనివర్తనంబును రణప్రవర్తనంబును ననోన్యవిదితం బైనయనంతరంబ య్యగ్రజు నుద్దేశించి బీభత్సుండు భీమసేనున కిట్లనియె. 305

క. మొగ మొప్పదు నాదెస నీ, జగతీనాథునకు నే విచారించియునుం
దగ దీనికిఁ గారణ మిది, యగు నని యేర్పఱుప నేర [2]నయ్యెద నెట్లున్. 306

వ. అనిన విని యుధిష్ఠిరుం డతని కిట్లనియె. 307

క. ఒం డేమియు లేదు వి రా,[3]టుం డాత్మతనూజుఁ బొగడుడును దుర్మదో
ర్దండత గల్గుబృహన్నల, యుండఁ గొఱంత యేమి పగఱ నోర్చుట కంటిన్. 308

ఆ. అనినఁ బేడిఁ [4]బొగడె దని యవివేకి య్యై, కోప మడర సారె గొని యతండు
వ్రేసె నెత్తు రపుడు వెడలఁ బోయినఁ జీరఁ, గప్పికొంటి నీవు గాన కుండ. 309

క. అని చెప్పి గంటి సూపిన, ననిలతనూభవుఁడు గనలి యాఁదుష్టాత్ముం
దనయాదిబంధుయుతముగ, ననిచెద జముప్రోలి కనియె నంగము వొంగన్. 310

వ. కిరీటియుం గోపించి. 311

క. తనకొలఁది యెఱుంగనియి, మ్మనుజాధము నిపుడ పట్టి మర్దింపక త
క్కినఁ గాదు వీనిరాజ్యము, నిను నంతయుఁ జేరుఁ గా కనియె ధర్మజుతోన్.

చ. అనవుడు నాతఁ డిట్టు లను నక్కట యింతకు ముంద రేమియ్యె
మనల నెఱుంగఁ డవ్విభునిమాటునఁ బూనిక దీర్చికొంటి మా
తని కొకరొయ్యగు నేత యుచితంబె యెఱింగెడునట్లు గాఁగఁ బో
యినఁ గనియ్యె దురుద్ధతి వహించినఁ జూతముగాక పిమ్మటన్. 313

వ. అని పలికి వారల [6]కందు మాన్పి యిది యట్ల కాక యొండు దగునే యనుచుఁ
దక్కినవారిదెసయుం గనుంగొనిన నెల్లవారు నుపశమించిరి తదనంతరంబ తమ్ము
నెఱింగించుతెఱంగు దలపోసి తా రందఱు విరాటుకొలువుకూటంబునకుం
బోయి బయలుమెఱసి యుండువారుగా నిశ్చయించి యారాత్రి గడపి వేగు

---

1 యుఁను బ్రియంబున. 2 నయ్యెడ. 3 టుండు దనతనూజుఁ. 4 బొగడి తని. 5 కీడు ...మదోద్ధతి సహిం. 6 కుండు.

టయుం గృతస్నాను లయి పాండుసూనులు సమయవిహితాచారంబులు నడపి
యుచితప్ర కారంబున. 314

క. తెలుపు లగుచీరలను బూఁ,తలఁ బువ్వుల నొప్పి రాజతనయానుగుణో
జ్జ్వలమాననీయవేషము, లలవడఁ గూడుకొని నగరి కరిగిరి ప్రీతిన్. 315

క. చని ధర్మసుతుఁడు సింహా,సనమున భీమాదు లాత్మసముచితరుచిరా
సనముల సభాస్థలిం గయి,కొని పంచాగ్నులునుబోలెఁ గూర్చున్నంతన్. 316

తే. వేడ్కఁదొడి పూసి కట్టి యెవ్విరటుఁ డుత్త,రుండు దోఁజను దేరఁ గొల్వుండుబుద్ధి
నచటి కేతెంచి కని విస్మయంబు[1]నొంది, యెల్లిదంబుగఁ దలఁచుచు నిట్టు లనియె. 317

క. ఇది యేమి కంక నీ వు,న్మదవృత్తిని శంక దక్కి [2]నాగద్దియపైఁ
బదిలంబుగఁ గూర్చుండితి, వదియును గా కిపుడు డిగ వహంకారమునన్. 318

వ. అనిన విని మందహాసంబు సేసి సంక్రందననందనుం డతని కి ట్లనియె. 319

సీ. నడదివియలు నేసె నగరికి వాణిక్యమకుటముల్ పూనినమనుజపతులఁ
దగునాజ్ఞ [3]సూయాణముగ నొనరించె మంచిగ నేలనాలుగుసెఱఁగులకును
బ్రీతార్థిజనుల సచేతనత్యాగధ్వజములుగా నన్ని దేశములఁ బఱపె
దిక్కులన్నింటను దెలు పారుపూఁత గావించె నుజ్జ్వలయశోవిభ్రమంబు

తే. రాజసూయాధ్వరప్రవర్తకుఁడు నిత్య, సత్యభాషామహావ్రతశాలి పాండు
రాజదుగ్ధపయోనిధిరాజు ధర్మ,రాజు సుమ్ము మత్స్యావనీరమణ యితఁడు. 320

ఉ. ఈతఁ డజాతశత్రుఁడు మహిం దగ దిగ్విజయంబు సేసె [4]వి
ద్యాతిశయార్థి వాసవుమహాసన మైనను నెక్క నర్హుఁ డు
ద్యోతితమూర్తి గౌరవకులోద్వహుఁ డార్యనికాయసంతత
ఖ్యాతచరిత్రుఁ డీచిఱుతగద్దియకుం దగఁడే నరేశ్వరా. 321

ఆర్జునుఁడు విరాటునకుఁ ద మ్మెఱిఁగించుట.

వ. అనిన విని యతండు విస్మయసంశయంబులు మనంబునం బెనంగొన నితండు
ధర్మతనయుండయేని భీమార్జుననకులసహదేవులుం బాంచాలియు [5]వేరి యని
యడిగినఁ గవ్వడి యి ట్లనియె. 322

చ. వలలుఁ డనంగ నీనగరవంటలవాఁ డయి నిల్చి వేడ్కకుం
బులిఁ గరిఁ గేసరిం దొడరి పోరఁగఁ బంచినఁ బోరు జెట్టిమ
ల్లుల విఱుచుం గడంగి ప్రబలుం డనఁగాఁ జరియించు చుండు వి
చ్చలవిడి భీముఁ డీతఁ డవిషహ్యపరాక్రమదుర్దముం డనన్. 323

---

1 దోఁప. 2 మాగద్దియ. 3 చెల్లించె ధర్మైకనిరతి మచ్చిగ...చెఱఁగులందు...దేశముల నిలిపె, దిక్కుల నన్నింట.....పాండు,రాజవంశపయోనిధిరాజు.....వంశజలనిధి పూర్ణజైవా తృకుండు, రాజవరుఁడు మత్స్య. 4 వీర్యాతిశయా...సమ్మతఖ్యాత. 5 నేరి,

తే. బకమహాసురు [1]నిర్జించి బ్రాహ్మణులకుఁ
బ్రీతిఁ గావించెఁ గిమ్మీరుపే రడంచి
వనము నిష్కంటకమునేసె ఘను హిడింబుఁ
గూల్చి యాతనిచెలియలిఁ గొనియె నితఁడు. 324

క. నీమెచ్చువారువంబులఁ, దా [2]మచ్చిగ నరయు నిత్యతాత్పర్యమునఁ
దామగ్రంథి యనఁగ నొక, నామము ధరియించె నితఁడు నకులుం డధిపా. 325

క. శత్రునృపకాలకూటము, మిత్రామృతవృష్టి బుధసమీహిత [3]సిద్ధి
క్షేత్రము సజ్జనసంస్తుతి,పాత్ర మితఁడు మాద్రితొలుతపట్టి నరేంద్రా 326

క. నీపాలికి వచ్చి నిఖిల, గోపాలకముఖ్యవృత్తిఁ గొలువు వడసి తం
త్రీపాలుఁ డనఁగ మత్స్య, క్ష్మాపాలక మెలఁగు వీఁడె సహదేవుండున్. 327

క. సుకుమారమానసుఁడు గొం,తికిఁ [4]బ్రాణము ప్రాణ మితఁడు తేజోగణ్యం
డకుటిలుఁడు రాజనీతి, ప్రకారసంవేది వంశపావనుఁడు నృపా. 328

వ. అని యిట్లు ధర్మజభీమనకులసహదేవులం గ్రమంబునం జూపి చెప్పి మఱియు
నిట్లనియె. 329

క. వినుఁ సైరంధ్రివేషం,బున మాలిని యనఁగఁ బరఁగి పూతచరిత్రం
బునఁ గేకయభూవరనం,దనకడ మెలఁగుసతి ద్రుపదతనయ [5]మహీశా. 330

క. ఆచపలాత్మకిఁగా మన,[6]కీచకు లందఱును రాత్రి గీటడఁచె రహా
స్యోచితవిధమున గంధ,ర్వాచరణముపేర భీముఁ డతిభీమముగాన్. 331

### విరాటునకు భీముఁ డర్జును నెఱింగించుట.

వ. అనియె నప్పుడు వృకోదరుండు. 332

సీ. షండరూపమునఁ బ్రచ్ఛన్నుఁ డై వచ్చి కన్నియలకు నెల్లను నృత్తగీత
వాద్యనైపుణ మనవద్యశిక్షావిధి నలవరించుచు బృహన్నల యనంగఁ
బరఁగునీతండు బీభత్సుండు సు మ్మని చూపి యమ్మత్స్యరాజునకుఁ జెప్పి
వెండియుఁ బలుకు నాఖండలు నోడించి ఖాండవ మేర్చె నాతండు దన్ను

తే. గారవించిన నెక్కటి కాలకేయ,వర్గములఁ బరిమార్చె నివాతకవచ
సంఘములనోర్చెగంధర్వసమితి గెలిచి, ధార్త[7]రాష్ట్రాగ్రజునిచెఱఁదలిఁగె నితఁడు.

వ. అన విని యద్భుతరసాక్రాంతం బగునంతరంగంబునం గలుగుసందేహావేశంబు
వినయసంభ్రమంబుల నిగుడ నీ కునికిం జేసి చిక్కువడి యున్ననిజజనకునకు
నర్జునుం జూపి యుత్తరుం డిట్లనియె. 334

తే. ఈతఁ డింతకు మీకుఁ ద న్నెఱుఁగఁ జెప్ప

---

1 మర్దించి...బ్రియము గావించి. 2 మెచ్చుగ. 3 సిద్ధ ; బుద్ధి. 4 బ్రాణం బితఁడు మిగుల; బ్రాణము దలఁప నితఁడు...డకుటిలమతి నృప నీతి...డధిపా. 5 నృపాలా. 6 కీచకతతిఁ బట్టి. 7 రాష్ట్రుని విడిపించెఁ దగ నితండు.

వలవ దని నియమించినఁ దెలియఁ బలుక
నలికి యొక దేవసన్నిభుం డంటిఁ గాని
నిన్న నంతయుఁ దాఁ గదా నిర్వహించె. 335

చ. ఒకరుఁడ తాను భీతి వెగ [1]డొందెడు రెండవనన్ను నెట్టకే
లకుఁ దగఁ దేర్చునప్పుడు బలంబులతోఁ గురురాజు సూడ దా
నికి మది శంక లేమి మహనీయపరాక్రముఁ డైనయీాకిరీ
టికిఁ జనుఁ గాక యివ్విధము డెప్పర మన్యుల కోర్వ వచ్చునే. 336

చ. తము నెఱిఁగించి యల్ల నుచితప్రియభాషల నన్ను సూతకృ
త్యమునకుఁ జొన్ప నేను బ్రమదంబున [2]నప్పటి కియ్యకొంటి లో
కము సమరంబులట్ల యని కయ్యముతీవ్రతకుం దగంగ ర
థ్యములఁ జరింపఁ జేత భర మై తుదిఁ బల్మఱు నోహటించితిన్. 337

క. మొగ మోడఁ డితఁడు గౌరవ,జగతీశుఁడు విఱిగినపుడు జవమున వెనుకం
దగిలి యిది జూద మాడఁగ, నగునెడగా దఱుమ వలయు ననియె నతనితోన్.

ఆ. అనిన [4]నతఁడు వెఱపు నత్యాదరంబును, సంతసంబు మానసమున బెరయ
నవయవముల సంభ్రమావేశ మేర్పడ, గారవమున విజయుఁ గొఁగిలించె. 339

క. వినయంబు మిగులఁ గుంతీ, తనయాగ్రజుపాదపీఠతలమున ఫాలం
బును బొందఁ జాఁగి మ్రొక్కి య,తనికొఁగిలి వడసె సమ్మదము దళుకొత్తఁగ.

ఆ. ప్రీతి [5]నలుమడింప భీమునిఁ గవల నా,లింగనంబుసేసి యంగకములఁ
బులక లెగయఁ గేలు దల మోడ్చి ధర్మజు, నాననమున దృష్టి యడర నిలిపె.

ఉ. అత్తఱి లేచి వచ్చి తనయన్నలఁ దమ్ములఁ గానిపించె న
య్యత్తరు నర్జునుండు [6]దగ వొందఁగ నప్పుడ పిల్వఁ బంచె మా
తోన్యత్తముఁ డార్యమిత్రసచివోత్కరసోదరవర్గపుత్రకో
దాత్తభటాదియోగ్యుల ముదంబునఁ బొండవదర్శనార్థ మై 342

వ. ఇట్లు సమస్తజనసమేతంబుగా ధర్మతనయసేవాతత్పరుం డై తదనుమతి సముచి
తరుచిరాసనంబున నుండి విరాటుం డంతఃపురవర్తులం బిలిచి యంతయు సుదే
ష్ణ కెఱిఁగింపం బనిచి పాంచాలిం దగిన తెఱంగున గారవించునట్లు గావించె
నట్టియెడ ధనంజయుం డతని కిట్లనియె. 343

తే. చాల దుస్తర మైనయజ్ఞాతవాస, వత్సరంబు భవద్గర్భవాసగుప్తి
వలనఁ గడపితి మతిసుఖావాప్తచిత్త,వృత్తి నేము నిర్భయుల మై విందులట్ల.

వ. అనిన విని విరాటుం డతని కిట్లనియె. 345

---

1 డొందఁగ రెండవయేను ; డొందెడు రెండవు నేను...ననుఁ దేర్చు...మది లెక్క లేమి (శంక లేక)...కిరీటికి చనుఁ. 2 నప్పని. 3 పతి...దరుగు మనియె నాతనితోడన్. 4 విరటుఁ డపుడు న. 5 యినుమడింప...దృష్టి లడర. 6 నలు వొప్పఁగ.

ఉ. ఏనన వేఱ యొక్కఁడనె యి ట్లనఁగాఁ దగునయ్య యిమ్మెయిం
గానన దేశ వాసములఁ గాఱీయ కోర్చి యడంగి యుండి మీ
పూనిక దీర్చి మీ రెలమిఁ బొందుట యెల్లను బుణ్య దేవతా
నూనదయాసమృద్ధి నను నొందుట గాదె సురేంద్రనందనా. 346

వ. అని పలికి ధర్మనందనుం జూచి. 347

చ. ధరణియుఁ బట్టణంబు హయదంతిరథంబులు గోవులుఁ భటో
త్కరము నమాత్యవర్గమును గాఁ గలరాజ్య మితండ యేలు ని
ర్భర[1]మున నేనుఁ బుత్రులును బంధులుఁ దమ్ములుఁ గొల్చి యుండెదం
గరిపురి కెత్తునట్టిపని గల్గిన నోపిన యంత సేసెదన్. 348

చ. అన విని యుత్తరుండు దగ నజ్జనపాలకుతోడ ని ట్లను
న్నన కొకరాజ్యముం గలదె నన్నును నిన్నును నిన్న మొన్న వీ
రనితరసాధ్యశత్రువిజయంబునఁ గాచినయప్డు గల్గఁ జే
సినయది దక్క డాని మఱి సెప్పఁగ నేటికి నింతవింతఁగన్. 349

వ. [2]అది సిద్ధం బట్ల చెల్లుం గాక యించుకవిశేషంబు గలదు వినుము. 350

చ. సవినయవృత్తిఁ గొల్వ మిట చన్నదినంబుల వీరు నీమి వై
గవిసిననిప్పులట్ల యధికం బగుతేజము [3]దోఁపకున్క నం
ట్టివిధమునాపరాధతను డెందము లూఱటఁ బొంది యుండ నే
రవు మన కట్లు గాన తగఁ బ్రార్థన సేయుట యుక్త మిత్తఱిన్. 351

వ. అదియునుం గాక. 352

క. ధనవర్గంబులు వీ రిచ్చినయవి య ట్లగుట వేడ్కఁ సేయవు తగ నూ
తన మగుకానిక యీవల,యును వే తోడ్తేరఁ బనుపు ముత్తరఁ బ్రీతిన్. 353

వ. అనిన విని మత్స్యమహీవల్లభుండు మనం బలర మంత్రులమొగంబు సూచి
కుమారిక నలంకరించుకొని తెం డని నియోగించిన వారును ప్రియంబునం
జని తత్కార్యశ్రవణసంప్రీత యగుసుదేష్ణయనుమతం[4]బున. 354

క. పదనికి రాఁ బులు గడిగిన, మదనాస్త్రముఁ రేఖ గలిగి మానినిమెయి సె
న్నొదవఁ గయిసేసి రప్పుడు, ముదితాజనములు ప్రమోదమున లలితముగన్.

విరాటునిమంత్రు లుత్తరను బాండవులయొద్దకుఁ దోడ్తెచ్చుట.

వ. ఇట్లు శృంగారంబు సేసినయమ్ముద్దియకు ముక్తాఫలప్రాలంబమాలికలతోడిగొడు
గులు వట్టించి యత్యాదరంబున నయ్యమాత్యులు దోడ్తేర ధారాధరనికర
మనోహర యగుపర్జన్యలక్ష్మియుంబోలె వచ్చు చున్నం గని విరాటుం డెదురు
వోయి పురోహితులును బంధుజనంబులుం దానునుం బొదివికొని పాండవా

---

1 తను...బంధులు నిప్పుడుఁ (నుం దగ)...దీర్చెదన్. 2 ఇది...దవధరింపుము. 3 దాఁచి యున్క సిట్టి. 4 ము నొందిన.

గ్రజునగ్రభాగంబునకుం దెచ్చి యచ్చెలువ నిలిపి సపరివారంబుగా దండ
ప్రణామంబు నేసి చేతులు మొగిడ్చి యి ట్లనియె. 356

క. ఎఱుఁగమి [1]చీఁకటి నీపె,ద్దఱికంబు దలంప నేమితప్పు గలిగినఁ
మఱచి దయఁ జూడు మి ట్లం,దఱు నీకుం బనులు సేయఁ దగుదురు వీరల్. 357

వ. [2]అని నిజానుజతనూజులం జూపి మఱియును. 358

క. ఇమ్ముద్దియ యర్జునునకు, ని మ్మీపని బంధుజనుల కిందఱకుఁ గడుఁ
సమ్మత మెల్లప్రజకు నే, నిమ్మెయి [3]నినుఁ జేరి బ్రతుకు టిష్టం బధిపా. 359

క. అని పలికిన విని కుంతీ, తనయాగ్రజుఁ డింద్రసుతువదన మాలోకిం
చిన నాతఁ డిట్టు లను న, మ్మనుజేంద్రుఁడు వినుచు నుండ మత్స్యాధిపుతోన్. 360

క. ఈకన్నియఁ గోడలిఁగాఁ, గైకొనియెదఁ గాని యిది దగ [4]దుచితవృత్తిఁ
నాకడన యబల మెలఁగుట, లోకము శంకించు నన్ను లోలాత్మునిఁగాన్. 361

వ. అదియునుంగాక నృత్తగీతాదులయెడ నిక్కోమలికి గురుండ నైన నాకు నివ్వి
ధంబు ధర్మంబు గాదు గావున. 362

మ. హరిమేనల్లుఁడు బాహువీర్యపటుశౌర్యస్ఫూర్తి త్రైలోక్యసుం
దరుఁ డాచారపవిత్రుఁ డంచితకళాదక్షుం డుదారుండు గా
తరసంరక్షకుఁ డార్యసమ్మతుఁడు విద్యావైభవోల్లాసి య
త్యురుతేజుండు వరించుఁగాక యభిమన్యుం డీసరోజాననన్. 363

వ. అనిన విని మత్స్యమహీకాంతుం డత్యంతసంతుష్టాంతరంగుం డై. 364

తే. అర్జునునివియ్య మనియెడునంతకంటెఁ, గడవఁ బెంపు నా కెయ్యది కార్యనిశ్చ
యంబు ధర్మతనూభవుం డానతిచ్చు,వాఁడు మనమెల్లఁగావించువార మదియు. 365

ఆ. [5]అనుడు నతనికిట్టు లనుఁ బొండవాగ్రజుం, డింద్రతనయుఁ డుచిత మెఱిఁగి పలికె
నిట్లు సేయువార మిప్పుడు సుట్టాల, కెల్లఁ జెప్పి పుచ్చుఁ డీశుభంబు. 366

వ. అని నిశ్చయించి పలికిన విరాటుండును గౌరవాన్వయసంబంధంబున మాత్స్య
వంశంబు పావనం బయ్యె నని పలుకుచు ధర్మజభీమార్జుననకులసహదేవులకుఁ
గ్రమంబున నుత్తరఁ బ్రణామంబు నేయించిన వారు దీవించి యంతఃపుర
గమనంబునకు ననుజ్ఞ సేయ నచ్చెలువ నెచ్చెలులుం దానును దత్సమయసము
చితపరివారవృత యై యరిగినయనంతరంబ మాహార్తికుల రావించి లగ్న
నిరూపణంబు సేసి యాదవపాంచాలాదిబంధుజనంబుల నెల్లఁ బెండ్లికిం బిలువ
రెండుదెఱంగులవారును గాలరులం బనిచి రజాతశత్రుండును విరటు గారవించి
తా రతనిపాల నజ్ఞాతవాసంబు సుఖవృత్తి నడపికొనుట వాక్రుచ్చి పలికి యతని

---

1 నిం కిట నీ పె,ద్దఱికంబుఁ దలంచి యేమిదప్పు...మి ట్లం,దఱమును నీపనుపు సేయఁ దగుదుమం తలఁపక్. 2 అని నిజతనూజం జూపి యిట్లనియె; అని పలికి యక్కన్నియం జూపి మఱియును. 3 మిమ్ముఁ. 4 దు శిష్యగతిక్; దు శిశువృత్తిక్. 5 అనిన.

గుణంబులు గొనియాడి నీవు మాకు వాసుదేవునట్లు కాక సామాన్యబంధుం డవే యని సంభావించి వినయసంభృతుం డగునతనిం దిగిచి పునఃపునరాలింగనంబు సేసిన నతండును ససంభ్రమపరిజనసముపనీయమానంబు లగునానావిధోపకరణంబులం గౌంతేయులకు వివిధోపచారంబు లాచరించి మహార్హమజ్జనభోజనంబులు నడపె నంత నక్కడ దుర్యోధనుండు నిజపురంబునకుం జని చని సడుమ విడిసినయెడం గర్ణశకునిదుర్మంత్రంబువట్టి గాంగేయునివచనంబు లప్రమాణంబులు సేసి ధర్మతనయుం డసత్యంబున కియ్యకొనమి యెఱింగి యాతనిపాలికి దూతం బుత్తెంచిన వాఁడు నేతెంచి కాంచి యిట్లనియె. 367

తే. [1]వాలి యజ్ఞాతవాససంవత్సరంబు, నిండ కుండంగ మున్న పార్థుండు బయలు మెఱసి సమయంబు దప్పె నీ వెఱిఁగి దీని, కేది దగు నది సేయుము మేదినీశ. 368

వ. అని పునర్వనవాసకరణంబు దోఁప నాడిన నవ్వి యధిష్ఠితసత్యవ్రతుం డయిన యుధిష్ఠిరుం డతని కిట్లనియె. 369

క. నిండె సమయాబ్దములు నిం, కొం డన లే దిపుడ చని సుయోధనుతో భీ
ష్ముండును గురుఁడును వినఁగా, [2]నిండె ననుము నిండె నిక్కంబునకున్. 370

చ. అని తగఁ జెప్పి పుచ్చుఁ జని యాతఁడు దప్పక చెప్పె నంతయుఁ
విని ధృతరాష్ట్రసూనుఁడు వివేకవిహీనత నాఁటిరాత్రి కొ
ల్వున గురుభీష్మకర్ణకృపులుం దనతమ్ములు నుండ ధర్మనం
దనునకు దూతఁ బుచ్చినవిధంబు ప్రకాశము సేయ కిట్లనున్. 371

ఆ. మనము మోసపోయి యనిమిషపతిసూతి, తోడఁ బొడిచితిమి యదోషవృత్తి
నతఁడు సమయకాల మంతయుఁ గడచిన, వచ్చెనో యెఱుంగవలయు నిజము.

క. అనిన విని యేటిమాటలు, వినువారలు నగరె యేను విన్వచ్చుఁడు వ
చ్చినయపుడ తెలుపనే వల, దనుమానము సమయకాల మట మును కడచెన్.

క. అనవుడు భీష్మునిపలుకులు, విని యందఱు సమ్మతించి [3]వెరవిఁడియే ఫ
ల్గునుఁ డనిరి పతియుఁ బురికిం, జనియెను మఱునాఁడు విరళసైన్యంబులతోన్.

### శ్రీకృష్ణుఁడు బలదేవాదులతోఁ బాండవులఁ జూడ వచ్చుట.

వ. ఇవ్విధంబునం బ్రకాశు లై పాండునందనులు శమీవృక్షనికృష్టసమస్తసాధ
నంబులుఁ బూజాపూర్వకంబుగాఁ దెచ్చికొని యుపప్లావ్యంబున వసియించి మత్స్యమహీనాథుండు పంపు సేయం బెంపు మిగిలి పౌరజానపద (సమానీత) నానావిధోపహారంబులు గైకొనుచు బహురత్నంబులకు భాజనంబు లై మహనీయవిభూతి శోభిల్లుచున్నంత వాసుదేవుండు బలభద్రపురస్సరంబుగా సాత్యకి సమేతుం డై సుభద్రాభిమన్యులం దోడ్కొని కృతవర్మయుఁ బ్రద్యుమ్నుండును

---

1 సాగి...వత్సరదినములు, నిండ కుండంగఁ బార్థుండు నిన్న బయలు. 2 నిండె ననుము నిండె ననుము నిక్కం. 3 వీఱిఁడి.

సాంబుడును యుయుధానుండును రుక్ముండును నక్రూరుండును నింద్ర సేనాది పాండవసారథులును రథారూఢు లై కొల్చి రా మజీయు ననేకయాదవకుమారులును గరితురగస్యందననిబిడంబు లగుబలంబులతోడ నిరుగెలంకుల నడవంజను దెంచి. 375

తే. భవ్యవిభవంబుతో నుపప్లావ్యపురము, సొచ్చిసంభ్రమమునఁ బొండుసుతులుదనకు నెదురు వచ్చిన నాహ్లాద మెసకమెసఁగఁ, దత్సమాగమయోగ్య[1]విధంబు నడపె

వ. బలదేవప్రముఖులకును దదీయసందర్శనసముచితసమాచారంబు లొనర్చి సుభద్రాభిమన్యులం బొంచాలిపాలికిం గొనిపోవ నభ్యంతరజనంబుల నియోగించి.

క. లలిత[2]మణిమయవిభూషణ,ములు రుచిరాంబరములును బ్రమోద మెదల నిట్టలముగ హరి గుంతీపు,త్రుల కెల్లను నిచ్చి పిదప ద్రౌపది కిచ్చెన్. 378

వ. ఇట్లు గట్ట నిచ్చి వేఱువేఱ రథకరితురగదాసదాసీజనంబుల నొసంగి పద్మనాభుండు పాండవులుం దానునుం గలసి సంతసంబున నలరారు చుండెఁ దదనంతరంబ. 379

సీ. ద్రుపదభూవిభుఁడు పుత్రులుఁ దానుఁ జతురంగబలములతోవచ్చి పాండుసుతులఁ గాంచి వారలు దన్నుఁ గరము సంప్రీతిమై గారవింపఁగ నుండెఁ గాశిరాజు
శైబ్యుండుఁ బదపడి సైన్యసమేతుఁ లై చనుదెంచి ధర్మనందనునిచేయు
సత్కారముల గాఢసమ్మదంబునఁ బొంది రవ్విరాటుండును నంతవట్టు

తే. వారలకుఁ దత్తదుచితప్రకారములఁ బ్రి
యంబుఁ దలకొన సంవిధానంబు సేసె
మజీయు బహుదేశములబంధుమాన్యమిత్ర
వర్గములు వేడ్కఁ బెండ్లికి వచ్చెఁ గలయ. 380

వ. ఇవ్విధంబున రెండుదెఱంగులచుట్టంబులు నైనభూపతులు దమతమవిభవంబులు మెఱసి వచ్చి యుండ విరాటుండు పురంబున నుత్సవంబు సాటించిన. 381

క. [4]కలువడములు మణితోరణ,ములుఁ గట్టిరి క్రముక కాండమోచాస్తంభం
బులు నాఁటిరి కుంకుమమునఁ, గలయ నలికి మ్రుగ్గు లిడిరి కర్పూరములన్. 382

క. వివిధాలంకరణంబుల, నవకాంతి వహించి పట్టణంబు వివాహో
త్సవమాధవలక్ష్మికి లలి,తవనం బై యెలమికలిమితావల మయ్యెన్. 383

ఉ. తాను సుదేష్ణయుఁ సుతులుఁ దమ్ములు బంధులు గంధమాల్యనా
నావరరత్నభూషణమనఁగప్రియమాంగలికప్రసాధనా
నూనవిభూతి నుత్స్యవిభుఁ డుజ్జ్వలలీల వహించి భూమిదే
[4]వానయనాదికృత్యపరు లైనజనంబుల గారవించుచున్. 384

---

1 వర్తనము. 2 ము లగుమణిభూషణ...బ్రమోదా బెద నిట్టల...ద్రుపద కి. 3 తుఁ డై.
4 కలువడఁగులు...మోచాస్కంధం. 5 వానయాది.

వ. గరువంపుసంభ్రమంబులతోడ నిజమందిరంబునందు. 385

సీ. [1]అమలరత్నప్రదీపావళి మెఱుఁగిడఁ బనిచి మణిస్తంభపంక్తిఁ గ్రొత్తఁ
జిగి దళు కొత్తునట్లుగఁ దొడయించి విచిత్రవితానముల్ సెలువు మిగులఁ
గట్టించి నూత్నముక్తాదామములతోడఁ గుసుమమాలిక లెడ గ్రుచ్చి వ్రేలఁ
గీలింప నియమించి కేవలమంగళభూరుహపల్లవతోరణములు

తే. సంఘటింప నియోగించి చందనమునఁ, బరిణయాగార మలుకంగఁ బాణియాణి
గలుగుముత్తియములప్రుగ్గుగా నొనర్పఁ, జతురపుణ్యాంగనాజనతతిఁ బొనర్చి.

క. వైదికలౌకికవిధిసం,పాదితవివిధార్ఘ్యవస్తుభరితత్వమునన్
వేదిక పొలు పగునట్లుగ, మోదమునఁ బురోహితుండు మునుకొని చేయన్.

క. ఉత్తర నలంకరింప ను,దాత్తాభరణాదివస్తుతతి యొసఁగి నరేం
ద్రోత్తముఁడు నేర్పు గలచెలి,కత్తియలం [2]బుచ్చెఁ బ్రీతి గడలుకొనంగన్. 388

## ఆభిమన్యుని వివాహమహోత్సవము.

వ. ఇట్లు వైవాహికవర్తనసంవిధానసావధానుం డగుమత్స్యమహీనాథుండు మా
హార్తికాదిశిష్టజనులు పరివేష్టింప నుండి లగ్నం బాసన్నం బగుచు వచ్చె
నని ధర్మతనయున కెఱిఁగింపంబనిచిన నతండు ననుజతనుజసహితంబుగా నలం
కృతుం డై వివిధప్రసాధనశోభితు లగుసమస్తబంధుజనంబులం గూర్చికొని
యభిమన్యునకు శృంగారంబు సేయించి భద్రగజారూఢుం జేసికొని యేనుం
గులం జేరు గలవారువంబులను [3]మట్టపుదట్టంబు నేసికొని మణిగణంబులు
నంబరనికరంబులుఁ బుష్పపుంజంబులు ఫలప్రచయంబులు లోనుగాఁ గలయో
గ్యవస్తువుల విస్తరిల్లినక్రంత నడవ మంగళతూర్యనాదంబులు విప్రాశీర్వాదం
బులు మాగధగానంబులు వందిజనవాక్యసంతానంబులుఁ జెలంగ వాసుదేవ
పురస్సరంబుగా విరాటుమందిరంబున కేతెంచి శంఖజయఘంటాపణవాదినిక్వణం
బులతోడ నెదురొక్కని చల్లుసేసలు గైగొనుచుం జొత్తెంచిన. 389

క. విరటుఁడు సంభ్రమమును నా,దరమును భక్తియును నాత్మఁ దలకొనఁ బూజా
పరుఁ డై సమయసముచితా, చరణంబులు నిర్వహించె సమ్మదలీలన్. 390

తే. విహితపరిపాటితో విప్రవృద్ధజనులు, పుణ్యకర్మపరంపరఁ బూని నడప
[4]నర్థిఁ గృష్ణయుధిష్ఠిరపార్థమత్స్య, వరులు దెరయొద్ద నవ్వధూవరుల నిలిపి. 391

వ. సాంవత్సరికదత్తకాలకళావిశేషంబుల మంగళతూర్యంబులు సెలంగ నత్తెర
యెత్తించిన 392

ఉ. వీనులఁ దియ్య మెక్కఁ మును [5]విన్కిఁ బరస్పరరాగవృత్తి లో
నూనినఁ జూచువేడుకల నువ్విళు లూరెడు నెమ్మనంబు ల

---

1 అతుల. 2 బనిచెఁ. 3 మట్టంపుపస్తువులు విస్తరిల్ల ఋణ్యాంగనాజనంబులు క్రంత నడప. 4 పరఁగఁ. 5 విన్నవిధంబులఁ జిత్తవృత్తి లో.

చ్చో నొకయింతసేపు నెడసొచ్చుట కోర్వక యుండ నున్నయ
మ్మానినియుం గుమారుఁడును మారవికారము లంకురింపఁగన్. 393
వ. అన్యోన్యావలోకనంబు సేయునప్పుడు. 394
సీ. వరుచూడ్కి ముద్దియవదనంబుపైఁబొటి తివుటమై నునుఁగాంతితీపు గ్రోలు
సుందరీరత్నంబుచూపు మనోరము నడుగులయొప్పుపై నల్ల నడరుఁ
బతివిలోకనములు పడఁతుకమ్మోదీవఁ గలయంగఁ బలుమఱు మెలఁగు చుండు
వెలఁదికటాక్షముల్ విభునిపైఁ గ్రమమున నెగసి మోమునఁ జోఁకి మగిడివచ్చు
తే. నొండొరువులలేఁజెమటల నూని [1]వ్రేఁగు,పడినచాప్పున నవయవభంగులందుఁ
దగిలి మఱపునఁ దడయు నిద్దఱవిశాల, నయనదీప్తులు నెఱుకువ బయలుపడఁగ.
వ. తదనంతరంబ. 396
తే. ఒండొరులదోయిళుల నినుపొందఁ జేయు, నట్టిప్రకరంబు లన్యోన్యమస్తకములఁ బోసిరి మందారకల్పలతలు,[2]విరులుగమియ నొండొంటిపైఁగురియునట్లు.
చ. లలితతనూవిలాసముల లజ్జకతంబునఁజేసి మున్ను వి
చ్చలవిడిఁ [3]బట్టఁగా వెరవు సాలక యోరలు వాఱుచూపులఁ
లలిఁ దలఁ బ్రాలు వోయునెడలం దగ వొందిన నూలుకొల్పి యి
మ్ములఁ బచరింతు రొండొరులమోహనమూర్తులపై వధూవరుల్. 398
తే. చిత్తమునగాఢరాగంబుచేతఁ జూపు, తెఱఁగుదోఁపఁ గెంపారెడు[4]తీఁగఁబోఁడి
మృదులపాణిఁ గుమారుండు మెలపుమై గ్ర,హించెఁ బల్లవాలంబిమత్తేభలీల.
వ. ఇట్లు పాణిగ్రహణం బొచరించి. 400
క. పెనుఁగుదుట నిడినచూతం,బును నవమాలికయుఁబోలెఁ బొలు పొంది రతం
డును నమ్ముగ్ధయు నేకా,సనమున నున్నపుడు నూత్నసౌభాగ్యమునన్. 401
సీ. కోర్కులు గెడఁగూడుకొని పారోమెడ్డుంగఁ జిత్తంబు లూఱుటఁ జిగురు లొత్త
బులకాంకురములకుఁ దలతాఁకు డై యిరుమేనను మవ్వంబు మిగిలి పొదలఁ
దఱి వేచి చనఁ బోయి తడఁబడి మార్గతి వడి చూపు లాదట బయలుపఱుపఁ
జెమటలతావులు తమలోనఁ గలసి వేఱొక్కసౌరభ మయి చొక్కసేయ
తే. గాఢసంస్పర్శభంగులు గలుగునట్టి, హోమసమయకృత్యంబుల నొదివి సాఖ్య
రసము పెన్నిట్ట పొరిఁబొరిఁ గ్రమ్ముదేర, సమ్మదాంబుధిఁ దేలిరి సతియుఁ బతియు.
వ. ఇవ్విధంబున వివాహంబు నిర్వహించి మత్స్యమహీనాథుండు మణిభూషణం
బులు రుచిరాంబరంబులుఁ గర్పూరాదిసుగంధద్రవ్యంబులుఁ దాంబూలంబుల
తోడిపల్లెరంబులఁ బచరించి పాండవులకు వాసుదేవపూర్వకంబుగాఁ బురో

---

1 వ్రేఁక...మఱువునఁ ; దడయు...నెఱుకలు బయలు. 2 విరులగమియు; విరులగములు.
3 బర్వఁగా...యి, మ్ములఁ బరఁగింతు. 4 మెఱుఁగుఁబోఁడి. 5 మెర్గునఁ ; మేదినఁ...మే
నుల మవ్వంబు...తడఁబడి మార్పడి (మార్గడి)... పెన్నింట బొరిఁబొరిఁ (పెన్నిట్టలఁనుబోలి).

హితప్రకరంబునకుం గట్ట నిచ్చి యాజ్ఞసేనీసుభద్రలకు ననురూపాభరణపరిధా
నంబు లంతఃపురవర్తు లైనయర్ఘ్యాజనంబులచేతం బుచ్చి సౌభద్రునకు భద్రసా
మజసప్తశతియును లోకోత్తరతురంగదశసహస్రంబును సలక్షణగోపంచలక్షయు
రథంబులు రెండువేలును దాసదాసీజనంబు లక్షయు మఱియు నానాప్రకా
రంబు లగుధనంబులు నరణం బిచ్చె నమ్మహనీయమహోత్సవంబు మంగళసంవి
ధానసావధానపుణ్యాంగనలవలనను నృత్తగీతాదివైచిత్ర్యమనోహరవారనారీ
జనంబులవలనను వినూత్నరత్నమయభూషణాది [1]దీప్తవేషవిరాజమాను లగు
కుమారులచతురపరిహాసాదివిలాసంబులవలనను బ్రభూతవిభవవిభ్రాజితు లగు
రాజసూనులమాననీయగరిమలలితవిహారవిశేషంబులవలనను బాంచాలయా
దవకేకయాది బాంధవమహిత మహిమాంచిత సంచరణంబులవలనను నానంద
నిష్యందిపాండునందనసౌహార్దంబువలనను మత్స్యమనుజపతిమందిరంబు పరమ
సంపద్భరితంబై యుండె నని చెప్పిన విని వైశంపాయనునితో జనమేజయుండు.

క. కుంతీనందను లట్లత్యంతవిభవ మెసఁగఁ బరిణయము నేసి సుహృ
త్సంతోషోజ్జ్వలు లై తదనంతర మెబ్భంగి నడచి రనవుడుఁ బ్రీతిన్. 404

చ. అమృతమయాత్మ భక్తి[2]సుగమానుభవోజ్జ్వలదివ్యవర్ష్మ
ట్సమయగతానుభావ పురుషత్రయతావివృతస్వభావ ని
ర్మమహృదయైకవాస మునిరంజననిత్యవిలాస దోషసం
గమవినికర్తనా పరమగౌరవధుర్యపదప్రవర్తనా. 405

క. దుర్వ్యాహపటుతాపత్రయ,నిర్వ్యాపణ[3]కరణ బోధనిర్మలజనహృ
త్పర్వ్యాచరణ మహోసుర, గర్వ్యాపహరత్వసంప్రకాశైకరణా. 406

మాలిని. నిగమకుసుమగంధోన్మేషభూతాభిధానా
సగుణవిగుణలీలా [4]సోమ్యసాక్షిత్వనానా
జగదవనపిధానస్థైర్యదత్తావధానా
నగశరధినివాసానందసంస్తూయమానా. 407

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తికవనసోమయాజిప్రణీతం బయినశ్రీమహాభారతంబున విరాటపర్వమునందు
సర్వంబును బంచమాశ్వాసము.

విరాటపర్వము సమాప్తము.

---

షవిరాజమానుం...మత్స్యనగరంబు. 2 నిగమా...త్రయతానృతనిస్స్వభావ,
పహతత్త్వసంప్రకాశనమూర్తీ ; గర్వ్యాహరణతత్త్వసంప్రకాశనకరు (ర) ణా.
)...దవనవిధాన...సంస్తూయమానా (సంధార్యమాణా).

166

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః

# శ్రీమదాంధ్రమహాభారతము

## ఉద్యోగపర్వము, ప్రథమాశ్వాసము

గౌరీపల్లవపుట

యోగాశ్రయమంజరీసముజ్జ్వలమూర్తి

యోగీంద్రసంతతాంత

ర్యాగపరీపాకరూప హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

తే. ఎలమి నభిమన్యు పెండిలి యివ్విధమునఁ, జేసి యుల్లాసలక్ష్మి గైసేసి మత్స్య
మనుజపతియన్వయంబు పావనముసేసి, దినచతుష్టయానంతరమునఁ బ్రియమున.

వ ధర్మతనయుండు దమ్ములుం గొడుకులుం [2]బరివేష్టించి యుండ విశాలరమణీ
యం బగువిరాటుకొలువుకూటంబున కరిగి యందు. 4

క. విరటుఁడు బొంచాలుండును, హరియును రాముండు వారియనుజతనూజుల్
పరిణయసమాగతాఖిల, ధరణీశులు [3]బలసి యుండఁ దద్దయు నెమ్మిన్. 5

వ. ఉన్నసమయంబున సభాసదులైనమానవేంద్రులు నానావిధంబులఁ గృష్ణయుధి
ష్ఠిరులతో సంభాషణంబులు సేయు చుండఁ బొండవకార్యార్థి యై కృష్ణుండు
దదీయవచనంబులు వారించి వారలఁ గలయం గనుంగొని యిట్లనియె. 6

మ. కపటద్యూతమునందు సౌబలునిచేఁ గొంతేయు లాత్మీయరా
జ్యపదభ్రంశమఁ బొంది [4]సత్యనిరతిఁ శక్తాత్ము లై యుండియుం
గుపితస్వాంతులు గాక తత్సమయసంక్షోభంబు గాకుండఁగా
విపినావాసము గూఢచర్యయును గావింపం దలం పొప్పదే. 7

ఆ. తలఁచినట్లు వ్రతముసలిపి యమ్మూడ్కిఁ బం,డ్రెండువత్సరములు పాండవేయు
లకట క్రూరసత్త్వయాతుధానావలి,తోడఁ గాననమునఁ గూడి మనరె. 8

---

1 వల్లభ పటు...ర్యాగమపరిపాకరూప; (ర్యాగమపరిపాకరూఢ). 2 బరివేష్టించి చనుదేర విశాల.
3 గొలిచి యుండఁ; బలసి కొలువఁ. 4 ధర్మనిరతిఁ (సత్యాత్ము లై).

క. పదపడి దు స్తర మగునీ, పదు[1]మూఁడగునేఁడు గడవఁ బడుట యరిది త
మ్మెదు రెఱుఁగమికై యాపద, లొదవిన నైరించి రిట్టియునికియుఁ గలదే. 9

క. [2]మీరలు ధర్మజువర్తన, గౌరవ మెఱుఁగుదుర కాదె కావున నాగాం
ధారీతనూభవులకును, వీరలకును హితమ కా వివేకప్రౌఢిన్. 10

తే. ధర్మమార్గంబు [3]దప్పక తలఁపుఁ డొక్క, తెఱఁగు ధర్మువు దప్పి యుధిష్ఠిరుండు
పడయ నొడఁబడఁ డయ్యింద్రపదవి యైన, నుచితగతి నెంత వడసిన నుల్లసిల్లు

వ. కావునఁ బొండవులకుఁ బితృధనం బగురాజ్యంబు [4]గపటద్యూతంబున దుర్యో
ధనుం డపహరించుటయు నది వీరలు దిగ్విజయంబుఁ జేసి యలవరించికొన్నపదం
బగుటయు ధర్మసూనుమహానుభావంబు విచారింపక ధార్తరాష్ట్రులు పరిభ
వించినం దెగి యితండు వారలకుం గీడురోయమియు నీరెండు దెఱంగులవారికిం
బంచి కుడువం దగుటయుం దలపోసి తగినకార్యంబు సెప్ప నర్హాల రేనును
నాకన్నంత సెప్పెద వినుండు. 12

క. కుంతీతనయులు సమయము, [5]శాంతతఁ మై నడపి తమభుజాబలమును దు
ర్దాంతోద్యమశౌర్యము నెఱఁగింతు మనుచు నున్నవారు గినుకెదఁ గదురన్.

క. వీరితలం పెఱిఁగిన గాం, ధారీతనయుఁడు సుహృద్విధానముఁ [6]గూర్చుం
బోరఁ బరిమార్తుఁ గొంచెపు, వా రై యున్నెడన యని యవశ్యముఁ గడఁకన్.

క. [7]అలఘుబలవిక్రమోదా, త్తుల కైనను బలము లేక దోర్గర్వము మై
గెలువఁగ వశమె సహాయము, కలిమి ననంతంబు లగుపగఅసైన్యములన్. 15

క. కావునఁ బొండవపక్షము, భూవల్లభకోటి యిచటఁ బ్రోవగు నిమ్మై
నావీరులు నీవీరులు, దేవాసురులట్ల యనికిఁ దెగుదురు గడిమిన్. 16

వ. [8]ఇది యిక్కడితెఱంగునకుఁ దోఁచినతలం పక్కడివారి చిత్తవృత్తి యెట్టిదగుట
యెఱుంగ మెదిరిమతం బెఱుంగక యెట్టికార్యంబు నిశ్చయింప నెర వగునే
కావున నియ్యవసరంబునం దగిన మానిసి నందులకుం బుచ్చువలయు దుర్యో
ధనుండు వీరికి రాజ్యంబుపా లిచ్చిన మే లగుఁ గాక తక్కిన నప్పటికిఁ బోలిన

---

1 మూఁడవయేఁడు... రెఱుఁగకుండ నాపద, లొదవఁగఁ జరియించి రిట్టి. 2 ఆరయ... హితముగా. 3 దప్పఁగఁ దలఁపఁ డొక్క, తెఱఁగు గైకొని సేయుం యధి (మూలవిపర్యస్తము). 4 గపటంబున...గీడుసేయ రోయమి...కుడువం దగుపాం దగుటయుం...నర్హాల రేనును నాయెఱింగినంత ; నర్హాల రైనను నాకన్నంత. 5 శాంతంబుగ...గినుకెడఁ. 6 గూర్చుం... గడఁకన్. 7 అలఘుతర...దోడు (దళము) లేక దోర్గర్వముచే...కలిమిన గెలువంగ నగుపగఅ; కలిమి ననంతంబులఁగ పగఅ గెల్వ నగున్. 8 ఇది యొక్కతెఱంగునం దోఁచినతలం; ఇది యిక్కడికార్యంబునకుఁ దోఁచినతెఱం; ఇది యిక్కడితెఱంగునం దోఁచినతలం పక్కడి వారిచిత్తవృత్తి యెద్దియేని యెఱుంగక కార్యంబు నిశ్చయింప నగునె...వృత్తి యట్టిద యగుటయు నెఱుంగుదుమె...(మెదిరితలం పెఱుంగక యిట్టికార్యంబు నిశ్చయింప నేర నగునే)...మే లట్లు గాక తక్కినప్పటికిఁ.

పని సూచుకొంద మని పలికిన విని బలదేవుం డియ్యకొని రాజలోకంబు
నాలోకించి యి ట్లనియె. 17

క. హరివాక్యము వింటిరె [1]యిది, యిరుదెఱఁగులజనములకును హితమును ధర్మో
త్తరమును నై యున్నది యీ, వెరవున శక్యంబు మనకు వీరలఁ దీర్పన్. 18

చ. తమసగపాలు గోలుపడి దానిన యిప్పుడు గోరువీరికిఁ
సముచితవృత్తి నిచ్చి తమసానున సంతస మంది యున్కి యు
క్తము ధృతరాష్ట్రసూనునకు దాన నపాయము లేక యుండుఁ గో
ప ముడిగి వీరు సేయుదురు బాంధవ మిజ్జగముం బ్రియం[2]పడున్. 19

వ. కావున [3]నిక్కార్యం బెడ సేయక యొక్కరుం బసుప వలయు వాఁడుసుం జని
యభిమతంబు సాధించునప్పుడు. 20

ఆ. మాటపొం దెఱింగి [4]మోటమై నల్లన, చేరి కౌరవేంద్రుచిత్తవృత్తి
కనుగుణంబు గాఁగ నానతుం డగుచుఁ బ్రార్థించి యడుగకున్నఁ దెఱఁగుపడదు.

వ. అది యె ట్లనిన ధర్మనందనుం డతనియుద్ధతికిం [5]బయిలోడి మెయివడి గల
నడవడిం బ్రవర్తిల్లు చుండియు జూదంబువెంట మోసపోయి తొడరి చిక్కినం
బడియె నదియును నతం డడుపివిద్యాపాటవంబు దనకు మిగుల లేమిం జేసియు
బంధుజనంబులు దన్ను వారించుటయుఁ దా నాడుట మాని గాంధారరాజు
నియమించినం దత్కౌశలంబునఁ బరిణతుండు కావున నాశకుని యూడి
యుధిష్ఠిరుం డొడ్డినయొడ్డిమియు గెలుచుచు వచ్చి న ట్లగుట నాతనియందును
గొఱంత లే దిత్తెఱంగున వాక లధర్మపరు లని నిందింప రా కునికి కారణం
బుగా వీరలు వుచ్చినమానిసి వినయంబుతోన యిక్కార్యంబు దీర్చికొని రా
వలయు ననిన సాత్యకి గోపించి యి ట్లనియె. 22

### సాత్యకి దుర్యోధనుకడకు దూతం బంపఁ గూడ దని చెప్పుట.

ఆ. ఇట్టు లాడఁ దగునె యిది నీక పోలు ని, న్నే మనంగ నేర్తు నిత్తెఱంగు
పాడి గాఁగఁ బూని పలుకంగఁ [6]జెవి యొడ్డి, యాచరించువారి నందుఁ గాక.

క. వేడుక వుట్టిన జూదం, బాడెనె ధర్మజుఁడు వార లందఱుఁ [7]దమలోఁ
గూడికొని పిలిచి బలిమిన, యాడి కపటజయము గొనుట యది దగ వగునే.

క. ధర్మతనూభవుదెస దు,ష్కర్మము రూపించి సభ నొకండును మైమైఁ
బేర్మి నెడక పో నేర్చునె, ధార్మికు లిం [8]కెట్టివారు తథ్యం బరయన్. 25

చ. పలికినచందముల్ నెఱపి పైతృక మై చను[9]రాజ్యభాగ మి

---

1 యది (యొ, వెరవున శక్యంబు). 2 పడక. 3 నిక్కార్యంబున కెడ. 4 యోట లే కల్లన. 5 బయిలోట గలుగునడవడిం బ్రవర్తిల్లుచు... గెలుచుచు వచ్చె...నిషేధింప రా కునికి. 6 జెవు లొడ్డి (జెవి యొగ్గి), యాలకించువారి. 7 సభలోఁ. 8 కేటివారు. 9 నాత్మభాగ.

మ్ములఁ బడయం దలంచి బలముం జలమ్ము నెఱపం గడంగువీ
రలు నొరు వేఁడఁ బోదురె యరాతులు సాధుల మెత్తురే రణం
బుల జయలక్ష్మిఁ జేకొనుటఁ బోలునె యొండొక రాజధర్మముల్. 26

తే. సముచితము లగుమాటలఁ జక్కఁబడక, తక్కినే నుక్కువుం డగుధా
ర్తరాష్ట్రుఁ గ్రూరశరముల నేనియ్యకొలుపువాఁడ, [1]నవనిగౌంతేయులకు నిచ్చునట్లుగాఁగ.

క. భీమార్జునులకు రణమున, నేమగలును [2]బ్రతియై వీరు నేనును సైన్యో
ద్దామముల మై నడచిన నే, భూమీశులు నెదిరి బ్రదికి బోవంగలరే. 28

ఆ. కవలవారుఁ గొడుకుగమియుఁ బాంచాలవ,ర్గంబు వృష్ణివరులుఁ గడఁగిరేని
నొక్కమాత్రలోన నువ్వెత్తు గొనరె దు,ర్యోధనాదిశతము [3]నుద్దవిడిన. 29

క. ఈమత్స్యపతి [4]సహాయము, గా మాకుం దీర్ప రానికార్యము గలదే
సామాద్యుపాయపరుఁ డు,ద్దామభుజాబలయుతుం డితఁడు కేవలుఁడే. 30

క. నామతమునఁ గార్యము సం,గ్రామము [5]సేయుటయ యిట్లు గా కీలోనఁ
సామవచనంబు లక్కుఱ, భూమీశ్వరతోడ నాడఁ బుచ్చెద రేనిన్. 31

ఉ. దైన్యము దక్కఁ దూత యుచితంబుగఁ బాండునృపాలుపాలు రా
[6]జన్యవరుండు ధర్మజుఁడు సమ్మతి వేఁడెడు నన్న లోకసా
మాన్యవిధిం దగంగ గరిమంబున నిచ్చినఁ బుచ్చికొంద మ
న్యోన్యవిరుద్ధభాషణము లాడినఁ దత్ఫల మాతఁ డందెడున్. 32

వ. అనిన ద్రుపదుం డిది వోలు బలదేవు[7]మాట మాట గాదు బలపరాక్రమ
వంతుండును సహాయసంపన్నుండును దుష్టాత్ముండును నైనదుర్యోధనుండు
ప్రియవచనంబులు రాజ్యంబుపా లిచ్చుట కియ్యకొనమి సిద్ధంబు యుద్ధంబునం
గాని చక్కఁబడఁ డని పలికి మఱియు ని ట్లనియె. 33

క. మృదుభాషణముల దుర్జన, హృదయములు ప్రసన్న తామహిమఁ బొందునె యొ
ల్లిదముగఁ గొని యంతంతకు, మద మెక్కువగాక దురభిమానము పేర్మిన్. 34

వ. అదియునుం గాక. 35

తే. కూటికై ద్రోణభీష్ములు గుమతి యనక
యనుసరింతురు ధృతరాష్ట్రుఁడును దనూజు
తృష్ణ నూనినవాఁడు రాధేయుబోఁటి
తులువ లెల్లను [8]నతని సద్బుద్ధి యండ్రు. 36

వ. కావున నతండు దుర్వినీతుం డై యుండు నెల్లభంగుల సంగరంబు గాఁ గల

---

1 నరసి. 2 (సరియె వీరు నేమును) శౌర్యా. 3 నుద్దవడి (ని) న. 4 సహాయుఁడు, గా..., దామయశోబలయుంతుం. 5 సేయుటయ యట్లు ; సేయుటయ లెస్స యటు గాకున్నన్, సామవచనములు సక్కుఱు, ...తోడఁ జెప్పఁ. 6 జన్యవిభుండు ; జన్యుఁడు ధర్మనందనుఁడు...డొందెడున్. 7 మాటలు పాడిగావు ; మాట పాటిగాదు...వీరికి రాజ్యంబు. 8 వాని.

యది యీసమయంబున బలంబులం గూర్చికొన పిలువం దగురాజులం [1]బిలిచి పుచ్చువలయు సుయోధనుండును దోడాసపడి పుచ్చు నుచితపరు లగునరపతులు దొలుతఁ జెప్పినవారిక సహాయత్వంబుఁ జేయం జూతురు మనము వెస గల కాలరుల వేగంబ పుచ్చి శల్యకేకయధృష్టకేతుజరాసంధతనయప్రభృతులయిన భూపతులకును వారివారిబంధుమిత్రజనంబులకును నెఱింగించి పుచ్చుట కార్యం బిది నాకుం బోలినతెఱం గని పలికి తనకెలన సముచితాసనంబున నున్న విప్రవరుం జూపి. 37

క. ఇతఁడు మదీయాగ్రపురో,హితుఁ డితనికి నెల్లపనులు నెఱిఁగించి తగన్
ధృతరాష్ట్రకడకుఁ బనుపుఁడు, చతురవచనరచనఁ గఱపి సంప్రీతిమెయిన్. 38

ఉ. ఆతనిసమ్ముఖంబునఁ దదగ్రతనూజుకడన్ [2]మరున్నదీ
జాతునిసన్నిధిం గలశసంభవునొద్దఁ గ్రమోచితంబుగా
నీతెఱఁ గిట్టు లాడు మని యేర్పడ నంతయుఁ జెప్పి పుచ్చుఁగా
నీతిమెయిం దగం బలుక నెయ్యము లాభముఁ బెంపుఁ జొప్పడున్. 39

వ. అనిన వాసుదేవుండు పాంచాలపతివచనంబు లుచితంబు లయి యున్నయవి
యిబ్భంగిన చేయవలయు ననిపలికి మఱియు ని ట్లనియె. 40

క. [3]కౌరవులకుఁ బాండవులకు, నారయ నే నొక్కరూప య ట్లగుటఁ దగన్
వారును వీరును దమతమ, నేరిమిమెయి ధరణి యేలి నెగడఁగఁ జూతున్. 41

తే. [4]పెండ్లి కని పిల్వఁ బంచినఁ బ్రియముతోడ, నేగుదెంచితి మిన్నాళ్లు నెల్లయొప్పి
దములఁ జూచితి మియ్యెడఁ దడవుగాఁగ, నిలువఁదీఱదుపోయి రావలయుమాకు.

వ. అని పలికి ద్రుపదు నాలోకించి మీరు మాకెల్లవారికి గురుస్థానంబు మీమాట యనిన ధృతరాష్ట్రుండు బహుమానంబునేయు మిమ్ము శాంతనవుండునుం గొని యాడు మీయందు ద్రోణకృపాచార్యులు సఖ్యంబు వాటింతు రట్లగుటంజేసి.

తే. పాండవార్థమై యొక్కరుఁ బనుప మీక,భరము మీపలు కందఱపలుకు మీరు
తెఱఁగుపఱుపంగ [6]మిగిలి యుద్రేకు లైన,వార చెడువారు విమలవిచారవిభవ.

క. పొందైన లెస్స [7]విరసపుఁ, గ్రం దయ్యెడుచంద మైన రాజుల నెల్లన్
ముందర రావించి క్రమం, బొందఁగ మముఁ బిలుపఁ బంపు డొయ్యన పిదపన్.

క. మీపనుపున రాజ్యముపా, లీపాండుతనూభవులకు నీ కున్న [8]భుజా
టోపభయంకరుఁ డర్జును, కోపానల మడరి ముట్టికొనదే వారిన్. 46

చ. అని గమనోన్ముఖుం డయి మురాంతకుఁ డాద్రుపదుండు ధర్మనం

---

1 బిలువం బంచి యుద్ధసన్నద్ధుల మయి యుండ వలయు...పిలిచి పుచ్చు నుచిత; పిలువం బుచ్చు నుచిత. 2 వియన్నదీ...నెయ్యము లియ్యముఁ. 3 కౌరవులును బాండవులును, నారయ నా కొక్కరూప... నేరుపుమెయి. 4 పెండ్లికిని బిల్వ... నెలమి యొప్పి. 5 కృపాదులు. 6 (బూని) మీఱి...చెడుదురు...హృదయ. 7 విసరపుఁ; వీరపుఁ; కయ్యపుఁ. 8 జయా.

దనుఁడు వృకోదరాదు లగుతమ్ములు మత్స్యమహీవిభుండుఁ ద
న్ననుప హలాయుధప్రభృతియాదవలోకము తోడ రా ముదం
బున నిజపట్టణంబునకుఁ బోయె సముజ్జ్వలవైభవంబునన్. 47

వ. వివాహమహోత్సవంబునకు వచ్చినతక్కటిరాజులును సంగ్రామసన్నాహంబున
కై తమతమపురంబులకుం జనిరి తదనంతరంబ. 48

క. సమరమునకుఁ దగునుద్యోగమునఁ బ్రవర్తిల్లి రెలమిఁ గౌంతేయులు మ
త్స్యమహీనాథుఁడు [1]సన్నాహము సేసెఁ ద్రుపదవిభుఁడు నాయిత మయ్యెన్.

వ. ఇట్లు సన్నద్ధులై [2]వెలివీడు విడిసి తమకు ననురక్తులైనరాజులపాలికిం దగు
దూతలం బుచ్చి రట దురోధనుండు వీరలచందంబు విని తానును దనబంధు
మిత్రగణం బైనరాజలోకంబు నెల్ల రావించిన. 50

క. ఇభతురగస్యందనగతి, రభసంబునఁ బృథివి యద్రువ రాఁ దొడఁగిరి భూ
విభులు నలుదిక్కులను లోకభయంకరలీల నుభయకటకంబులకున్. 51

ద్రుపదుఁడు దనపురోహితుని దుర్యోధనుకడకు దూతఁగాఁ బంపుట.

వ. అట్టిసమయంబున నజాతశత్రుననుమతి వడసి పాంచాలపతి వయోజ్ఞానవృద్ధుం
డైనతనపురోహితుం గురుపతిపాలికిఁ [3]బుచ్చువాఁ డై యతని రావించి.

క. హితుఁడవు మతిమంతుండవు, చతురవచనకోవిదుఁడవు [4]సమయజ్ఞుఁడ వు
న్నతవంశవర్ధనుఁడ విం,గితవేదివి నెచ్చెలివి సుకృతి వ ట్లగుటన్. 53

తే. నాకుఁ గర్తవ్య మగుపని నీకుఁ జేయఁ, దగవు గావున నెల్లవిధములఁ బూని
పాండవార్థంబు ధృతరాష్ట్రుపాలి కరిగి,నేర్పు వాటించి కార్యంబు దీర్పవలయు.

వ. అని చెప్పి యొడంబఱిచి యతనితో మఱియు ని ట్లనియె. 55

క. విను కొడుకు గొన్న వేదుఱ, కొని [5]కొట్టినతిండికాఁడు కుటిలుం డతఁ డా
జనపతిచందము ధర్మజు, ననుపమశీలంబు నెఱుఁగు దది య ట్లుండెన్. 56

తే. పుడమిపాలు పాండవులకు నడుగఁ బోయి
నీవు ధృతరాష్ట్రుతో ధర్మనిష్ఠ మైన
యుచిత మాడిన నందుఁ బో టొడ్డి యున్న
దొరలభృత్యులమనములు దిరుగఁబడవె. 57

క. గురుభీష్మాదుల మనములు, దురములకుం జొరక యుండ దురోధనుఁ డా
తురుఁ డై యొడఁబఱుపఁగ ని,ప్పరుసున నెర వైన జెచ్చవడు బల మెల్లన్. 58

ఉ. పాండుతనూభవుల్ వడినపాటులు బంధుల కెల్లఁ దెల్పుచుం
బండితవృద్ధసజ్జనులపాలికిఁ బోయి కులోచితంబు గా
కుండుట సూపి చెప్పుచుఁ బ్రియోక్తులఁ దక్కటివారి [6]నిట్లు మే

---

1 నుత్సా, హము సేసెను. 2 వెడలి వీడు (వడసి) విడిచి...బనిచి రంత. 3 బనుచు. 4 సర్వ
జ్ఞుఁడ (వున్నతవంశవర్ధనుఁ). 5 కొట్టినతీఁటుకాఁడు; క్రొవ్విన...కుజనుం డతఁ. 6 కెల్ల.

లొండొకచంద మెప్ప దని యుల్లములం దలపోయఁ జేయుచున్. 59

వ. మఱియు సమస్తజనంబులమనం[1]బులు నిక్కడ వ్రాలునట్టియుపాయంబు లెన్ని గల వన్నియు నయ్యెతగవులమై నాచరించుచుఁ జరియించునది యిచ్చట విరాటుకొలువుకూటంబునం బుట్టినకృష్ణాదులసంవాదంబు తెఱంగును మన యెఱిం గినయదియ తదనురూపంబుగాఁ బలికి పాండవులకుఁ దేజోలాభంబుం గావించుట కర్తవ్యంబు నీవు కరినగరంబున వసియించి ధృతరాష్ట్రి ధార్తరాష్ట్రి గాంగేయవిదురగురుకృపాదులకడ కరిగి నానాఁటికి వారివారిచిత్తంబుల తెఱం గెఱింగి ప్రవర్తింపుము దైవగతిం జేసి నీయెడ్డినసూత్రంబునకు సుయోధనుం డొడంబడియెనేనియు నదియ సకలజనసమ్మతం బయినవిధం బగు దాన నజాతశత్రుండును భ్రీతుం డగుఁ బోయి రమ్మని నిశ్చయంబు సేసిన నమ్మహీసురవరుండు. 60

క. మును పాంచాలవిభుని పీఁడొఁకని ధర్మజు భీము నరు నకులు సహాదేవుం
గని [2]యనుమతుఁ డై యందఱు, ననుపఁగ మన్ననలు వడసి యరిగెం భ్రీతిన్. 61

వ. అంత నక్కడ దురోధనుండు సకలరాజన్యసామాన్యంబుగా గోపాలదేవుపాలికి నూతం బుచ్చుట దగ వగునే యని విచారించి. 62

క. వెరవుమెయిఁ దాన కతిపయ, పరిజనసహితముగ నరిగెఁ [3]బటుతురగగతి
స్ఫురణానుమోదలీలా, భరితుఁ డగుచు వేగిరంపుఁబయనములఁ దగన్. 63

వ. చని తదీయపురప్రవేశంబు సేసె నావివసంబున ధనంజయుండును గోవిందుం గాన వచ్చె నట్టియెడ. 64

తే. [4]అతఁడు పవడింప మునుకొరవాధినాథుఁ,డరిగి తలయంపి దెస నున్న తాసనమున
నుండెఁ బదపడి కాల్కడయొద్ద కల్లఁ, జని వినమ్రుఁ డై నిలుచుండె సవ్యసాచి. 65

వ. అంత. 66

క. మేలుకని కృష్ణుఁ డర్జును, నాలోకించి మఱి కౌరవాధిపుఁ గని త
త్కాలోచితోబహుమతియైఁ, జాలఁ బ్రియం బిరువురకుఁ బ్రసన్నతఁ జేసెన్. 67

వ. తదనంతరంబ. 68

ఉ. వారలఁ జూచి కేశవుఁడు వచ్చినకార్యము సెప్పుఁ డన్న న
క్కౌరవనాథుఁ డి ట్లనియెఁ గయ్యము [6]సేయువగ్గ సహాయముం
గోరి భవత్సకాశమునకుం జనుదెంచితి మేము వీరు నీ
కారయ నొక్కరూప హృదయంబునఁ బేర్చినబాంధవంబునన్. 69

క. ము న్నేను గాన వచ్చితి, నిన్ను సుజను లైనవారు నెమ్మిని మునుముఁ

---

1 బులుం బ్రియోక్తుల నిక్కడ...కృపాదులయిండ్లఁ...సీయాడిన. 2 యందఱు వేడుకతోఁ. 3బటుతరగతి వి, స్ఫురణానుమోదలీలా, పరిణతుఁ డయి. 4కణఁక...నున్న...పదంపడికా (లి)ళ్లకడకు; నుండెఁ...కాల్కడ కొయ్య నొయ్యఁ. 5 బహుగతి; కృతమతి యై, చాలఁ. 6 సేయువెడఁ; సేయఁదగఁ; సేయు నుపాశ్రయంబునఁ...(భవత్స)కాశ) భవత్స)సాదమునకుం.

[1]గన్నం దగఁ గైకొండ్రు స,మున్నతసౌజన్యసారయుతుఁడవు నీవున్. 70

వ. కావున లోకంబుపాడి విచారించి నాకుం దోడు గావలయు ననిన వాసుదేవుం డి ట్లనియె. 71

ఉ. నీ విట మున్న వచ్చి [2]తిని నిక్కము పార్థునిఁ దొల్తఁ గాంచితిం
గావున మీకు నిద్దఱకు గౌరవ మొప్పఁగఁ దోడుపాటు స
ద్భావము దీనికిం దెఱఁగు దప్పక యుండఁగ నేర్పరించెద
న్నీవల పెట్టు లట్ల తగ నీవును నీతఁడుఁ గోరికొం డొగిన్. 72

క. నాపాటియ పదివేవురు, గోపాలురు గలరు సమరకోవిదబాహా
టోపాభిరామమూర్తులు, చాపాద్యాయుధకళావిశారదచిత్తుల్. 73

క. నారాయణాభిధానులు, వారలు గయ్యంబు [3]సేయువా రొక్కొడ నే
నూరక నిరాయుధవ్యా,పారతమై నుండువాఁడఁ బరమాప్తుఁడ నై. 74

క. వా రొకతల యే నొకతల, యీ రెండుదెఱఁగులందు నెయ్యది ప్రియ మె
వ్వారికిఁ జెప్పుఁడు దొలితొలి, గోరికొనఁ బాలునికిఁ దగుం బొడిమెయిన్. 75

అర్జునుఁడు శ్రీకృష్ణునిం దనకు సహాయునిఁగాఁ గోరికొనుట

క. అని పలికి హరి గిరిటిం, గనుఁగొని [4]కొండొకవు నీవు గావున నీకున్
మును గోరఁ బొడి యనవుడు, విని కృష్ణునిఁ గోరికొనియె విజయుం డెలమిన్.

ఆ. దాని కాత్మఁ బొంగి, ధార్తరాష్ట్రుఁడు వారి, నపహరించికొనినయట్ల కాఁగఁ
దలఁచి చెన్ను [5]మీఱి బలములఁ గైకొని, చనియెఁ బ్రీతి రాముసదనమునకు.

వ. చని యతనిం గని సమ్మానంబు వడసి తనవచ్చినకార్యం బెఱిఁగించిన దుర్యో
ధనునకు బలదేవుం డి ట్లనియె. 78

క. అభిమన్యువివాహామునకుఁ, బ్రభువర్గం బెల్లఁ గూడఁబడి యుండఁగ నా
సభ నీకై యేఁ బలికితి, నిభపురమున మాట వుట్ట[6]దే యీఁపు వినన్. 79

వ. దానికిఁ గొంద ఱసహ్యపడి పాండవపక్షపాతంబునం బ్రతికూలవచనంబులు
వలికిన నవి కృష్ణునకుఁ బ్రియంబు లై యుండె న ట్లగు[7]టం జేసి. 80

తే. అతనిఁ బాసి యొక్కింత ప్రొద్దైన నిలువఁ,జాలమియుమూలముగ విరసంపుమాట
లాడ నొల్లమి నేమియు ననక యంత, నుండి యొకనిశ్చయమ్ముమై నున్న వాఁడ. 82

వ. అది యెయ్యది యంచేని. 82

క. మీరును వారును జలమునఁ, బోరెడునెడ [8]నెద్ది యెట్లు వోయిన నెఱి నే
నూరక యుండుదుఁ దో డె,వ్వారికిఁ బో నింత నిక్కువం బెబ్బంగిన్. 83

వ. అనిన విని దుర్యోధనుండు దాని కియ్యకొని సవినయంబుగా బల దేవుని వీడ్కొని

---

1 గన్నంత నె క్కొం. 2 తది...తోడ నెంకయును దప్పక...; దీనికిం దగవు తప్పక రెం డుగ నేర్పరించెదఁ. 3 సేయు వలను గలరు నే; సేయు వా రొక్కఁడ నే. 4 కొండికవు. 5 మిగిలి దళములఁ. 6 దె (ది) ట్టీవు వినఁ. 7 ట యెఱిఁగి. 8 నెవ్వ రట్లు; నెవరివంకఁ బో.

వాసుదేవు నామంత్రణంబు సేసి కృతవర్మ పాలికిం జని యాతం డొక్కయక్షో
హిణితోడఁ దన్నుం గలయ వచ్చువాఁ డయి యూఱడం బలికినఁ బ్రియం
బంది నిజపురంబున కరిగెఁ దదనంతరంబ కృష్ణుం డర్జున కి ట్లనియె. 84

క. నారాయణగోపాలుర, భూరిపరాక్రములఁ గురువిభుఁడు గొన సంగ్రా
మారంభరహితు నన్నుం, గోరికొనుట నీకు మే 1లగునె తలపోయన్. 85

క. 2అనుటయు నాతఁడు హరి కి, ట్లను నేను రణంబునకు సహాయం బొల్లఁ
విను సుప్రసిద్ధుఁడవు నీ, వని సేసినఁ బేరు నీక యగు నెప్పాటన్. 86

వ. నీ కెదు రై జయంబు గొన రా దట్లగుటంజేసి విజయమూలం బగునీతోడును
వలయు నీవు సమరంబు సేయ 3కునికియుం బ్రియంబు కావున నిన్నుం గోరి
కొంటి నని చెప్పి మఱియు ని ట్లనియె. 87

క. సారథ్యం బొనరింపు మ, పారకృపాలీల నెల్లభంగుల 4నా కీ
గౌరవమును జిరకాలము, గోరినయది దీని నిమ్ము గుణరత్ననిధీ. 88

క. అనినఁ గిరీటికి హరి యి, ట్లను నీ దగుకోర్కి వీర్ప టది నాకు వ్రతం
బనఘా తగ సారథ్యం, బొనరించెద నీకు 5నసమయుద్ధక్రీడన్. 89

క. అని యూఱడించి నరుఁ దో, డ్కొని ధర్మతనూజునొద్దకుం బ్రియ మెసఁగం
జనుదెంచెం గార్యాలో, చనమును దగఁ జేయు బుద్ధి శౌరి గడంకన్. 90

వ. అంత నట శల్యపాలికిం బోయినదూత లతనిం గని సముచితాలాపంబుల సమర
సహాయత్వంబునకుఁ గోరి పిలిచినం బ్రీతుం డై యతండును బుత్రమిత్రసమే
తంబుగా నానాసేనాతిసంకులంబుగాఁ గదలి పాండవు లున్నయెడకు నిత్యప్ర
యాణంబుల నడచుసమయంబున. 91

### దుర్యోధనుండు శల్యసాహాయ్యంబు గోరుట.

తే. ఇంతయును విని కౌరవాధీశ్వరుండు, దమ్ము లగునా ప్తజనములఁ దత్క్షణంబ
మద్రనాథునిచనియెడుమార్గమునకుఁ, బుచ్చి యెడనెడ నతులవిభూతి మెఱయ.

సీ. అరు దారుమేలుక ట్లాయితం బై చూడ నొప్పారి తను వగుచప్పరములుఁ
6బర పైనచెలువంబు గరగరికయుఁ దియ్య తెలినీరుఁ గలిగినదీర్ఘికలును
బొడవైనమువ్వంచఁబొలుచునట్లుగ నేనుఁగులకు గుఱ్ఱములకుఁ గొట్టములును
ముందర బయలైనచందంబుఁ జతురాభిమత మైనయాస్థానమండపములు

ఆ. బియ్యములును నేయుఁ బెరుఁగును గూరగా, యలును వంటకట్టియలును గడ్డి
కవణములును బెల్లుగా నొడఁ గూర్చి ని,గూఢవృత్తిఁ దానుఁ గూడ నడచె. 93

---

1 లొఁకో. 2 అనవుడు...సహాయత యొల్లఁ, విను నీవు సుప్రసిద్ధుఁడ, వని. 3 కునికి య ప్రియం. 4 ననికిఁ, గౌరవమునఁ. 5 నతుల. 6 బరపు లై చెలువంబు..., (బొడవు నై) బొడవు లై మువ్వంచఁ...,మతము లౌ నాస్థాన...,(ఖాణములును బెల్లుగా నొడఁ).

వ. ఇవ్విధంబున విడిదలపయనంపుసంపదలు వొంపిరివోవం దనకు సమకట్టినసమస్త వస్తువులయవైకల్యంబునకు శల్యుండు సంతుష్టాంతరంగుం డై నిజపరిజనంబులం జూచి యిట్లు చతురంబుగా మనకు వలయువాని సంపాదించుటకుఁ బ్రవర్తకు లైనయధిష్ఠిరామాత్యు లెవ్వారు వారలం దోడ్కొని రండు వారలు ప్రసాద దానంబున కర్హు లని పలుకునవసరంబున నట మున్న పలుదెఱంగులఁ బనులు సేయుచున్న తనపల్లాయనంబువారిలోఁ గలసి మఱువడి యున్న కారవేశ్వరుం డమ్మాటలు విని యతనికిఁ బొడసూప నివియ సమయం బని సముచితప్రకారం బునఁ దన్నెఱింగించికొని వినయంబునఁ గనిన నతండును సంభ్రమంబునం గాఢా లింగనంబు సేసి కనకాసనంబున నునిచి యింతయు నిమ్మహాత్ముసుద్యోగంబున నయ్యెం గావలయు నని తలంచి విస్మయం బంది నీ కెయ్యది యిష్టంబు గోరు మిచ్చెద ననిన గాంధారీనందనుండు పరమానందంబునం బొంది యి ట్లనియె. 94

క. సత్యసరస్వతి వగు[1]మా, చిత్యవిశారదము నీదుచిత్తము నియమా
దాత్యంబు మెఱయ నాకు న,మాత్యుఁడ వై పూని నడపు మత్తెన్నన్యంబున్. 95

ఆ. తలఁప బొండవులును థార్తరాష్ట్రులు నీకు, నొక్కరూప భక్తి యుక్తిఁ జాల
నీవు నన్ను [2]మాననీయుండు గాఁగ న,నుగ్రహించి తగఁ బరిగ్రహింపు. 96

చ. అనవుడు శల్యుఁ డియ్యకొని యట్టిద కాదె విభేద[3]వృత్తి నా
మనముల లేదు పాండవసమాజము మీరును నొక్కరూప కా
వున నిది లెస్సమాట దగవుం దలపోయఁగ మున్ను ప్రీతిఁ గాం
చిన నిను నెమ్మిఁ గూడుటయ చేయుదు నిట్టుల యెల్లభంగులన్. 97

ఉ. దానఁ గొఱంత లే దభిమతం బిది గాకయుఁ గల్గెనేనియుం
బూని యొనర్తు నన్నఁ గురుపుంగవుఁ [4]డెంతయుఁ బొంగి నీవు స
మ్మానము సేసి నా కిటు లమాత్యుఁడ వైనపదంబుకంటె మే
లై నుతి కెక్కుకోర్కి యెటు లారసి చూచిన నొండు గల్గునే. 98

వ. అనిన విని. వికచవదనుం డగుచు మద్రేశ్వరుండు. 99

క. చను నీవు హస్తినగరం,బున కేనును బొండుభూపపుత్త్రులఁ బ్రీతిం
గని యట వత్తు నవశ్యం,బును వారలఁ జూడ వలయుఁ బోయెద [5]ననినన్. 100

ఆ. అట్ల కాక వేగ మట వోయి మరలుండు, వరము మఱువ కుండవలయు మిమ్ముఁ
జేరి నెగడువాఁడఁ గారుణ్యమున నిట,యరసి యుండుఁ డనియెఁ గురువిభుండు. 101

వ. అనవుడు. 102

క. దరహాసముతో మద్రే,శ్వరుఁ డాలింగనము సేసి సందియపడ కీ

---

1 దా, చిత్త...నీయాదాత్యంబు. 2 మాననీయుఁడనిఁ గాఁగ; మాననీయుఁడుఁ గాఁగ ననుగ్ర, హించి తగఁ బరిగ్రహింపవలయు. 3 బుద్ధి...నిట్టు లనేకభంగులన్. 4 డెంతయుఁ బ్రీతిఁ బొంగి ...వరంబుకంటె...చూచినఁ గల్గ నేర్చునే. 5 ననుడున్.

వరుగు మని పలికె నాతఁడు, కరిపురికిం జనియె మది వికాసముఁ బొందన్. 103

శల్యుఁడు పాండవులం జూడ నుపప్లావ్యంబునకు వచ్చుట.

వ. అంత శల్యుండు నుపప్లావ్యంబునకుం జని [1]స్కంధావారంబు దటీయం జొచ్చి ధర్మనందనునివాసంబున కరిగిన నతండు దమ్ములుం దానును ద్రౌపదీసుభద్రలు నభిమన్యుప్రభృతిపుత్రవర్గంబును నెదురు వచ్చి కృతప్రణాము లై తోడ్కొని పోయి కాంచనాసనంబున నునిచి యర్ఘ్యపాద్యంబు లిచ్చి కుశలం బడిగిన సర్వంబును గుశలసంపన్నంబ యని వారల నందఱ నభినందించి యుధిష్ఠిరుం బునరాలింగనంబు సేసి యి ట్లనియె. 104

క. జనరహితం బగుపవనమున, ననుజస్తులు ద్రుపదభూవరాత్మజయును నీ
వును నింతకాల మలయక, [2]యునికి కడుఁ దుష్కరము మహోదాత్తమతీ.

ఆ. దానికంటె నరిది దలపోయ నజ్ఞాత,వాస ముజ్జ్వలాంగభాసమాను
[3]లై నమీకు మీదయాసూనృతాదుల, పెంపుమిమ్ముఁ గడవఁ బెట్ట కున్నె. 106

క. ఇమ్మహి యెల్లను [4]నీమది, యుమ్మలికకుఁ జాల నొచ్చె నుర్వీవర నీ
విమ్మెయి నిప్పు డఖిలదురి,తమ్ములుఁ గడచుటకు సమ్మదమ్మునఁ బొదలెన్. 107

వ. అని యుచితసంభాషణంబులు సేసి దుర్యోధనుండు దన్నుం గాంచినవిధంబు ను నతండు ప్రార్థించిన తెఱంగును దానికిఁ దా నియ్యకొనుటయుం జెప్పిన ధర్మనందనుం డతని కిట్లనియె. 108

తే. మేలు సేసితి [5]రొక్కరి మెచ్చి వారి, కోర్కి దీర్చుట పెద్దలగుణమ కాదె
యది మదీయచిత్తమునకు హర్షకరము, తివిరి యొక్కటి వేఁడెద నవధరింపు.

వ. పార్థునకుఁ గృష్ణుండు సారథ్యంబు [6]సేయువాఁ డై యున్నవాఁడు కర్ణుండు పార్థుతో నెప్పుడు మచ్చరించుచు నుండు వీ రిరువురకు సంగ్రామం బైనయప్పుడు కృష్ణునకుఁ బ్రతిసారథ్యం బొనరింప మీరకాని యక్కడం దక్కొకుండు లేఁడు గావున నవశ్యంబును మీకుం గర్ణసారథ్యంబు గర్తవ్యంబు గాఁగలయది సమర సమయంబున నిరాకరించి పలికి కర్ణుచిత్తంబునకుం గలంక వుట్టించి పార్థ రక్షింపవలయు నకృత్యం బని యనుమానింపక మత్ప్రార్థనంబున నెల్లభంగుల నివ్విధం బనుష్ఠింపవలయు నని యభ్యర్థించిన సమ్మతించి శల్యుం డి ట్లనియె.

క. అగు నిది [7]వోలును నాకుం, దగ వట్టిద కర్ణునకు రథంబు గడప నీ

---

1 పాండవస్కంధా...నావాసంబునకుం జనిన...ప్రణాముండై. 2 యంని కిది దుష్కరము కదు (మహోదాత్తమతిఁ). 3 లైనయట్టి మీదయాసుకృతాదుల; లైనమీకు మీదయాసుకృతా దుల. 4 నీ దగు, నుమ్మలికకుఁ (జాలనోర్చి యుర్వీపర). 5 రొక్కట మెచ్చి వారి; రొక్కని (రొ క్కరు) మెచ్చి వాని...యది మదీయచిత్తమునకు నర్హానుతమ, యైన నొక్కటి వేఁడెద నవధరింపు. 6 సేయ నున్నవాఁడు...ప్రార్థనం బంగీకరించి యొల్ల. 7 వోలున (నాకుం, దగు నట్టిద.)

వగు దని కోరినకారవ, జగతీశ్వరు ప్రార్థనంబుఁ [1]జలుపఁగ వలయున్. 111

క. కర్ణునిసారథి నైనను, నిర్ణయమున కేను బార్థునిం గాచెద నా
దుర్ణయవిచారు నెమ్మెయిఁ, గర్ణకఠోరంబు లాడి కలఁతుం బోరన్. 112

తే. దర్పమును దేజమును మాయఁ [2]దలరఁ బలికి,చిక్కువఱిచిన నేయంగఁ జేతులాడ
కునికి రాధాతనూజు నర్జునుఁడు దీవ్ర, బహుళ బాణపరంపరపాలు పఱుచు.

చ. ఇది యొకఁ డేల నీవు మది నెయ్యది గోరినఁ జేయువాఁడ నాఁ
డదయత సూతసూతి సభ నాడినమాటకుఁ జాల [3]నొచ్చి మా
హృదయము లెల్ల నీవలన నెంతయుఁ బక్షము సేయు నక్కటా
యదియునుగాక మీపడినయాపద లెవ్వరి నొవ్వఁ జేయవే. 114

ఆ. ఇట్లు వడితి ననుచు [4]నెడ నీవు వగవకు, గారవమున నీమనోరథమ్ము
ఫలము వొందు నెల్లభంగుల దేవత, లయినఁ బడుదు రొక్కయవసరమున.

క. వాసవుఁడు దొల్లి నిజకాం,తాసహితము గాఁగ నధికదైన్యము వొందెఁ
మీసంపద పెద్దయె విధి, సేసినగతిఁ [5]బడక యుండ శివునకు వశమే. 116

వ. అనిన విని ధర్మనందనుం డింద్రుండు శచీసమేతంబుగా [6]నట్టిదురవస్థ యేమి
కారణంబున నెత్తెఱంగున ననుభవించె నని యడిగిన మద్రపతి దొల్లింటియితి
హాసంబు నెప్పెద వినుమని యిట్లనియె దేవతలయందు మాన్యుండై త్వష్ట
యనువేరం బరఁగువాఁడు వాసవునకుం గీడు దలంచి మూఁడుదలలవాని
నొక్కని సృజియించి విశ్వరూపనామధేయుం జేసిన నతం డింద్రపదవిం గోరి
ఘోరతపంబు సేయుచున్న దానికి భయం బంది నిలింపపతి యప్సరస్త్రీలఁ
దత్తపోభంగంబు సేయుం డని నియమించి పంచిన. 117

క. వారివిలాసంబులను వి,హారకముల విలోకనముల నాలాపములన్
మార[7]వికారం బాతనిఁ, జేరద యన్నాకపతియు సిగ్గెదఁ గదురన్. 118

తే. [8]తలరి యమ్మునిఁ దెగఁజూచి ధర్మసహితుఁ
డగుట యెవ్వరు నెఱుఁగనియట్లు గాఁగ
నేఁడుగాలంబు గడపిన నెఱిఁగి భూత
గణము లాక్రోశ మొనరింపఁగా నతండు. 119

వ. తనదుష్కర్మంబు ప్రకటం బగుటకు రోసి యొక్కవిషమవ్రతం బాచరించి
సముద్రతరుధరణీస్త్రీజనంబులయందు బ్రహ్మహత్య విభాగించి పెట్టి నిజకల్మషం
బుఁ బాపికొని మునిగణసేవితుం డయి సముల్లాసంబునం బొంది [9]యునికికిఁ
ద్వష్ట గోపించి. 120

---

1 (స) జలుపన వలయున్. 2 దనర. 3 నొచ్చె...సేయ వక్కటా ; సేయు నల్లవో...మీపడినయక్కఱ. 4 నెడదను (వగువకు). 5 బడయ కుండ. 6 నెట్టె...నేమికారణం. 7 వికాసం...సిగ్గెడఁ. 8 తలఁకి 9 యునికింగని త్వష్ట.

తే. అనపరాధుఁ దపోనిధి [1]నధికశాంతి, యుక్తుఁ జంపినపాపాత్ము నుఱక పట్టి
మ్రింగఁజాలెడువాని నుత్తుంగ దేహు, నేను సృజియింతుఁ జూడుఁడీ యాక్షణంబ
చ అనుచుఁ గడంగి నిష్టమెయి నగ్నిముఖం బొనరించి వేలిమిం
[2]దనయు సృజించి లోకవిదితంబుగ వృత్రసమాఖ్య యిచ్చి మ
ద్వినుతతపోబలంబునఁ బ్రదీపితతేజుఁడ వై జయింపు నీ
వని నియమించి పంచె నమరాధిపుతో సమరంబు సేయఁగన్. 122

ఇంద్రుఁడు వృత్రాసురునితో యుద్ధంబు సేయుట.

చ. పనిచిన నాతఁడుం జనియె బాహుబలంబున [3]నేచి వాసవుం
డని కెమరేఁగుదెంచె నిటు లద్భుతసంగర మైనచోట న
య్యనిమిషనాథుఁ బట్టుకొని యంగద వృత్రుఁడు మ్రింగె దేవత
ల్మనమున బెగ్గలింపఁగఁ జలంబు బలంబును జూపి యుగ్రుఁ డై. 123
వ. ఇట్లు మ్రింగినం ద్రిదశగణంబులు దత్క్షణంబ యాదైత్యునకు నావులించు
నట్టియాలస్యం బొవహించిన. 124
తే. అసురనాథుండు నలసత [4]యడర నీల్గి, యావులించిన నత్తఱి నమరవిభుఁడు
దనశరీరంబు సంకుచితంబు సేసి, కడు జవంబునఁ గుప్పించి వెడల నుఱికె.
క. [5]వెలలి బలరిపుఁడు చలమునఁ, గలహామునకుఁ జొచ్చె వృత్రఘునబాహుబలం
బలవికి మీఱెను దండ్రి వి,మలతపమునఁ జేసి సురలమనములు దలఁకన్. 126
వ. [6]ఇట్లధికబలుం డైనవృత్రునాటోపంబు సహింపం జాలక సురపతి దెరలి మరలి
పఱచి మందరగిరిశిఖరంబున కరిగినం గనుకనిం జని యనిమిషు లతనిం గూడు
కొని వృత్రవధోపాయంబు విచారించునెడ సవ్వాసవుండును దనమనంబున
నిశ్చయించి. 127
క. హరిఁ గాంచి యతనిచెప్పిన, పరమోపాయంబు సేసి బ్రతుకుద మనినన్
సుర లదియ కర్జ మని య, మ్ముర మర్దనుకడకుఁ జనిరి మునులుం దారున్. 128
వ. ఇట్లు దివిజానీకంబును మునిలోకంబును బాకశాసనుం బురస్కరించుకొని. 129
మ. చని యాదైత్యతెఱంగు నెప్పి యతులోత్సాహంబుమై నెప్పుడున్
దనుజవ్రాతమిత్ర ళ్లడంచి దివిజేంద్రశ్రీవిలాసంబు పెం
పునఁ బొందించుట నీకు నైజము గదా భూతేశ ఘోరారిమ
ర్దనసంక్రీడ యొనర్పు లోకముల కత్యంతప్రమోదంబు [7]గాన్. 130
క. [8]అనిన విని యొకటి నెప్పెద, వినుఁ డాతనితోడ నసురవిభునకుఁ దగఁ బొం

---

1 నధికశక్తి. 2 దనుజు...నని సేయుఁ బోవఁగన్. 3 ఁబేర్చి...నటు లద్భుత...య
ప్పుడు వృత్రుఁడు (యద్దనుజేంద్రుఁడు) మ్రింగె. 4 యడరి...యంతనె యమర. 5 వెలువడి
(శక్తుఁడు) బలారి (యింద్రుఁడు చలమున...గలఁగన్. 6 ట్లధికబలుం. 7 నన్. 8 అను
టయుఁ గేశవుఁ డిట్లను.

దొనరింపుఁ డొక్కసమయం,బున [1]నడఁకువఁ గులిశధారఁ బొందెద నేనున్.

వ. మదీయతేజోవిశేషంబున నప్పురుహూతున కుత్సాహంబు సంభవింపం గల యది యప్పు డనాయాసంబునఁ బగతు వధియింప నగు నని గదాధరుం డూఱి డిలం బలికిన బలసూదనప్రముఖనిఖిలసురలోకంబును సంతసిల్లి మగిడి వచ్చి వృత్రుకడకు మునిజనంబులం బుచ్చిన వారును జని యతని కిట్లనిరి 132

క భుజబల[2]దుర్జయుఁ డింద్రుం, డజయ్యుఁడవు నీవు నీకు నతనికి మిాలో విజయము దక్కుదు మీ రే,చి జగంబులు నొవ్వ రణము సేయఁగ నేలా. 133

క. [3]మైత్రీసౌఖ్యముఁ బోలునె, శాత్రవ మెమ్మెయిఁ దలంప శక్రశ్రీకిం బాత్రమ వై యింపుగఁ ద,న్మిత్రుఁడ వగు మిదియ మేలు మిాయిద్ధఱకున్.

వ. అనవుడు వృత్రాసురుండు తేజంబువాసికి నాస పడియెడుమాయిరువురకు సఖ్యం బు సమకూర నేర్చునే యనుటయు నమ్మునులు సత్పురుషసాంగత్యంబు సంభ వించినం జేయమి నీతిగాదు మహేంద్రుండు సకలలోకసమ్మతసద్భావుండు గావు న నతనితోడిచుట్టఱికంబు మే లనిన నొడంబడి యతండు వారల కిట్లనియె. 135

క. ఏ నొక్క తెఱఁగు సెప్పెద, దానిం గా దనక చేసి తగ మిారలు సం థానము దృఢముగఁ జేయుం, డానాకేశునకు నాకు నధికప్రీతిన్. 136

వ. అది యెయ్యది యనిన నార్ద్రిం బగుదానను శుష్కం బైనసాధనంబునను దరు వునం బాషాణంబున శస్త్రాస్త్రంబుల దివంబున రాత్రియందును నేను వధ్యుం డఁ గాకుండ వలయు ననిన వారును దానికి నొడంబడి యవ్వారంబు లొసంగి వృత్రవజ్రధరులకు మిత్రభావం బొనరించి మఱుడం జని యత్తెఱంగు వాసవున కెఱిఁగించి నిజనివాసంబుల కరిగిరి సురనాథుండు సుఖం బుండి పెద్దకాలంబు నకుం దనమనంబునఁ బాయనివైరంబు సైరింపం జాలక దామోదరునిపూని కయు మునిజనంబు సేసినసంధివిధంబును నిరూపించి రిపుం [4]బరిభవింప రంధ్రా న్వేషణంబు సేయుచుండి యొక్కనాఁడు. 137

చ. జలనిధితీరభూమిఁ దనశత్రుఁ గనుంగొని వీని నిప్డు దో ర్బల మెసఁగంగ నాదుభిదురంబునఁ ద్రుంచెద రాత్రి గాదు తాఁ దలఁప దివంబు గా డిది యుదగ్రపరాక్రమయోగ్యసంధ్య నా యలవుఁ జలంబుఁ జూప నెప మై తగుసాధన మెట్టి గల్గునో. 133

క. అని తలఁచుచు నచ్చట నొక, వననిధిఫేనంబుఁ జూచి వాసవుఁ డార్ద్రిం బును శుష్కంబునుగా దిది, యనుచుం గులిశమునఁ గూర్చి యధికరయమునన్.

తే. దాన వృత్రుని [5]వ్రేయ నత్తఱి మురారి యందుఁ దగ సంక్రమించి యయ్యసురఁ జంపె

---

1 దేకువఁ గులిశ. 2 దుర్దము...నతనికి ననిలో. 3 వృత్రా...యొప్పుగ ద, న్మిత్రుఁ ద...మిాకిద్ధ. 4 బరిమార్చుటకు. 5 పై వ.

జిష్ణుఁ డతిభక్తి విష్ణుఁ బూజించె నాత్మ
నఖిలలోకంబులకు మోద మావహిల్లఁ జేసె. 140

వ. ఇవ్విధంబునం బగతుం బరిమార్చి పేర్చి యింద్రుఁడు నిజపురంబునకుం జనియె మఱియును భూతసంఘం బిట్లు బ్రహ్మహత్య సేయం దగునే యని యతని నిందించినం బ్రభుత్వసంపద సెడుటయు. 141

ఆ. నీచదశకు వచ్చి నిషధాచలంబున, కరిగి సురవరేణ్యుఁ డడఁగి యుండె
నమరు లెల్లఁ గలఁగి యన్యోన్యపీడన, భయము బొంది కూడఁబాఱి తమకు 142

క. కావలి యై సురరాజ్య, శ్రీ వాలింపంగఁ దగువిశేషంబున సం
భావితుఁడు నహుషుఁ డని చని, యావిభుఁ గని తారు మునులు నతనికి నెమ్మిన్

◆ దేవతలు నహుషుని సురరాజ్యాభిషిక్తునిం జేయుట. ◆

వ. పాకశాసనుతెఱం గెఱింగించి యిట్లనిరి. 144

క. రష్మింద్రపదవి నేకొని, మమ్మెల్లను [1]నరయు మనిన మానవపతి నా
కమ్మహిమకుఁ దగుమాహా, త్మ్యమ్ము గలదె నన్ను నేల యలఁచెద రనినన్. 145

వ. అంత నిలువక యత్యంతప్రార్థనంబు సేసి. 146

క. యమవరుణాదిత్రిదశులు, దమతమశ్రీప్రభావదర్పంబులు భూ
రమణునకుఁ బంచి యిచ్చిరి, ప్రమోద మెసఁగంగ మునిసభామధ్యమునన్. 147

వ. ఇవ్విధంబున నిచ్చి యధికబలసమన్వితుం గావించి తోడ్కొని పోయి పూజ్యం
బగుదివిజరాజ్యంబున కభిషిక్తుం జేసిన నతండును బరమధర్మపరుం డై కిన్నర
పురుష గరుడ గంధర్వసిద్ధవిద్యాధరాదిసమస్తదేవయోనులవలనను దేజో
భాగంబులు వుచ్చికొని మహానుభావుం డై దివ్యమునిసేవ్యం బైనయద్దేవేంద్ర
పదంబు నేకొని తుంబురునారదాది[2]వినోదపాత్రంబులును రంభాద్యప్సరోగ
ణంబులుం గొలువ నభిమతభోగంబు లనుభవించుచు మదంబు మిగిలి మన్న
థాధీనుం డై వర్తిల్లుసమయంబున నొక్కనాఁడు.

తే. మహితలావణ్యమున నసమాన యనఁగఁ
జనినపౌలోమి యానహుషునకు నయన
మార్గగోచర యగుటయు మదనబాణ
భిన్నహృదయుఁ డై ధృతిఁ బాయఁ బెట్టి యతఁడు. 149

క. సురలోకరాజ్య[3]పదవిక, గరిమంబున నున్ననన్నుఁ గవయం బరమా
దరలీలఁ జతుర యగు నీ, సరసిజముఖి రామి యేమిచందమొ తలఁపన్. 150

క. అని యప్పాలఁతిం [4]బిలిపిం,చిన నదియును భయము నొంది శీఘ్రిమ దేవే
జ్యనిసదనమునకు శరణం, బనుచుం జనుటయును వాసవాచార్యుండున్. 151

---

1 బ్రోవు. 2 వీణానాదంబులం దేలుచు వినోదపాత్రంబు లగురంభా. 3 పదవీ, గరిమం...జతురమున నీ...రామి కేమి, 4 బిలిపిం...[చరణములకు] శరణం.

వ. పరమాదరంబున నద్దేవిని గారవించి నిన్ను నహుషుదుర్వినయంబుఁ బొరయ కుండ నరయువాఁడ నాఖండలుండు నాయత్నంబున నవశ్యంబును దడయక వచ్చు నని యూఱడించిన. 152

క. అది యెల్ల నెఱిఁగి కోపం, బొదవఁగ నహుషుండు గురున కుచితమె యే న
మ్రుదితం [1]బిలిపింపఁగఁ దన, సదనంబున నునుచు టనియె సంక్షుభితుం డై. 153

చ. అనుడు మునీంద్రులుఁ సురలు నక్కట నీమహనీయగౌరవం
బునకుఁ బరాంగనం గవయుబుద్ధి [2]జనించుట యీడు గాదు నా
విని మును పూని యిమ్మెయి వివేకము గౌతముభార్యఁ బాకశా
సనుఁ డెడఁ గోరుచోఁ గఱపఁ జాలర మీ రది యెట్లు సెప్పుఁడా. 154

వ. అనుచు నతండును గడుఁ గోపించిన భయంబుఁ గొని వాఁ లాపౌలోమి నతని పాలికిం దోడ్కొ ని వచ్చువా రై పూని బృహస్పతికడకుం జని యద్దేవియు వినుచుండ ని ట్లనిరి. 155

క. నహుషుఁడు మహేంద్రపదవీ, సహితుఁడు శచికిఁ వరింపఁ జను నాతని లో
కహితంబు గాఁగఁ బుచ్చుము, మహాత్మ [3]తచ్చిత్తమున యమర్షం బడఁగన్.

క. అనవుడు శోకం బడరఁగ, ననిమిషగురుఁ జూచి యిట్టు లను శచి [4]యటు వ్ర
చ్చిన దూఁటు రాదె నను శుచి, యని మీకొనియాడు టెల్ల నన్యాయముగాదే. 158

వ. అనిన విని దరహసితవదనుం డగుచుఁ బురుహూతపురోహితుండు. 158

క. నహుషుండు పనుచువాఁ డఁటె, విహితానుష్ఠానపరులు వీ రఁటె [5]తా లో
కహితం బఁటె యిది మనకుఁ, మహనీయమ కాక యెట్లు మానఁగ వచ్చున్

వ. అని యుల్లసం బొడి యనిమిషులను ఋషులను జూచి యి ట్లనియె. 160

తే. శరణు సొచ్చిన రక్షింపఁ జాలి యుండి, కడపి పుచ్చిననూర్ధ్వలోకములు దప్పుఁ
బుణ్యకర్మంబు [6]లఫలతఁ బొందు ననఁడె, కమలగర్భుండు దొల్లి జగద్ధితముగ. 161

వ. అని యనురూపాలాపంబుల నిషేధింప వార లట్లేనిఁ గర్తవ్యం బెయ్యది యూహింపు మనిన నద్దేవి నహుష[7]కడకుం జని సముచితఁబుగాఁ దదీయ సాంగత్యంబున కెడ వలికికొని వచ్చునది యటమీఁద మనమందఱమును బురందరున కభ్యుదయం బగుతెఱుం గాచరించువార మనుటయు వాచస్పతి వచనంబులకు సంతసించి సురసంయమిసంఘుంబు లరిగినయనంతరంబ. 162

క. పౌలోమియు నానహుషుని, పాలికిఁ జనుటయు నతండు భావజవికృతి
వ్యాలోలమానసుం డయి, లీలా[8]సంభావనాలలితముఖుఁ డయ్యెన్. 163

---

1 బిలుపింపఁగఁ...నునుచుడనియె (వ్రాఁత ప్రతులు బెక్కింటిలో భావార్థకటపర్ణమునకు మాఱుగా డువర్ణకమే కానవచ్చెడి). 2 జలించుట కాదు కీడు. 3 నీచిత్త. 4 యిటు (వంచిన) దూఱు గాదె. 5 పో. 6 విఫలతఁ. 7 పాలికిం. 8 రసభావనా.

వ. అట్టియెడ. 164

ఉ. అల్లన యింతి యి ట్లనియె నారసి వాసవుకల్మి [1]లేమియుం
దెల్లముగా నెఱింగికొని తేఁకువ లే కిట వచ్చు టొప్పు నా
యుల్లము శంకితం బగుచు నుండఁగ వేగిరపాటు మేలె నీ
వెల్ల నెఱుంగు దిప్పు డెడ యిచ్చుట యుక్తము నాకుఁ జూడఁగన్. 165

వ. అని యెుడంబఱిచి కొండొకకాలం బెడ వలికికొని యింద్రాణియు మగుడం
జనుదెంచె నమరగణంబును మునిజనసహితంబుగా విష్ణుదేవుపాలికి రహస్య
వృత్తిం బోయి జిష్ణునిదురితంబు వాపుటఁ గోరిన శౌరి గరుణాయత్తచిత్తుం డై.

క. హయమేధంబున నాకుం, బ్రియ మొనరింపంగ వృత్ర భేదికిఁ బుణ్యో
దయ మగు నావుడు వారలు, రయమునఁ జని రందఱుం బురందరుకడకున్. 167

### ఇంద్రుఁడు నహుషతేజోవిశేషంబు సూచి మఱుఁగువడుట

క. చని యతని నశ్వమేధం,బునఁ గల్మషరహితుఁ జేయఁ బురుహూతుండుం
దనపురికి నరిగి నహుషుం, గని తత్తేజోవిశేషకంపితుఁ డయ్యెన్. 168

వ. ఇట్లు వృత్రారి దనబ్రహ్మహత్య వాయుటయే కాని నహుషునంతబలంబు లే
మిం జేసి భయాకులితచిత్తుం డై. 169

క. ఎందేనిఁ జనియె నాతని, సుందరియును నెమ్మనమున శోకోద్రేకం
బొంది పురందరుఁ డరిగిన, కందువ [2]యే నిప్పు డెట్లు గాంతునొ యనుచున్.

వ. నిశాసమయంబున నుపశ్రుతి నారాధించినఁ దదీయాధిదేవత [3]నీసత్యంబువలనం
గను దని చెప్పి యనంతరంబ సాకార యై పొడసూపినఁ బౌలోమి నీ వెవ్వర
వని యడిగిన నదియును భవత్పాతివ్రత్యసత్యశౌచంబులకుఁ బ్రియం బంది
వచ్చితి నుపశ్రుతి నని చెప్పి నీకుం బాకశాసనుం జూపెద రమ్మని తోడ్కొని
హిమవంతంబు నుత్తరంబున మంజుమంతం బనుమహాశైలంబున కరిగి దాని
యందు శతయోజనవిస్తీర్ణం బైనయొక్కసరోవరంబు సొచ్చి యచ్చట నుల్ల
సిల్లుపంచవర్ణకమనీయంబు లగుకమలంబులలో నొక్కనాళంబు భేదించి ముం
దటఁ బ్రవేశించె నింద్రాణియుం దోడన చని తదీయతంతుమధ్యంబున సూక్ష్మ
రూపంబున నున్నసురపతిం గన్నంత నయ్యుపశ్రుతి యదృశ్యం బగుటయు.

క. పతిసన్నిధి వడసి మహా,ద్భుత మందెడుశచి తదీయపూర్వసుకర్మ
స్తుతి సేయుదు నిలిచిన నతఁ, డతివం గని [4]సంభృతాదరాత్ముం డగుచున్.

ఉ. ఇచ్చట నేను నిల్చు టిది యెట్టు లెఱింగితి నన్నుఁ గాన నీ
వచ్చినకార్య మేమి యనవద్యగుణోత్తర చెప్పు నావుడుం

---

1 శేమియేఁ. 2 యే నెవ్వ డెట్ల (గాంతున). 3 నీసత్యంబువలన నీమగనిం గను దని ...పాతివ్రత్యశౌచం...గనుపించి యంత నయ్యుపశ్రుతి. 4 యపుడు సంభృతాత్ముం.

బొచ్చెము లేక యానహుషుపోయినపోకలు [1]దానికిం దగం
జెచ్చెరఁ గాలయాపనము సేసినభంగియుఁ జెప్పె దేవియున్. 173

వ. చెప్పి యుపశ్రుతితెఱంగును నతని కెఱిఁగించి దేవా నీ విత్తఱిం బ్రకాశుండ
వై భవత్ప్రితాపంబున నహుషునకుఁ బరాభవం బొనరించి నన్ను రక్షింపక
తక్కిన నుక్కువుం డగునతనిపాపనిశ్చయంబున నాపద వచ్చు ననిన విని వల్ల
భకు దివిజవల్లభుం డి ట్లనియె. 174

క. ఆనహుషుబాహుగర్వ మ,నూనం బై యున్నయది సముజ్జ్వల[2]మునిస
న్మానప్రవృద్ధ మగుటను, దానం గాలంబు వేచెదను జయమునకున్. 175

చ. తఱి యగునంతకుఁ రిపునుదగ్రత సైచుట నీతి నీవు నా
కఱిపినయట్ల చేయుము తగం జని యాతనిఁ గాంచి నన్ను నె
త్తెఱఁగున నైనఁ బొందఁగ మదిం దల[3]పోఁతయ కల్గెనేనిఁ గ్ర
చ్చఱి మునివర్గవాహనుఁడ వై చనుదెమ్మను మంతఁ దీఱెడున్. 176

ఆ. [4]అనిన నట్ల కాక యని పతి వీడ్కొని, యింతి నహుషుపాలి కేఁగుదెంచె
నతఁడు దమక మడర నద్దేవిఁ బెద్దయు, నాదరించి యిష్ట మడుగుటయును.

వ. ఇంద్రాణియు ని ట్లనియె మననిరూపించినసమయంబునకుఁ గొండొకతడవు
గలదు కాలం బగుటయు నిన్ను వరియించెద నీవు మహామునివాహనుండవు
గా వలయు నది నాకుఁ బ్రియంబు నీకు ననన్యసామాన్యం బైనయానంబు
జేజోవిశేషకరం బగు ననిన నప్పలుకులకు నహుషుండు ప్రహర్షచిత్తుం డై.

ఆ. ఏను దక్క నొరుల కెవ్వరి కైన న, వ్వాహనంబు నెక్క వశ మె నీకు
సమ్మదంబు గాఁగ సప్తర్షిగణము నా, యందలంబు మోవ నరుగుదెంతు. 179

క. అని వనితఁ బంచి [5]యప్పుడ, మునులం బిలిపించి మార్ష్యమునఁ దనకుఁ వా
హనముగఁ జేసి యొకింతయు, ననుమానము లేక తిరిగె నతఁ డెల్లెడలన్. 180

క. చని పౌలోమియు సురగురుఁ, గని నహుషుఁడు వేచి యున్న కాలం బెడ లే
దనిమిషనాథున కిత్తఱి, ననుగ్రహము సేయ వలయు నవహితబుద్ధిన్. 181

వ. శరణాగత నైననన్ను రక్షింపు మనిన నతం డి ట్లనియె. 182

క. ఆనహుషువలన నాపద, రా నీ నాతనికి నాతురత గావింపం
బూని యొనర్చెద వేలిమి, దానను మునివాహనత గతస్థైర్యుఁ డగున్. 183

క. వెరవున నీపతియునికియు, గరసెద ననియూఱడించి యప్పుడ వై శ్వా
నరు నర్చితుఁ జేసి పురం,దరు తెఱఁగుం జెప్పి యతనిఁ [7]దడవం బనిచెన్. 184

---

1 ఁదాను దానికిం; వానికిం దగం. 2 ముగ స,స్నాన (ప్రవిష్ట) ప్రయుక్త. 3 పోయఁగఁ గల్గె నేని...నంత దీఱెడుక్. 4 అంత...పల్క వీడ్కొని...నద్దేవిఁ గని పెద్ద, యాదరించి. 5 యప్పుడు. 6 యానమున (గతైశ్వర్యుఁ డగుక్). 7 దడవఁగఁ బుచ్చెక్.

అగ్నిదేవుఁ డింద్రుని వెదకి బృహస్పతికిం దెలుపుట.

వ. పనిచిన వహ్నాయు వనితారూపంబునం జని మనోగతి యగుటంజేసి సర్వదిశలును భూమ్యంతరిక్షంబులును గిరివిపినంబులును గొండొకసేపునకుం గలయం జూచి సంక్రందను నెందునుం గానక మగిడి వచ్చి వాచస్పతికి నత్తెఱం గెఱిం గించి నాకు జలంబులు ప్రవేశింపరామి నంద పరికింప నేర నైతి నప్పులవలన నగ్నియు బ్రాహ్మణులవలన క్షత్త్రియజాతియు నశ్మంబువలన లోహంబును నుద్భవించె వానివాఁడిమి యెల్లయెడలనుం జెల్లుఁ దమతమజన్మస్థానంబులయం దడంగుం గావున నీళ్లు నాకు సంక్షయంబు సేయుట సుప్రసిద్ధం బనిన విని యనిమిషగురుండు హవ్యవాహను నత్యంతగౌరవంబునం గనుంగొని 185

మ. సకలస్థావరజంగమంబులు భవత్సాన్నిధ్యమాత్రంబునఁ
వికసిల్లుం గ్రతువైభవంబులుఁ జతుర్వేదంబులుఁ నీవ పా
వకి నీయంద [1]జలంబులుం గలిగె విశ్వవ్యాప్తివై నున్ననీ
ళ్లొకచో కెట్టు లగమ్య మయ్యె ని ను నీ వూహింపు పెం పారఁగన్. 186

ఉ. ఏనును బ్రహ్మమంత్రముల నెంతయు నీ కభివృద్ధిఁ జేసెదం
[2]గాని విశంకతఁ సలిలగామివి గమ్మనినం గృశానుఁడుం
బూనిక నేఁగి వారినిధిభూరినదీసరసీతటాకసం
తానము రోయుచుం జని శతక్రతుఁ డున్నసరోవరంబునన్. 187

ఉ. అంబురుహంబులం గలయ నారసి [3]చొచ్చి యొకండు నాళసూ
త్రంబున నున్నయింద్రుఁ గని రాగమునఁ గురుకొద్ద కగ్ని శీ
ఘ్రంబున నేఁగుదెంచి తనకన్న తెఱం గెఱిఁగింప నాతఁ డు
ల్లంబున నుల్లసిల్లి సురలఁ మునులం దగఁ గూర్చి గ్రక్కునన్. 188

మ. దివిజాధీశ్వరుపాలికిం జని కృతా భూతచేతస్కుఁ డై
వివిధస్తోత్రపరంపరాచతురవాగ్విన్యాసతం బ్రీతుఁ జే
సి వరిష్ఠం బగునీదుకృత్యము ననుష్ఠింపంగ నీ వుత్సహిం
[4]పవు నీకేమి కొఱంత వృత్రవధ యేపాపంబు రూఢింపుమా. 189

క. శరనిధిఫేనంబున నా, హరి వొంది జగద్విరోధి యగువృత్రునిఁ దాఁ
బరిమార్ప నీకు విజయము, దొరకొనియెం గాక [5]దీన దోసము గలదే. 190

వ. అని సముచితంబుగా సంబోధించినగురునిసంభాషితంబుల నిర్దోషితుం డయి నిజరూపంబు వహించి సకలసుమనోమునిసహితంబుగా నతని సంభావించి జంభారి కర్తవ్యం బెయ్యది యని యడిగిన నాచార్యుం డితం డెఱింగినను విస్పష్టం

---

1 జగంబులుం. 2 గాన నశంకతఁ ...పూర్ణసరిత్సరసీతటాక. 3 యం దొకపద్మనాళసూ; చూచి యొకండు నాళసూ. 4 పవ నీ కేమి...రూఢింపఁగఁ. 5 నీకు.

బుగా నహుషవృత్తాంతంబంతయు విస్తరించెదంగాక యని తలంచి యి ట్లనియె.

క. నా డట్లు నీవు నీ దగు, పోడిమి నెడి యడఁగుటయును భువనంబుల కె
వ్వాఁడును రక్షకుఁ 1డయ్యెడు, వాఁడిమగఁడు లేమిఁ ద్రిదశవర్గము మునులున్.

ఉ. ఒండొరుచేతఁ బీడ వడ నోపక రక్షకుఁ డైనవాని నా
ఖండలతుల్యు నేమిగతిఁ గాంతు మొకో యను చున్నచోట ను
ద్దండబలైకరక్ష్యము శతక్రతు రాజ్యము దాని నేల న
న్యుండు సమర్థుఁడే యనుచు నొల్లరు దివ్యులలోన నెవ్వరున్. 193

వ. అట్టిసమయంబున మునిజనసహితంబుగ ననిమిషులు నహుషుకడకుం జని మనంబుల మనుజుం డనుననుమానంబు దక్కఁ యతని నింద్రపదవిఁ బరిపాలించుటకుం బ్రార్థించిన నతండును దాను హీనబలుండ నని శంకించినం దమతమ తేజంబులయంశంబు లతని కొసంగి శక్తిమంతుం గావించి యభిషిక్తుం జేసిన.

క. మహనీయభవత్పదవీ, మహితుం డై నహుషుఁ డేచి మదమున ధర్మ
స్పృహ దక్కఁ తన్ను నిప్పుడు, వహియింపఁగ సమ్మనీంద్రవర్గముఁ బనిచెన్. 195

ఆ. ఇదియ కాదు మతీయు నెన్నియు దుర్వినయములు గలవు వాని 2కలసి నిన్ను
వెదక వచ్చితిమి వివేకహీనుం డగు, నతనిఁ జెఱుప నిప్పు డవసరంబు. 196

వ. అది 3యెట్లంటేని వినుము నాఁడు హరిపంపునం జేసినయశ్వమేధంబున నీవప
గతకల్మషుండ వైనను నహుషునకుఁ దేజోహాని లేమిం జేసి యతనినాక్రమింప
రా దయ్యె నిప్పుడు మహామునుల నధిక్కరించి యతండు నిస్తేజుం డై యున్న
వాఁడు గావున నీచేతం జెడు న ట్లగుటయుం దురగమేధఫలపరిపాకంబ యింక
నుత్సాహంబు సేయు మను చున్నసమయంబున యమవరుణకుబేరులు సోమ
సహితంబుగా నరుగుదెంచి పురందరుం గాంచిన నతండు ప్రియంబంది యప్పటి
కార్యంబు తెఱంగు వారల కెఱిఁగించి తగినసంభాషణంబుల వారలఁ బ్రీతచేత
స్కులం జేసి దృష్టివిషయదుస్సహుం డైననహుషు గెలుచునుపాయంబు
విచారించునవసరంబున. 197

క. 4కష్టుం డగునానహుషుఁడు, నష్టాత్మకుఁ డయ్యె దివిజనాయక నీయు
త్కృష్టచరితమున సురలకుఁ, దుష్టిగ నిజరాజ్యసంగతుఁడ వగు మనుచున్. 198

క. మునివరుఁ డైనయగస్త్యుఁడు, సనుదెంచిన శతమఖుండు సమ్మతి నుచితా
సనమిడి యర్ఘ్యముఁ బాద్యము, నొనరిచి యిట్లనియె 5సవినయోక్తి నతనితోన్.

ఆ. అధికవిభవ మెసఁగ నసమానశక్తిస, నాథుఁ డగుచు నున్న నహుషుఁ డిప్పు

---

1 డై తగు 2 నరసి (కలికి) నిన్ను...నిదియ యవసరంబు. 3 యట్టుండె వినుము. 4 దుష్టాత్ముం డగునహు; దుష్టుం డగునానహు (ఈ పద్యముతర్వాత) 'వ. ప్రార్థించి దీవించి రంత'. అని యొకవచనము. సందర్భ మంతగాఁ బొసఁగలేదు. 5 సవినయోక్తులతోడ; వినయయుక్తి నతనితోన్,

డేమికతన భాగ్యహీనుఁ డై యజ్ఞ్వల, శ్రీ దొఱంగె మునివరేణ్య చెపుము.

### అగస్త్యుఁ డింద్రునకు నహుషభ్రష్టతఁ దెలుపుట.

వ. అనిన విని యమ్మునీంద్రుం [1]డి ట్లనియె నన్నహుషుని మోచి వేసరు చున్నమును లతనికడ గోష్ఠీవినోదంబుల నుండి బ్రాహ్మణంబు లయినమంత్రంబులు గోసం ప్రోక్షణంబునందుఁ జెప్పఁబడి యుండు నవి నీకుఁ బ్రమాణభూతంబు లగునే యని యడిగినం బాపనిశ్చయుం డై యతం డమ్మంత్రంబులు ప్రమాణంబులు గా వనిన నే నమ్మాట నిషేధించి పూర్వాచార్యులచేత నభినందితంబు లగుమంత్రం బులు నిందించుట యజ్ఞానం బని వివాదంబు సేసిన నతండు కోపించి మదీయ మస్తకంబు దన్నిన నతనిం గనుంగొని పుణ్యహీనుండును దేజోహానిదీనుం డును నగుట యుపలక్షించి నీవు పూజనీయు లయినమహాములను నిన్ను వహిం పం బనిచితి వారలు గొనియాడుమంత్రంబులు గర్హించి తదియునుంగాక నన్ను నవమానించితి గావున నింద్రపదభ్రష్టుండ వై బహుసంవత్సరంబులు భూలోకం బున సురగరూపంబున నుండు మని శాపం బిచ్చి పదంపడి యనుగ్రహించి భవదీయవంశజాతుం డయి యజాతశత్రుం డను పెంపు గలిగి యుధిష్ఠిరనామధే యుం డై నయొక్కసత్పురుషునిసందర్శనంబున దురితంబులఁ బాసి పుణ్యలో కంబు వడయువాఁడ వనినఁ దత్క్షణంబ. 201

క. స్వర్గ [2]పరిభ్రష్టుం డై, దుర్గతికిం బోయె నతఁడు దుష్టాత్ములకున్
దౌర్గత్యము సుజనులకు న,నిర్గళసద్గతియు నగుట యరుదే యెందున్. 202

మ. అనిన దేవతలుం దపోధనులు [3]నత్యానందముం బొంది రా
మునిఁ బూజించె నమర్త్యనాథుఁడు మనోమోదంబు సంధిల్ల న
య్యనురాగంబు చరాచరంబులకు హృద్యం బయ్యె సర్వాప్సరో
జనముం గౌశికుఁ గాన వచ్చె సుభగైశ్వర్యంబు శోభిల్లఁగన్. 203

వ. తదనంతరంబ 204

ఉ. పావకుఁ డాదిగా దిగధిపాలురుఁ గిన్నరసిద్ధసాధ్యులున్
దేవగురుండుఁ [4]దోన చనుదేరఁగ వైభవ మొల్లసిల్ల నై
రావణదంతి నెక్కి యమరావతికిం జని యింద్రుఁ డాశచీ
దేవియుఁ దాను మోదమునఁ దేలి రభీష్టవినోదలీలలన్. 205

వ. ఇవ్విధంబున మహానుభావుం డగునమ్మహేంద్రుండు. 206

క. ఆజ్ఞాభంగం బయినం, బ్రాజ్ఞేతరునట్లు దుగిఖపడి యుండఁడె తా
నజ్ఞాతవాసమును గా, లజ్ఞతఁ [5]జలుపండె యన్యులకు వగ పేలా. 207

---

1 డమరవరున కిట్లనియె...మంత్రంబులం గొన్ని సప్రోక్షణంబునం...దేజోహీనుండును ...నురగంబ వై. 2 పద...జనియె నతఁడు. 3 నిత్యా...ముని గీర్తించె...చరాచరేంద్రులకు..., శ్వర్యం బవార్యంబుగన్. 4 దోడ నరుదేరఁగ. 5 జేయండె.

క. కావున మీాపడినయర,ణ్యావాస్క్లేశమునకు నజ్ఞాతవిధి
[1]నేవకుల లైనదానికి, నోవకుఁడీ మీాపు లఘుమనోవృత్తుల లై. 208

వ. అని యిట్లు నెప్పి శల్యుండు సభాసదులం గలయం గనుంగొని. 209

ఉ. కౌరవనాథుఁ డానహుషుకైవడి నాశముఁ బొందు వాసవ
శ్రీరమణీయుఁ డై జయము నేకొని ధర్మజుఁ డంబురాశివే
లారశనాసముజ్జ్వలవిలాసమనోహర మేదినీవధూ
సారసమగ్రభోగముల సన్నుతి కెక్కెడుఁ దాసుఁ దమ్ములున్. 210

వ. అని పలికి వెండియు నతండు పాండవాగ్రజున కిట్లనియె. 211

క. సౌఖ్యంబులు వొందు జగ,త్ప్రఖ్యాతులుఁ జెందుఁ దగఁ బురందరవిజయో
పాఖ్యానము విన్నను ద, ద్వ్యాఖ్యానము సేసినఁ జనావలి కనఘా. 212

క. మోహరము నడచుచుండఁగ, నీహరివిజయంబు [2]వినున రేంద్రుఁడు రిపుసం
దోహంబు గెల్చుటకు సం,దేహం బించుకయు లేదు ధీరవిచారా. 213

వ. అనిన విని ధర్మనందనుండు మద్రపతిం బ్రస్తుతించి [3]మహానుభావా భవదీయ
భాషణశ్రవణంబునఁ జిత్తంబు కలంక దేతె నని సంభావించి యతనికి సము
చితంబు లగుమజ్జనభోజనంబు లొనరించి యనంతరంబ యతండు పయనంబు
నకు నుద్యోగించిన. 214

ఆ. అతని ననుప నేఁగి [4]యధికసంప్రీతి నే,తెంచునప్పు డయ్యుధిష్ఠిరుండు
రణములోన మీారు రాధేయుఁ బలుకుట, మఱువకుండ వలయు మమ్ముఁ దలఁచి. 215

క. అనుటయు మద్రేశ్వరుఁ డా,తని నూఱడఁ బలికి గాఢతరముగ నాలిం
గన మొనరించి చనియె హ, స్తినగరికి బలమ్ముతో నతిత్వరితగతిన్. 216

వ. అట్టియవసరంబున. 217

మ. సకలారాతిభయంకరుం డగుచు నుత్సాహంబు వాటించి నే
లకు వ్రేఁ గయ్యెడుభంగి వచ్చె రణలీలాకౌతుకం బొప్పఁ దా
నొకయక్షోహిణితోడఁ బాండవబలం బుల్లాసముం బొంద సా
త్యకి బాహాబలగర్వనిర్వహణవిద్యాప్రౌఢి[6]సంరూఢుఁ డై. 218

వ. అంతం జేదిపతి యగుధృష్టకేతుండును జరాసంధనందనుం డగుసహదేవుండును
[7]జె ల్లొక్కయక్షోహిణితోడం జనుదెంచిరి సహోదరు లేవు రగుకేకయపతులు
నేకాక్షౌహిణీసమేతు లై యేఁగుదెంచిరి తదనంతరంబ. 219

క. కొడుకులుఁ దానును గుబ్బిపు, దడములఁ గరిఘటుల [8]భటరథవ్రాతములం
బుడమి చలింపఁగ ద్రుపదుఁడు, గడువేడుకఁ దోడు సూపెఁ గౌంతేయులకున్.

---

1 సేవకు లైనయ దానికి. 2 విని. 3 మహాభాగా...భాషణంబులఁ జిత్తంబు కలంక దీఱె... లొనగూర్చి...నుద్యోగించి కదలిన. 4 యతిశయప్రీతి. 5 తమముగ. 6 సంధిల్లఁగఁ. 7 నొక్కొక్క. 8 పటు.

వ. అదియును నొకయక్షౌహిణికిం గలిగి యొప్పె నయ్యవసరంబున ననుజతనుజ
సమేతుండును బార్వతీయమహీపాలసహితుండును నై యొక్కయక్షౌహిణి
యొడ్డనంబు దీర్చి. 221

క. చిందములమ్రోఁత బగతుర, డెందంబులతోడ డిక్కటీసంధులు నం
దంద పగులంగఁ గుంతీ,నందనులకుఁ దోడు మత్స్యనాథుఁడు సూపెన్. 222

వ. పాండ్యవిభుండు లోనుగాఁ బలు[1]దెసల నుండి వచ్చినబలం బొక్కయక్షౌహిణికిం
గలిగి యొప్పె. 223

క. ఏ డక్షౌహిణు లిమ్మెయిఁ, గూడెం బాండునృపసుతులఁ గ్రూరాహవసం
క్రీడావినోదమునకుం, దోడుపడం బూని యతికుతూహలవృత్తిన్. 224

వ. ఇవ్విధంబునం గూడి వెరిఁగి యుధిష్ఠిరుసైన్యంబు గయ్యంబునకుం గాలు
ద్రవ్వుచు నుండె నంత నక్కడం [2]గిరాతకాంచనసైన్యనిచయంబులం గూర్చికొని
సమరంబునకు నమరి యొక్కయక్షౌహిణి గలభగదత్తుండు సుయోధనుం
గలసె భూరిపరాక్రముం డయినభూరిశ్రవుండును మహాబలుం డయినశల్యుం
డును నేకాక్షౌహిణీసమేతంబుగా నేతెంచిరి వారలయట్లి సన్నద్ధుఁ డై కాంభో
జనాథుం డైనసుదక్షిణుం డనుయవనేశ్వరుండును వచ్చి నత్తెఱంగున సమకట్టి
జయద్రథప్రముఖు లైనసింధుసౌవీరనరపతు లరుగుదెంచిరి మాహిష్మతీపతి
యగునీలుండు యాదవవీరుం డగుకృతవర్మయు నవంతీశ్వరులు సోదరులు నగు
విందానువిందు లిరువురును గా నిన్నలువురు నొక్కొక్కయక్షౌహిణితోడఁ
జనుదెంచిరి మఱియును బలుదెసలనుండి వచ్చి కూడినవాహినులు మూఁడక్షౌ
హిణులకుం కలిగె ధార్తరాష్ట్రులకుఁ దోడుపడం బూనినయవి పదునొకం డక్షౌ
హిణు లయ్యె నట్టియెడ. 225

క. సవరణల నొప్పి యనిఁ బొం,డవబలముల మారొక్కనం గడంగుచు నత్యు
త్సవమునఁ బేర్చినసేనల, కవకాశము లేదు విడియ హస్తిపురమునన్. 226

క. నానాముఖముల విడియం, గా నియమించెను బలంబుఁ గౌరవపతి యా
[3]సేనలదొరలకు నిలువఁగ, నైనను నెడ లేమి నధికహర్షం బెసఁగన్. 227

వ. ఇత్తెఱంగునం గురుజాంగలంబున రోహితకారణ్యంబున మరుదేశంబున నహి
చ్ఛత్రంబునఁ గాలకూటంబున గంగాకూలంబున వారణావతంబున వటస్థా
నంబున [4]విచ్చలవిడి విడిసి ధనధాన్యాదిసమస్తవస్తువులకలిమిం జేసి యెలమి
మిగిలియున్నంత. 228

---

1 దేశంబుల. 2 గిరాతనిచయంబులం ; గిరాతకాంచనజననిచయం ; గిరాతయవనపులింద నిచయంబులం...నేగుదెంచిరి వారలయట్లి సన్నద్ధు లై కాంభోజనాథుం డైనసుదక్షిణుండును యవనేశ్వరుండును నొక్కయక్షౌహిణితోడ వచ్చి రత్తెఱంగున. 3 సేనకు దొరలకు. 4 విడిదల విడిసి...యెలమి గలిగి.

క. పాంచాలమహీవల్లభు, పంచినభూదేవుఁ డుచితభంగి నగరి కే
తెంచి ధృతరాష్ట్రుఁ బ్రీతిం, గాంచి కృపద్రోణవిదురగంగాసుతులన్. 229

వ. వారివారిమందిరంబులకుం జని కని సముచితాలాపంబులం బ్రసన్నచిత్తులం జేసి దురోదనసందర్శనంబును నిర్వర్తించి నిత్యనిపుణారాధనంబున ధృతరాష్ట్రు నభిముఖుం గావించి యొక్కనాఁ డకౌరవేశ్వరుపేరోలగంబున సమస్తసేనాపతులం గలయం గనుంగొని యి ట్లనియె. 230

సీ. ధృతరాష్ట్ర పాండుభూపతులు సహోదరు 1లగుటయు వారలయాత్మజులకుఁ
దమతమతండ్రులధనములు గైకొనఁ దగుటయు మీకు నందఱకుఁ జూడ
నుచితంబ కాదె యట్లుండెఁ దొల్లింటిచందంబును మనకుఁ దెల్లంబ కాదె
ప్రాణగొడ్డము లగుపనుల వారలఁ దీర్పఁ దలఁచినఁ బుణ్యంబుకలిమిఁ జేసి
తే. బాహుబల మొప్ప నిజరాజ్యపదవిఁ బొంది
యున్న వంచనమెయి మహిఁ గొన్న తెఱఁగు
నెఱుఁగుదుర కాదె దీనికి నెల్ల నియ్య
కొనియెఁ నీపెద్దరాజు నే మనఁగ నేర్తు. 231

శా. నారీరత్నము నట్లు దెచ్చి సభలోనన్వారలుం జూడఁగాఁ
జీరల్ ప్రోవులు గాఁగఁ జేయుటయు 2లచ్చిం బుచ్చికోలుక మహో
గ్రారణ్యస్థలి నిల్వఁ బంచుటయు దైన్యవ్యక్తిమైపల్కులుక
సైరింపం జనుపాండవేయులకు నీసంధిక్రమం బొప్పదే. 232

క. వీరలవృత్తముఁ బొండుకు,మాకులవర్తనము తెఱఁగు మాత్సర్యము లే
కారసి ధృతరాష్ట్రునకుక,గారవమున బుద్ధి సెప్పఁగాఁ దగు మీకున్. 233

తే. పాండవులు గౌరవులతోడిపగకు నొల్ల, రఖిలభూప్రజానాశన మగుటఁ జేసి
వార లస దని తలఁపంగ వలవ దధిక, ధర్మపరు లైనకతమునఁ 3దగవు నడచె.

వ. అందుఁ గూడినవి యే డఱొహిణు లిందుఁ 4గూడినవి పదునొకం డఱొహిణులని తలంతు రేని వినుండు. 235

క. బాహుబలఘనుఁడు భీముఁడు, సాహసరసికాత్ముఁ డయినసాత్యకియు మహో
గ్రాహవభూమి సహస్రా,ఱొహిణు ల ట్లగుట మీరు సూడరె యెందున్. 236

క. 5గాండీవధన్వనాహవ, పాండిత్యముఁ దలఁప నతని భండనమున మా
ర్కొండు నని యొకఁడు గడఁగుట, కొండం గని తగరు దాఁకఁ గోరుట గాదే.

క. ఆబీభత్సునిభూరిభు,జాబలమును దుర్నివారశౌర్యము శరవి
ద్యాబహుళతయును బందికి, నైబరమునఁ జేసినట్టిహారుఁడ యెఱుంగున్. 238

వ. అదియునుం గాక. 239

---

1 లగుటయ...దేర్పఁ దలఁచినఁ...గొనిన యా. 2 లక్ష్మిం...దైన్యావృత్తి; దైన్యవ్యాప్తి
3 దగవె. 4 గలవి. 5 గాండీవధరుని యాహవ...దలఁప కతని.

మ. వివిధోపాయపరాయణుండు రిపుదోర్వీర్యాపహారక్రియా
ప్రవణోద్యోగుఁడు మంత్రరక్షణకళాప్రావీణ్యగణ్యుండు ధై
ర్యవివేకాదిగుణోత్తరుం డఖిలవిద్యాజాలసంవేది మా
ధవుఁ [1]డా దిక్కటె పాండవేయుల కసాధ్యం బెద్దియుం గల్గునే. 210

ఆ. అదను దప్ప కుండ నమ్మహాత్ముల నెమ్మిఁ, బిలువఁ బంచి హితముఁ బ్రియము రెండు
పక్షములకు నగుట [2]పాటించి తగవుమైఁ, గొంత భూమి యిచ్చి కూడి మనుఁడు.

చ. [3]అనవుడు భీష్ముఁ డిట్లనియె నక్కట భాగ్యము గాదె పాండునం
దను లొకయాపదం బడక ధర్మగతిం దగ నందఱుఁ సుహృ
జ్జనులను గృష్ణునిం గలసి సమ్మద మొందుటయుం బ్రశాంతిమై
మనముల నీసు దక్కఁ మృదుమార్గము వట్టుటయుం దలంపఁగన్. 242

క. [4]నీవాక్యము విప్రస్వా,భావిక మై యిట్లు శ్రుతికిఁ బరుషం బైనఁ
భావింపఁ గార్యమునయం,దేవిధమున సభకు నింతయిష్టం బగునే. 243

చ. సమయము యూఁది పాండవు లశక్తులచాఁపున [5] నిందు నాఁడు బ
న్నముపడి చన్నదైన్యము వనంబునఁ బడ్డవిషాదవేదనా
శ్రమము విరాటువీట లఘు సంచరణంబున దాఁగి యున్నదుగి
ఖమును జగం బెఱుంగదె యకల్మషులం బఱుపంగఁ బాడియే 244

క. పితృధన మగుపా లుచిత, స్థితి వాకల కిచ్చి నిర్విశేషుం డై యా
పతి లోకము మెచ్చఁగ [6]నిజ, సుతనివహమునట్ల వారిఁజూడఁగవలయున్. 245

వ. అట్లుం గాక. 246

చ [7]కడవఁగ జూద మూడి యవ్వఁ గా దన నేరక సత్యభాషణం
బెడలిన వచ్చుధర్మగతి హీనత కోర్వక రాజ్యహీనతం
బడుటకు నోర్చి ధర్మజుఁడు వంచిన సైరణ నేసెఁ గాక క
వ్వడి నెఱిగిన్క కెట్టి మగవారును నోర్తురె యిజ్జగంబులన్. 247

వ. అనిన విని కర్ణుండు గనలి యి ట్లనియె. 248

క. జనులెల్ల నెఱిఁగిన [8]యీ, పని యేటికి నుగ్గడింపఁ బలుకుఱు దుర్యో
ధనునకయి శకుని జూదం,బున మేదిని గెలిచె ధర్మపుత్రుం డోడెన్. 249

ఆ. దీన నేమితప్పు కానకు నేఁగిన, యతఁడు సమయవృత్తి నాక్రమించి
తండ్రిపాలు మాకుఁ దగు నంచు [9]నడియరి, తనము నేసి రాక తప్పు గాక. 250

క. విరటుఁడు ద్రుపదుఁడుఁ దోడుఁగ, బరవసమున నెత్తి విడిసి బలిమి నడిగినం
గురుపతియు వెఱచి యిచ్చునె, ధరలోఁ జక్కసగ మిట్టి తగవులు గలవే. 251

---

1 డా ది క్కట. 2 భావించి. 3 అన విని...గాక. 4 ఈవాక్యము. 5 నుండి. 6 దన. 7 (కడు)...యెటుఁగా దన...నెఱిగిన్క ... యేజగంబులన్ ; ముజ్జగంబులన్. 8 దీ, పని ...మేదినిఁ గొనియె. 9 నది కెట్టి; గడుసరి.

ప. అనిన గాంగేయుండు గటకటంబడి కర్ణున కి ట్లనియె 252

ఉ. చిక్కని పోటుమానిసి విసీ వినువారలు నవ్వ నేమిగా
నెక్కుడుమాట లాడెద వహీనపరాక్రమశాలి యర్జునుం
డొక్కఁడ [1]యూర్వ్యక మనల నుగ్రరణంబున గెల్చె నిన్న నేఁ
డిక్కడఁ బల్కులక గెలిచె దీ వతనిక మనరాజుకోల్వునన్. 253

క. నరుఁ [2]డాలవెనుక వచ్చినఁ, గురురా జడుగంగ నీవు గురుఁడును గృపుఁడుఁ
గురుసుతుఁడు వినఁగ వారల, చిరసమయము దెగుట యేను జెప్పనె తెలియన్.

తే. అనిన ధృతరాష్ట్రుఁ డాపగాతనయుభక్తి
ననునయించి రాధేయునిఁ గినిసి ప్రియము
దోఁపఁ [3]దా నిట్టు లనియె నాద్రుపదమనుజ
పతిపురోహితుతోడ సంభ్రమము లేక. 255

ఉ. [4]మంచిగ నేను బంధులును మంత్రిజనంబులుఁ బెద్దలుఁ విచా
రించి సమస్తభూప్రజకుఁ బ్రీతిగ బిడ్డలపాలి కిప్డు పు
త్తెంచెద సౌమ్య నొక్కరు మదీయమనోగతి వారిఁ గూడి వ
ర్తించు తెఱంగు నైకొనుట దెల్లము గౌరవజాతి కెంతయున్. 256

తే. నీవు మున్నేఁగు మని యతనికి విభూష,ణాంబరస్రులతోఁ దమ్ములంబుఁ బెట్టి
[5]వీడుకో లిచ్చి పుచ్చిన విప్రవరుఁడు, పాండుజనపాలతనయులపాలి కరిగె. 257

వ. ఇట్లు సని వారలం గని యతండు సముచితసంభాషణంబులఁ దనపోయివచ్చిన
కార్యంబు తెఱం గెఱిఁగించె నిట ధృతరాష్ట్రుండును బుత్రమిత్ర [6]వృద్ధా
మాత్యసహితంబుగా నాస్థానాసీనుం డయి యుండె సంజయు రావించి యతని
కి ట్లనియె. 258

తే. పాండునరపాలసుతు లుపప్లావ్యమునకు
వచ్చి యున్నారు నీ వేఁగి వాసుదేవ
సహితముగ వారిఁ గని తద్విషాద మేమి
భంగి [7]మాను నమ్మెయిఁ దగఁ బలుక వలయు. 259

ధృతరాష్ట్రుఁడు సంజయునిఁ బాండవులయొద్దకుఁ బంపుట.

క. మీఱుయ్య మీరు వనవా,సాయాసము నిస్తరించి యభ్యుదయమునన్
డాయుట వినిఁ ముదితాత్ముం, డై యిట పుత్తెంచె నన్ను ననుమా మొదలన్.

వ. అని చెప్పి చుట్ల నున్న వారలతో ని ట్లనియె. 261

---

1 నూర్వ్యక్ ... డెక్కుడు (పల్కులక్) మాటలక్ గెలిచె దీవును వేడుక రాజుకోల్వునన్. 2 డాలమునకు. 3 గా...సంభ్రమ మెసంగ ; సంభ్రమము దలఁక ; సంప్రీతి మెయిన. 4 మంచిద నేము...జాతి కింతకున్; కంతకున్. 5 వీడుకొలుపునఁ బుచ్చిన విప్ర...; వీడుకొల్పిన నప్ప డవ్విప్రవరుఁడు, పాండురాజతనూజుల. 6 భృత్యామాత్య. 7 చాయం.

క. దురోదనుండు గార్య,కార్యజ్ఞుఁడు గామి నిట్టి కలఁక గలిగెఁ గా
కార్యలు దృఢధైర్యలు రణ,ధుర్యలు నగుపాండుసుతులఁ దోషా[1]న్వితులే.
క. క్షీరోదకవృత్తి మనము, వారలునుం గలసి బ్రదుక వలదే నెమ్మిఁ
వా రిడుములఁ బడఁ దగియెడు, వారే పితృభాగ మేలు[2]వారలు గారే. 263
ఆ. మనల నింక నమ్మ రన్యాతాత్మ లన్యాయ,పరులు గర్వ లనుచుఁ బాండుసుతులు
గూడి మనుట కియ్యకొన నేర రైనను, ధర్మజుండు గలఁడు దగవు నడప. 264
వ. అని పలికి వెండియు. 265
మ. మన కీ కుండఁగ వచ్చునే మనము దుర్మానంబు [3]వాటించి యొ
ప్పనికార్యంబులు వట్టి వారికిఁ దగం బా లీక [4]గర్వంబు లా
డిన నిక్కం బగునల్క నర్జునుఁడు గాండీవంబు మో పెట్టఁ గృ;
ష్ణునిసారథ్యము నై జగత్త్రితయసంక్షోభంబు గా కుండునే. 266
తే. అలఘుగదఁ [5]బూంచికొని భీముఁ డతిరయమునఁ
గురుకుమారులపైఁ దీవ్రకోప మెసఁగఁ
గవియు టాత్మ భావించినఁ గంప మడరు
నిక్క మెవ్వరు మార్కొని నిలుచువారు. 267
సీ. కవ [6]లగ్రజన్ములకంటె నేమిటఁ గీడు ద్రుపదుఁ డల్వుండె తత్సుతులు బాహు
గర్వసమ్రులు గారె విరాటుండు నాతనితమ్ములు నాత్మజులును
నసదులే సాత్యకి యలఁతులఁ బోయెడువాఁడై వృష్ణికుమారవరు లనేకు
లట్టియోధులు పోర నరవాయి గొందురే పాండ్యుండుఁ గేకయపతులు నాది
తే. యైనబంధులు మిత్రులు నగ్గలికల, గొఱఁతపడియెడువారె యందఱను గెల్వ
నోపినను రుద్రునకు నైన నోర్వరాని, ధర్మపుత్రుగోపమునకుఁ దలఁక వలదె.
వ. అని పలికి సంజయుఁడిక్కు మొగం బై యెల్లవారును విన ని ట్లనియె. 269
తే. నీవు ధర్మజుపాలికి నెమ్మి [7]నరుగు, ఘతఁడు పేరోలగం బున్న యవసరమునఁ
గాన్పు మతనికి ననుజవర్గంబునకును, బంధులకు నింపు వుట్టంగఁ బలుకు మచట.
క. నెయ్యము [8]వాటించి కడుం, దియ్య మెసఁగ నలుక లెల్లఁ దీఱునటులుగాఁ
గయ్య మనుతలఁపు లోనుగ, నయ్యమనందనుఁడు మాను నట్టి తెఱఁగుగాన్.

సంజయుఁ డుపప్లావ్యంబున నున్న పాండవులయొద్దకు వచ్చుట.

వ. [9]శాంతిప్రకారంబునం గార్యంబు నడపి యొక్కటి యై మనుట యొడఁగూర్చి
రమ్ము రథం బెక్కి పో మ్మని తగినతెఱంగున వీడ్కొలిపిన సంజయుండునుం

---

1 త్మకులే. 2 వారల కారే. 3 నం జేసె. 4 దర్పంబు...క్షోభంబు సంధిల్ల (వాటిల్ల) దే. లే ఱిచ్చిని...కోప మదర. 6 లగ్రజులకంటెఁ గడు బెట్టిదులు కారె...గర్వసమృద్ధులు...నరు వాయి గొండ్రె యా. 7 నరిగి, యతని. 8 వాటించిన మది; వాటించి తగం...లెల్లఁ బెగునట్టు లుగాఁ ; లెల్లఁ దీఱెడునటుగాఁ...నక్. 9 శాంతిప్రకారంబు నడపి.

జని యుపప్లావ్యంబు సొచ్చి మాధవుమందిరంబున కరిగి యభ్యంతరవినోదంబుల నరసహితుం డై యున్నయన్నా రాయణునకుం దనరాక యెఱిఁగించి పుచ్చి తగఁ బ్రవేశించి భయభ క్తివినయ[1]సంభ్రమంబులు మెఱయ వారలం గాంచి యమ్మహాత్ము లిరువుర సంభావనంబులును సంభాషణంబులునుం బడసి సంప్రీత చేతస్కుఁ డై మఱునాఁడు ధర్మతనయునొడ్డోలగం బున్నసమయంబు వేచి సముచితంబుగా నతనిం గని సాష్టాంగంబుగాఁ బ్రణమిల్లిన నతండుం బ్రియ పూర్వకంబుగా నాదరించి తనసమీపంబున నునిచికొనినం గొలిచి యుండి యతని కిట్లనియె. 272

తే. [2]భాగ్యమున నిన్నుఁ గనుఁగొనఁ బడసి నాదు
చూడ్కి చరితార్థ మయ్యె నస్తోకపుణ్య
ధనుఁడు మీతండ్రి ధృతరాష్ట్రధరణినాథుఁ
డిందు మీయున్కి విని ప్రియ మెసక మెసఁగ. 273

క. అనుజులు నీవును ద్రౌపది,యును బుత్రచయంబు నున్న యోగక్షేమం
బునఁ దెఱఁ గారయఁ బు త్తెం,చె నితాంతస్నేహపూర్ణచేతోవృత్తిన్. 274

వ. అనిన సూతనందనునకు ధర్మనందనుం డిట్లనియె. 275

క. ఆరాజు మాదెసం గల, కారుణ్యముకతమునను సుఖంబున నిట్లు
న్నారము నినుఁ బు త్తెంచిన, గారవమున నాదుమది వికాసముఁ బొందెన్. 276

క. అమ్మను జేశ్వరునకు నే,మమ్మే పుత్రకులు సుఖులె మనుమలు సమ్మో
దమ్మునఁ బెరిఁగెదరే నగ,[3]రమ్ముల భూములను శుభపరంపర గలదే 277

సీ. ద్రోణుండుఁ గృపుఁడును ద్రోణసుతుండును సుఖ మున్న వారె సుశ్లోకుఁ డైన
భీష్ముండు గుశలియే పెద్దతనం బిచ్చి యాతనిఁ గౌరవు [4]లనుసరించి
మెలఁగుదురే బాహ్లికులకు మన్నన గల్గి యుండునే యే మర్థి నొసఁగినట్టి
వృత్తులు సెల్లునే యొత్తొరు వొండులవలనఁ బుట్టదు గదా కలఁకులందుఁ

తే. బుట్టినప్పుడు గాండీవి భుజబలంబు, తలఁతు రా భీమసేనుగదావిహార
ముగ్గడింతురె కవలు మహోగ్రరిపుల, భూము లంతంత కొత్తుట పొగడఁబడునె.

మ. ఒకనాఁడా తమముందటం బలుమఱుఁ హోరాటమై నేల యొ
త్తికొనంగా బవరంబులఁ గెలువఁగాఁ దెల్లంబుగాఁ జూచి పాం
డుకుమారాళి నుతింప కుండుదురె యాటోపంబునఁ ఘోషయా
త్రకు గంధర్వులు వచ్చినప్పటిచరిత్రం బాత్మలం బాయునే. 279

క. వినుము మనము మధ్యస్థుల, మని నర్జును నెదిరి సంజయా యిట ము న్నె

---

1 సంభ్రమంబులు మనంబున, బెనంగొన. 2 భాగ్యమునఁ గాదె నినుఁ జూడఁబడసి నాదు ...డిచట మీయున్కి. 3 రమ్మున జనులకును ; రమ్మున రాష్ట్రమున. 4 లాదరించి...యొత్తుడు నొరువుల ; యొత్తురు యొడ్డుల.

వ్వనికిని మానముఁ బ్రాణం,బును దగఁ దక్కించుకొనఁగఁ బోలునె చెపుమా.
క. దుర్యోధనునింటం దగు, కార్యమునకు ఖడ్గమునకుఁ గలవాఁ డై చా
తుర్యంబు మెఱయుకర్ణుని, యార్యత్వము సెల్లు చున్న యదియే నెమ్మిన్. 281
వ. అనిన విని సంజయుండు సవినయంబుగా నిట్లనుఁ గురురాజునొద్ద నవినీతులు నీతిమంతులు సత్త్వసంపన్నులు దురహంకారులు మఱియు వివిధప్రకా1రులు నయి బెరసి యుండుదురు వా రొక ల్లొకల్లమాటలం బోయెడువారు గారు కావున వారి నంత యనం బని లేదు నావిన్నపంబు చిత్తగింపుము. 282
క. పాం దొందఁగఁ దలఁచితి నీ, విందుశిశిర మైనవిమలహృదయంబున వా
రందఱకును నేమం బిట, ముందర లే కున్న నేఁడు మొదలుగఁ గలుగున్. 283
క. ధృతరాష్ట్రభూపతికి వృ,ద్ధతకతమునఁ జిత్త మొకవిధము గాఁ మి సుతో
ద్ధతి మాన్పఁడ నా2డు మనగ,ఁ జితి పిదపం బుట్టి యిపుడు శాంతుం డయ్యెన్.
తే. ఇట్టిచందంబు లెల్లను నీవు పుణ్య, చిత్తవృత్తి3మై సైఁచినఁ జెల్లి వచ్చు
నీయజాతశత్రుత్వంబు నిఖిలలోక, విశ్రుతముగాదె ధర్మప్రవీణహృదయ. 285
చ. జగముల నెల్లెడఁ దమితసంతమసంబు జయింపఁ గోరి పా
ల్పుగఁ బరమేష్ఠి నిల్పిన వెలుంగు మహీసుర లట్టివారికిం
దగవు ఘటింప సత్పురుషదత్తము లై చనుజీవనంబు లేం
తగుమతు లైన మార్తరె పదంపడి యాయువు శ్రీయు నొల్లరే. 286
ఉ. ఒకొ్కకచోఁ గడంగి ప్రతియోధులు మారొ్కనుపప్పు డాత్మలఁ
నెకొ్కని మోములం 4బొడము నెవ్వగతోడ జనంబు లిట్టియం
దకొ్కట భీముఁ డైన మనయర్జునుఁ డైనను మాద్రిపుత్రులం
దొకొ్కరుఁ డైన నీసగఅ సుకొ్కడఁగింపరె యొకొ్కవ్రేల్మిడిన్. 287
క. వా రొకయాగ్రహాప్తిం, గూరి 5యధర్మంబుసేతకుం జాలరు దు
ర్వారబలు లయ్యుఁ బొండుకు,మారులు శాంతాత్ము లండ్రు మనుజాధీశా. 288
క. నలువురు దమ్ములు భవదా,ప్తులుఁ గృష్ణుఁడు వినుచు నుండ భూవర నీ కేఁ
గొలువునను విన్నవింపం, బలుకులు గల వవధరింపు పరిపాటి మెయిన్. 289
చ. అనవుడు వీరె తమ్ములును నాప్తులుఁ గృష్ణుఁడు 6వీరె తక్కొ
ల్వానఁ గలయట్టిసర్వజనులుఁ బిను చుండెద రయ్య నిన్ను నే
మను మని పంచెఁ జెప్పు మది యంతయు నేర్పడ నన్న ధర్మనం
దనుగరువంపుఁబల్కులవిధంబునకుఁ మదిలోన నుల్కుచున్. 290
ఆ. సంజయుండు గృష్ణసద్భక్తి నీక్షించి, పవనపుత్రుఁ బొర్లుఁ గవల ద్రుపద

---

1 రంబులఁ బెరసి...వా రట్లు గావున. 2 డ మన, స్కృత. 3 సహించినఁ ; సైరించినఁ. 4 బొదువు...జనంబు లిట్టిచో, నక్కట...యందు కెల్లెశఁ ; చూడ నెల్లెడఁ. 5 యు ధర్మంబు సెడుటకుం...మహిజను లెల్లఁ. 6 వీఁడె...నల్కుచుఁ.

తనయు సవినయమునఁ గనుఁగొని ప్రీతిఁ బాం,చాలు మత్స్యధరణిపాలుఁజూచి.
వ. సావధానుల రై వినుం డని పలికి యుధిష్ఠిరుదెసకు మోడ్పుఁగేలు [1]నిగిడించి యి ట్లనియె. 292
ఉ. శాంతతఁ బొంది కార్యముదెస ధృతరాష్ట్రమహీశుఁ డాత్మ న
త్యంతముఁ [2]డేఱి న న్నిట ప్రియంబునఁ బంచెడునప్డు నాకుఁ దే
రెంతయు వేడ్కఁ దాన వెర వేర్పడఁ జెప్పుచుఁ బన్నఁ బంచె ని
ట్లింత ఘటించెఁ బొండు మన మీపదనం దెలి వొందఁగాఁ దగున్. 293
క. చులుకనికార్యము సేయం, దలఁచుట మీయట్టిసర్వధర్మజ్ఞులు శౌం
తులు ననఁ బ్రసిద్ధు లగుపె,ద్దలకుం దగ వగునె యెవ్విధంబునఁ [3]జూడన్. 294
ఆ. మడుఁగుఁజీరయందు మసి దాఁకినట్లు మీ, సత్కులమునఁ గల్మషంబు గౌర
వేంద్రుకతనఁ బొందె నింతయుఁ బాపంగ, నీవ నేర్తు [4]కార్యనిపుణహృదయ.
చ. అఖిలజనక్షయం బయి జయాపజయంబులు రెండునుం దుదిఁ
సుఖములు గానియీపనికిఁ జొత్తురె యుత్తము లట్లుఁ గాక యీ
నిఖిలసుఖంబు లేమిటికి నీ వని వృద్ధజనంబు బాలుర
సఖులను బంధులఁ గురులఁ [5]జంపితయేని దయాపయోనిధీ. 296
ఉ. పెట్టనికోట నీకు హరి భీముఁడు నర్జునుఁడుఁ రణంబునం
దొట్టినమంట లాకొలఁదియోధుల సాత్యకియుఁ విరాటుఁడుం
జుట్టపుమేరు వుగ్ర[6]రణశోభితుఁ డీద్రుపదుండు నిన్ను ని
ట్ల ట్టన వచ్చునే సురల కైనను నొల్లవుగాక చివ్వకున్. 297
వ. మఱియు నక్కడ. 298
ఉ. ద్రోణుఁడు భీష్ముఁడుం గృపుఁడు ద్రోణసుతుండును గర్ణశల్యులుం
బ్రాణము లాసుయోధనునిపాలిన యండ్రు నిజానుజన్ము ల
క్షీణపరాక్రముల్ [7]సుతు లజేయులు బాహ్లికసోమదత్తు లా
స్థాణుస కైన నోడరు వశంబె జయింపఁగ వారి నేరికిన్. 299
ఆ. అధిప యిట్టిమీకు ననోన్యకలహంబు, నాకుఁ జూడ మే లనంగ రాదు
రెండుపక్షములకుఁ బ్రియము హితంబును, నాత్మఁ గోరువారి నడిగి చూడు.
వ. అని పలికి సూతనందనుండు గొలుపు గలయం గనుంగొని 301
ఉ. మ్రొక్కెద వాసుదేవునకు మోడ్చెదఁ జేతులు సవ్యసాచికిం
దక్కటిమిత్ర బాంధవహితప్రియమంత్రివయస్యకోటికిఁ
స్రుక్కుచు విన్నవించెద నసూయలు దక్కి యనుజ్ఞ నేయుఁడీ

---

1 మొగుడించి 2 డీఱి...రెంతయుఁ దాన యిచ్చి (ప్రియ మేర్పడ)...మన మీవలనం; మన కీవదనం. 3 దలఁపఁ. 4 ధర్మ. 5 జంపుదయేని. 6 సుతశోభితుఁ ; రణశోవిదుఁ. 7 గల రజేయులు.

యిక్కరుణాకరుఁ శరణ మే నిదె వేఁడెదఁ గ్రోధశాంతికిన్. 302

వ. అనుచుం బ్రణామపూర్వకంబుగాఁ బాండవాగ్రజువదనంబునం జూడ్కి నిలిపి దేవా యుపశమించుట లెస్స [1]యిమ్మెయికిం గురుపితామహుండును సంతసిల్లు నాతనికి మతం బయినతెఱంగు సర్వలోకసమ్మతం బగు నన విని ధర్మనందనుం డి ట్లనియె. 303

ఉ. నెయ్యము దప్ప నొం డొకటి నీచెవి సోఁకెనె నాదుపల్కులం
దియ్యెడ సంజయా యనికి నిమ్మెయి [2]నల్కెదు నీవు మాకుఁ దాఁ
గయ్యము దక్కి మన్కి తగుకార్యము గాదొకొ పోరితంబు లే
కయ్యెడు నర్థసిద్ధి వెడఁ గైనను నొల్లక యుండు నేయునే. 304

క. జనులకు నెల్లను బథ్యము, లనఁగా ధర్మానుగతము లగు ననఁ బొగడుం
జనుపనులు సేయుభీమా,ర్జునులే దుష్కర్మమునకు రోయనివారల్. 305

క. మది సుఖము గోరి దుఃఖం, బొదవం గల కార్యములకు నుత్సాహము సే
యుదు రొప్పనితృష్ణం బడి, చదు రేమియు లేనియట్టిజను లాతురు లై. 306

ఆ యోగ్య[3]తృష్ణదాకు లుచితంపుఁగొలఁదిమై, నడచినట్టివాకు బెడిదములకు
నంత సొత్తు రెట్లు సంతాపకారుల, కాక పెనఁకువలు సుఖంబు లగునె. 307

వ. భోగంబులు వలదా యని తలంతు మేని 308

తే. వస్త్రమాల్యానులేపనావసర[4]ములును, జతురతూర్యత్రయంబులసమయములును
నేము వెలిగాఁగ మాతండ్రి కించునెట్లు, పుత్రులన పట్టి మమ్మేల పోవఁ ద్రోచు. 309

వ. అయినను నొకమాట సెప్పెద సమచిత్తుఁడ వై విను మని యి ట్లనియె. 310

క. [5]తానైన నపుడు వక్రుం, డై నీతిపథంబు విడిచె నక్కట పతి మ
మ్మైనను జక్కనితెరువునఁ, బూని నడవుఁ డనుచు నిపుడు బుద్ధులు సెప్పెన్. 311

క. ఎదిరిం దమయట్టులకా, మదిఁ దలఁచినఁ బొసఁగుఁ గాక మాకుం [6]గుడు మిం
డిదె మీరు వ్రక్కఁ గొనుఁ డని, చదు రడిచిన మనసుపొందు చక్కంబడునే. 312

వ. అని చూపి చెప్పి వెండియు. 313

ఉ. సంపద దక్కి యుండఁగ నశక్తు లనం [7]జనుమమ్ముఁ బిల్చి పూ
జింపఁగ నంత జేలె పతి సెప్పెడువారలబుద్ధి నాఁడ మ
న్నింపఁడ యింక నేల యగు నీ పడియాసల వచ్చి రిత్త గా
రింపక మాను మాతనిచరిత్రము నీకును మాకు వింతయే. 314

క. తగుమాట లాంబికేయుం, డగు నని కైకొనునె యెన్నఁ డైనను గొడుకుల్

---

1 యిమ్మెయిం. 2 .....మాకుఁ గాఁ ; నుల్కెదు మీకు వారితోఁ. 3 తృష్ణఁ దగిలి (యుచితంపుఁ బోఁడిమై)...పెనఁకువల సుఖంబు గలదె. 4 ములను...యిచ్చు నెట్లు, 5 తా నైనఁ [illegible]నకు వశుఁ, డై నీతి. 6 (గుడ) మిం, డిదె మీకు...మనముపొందు ; మనసుకుందు. 7 దగు పూజింప నతండు జేలె.

మగఁటిమి గలఁ డనియెఁ [1]న,మ్మిగఁ జూచుచు నుండు విషము మ్రింగిన యేనిన్.
క. జూదపుసిరి యాసపడం, గా దని విదురుండు సెప్పఁ గా నప్పుఁ క
ర్ణాదులపలుకులు విని పతి, యాదరణము నేయ కున్న [2]సంతన తీరున్. 316
క. ధృతరాష్ట్రుం డిటమీఁదను, సుతులును శకునియును సూతసుతుఁడును దను నే
గతి నడపించిరి వారల, మతమ యనుష్ఠించుఁ గాక మరలంబడునే. 317
క. కార్యము తెఱఁ గిట్టిది నీ, వార్యచరితమునకుఁ జొచ్చి యాడెదు నీ కా
దుర్యోధనునవినయ మని,వార్యం బని యెఱుఁగ రామి వలనో వెడఁగో. 318
క. చక్రధరు లెక్కఁగొనఁడు ప,రాక్రమనిధి యర్జునునకు రాధేయభుజా
విక్రమ మెదురుగఁ గొని ని,ర్వక్రముఁ జేసికొనువాఁడు రాజ్యం బెల్లన్. 319
వ. అని పలికి వెడవెడ యలుక వొడమిన మఱియు ని ట్లనియె. 320
శా.చాపాచార్యుఁడు భీష్ముఁడుం గృపుఁడు నశ్వత్థామయుం గర్ణుఁడుఁ
భూపశ్రేష్ఠుఁడుఁ [3]దారు మున్నెఱుఁగరే పో రెట్లుఁ గయ్యంబు లా
శాపాశంబులు చుట్ట లా వెఱఁగియుం జా వేఁడి మార్కొఁందు రిం
తే పో తమ్ముఁ గపిధ్వజప్రభల యంధీభూతులం జేయవే. 321
క. మును మమ్ముఁ బొగడి పదపడి, యని వారల గెలువ నరిది యని పొత్తుగఁ జె
ప్పినమాటకు నే నొడఁబడ, విను సంజయ పక్షపాతవృ[4]త్తి విడువుమీ. 322
స్రగ్ధర. గాండీవజ్యారవం బుత్కటమయి పెలుచం గ్రమ్మినఁ భీముబాహా
దండం బేపారి శుంభద్గద జడియుచు రౌద్రంబుగాఁ దోఁచినఁ వే
దండద్వంద్వంబుమాడ్కిం [5]దఱిమి కవలు మాద్యద్గతిం దాఁకినం జా
కుండం బోకుండఁ గౌరవ్యులకు వశమె బి ట్టుల్కి మార్చిల్ల కుండన్. 323
వ. కావున. 324
చ. రణముల వారలఁ గెలువ రా దనుపల్కి లటుండ నిమ్ము స
ద్గుణుఁడవు నీవు వచ్చితి ప్రకోపశమంబుగఁ బల్కి తింక సై
రణ దగఁ జేయువారము పరాభవ మొందియు [6]మున్ను వారిదు
ర్గుణములు సైఁచు టీవు నొకకొంత యెఱుంగుదు వింత యేటికిన్. 325
ఉ. ఇంకను నట్లకాఁ దలఁపు మే మొకకీడునకుం దొడంగ మా
శంకలు దక్కి మయ్య కువిచారము గల్గినయేని బాంధవం
బంకుర [7]మొత్త మావలన నక్కటికం బొలయంగ మమ్ము నే
వంకకుఁ బోవ నీక గరువంబు జగంబు ప్రశంస సేయఁగన్. 326
క. రం డని షిలువఁ బనిచి పా, లిం డని కొడుకులకుఁ జెప్పి యింద్రప్రస్థం

---

1 నె, మ్మిగఁ. 2 యంతిన తిరక్. 3 దాను ము న్నెఱుఁగఁడే (పో టెట్లుఁ). 4 త్తిక విడుమీ. 5 దఱిమిడి కవ లుద్యద్గతిం. 6 మున్న...యెఱుంగుద యింత. 7 మొత్తు...వ్రాల నీక.

బొండెను వేఱొకపట్టణ, మొండెను మా కిచ్చి [1]యనుచు టుచితమ కాదే. 327

ఉ. నా విని సంజయుండు నరనాథున కిట్లను నెట్టితప్పులుం
బోవఁగఁ ద్రోచి తాలిమియ పూనుదు గావున నిన్నిమాట లి
ట్లీవు వినంగ నాడియుసు నేఁ దనివోవక విన్నవించెదఁ
నీవిభవం బహింసయు ననింద్యచరిత్రమ కాక [2]యన్యమే. 328

క. పా లీక కారవులు దు,శ్శీలతఁ జెడఁ దలఁచిరేనిఁ జెప్పెద రుధిరా
భీలాన్నఁబునకంటెను, మే లగు భిక్షాన్న మైన మానడవడికిఁ. 329

వ. అది యె ట్లంటేని. 330

సీ. రాజసూయమహాధ్వరం బట్లు నడపి సద్ద్విజులకు సురలకుఁ దృప్తిఁ జేసి
శాంతియు దాంతియు సకలలోకంబులఁ బొగడొంద [3]బ్రదికినపుణ్యమూర్తి
విట్టినీచరితంబు హింసాకళంకిత మగు నెంత యొప్పదు నదియుఁ గాక
దుర్ణయవృత్తి దుర్ధ్యాతంబు పుట్టించి యంతలు సేసినయట్టివారి

తే. నేల గర్వంబు సెల్లంగ నిచ్చి జగము, చేతఁ బిట్టులు వడునట్లు సేసి పోయి
తేల యడవుల నిమ్మెయి నిడుమ గుడిచి, తేల తాల్మియ ధనముగా నింతవడితి.

క. తుదిఁ బోయి క్రూరకర్మా, స్పద మగు[4]తెఱఁగునకుఁ జొచ్చి బంధుల గురులఁ
బెదకి వధియించుసౌఖ్యం, బది యేటికి నార్యనింద్య మస్థిర మరయఁ. 332

తే. అల్పులకు మ్రింగఁ [5]జేఁదైనహాలహాలము
భంగిఁ బొంగెడుకోపంబు మ్రింగికొనఁగ
నీలగళు నెన్ని ని న్నెన్నఁ బోలు నట్టి
నీవు సాలినఁ గా కేల నెగడుఁ బేరు. 333

చ. అనవుడుఁ బొండురాజతనయాగ్రణి సంజయుమోముఁ జూచి యి
ట్లను నది యెల్ల నీపలికినట్టిద ధర్మ్మపు లట్ల యుండి బో
ధను లరయంగ వచ్చిన నధర్మము లై చెడుఁ గొన్ని ధర్మ్మ
ర్తనములు గాక తోఁచి తుచి ధర్మము లై చనుఁ గొన్ని [6]కర్మ్ములఁ. 334

వ. కావున నన్ను నూఱఁ దలంచితేని నాచేయునది [7]ధర్మం బధర్మం బని నిరూపించి
మఱి దూఱుము కోపంబు నివారింపం దగు నహింసయ యుత్తమధర్మం బగు
న ట్లయినను వంశదూషకులును లోకకంటకులును నగుపాపాత్ముల నిర్మూలంబు
గాఁ జెఱుచుట ధర్మం బని పెద్దలచేత విందు మది య ట్లుండె సంగ్రామంబు
రాజులకు ధర్మం బవుం గా దని నీవ చెప్పు మట్లుంగాక యిది కర్తవ్యం బిది యకర్త

---

1 యఁనుచు. 2 యల్పమే. 3 జేసిన...బహింసా...యొప్పెడు...దర్ధ్యాతంబు ప్రకటించి ...చేతఁ బ్రవ్వంగఁ బడునట్లు 4 విధమునఁ జరించి; తెఱఁగునకుఁ (దొడరి) దొడఁగి. 5 బెల్లైన ...నెన్ని యొన్నంగఁ; నెన్ని యొన్నినఁ 6 కర్ముల్; ధర్ముల్. 7 యధర్మం బని నిరూపించి... కర్తవ్యం బిది యని మనల.

వ్యం బని మనల శాసింప వాసుదేవుండు గలండు మన కీ వితర్కం బేటికి నితం
డు ధర్మాధర్మవిదులకు గురుండు గార్యాకార్యనిరూపకులకు శిక్షకుం డుచితాను
చితజ్ఞులకుఁ బ్రదర్శకుం డితనిపంపునం గాదె యదు భోజాంధక వృష్ణి సంజయ
కేకయప్రభృతిభూపతిప్రకరంబు ప్రశస్తపథంబునం బ్రవర్తిల్లుచున్నయది విశే
షించి మాకు నితనిబుద్ధియ సమస్తపురుషార్థములకు మూలం బగుట నితనివచ
నం బవశ్యంబు నలంఘనీయం బనిన విని జనార్దనుండు సంజయున కి ట్లనియె.

ఉ. పాండుతనూజకోటికి శుభం బెడఁ గోరుదు [1]నెప్డు నాంబికే
యుండును బుత్రపౌత్రమహిమోజ్జ్వలుఁ డక్కట చేటు మేలె యం
చుండుదు నట్లుఁ గాక తెలివొంది యతం డిట వీరిఁ దేర్పఁగా
నిండుమనంబుతోఁ బనిచె ని న్నని దీనికిఁ బ్రీతిఁ బొందితిన్. 336

అ. నీవు నుచితవృత్తి నెయ్యంబు ధర్మంబు, వినయ మొప్పఁ దెలిపి వీరు శాంతి
బొంగునట్టిభంగి పొసఁగఁ బల్కుటయును, [2]నాకు సమ్మదం బొనర్చె నిపుడు. 337

ఆ అనఘ యిట్టు లంతయును దలఁపం గడు, నెనసినట్టు లుండెనేని వింటె
పాండవాగ్రజస్తుపలుకులచందంబు, సూడ సంధిలేనిచొప్ప దోఁచె. 338

క. అది యట్టిద సంధానము, దుది నెమ్మెయిఁ [3]గల్గు నెట్లు దురోధనుఁ డు
న్మదుఁడుధృతరాష్ట్రభూవిభు హృదయంబు తెఱంగుగొంతయెఱుఁగుదుముగదా. 339

క. ఆరాజు సేయునెయ్యము, గారామును జెప్పె దీవు గడుఁదీపులు గా
వీరు దమపాలు వడయక, నేరిమి[4]మాటలన దీర నేర్తురె చెపుమా. 340

ఉ. వీరలు పెద్ద ద్రవ్య [5]కొకవెంట నొడంబడి తేఱి శాంతు లై
కౌరవకోటిఁ గూడి మనఁ గా మదిఁ గోరుట పెంపుఁ దాల్మియుం
గారుణికత్వముం దగవు గాదె జగంబున పాడిఁ దండ్రిపా
లీ రని తెంపు సేసి పయి నెత్తిన నెత్తిరి గాక ద్రోహమే. ంకకు

క. విను మనుమానము పడి యి, [6]ట్లునికిఁ బడయుతొగడుకంటె నుజ్జ్వలులై
రొక్కినిన నది లెస్స యె ట్లయి,నను వీరికిఁ బోటు మేలు నాకుం జూడన్.

వ. సంగ్రామంబు రాజులకు ధర్మం బవుం గా దని నీవ చెప్పు మని యుధిష్ఠిరు
ని న్నడిగెఁ గదా ద్విజాతులకు యజనయాజనాదికర్మకరణవిభాగంబు ధర్మశా
స్త్రాచార్యులు విధించునప్పుడు రాజు లిచ్చువారు గాని వేఁడుకొనువారు గా
రని చెప్పుట సకలలోకప్రసిద్ధంబు సర్వవర్ణాశ్రమధర్మపరిపాలనంబు సేయునట్టి
రాజులు దార నిజధర్మంబు వదలుదురా యదియునుంగాక పాడితోడి[7]యార్జనం
బునం దమకుఁ గలకలిమి యనుభవించుచు సత్పథంబున నడచు చుండఁ ద

---

1 నేను...వీరిఁ (దీర్పఁగా) దెల్పఁగా; 2 దగఁగ నాకు సమ్మదం బొనర్చె. 3 గలుగ నేర్చు; గల్గునట్లు. 4.....జేఱి ; మాటలకుఁ దీర. 5 రొక వెంట...(మదిఁ జేఱుట)...పాటియందు; మాకుఁ దండ్రి 6 ట్లునికిఁ (నగు పొగడ్తకంటె) బడయఁ బొగడుకుంటె. 7 యార్జవంబునం.

మ్మెరు లన్యాయంబు సేసినయప్పటికిం[1]గదా యాశస్త్రాస్త్రధర్మంబు లింద్రాదులగు
పెద్దలు గావించిరి నీచెప్పెడిధర్మంబులు గౌరవులకుం జెప్ప వలవదా వారలుగదా
మీఁ దెఱుఁగక కొఱఁతనుఱుకు లై చెడుతెరువునం బోయెదువా రని పలికి
మఱియు ని ట్లనియె. 343

క. నెట్టన సభలో [2]వేవుర, కట్టెదుర నరాతితనము గా కెంతయు వా
రెట్టితులువలో ద్రౌపది, నట్టుల పఱిచెడిదె జూద మాడఁ రె యెందున్. 344

వ. అనవుడు సంజయుండు దేవా నీచిత్తంబున నిఁ దీని నింత గొనియాడినఁ గర్జం
బొడఁగూడునే యనిన వాసుదేవుం డి ట్లనియె. 345

ఉ. అత్తఱి భీష్మముఖ్య లగునచ్చటివృద్ధజనంబు లెల్ల నో
రెత్తక యూర కుండిరి మహీశ్వరుచిత్త మెఱుంగ కున్కిఁ దా
నొత్తి కుమారులం గినియ నోపఁడ యక్కట మాన్పఁ గన్న నా
చిత్తమ కాదు లోకములచిత్తము లెల్లను సంతసింపవే 346

ఉ. [3]తిట్టులఁ బోయి యక్కొలువు తేఁకువవారలలోని కింతిఁ దా
నట్టులు దుస్ససేనుఁ డదయాకృతి ముందల వట్టి యీడ్వఁగా
నెట్టు సహించె మామ సతియేడ్వఁ జెలుంగున కెట్టు లోర్చె నీ
పట్టున నేమ మారయఁగఁ బంచుట కెట్టులు నేర్చెఁ గ్రమ్మఱన్. 347

చ. ఇది దగ దంచు నడ్డపడునింతకు నేరక సభ్యు లందఱున్
మది మరగొన్నయట్టియెడ మానినికిం దనుఁ దాన కాచికో
లొదవిన దానఁ జేసి సభ నొచ్చెము దక్కినఁ బొండునందనుల్
బ్రదికిరి గాన యయ్యెడరు రాచకుమారుల [4]కోర్చునట్టిదే. 348

వ. సంజయా వినవే యప్పుడు సభాసదులకుఁ గర్ణశూలంబు లగునట్లుగాఁ గర్ణుండు.

క. లే రిచట మగలు నీకును, వీరలు జూదమున నోడి విడిచిరి నిన్నున్
వారిజలోచన నీపైఁ, గూరిమి గలమగని వెదకికొను మెరు ననఁడే. 350

క. నరునకు నది వాజ్మయ మగు, శర మై హృదయంబు నాఁటి చలియింపక దు
ర్భరవేదనఁ జేయంగాఁ, జిరకాలము దచ్చికిత్స నేసెనె చెపుమా 351

వ. మఱియు దుశ్శాసనుండు వీరలందఱును గొడ్డువోయినవారలు పౌరుషంబు గల
మానిసి యిం దెవ్వం డనియె నతనిచెప్పినట్ల పెద్దగాలంబేని వీరల గొడ్డువోయిరి
గాక వీరిదెస వారికి నేమి ఫలించె వెండియుఁ దత్సమయంబునఁ బుట్టినమాట
లుగ్గడించునట్టివి గా వీ సంధికార్యం బత్యంతదుర్ఘటంబు దీని ఘటియింపం
జేయుట యశక్యం బని తలంచెద నయినను. 352

---

1 గదా యీసర్వవర్ణాశ్రమధర్మపరిపాలనంబు సేయుశస్త్రాస్త్రంబు లింద్రాదు లగు;...శస్త్రాస్త్ర
కర్మంబు. 2 నేవుర...ట్టులు పఱిచెడిదె బా; ట్టు వఱిచి రొరులు బా. 3 తిట్లనుఁ బోక...లొని
ర్చెఁ గ్రమ్మఱన్. 4 కోర్వ వచ్చునే.

సీ. పాండవేయులఁ దగం బ్రార్థించి యందుల కక్కట యే నైన నరుగుదెంచి
కౌరవులకు బుద్ధిగాఁ జెప్పి రాజ్యంబు పాలుసేసిన మృత్యుపాశములకుఁ
దప్పరే వారలు దగవును నేర్పును నామీఁద నిలుచుట నాకుఁ గీడె
నన్ను మన్నింతు రన్యాయంబు సొరనినామాటకుఁ [1]దా రొడఁబాటు లేక
తే. యుండుదురె కేరడము లాడు చుండిరేనిఁ
గవియుపాండవబాణాగ్ని గాదు సువ్వె
తమ్ముఁ దమలోభ మనుచిచ్చు దరికొనంగఁ
దెగినవా రయి పోదు రింతియ తలంప. 353

వ. అని పలికి వెండియు ని ట్లనియె 354

ఆ. రోషమయమహాతరువు సుయోధనుఁ డురు,స్కంధ మందులోనఁ గర్ణుఁ [2]డలరుఁ
గొమ్మ సౌబలుండు గుసుమఫలములు దు,శ్శాసనుండు మూలశక్తితండ్రి. 355

ఆ. ధర్మజుండు ధర్మతరు వర్జునుఁడు ఘన,స్కంధ మనిలసుతుఁడు శాఖ కవలు
పుష్పఫలము లేను భూసురులును వేద,ములుఁ దదీయ మైనమూలచయము. 356

క. ఈ రెంటియందు నరసి య,సారం బిది గాఢసారసహితం బిది నా
నేర వలయు నదిఁయును గా, కేరూపం బయ్యె[3]నేని నీ సేమిటికిన్. 357

మ. ధృతరాష్ట్రుండును బుత్రులున్ వనము గుంతీనందనుల్ సింహముల్
మతి నూహింప నసింహ మైనవనమున్ మర్దింతు రెందున్ వనా
వృతవృత్తంబులు గానిసింహములకున్ వేగంబ చే టొందుఁ గా
న తగం బొందుట కార్య మీయుభయము న్సంతుష్టి మై నున్కికిన్. 358

క. పరిచారకులై యుండుదు, రరివర్గవ్యతికరమున కగుదురు వీరిన్
సరిఁ దనకొడుకుల మెలపిన, తెరువున మెలగింప వలదె ధృతరాష్ట్రునకున్. 359

క. ఏ నీపనికై వచ్చెదఁ, దా నొప్పఁ దలంచె నొండెఁ దప్పం దలఁచెన్
దానన నెగడెద మే మఁ, మ్మానవనాథునకుఁ జెప్పు మామత మెల్లన్. 360

వ. అనిన విని సంజయుండు ధర్మతనయుం గనుంగొని య ట్లనియెను గడు లెస్స
గదా దేవా నావచ్చినకార్యంబు సఫలంబయ్యెఁ బనివినియెద నని వాసుదేవునకు
నట్ల విన్నవించి భీమార్జుననకులసహదేవసాత్యకిద్రుపదవిరాటుల నీక్షించి మీ
యందఱిచేత ననుజ్ఞాతుండనకదా పోయినచ్చెద నాయాడినమాటలయం దేమి
యుం దగనియట్టివిలేవు గదా యనుటయుఁ బాండవాగ్రజుం డతని కిట్లనియె.

ఆ. పోయి వత్తుగాక యీయున్న యందఱు, వినఁగ నాడి తీవు విశదభంగి
నొక్కమాటయైన నుచితంబు గానిది, గలదె [4]యి ట్లనంగ వలయు నెట్లు. 362

క. ఎవు రున్నరూపు వలుకఁగఁ, దగదిఁ గటకటఁబడవు నీవు దుర్ణయమును బె

---

1 వా రొడఁ...కోఱిడము (గారడము) లాడు...గదిసి పాండవ; గవయుపాండవ.
2 దరయఁ. 3 నేమి. 4 యె ట్లనంగ వలయు నిన్ను.

ట్టిదమును బెండుము నగుఁలు, కొదవదు నీనాలుకకు నమోఘ్నత యెపుడున్.

క. నీ వొండె విదురుఁ డొండెను, గావలయుం గాక యిట్టికార్యంబులకున్
కా వేఱి కలరె తగువా, రీవినయము నేర్పు గలదె యితరుల కెందున్. 364

చ. అరిగినయప్పు పెద్ద లగునందలివిప్రుల నెల్లఁ గాంచి యా
దరమున వారిసేమ ముచితంబుగ నాసి వెండి కాన్పుమీ
గురునిఁ బితామహుం గృపునిఁ గూర్తురు వారలు నాకు నానమ
స్కరణముగాఁగ [1]వారి కధికప్రియభక్తి నమస్కరింపుమీ. 365

సీ. మాతండ్రిఁ గని యేను బ్రీతి మ్రొక్కుటగాఁగ దండప్రణామంబు దగనొనర్పు
దుర్వృత్తిఁ [2]బొరయునాదురోధనునిసేమ మడిగితి నని చెప్పు మతనితమ్ముఁ
డగుటకుఁ దగియెడునాదుస్నేహునికుశల మారయుము దక్కును గుమార
వర్గంబు నెల్లను వనితాజనంబుల నుచితంపుమై సుఖ మున్కి యడుగు

ఆ. విదురు శల్యుఁ గాంచి వినయంబు దోఁపంగ, నాడు ద్రోణతనయు నక్కు నేర్చి
కొంటి ననుము బాహ్లికుని సోమదత్తు భూరిశ్రవసునిఁదలఁచి ప్రియము నెఱపు.

వ. మఱియు వంశవంతులు వయోవృద్ధులు నగుభూపతులను గృతవర్మను గర్ణశకుని
సైంధవప్రభృతులను దక్కటిరాజలోకంబును గయ్యంబునకుఁ తోడువచ్చినస
కలదేశాధీశులనుం గని యెవ్వరితోడ నెవ్విధంబునం బలుకం [3]దగు బ్రణామవి
నయబాంధవమైత్రీవాత్సల్యంబులకు నయ్యోప్రకారంబుల మద్వచనంబులుగాఁ
బలికి యుచితంబు మెయి నుపచరింపుము. 367

క. దాసీదాసజనముల కు,దాసీనముగాక యుండఁ దడయక యే మి
త్రాసంగ మొంది శత్రుని,రాసం బొనరించి తమ్ము నరసెద ననుమీ. 368

క. పోయిన మొగమున నచ్చటఁ, జేయు తెఱం గెల్ల నీకుఁ జెప్పితిఁ బిదపఁ
మాయయ్య పెద్దకొలువున, వాయోడక యి ట్టనంగవలయుం జుమ్మీ. 369

చ. అనఘ భవద్బలంబునన యాపద యించుక లేక పాండునం
దనులు నిజాప్తబంధుసహితంబు [4]సుఖస్థితి నున్నవారు త
జ్జనకునిరాజ్యపీఠమున సమ్మద మొందఁగ నిల్పి శైశవం
బునన ప్రభుత్వ మిచ్చి తగఁ బ్రోచితి వారల విశ్రుతంబుగన్. 370

ఉ. ఇప్పు డుపేక్ష సేసి కృప [5]యేమియు లేక విహీనవృత్తి వా
రొప్పమిఁ బొందఁ జూచు టిది యొప్పునె యింతట సంతసింప రా
దిప్పుడు నంతకంత నట యెక్కుడు గోరినఁ జాల కుండదే
యొప్పదె కూడి మన్కిమన కొప్పనివారలయుక్కు దక్కఁగన్. 371

---

1 నందుఁ గలసభ్యుల కెల్ల. 2 బొరయని. 3 దగు నవ్విధంబునం బ్రణామ...వాత్స
ల్యంబు లగునయ్యెఁ. 4 సుఖంబున. 5 యించుక...వృత్తిదా. రొ...దెప్పుడు నంత కంత కట
(కె) యెం.

వ. అని [1]తదవసరంబునం బితామహుతో ని ట్లనుము. 372

చ. అడఁగఁగ నీక శంతనుని యన్వయముం గలిగించి తీవ యి
ప్పుడు [2]దగ నీమతంబునన పాం దొడఁగూఁడగఁ జేర్చి పౌత్రులఁ
సడికి నధర్మవృ త్తికిని జావునకుం దొలఁగించి మన్చినం
బుడమిజనంబు రాజులును భూసురులుఁ ని నుఁ బ్రస్తుతింపఁ గే. 373

వ. అని పలికి వెండియు. 374

క. ఇంతలు వుట్టిన చోటను, శంతనునందన యహీనకాంతిపరుం డై
కౌంతేయాగ్రజుఁ డాలము, పొంతం బో నొల్లఁ డనుము బుధు లియ్యకొనన్.

సీ ఆసమయంబున నచ్చటివా రెల్ల వినునట్లుగా సుయోధనునితోడ
బాహుబలాఢ్యుల బలవిహీనులక్రియ వెడలంగ నడిచినవెట్టితనము
నత్యంతచిరకాల మడవులఁ గొండల బాధలఁ బెట్టినాపరుసఁదనము
సభలోన నట్లు పాంచాలరాజాత్మజఁ దల వట్టి యీడ్చినతులువతనము

తే. ధర్మపుత్రుండు సైరించెఁ దథ్యమీవు,కురుకుమారుల ననిమ్రింగికొనకు మొరుల
సొమ్మునకు నాసపడ దగ దిమ్ము వారి, పాలు వారలతోఁ గూడి బ్రదుకు మనుము.

వ. ఏము కలహం బొల్లక పొందు గోరుట తనకు మేలు దనమనంబున దరికొను తృష్ణానలం బార్ప నొరు [4]లడ్డంబు సొరమింజేసి యేన బుద్ధి నెప్ప వలసెఁ దన యొద్దం గలయోధవీరు లెయ్యెడల లేమి దెల్లం బయినను మాకుఁ జేదోడు ధర్మంబు గల దదియునుం గాక యఖిలలోకనేవితుం డైనకృష్ణుండు పెనుఁ బ్రాపుగావునఁ దమకు మమ్మో[5]గెలువం గొలఁదిగా దదియ ట్లుండె నేను భీమసేనాదులకుం దమకుం బెద్దవాఁడ నగుట వీరును దారును మదీయప్రార్థనాభంగంబు సేయక నాదగుశాంతియు దాంతియుఁ జెల్లించి న నన్నలజడిఁ బెట్టక పోరితం బుడిగి తమతమధనంబులు గుడిచి సుఖం బుండుట మనపెద్దలకుం దక్కటిబుద్ధిమంతులకును సంతోషం బగుఁ బెద్ద యీనోపఁ డయ్యె నేనిఁ గుశస్థలంబును వృకస్థలంబును వాసంతియు వారణావతంబును జాలుఁ గాదేని మఱియు నెందేని నొక్కటి యగునట్లుగాఁ దనతోడఁబుట్టువు లేవురకు నిలువ రావు లయి దిచ్చిన సర్వశాంతి యగు న ట్లయినను నిందలియందలిబంధుమిత్రసహాయజనంబులు గలసి నవ్వుచుం దెగడుచు ననికి మనమనంబులకుఁ బ్రియంబు సేయుఁ గురుపాంచాల యాదవ మాత్స్యులు పరస్పరప్రీతిసంపాదకత్వసంపన్ను లై బ్రదుకుట నాకుం గోర్కి యింతయు నమ్మహావురుషునకుం దెలియం జెప్పు మనిన విని దేవా నీయానతిచ్చిన మార్గం బంతయు నడ పెద మీతండ్రి నీకును దమ్ములకును వాసుదేవునకు నెట్లు ప్రియం బట్లు సేయువాఁడ కాక యనుచుం బ్రణామంబు

---

1 తదనంతరంబువం. 2 దగు...గూడఁగఁ (జేసి) బిల్చి. 3 పందతనము. 4 లెవ్వరు లేమిం జేసి. 5 గెలువ రాదది.

సేసిన సంజయునకు ధనంజయుం డి ట్లనియె. 377

క. బాలసఖుండవు [1]నాకును, నీలెస్సఁదనంబు నేము నీతి విడిచి దు
శ్శీలుర మగుటయు శైశవ, లీల మొదలు గాఁగ మును దెలియదే నీకున్.

మ. బలమత్తాకృతి యైనభీముఁ డనుశుంభత్కుంభిసంరంభమున్
నిలిపెఁ నాఁడును నంకుశం బయి తుదిఁ నేఁడుం దదుద్రేకమున్
మలుగం జేయ నజాతశత్రునికృపా[2]మాగ్ధ్యంబు చాలంగ వా
రల కేలా నయవిక్రమోచితవిచారక్లేశముల్ సంజయా. 379

వ అని పలికి ధర్మతనయానుమతంబున సంజయునకు సపరివారంబుగా సముచిత ప్రకారంబున మజ్జనభోజనంబు లొనరించి మాల్యానులేపనాద్యుపచారంబులు సేయించి మణిభూషణచిత్రాంబరంబు లొసంగి వీడుకొల్పిన నతండును బాండవులను వాసుదేవుని వీడ్కొని చనియె నని చెప్పిన. 380

క. విని యత్యంకుతూహల,మునఁ బొదలుచు సంజయుండు మున్నెచ్చటికిం
జనియెను నెవ్వరితో నే, మనియెను విన వలతు మునిజనాధిప చెపుమా. 381

వ. అని యడిగిన. 382

ఉ. భూరికృపానుషంగ మునిపుంగవచిత్తసరోజభృంగ సం
సారదవప్రవర్ష సురసంస్తుతదివ్యగుణప్రకర్ష దో
స్సారనిరస్తదైత్య [3]శమశాలిమనస్థితినిత్య లోకని
స్తారకశీల నిర్వ్యతివిశాల నిరంజన పాపభంజనా. 383

క. శ్రుతిమౌళిరత్నమూర్తీ, శితధృతిముఖపద్మషండసౌరభకీర్తీ
రతిపతిహితాహితాక్షా, సతతసమాచరితభక్తజనసంరక్షా. 384

మాలిని. సదయవిమలదృష్టీ సంశ్రి[4]తాశీఃప్రవృష్టీ
హృదయకమలవాసా యిచ్ఛమాయావిలాసా
విదితనిఖిలభూతీ విశ్వరక్షోత్తహేతీ
సదసదుపచితాత్మా సంభృతానందవర్త్మా. 385

గద్యము ఇది శ్రీమదుభయకవిమిత్ర కోమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున సుద్యోగపర్వంబు నందుఁ బ్రథమాశ్వాసము.

---

1 మాకును. 2 మాధ్యంబు. 3 దమ...వృత్తిసువి 4 తటీరవృష్టీ...విమలభాసా హేయమా యా; హేతుమాయా...నిఖిలభాతీ...రక్షార్థ.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః

# శ్రీమదాంధ్రమహాభారతము

## ఉద్యోగపర్వము, ద్వితీయాశ్వాసము

విస్తారక [1]రణకరు

ణావేశోదార శశ్వదమలాకారా

భావవికారవిదూర శు

భావహనామప్రకార హరిహరనాథా. 1

సంజయుఁడు ధర్మజుసిసంధిపల్కులను ధృతరాష్ట్రునకుఁ దెల్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నివ్విధంబున వీడ్కొని సూతనందనుండు పవనజవనంబు లగునరదంబుతురంగంబులం దఱిమి ప్రొద్దు గ్రుంకునంతకుం గరిపురి సొచ్చి నగరి కరిగి యంతఃపురంబున నున్న ధృతరాష్ట్రునకుం దనరాక యెఱింగించి పుచ్చి యతనిం గాంచి యడుగుల కెఱఁగిన నమ్మహీవరుండును నత్యాదరంబున నెత్తి సమీపంబున నునిచినం గొలిచియుండి చేతులు [2]మోడ్చి యిట్లనియె. 2

ఉ. దేవర పంపఁగాఁ జని యుధిష్ఠిరునిం గని వచ్చినాఁడ నా
భూవిభుఁ డప్రమేయగుణపూజ్యుఁడు మీకు [3]నమస్కరించె సం
భావన సేసె నా కిచటిబంధుల నెల్లఁ దలంచె మీసుఖ
శ్రీవిభవంబులుఁ సుతులనేమము న న్నడిగెం బ్రసన్నుఁడై. 3

తే. అనుఁడు ధృతరాష్ట్రుఁ డిట్లను నయ్యజాత
శత్రునకు నేమమే యనుజన్ము లెల్ల
సుఖులె బంధులు భృత్యులు సఖులు మంత్రి
వరులు సంప్రీతి[4]మెయి నున్న వారె యచట. 4

వ. అనిన సంజయుం డిట్లనియె. 5

క. వారెల్లను భవదీయ, స్ఫారబలము గారణముగ సౌఖ్యంబున సు
న్నార మని పలుకుదురు నిజ, మూరయఁగా నట్ల కాదె యది జననాథా. 6

---

1 వరకరు ; సత్కరు. 2 మొగిచి. 3 నమస్కరించి...నేసి...దలంచి. 4 సుఖ మున్న.

క. ధర్మజునకు భోగంబులు, ధర్మువున ట్లింపు గావు ధర్మంబులలో
నిర్మలబుద్ధి నహింసకుఁ, గూర్మి గడుం గలఁ డతండు కురువంశనిధీ. 7

ఉ. మానుషశక్తి యొల్లఁడు సమంచితదైవము యూఁది యుండు నీ
పైన యతండు పుణ్యమును బాపముఁ బెట్టినవాఁడు నీవు నీ
[1]సూనుపశంబ కాని యొకచోప్పుఁ దలంపవు కర్ణసౌబలా
ధీనము గార్యనిశ్చయము దెల్లము నీమత మొప్ప దేమియున్. 8

ఆ. ఆలుబిడ్డ లేనియట్టిత్మరి యగు, కొయ్య గాక కుడుటఁ గూడు వెట్టి
కుడుచువార లిట్టికొవ్విదంబులు సేయఁ, జొచ్చు టిచ్చగించి చూతురయ్య. 9

చ. కొడుకులఁ గానరే నృపు లకుంఠితతేజుల నెందు [2]నిత్మెయిం
జెడుతెరు వైనచోఁ దగవు సెప్పక యొప్పరికించి చూతురే
పుడమిజనంబు లెల్ల నినుఁ బ్రువ్వఁగ దిట్టఁగ వించు నున్కఁ నొ
చ్చెడుమది యెప్పుడుం జెవులు చీములు గట్టెడుఁ గౌరవేశ్వరా. 10

చ. చలమున దుస్సనేనుఁడును [3]సౌబలుఁడుఁ మిముఁ బట్టి యూర్వ బొ
త్మలక్రియ నాడు చుండుదురు మానక నీవు సుయోధనుండుఁ దా
రలసి యొకప్డు పాండుసుతు లాగ్రహవృత్తికిఁ జొచ్చి రేని నీ
చలము బలంబునుం గులముఁ [4]జక్కఁగఁ జేయరె యొక్కవ్రేల్మిడిన్. 11

క. వినుము యుధిష్ఠిరుసైరణ, మనవారలు [5]వెఱపుగా సమర్థింతురు డీ
[6]కొనఁగం దగరే కొండం, గని యోటమి వెట్టినట్లు కౌరవనాథా. 12

క. అనుజులకు నడ్డపడి యే, మిని జేయఁగ నీమిఁ జూచి మెచ్చితిగా కీ
పును సాదు రేఁగెనేని, న్వీను తలపొలమునన కాని నిలువదు సుమ్మీ. 13

చ. [7]అనయము వుట్టి జూదమున యప్పుడ యెంతయుఁ జిచ్చు వెట్టి కా
ల్చినయది నీయుపేక్ష య వశీకృతచిత్తుఁడు ధర్మసూతి మె
త్తనిపులి యెల్లవారలు నధర్మము నీపయిఁ బెట్టునంతకు
న్వీనఁడును గానఁడుం బిదప నీకును నాకు మరల్ప వచ్చునే. 14

చ. అనయము నొచ్చుచున్నయవి యంగము లెల్లను [8]వేగ వచ్చుట
న్మనము వశంబు గాదు జననాయక ప్రొద్దును బోయె నిప్పు డేఁ
బనివిని రేపు పుత్రులును బంధులు నాప్తులు నీవు నేర్పడ
విన మనకార్య మింతయు సవిస్తరతం దగ విన్నవించెదన్. 15

ఆ. అనిన నట్ల కాక యని సంజయుని పీడు, కొలిపి కొంత ప్రొద్దు కురువిభుండు
కార్యచింత మునిఁగి కంచుకి నొక్కరుఁ, బిలిచి వేగ విదురుఁ బిలువు మనియె.

---

1 సూనుపతంబె కాని. 2 నెవ్వరుం. 3 సైంధవుఁడుఁ ...యాట. 4 జక్కఁగఁ.
5 వెఱపుగాఁగ మదిఁ దలఁతురు డీ. 6 కొనఁగాఁ దగ రని వాసిస; కొనఁ దగరు వెనుక డీసిన.
7 అసలము...జిక్కి వెట్టి ని. 8 తేర వచ్చుట.

వ. వాఁడును సత్వరంబుగాఁ జని యతనిం దోడ్తెచ్చి కాన్పించిన నమ్మహీవరుం
డత్యాదరంబున విదురుం దనయొద్ద నునిచికొని యతని కిట్లనియె. 17

ఆ. పాండురాజసుతులపాలికిఁ జని యిప్డు, సంజయుండు వచ్చి సమ్ముఖమున
నన్నుఁ జూల దూఱి నాకు రే పచ్చోటి,పనులు నెప్పువాఁడ ననుచుఁ జనియె. 18

క. అప్పటనుంచియు నెవ్వగ, గప్పికొనినఁ జిత్తవృత్తి గలఁగెడు మేనుఁ
నిప్పులఁ బొరలినయట్లయి, చొప్పడ దించుకయు నిద్ర శుద్ధవిచారా. 19

వ. అనిన విదురుం డిట్లనియె. 20

క. బలవంతుఁడుఁ బై నెత్తిన, బలహీనుఁడు ధనముగోలుపడినయతఁడు మ్రు
చ్చిల వేచువాఁడు గామా, కులచిత్తుఁడు నిద్ర లేక కుందుదు రధిపా. 21

క. ఇకొక్కఁ డగామములలోవల, నొక్కఁటి నీచిత్తవృత్తి నొండెనొ యొరు సొ
మ్మెక్కఁటి గుడువఁ దలంచితొ, నిక్కము గత మేమి[1]సెపుమ నిద్ర చెడుటకున్.

తే. అనిన ధృతరాష్ట్రుఁ డిట్లను నతనితోడ
ధర్మసుతుమాటచొ ప్పెవ్విధంబొ యెఱుఁగ
కునికిఁజేసి చింతిల్లితి నోపు దీవు
దెలియఁ జెప్పి నాయలమట [2]మలుగఁజేయ. 23

చ. అనవుడు నిట్లనుఁ విదురుఁ డక్కట ధర్మసుతుండు బాంధవుం
డును జెలికాఁడునుం దగుభటుండును బ్రెగ్గడయుఁ గుమండుఁ [3]గాఁ
డె నృపవరేణ్య నీకుఁ బ్రకటీకృతసత్త్వుఁడు శాంతమూర్తి స
ద్వినయవివేకశీలముల విశ్రుతుఁ డాతఁడు గీడు వల్కనే. 24

ఆ. నీవుఁ గొడుకు వారి [4]నెఱిలేక పఱిచితి, రదియ చాలు నుచిత మైనపాలు
పంచి యిండు పిల్లిపట్టినయీరువు, నేసి యున్న నేల [5]చెల్ల నేర్చు. 25

వ. మీరు శకునికర్ణదుశ్శాసనులమీఁద రాజ్యభారంబు వెట్టికొని యుండుదు రిది
దుదిమొట్ట నేర డెట్లుం టేని 26

క. తముఁ దా రెఱుఁగుట వేగప, డమి డాలిమి విడుపు గలుగుటయు లేనిప్రభు
త్వము గలడె వారియం దీ, సుమాసుషము లొకఁడుఁ బట్టి చూడం గలఁడే .27

వ. యుధిష్ఠిరుండు నీవు నిక్కమ తండ్రి వని తగవు నమ్మి చాల సైరించి యున్న
వాఁ డది నీవ యెఱుంగు దనిన విని ధృతరాష్ట్రుం డిట్లనియె. 28

తే. సంజయునిచేతఁ గార్యంబుచంద మెల్లి
[6]యెటిఁగి మన కెద్ది సేయంగఁ దెఱఁగు దానిఁ
బనిచి చేయింపు మిపుడు నామనము దల్ల
డిలుట హితభాషణంబుల డిందుపఱుపు. 29

---

1 యిట్లు. 2 దలఁగఁజేయుఁ. 3 ఏంటె...సత్త్వుఁడు; శౌర్యుఁడు; చిత్తుఁడు 4 నెఱుఁగక పనిచితి...యీలువు. 5 చెల్లి వచ్చు. 6 ఎటిఁగి చేయఁగఁ దగుతెఱఁ గెద్ది దాని.

వ. నీవు ధర్మాధర్మవిదుండవు నయానయజ్ఞుండవు నాకుం బ్రజాగరం బొనర్చుచున్న సంతాపం బుపశమించునట్లుగా భవద్వచనామృతంబు నాయుల్లంబున వెల్లి గొల్పు మనిన విదురుం డి ట్లనియె. 30

క. జనులకు నొడఁబా టగువిధ,మున నడచుచు లోకనింద్యముల నుడుగుచు మీఁ
దని యొకనికలిమి [1]కులుకక, మనుజులతోఁ బొంది పొసఁగి మను టొప్పు నృపా.

క. కోపము నుబ్బును గర్వము, నాపోవకయునికియును దురభిమానము [2]ని
ర్వ్యాపారత్వము ననునివి, కాపురుషగుణంబు లండ్రు కౌరవనాథా. 32

క. ఏలినవానిని దైవము, నాలిని బంధులను సముచితారాధనసం
శీలతఁ బ్రీతులఁ జేయని, పాలసుఁడా ఫలము లాసపడు [3]మనుజేంద్రా. 33

క. నెమ్మి గలవారి నొల్లరు, త మ్మొల్లనివారివెనుకఁ దగులుదు రధిక
త్వ మ్మెఱిఁగి యెఱిఁగి [4]తొడరదు, రి మ్మెఱుఁగనియట్టివార లిభపురనాథా. 34

క. ధనమును విద్యయు వంశం,బును [5]దుర్మతులకు మదంబుఁ బొనరించును స
జ్జను లైనవారి కడఁకువ,యును వినయము నివియ తెచ్చు సుర్వీనాథా. 35

క. అరిదివిలుకానియుజ్జ్వల, శర మొక్కని నొంచుఁ దప్పి చనినం జను నే
ర్పరి యైనవాని[6]నీతి, స్ఫురణము పగరాజు నతనిభూమిం జెఱుచున్. 36

తే. ఒకటిఁ గొని రెంటినిశ్చలయుక్తిఁ జేర్చి,మూఁటి [7]నాల్గింటఁ గడువశ్యములుగఁ జేసి
యేనిటిని గెల్చి యాఱింటి నెఱిఁగి యేడు,విడిచివర్తించువాఁడు వివేకధనుఁడు.

క. విను మధురాహారంబులు, గొనుటయుఁ బెక్కండ్రు నిద్ర గూరినయెడ మే
ల్కనియునికియుఁ గార్యాలో,చనముఁ దెరువు నడచుటయును జన దొక్కనికిన్.

క. నడవడి యనుమున్నీటిం, గడవం బెట్టుంగ నోడకరణిం దగి తా
నొడఁగూడు ననిన సత్యము, గడచినగుణ మింక నొండు గలదే యరయన్. 39

క. క్షమియించువారిఁ గని చా, లమి వెట్టుదు రైనను దలంప ననూన
క్షమయ కడు మెఱయుతొడ వు,త్తమరూపము గోరువారు దాల్తురు దానిన్.

క. పురుషుండు రెండుమోదెఱఁగుల, ధర ను త్తముఁ డనఁగఁబరఁగుఁ దా నెయ్యెడలం
బరుసములు పలుక కునికిక, దురితంబులు వొరయుపనులు దొఱఁగుటకితనన్. 41

తే. చెల్లి యుండియు సైరణ సేయునతఁడుఁ,[9]బేదపడియును నర్థికిఁ బ్రియముతోడఁ
దనకుఁ గలభంగినిచ్చునతండుఁబుణ్య,పురుషు లనిచెప్పి రార్యులుగురువరేణ్య.42

ఆ. పాడి దప్ప కుండఁ బడయుసొమ్ములకు న,పాత్రములకు నీగి పాత్రములకుఁ
బెట్ట కునికి యనఁగ నెట్టన రెండు వి,ధములఁ గీడు దొడరు ధరణినాథ. 43

---

1 కలఁకుచు ; కలరుచు 2 దు,ర్వ్యాపారత్వము. 3 నె నరేంద్రా. 4 తొడిగుదు 5 దుర్మదులకు...బొదలించును. 6 రీతి. 7 నాల్గింటిఁ. 39 వ పద్యమునకు వెనుక, 'వ. అని మఱియు ధృతరాష్ట్రునకు విదురుం డిట్లనియె' నని లోకవచన మున్నది. 8 గుణముల. 9 బీదవడియుఁను...బెట్టినతండుఁ బుణ్య, చరితు లని.

తే. వెలఁది జూదంబు పానంబు వేఁట పలుకు,ప్రల్లదంబును దండంబుఁబరుసఁదనము
సొమ్ము నిష్ప్రయో జనముగ వమ్ముసేఁత,యనెడుస ప్తవ్యసనములఁ జనదు తగుల.
తే. తగిన వేషంబు దనుఁదానపొగడుకొనమి, నొచ్చియునుగీడువలుకమియిచ్చివగవ
కునికి దనకెంత నడవకయున్నఁ బథము, దప్ప కుండుట నడవడి [1]కొప్పు సేయు.

క. చెలిమియు సంభాషణమును, బలిమి వివాదంబుఁ ద్రోపుఁబాడియు దమయం
తలవారితోన తగు నధి, కుల హీనులతోడ [2]నైనఁ గొఱగా దధిపా. 46

తే. కొంచెమైనను దగఁ బంచి కుడువ మేలు
పనులయెడ దుగిఖ మెొార్చి యల్పంబు సుఖము
ననుభవించుట హితము శత్రునకు నైన
నిచ్చుటయ లెస్స యడిగినయెడ నృపాల. 47

క. తను లోకము గొనియాడఁగ, విని యుబ్బఁడు సజ్జనుండు వెండియుఁ గడు మే
లొనరించుఁ గీ డొకించుక,యును దనదెసఁ దోఁప నీక [3]యుడుపుచు వచ్చున్. 48

వ. ఇట్టిచందంబులు ధర్మనందసునకుం గల వని పలికి విదురుం డది ప్రసంగంబు
గాఁ బొండవులఁ బ్రశంసించి నీవు వారలం బెనిచి మానుసులం జేసి రక్షించి
యిప్పు డుపేక్షించి వారలు వెలి నుండ నూర కుండం దగునే [4]తగుపా లిచ్చి
వారి రావించి నీకొడుకులతోడివారింగా నడపుట యుచితంబు మీరును వారు
ను నొక్కటివైయున్న మీవికుఁ దేతచూడ రా దనిన నమ్మాటలు
వెడవెడ యూఁకొని ధృతరాష్ట్రుండు విదురున కి ట్లనియె. 49

తే. హితముఁ గర్తవ్యమును నాకు నెఱుఁగు దీవ,ధర్మసుతుచందమునువిదితంబు నీకు
నట్లుగావున నెఱిఁగింపు మఖిలకార్య,[5]జాతమును జిత్తతాపోపశమము గాఁగ.50

క. అనుడు విదురుఁ డాతని కి, ట్లను నిమ్మెయి నన్ను నొత్తి యడిగినఁ జెప్పం
జను నున్నరూపు సెప్పెద, విను మవధానంబుతోడ విమలవిచారా. 51

ఉ. డక్కెను రాజ్య మంచు నకటా యిటు దమ్మునిభాగ మీక నీ
వెక్కటి మ్రింగఁ జూచె దది యెట్లరుగున్ విను మీను లోలతఁ
గ్రక్కున నామిషంబు చవి గాలము మ్రింగిన[6]చాడ్పు సూవె యి
ట్లుక్కువఁ డైననీకొడుకు నుల్లము నున్నటు లాడఁ గూడునే. 52

క. అన విని నిరుత్తరుం డయి, మనుజేం ద్రుఁడు గొంతసేపు మ్రాన్పడి తలఁపుల్
పెనఁగొన నిద్రాహానిం, దను వలయఁగ విదురుతోడఁ దా నిట్లనియెన్. 53

క. ఇందాఁక నీపుపలుకుల, [7]డెందముతాపంబు గొంత డిందుపడియె నా

---

1 కొప్పఁ జేయు. 2 దొడరఁ. 3 యుడుగుచు 4 తగువారి ననిచి వారి రావించి 5 సరి యను. 6 యట్లు చూవె యి, ట్లుక్కున సీసుతుండు తనయుల్లము న న్నిటు లొప్పఁ గూర్చునే; నుల్లమునం దిటు లోరఁ గూరునే; యుల్లము నన్నిటు లాశఁ గూడునే. 7 డెందంబుకలంకు.

కుం దగ నయానయంబుల, చందంబులు సెప్పుచుండు సౌజన్యనిధీ. 54

వ. అనిన విని విదురుం డి ట్లనియె. 55

ఆ. [1]తనియఁ బండ కుండ మును గోసికొనఁ జవి, చేటుకాదు విత్తుచేటుఁ గలుగుఁ
బక్వ మైనఁ గొనిన ఫల మించుఁ జెడదు బీ,జంబుఁ గార్యసిద్ధిచంద మిట్లు. 56

తే. మాలకరి పుష్పములు గోయుమాడ్కిఁ [2]దేఁటి
పువ్వుఁ దేనియఁ గొనియెడుపోల్కి నెదురు
గంద కుండఁగఁ గొనునది కార్యఫలము
బొగ్గులకుఁ బోలె మొద లంటఁ బొడువఁ జనదు. 57

క. [3]పరులధనమునకు విద్యా, పరిణతికిం దేజమునకు బలమునకు మనం
బెరియఁగ నసహ్యపడున, న్నరుఁడు దెవులు లేనివేదనం బడు నధిపా. 58

క. ఎదిరికి హితమును [4]బ్రియమును, మది కింపును గాఁగఁ బలుకుమాటలు పెక్కై
యొదవినను లెస్స యటుగా, కిది యది యన కూర కునికి యెంతయు నొప్పున్. 59

క. చెలిమియుఁ బగయును దెలివియుఁ,గలఁకయు ధర్మంబుఁ బాపగతియును బెంపుం
దులువతనంబును వచ్చును, బలుకుబడిన కాన పొసఁగఁ బలుకఁగ వలయున్. 60

క. బెడిదముగఁ గత్తి గొడ్డటఁ,బొడువఁ దెగినవ్రానఁ జిగురు వొడముఁ బలుకులం
జెడఁ దునిసినకార్యంబు ని,గుడ నేరదు పిదప నెట్టుఁ గురువంశనిధీ. 61

క. తనువున వితెగినయలుఁగుల, ననువునఁ బుచ్చంగ వచ్చు నతినిష్ఠురతన్
మనమున నాఁటినమాటలు, విను మెన్నియుపాయములను వెడలునె యధిపా.

ఉ. అక్కట ధర్మనందనుని యాస్యమునం దొకనాఁడుఁ గీడుప
లొక్కక్కఁడు లేదు నీకొడుకు లొండొరు మీఱి నికృష్టవాక్యముల్
[5]పెక్కులు పెక్కుభంగులను బ్రేలుచు నుండఁగ నీవు దానికిం
స్రుక్కక వించు నుండె దనురూపమె నీ కిది కౌరవేశ్వరా. 63

ఆ. చేటుకాల మైనఁ జెట్టమాటలు నెఱి, గాని తెరువు వట్టుకర్జములును
[6]దగినయట్ల తోఁచుఁ దగియెడునవి యవి, నీతు లని మనంబు నిశ్చయించు. 64

వ. నీబుద్ధి పాండవులతోడివిరోధంబునెడ మరలంబడమి పాపం బింతియ కాక యే
మి సేయుదము మనకులంబునం దేజోధైర్యస్థార్మికత్వాదిగుణంబుల గరిష్ఠుం
డయినయుధిష్ఠిరుండు నీసిరికి వెలి యై య ట్లుండ దగ వగునే నీపెద్దతనంబు
సూచి సైరణ వాటించి యున్నవాఁ డనిన విదురుదిక్కుమొగం బై ధృతరా
ష్ట్రుండు నీ చెప్పిననీతివాక్యంబుల నామనంబు దనివోవ దింకను జెప్పు మనవుడు
నతండు వెండియు ని ట్లనియె. 65

---

1 కమియఁ బండ కుండఁ గాయఁ గొసినఁ జవి...బక్వ మైనఁ గోయ ఫల మిచ్చుఁ...ని, జంబుఁ. 2 వెండి. 3 ఒరుల, 4 నిజమును...మాటలు దగఁ బె, కొక్కదవినను...లేదా, యిది. 5 పెక్కువిధంబులం గణఁగి...డనురూపమె. 6 దగవులట్లు.

ఆ. సకలపుణ్య[1]కర్మ చయమును నొకదెస, వినుము పాడి దప్ప కునికి యొక్క
దిక్కు దీని శ్రుతులు తెలిపెడునెడఁ బాడి,కలిమి యొందుఁ బెద్ద[2]గా నుతించె 66

తే. పాడిగలిగిన నిహలోకఫలము లెల్లఁ, జేరుటయ కాదు కీర్తియుఁ జెందుఁ బురుషు
ధరణిఁ బొగడితయెందాఁకఁబరఁగునంత,కాలమును బుణ్యలోకంబుగల్గునండ్రు 67

వ. తొల్లి ప్రహ్లాదుండు దైత్యజాతిసంభవుం డయ్యును దనకొడుకు విరోచనుండు
ను నంగిరసుం డనువిప్రకొడుకు సుధన్వుండును దమతమప్రాణంబు లొడ్డుగా
నొడ్డి యొక్కధర్మసందేహాంబునకుఁ బన్నిదంబు సఱచి వచ్చి త న్నడిగిన నితం
డు గొడు కితండు లాఁతి యని తలంపక మధ్యస్థుం డై సుధన్వ గెలిపించి యత
నిచేత నిజతనయునిజీవితంబు దానంబుగాఁ గొని వాని బ్రదికించెం గావున
నీవును ధర్మంబు విడువక యధర్మోపేతు లైనసీకొడుకుల వలనిపక్షపాతంబు
విడిచి తెఱంగు సేయుము వారును నాపద లేక బ్రదుకుదురు నీకును [3]శోకంబు
లేక తక్క నని చెప్పి మఱియును. 68

క. పాపంబులు గర్జము లని, యేపునఁ జేయంగ నవియు నిం పగు ధర్మ
వ్యాపారంబు లకార్యము, లై పరిణతిఁ బొందె నేని నట్టుల చెల్లున్. 69

చ. అది సభయే ప్రియం బెసఁగ నాయ్యలు నిల్వరయేని నార్యలే
మదిఁ దలఁపంగ వారలు సమంచితధర్మము వల్క రేని న
ట్టిదియును ధర్మవే తగ ఘటించిన నిక్కము [4]లేదయేనిఁ దాఁ
బదిలపునిక్క మే యొక నెపం బిడుచో ప్పగు నేని భూవరా. 70

ఉ. నీతిపథంబునఁ బ్రదుక [5]నేర్చుట యుత్తమభంగి శౌర్యసం
జాతము లై కరం బలరుసంపద లొందుట మధ్యవృత్తి య
స్ఫీతము లైనభారవహజీవనముల్ దలఁపం గనిష్ఠముల్
నీతికి బాహ్య లైన ధరణీవర మెత్తురె వారి నుత్తముల్. 71

ఆ. కయ్యమునక యెపుడుఁ గాలుద్రవ్వుదురు నీ, పుత్రు లెల్ల సూతపుత్రుఁ డాది
యగుతదీయమంత్రు లంతకు ముందర, బిరుదు లీవు నీతి తెరువు సొరవు 72

క. పాండవులు శౌర్య మొల్ల ర,ఖండిత[6]నీతిప్రకారకార్యము మె చ్చె
యుండుదు రెదు రేచినఁ దడి, మండుదు రార్పంగ రాదు మఱి యెవ్వరికిన్ 73

క. తమతండ్రిభంగి నీకును, సముచిత మగుభక్తి సేసి సజ్జన[7]నుతమా
ర్గమున నడచువారల [8]నీ, వమలమతిం గన్నకొడుకుల ట్లరయఁ దగున్. 74

వ. అని పలికి మఱియు ని ట్లనియె. 75

క. కారణము లేకయును నుప, కారపరత్వమున నొరుల కార్యంబులకుఁ

---

1 కర్మసంచయ. 2 గానిపించె. 3 శోకంబు గాక. 4 లెనిచేనిఁ ; గాక వేనిఁ ; లేనిరీతిఁ. 5 నేర్చిన. 6 విక్రములు నీతి కార్యము మేలై...రేవినఁ. 7 మతమా. 8 నీ, దమలమతిఁ.

[1]వారనియలజడిఁ బడియెడు, వారల చూ యేడుగడయు వారికి నధిపా. 76

చ. ఒకరుని చేతిప్రోవును దదున్నతిప్రాపును గాంచి యెల్ల వెం
టకును గొఱంత లేక పొగడం దగుసంపద నొంది యట్టిదా
తకుఁ దుదిఁ గీడు సేసినకృత,ఘ్ను నిపీనుఁగు నైన రీతి పు
ట్టక కబళింపఁ గుక్కలు నొడంబడునే కురువంశవర్ధనా. 77

వ. కావునఁ గృతము దలంపమి గీడు పాండురాజు నీకుం బరమభక్తుండు పాండ
వులునుం దేజోలాభంబులు గావించినవారలు వారల నాదరింపు మని చెప్పి
వెండియు ని ట్లనియె. 78

ఆ. బ్రదుకు చేటు పొగడు వడుట దూ ఱొందుట
యీగి వేఁడుకొనుట యిట్లు మఱియుఁ
గలుగుసౌఖ్యదుఃఖములు వచ్చు నెడపడి
వాని కింతయేల వగవ నధిప. 79

క. వగ బలము దఱుఁగు రూపఱు, వగచిన మతి దప్పుఁ దెవులు వచ్చును దూఱ్ఱ
వగచి నలంగినఁ బ్రియ మగుఁ, బగతురకును వగచు టుడుగు పార్థివముఖ్యా. 81

వ. అనిన విని ధృతరాష్ట్రుం డి ట్లనియె. 82

క. రిత్తయుపచారముల నే, నుత్తముఁ డగుధర్మతనయు నుడికించితి దు
ర్వృత్తు లగుమత్సుతులకును, మిత్తి యగుం బోర వగలు మిగులక యున్నే. 82

వ. నెవ్వగలు నివ్వటిల్లనీక నిలుపు నట్టిది యెయ్యది దాని నెఱిఁగింపు మనిన
విదురుం డి ట్లనియె. 83

తే. నియతతపమును నింద్రియనిగ్రహంబు, [2]భూరివిద్యయు శాంతికిఁ గారణములు
వానియన్నింటికంటె మేలైనశాంతి,కారణము లోభ ముడుగుట కౌరవేంద్ర. 85

వ. అని వెండియు. 86

క. జ్ఞాతుల[3]పూరితమును గో, త్రాతమునాక్రమము విప్రవర్గముచనవు
నాతులకారించుటయును, బ్రీతిం జన నిచ్చునతనిపెం పొప్పు నృపా. 86

క. అలమికొని యొండొరులప్రో,పులఁ బ్రాపుల నెలమికలిమిఁ బొంది బహుజ్ఞా
తులు నెమ్మిఁ గూడి తామర, కొలనిక్రియఁ సిరికిఁ బట్టగుదు రుజ్జ్వలు లై. 87

చ. కరితురగాదిఘట్టనయు గాలియు నొంపదె యొంటి నున్నయ
త్తరువు ననేకభూరుహవితానము గుంపయి పేర్చి బాధలం
బొరయునె యన్నదమ్ములును బొంచిన నేరి కసాధ్యు లట్లుగా
కెర వయి నిల్చినం [4]గెలని కెల్లిద మై పటివోదు రెంతయున్. 88

వ. కావునఁ గౌరవులుం బాండవులు నొండొరులకుఁ బ్రాపై [5]పొదలిన నెదిరికి

---

1 దా రలజడిఁబడి తిం గెడు. 2 భూరిదయయుఁ. 3 పూరితము. 4 బరుల కెల్లి
దమై. 5 పొరలిన.

నజయ్యు లగుదురు పరులయొత్తు లేనిరాజ్యంబు పూజ్యమహిమం బరఁగు వనవా
సంబునం గుందినకౌంతేయులం దడయక తెచ్చి యుచితపదం [1]బిచ్చి నిలుపుట
నీకొడుకులకు నిలుపు గావించుట యగు నని చెప్పి మఱియు ని ట్లనుఁ బ్రియ
వాదు లెందును గల రప్రియం బగుం గాకేమి యని తథ్యంబు పలుకువారు లేరు
జూదంబునప్పుడే నడ్డపడి యప్రియం బగుటకు శంకింపక తథ్యంబు వలికితి నది
నీకు రుచియింపక రోగికిఁ బథ్యాహారంబు దలకంటగించున ట్లయ్యె నైన నిప్పుడుం
జెప్పెద వినుము కాకంబులం గైకొని మయూరంబులం బరిహరించు విధంబున
మార్జాలంబులం బాటించి సింహంబులయెడ ననాదరంబు సేయు చందంబున
సుయోధనాదులం బట్టి యుధిష్ఠిరప్రముఖుల విడిచితి నేఁడు కార్యంబు ముట్ట
వచ్చినం [2]దోఁక మిడుంగురు సోఁకినట్లు దల్లడించెదవు కులంబునకై యొకనిఁ
దొఱంగుటయ నీతియని పెద్దలు సెప్పుదురు దుర్ణయపరుండై సద్బుద్ధి సెప్ప వినం
డేని మనము దుర్యోధనుం దొఱంగిన నేమి యగు నది యట్లుండె సంపద సహా
యంబు నపేక్షించి యుండు సహాయంబు సంపద నుద్దేశించి వర్తిల్లు ని ట్లివి
యొకటొకటిపొందునం గాని సిద్ధింపవు గావున నీసంపద పాండవులకును వారి
సహాయత్వంబు నీకునుం బ్రియం బొనరింప నొండొరులకలయుట మేలు గాక
మనలావు వెలిసేయుట లెస్స యగునే కురువంశనిస్తారకు లగు భీష్మయుధిష్ఠిర
లును నవక్రవిక్రము లగుకర్ణార్జునులును బ్రతాపధాము లగుభీమ దుర్యోధను
లును శస్త్రాస్త్రపారగు లగునభిమన్యులక్షణ ప్రభృతి కుమారులును శాపాను
గ్రహసమర్థ లగుద్రోణద్రుపదాదిపరమాప్తులును వారివారిబంధుమిత్రజనంబు
లును నొక్క మొగంబై నీపనుపు సేయుచు నయవిక్రమంబు లప్రతిహతంబు లై
నడవం బృథివి శాసింప భవదీయవిభవం బుజ్జ్వలంబై యొరుల కెడ లేక చెల్లు
చున్న నెంతయొ ప్పగునో యటు విచారింపుము పాండవులు ధీరమతులై వైర
మెత్తక యూరక తొలంగి యుండిరేనియుఁ గతిపయదినంబులలోఁ జీకాకుపడి
చెడుం గాక గాంధారీనందనుచేత వసుంధరాపరిపాలనభారంబు నిర్వహింపం
బడునే యనిన విని ధృతరాష్ట్రుండు విదురున కి ట్లనియె. 89

తే. నీవు చెప్పినమాటలు నిర్మలములు, నివుణసమ్మతములు రాజనీతిమార్గ
బోధకంబులు నైనను బుత్రు విడువ, నోప ధర్మో జయతి యని యుండువాఁడ.

వ. అనిన విని విదురుం డతని కి ట్లనియె దేవా జ్ఞాతులు గుణహీను లైనను విడువం
దగ దనిన సకలగుణసంపన్ను లై భవత్ప్రసాదంబు గోరుచున్న కౌంతేయులం
దిగవిడువం [3]దగునే యేను నీకు హితంబు గోరెడువాఁడ నని నిశ్చయించి
నాబుద్ధి వినుము వారలజీవనంబునకుఁ గొన్ని యలంతిపల్లియ లైనను దుర్యో
ధను నొడంబఱచి యేర్పఱచి తెఱంగు పఱచిన లెస్స యని చూచెద నతని

---

1 బిచ్చి నడపుట. 2 దోఁక సీరుముట్టి తల్లి. 3 దగ దగునే.

విడువ వలయు నని చెప్పితినే నీ[1]వెనఁకువం బశ్చాత్తాపంబు వుట్టు దాని కప్పుడు
ప్రతీకారంబు లేదు కావున నెల్లభంగుల నియ్యకొని పాండవులతోడ సంధి
నేయవలయు నట్లుం గాక. 91

క. తమలోనిపాళ్ల[2]కుంగా, సమరము సేసినను గాని చాఁ జనదె శరీ
రము లాధివ్యాధిజరా, సమన్వితము లగుటఁ జేటు సహజం బరయన్. 92

చ. గజతురగాదిసంపదలుఁ గాంతలతోడివిహారలీలలుం
బ్రజ కనురాగ మొందఁ బరిపాలన సేయుక్రమంబుఁ బోరులఁ
విజయముఁ బొంది పేర్చుటయు విస్ఫురితాభరణానులేపన
స్రజనితవైభవంబుఁ గలరాజులుఁ బోయిర శాక నిల్చిరే. 93

క. కావునఁ జెవికిం జేఁ దగు, నీవాక్యము వినఁగఁ జాలితేని నిహపర
శ్రీవిభవములకుఁ గీర్తికిఁ, దావల మై[3]వెలయు టింత తథ్యము సుమ్మా. 94

క. తగ నీలో నూహింపుము, దిగవిడువకు ధర్మతనయు దృఢమతి వై పాం
దగుచంచము గొడుకులకుం, బ్రెగడలకుం జెప్పి తీర్పు పెం పేర్పడఁగన్. 95

ఆ. అనిన నాంబికేయుఁ డను నీదుపలుకులఁ, గలఁక [4]దేఱి బుద్ధి దెలివి నొందె
నిట్లు చేయువాఁడ నిదియ కర్జము ధర్మ,మును యశంబు లాభమును దలంప. 96

చ. అనుడు ముదంబు నమ్మమియు నాత్మఁ బెనంగొన నన్నతోడ ని
ట్లను విదురుండు పెద్దవడి కక్కట నీమది కార్యవృత్తి నూ
లొక్కనియె సుయోధనుం గని యకుంఠితనిశ్చయ మై యతండు వ్రా
లినదెస వ్రాల కుండిన బలే మముబోఁటులకుం బ్రియం బగున్. 97

వ. అని పలికి నిట్టూర్పు నిగిడించి. 98

క. దైవంబ నేర్చుఁ గా కిటు, లోపఁగ నే నేర్తు నేరఁ బొమ్మని పలుకం
గా వశమె నరున కెక్కుడు, దైవము పౌరుషముకంటె ధరణీనాథా. 99

వ. అనిన విదురునకు వైచిత్రవీర్యుం డి ట్లనియె. 100

తే. ధర్మపథమును నీతితత్త్వంబు తెరువు, నిర్మలము లగుపలుకుల నీవు నాకుఁ
దెలియఁ జెప్పితి పరమార్థదృష్టి యెట్టి,వాక్యములఁ గల్గుఁజెప్పుము వాని ననఘ.

సనత్సుజాతుఁడు ధృతరాష్ట్రునకు నధ్యాత్మతత్త్వంబుఁ జెప్పుట

వ. అని యడిగిన విదురుం డతని కి ట్లనియె నాకుఁ దోఁచినయన్నియు నానేర్చినట్లు
నీకెఱిఁగించితి నత్యంత గుహ్యంబు లగునర్థంబులు పురాణుండయ్యును గుమా
రుం డగుసనత్సుజాతుండు దెలుప నోపుంగాని యిటమీఁద నాకుం దెలియదనిన
ధృతరాష్ట్రుం డమ్మునీంద్రుండు నా కెంతదవ్వు నీవ యవియును జెప్పు మనిన
నేను శూద్రయోనిజాతుండ వేదాంతవేద్యంబులగునర్థంబులు నా కగోచరంబు

---

1 వెనుకం. 2 తను సమ,రము చేసినఁ గాని చావు రాఁ జనదెఁ. 3 వెలయు దింత. 4 దీఱి

లమ్మహాత్ముబుద్ధి నే నెఱుంగుదు దేవతలకుం దెలియనట్టివి యాతనికిం దెలియు
నతండు దెలుపం జాలు ననిన ధృతరాష్ట్రుం డతికుతూహలుం డై. 102

ఆ. మనకు నిప్పు డతనిఁ గనుతెఱుం[1]గెయ్యది, యగుటయును నెఱుంగననినవిదురుఁ
డధికభ క్తిఁ దలఁచె నాత్మలో నాశ్రిత,వత్సలత్వనిధి సనత్సుజాతు. 103

వ. ఇట్లు దలంచుటయును దివ్యజ్ఞానమాననీయుం డగునమ్మునివరేణ్యుం డాహ్వణుం[2]బ
పొడసూపిన విదురుం డతనివచ్చుట యుగ్గడించుచు వినయంబున నతని నెదు
ర్కొని దండనమస్కారంబు లాచరించి యున్నతాసనం బిడి యర్ఘ్యపాద్యం
బు లిచ్చి ససంభ్రమంబుగాఁ బ్రత్యుత్థానంబును ప్రణామంబునుం జేసి యున్న
ధృతరాష్ట్రు నతనికిం జూపి విదురుం డి ట్లనియె. 104

క. దేవా దేవరకృప నీ, భూవల్లభుఁ డమలత త్త్వబోధక మై సౌ
ఖ్యావహ మగువాక్యచయముఁ, దా వినఁ గోరుటయు [3]మిమ్ముఁ దలఁచితి భ క్తిన్.

వ. మీరును గారుణ్యాతిశయంబున విజయంచేసితిరి గురుసమాశ్రితు లగువార
లెద్దానివలన సుఖదుఃఖంబులు లాభాలాభంబులుఁ బ్రియద్వేషంబులు నాదిగాఁ
గలద్వంద్వంబులం బడక ప్రతికుదు రట్టిపరమార్థోపదేశంబున నితనిం గృతా
ర్థునిం గావించి రక్షింప వలయు నని ప్రార్థించినం బార్థివుండును దదనురూపం
బు లగునాలాపంబుల నారాధించినం బ్రసన్నుం డై సనత్సుజాతుం డధ్యాత్మ
విషయంబు లగువివిధవాక్యంబుల సోపానప్రకారంబున నంతకంతకు సూక్ష్మం
బు లగునర్థంబులు సమర్థించుచు నందు బ్రజ్ఞాచక్షుం డెయ్యది యేర్పడ నడిగె
నదియెల్ల వివరించుచు హృదయపుష్కరకలితం బగుపరత త్త్వంబు ప్రసా
దించునట్టి గూఢోక్తులను గ్రహించుచుండ నెట్టకేలకుఁ బ్రభాతం బగుటయు
ధృతరాష్ట్రవిదురుల నామంత్రణంబు సేసి యద్దేవముని యంతర్ధానంబు నొందె
నట్టిసమయంబున. 106

### ప్రాతఃకాలవర్ణనము.

తే. తనకులంబునఁ బుట్టినధార్తరాష్ట్రు, లన్నదమ్ములతో విగ్రహంబు గొనుట
కుమ్మలించి వివర్ణత నొందినట్లు, గంది యెంతయుఁ జెలు వేదెఁ జందురుండు.

క. కుముదములుఁ దారు నొక్కటఁ, బ్రమదంబున నుండి వానిపదవి [4]దొలఁగినం
దమకుఁ నిలువఁగఁ దగ దను, క్రమమునఁ జనునట్లు తారకంబులు విరిసెన్.

ఉ. ఎత్తిన వేడ్కఁ గంధరము లెత్తి మొగంబులు సాఁచి చూడ్కులం
జిత్తములుఁ నిగిడ్చి తమచెం దెడునిక్కలు రోసి యింపు ద
ళోక్తగ నొక్కచో నొకటి నొక్కటి గాంచి యెలర్చు [5]కాయ్వులం

---

1 గెయ్యది, యనుటయుఁను నెఱుంగు దనుచు విదురుఁ;...యనిఁ గాంచు వాఁడ ననుచు విదురుఁ;...శాశ్వత, వత్సలత్వ. 2 ఋప్రత్యక్షం బై పొడసూపిన. 3 నాత్మఁ. 4 దొఱఁగినఁ. 5 చెయ్వులఁ, కాన్వులఁ.

జిత్తజుకేళిఁ దేలె విలసిల్లుచుఁ జక్కవదోయి వేకువన్. 109

మ. మునుసౌరభ్యము [1]నివ్వటిల్లఁగ మనోమోదంబునం దేఁటు ల
ల్లన మోలిక వెడలంగ రేకులు సముల్లాసంబునఁ బింకి మె
క్క నయం బెక్కుచు గ్రద్దెపాం దెడలి వీఁకం గేసరంబుల్ గడ
ల్కొనఁ దోడ్తో మధు వుచ్చి పేరెలమిఁ బొల్పుం జెందె నంభోజముల్. 110

చ. వెడవెడ నిద్రవొంది కను విచ్చినపాంథులమీఁద దాడివోఁ
దడఁబడ నొండొరుం బిలుచుదర్పకుపంపుబలంబులోనియ
ల్కుడుకరణిం జెలంగె శుకకోకిలభృంగతతుల్ వనంబులం
దెడనెడఁ [2]బల్కఁ గూయ సొగియింపఁగ మ్రోయఁగఁ దద్విరావముల్. 111

సీ. పద్మపరాగంబుఁ[3]బరఁగించు నరుణోదయంబుకాంతికిఁ జెలువంబు మిగులఁ
బరువంబు దప్పినవిరుల రాలుచుఁ దరుచయము చుక్కలు లేనిచదలఁ జెనయ
నరవిరి నెత్తావి నడరించు సున్నిద్ర విటవీటిసౌరభవితతి వొదల
నెలఁత చీఱినయెఱకలనెఱిఁ దీర్చు జక్కవలు చందోయి కేఁకట యొనర్ప

ఆ. [4]వెలరువాఱుదీవియల నల్ల సల్లార్చు, సోర్ణగండ్లయందుఁ జొచ్చి సుడిసి
తిరిగి వేగుఁబోక తెమ్మెర లెలదీఁగ, కొనలవంక లొత్తు ననలఁ బ్రోచు. 112

ఆ. అంత నుదయశైల మనునశోకద్రుమ, సమితియందుఁ గాంతిచారుభం
[5]నెఱయ విరిసి తొలుత నెగసినయుజ్జ్వల, స్తబకమనఁగఁ బద్మసఖుఁడు వొడిచె.

సీ. ఊర్ధ్వధరంబుల నొప్పెడుజేవుఱుఁ జఱులకాంతికి సనుమెఱుఁగు పెట్టి
ధరణీజగుల్మలతావితానముపల్లవములకుఁ గట్టిబ్బవన్నె యొసఁగి
యరుణాంబుజంబులయంతర్దళంబుల తళతళ యనుజిగి దళముకొల్పి
చక్రవాకద్వయసంతతియెఱుకల గొమరారుకెంజాయ గ్రొత్త నేసి

ఆ. తనదుబాలబింబ మనుపమేయప్రభా, పటలజటిలగగన[7]భాగ మగుచు
నుల్లసిల్లి జగము లెల్లను విలసిల్లఁ, బూర్వశిఖరిమీఁదఁ బొడిచె నినుఁడు.

వ. ఇట్లు సూర్యోదయం బగుటయు ధృతరాష్ట్రుండు దత్కాలోచితాచారంబులు నిర్వర్తించి తగుతెఱంగున నలంకృతుండయి యాస్థానమండపంబున కరిగి వేరొలగం బిచ్చినఁ గుంభసంభవకృతకృపవర్మాశ్వత్థామకర్ణాదు లగుదొరలును భీష్మవిదురబాహ్లికసోమదత్తభూరిశ్రవఃప్రభృతు లగుబంధుజనులును దుర్యోధనదుశ్శాసనప్రముఖు లగుకుమారులును లోనుగాఁ గలసమస్తపరిజనంబులును వచ్చి బలసి యుండి రయ్యవసరంబున సంజయుండు వచ్చి వాకిట నిలిచి పణిహారుల

---

1 నివ్వటిల్ల సుమకో...జిక్క మె,క్క...బెక్కుచు గ్రందె (దండు)పాం దరలి వీఁగం... మధు వుబ్బ...బొల్పొందెఁ సరోజాతముల్. 2 బల్కఁ గూయ...యింపుగ. 3 బచరించు. 4 తెల్లవారుచున్న దివియ లల్లార్చుచు. 5 నెఱియమెఱిసి 6 కట్టెబ్బుకుఁ బన్ను వొసఁగి; 7 భాగుఁ డగుచు.

MEMORIAL LIBRARY V R NARLA D. P. R. I. Acc. No.

వలనఁ దన్నెఱింగించి వుచ్చి చొచ్చి సముచితప్రదేశంబునఁగూర్చుండి తనమాటలు వినుటకుఁ జిడిముడిపడు చున్నకొలువుఁ గలయం గనుంగొని యిట్లనియె.

సంజయుండు ధృతరాష్ట్రునితోఁ బాండవులతెఱంగు సెప్పుట.

తే. పాండురాజతనూజులపాలి కర్థి, నిమ్మహారాజు పనుపంగ నేఁగి ధర్మ
పుత్రుఁ గాంచితి నాతండు మైత్రి మెఱయఁ, గౌరవుల నేమ మెల్ల [1]బేర్వేరనడిగె.

వ. మఱియుం దగువారల నెల్ల నయ్యెయుచితవిధిం బ్రణామంబున వినయంబున బాంధవంబున మిత్రభావంబున వాత్సల్యంబునఁ బ్రసాదంబున నాదరించె నేనును భూనాథుండు గఱపిన తెఱంగునఁ గొఱంతలే కుండ బంధుత్వంబునకు వలయు మాటలాడితిఁ బదంపడి కార్యంబు ప్రసంగించి నాయాడినమాటలకు నయ్యధిష్ఠిరుండు వలికినవచనంబు లింతయొప్పునే యని యగ్గించినధృతరాష్ట్రుం డవహితుం డై యడుగఁ దా నయ్యధిష్ఠిరునకుం జెప్పినభంగులు నతండువానికి నెల్ల నుత్తరం బిచ్చిన తెఱంగును నెఱింగించి ధృతరాష్ట్రునకుం బితామహునకు దుర్యోధనునకుం గ్రమంబున వారివారితో నాడు మని నియమించినచందంబులు ధర్మనందనుపలుకులపరిపాటిం దేటపడం జెప్పి సూతసూనుండు వెండియు నిట్లనియె. 117

తే. ఏ నుపప్లావ్యపురమున కేఁగి తొలుత, వాసుదేవార్జునులఁ గంటి వారు [2]నీతి
పథము దప్పనిమాటలు బలిమిఁ దోఁచు,నట్లుగా నాడి రవి వినుం డాదరించి.

వ. అనిన విని ధృరాష్ట్రుం డవ్వాసుదేవుచిత్తం బెట్లతం డే మనియె నని యడిగిన నతనికి సంజయుం డిట్లనియె 119

ఉ. తానును సత్యభామయును ద్రౌపదియుఁ నగుఁడుఁ రహస్యగో
ష్ఠీనిరతాత్ముఁ డై సుతులుఁ జేరనిచెందనియట్టిచోటఁ గాం
తానివహంబు గొల్వఁ బ్రమదస్థితి నుండియుఁ బిల్వఁ బంచె న
న్నానలినోదరుండు హృదయంబున నీడెసకూర్మి యెట్టిదో. 120

వ. ఏనును దత్ప్రీకారంబు పణిహారులవలన మున్న యెఱింగినవాఁడ నగుటంజేసి గంచుకంబును శిరోవేష్టనంబును ధరియించి వినీతవేషుండ నై పోవునప్పుడు కృష్ణార్జును లనేకమణిమయభూషణ ప్రభాభాసితులై యొక్కసెజ్జన యున్నవారు కృష్ణుండు పవ్వళించి యుండి చాఁచినచరణంబులు దొడలపైనిడికొని యర్జునుండు గూర్చున్నవాఁడు సత్యభామయుం బొంచాలియు గద్దియలపై నున్నవారు సవినయంబుగా నేనును దండప్రణామంబు నేసిన న న్నాదరించి కృష్ణునిచేసన్న నర్జునుపనుపునం గనకరత్నమయం బగునతనిపాదపీఠం బతండు వ్రేల్చినకాళ్లు దిగిచికొని నిద్దఱుముద్దియ లెత్తి తెచ్చి నాకుం బెట్టిన నేనును దానిం గరతలంబున నంటుచు ధరణీతలంబునఁ గూర్చుండి కేలు మొగిడ్చి ఫాలతలంబునం గది

---

1 వెర్వేర నడిగె 2 ప్రీతి, పథము...డాదరమున.

యించి నీలవర్ణులు బాహుబలమదభరితులును నయి [1]యేనుఁగుదోయియుం
బోలె నున్నయమ్మాధవధనంజయులఁ జూచునప్పుడు నాకు హర్షాశ్రుపులక
లును దదనంతరంబ భయంబునుం బుట్టి నట్టియెడ. 121

క. ఈయిరువురుఁ బంచినపని, సేఁయుదు రటె ధర్మజునకుఁ జేకుఱనితలం
పేయది యతనిం దొడరుట, వేయేటికి జమునిశిరము వ్రేయుట గాదే. 122

వ. అని తలంచుచుండ నమ్మహానుభావులు నన్ను సంభావించి తా రుపయోగించు
నట్టియన్నపానంబులను దమకుఁ గట్టఁదగినట్టివస్త్రంబులను దాము దొడుగునట్టి
భూషణంబులను నాకుఁ బ్రియం బొనర్చి గారవించిన నేనును నాపోయినకా
ర్యంబు విన్నవించిన విజయుండు బలుమొగంబుతో దానికి నుత్తరంబు వలు
కం దొడంగిన వారించి వారిజోదరుం డిట్లనియె. 123

సంజయుండు ధృతరాష్ట్రునకుఁ గృష్ణుఁడు సెప్పినమాట లెఱిఁగించుట.

తే. వినుము సంజయ ధృతరాష్ట్రవిభునిపెద్ద
కొలువునందుఁ దత్పుత్రులు గురుఁడు గృపుఁడు
నాపగానందనుఁడు మొద లైనసకల
జనులు విను చుండఁగా నిట్టు లనుము నీవు. 124

ఆ. అయ్యజాతశత్రుఁ డలుగుట నీళ్లుల, నగ్ని పుట్టినట్టి దయ్యె మీకు
నార్వ వెరవు లేదు నేర్పుమై నింకఁ గా,వింపవలయుపనులు వినుఁడు మీరు. 126

వ. *అవి యెవ్వి యంచేని.

సీ. కలయట్టివివిధార్థములు నశేషంబుగఁ దగ నొసంగుండు సత్పాత్రములకు
జెలులఁ జుట్టముల నాశ్రితులను రావించి సత్కరింపుఁడు సంతసం బెలర్ప
నిచ్ఛానుగుణముల నింద్రియసుఖముల ననుభవింపుఁడు హృదయంబు లలర
నాంధ్రను బిడ్డల నన్యోన్యవిధంబుల గారవింపుఁడు [2]ప్రియపూరితముగ

తే. మఱియు నెవ్వరిచిత్తమెఱ్ఱైఱుగునందు,వాటమైయుండునదియెల్లవలయునట్లు
సేసి విహరింపుఁ డిం కెడసేయ [3]కనికి,నడవుఁ డఱచేతఁ బ్రాణంబు లిడి కడంగి. 128

వ. అని చెప్పు మింత యేమిటి కంచేని.

ఉ. ఎందును నెవ్వరుం బడనియెంత[4]యుఁ గష్టముపాటు వచ్చినం
గొందల మంది పాండువిభుకోడలు దవ్వుల నున్ననన్ను గో
విందుఁడ కావు మంచుఁ బలవించుట యీఁగఁగ రానియప్పుఁబో
లెం దలపోయ వ్రేఁ గయి చలింపక యున్నది యెప్పుడుఁ మదిన్. 129

తే. ఇట్టియేఁ దేరు గడపంగ నెందు నుతికి, నెక్కఁగాండీప మేఁ డ్తెఱి నెక్కఁ వెట్టి
రెండు దొనలును బూని కిరీటి యనికి, వచ్చు నేఁ డెల్లి యెందుఁబోవచ్చుమీకు.

---

1 యేనికదోయి. *ఈవచనము కొన్నిప్రతులయందు గానుపించదు. 2 ప్రియపూర్వకముగ. 3 కునికి. 4 యుఁ గష్టపుపాటు; నికృష్టపుపాటు.

వ. అని పలుకునప్పటివారియె త్తికోలును నీకొడుకువిడు పోపమియునుం దలంచి భయం బందితి నితండు వారల నెఱుంగండు భీష్మద్రోణుల ప్రాపున గర్ణగర్వం బును దన్ను గెలిపించు నని నచ్చి తొడరెడు ననిన విని ధృతరాష్ట్రుం డర్జునుం డే మనియె నని యడిగిన నతనికి సంజయుం డి ట్లనియె. 131

క. నరుఁ డలుక [1]వొడమియును సు,స్థిరుఁ డై తనయొట్టు సెరలచెలువునఁ గెండా
మరలం దెగడెఁకన్నుల, నరుణచ్ఛవి నెఱయ నిట్టు లనియె నరేంద్రా. 132

ఆ. ఆసుయోధనుండు నతనికిఁ దోడ్పడ, [2]నరుగుదెంచినట్టి ధరణినాథ
చయము వినుచు నుండ సంజయ నావచ,నములు గాఁగ [3]నీ వనంగ వలయు.

ఉ. పాండునియగ్రనందనుఁడు పా లడుగం దగ నీఁడయేని మా
ఱొం డన నేల మే లది సుయోధనుఁ డింతకు మున్ను పెక్కు లు
[4]ద్దండతఁ దాను జేసినవిధంబుల కెల్ల మెఱుంగు వెట్టిన
ట్లుండెడుఁగాక యేనును వృకోదరుఁడుం బ్రియ మందునట్లుగాన్. 134

క. మాయిరువుర తోఁ గయ్యము, సేయ నతం డియ్యకొనిన సిద్ధించెన కా
దే యుచితచరితుఁ డగుకొం,తేయాగ్రజుకార్య మట్టి తెఱఁ గొప్పుఁ గదా. 135

క. వనవాసంబున భూశ,య్యను ధర్మజుఁ డున్న యట్టియాయాసము వో
వునె యంపశయ్య దురోద్య,ధనుఁడు రణక్షోణిఁ బడక [5]తక్కినయేనిన్. 136

ఉ. సూనృత మూఁది బన్నములు సూడక లోన నడంచి నట్టికో
[6]పానల మెండి యున్ననిబిడాటవిపైఁ బచరించుతీవ్రదా
వానలుఁ బోలి శాత్రవచయంబుపయిం గవియించి నిల్చినం
గాని యుధిష్ఠిరుఁ సరకుగాఁ గొన రాధృతరాష్ట్రనందనుల్. 137

మ. గద సారించుచు నంత్య[7]కాలవిచలత్కాలాకృతిఁ భీముఁ డు
న్మదమాతంగచయంబు నుగ్గు గ లసన్నానారథవ్రాతముల్
చదియఁ భూరిహయవ్రజంబు పొడి గా సంరంభతుంగాంగుఁ డై
కదియం [8]జూచి బలే సుయోధనుఁడు భాగం బిచ్చు రాజ్యంబునన్. 133

సీ. కోల్పులి వీఁకమై గొదగొని లేళ్లకు నుఱుకు తెఱంగునఁ దటీయఁ జొచ్చి
పెనుగాలి జీమూతబృందంబుపై బెట్టిదంబుగ వీఁచుచందమున నడరి
కసిమసంగినమారి గడఁగి జీవులమీఁద నుగ్రతఁ గవియున ట్లురవడించి
యాఁకొన్నలయరుద్రుఁడాగ్రహంబున జగత్ప్రిచయంబు ముట్టెడుభంగిఁ బొదివి

---

1 వొడిమి కడు...చెలువుగఁ. 2 నరుగదెంచినట్టి యవనినాథ. 3 ని ట్లనంగ వలయు. 4 ద్దండత నాచరించె భుజదర్పము నేత్రము లాఁపి యాతఁ డొక్కండ కులక్షయంబునకుఁ గారణ మయ్యెడు దప్ప దయ్యె నీ, వొం డనసేల యాబిరుదు నోపిన యంతయుఁ దీర్పు నేర్పుగాఁ. ఇ ట్లీపద్యము పంచపాదిగఁ గన్పట్టుచున్నది. 5 తక్కిన నెందుఁ; నెట్లుఁ. 6 పానలుఁ డెండి యున్న. 7 కాలవిలసత్కాలాకృతిఁ. 8 జూచి కదా.

తే. నకులుఁడును దదనుజుఁడు సాత్యకియు నాసు,భద్రకొడుకును నెనరినబలమునెల్ల
బెదరఁ జెదర బడల్పడఁ [1]బెల్లుసావఁ, జేయఁ గని కౌరవులు సంధి సేయువారు.

ఉ. చిత్తము లుల్లసిల్ల [2]నలసింహకిశోరము లొక్కమై మదో
న్మత్తగజావళిం బొదువుమాడ్కి నరాతిబలంబు ముట్టి యు
ద్వృత్తిఁ గడంగి యప్రతిమవీరులు ద్రౌపదిపుత్రు లేవురుఁ
నెత్తురునీరఁ దేల్చిన ననిం గని మీనృపుఁ డల్క దీఱెడిన్. 140

మ. చెలులుం జుట్టలు నిట్టభృత్యులు మహాజిం బ్రాణముల్ డాఁప కు
జ్జ్వలులై తో నడవక విరాటుఁడును బొంచాలుండు [3]నేపారి నే
నలయుద్రేకము రౌద్రముం బెనుప నానాహేతిఘోరంబుగాఁ
దలపడ్డం గని గాక స్రుక్కుదురె గాంధారీసుతుల్ మాటలన్. 141

చ. తఱిమి శిఖండి దన్నొరులు డాఁకఁగ నెవ్వరినిక్కుఁ జూడ కే
డ్తెఱఁ [4]దనపూన్కిపై మనము ధీరత నిల్పి రథంబు బల్వాడిం
బఱపి కురుక్షితీశుఁ డనుబ్రహ్మకు వేయును నిండ భీష్ముపై
కుఱికినఁ గాక మాకు సగ మూరక యిత్తురె మీరు మేదినిన్. 142

శా. విద్యుద్దండము నిల్చి పొల్చినగతిఁ వి ల్లంద మై యుండ న
స్మద్యోధావలిమానసంబున రణోత్సాహంబు రెట్టింప ధృ
ష్టద్యుమ్నుండు గడంగి ద్రోణుఁ గడిమిఁ డాయంగ వీక్షించి కా
కుద్యోగించుట కేల తక్కుదురు మీ రుగ్రాహవక్రీడకున్. 143

సీ. గాండీవగుణరవం బొండొండ చెలఁగంగ శరపరంపర లాకసంబు గప్పఁ
బ్రతివిశిఖములు ఖండితము లై రాలంగ నెనరి సైన్యంబుల మదగజాది
చతురంగములును జర్జరితంబు లై యవయవభేద మెఱుఁగనియట్లు గాఁగఁ
[5]దునిసిన నెత్తురు నెనడును నెమ్ములు నెఱిచియుఁ గండలు నెనసి సమర

తే. తలము ఘోరంబుగాఁ గపిధ్వజము ధవళ
హరులు శోభిల్ల నొగలపై హరి యెలర్ప
దేవదత్తంబు మ్రోయఁ దోఁతెంచునట్టి
రథముఁ గని కాని [6]కానఁడు రాజరాజు. 144

శా. బాలక్రీడమహాసుర ప్రకరముఁ భంజింపఁడే యెప్పుడుం
త్రైలోక్యంబును భక్తియుక్తిఁ దగ నారాధింపడే యట్టిశౌ
ర్యాలంకారు మహాత్ముఁ దా సరకు సేయం [7]డచ్యుతుఁ మమ్మతం
డేలా కైకొను నాసు యోధనునియం [8]దె గ్గేది యూహింపఁగన్. 145

---

1 బెల్లువడఁగ ; జెల్లగిల్లఁ. 2 భువ (వర) (నర) సింహ. 3 నేపారు. 4 దనపూన్కి మై... బర్వాడిం, బఱపి...బ్రహ్మకు నూరును. 5 దునిసి నెత్తురు గ్రొవ్వు మెదమును. 6 మానఁడు ; పాలీఁడు. 7 దుర్మదుఁ. 8 దె గ్గేమి ; దేనీతి యూహింపఁగాఁ.

వ. ఏము పితామహగురుకృపాచార్యులకు నమస్కరించి యస్మదీయరాజ్యభాగం
బునకై తొడరి కయ్యంబుసేయువారము కౌరవులకుం బూని యెవ్వరు మాతోఁ
బెనంగినను వారిశస్త్రాస్త్రంబులు ధర్మప్రతిహతంబు లగు నని తలంచెదము
పండ్రెండు వత్సరంబులు వనంబున నమ్మెయి నిడుమలం బడి జనపదంబునం బదు
మూఁడగునేఁ డజ్ఞాతవాసాయాసం బట్లనుభవించి వచ్చి మాతండ్రిపాలికిం
బెనంగుమమ్ము నింద్రాదిసురసహాయు లయ్యును ధార్తరాష్ట్రులు గెల్చువా
రై రేని ధర్మంబుకంటె నధర్మము బలవంతం బైనయది యగు నింతియ కాని
మాచేయునట్టిది గీ డైనది గా దేము వాసుదేవుని ము న్నిడికొని నడతుము
గావున నీయుద్ధంబునం జయంబు మాకు సిద్ధంబ యెల్లభంగులం గర్ణసహితంబు
గా గాంధారీనందనులం దునిమి యేము భూమి గొనుట దప్పదు గాండీవంబు దివి
యకయును గుశసువడియెడు బాణంబులు దమయంతన తూణీరంబులవెడ లెడుఁ
దోలూడ్చుమహానాగంబునుంబోలెఁ గరవాలంబు దాన [1]యొఱవెఱికి నిగుడు
చున్న యది గావున మా కవశ్యంబును సంగరంబు సంభవించుఁ బాశుపతాదిదివ్య
శరంబులం గురుపక్షప్రజాక్షయంబు సేసి శాంతిం బొందెదము సూతనందనా
నీవు సుస్థిరుండ వై యింతయుం దెలియం బలుకవలయు నిమ్మాటలు విని కురు
వృద్ధుం డగుబాహ్లీకుండును బితామహుఁ డగుభీష్ముండును గురుం డగుకుంభ
సంభవుండును శిక్షకుం డగుకృపాచార్యుండును గురుపుత్రుం డగునశ్వత్థామయు
సద్బుద్ధి యగువిదురుండును ధర్మాచరణకల్యుం డగుశల్యుండును నెయ్యది నిశ్చ
యించి పలికి రది యయ్యెడు సుయోధనాదు లాయుష్మంతు లగువార కాక
యని పలికె నని చెప్పిన విని మందాకినీసందనుం డందఱు విన దుర్యోధనున
కి ట్లనియె. 146

సీ. నలినగర్భుఁడు పెద్దకొలువున నున్నెడ సురపతిప్రముఖులచూడ్కి లెల్ల
మెఱయు తేజంబున మిఱుమిట్లు గొన నిద్ద ఱచ్చట నొరసికొం చరుగఁ జూచి
వీ రెవ్వ రిమ్మెయి మీ రుండ సరకు సేయనియట్లు వోయెడునట్టివార
లని బృహస్పతి బ్రహ్మ నడిగిన నతని కిట్లనియె నాచతురాస్యఁ డాదరమునఁ

తే. దపము పెంపును బలశౌర్యదర్పములును, గలిగి లోకహితార్థంబుగాఁ జరింతు
రేయుగంబుల నరుఁడు నారాయణుండు, ననఁ బ్రసిద్ధికి నెక్కినమునులు సుమ్ము. 147

వ. అని పలికి వెండియు. 148

క. అనిమిష[2]హితము దనుజనా,శనమును జేయుదు రధర్మసంగ్రామము గ
ల్గినచోట ధర్మపరు లగు, జనముల గెలిపింతు రధికసంరంభమునన్. 149

వ. దేవాసురయుద్ధంబునప్పు డింద్రుండు వోయి వీరి నారాధించి తో డడిగినం జను
దెంచి పౌలోమకాలకేయాదు లగుననేకదైత్యదానవులం జంపి యింద్రునకు

---

1 యొఱవెలికి. 2 జయము.

విజయంబు గావించి రది మొదలుగా వీరల నెల్లవారలు నెఱింగి యుండుదు రిది యొక్కతేజంబ రెండుదెఱంగులై వెలుంగుచుండు నని చెప్పె వినోదార్థం బు జన్మాంతరంబు నొందినయమ్మహాత్ములుగదా యీయర్జునుండును వాసుదేవుం డును నర్జునుండు సముద్రతీరంబున హిరణ్యపురంబువొడిచి నివాతకవచుల నఱు వవివేవుర నిర్జించి పర్జన్యనకుఁ బ్రియంబు సేసె వాసుదేవుపరాక్రమంబు గంస నరకాసురప్రముఖనిఖిలదుష్టనిగ్రహంబునం బ్రసిద్ధంబు గాదె తెలియ వినుమున్నరూపు సెప్పెద. 150

క. ఆయిరువుర [1]నొకతల యై, యాయోధనమునకు నడచునట్టిద యేనిఁ
వే యేల మనమఁకా దెదు, రై యేఁ ద్రెఱఁ దాఁక హరునకైనను వశమే. 151

క. సారథియు రథియు నై యొక, తేరం గృష్ణు లతిఘోర[2]తేజస్సార
స్ఫారతఁ దోఁచిన నై నను, ధీరత వాటించి చూచి తెలిసెదవు బలే. 152

వ. అనుచు నాసుయోధను నుపలక్షించి శాంతనవుండు మఱియు ని ట్లనియె. 153

క. మది నామాట కొకింతయు, [3]బెదర వకార్యంబునందుఁ బ్రియము గలిగి యుం
డుదు కౌరవులకుఁ గాలము, తుదియో కా కిట్టిగర్వితుని నే మందున్. 154

తే. [4]హితము లగునాదువచనంబు లిపుడు వినని, వాడవై తేని నప్పుడు వారు వడిరి
వీరు వడి రనుపలుకులు విందు గాక, శకుని కర్ణదుశ్శాసనుల్ సమ్మతింప 155

వ. దుష్టకష్టనికృష్టాత్ములగునిమ్మువ్వురుఁ, జెప్పెడుబుద్ధులు గాని యొండు విన నొల్ల వేమి నేయ వచ్చు నని పలికినం [5]గానీనుండు గనలి గాండీవమున కి ట్లనియె.

ఆ. ఇట్టు లాడఁ దగునె యే నేమి నేసితిఁ, గొలిచి కుడుచుపాడి నలవుఁ జలముఁ
బలుకు రెండు నెగ్గె పతికిఁ బుత్రులకును, మనుమలకు హితంబ యెనర నడతు.

క. కానితెఱఁ గైన నింతటి, మానిసిఁ గా నేల చేయు మనుజేంద్రుఁడు న
న్నీనెఱి దప్పినమాటలు, నీనోరఁ బెడలఁ దగునె నిండినసభలోన్. 158

వ. అనిన విని భీష్ముఁడు ధృతరాష్ట్రున కి ట్లనియె. 159

భీష్ముఁడు గర్ణునిదుర్జయంబు ధృతరాష్ట్రునితోఁ జెప్పుట.

తే. ఒకట నైనను వారియం దొకరిలోని
[6]చిదురపాలును బోలండు సిగ్గు లేక
పాండవుల గెల్తు నే నని పలుకు చుండు
వీనిరజ్జులు దులువలు విండ్రు తగిలి. 160

క. మగఁటిమి వారికి వీఁ డెదు, రుగ నమ్మి[7]సుయోధనుఁడు విరోధము గొని స
ర్వగుణాఢ్యులు బలవంతులు, నగుపాండున్నృపాలసుతుల నవమానించెన్. 161

---

1 నొకకలఁపున. 2 తేజోవిభవ... తెలిసెద వీవుక. 3 బెదరవు కార్యంబు...గలిగియుం, డదు గౌరవులకు. 4 హితముగల నాదు. 5 గానీనుండు కటకటం బడి గాండీ. 6 చిఱుతవానిని... తులువలు వినుచు నుండ్రు. 7 సుయోధనుండు రోషము గొని.

ఉ. ఒక్కఁడొకం డనేక[1]విధయుద్ధజయంబులు గొన్నవారు వా
రెక్కడ నేమి నేసె నితఁ డీతనితమ్మునిఁ గూల నేసి యు
క్కొక్కనపార్థుపైఁ గవిసెనే పసు లాతఁడు గ్రమ్మఱింపఁగా
నక్కడ లేఁడె వీఁడు భవదాత్మజుఁ గోల్పడె ఘోషయాత్రలోన్. 162

వ. ఈదురాత్ముండు గర్జం బెఱుంగక నీతిబాహ్యుండై వలసినట్లుప్రేలరిమాటలాడు
చుండు నీవునుం గైకొని విను చుండుదువు మేల కాక యనిన భీష్మపలుకులు విని
ద్రోణుం డమ్మహారాజుతో ని ట్లనియె. 163

ఉ. శాంతనవుండు సర్వకురుసంతతికిం గలవాఁడు గాఁడె య
త్యంతహితంబు లీపలుకు లాహవ మొప్పదు ధర్మసూతితోఁ
బొంతున మేలు దేవపతిపుత్త్రుఁడు సంజయు[2]తోడ నాడిన
ట్లంతకు నోపు మీకుఁ దెలియం దగు ఖాండవదాహ మాదిగాఁ. 164

ఆ. శరశరాసనములు [3]ధరియింప రెట్టి లె,వ్వరును మగతనంబు వలనుఁ గలిగి
కయ్యమున జయంబు గైకొన రే యెరు, లర్జునుండ విజయుఁ డనఁగ నెగడె.

క. మనవీటన కాదయ్య,ర్జునునకు [4]సరివింటివానిఁ జూడఁగ లోకం
బున నెందు లేమి దెల్లం, బనుమానము లేదు తోడర నగునే వానిన్. 166

వ. అని చెప్పి యప్పాటం బరమహితోపదేశంబు సేసిన భీష్మద్రోణులపలుకు లాదరిం
పక వారికి సదుత్తరంబు లీక వారలతోడం దదనురూపంబుగా సంభాషింపక
ధృతరాష్ట్రుండు వెండియుఁ బొండవులవలనివార్త లడుగుటకు సంజయుదిక్కు
మొగం బైనం జూచి కురుపతివీరు లందఱుఁ బ్రాణంబులదెస నిరాశులైయుండి
రమ్మహీపతి సంజయునితో ని ట్లనియె. 167

తే. ధర్మపుత్రున కిక్కడితలఁపుభంగి, యెట్టు[5]లుండు నీసైన్యంబు లెల్లఁ గూడి
యునికివినియె నే యెవ్వరిగొని యతండు, కౌరవులమీఁదనెత్తిరాఁగలుగువాఁడు.

వ. అనిన విని సంజయుండు వెచ్చ నూర్చి తెచ్చువడి మూర్ఛ వోయినచందంబున
డెందంబు మొగుడం జేష్టలు దక్కి యుండి కొండొకసేపునకుఁ జిత్తం బొక్కింత
సేసికొని యక్కటా యీభూపాలుం డింతబేల యగునే యుధిష్ఠిరుం డెవ్వరిఁ
గొని యెత్తివచ్చువాఁ డని యడుగుచున్నవాఁ డింత యెఱుంగనివాఁ డెంత
సెప్పినను దెలియ నేర్చునే యితని భంగి యిట్టి దనినఁ గొడుకులతెఱింగు వేఱి
యెన్న నేల యే నింక నే మనువాఁడ నైనను నన్నడిగినమాటకుం దగిన
మాఱుమాట వలుకవలయున కాదె యని తలంచి ధృతరాష్ట్రున కి ట్లనియె.

---

1 విధయుద్ధములందు జయంబు గొన్నవా,...(పసి)...గొల్వఁడె. 2 తోడ నాడె నిం, తంకకు. 3 ధరియింప రెవ్వరు, మగతనంబు దలఁప మిగులఁ గలిగి;...వలన మిగిలి. 4 బ్రతివింటి వానిఁ జూపఁగ లోకం,ఱున లేమి నాకు దెల్లం. 5 విందుల సైన్యంబు లెల్లఁ...రాఁగలఁడు (గడఁగు) వాఁడు.

చ. వినుము నరేంద్ర పాండుపృథివీపతి యగ్రసుతుండు సంధి నే
యన మదిఁ గోరు మీరు తమయయ్యసగంబును భూమి యీక త
క్కిన మతి కాని ముంద రొకకీడుఁ దలంపఁడు మీబలంబు నె
ల్లను మదిఁ జీరికిం గొనఁడు లావున నేలఁ గొనం దలంచినన్. 170

వ. అతం డెవ్వారిం గొని యెత్తివచ్చువాఁ డని యడిగితి నీవి యెఱుంగనివార లం
దెవ్వరు గల రవధరింపుము. 171

మ. బకవిధ్వంసి జటాసురాంతకు హిడింబప్రాణపారీణుఁ గీ
చకనిర్మూలనకేళిలోలు సమరోత్సాహైకశీలప్రవ
ర్తకు నాగాయుతసామ్యకీర్తితబలోదగ్రుం బ్రతిపూర్ణహృదా
హకు భీముం గొని వచ్చు ధర్మజుఁడు బాహాటోపముం జూపఁగన్. 172

వ. మఱియును. 173

మ. అట మి [1]న్నందినయట్టివానిపొడ వెం తన్నట్లు ఫాలాక్షు నె
క్కటికయ్యంబునఁ గన్నఫల్గునుభుజాగర్వంబు లెక్కించు టం
తటివానిం గొని ధర్మసూతి సమరోత్సాహంబుమై నెత్తి వ
చ్చుటకుం గొంకునె వీఁపు సక్కనయి నిల్చుం గాక మీసైన్యముల్. 174

తే. నకులు సహదేవుఁగొని ధర్మనందనుండు, మొనసి కౌరవబలముల ముట్టికొనఁగఁ
దలఁచి తఱి వేచి వచ్చుట ధరణినాథ, సింగములఁబట్టి వేఁటాడుభంగి గాదె. 175

తే. ద్రౌపదేయులు నాసుభద్రాసుతుండు
నుక్కుతునియలు గారె మి మ్మొక్కమార
వరులఁ గొని యోర్చువాఁ డయి వచ్చు ధర్మ
పుత్రుఁ డిది నీకుఁ జూడంగఁ బోల దెట్లు. 176

వ. అని చెప్పి వెండియు ని ట్లనియె. 177

క. వృష్ణికుమారోత్తముఁ డా, కృష్ణునితమ్ముండు సాత్యకియు దవదహనా
తుల్యష్ణ[2]ప్రతాపమూర్తులు, కృష్ణాసోదరులు దలఁపఁ గేవలులె నృపా. 178

శ్రీ. శౌరోజ్జ్వలుండు పాంచాలభూనాథుండు మహితవిక్రముఁడగుమత్స్యవిభుఁడు
నధికధైర్యాన్వితు లతనితమ్ము లుదగ్రతేజస్కు లైనతదీయసుతులు
నన్నదమ్ములు ప్రతాపోన్నతు లేవురు కేకయపతులు నక్షీణబాహు
శక్తియుక్తులు జరాసంధసూనుఁడు సహదేవుండు నాజయత్సేనవిభుఁడు
తే. వినుము శిశుపాలతనయులు వీరధనులు, ధృష్టకేతుండువృషభుండుఁదీవ్రరణవి
నోది యదుభర్త చేకితానుండు దర్పఘనుఁడు శైబ్యనృపాలుండుఁ గలరుగాదె.

---

1 న్నందినయంతవాని...లెక్కించు నంతట ; లెక్కింత మంతట ; లెక్కింపు మంతట ; రెట్టించు నంతటి. 2 ప్రకారమూర్తులు ; ప్రతాపదీప్తులు. 3 తమ్ములు నుగ్ర...యుక్తుఁడు...జయత్సేనవరుఁడు...గలర కారె.

క. వీ రెల్లఁ బాండురాజకు,మారులపాటునకుఁ [1]గుందుమనములతోడ్త
వారిపగ దీర్వఁ గడఁగెడు, వారల కా కందు లాఁతివారుం గలరే. 180

వ. భీమసేనసూనుండు ఘతోత్కచుండు దండ్రికంటెనులావును బీరంబునుం గల వాఁడు మాయాబలంబున మనబలంబు నెల్లం గలంచు మఱియును దూర్పున ను త్తరంబునం గలుగునరనాయకులు నానాసేనాసమన్వితు లయి వచ్చి చి చ్చయిననుం బిడికిలింత మనుచున్న వా రదియునుం గాక. 181

క. సకలభువనములు నఱచే,తికిఁ దేరం జాలునట్టి ధీమంతుఁడు దే
వకినొడుకు గలఁడు ధర్మజు, నికి నాతం డెత్తి రాక నిలుచునె యధిపా. 182

వ. అని చెప్పిన సూతపుత్రునకు నంబికాపుత్రుం డి ట్లనియె. 183

ధృతరాష్ట్రుఁడు భీమసేనాదులపరాక్రమంబు దలంచి దుఃఖించుట.

క. వారిదెస నీవు సెప్పిన, యారథికులు ప్రబలు లగుదు రందఱు నైనన్
వారెల్లను నొకతల య, మ్మారుతి యొకతల బల[2]ప్రమాణము సూడన్. 184

ఉ. భీముఁ దలంచినన్ మనము భీతిఁ గలంగుచు నుండు నాకు రే
[3]లేమియు నిద్ర రా దతని నేడ్తెఱ మార్కొనఁ జాలునట్టివాఁ
డీమొన లేఁ డతం డలుక నెత్తినయాగద కాలదండ ము
ద్దామవిలాసుఁ డై కురుకదంబములో విహరింప కుండునే 185

తే. చిఱుతనాఁడును వాఁడు నాశిక్షఁ బోఁడు, వీరు చివ్వకుఁ జొత్తురు వైర మెత్తి
వానిచేఁ బీడ వడియును మాన రదియ, కాదె యీ భేదమున కెల్లఁ గారణంబు. 186

క. సమరమున [4]దైత్యదానవ,సమితియు నాతని కెదుర్వఁ జాలదు భుజయు
ద్ధమున జరాసంధుని నొక, నిమిషంబునఁ జంపె నొరులు నిలుతురె యెదురన్. 187

మ. బొమ లలక్ష ముడివడ్డ రౌద్ర[5]రస ముప్పొంగం దనర్వ భుజా
గ్రము లిం దెవ్వఁడు నాకు మా అనుచు శౌర్యస్ఫూర్తి శోభిల్ల దు
ర్దమలీలం గవియంగ భీముఁ గని ధైర్యం బేది కౌరవ్యసై
న్యము లంతంతఁ గలంగఁ బాఱినటు లై నా మోమునఁ ద్రేలెడిన్. 188

క. కరవాలము గద మొద లగు, పరికర మేమియును లేక బాహుబలమునం
గరిగతి నడరినను వృకో, దరునకు నొకఁ డెదుర నిలిచి [6]తలపడువాఁడే. 189

తే. ప్రళయకాలసముద్రముభంగిఁ బొంగి, కడు భయంకరుఁ డగుభీముఁ గడవనీఁద
వశమె నాపుత్త్రులకు విధివశము వొంది, యెదిరిఁ దమ్మునెఱుఁగరు మదముకతన. 190

క. చిచ్చునకుఁ దోడు గరువలి, వచ్చుగతిఁ భీముదుర్ని వారవిహారం
బచ్చుపడఁగఁ బ్రాపై వి,వ్వచ్చుఁడు వెస వచ్చుగాండివంబును దానున్. 191

వ. సంజయా వినుము నీ కున్నరూపు సెప్పెద. 192

---

1 గందుమనముల. 2 ప్రమాణము లందున్. 3 యేమియు...ద్ధామవిహారుఁ డై...వసియింప కుండునే. 4 దేవదానవ. 5 రసమూర్తిం...గదియంగ. 6 తప్పెడువాఁడే.

క. ఆయర్జునుమగఁటిమి కెన, యేయుగములఁ జూడ వినఁగ నెందును గలఁడే
నీయెదుర నాడినంతయుఁ, జేయుట కతఁ డోపు రిత్త సెప్పెడువాఁడే. 193

ఉ. [1]ఎక్కటిగాండివంబు సుతి కెక్కి వెలుంగుట మీఁదఁ గేశవుం
డక్కజ మైన తేజ మది యాసపడండు దనంత నర్జునుం
డొక్కఁడ వైరిసేనలకు నొట్టినమంట ప్రతాపమూర్తి లి
ట్లొక్కఁడఁ గూడె నిన్నిటిమహోగ్రపువేఁడిమి కోర్వ వచ్చునే. 194

క. దివిజదనుజసహితము లగు, భువనము లన్నిట మహేంద్ర[2]పుత్రుఁడు విజయో
త్సవలీలఁ గ్రీడ సల్పుం, దవులంబడఁ డెందు నత్యుదగ్రబలమునన్. 195

వ. అని పలికి వెండియు. 196

క. [3]కురుసేనఁ గదా గెలుచుట, కరము భరం బర్జునునకు గాండీవమునం
బెరిఁగినయమ్ములమంటల, దరికొని తెగఁ గాల్చినట్టిదయ యగుఁ జుమ్మీ. 197

వ. భీమార్జునులకొలందులు భీష్మద్రోణు లెటుంగునంతకంటె నెన్నఁ డెటుంగుదు రెఱింగియు మానుషంబు వాటించి సేన మొగంబున నిలుతురు కీర్తి వట్టి ప్రాణం బులు విడుతు రింతియ కాని చేయునది లే [4]దదియునుం గాక పౌత్రు లగుటయు శిష్యు లగుటయు గాంగేయునకు గురునకు సామాన్యం బగుటంజేసి రెండు దెఱంగుల వారికి వీ రొక్కరూప మనకడ నున్నతప్పునకు మనముందట నిలువ వలయు ననుం నింతమాత్రకుం గా వీరల కింత వలసె నేను [5]దైవాధీనతకతం బున బిడ్డల నొత్తి చెప్పను నియమింపనుం జాల మొదల విదురుం డే మని చాటి చెప్పె నది యంతయుం బాటిలె జూదంబునాఁటనుండియుఁ గురుజాతికిం జేటు మూఁడుట దోఁచు చుండు మందబుద్ధియు లోభోపహతుండును నయి దురభిలాషంబున దుర్యోధనుఁ డింత సేసెఁ గాలపర్యాయంబునఁ గౌరవు లకుఁ గడవరానియవస్థ వచ్చె సంజయా నే నేమి సేయుదు నెందుఁ జొత్తు నెద్ది దెరు వెవ్వరు శరణంబు వా రిరువురుఁ గలయంతటన పోయెనే విను మని మతియు ని ట్లనియె. 198

చ. అనుజులు నట్టివార ద్రుపదాదిసుహృజ్జను లెల్ల నంతకం
టెను బలవంతు లాహవపటిష్ఠుఁడు రాజు యుధిష్ఠిరుండు స
ద్వినయవివేకశీలముల విశ్రుతుఁ డాతఁడు బంధుభృత్యులం
దనకు వశంబు సేసికొనుదానికి నేర్చుఁ బ్రభుత్వసంపదన్. 199

ఆ. సత్యశౌచధర్మశాలి దయాపరుం, డట్టిధర్మపుత్రు నాక్రమింప
మనము దలఁచు నెల్ల మంటలో మిడుత లు,దగ్రవృత్తినుఱుకఁ దలఁచునట్లు.

---

1 ఎక్కడి (డ)...నొడ్డినమంట. 2 పుత్త్రుఁడు సమరో, త్సవలీలఁ. 3 కురుసేనలఁ దా గెలుచుట... తెగటార్చునట్టిదయ యగుఁ జుమ్మీ. 4 దదియంసు పౌత్రు లగు...మూఁడుటకుం జూచుచుండు...విపర్యయంబున. 5 వివేకదానములు.

వ. కావునఁ బాండవులతోడిభండనంబునఁ గులక్షయం బగుట దప్పదు శాంతిఁ
బొందుటయ మేలు మనవారల కది ప్రియం బగునేని దానికిఁ దగినయత్నంబు
నేనెద ననిన విని ధృతరాష్ట్రునకు సంజయుం డి ట్లనియె. 201

క. దేవర యానతియిచ్చిన, యీవాక్యము లెస్స నాఁడు నీవ యుపేక్షం
బో విడిచితి వింకను నీ, చే వత్తురు వార వీరిచే టొప్పుదురే. 202

వ. అది యెట్లంటేని. 203

క. వార దెస లొత్తికొనియు ధ, రారాజ్యం బిచ్చి [1]పోయి రా పోరా తా
రారణ్యపీడఁ బడియును, రారాజుం జెఱుకుఁ బొపరా మన మెఱుఁగన్. 204

వ. అట్టియెడ నైనను. 205

క. రావించి తగవుమై సంభావింపవ కాక నాఁడ పాండవు లలుకం
బో విడువరె మిగులుదురే, నీవచనంబులకుఁ బిలిచి నిలుపుము వారిన్. 206

దుర్యోధనుండు దండ్రితో స్వపక్షవీరుల సామర్థ్యంబు సెప్పుట

వ. అనిన విని దుర్యోధనుండు దండ్రి కి ట్లనియె. 207

చ. అడవులఁ గొండలం బడి మహాపద [2]రూ పఱి చన్నవారి ని
ప్పుడు కొని వచ్చి కృష్ణుఁ డొకప్రోవుగఁ గూటువమూఁకఁ గూర్చినం
బొడుతురె పాండునందనులు భూవర యేటికి నింతభీతి మా
కడిమియు లావు నీ వసదు గా గణుతింపకు గెల్తు మెమ్మెయిన్. 208

తే. పరశురాముని గెలిచినబల్లిదుండఁ, భీష్ముఁ డవనీశు లీతనిపేరు వినినఁ
బాఱు చుండుట యెఱుఁగవే పాండుపుత్ర, లనఁగ నెంతటివా రితం డలిగెనేని

క. కృపుఁడును గురుఁడు నయోనిజు, [3]లపరిమితభుజాబలాఢ్య లాహవకేళీ
నిపుణు లజేయులు వీరలు, కుపితాత్మకు లైన మాఱుకొనునే హరుఁడున్.

క. ఈశ్వరవరజనితుఁడు హరి, దశ్వత్థామ గలుగ మన కని వెఱి వేలా.
లైశ్వర్యధురంధరుఁ డీ, యశ్వత్థామ గలుగ మన కని వెఱి వేలా. 211

ఆ. సహజకుండలుండు శౌర్యధుర్యుఁడు సము,దీర్ణబాహుబలుఁడు గర్ణుఁ డిందుఁ
గలఁడు వీని కెదురు గలఁ [4]డని యెన్నుమా, ధర్మపుత్రపాల ధరణినాథ. 212

క. వినుము నరేశ్వర కర్ణుని, పెనుపు మహేంద్రుండు వచ్చి ప్రియమున శచికై
తను నర్థింపఁగ నిచ్చెను, గొను మని లోకంబు లెఱుఁగఁ గుండలయుగమున్.

వ. వీర లాధర్మపుత్రాదులచేతన కా దెవ్వరిచేతనుం జెడమి దెల్లంబు బాహ్లీక సోమ
దత్త భూరిశ్రవశ్శల్య సింధురాజ గాంధారరాజప్రభృతిమహావీరులు వీరలకం
బెను శక్తిసమగ్రులు దక్కటిరాజలోకంబును సహాయు లై వచ్చినవివిధ దే
శాధీశులును నాతోడిసుఖదుఃఖంబుల కియ్యకొని యగ్గలికమై నగ్గి నైన నుఱు

---

1పోయిరో పోరో. 2 రూపఱుతున్నవారి...డొకప్రోవుగఁ...మాకడిఁదియుఁ. 3 లప
రిమితమహానుభావు. 4 డెవ్వఁ డెన్నుమా.

కను సముద్రం బైన నీఁదను దెంపు సేసి పొంపిరి వోవుచున్నవారు గావునఁ
బాండవులకు మాదిక్కు దేఁటి చూడనుం గొలంది గా దనుమానింపకు
మిట్లునుం గాక మాకు నెవ్వరును లేక చుట్టంబులును జెలులును విడిచి తోడు
వచ్చినవారును విచ్చి పోయి భృత్యులును విరక్తులై వారిక పోటుమానుసులును
బంధుమిత్రసహాయులును బ్రజానురాగంబుసుం గలిగినట్టి దైన నది ప్రాప్త
కాలం బింతియ కాని యే మింక వారియడుగు లొత్తను బాఁటి పోవనుం జాల
మెల్లభంగుల [1]సమరంబు సేయుదుము తలపెట్టిన నాతలంచినట్లొండె వాసు
దేవుండు దలంచినట్లొండె నయ్యెడు నెట్లైన మే లింతవట్టును నిర్ణయం బని
పలికి మఱియు నిట్లనియె. 214

తే. కులములోఁ దలవం పగుకూడు గుడువఁ, బంపఁ జూచెద వొకళులఁ బఱతురట్టి
వారు పై నెత్తి వచ్చినఁ బోరి కోప, [2]మనిన ధృతిచేటు కాక పొందగునె చెపుమ.

క. నీవు బతిమాలి కొడుకుల, చావునకును జేటునకును జాలక యిమ్మై
వావిడిచి యఱచినం గడు, నేవపడరె జనులు నిన్ను నే మన నేర్తున్. 216

తే. [3]భీమసేనుని నీ వింతపెద్ద సేసి, పెక్కుభంగులఁ జెప్పితి యుక్కుగలఁడు
గదకు నేర్చునం చెంతయు బెదరె దతఁడు, నన్నుఁబోలమియేఱుఁగవేనరవరేణ్య.

మ. గద నాతో సరి మూఁడులోకముల నేఁ గానం జలం బెత్తి యు
న్నదుఁ డాభీముఁడు న న్ననిం దొడరిన న్వజ్రప్రహారంబు బె
ట్టిద మై తాఁకినఁ గూలుపర్వతముమాడ్కిం గుంభినిం గూల ద్రో
సెద నాకోర్కి గదా గదారణము వచ్చెం బెద్దకాలంబునన్. 218

ఆ. అతఁడు వడిన వెండి యాసేనఁ గొల్తల, సేయ నొకఁడు లేమి సిద్ధ మింత
యెఱిఁగి వెఱచికాదె యేనూళ్లగైనను, [4]దమకుఁ జాలు ననియె ధర్మసుతుఁడు.

వ. అర్జునుండు గలం డని తలంచితి వేని. 220

తే. కర్ణువడసినయాశ క్తి గలుగఁ బోర, బ్రదుక వచ్చునె నరునకు నదియుఁగాక
యతని భీష్మాదిరథికులయతులితాస్త్ర, మేయదివ్యబాణంబులు మ్రింగి కొనవె. 221

వ. దుశ్శాసన దుష్ప్రేహ దుర్ముఖ వివింశతి వికర్ణచిత్రసేనాదు లగునీకొడుకు లొకం
డొకండ జగంబు లెల్ల జయింపఁ జాలుదు రందఱు నొక్కమొగం బై త్రోచి
నడచిన సవ్యసాచి యొక్కఁడుండ కాఁడు పాండవుల నెల్ల నొక్కత్తున వైచి
కొననోపుదు రట్లునుం గాక మాకు నక్షౌహిణులు పదునొకండు వారికి నేడక్షౌ
హిణులు మాసైన్యంబు సారవంతంబు వారిబలంబు నిస్సారంబు వారు మ
మ్మెవ్విధంబున జయింప నోపుదు రీయెక్కువదక్కువలు విచారింపక [5]వలవనివెఱపు

---

1 సంగరంబు. 2 మయిన. 3 భీమసేనుని నెంతయుఁ బెద్దఁ జేసి...తట్టుక్కు గలఁడు.
4 దమకుఁ బోలు. 5 వలువని.

గట్టికొని ముక్కొరి వగచు చున్న వాఁడవు నిన్ను వగవ కుండ నుడుపం జాల
మంతియకాని తక్కెల్లపనులకుం జాలుదు మని పలికి సంజయుదెసఁ గనుంగొని
సుయోధనుం డి ట్లనియె. 222

క. నానా దేశంబులబలు,మానుసులం గూర్చికొని సమత్సరబుద్ధిం
Iదా నే మనియెడు నయ్యమ,సూనుం డాతని తెఱంగు సూతము చెపుమా. 223

వ. అనిన విని సంజయుం డి ట్లనియె 224

సంజయుఁడు దుర్యోధనునకు ధర్మరాజునిశ్చయం బెఱిఁగించుట.

ఉ. ఆతఁడు భండనం బనిన 2నార్చిన మూఁరెఁడు వేర్చు నెంతయుం
బ్రీతి వహించి తమ్ము లొకపెండ్లికిఁ బోయెడునట్లు యున్న వా
రా తెలి వెందునుం గలధె యందలినాయకు లెవ్వ డొక్కొ మా
చేతులతీఁట వుత్తు మనుచిత్తమ కాని చలింప రేమియున్. 225

తే. నరునిపాశుపతాదిబాణములపెంపు
భీముగదసొంపు నమ్మి యుద్దామలీలఁ
జెలఁగి వెఱి వేది యక్కడిబలము 3ముసురు
గవిసి యెపుడుఁ గయ్యమునకుఁ గాలుద్రవ్వ. 226

క. నావుడు నిది యా సంజయ, కై వారము నేనె దీవు కౌంతేయుల వా
రేవి రణసాధనమ్ములు, గా వెఱివక నడచువారు కౌరవులపయిన్. 227

వ. అనిన సుయోధనునకు సూతనందనుం డర్జునుదివ్యరథ శ్వేతాశ్వ కపిధ్వజ దేవ
దత్తంబులమహానుభావంబులు వేఱు వేఱ వర్ణించి చెప్పి యుధిష్ఠిర భీమ నకుల
సహదేవులయురదంబులు దురంగాదిపరికరంబు లిట్టిట్టి వని యేర్పడం బలికి విరాట
ద్రుపదాదులకు వలయునుపకరణంబులు గొఱంత లేమియు నెఱిఁగించిన ధృత
రాష్ట్రుం డిందుఁ గలబలుమానుసు లెవ్వరికి నసాధ్యులు వీరి సాధించుతెఱం
గూహించిరే యని యడిగిన నతనికి సంజయుం డి ట్లనియె. 228

సీ గంగాసుతుండు శిఖండిపా లతనికిఁ బ్రాపు మత్స్యేశ్వరుబలము గుంభ
భవుఁడు ధృష్టద్యుమ్ను పా లతనికిఁ దోడుపడు ద్రౌపదీపుత్రపంచకంబు
రారాజుఁ దమ్ములు మారుతిపాలు కుమారు లందఱు నభిమన్యుపాలు
శకునిసైంధవులు నశ్వత్థామకర్ణులు ద క్కొరుచేఁ బోనిదండిమగలు

ఆ. సవ్యసాచిపాలు సాత్యకిపా ల్కృత,వర్మ చేకితానవసుమతీశు
పాలు సోమదత్తుఁ డాలంబునకు నిట్లు, నిశ్చయించి రచట నృపవరేణ్య. 229

క. నకులుఁడు సహదేవుండును, శకుని నులూకాదిసుతుల సారస్వతులం
బ్రకటబలు లైన కాళిం,గకులను సమయించువారు కౌరవనాథా. 230

---

1 దా నే మనియెను. 2 నార్చుచు ; నార్చియుం మూఁరెఁడు లేచు...మనుచింతయ కాని తలంప రేమియన్. 3 ముసరు, గవిసి యిపుడు కయ్యమునకుఁ.

క. కేకయులు మనలఁ గలసిన, కేకయుల జయించువారు కృతపుణ్యుఁడు సు
శ్లోకుఁడు ధర్మతనూజుఁడు, లోకోత్తరు [1]శల్యుఁ దా గెలుచువాఁ డధిపా. 231

వ. అట్టిపలుకులసమయంబున నచ్చోటఁ గొందఱు జనంబులు ధర్మనందను నుద్దే
శించి. 232

క. ఇతఁ డెక్కడ మద్రమహీ,పతి యెక్కడ నితని కతఁడు పాటియె యసఁడుం
బ్రతివచనంబుల శల్యుని, యతిబలశౌర్యములు వారి కాతఁడ చెప్పెన్. 233

వ. ఇట్లు గాకయు నెవ్వరిమొగంబున నెవ్వరు వడిరి వారికి వార చాలి యుండు[2]వా
రని రివ్విధంబునఁ గ్రొవ్వు మిగిలి కొఱంత లేనితెగువం దేజరిల్లు చున్నవారు
నీకు నీకొడుకునకు నెయ్యది గర్జంబై తోఁచె నదియ చేయుం డనిన విని విచిత్ర
వీర్యతనయుం డిట్లనియె.

క. నాకొడుకుల కెక్కడిబ్రదు, కేకొలఁది దలంప నిప్పు డెన్నినవీరా
నీకంబు నోర్వఁబచ్చునె, [3]యీకూడినసై నికులకు నే మనువాఁడన్. 235

క. రాజు యుధిష్ఠిరుఁడై హరి, దా జయ [4]మొడఁగూర్ప నున్నఁ దలై నన్యము రా
రా జిట్లు సరకుసేయమి, నాజన్మము దుగిఖభాజనం బగుటఁ జుమీ. 236

క. నా కుడుప నేల వశ మగు, నీకూడినభూపతులకు నింతియకాలం
బై కడ చన్నది సంజయ, నీ కీవగ పేల యింక నిలుపుము పలుకుల్. 237

వ. అనిన విని దుర్యోధనుండు నిజజనకుతో ని ట్లనియె. 238

ఉ. ఏమును బాండునందనులు నేకకులంబునఁ బుట్టి యెక్కచో
నేమొకఁ డైనఁ జేసి గెడ నెప్పు చరించినయట్టివార ము
ద్దామబలంబు శౌర్యమును దర్పము వారిక కల్గి వార సం
గ్రామమునఁ జయింతు రనఁగా నొకనిశ్చయ మెట్లు గల్గెడున్. 239

ఉ. వారిని వారివారి నిటు వర్ణన సేసెదు గాని మమ్ము మా
వారిఁ దలంప విప్పుడమి వారికిఁ బాయను [5]మాకు నంతయుం
జేరను ముఁ సృజించె విధి సిద్ధము దీని నొకండు మాన్పఁగా
నేరఁ డకారణంబ మది నెవ్వగ లేటికిఁ బట్టుకొల్పఁగన్. 240

వ. అనిన విని సూతనందనునకు నంబికానందనుం డిట్లను నా[6]కొడు కున్మత్తప్రలా
పంబులు సేయు చున్నవాఁ డింతియ కాని సత్యధర్మనయపరాక్రమసహాయ
సంపన్ను లైనపాండవులఁ దనకు గెలువ వచ్చునే తాను బ్రబలుం డయినను
బెనఁకువ గీడ కాక మే లగునే యది య ట్లుండె నొక్కటి యడిగెద సంజయా
చెప్పుము. 241

---

1 శల్యు నని గెలుచు. 2 వార మని పూని రివ్వి; వారని పూని పలికి రివ్వి. 3 యీ కారవ సైనికులకు. 4 మొడఁగూర్పఁ గడఁగు. 5 మమ్ము...నెవ్వగ పేటికిఁ. 6 (కొడుకు రిత్తి) ప్రతాపం బులు వల్క చున్నవాఁడు; ప్రలాపంబుల వల్క చున్నవాఁడు.

క. సమరమునకుఁ బురికొల్పుచు, మముఁ దలఁచిన [1]నుల్లికుట్టుమాటలఁ దచ్చి
త్తము లుడికించుచుఁ బొండవ, సమితిం గడఁగించువా రచట నెవ్వరొకో. 242

క. నావుడు సంజయుఁ డి ట్లను, దేవా పాండవులయలుక ధృష్టద్యుమ్నుం
డే వెరవుమాట నైనను, నే వోసినయగ్నిభంగి [2]నిగుడం జేయున్. 243

వ. అతండు ధర్మతనయుతో నిట్లను గాంగేయకుంభసంభవాది మహావీరక్రూర
సత్త్వబహుళంబును గరిఘటాగిరికదంబకలితంబును దురంగనికరతరంగపరం
పరాఘోరంబు నగుకౌరవసేనాసముద్రంబునకు నే నొక్కచెలియలికట్టనై నిలి
చెద ననవుడు నయ్యుధిష్ఠిరుండు నీ వింతకుఁ జాలుట యెవ్వరు నెఱుంగరే
యెట్లును సంగరంబున మమ్ముద్ధరింపు మనియె నిట్లు గొనియాడిన నాతండు
నాదెసం గనుంగొని సంజయా మీవారల కెల్లనుం దెలియం జెప్పు మీశ్వ
రాదిదేవతలు సమకట్టినసవరణ గలయర్జునుచేత నిర్జింపంబడినయుత్కృష్టజాతు
లనేకు లగుట యెఱుంగుదుర కాదె మనుష్య లతని కెంతపెద్ద [3]యిట్టిజెట్టి
వెన్ను దన్ని చూడఁ గలవాఁడు గావున మముబోం ట్లెల్లఁ బోక పెనంగినం
బోరు భరం బైనం బ్రాణంబులపై వచ్చు నంతకంటెను బరమదయాపరుం డైన
పాండవాగ్రజుమఱువు సొచ్చి బ్రదుకుం డను మంత లంతలు దప్పులు సేసితి
మని తలంక వలవ దెంతలు సేసినను గౌంతేయపూర్వజుండు శాంతిసుధానిధి
యగుటంజేసి శరణు సొచ్చినం గాచు నని పలికె ననిన విని ధృతరాష్ట్రుండు
దుర్యోధనున కి ట్లనియె. 244

క. పరిజనులకు నీకును ని, ద్ధరలోన సగంబు సాలుఁ దక్కటిసగముం
గర ముచితంబుగఁ బొండవ, వరుఁ డగుధర్మజున కిచ్చి బ్రదుకుము నెమ్మిన్ 245

ధృతరాష్ట్రుఁడు దుర్యోధనునితో సంధి సేయు మని చెప్పుట.

చ. పెనఁకువ [4]నాక యేల మన పెద్దల కెవ్వరి కియ్యకోలు గా
దనుచితవృత్తి గాన గురుఁ డాదిగ నాప్తులు బంధుమిత్రులుఁ
గొనకొని పోరికిం జొర రకుంఠితతేజుఁడు ధర్మపుత్రుఁ డా
తనిఁ దగఁ గూడి మన్కి ప్రమదం బగుఁ గౌరవజాతి కెంతయున్. 246

వ. అని వెండియు. 247

క. కర్ణుండు రేఁచి పెట్టఁగ, దుర్ణయపరు లైనశకుని దుశ్శాసను లీ
నిర్ణయమె మే లనఁగ నీ, కర్ణములకు నించు నెట్లు కార్యవచనముల్. 248

వ. అనినఁ గటకటంబడి సుయోధనుం డి ట్లనియె. 249

క. నీచెప్పెడిపెద్దలు ద్రో,ణాచార్యులు మొదలుగాఁగ నని కొల్లనివా
రై చేరనివారిం గొని, యే చక్కంబెట్టువాఁడ నే బాండవులన్. 250

శా. రాధేయుండును దుస్ససేనుఁడును బోరం బ్రాపుగాఁ బాండవ

---

1 నుల్కుపుట్టుమాటలఁ, 2 నెగడం. 3 యెట్టిజెట్టి. 4 నాకకాదు...జాతి కింతకున్.

క్రోధజ్వాలల నార్తి నొండొకఁడు [1]నాకుం దోడె నీ వింక నన్
బాధం బెట్టకు వాఁడిసూది మొన మోపం జాలునంతైన నే
నీథాత్రీతల మీను వారలకు నాకే లింతసేగిం బడన్. 251

వ. అనిన గాంధారీవల్లభుం డతని కిట్లనియె. 252

ఆ. నీకు నంత వగవ నీపోవు తెరువునఁ, బోవువాఁ గాఁగఁ బూని యున్న
వారి కెల్ల నేను వగచెదఁ గయ్యంబు, వలవ [2]దుడుగు మయ్య చలముగొనక.

చ. ఉభయబలంబులుం బొగడ నుగ్రత భీముఁడు విస్ఫురద్గద
రభస మెలర్పఁ గుంభములు [3]ప్రయ్యఁగ ద్రేసిన నెత్తు రొల్కఁగా
నిభములపిండు గావిసెలయేఱులతోడినగంబులట్లు సం
క్షుభితము లై పయిం బఱవఁ జూచి తలంచెదు నాదువాక్యముల్. 254

చ. ఉఱక ధనంజయుండు వివిధోగ్రశరంబుల నొక్కమాత్ర నే
ర్తెఱ నుఱుమాడినం బుడమిఁ ద్రెళ్లిన నీదగుసైన్య మంతయుఁ
నఱకినఁ బడ్డఘోరవిపినంబువిధంబున నున్నఁ జూచి య
త్తఱి నయినం దలంపు [4]ముచితం బగునావచనంబుఁ బుత్రకా. 255

వ. అని పలికి యతనివలనం బలుకు గానక మనంబు [5]మరలం బెట్టికొని కొడు
కులు జయింప నోపుదురొకో యనునాస సంజయునిక్కమొగంబు సేసి పాం
డవ కౌరవపక్షంబులం గలవారి నడుగుచుం గొలంగులు దలపోయుచు నాత
నివచనంబులం దనవిచారంబులను బలాబలంబులు నిశ్చయించి పాండవేయు
లెక్క డవుట యెఱుంగుచుఁ గ్రమ్మఱ నాసూతపుత్రుతో లెక్కలు వెట్టుచుం
బోలించుచుఁ బెద్ద ప్రొద్దు వితర్కించి కౌంతేయులశక్తి దేవశక్తియు గాంధా
రేయులశక్తి మనుష్యశక్తిం గాఁ దెలిసినవాఁ డై యంబికానందనుండు నిజ
నందనునితో ని ట్లనియెఁ. 256

క. నరుఁ డగ్ని దేవుఁ దనకును, వరదునిఁ గాఁ గొలిచినాఁడు వానికిఁ గేతు
స్ఫురణం బొదిగఁ గలసం,గరపరికర మెల్ల నతఁడు గావించె [6]దయన్. 257

వ. అదియునుం గాక ధర్మదేవతయు వాయుదేవుండును వాసవుండును నాశ్విను
లును వారలకుఁ బొండురాజుతోడివారలు వారి నొకకీడునం బొరయకుండ
రక్షింతురు గావున భీష్మద్రోణప్రముఖులకుఁ బొండవులం బరిభవింప రామి
దెల్లంబు. 258

క. దేవత లేటికిఁ బార్థుఁడు, దేవసముఁడు గాఁడె వాఁడు దివిజులచేతం
బోవనిదైత్యులఁ జంపఁడె, యీవును నీవారు నతని నెఱుఁగరె చెపుమా. 259

వ. కౌరవులకు వచ్చినయిమ్మహాభయంబునకుఁ బ్రతీకారంబు శాంతిం గడచినయది
లే దెన్నిభంగులం జూచినఁ గయ్యం బుడుగుటయ మనకుం గర్తవ్యం బై

---

1 నానుం బ్రాపె...నా కే లంతసేగిం. 2 దుడగ వయ్య చలము మాని. 3 ప్రయ్యఁగ మోదిన. 4 ముచితంబుగ. 5 మొగుడం...ట్టుచుఁ జాలించుచుఁ. 6 దగన్.

యున్న యది యుపశమింప వయ్య దీర్ఘవైరంబు వలవ దనినఁ దండ్రికిఁ గొడు
కి ట్లనియె.

క. దేవత లర్జునునకుఁ దో,డై వత్తు రనంగ వలవ దది యె ట్లనినఁ
దేవత్వము రాగద్వే,షావేశము లేమిఁ గాదె యైనది మొదలన్. 261

వ. కావున వా రొకళ్లవారుం గా రట్లుం గాక పక్షపాతు లై పూని వత్తురయేని
నది దేవత్వంబు గా దట్టిదేవత్వంబున నర్జునుండును సురక్షితుండు గానేరఁడు
నీకు నాపనికిఁ జింత వలవ దని పలికి వెండియు ని ట్లనుఁ బెఱిగి వచ్చుకార్చిచ్చు
నుడుపను బాషాణవర్షంబు వారింపను మహావాయువు నిలుపను నీళ్లు గట్టిగా
నభిమంత్రించి వానిపైఁ గరితురగాదుల నడపింపను నాసేన నడచునప్పుడు
వలసినచోట జలంబు లుత్పాదింపను జాలుదు సింహశరభశార్దూలభూతబే
తాళాదిక్రూరసత్త్వసంరంభస్తంభనప్రకారం బెఱుంగుదు మిత్రశత్రువిష
యంబు లైనశుభాశుభంబులు వలయుభంగి నావహింప నేర్తు మఱియు
నానావిధసిద్ధి[1]ప్రదంబు లగుమంత్రధ్యానాద్యనుష్ఠానంబుల నాకుం గొఱంత
లేదు నీచెప్పినయగ్నిప్రముఖదేవతలం బ్రసన్ను లగునట్లుగా నారాధించిన
వాఁడ వారికి నాకుం బోలె మహానుభావంబు గలిగినఁ బదుమూఁడు వత్స
రంబు లబ్బంగి నిడుములం బడుదురె వినుము చెప్పెద. 262

దుర్యోధనుఁడు తండ్రితోఁ దనబలపరాక్రమంబు చెప్పుట

క. ఏ నలిగిన వారిని సుర, లైనను రక్షింప నోప రమరు లలిగినం
బూని చెడ కుండఁ గాతును, మానవు లొక[2]సరకె నాకు మనుజాధీశా. 263

తే. గర్వమున నాడుమాటలు గాఁ దలంప, వలవ దిది యెల్ల నిక్కంబు వసుమతీశ
నన్ను నేఁ జెప్పికొందునే యెన్నఁడైన,నాత్మసంస్తుతి పౌరుషం బగునె చెపుమ. 264

వ. ధర్మతనయాదిపాండవేయులును ద్రుపదాదిపాంచాలురును విరటాదిమాత్స్య
లును వాసుదేవాదియాదవులును మఱియునుం గేకయ పాండ్య మాగధ
చైద్యప్రముఖనిఖిలదండనాయకులును నాబారింబడి మున్నీరు సొచ్చినయేఱు
లచందంబున నడంగిపోవుట యవధరించెదు గాక వారెల్లఁ దేజోధైర్యపరా
క్రమోపాయవిచారవివేకంబుల నాయెత్తువత్తురె పితామహద్రోణకృపాశ్వత్థా
మలు శస్త్రాస్త్రవిషయంబుగా నేమేమి యెఱుంగుదు రెంతెంత నేర్తు రది
యెల్ల నెఱుంగుదు నంతయు నేర్తు నని పలికి యందఱు వెఱఁగుపడి యుం
డం దాను సంజయుతో సంగరంబు తెఱంగు నాలోచనంబుగాఁ బొండవుల
దెస మాట లాడుచుండఁ గర్ణుండు ధృతరాష్ట్రుం గైకొనక థార్తరాష్ట్రునకుం
బ్రియంబుగా ని ట్లనియె. 265

క. గురునలుక నాకు నస్త్ర,స్ఫురణ మెడలె నంద్రు జనులు బొం కది పూజా
పరతమెయి నమ్ముసీశ్వరు, కరుణ [3]గొఱలి మగుడఁ బడయఁ గాంచితిఁ బ్రీతిన్.

---

1 ప్రకరణంబు లగు. 2 సరియె. 3 వడసి.

ఉ. కావున నస్త్రశస్త్రము లఖండితసంపద [1]నొంది యుండు దే
వావలి కైన నన్నుఁ జెనయఁ భర మేఁ గలుగంగ నర్జునుం
డే విడిపించు మేదిని గడిందిమగంటిమి యుల్లసిల్లఁగా
నీవు బలంబు మెచ్చ నని నిల్చెద గెల్చెదఁ బాండవేయులన్. 267

శా. గాంగేయాదులు [2]నీకడఁ నిలిచి వేడ్కఁం జూడఁ గా సర్వసే
నాంగాంగంబులమీఁద గాలియును జిట్టాడంగ నీ కేను వీఁ
కం గొంతేయులఁ దాఁకి తత్తనువు లుగ్రస్ఫారబాణాలిఁ గూ
లం గోదండవిలాసముల్ మెఱయ లీలం బోరఁ గ్రీడించెదన్. 268

వ. అనిన విని యిననందసునకు మందాకినీనందసుం డిట్లనియె. 269

క. కాలుఁడు ప్రేరేపఁగ నిటు, ప్రేలినయంతటన నిన్నుఁ బెద్దగఁ దలఁపం
బోలునె మాకును నుడుగుము, చాలుదు నీ వెల్లపనులు సాధింపంగన్. 270

ఉ. కూలెడువారు పాండవులు ఘోరఫుఁబోర నొకండొకండ యీ
చాలెడువార లెల్ల మును చావఁ గ్రమంబున నేన లన్నియుం
గూలఁగఁ గౌరవుల్ పిదపఁ గూలుదు రింతియ కాక నోరిచే
కేల వృథాభిమానమున నిన్నియుఁ బ్రేలెదు సూతనందనా. 271

తే. దివిజపతి నీకు నిచ్చినశక్తి
చేతఁ గవ్వడి వడు నని చూతువేని
వాసుదేవునిచే నది [3]వ్రయ్య లయ్యఁ
దునియ లయ్యను బొడి యయ్యఁ దొరఁగు ధరణి. 272

క. సర్పముఖశరము గల దను, దర్పంబునఁ గ్రీడిఁ దొడరఁ దలఁపకు హరిపెం
పేర్పడఁగ నదియ కా దట, తీర్పవలయువాని నెల్లఁ దీర్చు నరునకై. 273

వ. అని పలికి ధృతరాష్ట్రునితో ని ట్లనియె. 274

క. జ్ఞాతులు దమలోఁ బొందినఁ, [4]జేతోమోదమునవెలిఁగి చెలు వొందుదు ర
న్నీతిం బాసిన విగతవి,భూతిం గడకొఅవులట్ల పొగయుదు రధిపా. 275

వ. కావునఁ దమలో విరోధం బొప్పదు సంభాషణసహభోజనాదిసత్కారంబులను
సవినయవర్తనంబులను బ్రీతు లైనజ్ఞాతు లిహపరార్థసాధకు లగుదు రని చెప్పి
వెండియు. 276

క. విను మే నొకశైలమునకు, మును భూసురవర్గసహితముగ నొకపనికిం
జనునెడఁ జన రానితటం,బున నొకజు న్నుండె దానిఁ బొగడిరి తజ్జ్ఞుల్. 277

తే. దీని తేనియఁ ద్రావినమానవులకు

---

1 నొంది యుండ దే. 2 నాకడఁ. 3 దివ్యశక్తి...చెప్పెదేని. 4 చేతోమోదంబు నెరిఁగి...పొలయుదు.

జరయు రుజయును డప్పియుఁ జావుఁ గలుగ
దనఁగఁ గొందఱు బోయలు విని కడంగి
యుఱక మొఱకులై [1]చఱిఁ బడ నుఱికి రపుడు. 278

వ. ఇ ట్లుఱికి మృతిం బొంది రట్లపోలె నవినీతు లై ననీకొడుకులు పుడమియొల్లను దార యేలుతీపుఁ జూచెదరు గాని తమపాలిసిపోవుటం గానరు వీర లర్జును తోడం బెనంగి [2]మానప్రాణంబులు దక్కించుకొనువారు యట్లుంగాక సమ బలు లైననుం గయ్యంబునఁ గదా వీ రౌదురు వా రౌదు రనవచ్చు నది యేల నీలోనికి ధర్మనందనుం దెచ్చికొనుటయ నీకుం గర్తవ్యం బనిన బాహ్లీకుండు ధార్తరాష్ట్రున కి ట్లనియె. 279

క. కనుబ్రమసిన తెరువరి తన, కనపాయం బైనమార్గ మరసి తగ నెఱిం
గినవారు సెప్పఁగాఁ గై, కొననికరణిఁ దగినవెంటకుం జొర వకటా. 280

వ. అనిన వైచిత్రవీర్యుండు దురోధనున కి ట్లనియె. 231

మ. కొడుకా యే నెటు లట్ల బాహ్లీకుఁడు నీకుం గూర్చు భీష్ముండు నీ
యెడ సన్నేహుఁడు వీరిమాట విను మే మిూమువ్వుర మన్నగల్
వడయంగాఁ దగునట్టివారము నినుం బ్రార్థించెద ధర్మజ్ఞ
విడువంగాఁ దగ దిమ్ము వారలకు సుర్విం బాలు నెమ్మిం దగన్. 282

క. అనినను వెండియు నొడఁబా, టునకుఁ జొరనిదానికిం గొడుకుతోడఁ గడుం
గినిసి ధరణీశ్వరుం డి, ట్లనుఁ గొలువున నున్న [3]వార లందఱు వినఁగన్. 283

తే. [4]బవరములు గావె విఱిగిన బార సాఁప, వచ్చునే యొక్కరుండ విల్వచ్చుఁడడరి
పసుల బెట్టించునపుడు నీబలము విఱుగ, దయ్యనే నీవుఁ గర్ణుండు నచట లేరె. 284

వ. అని రాధేయుదిక్కు మొగంబై మఱియు ని ట్లనియె. 285

ఆ. నాఁటికొలఁది గాదు నారాయణుఁడు నొగ, లెక్కఁ గెలన భీముఁ డేచి నడవ
ననుజతనుజసహితుఁడై వచ్చువిల్వచ్చు, మార్కొనంగ వశమె మనకుఁ గర్ణ. 286

చ. [5]బలమును దర్పముఁ మెఱయ బంటుతనంబున నీవు పాండవే
యుల నని మార్కొనం గడఁగు టొప్పెడుతెం పగుఁ జచ్చి శుద్ధుఁ డై
పలుకులు మాన్పు భృత్యుఁ డనుపాటి దలంచెద విట్లు మేలె య
చ్చలమున నీసు యోధనునిచావున కోర్చుట గాదె యెంతయున్. 287

వ. అనిన విని కానీనుండు సంక్షుభితమానసుం డై నివి యెల్ల ని ట్లయ్య నిట్లుం గాక [6]తక్కినయది య ట్లుండె నదీసూనుండు నన్ను నిరాకరించి పలికినపలు కులఫలం బనుభవించుం గాక యని యతనినుద్దేశించి యి ట్లనియె. 288

---

1 చటి దిగ నుటికి రపుడు. చటిలోని కుటికి రపుడు 2 తమ. 3 రాజు లందఱు 4 బరవసము గాదె...బట్టించు. 5 బలమియం...తెంపున...పాడి. 6 తక్కినప్పటి కది యట్లుం డె...నిరాకరించినఫలం.

కర్ణుఁడు భీష్మునిపై రోషముచేత నస్త్రసన్న్యాసంబు సేయుట.

తే. నీకు నాలావుతోడ్పాటు లేక యుండ, వలయు నీతెగునంతకుఁ గలన నిలువ
నాయుధంబులు విడిచితి నంతమీఁద, [1]మెఱసి బలవిక్రమంబులు నెఱపువాఁడ.

వ. అని శస్త్రసన్న్యాసంబు చేసి కొలువున నిలువ నొల్లక దిగ్గన లేచి పోయె నట్టి యెడ శాంతనవుండు నవ్వుచు దుర్యోధనునితో ని ట్లనియె. 290

క. అంతకుఁ జాలఁడె కర్ణుం, డింతకు మును బాస యిచ్చి యెన్నఁడు బొంకం
డింతటివానిసి యలిగినఁ, గౌంతేయుల కెట్లు బ్రదుకఁ గా వచ్చుననిన్. 291

క. అని వెండియు ని ట్లను నా, తని మాటల కెట్లు [2]గడఁగి ధర్మతనయుతో
నని నేయక తక్కువు నీ, వనుమానము వాయఁ జూడు మతనిని నన్నున్. 292

వ. ఏను బాహ్లికద్రోణప్రముఖులు గనుంగొనుచుండఁ బ్రతిపీరుల ననేకసహస్రం
బుల సమయించెదఁ బిదప రాధేయుఁరణంబునుం జూచెదవు గాక యనిన విని
దుర్యోధనుండు గర్ణపక్షపాతియు నవినీతుండును నగుటంజేసి సహింపక పితా
మహుతో ని ట్లనియె. 293

చ. ఎఱిఁగి యెఱింగి యొండె మది నేది యెఱుంగక యొండె నెవ్డు నం
దఱు వినఁ బాండునందనులు దర్పితు లై యని గెల్తు రందు ముం
దఱి నిను బాహ్లికున్ గురునిఁ దక్కటివారిని నమ్మి యేను నే
ర్తెఱ నని సేయఁ బూనితిఁ గడింది[3]మగంటిమి తోడు సాలదే. 294

ఉ. కర్ణుఁడు దుస్ససేనుఁడును గల్గఁగ నా కొరు లేల సద్భటా
కీర్ణవిరోధిసైన్యముల గెల్వఁగఁ జాలుదు మేమ మాకు నీ
యర్ణవవేష్టితక్షితి యనర్గళవిక్రమ మొప్ప దక్కు మా
నిర్ణయ మెల్ల నిట్టి [4]దవినీతియొ నీతియొ చూడుమీ తుదిన్. 295

క. అనుపలుకులకు విషాదము, దనుకఁగ ధృతరాష్ట్రవిభుఁడు దననందను నే
మనియుం బలుకఁగఁ జాలక, [5]వెనుఁబొటున నిట్టు లనియె విదురునితోడన్. 296

తే. మృత్యుపాశోప[6]హతుఁ డయ్యె మీఁదు లేక
సూతనందనుతోఁ గూడి నాతనూజుఁ
డకట నాశంబుఁ బొందువాఁ డయ్యె మనకు
నింకఁ జేయంగ నగుపని యెద్ది చెపుమ. 297

వ. అనిన విని విదురుం డతని కి ట్లను మనవారలు మున్ను దుర్బలులు తమలోనం
బెనంకువ లయి విరసవచనంబు లాడుచు నింతలు వుట్టించుట యిది యర్జును
నకుఁ గార్యం బింతియకాక యే మనువారము వారలు బంధుమిత్రసహాయు
లుం దారును నొక్కతలంపువారలయియున్న వారు పలవనియీవెంగలిమాటలు

---

1 నిలిచి బల. 2 ధర్మతనయునితోడ. 3 మగంటిమి యుల్లసిల్లదే. 4 దవినీతియొ... తుదిన్. 5 వినుఁబాటున. 6 నిహతుఁ డై మీఁ దెఱుఁగక.

విడిచి పాండవులం బిలువం బనిచి తగవు నడపుట దక్క మనకుఁ జేయం దగుపని
వేఱొండు గలుగునే యని చెప్పిన ధృతరాష్ట్రుండు సంజయుఁ జెప్పినకార్యవచనం
బులకొఱంత వినం గలవాఁ డై యతనిదిక్కు మొగంబు సేసి. 298

క. మును వరుసతోడఁ దన[1]తలఁ,చినయన్నియు నీవు వినఁగఁ జెప్పి తగవుమై
నిను వీడుకొల్పునెడ న,ర్జునుఁ డే మని నిశ్చయించెఁ జూతము చెపుమా. 299

క. అని యడిగిన సంజయుఁ డి, ట్లనుఁ [2]దుదిఁ బార్థుండు నిశ్చయము సేసి సుయో
ధనుతో నిందలిపెద్దలు, వినఁగా నను మన్నపలుకు వినుము నరేంద్రా. 300

మ. కురువంశోత్తముఁ డైనధర్మజుఁడు నాకుం దండ్రిపా లీఁ దగున్
ధరలో సామని తాన పల్క వినియుక్త దర్పంబుమై నీక త
క్కిరఁజేసిం [3]జటులాస్త్రదీయవిశిఖాగ్ని జ్వాలలం దాహమా
వరుసం బెట్టుదు ధార్తరాష్ట్రతతి నైశ్వర్యం బవార్యంబుగన్. 301

వ. అని పలికి కౌఁగిలించికొని భూషణాంబరాదికమనీయవస్తువు లొసంగిన నేనునుం
బాండవులను వాసుదేవుని సవినయంబున వీడ్కొని యింతవట్టును దేవరకు
నెఱిఁగింప వేగంబ వచ్చితి ననిన నమ్మాటలు దురోదనుం డాదరింపక పెడచెవు
లం బెట్టి ధృతరాష్ట్రుండును ఱిచ్చవడి యూర కుండె నప్పు డయ్యరువురపాలను
సంజయుం డొక్కరుండు దక్క నయాస్థానంబున నున్నసమస్తజనంబులును
దిగన లేచి తమతమనివాసంబులకుం బోయిరి తదనంతరంబ. 302

క. తనుజవశవర్తి యగున,మ్మనుజేంద్రుఁడు దనసుతుండు మర్దింపఁగ నో
పునొ యనిఁ బాండుతనూజుల, ననుమతి [4]సంజయునితోడ నాడె దురాశన్. 303

సీ. ఈరెండు [5]వీళులతారతమ్యంబులు నెఱుఁగుదు పోరైన నెవ్వరోర్తు
రిది నిశ్చయింతమే యెందు నుపాయంబుఁ బౌరుషంబును గలవారు గలరు
చూతము చెపు మన్న సూతనందనుఁడు న న్నడిగెద వే నొంటి యడుగవలదు
మీాయయ్య సాత్యవతేయుఁ డీయెడకు వేంచేయునట్లుగ భక్తిఁ జేసి తలఁపు
తే. పిలువఁ బంపు గాంధారి వారలు వినీతి, రతులు నిశ్చయవిదులు ధర్మజ్ఞచిత్తు
లుల్లమున నీ కసూయాదు లొదవెనేని, పూని మాన్పంగ నేర్తురు మానవేంద్ర.

కృష్ణద్వైపాయనుఁడు ధృతరాష్ట్రునియొద్దకు వచ్చుట

వ. అనినవిని యంబికానందనుం డట్ల కాక యని యొకకంచుకిం బిలిచి వానిం బుచ్చి
గాంధారిరావించి [6]సద్భక్తితాత్పర్యంబునఁ గృష్ణద్వైపాయనమహాముని దలం
చిన దివ్యబోధమహనీయుం డైనమహాత్ముండు విజయంచేయుటయు నందఱు

---

1 వల,చిన. 2 మదిఁ...నందఱు పెద్దలు. 3 జటులాస్త్రశస్త్రవిశిఖా...నైశ్వర్యంబుతోఁ గూడఁగాఁ. 4 సంజయున కిట్టు లనియెం దురాశన్. 5 వీళ్లుల ; వీడుల...డిందులకు వేం...పిలువఁ బంపుఁడు గాంధారి ప్రియముతోడ, నిశ్చయింతురు ధర్మవి (సు) నీతు లగుచు, నుల్లమున...వాని మాన్పం ; దాని మాన్పం. 6 సద్భక్తి.

దండప్రణామంబులు సేసి సమున్న తాసనంబున నునిచి యర్ఘ్యపాద్యాదివిధులం
బూజించి యున్నసమయంబున ధృతరాష్ట్రుండు విన్నపంబు సేయక మున్న
యమ్మహాపురుషుండు ధృతరాష్ట్ర సంజయులచిత్తవృత్తులు దాన యెఱింగినవాఁ
డగుటంజేసి సంజయువలనఁ బ్రసన్నదృష్టి నవలోకించి యతని కిట్లనియె 305

క. నీవు సమస్తము నెఱుంగుదు, గావున [1]నీకూన కుండఁ గాఁ దగదు ధరి
త్రీవల్లభుఁ డడిగినపని, యీవిధ మని తెలియఁ బలుకు మేను వినంగన్. 306

వ. అనినఁ బ్రసాదం బని సంజయుండు ధృతరాష్ట్రున కిట్లనియె 307

క. ఆసేనకు నీసేనకు, వాసి యడిగె దీవు నన్ను వసుదేవసుతుం
డాసేనఁ గలఁడు తత్సము, [2]నీసేనం జూపుమా నరేశ్వర నాకున్. 308

వ. వాసుదేవుం డెట్టివాఁ డని యడిగెదేనిం జెప్పెద. 309

చ. జగముల నన్నిటిం దనవశంబుగఁ జేసినవీరు భంగమున్
బగయు లలాటలోచనుఁడు [3]వాపఁగఁ బేర్చినయట్టిబాణు నొ
క్కఁగడియలోన గర్వ మడఁగం బఱిమార్చె సురేంద్రకల్పకం
బు గరములీలఁ దెచ్చె హరిభూరిపరాక్రమ సుప్రసిద్ధమే 310

ఆ. అధికదుష్కరంబు లైనకార్యంబులు, క్రీడవోలె [4]జేయుఁ గేశవుండు
వినుమతండు పార్థు నెనసి యేకార్థుఁ డై, యుంషుఁ బూర్వభవసఖుండుగాన. 311

వ. అట్టివాసుదేవునిచక్రంబు నిజమాయాబలంబునఁ బాండవుల సర్వసమరసాధనం
బులయందును సూక్ష్మరూపవ్యాపియై నిలిచి వారికి విజయం బొసంగుచుండు
నని చెప్పి మఱియు నిట్లనియె. 312

క. పలుమఱుఁ [6]బాండుతనూజుల, కొలఁది వితర్కించెదవు నిగూఢం బది యేఁ
దెలియం బలికెద వారికి, బలమును సత్త్వంబు హరియ పార్థివముఖ్యా. 313

వ. హరిమహత్త్వంబు విన్నవించెద నవధరింపుము. 314

క. ఒకతల సమస్తజగములు, నొకఁడ జనార్దనుఁడు నిలిచి యొకతల యైనన్
సకలము నసార మాతం, డొకరునిసారంబ చాల నుత్కృష్ట మగున్. 315

క. తలఁపునన వాసుదేవుఁడు, గలిగింపను నిలుప నడఁప గా నోపు జగం
బుల మఱియును గ్రీడార్థము, పలు[7]వోకలఁ బుచ్చుచుండుఁ బౌరవనాథా. 316

క. ఎక్కడ నడచును సత్యం, బెక్కడ ధర్మంబు వరఁగు నెక్కడఁ గలుగుం
జక్కటి నిలుచుం గృష్ణుం, డక్కడ నతఁ డున్నకడన యగు జయ మధిపా. 317

సీ. పురుషోత్తముం డెల్లభువనంబులును దాన యఖిలభూతాత్మకుం డై విహార
లీల విచేష్టించు నీలోకముల మాయ దొట్టి యొక్కకిమరి పుట్టి పెరిఁగి
కర్తానుచరణముల్ గైకొని వర్తించు శిష్టరక్షణమును దుష్టనిగ్ర

---

1 నీ పూర కుండఁ గాఁ జనదు. 2 మీసేనం. 3 ప్రాపు నేర్చిన. 4 జేసెఁ గేశవుండు..., యేకాత్మఁ డై. ఏ వ్యక్తి యై. 6 కుంతీపుత్రుల. 7 పోకలఁ బోవుచుండుఁ.

హంబును దనపను లగుటఁ బాండవుల నెపం బిడుకొని ధర్మబాహ్యు లైన
తే. నీతనూజుల [1]నిక్కమ నిగ్రహింపఁ, దలఁచినాఁ డమ్మహాత్ముండు దథ్య మతని
నిట్టిచందంబువాఁ డని యెఱిఁగి యెవ్వ, రాశ్రయింతురు బ్రదుకుదు రట్టివారు.
క. అనవుడు [2]ధృతరాష్ట్రుఁడు వి,ష్ణుని నే నెఱుఁగనివిధంబునుం దెలియఁగ నీ
కని యున్న తెఱఁగుఁ జెప్పుమ, యనుటయు సూతసుతుఁ డిట్టులను నాతనితోన్.
వ. విద్యయు నవిద్యయు ననఁగా రెండు గల వవిద్యాదూషితుం డై తమోగ్రస్తుం
డైనవాఁడు విష్ణు నెఱుంగఁడు విద్యాసంపన్నుం డెఱుంగు ననిన విద్య యను
నది యెట్టిది యెద్దాన నీవాసర్వేశ్వరు నెఱింగితి దాని నవిద్య యెట్టిది దానిని
జెప్పు మనుటయు, నాంబికేయునకు సంజయుం డి ట్లనియె సాత్త్వికరాజసతామస
వికారంబుల త్రిప్పులం బడక ధర్మం బాచరించుచు భావశుద్ధి గలిగి యుండుదు
దీన నే నచ్యుతు నెఱుంగుదు విద్య యిట్టిది నీకునుం ద క్కెవ్వరికైనను నతని
నెఱుంగుటకు నిదియ తెరు విట్టిది గానివిధం బవిద్య యని చెప్పిన నతండు
నిజనందనున కి ట్లనియె. 320
క. మన కాప్తుఁడు సంజయుఁ డీ,తనియుపదేశంబు వట్టి ధర్మమున ముకుం
దుని [3]నాశ్రయింప వయ్య య,తనిఁ జొచ్చిన బ్రదుకు దీవుఁ దమ్ములుసుతులున్.
చ. అనిన సుయోధనుండు దమయయ్యకు ని ట్లను నిజ్జగంబు ల
న్నిని నొకపెట్ట మ్రింగినను నెట్టన సర్వము [4]గాచె నేనియు
న్వీనుము ముకుందుఁ డర్జునునినెచ్చెలి నాఁ జెవులార వించు నిం
క నతని నొక్కబొమునకుఁ గా ధృతిపెం పఱు నాశ్రయింతునే. 324
తే. అనిన గాంధారి కి ట్లను జనవిభుండు, నీతనూజుండు దుర్మాని నీతిబాహ్యుఁ
డుద్ధతుం డీసుమాని నాబుద్ధి వినఁడు, వీఁడు సెడుఁగాని బ్రదుకంగ లేఁడుసుమ్ము.
ఉ. నావుడుఁ దల్లి యిట్టు లను నందనుతో నిది యేల యాయువు
శ్రీవిభవంబులఁ మము నశేషసుహృజ్జనులం దొఱంగఁగా
నీవు గడంగె దిట్టియవినీతులునుం గలరే వృకోదరుం
డై విధి సంపఁగా నొరుల కాఁగఁగ వచ్చునె యింక బుత్రకా. 324
వ. అనియె నట్టియెడం గృష్ణద్వైపాయనుండు ధృతరాష్ట్రున కి ట్లనుఁ గృష్ణుండు
నీకుం గూర్చు నీవుం బరమాప్తుం డైనసంజయు నతనిపాలికిం బుచ్చి తది లెస్స
కార్యంబయ్యె వీఁడును నిమ్మహానుభావుమహనీయ ప్రభావం బున్నరూ పెఱుంగు
వీనిబుద్ధి విని యద్దేవు నాశ్రయింపు మతం డేకాగ్రచిత్తుఁడై యారాధించిసవా

---

1 నొక్క మై...దథ్య మరయ. 2 ధృతరాష్ట్రు డి,ట్లను కృష్ణుని నే నెఱుంగ నగువిధమున నీ; వి,ష్ణుని నెఱుఁగువిధంబు తెలియఁబన్నది తెలియం, గనియెడు తెఱంగు చెపుమా...సంజయుఁడు నిట్టు లను. 3 ప్రీతి నాశ్రయింపు మ,తనిఁ బొందిన, గ్రాచె నేనియుఁ; గ్రాఁగె నేనియుఁ... డర్జునుని నెంచఁగ నాఁ జెవులార...బొమునకు గా. ల్ మానఁడు,

రికిఁ జేరువ యగుఁ గామక్రోధోపహతు లై తమతమధనంబులఁ దృప్తులు గాక యన్యాయంబున వర్తించువారలకు దూరం బై యుండు నెల్లభంగుల నాతనిం జొచ్చి బ్రదుకు మనినం బ్రసాదం బట్ల చేయుదు నని విచిత్రవీర్యనందనుండు సూతనందనునితో నవ్వాసుదేవునామనిర్వచనంబు నాకుఁ దేటపడం దెలిపి యతనిం బొందునుపాయం బుపదేశింపవే యని యడిగిన. 325

తే. ఎల్లయందును దా వసియించు నెల్ల
యదియుఁ దనయందు వసియించు టంద్రు వాసు
దేవుఁ డనుపేరి కర్థంబు దెల్ల మింత
యెఱుఁగుజనులందుఁ దగ వసియించు శుభము. 326

తే. అతనిఁ బొందునుపాయంబు నంతరంగ,నిగ్రహమ కాఁగ నార్యు లనుగ్రహింతు
రోపి చిత్తవికారంబు లుడిపి యేక,బుద్ధిఁ గొలువఁ బ్రసన్నతఁ బొందు నతఁడు.

వ. నీవును బలుబుద్ధి లుడిగి గోవిందు నాశ్రయింపు మనినం బ్రజ్ఞాచక్షుం డిట్లనియె.

క. నాకు నయనేంద్రియము గతి, లే కుండుట [1]కంతవగపు లే దఖిలమనో
జ్ఞాకారుఁ డైనహరి నా,లోకింపం గానమికిఁ గలుగు వగ పెపుడున్. 329

ఉ. ఆతనిఁ గన్ను లారఁగ నహర్నిశముం గనుఁగొంచు నుండువా
రేతప మాచరించిరొ యుపేంద్రుని [2]నాశ్రితవత్సలుఁ వినీ
ర్ధూతకలంకు ధర్మనిరతుం గరుణాకరు సర్వలోకవి
ఖ్యాతుఁ బవిత్రమూర్తి శరణాగతరక్షకు నాశ్రయించెదన్. 330

వ. అని పలికి పరమశాంతుం డై పారాశర్యు నుద్దేశించి దేవా యేను వాసుదేవుని [3]శరణు సొచ్చి బ్రదుకువాఁడ ననుచుఁ గృతాంజలి యగుటయు వ్యాసమహా మునియు నాశీర్వాదంబుసేసి యంతర్హితుం డయ్యెఁ గౌరవేశ్వరుండును దురోదర ధనసంజయుల నిజనివాసంబులకుం బోవం బనిచి తానును గాంధారియు నభ్యంతరమందిరంబున కరిగి యుచితవ్యాపారంబులం బ్రవర్తిల్లుచు నుండె నని చెప్పిన విని పదంపడి పుట్టినవిశేషంబు లెట్టి వని యడిగిన. 331

శా. నిత్యానిత్యవివేకవై భవసమున్నిద్రాంతరంగస్ఫుట
ప్రత్యక్షా పరమేశ [4]విశ్వజగదాధార్యా మహానంతచి
త్సత్యానందవిభుస్వభావమహితా సంవిత్సమాధానదా
ర్చత్యవ్యాహతిసంప్రవర్తనవిదగ్ధశ్రీపదాంభోరుహా. 332

క. వ్యాసాదిమునిప్రోక్తమ,హాసందర్భప్రమేయతారూఢగుణో
ల్లాసా నైర్గుణ్యసము, ద్భాసిరహస్యానుభావ భక్తాధీనా. 333

---

1 మతినివగపు. 2 సంశ్రితవత్సలుఁ. 3 మఱుపు 4 సర్వజగదా...మహానందచిత్సత్యానంత...సంపత్సమా...ర్చత్యవ్యా...ప్రవర్తన.

మాలిని. నమదనిమిషచూడానవ్యరత్నప్రభాసం
గమరుచిరపదాబ్జా గర్వదుర్వారవైతో
ద్యమబహులతమోమార్తాండదోర్గ్రీడనప్ర
క్రమ [1]లలితవికాసా గాఢభక్తిప్రకాశా. 334

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తికవనసోమయాజిప్రణీతం బయినశ్రీమహాభారతంబున సుయోగపర్వంబునందు ద్వితీయాశ్వాసము.



1 వివిధవిలాసా.

243

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః

# శ్రీమదాంధ్రమహాభారతము

## ఉద్యోగపర్వము, తృతీయాశ్వాసము

[1]వాగ్విభవారోగ్య
ప్రావీణ్యప్రాభవానుభావమహితసౌ
ఖ్యావహపదస్మరణ కరు
ణావాసకటాక్షకిరణ హరిహరనాథా. 1

### శ్రీకృష్ణనిరాయబారము.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

తే. సంజయుఁడు దన్ను వీడ్కొని చనిన ధర్మ
సుతుఁడు మఱునాఁడు దమ్ముల సుతుల నిష్ట
భృత్యవరులను దొరలను బిలువఁ బనిచి
యెల్లవారును వినుచుండ నిట్టు లనియె. 3

క. మనము జనార్దనుపాలికిఁ, జని కౌరవసభకు నతనిఁ జను మని ప్రార్థిం
చిన మేలు బంధుహితగురు, జనములతో రణము గాక [2]సంప్రీతియగున్. 4

వ. అని పలికి వార లందఱు బలసి చనుదేర మాధవుమందిరంబున కరిగి యతని
చేత సత్కృతుం డయి సమస్తపరిజనంబులుం బరివేష్టింప నొక్కపార్శ్వంబునం
బాంచాలియు సముచితపరివారపరివృత యై యుండ నతండునుం [3]దానును
సుఖాసీనుం డై యుండి యతనితో నిట్లనియె. 5

క. ఆపదఁ [4]గడవం బెట్టఁగ, నోపి శుభం బైనదాని నొడఁగూర్పను మా
కీపుట్టువునకుఁ బాండు,క్ష్మాపాలుఁడు నిన్నుఁ జూచి చనియె మహాత్మా. 6

తే. సమయ మిది [5]మిత్రకార్యంబు చక్కఁజేయ, నీకతంబున నే మవినీతుఁ డైన
యాసు యోధనుతోడిపోరాట దక్క, యనుభవింతుము మాయంశ మగుధరిత్రి.

వ. నీకు మేము ప్రద్యుమ్నాదికుమారులతోడివారము మమ్ము దురితంబులు వొర

---

1 విభవారోగ్యశుభ. 2 సమ్మతి గలుగున్. 3 దారును సుఖాసీను లై. 4 గడువం...మిమ్ముఁ బూని. 5 మంత్రికార్యంబు.

యకుండ నరసి రక్షింపు మనవుడు వాసుదేవుండు నీపంచినయట్లు చేయం గల వాఁడ నెయ్యది తలంపు సెప్పు మనిన నజాతశత్రుండు నీవు కరినగరంబున కరిగి కౌరవులతోడం దగినమాట లాడి తెఱంగు సేయ వలయు నని ప్రార్థించి యతని నియ్యకొలిపి యి ట్లనియె. 8

సీ. మాతండ్రి తలఁపును నాతనినందనుచందంబు నిన్న యాసంజయుండు
పలికినపలుకులఁ దెలిసెఁగదా నీకు వారిచి త్తముభంగి వాఁ డెఱుంగుఁ
బాలుపం పని యీక [1]యేలిమాటలన మ మ్మలుక దీర్చెదరు తా రధికదుష్క-
రం బైనయాసమయం బేము పదుమూఁడువత్సరంబులు సల్పి వచ్చి యుండఁ

ఆ. గులముపాడి నడపఁ దలఁపఁడ పతి సెడఁ, దలఁచెనేనిఁ గొడుకు వలచినట్టి
వాఁడు గాన యతనివక్ర త మాన్ప లేఁ, డింతకంటెఁ గలదె యెడరు మాకు.

క. జననియు సమ స్తబాంధవ,జనములుఁ బ్రియ మంద వారి శాంతులఁగాఁ జే
యను నెమ్మిగ నొక్కటి యై, మననుం దెఱఁ గేది యునికి మాపౌరుషమే 10

క. ఇచ్చటిబంధులు నీవును, [2]నచ్చెరువడి వినుచు నుండ నయినూళ్లును మా
కిచ్చినను జాలు నంటిని, బొ చ్చెము గా దింతవట్టి పూర్ణము సుమ్మీ. 11

శా.ఆదురోధ్యనుఁ డంతమా త్రయును జేయం జాలఁడో [3]కాని పెం
పేధం గ్రూరత కోర్వ రాదు సిరి నా కే లందునే గ్రాసవా
సోదైన్యంబులు వచ్చు నాయరయునీచుట్టాలకుం గావున
మోదం బందుట గల్గుఁ గౌరవులు నేముం బొంది శ్రీ నొందినన్. 12

ఉ. అక్కట లాఁతు లైనఁ బగ లైనను జంపన కోర నేల యిం
డొక్కటెఱంగు లేదె యది యొప్పదె బంధుసుహృజ్జనంబు లా
దిక్కున నున్నవారు గణుతింపక సంపదకై వధించి దూ
[4]షెక్కుట దోష మందు టనుసీదురవస్థల కోర్వ వచ్చునే. 13

వ. అని పలికి పాండవాగ్రజుండు వెండియు. 14

ఆ. క్షత్రధర్మ మింత కష్ట మగునె పెఱ,ధర్మ మాచరింపఁ దగ దటండ్రు
గాన శస్త్రజీవికయ తగి యున్నది, యైన వంశనాశ [5]మనభినుతము. 15

వ. అదియునుం గాక. 16

ఆ. కలహ మగుట లక్ష్యఁ [6]గావించుఁ బ్రాణహా,నియును జేయు నింత నిక్కువంబు
పలువు రొకని కోడి పాఱుట బల్లిదు, లనదచేతఁ జెడుటయును ఘటించు. 17

క. జయ మగునోడుదు మనుని,శ్చయ మొక్కఁడు లేదు వినుము సమరమునఁ బరా
జయము మరణంబుకంటె హృ,దయపుటభేదనము సేయుఁ దథ్యం బనఘా. 18

---

1 మేలిమాటలన మ మ్మలుకలు దిర్చెద రధికదుష్క. 2 నచ్చెరువడి చూచుచుండ...కిచ్చుటయె చాలు నను టది : జాలు ననుటది. 3 కాక. 4 ఱెక్కుడు... మొందు నను. 5 మనభిమత మ; మభిమతంబె. 6 గారించుఁ.

క. కాన యవశ్యముఁ బెనఁకువ, [1]గానియుపాయమునఁ బగఱఁ గడతేర్చుధృతిం
బూని నడచు నెవ్వఁడు డెం, దానం జెయి వెట్టికొని యతఁడు నిశ్చించున్. 19

ఆ. పగయ కలిగెనేనిఁ బా మున్న యింటిలో, నున్న యట్లకాక యూఱడిల్లి
యుండునెట్లు చిత్త [2]మొకమాటుఁ గావున, వలవ దధికదీర్ఘవైరవృత్తి. 20

చ. పగ యడఁగించు నెంతయు శుభం బది లెస్స యడంగునే పగం
బగ వగ గొన్న మార్కొనక పల్కక యుండఁగ వచ్చునే కడుం
దెగ మొద లెత్తి పోవఁ బగ దీర్ఘఁగ వచ్చినఁ గ్రౌర్య మొందు నే
మిగతిఁ దలంచినం బగకు మేలిమి [3]లేమి ధ్రువంబు గేశవా. 21

ఉ. కావున శాంతిఁ బొందుటయ కర్జము దా నది యట్లు లుండె శ్రీ
గావలె నంచుఁ బోరితము గామియుఁ గోరెద మెల్ల సొమ్ములుం
బోవుటయుం గులక్షయము పుట్టుటయుఁ వెలిగాఁగ నొండుమై
నేవిధి నైనఁ జక్కఁబడు నెంతయు నొప్పుఁ జుమీ జనార్దనా. 22

చ. మనమునఁ బక్షపాతగతి మాదెస మానుము ధర్మనీతివ
ర్తనముల రెండుపిక్కుల హితంబును బెంపును గల్గు నట్టిచో
ప్పున విదురాదిసజ్జనులబుద్ధికి రా నుచితంబుతోడిమె
ల్పులఁ [4]బరుసందనంబుననను భూపతు లెల్ల నెఱుంగ నాడుమీ. 23

చ. [5]తగవునఁ బోక రాజు బెడిదంబులు వల్కినయేని సైఁచి యొ
ప్పుగ నిలుమీ గురుత్వముఁ బ్రభుత్వమునుం గలపెద్దవారిమా
ట గొనమి యాసుయోధనుకడ్డ నిలువ్ మన మెల్ల గారవం
బుగఁ గులవృద్ధుపల్కుఁ దలఁపుం జన నిచ్చిన మెచ్చురే జనుల్. 24

మ. సుతువాఁ డై వినయంబు సేకొనక యేచొప్పుం దగం [6]జెప్ప కా
ధృతరాష్ట్రుం డవినీతిఁ జేసినను సంధింపంగ రా దంచు వే
గ తెగం బాఱకు తెంపు సేయునెడ లోకం బెల్ల మెచ్చుం బ్రకా
శితధర్మస్థితి నొంది మామనము నిశ్చింతంబు గాఁ జేయుమీ. 25

ఆ. ఇన్ని సంకటముల నిబ్భంగి నెంతయు, నొగులుచిత్తవృత్తినొవ్వు దీర్ప
వెజ్జ వీవ కావె వేయేల యేగతి, నడపఁ దలఁచి తదియ నాకుఁ బ్రియము. 26

వ. అని చెప్పి తలంచికొని వెండియు ని ట్లనియె. 27

క. నీవు సుయోధనుపాలికిఁ, బోవఁగ వల దనియు నొక్కబుద్ధి వొడమెడున్
గోవింద యతఁడు మంత్రులుఁ, [7]గావరములు చక్క వినరు కార్యవచనముల్.

తే. కుటిలమతు లవినీతులు క్రూరకర్మ, లట్టినీచులకడకు ని న్ననుపఁ జాల

---

1 కానియుపాయంబునం బగఱ డీర్చు...దానం జే యొడ్డుకొని యతఁడు. 2 మొకవిధమై తోఁచు. 3 లేదు. 4 బరుసంబు మాని పెఱ. 5 తగవులఁ...మెల్ల గౌరవం...గులవృద్ధు. 6 జేయు కా...సిద్ధింపంగ; సంధిల్లంగ. 7 గావలమును సనక.

నీవు సంకట[1]పడియెడు దేవపదవి, యైన నే నొల్ల నొంటి యం దరుగు టుడుగు.

చ. అనవుడుఁ గృష్ణుఁ డి ట్లనియె నాధృతరాష్ట్రుఁడు నట్టివాఁడ త
త్తనయుఁడ యేల [2]నీపలుకు తథ్యము నీతలఁ పే నెఱిఁగితి
న్మనమున శంక దక్కుము వినఁ వలతే విను మేను నిక్క మ
ల్లిన నటవిం గలండె రణకేళికి మారొక్కఁ నొక్కఁ డేనియున్. 30

క. పనుపుము కౌరవసభ కేఁ, జను చెట్లును మేల యర్థసంసిద్ధి యగున్
మన కొకటం బాపము రా, కునికికిఁ గత మైనపలుకు లొండెను గలుగున్. 31

వ. అని పలికిన యుధిష్ఠిరుం డి ట్లనియె. 32

ఆ. మేలు గాక నీకుఁ బోలిన ట్లయిన నం, దరిగి యేము వారు నర్థిఁ బొంది
[3]యుండునట్లు గాఁగ నొడఁబాటు గావింపు, మెల్లభంగి మనకు నిదియ లెస్స.

క. మ మ్మెఱుఁగు దెదిరి నెఱుఁగుదు, నెమ్మియెఱుఁగు దర్థసిద్ధినెఱియెఱుఁగుదు వా
క్యమ్ములపద్ధతి నెఱుఁగుదు, పొ మ్మెవ్వఁడ నేను నీకు బుద్ధులు సెప్పన్. 34

### కృష్ణుఁడు ధర్మరాజుతోఁ గౌరవులదుర్ణయంబు సెప్పుట

సీ. అనిన ముకుందుఁ డి ట్లనియె సంజయునిమాటలును నీ వన్న పల్కులును వింటి
నీమది ధర్మైకనిష్ఠమై నున్నది వైరంబు విడువరు వారు ద్రోణ
భీష్ములు గల రని బిరుదు లై యున్నవా రగునె రాజన్యుల కడఁగి కూడువ
న్నక్లేశవృత్తి రాజ్యముచవి గొన్నవా రేల [4]యిత్తురు నీకుఁ బాలు సెపుమ

తే. ధార్తరాష్ట్రులు సడికి నధర్మమునకు
నలుక రెన్నఁడు విడువు వైన్యంబు పొడువు
కయ్య మరివర్గజయమునఁ గలుగు నిహప
రములుఁ జిరకీర్తియును బొందురాజతనయ. 35

మ. గురుభీష్మాదులు సూచు చుండ సభ మీకుం గీడు నాఁ డట్లు ము
ష్కరు లై చేసిరి యంత నేసియును బశ్చాత్తాపముం బొంద నో
పర వా రెన్నఁడు నట్టిచోటఁ గృపయుఁ బంధుత్వముం దక్కు మె
వ్వరుఁ గోపింపరె యాదురాత్మకులగర్వక్రౌర్యముల్ సూచినన్. 36

---

1 పడి చేయు దేవ...నొల్ల నంటి నం దరుగఁ దగదు. 2 యీపలుకు. 3 యుండువిధ
మ ఱాగ...మాకు. 4 యిత్తురు మహిఁ బాలు సెపుమ...వైన్యంబు నేయుఁ.

మున్న చెడియుండుదురు గావున వారలం జెఱపసుం జులుకన క్రూరాత్ములగు కౌరవు లెల్లవారికి వధ్యులుగాఁ దగుదురు నీ కేల యవధ్య లైరి పాపాత్మకు లగుహింసకులం బొమ్ముల నెట్లట్ల నిర్విచారంబుగా వధియించుట కర్తవ్యంబు.

క. మీతండ్రికి భీష్మునకుం, జేతోముద మొదవ భక్తి సేయన తగు నీ
[1]కాతలకు నేనుఁ జని వి,ఖ్యాతంబుగ నీదువినయ మభివర్ణింతున్. 38

క. చెలులుం జుట్టలు దేశం, బులరాజులు వినఁగ నీదుపుణ్యచరిత్రం
బులు నీవు ధర్మమార్గము, దలఁచుటయుం దెలియఁ బలికెదం గురుసభలోన్. 39

వ. దానికి దుర్యోధనుం డియ్యకొనక తెఱంగు మాలినమాటలాడుటయుఁ దండ్రి యతని వారింపనేరమికిఁ దోడుపేక్షకుం డగుటయుఁ జూచి మీతొల్లింటిపాట్లును దలంచి యెల్లవారును వారిన గర్వాంతు రింతియ కాక మనకు నొండే మి వలయు నాయోషినంతయుఁ బెక్కుభంగుల సంధియ కావింపం జూచెద నవ్విధంబు [2]సిద్ధించిన మేలు గాదె యట్లు గాక తక్కిన నచ్చోటియుత్సాహం బుచందంబును నందుఁ జేయం గలవారివర్తనంబులుఁ గొలందులు నెఱింగి నీకు విజయం బగువిధంబునం జనుదెంచెద. 40

తే. ఆసుయోధనుముక్కున నావి గలుగఁ, బుడమి నీ కీడు గావునఁ [3]బోర కలుగు
నేను గయ్యపుశకునంబు లెన్ని యేనిఁ, గంటి నీ వనుత్సాహివి గాఁగ వలదు. 41

వ. చతురంగబలంబుల నాయితంబు గావించుచు దొరలం బురికొల్పికొనుచు నాలస్యంబు లేక సమరంబునకు సన్నాహంబు సేయు చుండ వలయు నని పలికిన విని వృకోదరుండు దామోదరున కిట్లనియె. 42

క. సమరంబు గలుగు ననుచును, మము [4]వెఱపింపంగ వలదు మాధవ నీ వా
కుమతి యగుధార్తరాష్ట్రుఁడు, శమించుకార్యంబు నడపు సౌజన్యమునన్. 43

వ. అని వెండియు. 44

శా. పాపాత్ముండు మదాంధుఁ డాతులువ నీపం బెట్లునుం జేయఁగా
నోపం డడ్డము సెప్ప రెవ్వరును మానోద్రేకమున్ గర్వముం
గోపంబుం దనుఁ ద్రిప్ప [5]నాప్తజనులం గుందించుటం బోయిన
ట్లే పో నిత్తుఱు గాన ని న్నతఁడు జాలిం బెట్టెడుం జూడుమీ. 45

ఉ. చొచ్చిన[6]చోన చొచ్చి తెగఁజూచెద నంచుఁ గడంగు చుండు న
న్నెచ్చుఁడు బాహుగర్వమున నీచు సుయోధనుఁ డట్టివానితోఁ
బొచ్చెము లేక కూడి మనఁ బోవక పోవఁగ రాదు నాకు వి
వ్వచ్చుఁడు రాచవారుఁ గురువంశముచేటున కోపకుండుటన్. 46

ఉ. పాండవకౌరవుల్ గలసి పాలును నీరును బోలె నెమ్మిమై
నుండఁగఁ దుష్టచేష్టల సుయోధనుఁ డింతలు సేసె నాతఁ డొ

---

1 కాతలఁపున కేఁ జని వి. 2 సిద్ధించెన యెని. 3 బోట కలుగు...గాఁగఁ దగదు.
4 వెఱపింపంగ వేల. 5 నాప్తజనులం. 6 తోన చొచ్చి...ర్వ కుండుటన్.

క్కం డ కులక్షయంబునకుఁ గారణ [1]మం ద్రి దప్ప నైన నీ
వొం డన నేల యాబిరుదు నోపినయంతయుఁ దీర్పు నేర్పునన్. 47

చ. [2]తనపొరిపోవువంతకు నుదగ్రతయుం గపటంబు మాన నే
ర్చునె ధృతరాష్ట్రసూనుఁడు యశోభరితం బగుభారతాన్వయం
బున కొకనింద వచ్చు ననుబుద్ధి దురాత్మున కేల కల్గు నా
యనమెయిఁ బోయి హీనగతి నైన ఘటించిన నెంత యొప్పునో. 48

వ. మాకును వారికిఁ బితామహుం డగుభీష్ముండు విను చుండ సుయోధనుతోడం
గురుకులేశ్వరునాస్థానంబున నావచనంబులుగా ని ట్లనుము. 49

తే. అన్నదమ్ములమై యుండి యకట [3]మనల
నొరులు దలయెత్తి చూడ నొండొరులతోడఁ
బెనఁగ నేటికి నీ నేల పెద్దవారి
బుద్ధి విని పంచి కుడుచుట పోలదొక్కో. 50

క. అని యెవ్విధమున నైనను, వనజోదర సంధి సేయ వలయుం దగ నే
మును వారును గలయుట భూ, జనులకు నెల్లను హితంబు సౌఖ్యకరంబున్.

చ. అనుటయుఁ బిన్ననవ్వు నగి యంబుజనాభుఁడు వల్కు నెన్నఁడుఁ
వినినివి భీముపాలఁ గడు వింతలు వింటిమి మాట లగ్గి చ
ల్ల నగుట భూరిభూధరము లాఘవ మొందుట గాదె యివ్విధం
బున నితఁ డిప్డు మార్దవముఁ బొందుట యింకిటఁ జెప్ప నేటికిన్. 52

శ్రీకృష్ణుఁడు భీమసేనునిఁ గౌరవులతోడియుద్ధమునకుఁ బురికొల్పుట.

తే. అని సహోదరు లాజి నాయాసపడుట
ర్వోమియుఁ గౌరవులఁ జంప నొల్లమియును
గలుగునెయ్యంబుపెంపునఁ గరుణ నార్ద్రిఁ
జైనపవనజుఁ బురికొల్ప నాత్మఁ దలఁచి. 53

వ. మురమర్దనుం డతనితో ని ట్లనియె. 54

ఉ. యుద్ధముమీఁదివేడ్కయు మహోగ్రవిరోధుల[4]నల్కఁ జేయుద
ర్వోద్ధతియుఁ సుయోధనునియున్నతి సైఁపనియేపు రాజ్యసం
సిద్ధి నిజాగ్రజస్తునకుఁ జేయుతలంపును గల్గునీ వసం
బద్ధము లైనవాక్యములు వల్కుట యొప్పునె కీచకాంతకా. 55

వ. అని యంత నిలువక. 56

క. వెఱ పెట్టిదియో యెన్నఁడు, నెఱుఁగనినీయట్టివాని కెవ్వరొకో యీ
పిఱికితన మింత యలవడఁ, గఱపినవా రనుచు శౌరి గలకల నవ్వెన్. 57

వ. దానికి దరహసితవదనుం డగుచు భీమసేనుండు వసుదేవసూనున కి ట్లనియె. 58

---

1 మం దది...దేర్పు నేర్పునఁ. 2 తన పొలివోవు...యంత యొప్పునే. 3 మనకు... పోల దొండు. 4 చుల్కఁ జేయు.

ఉ. బంటుతనంబు మాటలకుఁ బొాఱకు పాండునృపాలుపాలు గై
కొంటయ చాలు నన్న నృపకుంజరుపల్కుల కడ్డి మాడ రా
కుంట యెఱుంగవే మును సుయోధనుచందముఁ జూపి యప్పు డే
మంటి యుపేంద్ర నన్ని రణాగ్రమునఁ నిను మూదలించెదన్. 59

క. నాకొలఁది విచారింపక, నీ కిట్లనఁ దగునె మిన్ను నేలయు నిమ్మో
గాక తిరుగంగఁ బడినం, బో కే ముంజేతు లొడ్డి పోవఁగఁ ద్రోతున్. 60

ఉ. నావుడు నవ్వుటాల కనినం బవనాత్మజ యింత యేటికిం
గేవల యోధవే పరులకిల్బిషముల్ దలపోయ కిమ్మెయిఁ
బావడ మైనఁ జూచి యిది చందము గా దని యంటిఁ గాక నీ
చేవయు లావు నీవు మును [1]చేసినభంగులు నే నెఱుంగనే. 61

వ. అని చెప్పి మాధవుండు మఱియును. 62

ఉ. పార్థుఁడు పోరఁ దేరు గడపం దనకుఁ ననుఁ గోరి యెంతయుం
బ్రార్థన సేసె దాని కనురాగము వొందితి నేను గాన యు
ద్ధార్థుల మైనమాకు నిను నాసపడం దగదే యశంబు నా
నార్థములుఁ విరోధి[2]విజయంబునఁ దక్కఁగ నొంటఁ గల్గునే. 63

వ. అనవుడు. 64

శా. ఏమీ పార్థుఁడు నీవు దండిమగ లై యీవచ్చుకౌరవ్యసం
గ్రామక్షోభము బావచర్వమునఁ దీర్పం బెద్దమి బ్రొక్కి మి
మ్మే మెల్లఁ వెఱఁగంది చూచెదము గా [3]కీసారెకుం బోయి రా
భీముం డిత్తఱి రిత్తమాటలకుఁ గోపింపండు సూ పెం పఱున్. 65

వ. అని పలికి యివ్విధంబున గోపాలదేవు మేలంపుమెయివడికార్యవచనంబులకుం
దగం దానును దోడ్తో సరసం బాడుటయ కా మఱుమాట లాడి యంతటఁ
దని వోవక బకమర్దనుం డతనితో ని ట్లనియె. 66

ఉ. కయ్యము గల్గిన ట్లయిన గంధగజప్రకరంబుకుంభముల్
వ్రయ్యఁ దురంగ [4]పంక్తులు ధరంబడఁ దేరిగముల్ బడల్పడఁ
డయ్యమి కీవు వెక్కసపడఁ గదపండువు సేయఁ గోరునా
దయ్యమునెత్తికోలు దుది డాఁకుట గాదె భుజంగభంజనా. 67

చ. అన విని దేవకీతనయుఁ డాతని కిట్లనుఁ జెప్పినంతకం
టెను మిగులంగఁ జేయుము గడింది మగండవు నిన్నుఁ [5]దెప్పగాఁ
గొని పలుమాఱు నాపదలకుఁ భయ మొందక దుఃఖవార్ధి లీఁ
దినము నెల్ల నికొక్కఁ డంత దీర్చి సుఖాత్ములఁ జేయు పావనీ. 68

---

1 చేసినచందము నే మెఱుంగమే. 2 వినయంబునఁ దక్కఁ నొకంట. 3 కీసారికిం...భీముం డింతటి. 4 సంఘములు వ్రాలఁగఁ...దుద డాఁకట. 5 దేపగాఁ.

క. ఇదె పోయెదఁ గౌరవ్యులఁ, బదనికి రాఁ బలికి సంధి వాటించెద నా
కది యొప్పదె [1]కాని తుదిం, గుదు రింతకు నీవ కావె గుణరత్ననిధీ. 69

అర్జునుఁడు శ్రీకృష్ణునితోఁ దనయభిప్రాయంబు సెప్పుట.

వ. అనిన వాసుదేవున కర్జునుం డి ట్లనియె. 70

తే. చెప్పఁ గలయంతవట్టును [2]జెప్పె నీ క,జాతశత్రుండు వింటి వీ వాతెఱంగు
మాకు నెల్లను బలుకంగ మాట లొండు,గలవె యైనను జెప్పెదఁ గన్నయంత.

మ ధృతరాష్ట్రుం డతిలోభదూషితుఁడు ధాత్రీభాగ మీ నేర్చునే
సుతుఁడుం గష్టుఁడు సంధి యేల యగు నంచుఁ మున్న కై పెక్కిన
ట్టితలం పచ్యుత నీకు గల్గినది గాండీవంబు దివ్యాస్త్రసం
తతియుం బెట్టినయట్ల యుండ మముఁ జింతం బాప రాదో కదే. 72

ఉ. నీ వొనరింపఁ[3]బూనినపనిం గమలోదర కీడు వుట్టునే
కా వనినట్లు యుండి యవుఁ గార్యము ల ట్లగుటం బ్రయత్నసం
భావన సేత పౌరుషముపద్ధతి తత్ఫలసిద్ధి వొందుచో
దైవము దోడ్పడఁ బలయుఁ దథ్యము రెండును నీవినోదముల్. 73

ఉ. [4]వేరిమి ధర్మజుం బరిభవించిన ద్రోహులు వధ్యు లన్న నె
వ్వారికిఁ బోలదే సుజనవత్సల నీ విటు లంట వారు మ
మ్మీరస మెత్తి కీడ్పఁజేచి యింతలు సేసినదాన నీమదిం
గూరిననొవ్వు సొంపునను గోపము పెంపునఁ గాదె యూరయన్. 74

ఉ. ఐనను జిత్తగింపు ద్రుపదాత్మజ నాసభ నట్లు సేసినఁ
దానికి నైఁప లెస్స యని దైన్యముఁ [5]బొందుట కోర్చి యమ్మెయిం
గాననభూమికిం జనుట కారుణికోత్తమ నీ వెఱుంగవే
కాన సహించి పాండవులఁ గౌరవులం దగఁ గూర్పు నేర్పునన్. 75

తే అలవియెఱుఁగక ధార్తరాష్ట్రులు గడంగి,మమ్ముఁ బఱిచినపాటులు మానసమునఁ
జవుటఁ బెట్టినవిత్తులచంద మొంది, యంకురింపక చెడి పోయె నంబుజాక్ష. 76

వ. అమ్మెయిఱుకుల నెమ్మెయి నయినను. 77

క ఒడఁబఱిచి [6]మాకు వారికిఁ, బుడమిసగము గాఁగఁ జేసి పొంది పొసఁగి యుం
డెడునట్టి తెఱఁగు సేయుట, కడు మే లది గౌరవము సుఖంబును జేయున్. 78

క. నీ కిట్టిది చిత్తమునకు, [7]రాకుండిన నేని వలదు రం డిమ్మెయి మీ
రీకార్యము సేయుం డని, మా కానతి యిమ్ము కంసమర్దన తేలియన్. 79

మ. హిత మిబ్భం గిది మాకు ధర్మము తెఱం గి ట్లుండు నం చేను నీ

---

1 కా కున్నం. 2 జెప్ప ని 3 బోయినపనిం...భావన శాంతి పాయు. 4 వీరలు ధర్మజుం. 5 బొందుట సూచి...గూర్పు పెంపునన్. 6 మాకు నిపుడీ, పుడమి సగము చేసి పొంది (నేసి యిచ్చి) పొసఁగి మనుచు నుం. 7 కున్నదియేని ; కుండినయేని ; కున్నను దీని.

మతి బోధింప వలంతినే హితను ధర్మంబుఁ విచారించి చూ
చి తగం బొ మ్మని యేది పంచి తది నిశ్చింతంబునం జేసి యు
న్నతిఁ బొందం గలవార మై యునికి [1]గృష్ణా నేఁడుగా వచ్చెనే. 80

వ. అనిన విని కృష్ణుండు విజయున కి ట్లనియె. 81

చ. వెరవున లావునం గృషికి వేయువిధంబుల మే లొనర్చినం
దొరకొనునే ఫలంబు [2]దఱితోఁ దగువర్ష ము లేకయున్న నె
ప్పరుసున లెస్స సేసినను బౌరుషముల్ ఫలియించు ఱెల్ల నా
దరణమునం బ్రసన్న మగుదైవముచేతన చూవె ఫల్గునా. 82

ఉ. కావున సంధికిం బురుషకార మొనర్చెద నోపినంతయుఁ
దైవముచేత యె ట్లగునొ దాని నెఱుంగ సుయోధనుండు సం
భావన సేసి పా లొసఁగు[3]పాడియ కల్గిన బాల్య మాదిగా
నేవిధి నైననుం జెఱుప నింతలు పాపము లాచరించునే. 83

వ. అది యెల్ల న ట్లుండె నిచ్చట విరాటుపసుల బెట్టింప నీవు వోయినయప్పుడు
భీష్ముండు దుర్యోధనుతోఁ జెప్పినతెఱంగు. 84

ఉ. వచ్చినవాఁడు ఫల్గునుఁ డవశ్యము గెల్తు మనంగ రాదు రా
లచ్చికి నై పెనంగిన బలంబులు రెండును గెల్వ నేర్చునే
హెచ్చగుఁ గుం దగుం దొడరు ఱెల్ల [4]విధంబుల కోర్చు టట్లు గా
కిచ్చ దలంచి యొక్క మెయి నిత్తఱిఁ బొం దగుచేతయుం దగున్. 85

వ. అనియె దాని కతం డుత్తరం బిచ్చినతెఱంగు. 86

ఆ మనకుఁ బాండురాజతనయవర్గమునకు, నెట్లు వొందు గలుగు నేను రాజ్య
భాగ మీను సమర[5]భంగిక విక్రమ, నిరతిఁ బూను టిదియ నిశ్చయంబు. 87

వ. అని పలికె నది యంతయుఁ బదంపడి మన మెల్ల వింటిమి కాదె యామాటల
ఫలం బప్పుడ కనియు నాకష్టాత్ముండు వెండియుఁ దెలియండు. 88

తే. అతనిగుణదోషములఁ[6]చంద మట్ల యుండె, నాకు ధర్మజుబుద్ధిన నడప వలఁను
నిత్తెఱం గాచరింపంగ నేఁగి యచట, నెల్లతెఱఁగును నేర్పడ నెఱిఁగి వత్తు. 89

చ. అనిన ముకుందుతో నకులుఁ డల్లన యి ట్లను నీకు ధర్మజుం
డును బవనాత్మజుండు నరుఁడుం దగఁ జెప్పుట రిత్త గాదు మా
మనము లరణ్యవాసమున మత్స్యమహీపతిపాల నున్నయ
ద్దినములభంగి గాదు కృపఁ దీవ్రతఁ గుందినచంద మయ్యెడున్. 90

క. కడవఁగ నొకళ్లు పసరము, [7]నడిచిన నొక్కళులుఁ బెయ్య నడుప వలయునే

---

1 కృష్ణా మేలు (రెండు ; యొండు) గావచ్చునే. 2 తఱి పొం దగు. 3 పాటియ. 4 విధం
బుల మేల యట్లు...దలంప నొక్క. 5 భంగికి...నియతిఁ. 6 భంగి యట్లు లుండె. 7 నడచిన మఱి
యొకఁడు పెయ్య.

చెడుతెరు వాకొరవ్యుల, కడ నిలుచుం గాక [1]మనకుఁ గ్రౌర్యం బేలా. 91

సీ. గోగ్రహణంబునఁ గోలె నెంతయు మెత్తఁబడ కుండుదురె వారు పద్మనాభ
నీయనుగ్రహమున నెమ్మిమైఁ గూడినబలము లే డఱొహిణులును దొరలుఁ
బొంచాలయాదవపాండ్యకేకయమాత్స్య లొక తెంపు నెఱుఁగకయున్న వారె
భీమార్జునులలావు[2]పెంపును నీసహాయంబును గలుగుట కలుక రెట్లు

ఆ. గురుఁడుఁ గృపుఁడు బాహ్లికుఁడు భీష్ముఁడునుబుద్ధి, సెప్పివారిఁజక్కఁ జేయ రెట్లు
కార్య మీవు సెప్పఁగా విదురుండు వి,నంగ నెట్లు గా దనంగ వచ్చు 92

వ. అట్లుం గాక నీవు దమపాలికిం బోవుట ధార్తరాష్ట్రు లాదరింప కుండ వెఱవ
రే నీపోయినప్పుడ యీకార్యంబు చక్క నగు ననిన విని సహదేవుండు వాసు
దేవున కి ట్లనియె. 93

ఉ. రక్కసమాట లాడెదరు రాజును దమ్ములు వానిలోన నీ
వొక్కటి యైనఁ గాదనక యూఁకొను చుండుట యంతకంటె మే
లక్కడ యిట్లు [3]వేఁడికొన నైనను బోయెదు వో సుయోధనుం
డెక్కడ భూమిలోన సగ మిచ్చుట యెక్కడ దానవాంతకా. 94

మ. తలఁపం గూడునె యింతలేసిదొర లీదైన్యంబు చుట్టంబులుం
జెలులుం దిట్టరె లాఁతిరాజులకు మెచ్చే యివ్విధం బిట్టిదిం
గలదే వేఁడఁగ ధర్మజుం డడుగఁ బోఁగాఁ గృష్ణుఁ డాధార్తరా
ష్ట్రులు పా లీక చలంబునం బెనఁగ నిట్లుం గూడు టీ పయ్యెనే. 95

ఉ. వీరలు ధర్మమార్గము సవిస్తరతం [4]దగ నాడిరేనియు
న్వారలు దాని కియ్యకొనినఁ విను మచ్యుత యట్టిసంధి పెం
పారఁగ నేర్చునే యుచిత మైనది కయ్యమ వంకమాట లే
నేరఁ గురుప్రవీరసభ నిశ్చయ మిట్టిద కాఁగఁ జెప్పుమీ. 96

మ. తుది [5]రాజ్యమ్ముసగమ్ము గొ మ్మడవియందుం బేరు వంచించియుం
బదుమూఁ డేఁడులు నీవునుం దిరిగి రా పా లీక పో వచ్చునే
యది గాదేఁ దెగి బంట వై యుఱుము మాయల్ నన్ను నే ర్పింకఁ జె
ల్లదు సూ నీ కని యాసుయోధనుని యుల్లం బుచ్చి పో నాడుమీ 97

మ. అనినఁ సాత్యకి ప్రీతుఁ డై యితఁడు లె స్సై న యుండఁ బల్కెం బ్రయో
జనముం గల్గదు గౌరవంబుఁ జెడు దుశ్చారిత్రకుం డాసుయో
ధను బోధింపఁగఁ బోయినఁ సరభసోత్సాహంబుమై నున్నవీ

---

1 మాకుఁ గ్రౌర్యం. 2 పెంపున కవుసహాయంబు. 3 వేఁడికొని యైనను. 4 దగనాడి రన్నియఁ. 5 రాజ్యంబును గొంచుఁ బే రడవు లందుం జేరఁగఁ బంచియఁ, బదిమూఁ డేఁడులు నిండె నంటి రిది (సీవనం దిరిగి) రాఁ బాలీక పోవచ్చునే...మాయం జన్న నేఁ డింక...యుల్లం బొల్లఁ బోఁ బల్కఁడీ.

రనికాయంబున కెల్లనుం బ్రియము సంగ్రామంబు మే లెమ్మెయిన్. 98

వ. అనిన విని రథికవరు లందఱు సహదేవుం డింత యొప్ప నాడునే సాత్యకి పలుకు లి ట్లుండునే [1]తక్కటివి యొక్కడిమాటలు పగవారి నడిగికొనం బోవుట యుచితం బట కయ్యంబు కర్జంబు గా దట భంగంబు నీఁగికొనం దగ దట యనునిని మొదలుగా ననేకు లనేకప్రకారంబుల వీరాలాపంబులం గొలువెల్ల నొక్కమ్రోఁతగాఁ జెలంగినయెలుంగులు నింగి ముట్టెఁ దదనంతరంబ. 99

ద్రౌపదిఁ గృష్ణునితోఁ దనమొనుల్ పడినభంగ పాట్లు సెప్పుట.

తే. ధర్మనందనుపలుకులు దనకు హృదయ,తాప మొనరింప మోమునదైన్య మొంద
నున్న పాంచాలి యిట్లని యొయ్యఁ బలికెఁ, గనలి శౌరితో గద్గద[2]కంఠి యగుచు.

ఉ. అంతలు [3]నేసి పో నడిచి యక్కట సంజయుచేతఁ జెప్పి పు
త్తెంతురె యిట్టియూఁఅట మదిం బ్రియ మంది యుధిష్ఠిరుండు దా
నంతన యూళు లేపురకు నైదు సుయోధనుఁ డిచ్చునొక్కొ యీ
కంతకృపావిహీనమతి నాతఁడు నొంచునె యన్నదమ్ములన్. 101

చ. తనమునుపడ్డ[4]బన్నములుఁ దమ్మునిపైఁ గలకూర్మి పేర్మి నీ
జనపతి సైఁప కున్నె యది సక్కన రాజ్యముపాలు లేక తీ
ఱున కొడఁబాటు గల్గిన నెఱుంగమి వెట్టరె చాలరైరి వీ
రనరొక్కొ నాన లేమి యని యాడరె లోకమువారు కేశవా. 102

శా.[5]పెం పేదం దమ కిట్టితక్కువలు రూపింపంగ నేలా విచా
రింపఁ వారిక మేలు సంధి దము వారిం జూచినం దారు సా
ధింపం జాలరొ కాక పోరఁ దగ మర్దింపం దలంపేని శం
కింపం బట్టొకొ వారు బ్రాహ్మణులె యేకీడైన సైరింపఁగన్. 103

ఉ. [6]ఓట యొకింత యేనియు సుయోధనుచిత్తమునందు లేదు నీ
మాటలఁ బోవునే దురభిమానమ యొక్కుడు పూనుఁ గాక య
చ్చోటన సంగరంబు లగుచొప్పులు వుట్టిన నైనఁ బొండవుల్
పోటున కిచ్చగింతురొకొ పోదురొ కానల నుండ నచ్యుతా. 104

ఉ. ఏ నిటు లంటి నావలవ దింకను నీవును రాజుఁ దమ్ములుం
గా నుచితంబు సూచి మనకార్యము మీసుజనత్వముం జెడం
గా నొకభంగి సేయక తగం గురువర్గముతోడిసంధి మీ
కైన లెఱుంగునఁ వలచినట్టుల చేయుఁడు నేర్పు లేర్పడన్. 105

వ. అని మఱియు ని ట్లనియె. 106

---

1 తక్కిన యవి యేటిమాటలు. 2 కంఠ. 3 నేసె. 4 భంగములుఁ దమ్ములపైఁ... సైఁప లెన్న యది. 5 పెం పేలా తమ కిట్టి...గాఁ. 6 ఓటమి కింత యేమియుం...నసంగ తంబు.

ఉ. ఆఁబడిఁబోకయుఁ ఫలము నందుటయుం గని పల్క నేరమిఁ
మాఁటనోరిదాన నయి మాటలు చి త్తమునందు నిల్ప కేఁ
గాఁబులు [1]ప్రే లెదఁ వినుఁడు కగ్గము నెగ్గును గాన నల్కమై
వీతేఁడి గైనమానిసికి వెండి వివేకము గల్గ నేర్చునే. 107

చ. వరమునఁ బుట్టితిఁ భరతవంశముఁ జొచ్చితి నందుఁ బాండుభూ
వరునకుఁ గోడ లైతి జనవంద్యులఁ బొందితి నీతివిక్రమ
స్థిరు లగుపుత్రులం బడసితిఁ సహజస్థుల[2]ప్రాపు గాంచితిఁ
సరసిజనాభ యిన్నిటఁ బ్రశ స్తికి నెక్కినదాన నెంతయున్. 108

వ. అట్లుంగాక. 109

ఉ. నీవు సుభద్రకంఁటఁ గడు [3]నెయ్యము గారవముం దలిర్ప సం
భావన సేయు దిట్టిననుఁ బంకజనాభ యొకండు రాజసూ
యావభృథంబునందు శుచి యై పెను పొందినవేణి వట్టి యీ
యేపురుఁ జూడఁగా సభకు నీడ్చెఁ గులాంగన ని ట్లొనర్తురే. 110

ఉ. ఆసభ కేకవస్త్ర యగు నట్టిననుం గొని వచ్చి నొంచుదు
శ్శాసనుఁ జూచుచుం బతు లసంభ్రములై [4]తగుచేష్ట లేక నా
యాసలు మాని చిత్రములయాకృతి నున్నయెడఁ ముకుంద వి
శ్వాసముతోడ నిఁ గొలువ వచ్చె మనం బదియుం దలంపవే. 111

చ. అరయమిఁ జేసి కోడ లన [5]కప్పుడు దాసిగఁ జేసె నమ్మహా
పురుషునిపాలికిం బతులు వోవఁగ వీరలతోన యేను జె
చ్చెరఁ జని కోటరంబు దగఁ జేయుదునో యటు గాక పాడిమై
వరవుడ మోపి చేయుదునో వారికి మాధవ నిశ్చయింపుమా. 112

వ. అని య ట్లుగ్గడించి. 113

ఉ. [6]ద్రోవది బంధురం బయినక్రొమ్ముడి గ్రమ్మున విడ్చి వెండ్రుకల్
దా వలచేతఁ బూని యసితచ్ఛవిఁ బొల్చుమహాభుజంగమో
నా విలసిల్లి వ్రేలఁగ మనంబునఁ బొంగువిషాదరోషముల్
గావఁగ లేక బాష్పములు గ్రమ్మఁగ దిగ్గనలేచి యార్త యై. 114

వ. గోవిందుముందటం బెట్టి యి ట్లనియె. 115

క. ఇవి దుస్ననేనువ్రేళ్లం, దవిలి [7]సగము ద్రెవ్వి పోయి దక్కినయవి కౌ

---

1 సీరెదఁ వినుము...గాన్వ నల్క...మాసిసికి. 2 ప్రాపు. ల నెమ్మియుం...పంకజ నేత్ర...గులాంగన లిట్టు లార్తురే. 4 తనుచేష్ట...నా, యాసలు మాల...యాకృతి నున్నెడ యో ముకుంద. 5 కప్పుడు గాసిగఁ జేసి...కోటరీకమును (కోడ్రికంబు...పరవ్రేట)...పాటిమై, వర మిటు మోపి. 6 ఆవనకాయ లేఖణ రయంబుసఁ (గ్రొమ్ముడి వీడ్చి (గ్రన్నన నీడ్చి; గ్రమ్మఱ నీడ్చి)... పలచేతఁ బట్టి (ఱూన్చి)...విషాదవేదనల్. 7 సగము ద్రెస్సి పోయె.

[1]రవులకడఁ దీఱుమాటల, యవసరమునఁ దలఁపవలయు నచ్యుత వీనిఁ. 116

సీ. ఈవెండ్రుకలు వట్టి యీడ్చినయాచేయి దొలుతగాఁ బోరిలో దుస్ననేను
తను వింతలింతలు దునియలై చెదరి [2]రూపఱియున్నఁ గని యుడు కాఱుఁగాక
యలుపాలఁ బొనుపడునట్టిచిచ్చే యిది పెనుగద వట్టినభీమసేను
బాహుబలంబును బాటించి గాండీవ మనునొకవి ల్లెప్పుడును వహించు

ఆ. కట్టివిక్రమంబుఁ గాల్పనే యిట్లు బ,న్నములు వడినధర్మనందనుండు
నేను రాజరాజుపీనుంగుఁ గన్నారఁ, గానఁ బడయ మైతి మేనిఁ గృష్ణ. 117

ఉ. నెట్టిన యిట్టియల్క మది నిల్పితి రక్కెసతాల్మిఁ జిచ్చొడిం
గట్టినయట్లు పెద్దయును [3]గాలము దీనికి నాఱు లెన్నఁడుం
బుట్టదు దుష్టనిగ్రహము పూని జగంబులు గాచునట్టితోఁ
బుట్టువు నీవుఁ దేజమునఁ బొల్చినభర్తలుఁ గల్గ నచ్యుతా. 118

### శ్రీకృష్ణుఁడు ద్రౌపది నూరార్చుట.

వ. అనుచు నెలుంగు రాలుపడ నేడ్చిన యాజ్ఞసేనిం గృపాయత్తచిత్తుం డయి
నారాయణుం డూరార్చి కూర్చుండ నియమించి కన్నీరు దుడువను బెన్నెఱి
వేణిముడువనుం దగువారి నియోగించి యమ్మానినితో ని ట్లనియె. 119

ఉ. [4]మ్రుచ్చిర నేల నేఁ గలుగ ముద్దియ నాకు వృకోదరుండు వి
వ్వచ్చుఁడుఁ దోడుగాఁగ జనవంద్యుఁడు ధర్మసుతుండు వంప నీ
మెచ్చుగ శత్రుసంక్షయము మేకొని చేసెదఁగాక వే ఱొకం
డచ్చుపడంగ నేర్చునె దురాత్ములు గౌరవు లుర్వి యిత్తురే. 120

క. లలనా యుడుగుము నీయే,డ్పులకొలఁదియె కురునృపాలపుత్రకళత్రం
బులయేడ్పు లింక [5]వానిం, గలకల నవ్వుచు వినంగఁ గాలం బయ్యెన్. 121

క. యమమహిషఘంటికానా,దము వినఁ గౌతూహలంబు దళు కొ త్తెడుచి
త్తములు గలకౌరవుల కి,ష్టము లగునే సంధికార్య [6]శాంతవచనముల్. 122

క. మొదల విధినియతియును న,ట్టిద యందురు పెద్ద లది ఘటింపక పో దే
మదిఁ జూచి చెప్పినను ద,ప్పదు మేరువు దిరిగెనేనిఁ బొంచాలసుతా. 123

తే. పూని పలికెద వినుము రిపుక్షయంబుఁ, జేసి యుజ్జ్వలపుణ్యలక్ష్మీసమేతు
లైనపాండుకుమారుల యధికవిభవ, మీవు సూచెదు తడవు లే దిది నిజంబు.

క. అని [7]యూఱడిలఁగఁ బలికిన, విని యంకిలి దేఱుచిత్తవృత్తి గలుగునం

---

1 రవులాలంబునఁ దీరెడు, నవసరమునఁ దీర్పవలయు; దెలుపవలయు. 2 చూపఱిగందు ననియెడు కొఱకుఁ గాక...యలసిపోలఁ (బొలుపారఁ బోరిలో భుజశక్తితోడను)...పేరివిల్లెప్పు డును...కడివిక్రమంబు. 3 గాలము నా కిటు లుండ నెన్నఁడుం...తీవ్రతేజమునఁ బొల్చెఁడుం భయమంది యచ్యుతా. 4 మ్రుచ్చర...ధర్మసుతుండు గల్గ నీ 5 వినుచుక్...నవ్వుచుఁ జెలంగఁ. 6 సాంత్వవచనముల్. 7 యూఱడించి పలి.

గన యే డ్పుడిగెం దగ ఘ,ల్గునుఁ డి ట్లని పలికె నపుడు గోవిందునితోన్. 125

తే. పాండవులు ధా ర్తరాష్ట్రులుఁ బుండరీక, నేత్ర చుట్టఱికంబున నీకు నొక్క [ము.
రూపకావునఁ [1]గోరియేమాపునందు, నుభయపక్షంబులకుఁ జేయు ముచితహిత

క. ధర్మార్థసంగతంబుగ, ధర్మతనయు చెప్పినట్ల తగఁ బల్కఁగ నా
దుర్మతులు కౌరవులు స, [2]తర్మమునకుఁ జొరక యున్న దైవమ యెఱుఁగున్.

క. అన విని కౌరవులకు మీ,కును హితముఁ బ్రియంబుఁ జేయఁ గోరియ కుంతీ
తనయాగ్రజుపని ధృతరా,ష్ట్రునికడకుం బోయెదను గడుం [3]బ్రీతిమెయిన్. 128

క. అని పలికినహరిధర్మవ,చనముల తెఱఁగున కజాతశత్రుఁడు చిత్తం
బునఁ బొంగి యట్ల చేయుము,మననిశ్చయ మిదియ దీని మఱువకు మనఘా.129

వ. అని కార్యంబు నిశ్చయించి దినశుద్ధి నిరూపించి నారాయణుం జూచి నీనక్షత్రం
బు రోహిణిగదా యెల్లి రేవతి నీకుఁ జంద్రతారాబలంబులుగలవు గమనంబునకు
రేపకడయ మేలు పయనం లగుట లేస్స యని చెప్పిన నప్పలుకుల కతండు
సగౌరవంబుగా నియ్యకొనిన బాండవాగ్రజుండు గొలువుం గలయం గనుం
గొని యెల్లవారును విన [4]నది యట్ల కాక యని పలికి తదనంతరంబ తానునుం
దమ్ములుఁ బొంచాలియుఁ బరివారంబును నుచితప్రకారంబున నిజనివాసంబు
లకుం జనిరి మఱునాఁ డరుణోదయంబువఁ గృష్ణుండు గాలోచితకృత్యంబులు
నిర్వర్తించి సూర్యోపస్థి నేసి యగ్నిసమారాధనం బొచరించి ధరణీసురులం
బ్రణామపూర్వకంబుగాఁ బ్రయాణదానప్రముఖపూజావిశేషంబులం బ్రీతులం
గావించి వారల యిచ్చునాశీర్వాదంబులును సమంత్రాక్షితదూర్వాంకురాదు
లునుం గైకొని యుచితప్రదేశంబున నుండి సాత్యకి రావించి. 130

క. మనప్రజలోఁ గరిపురికిం, జనుదేరఁగ వలయువారి సవరణతో రం
డని యేర్పడ [5]నియమింపు ప,యన మై యే తెమ్ము నీవు ననిన తగ మఱియున్.131

వ. దుర్యోధనుండు దుష్టాత్మకుం డతండు మన్నించు మానుసులునుం గుటిలబుద్ధు
లు గావునఁ జక్రగదాద్యాయుధంబులు రథంబునం బెట్టింప వలయు ననిచెప్పి
పనిచి సమయజ్ఞతం బొడసూపి నిలుచున్నదారుకుం జూచి తేరు వూన్ప నియో
గించిన నతండును మణిగణప్రభాపటలజటిలం బగునరదంబు వన్ని శైలసుగ్రీ
వమేఘపుష్పవలాహకంబు లనం బరఁగుతురంగంబులం బూన్చి [6]గరుడధ్వజం
బెత్తి తెచ్చినం దానునుం బయనంపుఁజందంబునఁ గట్టాయితం బై జనంబుల
చూడ్కులకుం బండు వగుచుఁ బుండరీకాక్షుండు మంగళతూర్యంబులు సెలం
గఁ జామరంబు లుల్లసిల్ల రథం బెక్కినయవసరంబున యాదవపరివారంబుతో

---

1 ఱూని...ముచితవిధము. 2 ధర్మమునకుఁ జొరక; బొరయకున్న. 3 బ్రియమెసఁగన్.
4 నిది యిట్ల కదా. 5 నియమింపు (నియమించి) చు, నగఘా యే తెమ్ము 6 గరుడధ్వజంబు నిలిపి తెచ్చినఁ.

[1]నరుగు దెంచినసాత్యకిం దనరథం బెక్కించుకొని యాంగికంబు లైనశుభసూచకంబులు గైకొనుచుఁ బూర్ణకలశవృషభాదిభద్రపదార్థంబుల నవలోకించుచుఁ బుణ్యాంగనలు సేస లొలుకఁ జిత్తంబు ప్రసన్నతం బొంద వెడలునప్పుడు. 132

సీ. పాండవ యాదవ పాంచాల కేకయ పాండ్య మాత్స్యాదులు భద్రదంతి
[2]హయరథంబులతోడ నతికుతూహలమున వచ్చినఁ గనుఁగొని వారినెల్ల
సంభావనంబుల సంభాషణంబుల నాదరించుచుఁ దగ నల్ల నల్ల
విభవంబు మెఱయంగ విడిదలపఱి పెల్లఁ గడచినయత్తఱిఁ గరము శుభము

ఆ. లైనశకునములకు నందఱుఁ బ్రియ మంద, నరుగు చున్న యట్టియవసరమున
రథము రథముఁ గదియ రానిచ్చి ధర్మనం,దనుఁడు నెమ్మి నిట్టు లనియె హరికి.

ఉ. వచ్చె జనార్దనుం డనినవార్తకుఁ బ్రాణము మేని కంతకున్
వచ్చిన నేఁడె దేఱుఁ గురువంశపవిత్రచరిత్ర గొంతి నీ
వచ్చటి కేఁగి పాండవుల[3]యందఱమా అని చెప్పి మ్రొక్కుచున్
గ్రుచ్చియ కౌఁగిలించుకొని కుందినచిత్తమునొప్పి దీర్పుమా. 134

చ. అడవికి నేఁగునాఁడు మము నంపఁగ నెంతయు దవ్వు [4]వచ్చిన
ప్పుడు దనమోము దైన్యమునఁ బొందెడునశ్రులుఁ జూచి చూచి య
ట్లొడఁబడి పోవలసె నుమలికమున గొంతి యింతకున్
బడు గయి పాలలోఁ బడినబల్లివిధంబున నుండ కుండునే. 135

క. లక్కయిలు గాలినది మొద, లక్కట మాతల్లి మాకు నై నెవ్వగతోఁ
బెక్కిడుమలఁ బడు చున్నది, ది క్కెవ్వరు లేనియట్లు దీనత్వమునన్. 136

క. ఏ ననుట గాఁగ దుగిఖము, లైనవి దెగుసమయమయ్యె ననిచెప్పుము మీ
మేనత్త నూఱడింపుము, దా నెప్పుడు నీవు గలవు తన కనుచుండున్. 137

వ. అని చెప్పి వెండియు. 133

ఆ. [5]గురుఁడు బాహ్లికాదికురువృద్ధులును సుహృ,ద్బాంధవులు నశేషధరణిపతులుఁ
బ్రీతిఁ బొంప నెవ్వరికి నేది దగుఁ బ్రణా,మాదివిధుల నడపు నాదుపలుకు. 139

క. పరమప్రియమున నాకై, పరిరంభణ సేసి గాఢబాంధవసాంద్రా
దరమున [6]సంభావింపు వి,దురుతోఁ మధ్యస్థుఁ డగుహితుం డతఁ డనఘా. 140

వ. అనియెఁ దదనంతరంబ యర్జునుండు. 141

చ. [7]జనులు వినంగ రాజ్యమున సాము గొనంగలవార మన్న యీ

---

1 బొడసూపిన. 2 తురగరథంబులతోఁ గూడఁగా వేగవచ్చిన...ధర్మజుఁ, డానరమున నిట్టు. 3 యందలి(ఱి)సేనుము చెప్పి...గ్రుచ్చి కవుంగలించు. 4 పచ్చె...దన మోముఁ గన్నులను జొప్పెడు (బొడ్డెడు) నశ్రులఁ...యెంతయుఁ, బడు గిటు పాలలోఁ. 5 గురుఁడు భీష్ముఁ డాది...నాదుమారు; మాదరమున. 6 సంభాషింపు...మధ్యస్థుఁడును హితుం. 7 జనులు వినంగ రాజ్యము భగంబు గొనం గలవార మైన నీ.

[1]జనపతికార్యనిశ్చయము సమ్మతి గైకొని చేసిన సుయో
ధనుఁడును దమ్ములుఁ సఖులు దానికి నేమును నియ్యకొందు మొం
డనిన సపుత్రమిత్రముగ నద్దెస నందఱు గ్రొచ్చి పాఁతుదున్. 142
మ అనినఁ మెచ్చ వృకోదరుం డితఁడు కార్యం బింతదెల్లంబుగాఁ
బొనరం బల్కఁనె యంచుఁ బేరెలుఁగు సొంపుం బొంద వక్త్రంబు పా
ల్పున దర్పం బొలయఁంగ నంగములకుం బొంగారునుద్భ్రంహిత
ధ్వని యై పొల్చుమహోగ్రసింధురముచందం బొంది యొప్పెం గడున్. 143
క. నకులసహదేవులును దా,నికి సంతస మంది యిట్లు నెయ్యము కయ్యం
బొకతెఱఁగు సేసికొని తడ,యక రమ్మని పలికి రప్పు డచ్యుతుతోడన్. 144

### శ్రీకృష్ణుఁడు నారదాదిమహామునులం గని సంభావించుట.

వ. ఇవ్విధంబునం బొండునందను లందఱును గోవిందునకు వలయుమాటలు సెప్పి
యతనిఁ గౌఁగిలించికొని యథోచితప్రకారంబున వీడుకొని వలగొని మగిడిరి
తక్కినవారలు నర్హాంబు లగుతెఱఁగుల నామంత్రితులై మరలిరి మాధవుండు
ను బ్రయాణసర్వసంభారనిర్వాహకులఁ గలయం గనుంగొని తగినసల్లాపంబులు
సేసి కరినగరంబుపెండెరువు గైకొని దారకునిచతురత్వంబునఁ దురంగంబుల
పటుత్వంబున నత్యంతసమీచీనం బైనయానంబున మనం బలరం జనిచని
యొక్కయెడ నారద జమదగ్ని కణ్వాదు లగుమహామునులం గొందఱం గని
రథంబు డిగ్గి నమస్కరించి సద్భక్తితాత్పర్యంబునఁ గుశలం బడిగి మీ రిక్కడకు
విజయంచేయుటకుఁ గతంబేమి సేయం గలపని యెయ్యది నా కానతిం డనిన
నారాయణునకు నారదుం డి ట్లనియె. 145

సీ. అనఘ పుణ్యాత్ముఁడ వగునిన్నుఁ గనుఁగొనఁ గౌరవసభ నీవు గారవమునఁ
బలికెడిపలుకులభంగు లాకర్ణింప విదురభీష్మాదులు వినుతెఱఁగు
సుత్తరం బిచ్చుకారోక్తులు నెఱుఁగంగ వేడుక వచ్చిరి వీర లెల్ల
నని చెప్ప విని లెస్స యట్లు చేయుదురుగా [2]కని హరి వల్కిన నమ్మునీంద్రు
తే. లతని దీవించి నీవు పో మ్మచటి కేము, నరుగుదెంచెద మని ప్రీతి ననుప నరిగి
యొక్కపుణ్యాశ్రమంబున యొద్దియేట, విడిసి దివసప్రవర్తనవిధులు నడిపి 146
వ. కమలనాభుండు గదలిపోయి సూర్యాస్తమయసమయంబునఁ గుశస్థలంబు సేరం
జనునప్పు డందలివిప్రు లెదురు వచ్చి కాంచి నిజనివాసంబులకుం జనుదెం డని
పిలిచినం బ్రసన్నవదనుం డగుచు సమ్మర్దంబు వలవ దని పలికి విశాలరమణీయం
బైనబహిరంగణంబుసం బటకుటీరప్రకరం బెత్తించి విడిసి తగువారును దాను
ను వారలగృహంబుల కరిగి యభ్యాగతపూజలు గైకొని వారిని సంభావించి
విడిదలకుం జని సమయసముచితవృత్తిం బ్రవర్తిల్లు చుండె నంత నక్కడ. 147

---

1 జనపతివాక్యనిశ్చ. 2 కని పల్కినను విని యమ్ము.

తే. వార్త విని యాహుణమ కౌరవక్షితీశ్వ
రుండు గాంగేయగురువిదురులను బుత్ర
సంజయునిఁ గర్ణ సైంధవ శకునిఁ బిలువఁ
[1]బనిచి తా నిట్టు లనియె నందసునితోడ. 148

వ. కృష్ణుండు పాండవ[2]కార్యార్థంబుగా మనయొద్దకు వచ్చుచున్న వాఁడు నేఁడు కుశస్థలంబున విడిసె రే పిందు వచ్చు నని వింటి మిట్టియాశ్చర్యంబునుం గలదే సర్వలోకాభిగమ్యుం డగునమ్మహానుభావునకు మన మభిగమ్యుల మైతిమి మన కింతకంటెను బెం పెయ్యది యతం డెవ్వరివలన సంతుష్టుం డయ్యె వారికి శుభంబును నెవ్వరిదెస ననాదరంబు సేసె వారికి నశుభంబు నగుట దప్ప దత నికి వలయుపూజ లాచరించుటకు సంవిధానంబు సేయుము గృహాలంకరణాది మంగళప్రకారంబు లనుష్ఠింప నియమింపు మతనిచిత్తంబును నీవిభవంబును దనమీఁదిప్రియంబునుం దోఁచునట్టితెఱంగున సమస్తంబును సమకట్టుము. 149

క. అనిన ధృతరాష్ట్రుపలుకులు, గొనియాడిరి సంతసిల్లి గురుఁడును భీష్మం
డును నౌఁగా కని దురోధ, నుఁడుం [3]బరిచారకప్రతతిఁ బిలిపించెన్. 150

వ. ఇట్లుచితపరివారంబు రావించి యతండు. 151

క. ఆలుకుఁడు మృగమదమునఁ, గ్రుగ్గులు వెట్టుఁడు గప్పురమునఁ గుంకుమమునఁ గో
డలు పూయుఁడు మణిదామక, ములు గట్టుఁడు పెద్దకూటమున సొంపారన్. 152

వ. మఱియు నగ ళ్లెల్లను శోభిల్ల నలంకారంబు సేయుండు. 153

క. పెనుపుం జతురత మెఱయఁగ, మనయింటను దుస్ననేనుమందిరమున శో
భనశిల్పము లొనరింపుఁడు, చనుఁడు వ్యకస్థలమునందుఁ జప్పరము లిడన్. 154

వ అదిమ[4]విడిపట్టు గాఁదగియెడుప ట్లని పలికి వాసుదేవుండు రేపకడయ వచ్చు నంత కుమున్న యింతయుం గావింపవలయు ననిపనిచి పురంబున నుత్సవంబు సాటుం డని నియోగించి వివిధగంధమహితమాల్యంబులు సంపాదింపను మణిభూషణ చిత్రాంబరంబులు సమకట్టను సరసాన్నస్వాదుపానద్రవ్యంబు లొడఁగూర్పను నేర్పరు లగుతజ్జ్ఞుల నియమించె నట్టియెడ నాంబికేయుండు విదురున కిట్లనియె.

ధృతరాష్ట్రుఁడు విదురునితో శ్రీకృష్ణునిరాక నెప్పి సంతోషించుట.

క. వివిధమణిమయరథంబులు, జవనాశ్వంబులును భద్రసామజములు ర
త్నవిభూషణములు దాసీ, నివహంబులుఁ జాలఁ గృష్ణునికి నే నిత్తున్. 156

క. మనయింట సుయోధనుగృహా, మున దుశ్శాసనునికేతమున నెయ్యది యా
తనిచూడ్కి కించు నది యై, యల్లను గౌరవ మొప్ప నీ వలయు [5]మన కనఘా. 157

చ. అన విని యాతఁ డిట్లనియె నంబుజనాభునిఁ బ్రీతుఁ జేయు కం

---

1 బనిచి యిట్లనె దనదునందసునితోడ. 2 కార్యార్థి యై. 3 బరివారకప్రతతిఁ బిలిపించెన్. 4 విడివట్టు..పట్టు గావలయు నని. 5 మన మనఘా.

టెను హిత మైనకృత్య మొకటిం గలదే యది మేలు పాండునం
దనులకు నైదయూళ్లు లుచితస్థితి నిచ్చుట [1]కోప మన్నయు
న్కిన యిటు లోపుకల్గి ధరణీవర యేమిట వచ్చెఁ జెప్పుమా. 158

ఉ. నీతలఁ పేను గంటి నొకనేర్పున శౌరికి లంచ మిచ్చి సం
ప్రీతునిఁ జేసి కార్యగతి భేదము సేయఁగఁ జూచె దింత జే
యైతిగదే సుమేరుసదృశార్థముఁ జూచియుఁ బార్థుఁ బాయునే
యాతఁడు క్రీడిభక్తియును నచ్యుతు పెంపును నీ వెఱుంగవే 159

తే. అర్జునుఁడు ప్రాణతుల్యుండు హరికి నట్లు, గాన జలపూర్ణమంగళకలశమునకుఁ
బాద్యమునకును గుశలసంప్రశ్నమునకు,మిగుల నొండు జనార్దనుమెచ్చు గాదు.

క. [2]మనకిడకు నేమికార్యం,బునకై యాతండు వచ్చెఁ బూనికిమెయి నా
పని వంచింపక చేయుట, విను మతనికిఁ బ్రియము దక్కఁ వేయును నేలా. 161

వ. అనిన విని దుర్యోధనుండు దండ్రి కిట్లనియె. 162

క. ఆది విదురుచెప్పినట్టిద, తుదిఁ గృష్ణుఁడు పాండుసుతులతో వే ఱగునే
పద నెఱుఁగ కీఁగి యిచ్చిన, బెదరి రనరె యొచ్చె మైనఁ బిమ్మట నగరే. 163

ఆ. అతఁడు పూజనీయుఁ డగు నేనెఱుంగుదు, నైన ధనము లీఁగి ననదతనము
వచ్చుఁ బెచ్చువెరిఁగి వైరులు గర్వింతు, రేల పగ యడంగు నిట్టు లైన. 164

క. అనవుడు భీష్ముఁడు ధృతరా,ష్ట్రున కిట్లను [3]నీవునుం గొడుకు నేమే ని
చ్చిన నొకటి యూఁగి లేకు,న్నను వే ఱొక్కటి దలంచునా కేశవుఁడున్. 165

క. విను మతఁడు సేయఁ బూనిన, పని దప్పింపంగ రాదు పాండవులం దే
ర్పను గృష్ణుఁడు వెరవుగఁ జొ,చ్చిన మే లాపురుషుపనుపు సేయుము పుత్రా.

క. నారాయణుండు ధర్మా,ధారూఢము గాఁగఁ బలుకు నది నీవును నీ
వారును గైకొని యెంతయు, గారవమునఁ జేయ నెల్ల కార్యంబు నగున్. 167

క. అనుటయు సుయోధనుఁడు భీ,ష్మున కిట్లనుఁ బాండురాజసుతులకు నిమ్మే
దిని హరి సగపా లీఁ దగు, [4]ననుఁ బో యే నీనుగాని యది య ట్లుండెన్. 168

వ. వే ఱొకకార్యంబు సేయం దలంచితి నది వినుము పాండవులకు నేడుగడయు జనార్దనుం డతనిం బట్టి బంధించిన తెక్కలువిఱిగినపులుఁగులుంబోలె వారు నాకు విధేయు లగుదురు పాంచాలయాదవాదు లైనతదీయబంధుమిత్రులు నా వశంబున వర్తిల్లుదురు సమస్తదేశంబులు నేన యేలుదు దీనికిం దగినయుపా యసహాయంబు లనువు సేసెద నీ వింక నేమి సెప్పెదవు చెప్పు మనిన విని యతి ఘోరం బగునవ్విచారంబునకు నమాత్యసహితంబుగా సంతప్తచిత్తుం డై వై చిత్రవీర్యుండు గొడుకున కిట్లనియె. 169

---

1 కోపు కున్నయుఁ. 2 మన దెసకు...పని పంజరంబు (వేగిరంబు) సేయఁట. 3 నీవుఁ గొడుకు చొప్పున నేమి. 4 ననఁ బోయిన నీను.

క. ఓహో యి ట్లనుట జగ,ద్ద్రోహం బిమ్మాట మఱవు దూతత్వంబుఁ
మాహాత్మ్యంబును ధర్మో,త్సాహంబును విను మబాధ్యతకుఁ గారణముల్.
క. ఈకారణములు గల వను, నాకొలఁదియె వాసుదేవుఁ డది గాకయుఁ గీ
డే కురు[1]వంశమున కతని, రాక యతం డేమి సేసెరా పాపాత్మా. 171
వ. అని యచలచ్చె నప్పుడు గాంగేయుం డాంబికేయున కిట్లను నీకొడుకు ప్రాణ
గొడ్డం బైనకార్యంబు సేయం దలంచె దామోదరు నిట్లు సేయం జూచెనేనిం
దానును బ్రథానులును వినాశంబుఁ బొందుదు రింతియ యిది సేసి రేమి సేయ
రేమి యమ్మహాత్మునెడ నీయపకారంబు విచారించినదుష్టాత్ములు నష్టాత్ముల కాక
యని పలికి యే నిట్టిదాని వినంజాల ననుచు మొగంబు గంటువెట్టుకొని దిగ్గన
లేచిపోయె ధృతరాష్ట్రుండును దుర్యోధనునితో నిటువంటికొఅగాములు మనం
బునం దలంచినప్పుడు సేయం గలవాఁడవు గావున దీనం జేటు వచ్చు నుడుగు
మయ్య యని చెప్పి యతనిం దక్కినవారినిం బోవం బనిచి తగినవర్తనంబున
నుండె మఱునాఁడు. 172

సీ. కాలోచితము లగుకరణీయములు దీర్చి కమలనాభుఁడు రేపకడయ కదలి
తనుఁ గుశస్థలవాసు లనుప రా నందఱు నాదరంబున నిల్పి యరుగునపుడు
గజ్జంబులును బండ్లు గంధమాల్యంబులు ధృతరాష్ట్రసుతుఁడు వుత్తేరఁ బ్రీతి
నెడ నెడఁ గొని వచ్చి యిచ్చినవాని నెల్లను వేడ్క ననుభవించినవిధంబు
తే. సలిపి యనుభవ మొల్లక చనఁగ నెదురు, బాహ్లిక ద్రోణభీష్మాది[2]బంధుమిత్ర
గణము సర్వభూపాలలోకంబుఁగురుకు,మారవర్గంబుఁ బుత్తెంచె మనుజవిభుఁడు.

శ్రీకృష్ణుఁడు ధృతరాష్ట్రునిమందిరంబునకుఁ బోవుట.

వ. ఇట్లు దుర్యోధనుం డొక్కరుండు దక్క నెల్లవారిం దూర్యాదిశోభనపదార్థం
బులు సమకట్టి ధృతరాష్ట్రుండు వనుప నెదురొక్కినవాసుదేవుండు వారల
నందఱ నన్యోన్యాలింగనసంభావించి కృతవర్మ దమవాఁడు గావున నతనికి సవి
శేషస్నేహంబు నేసి యతండు [3]సేరువ రా సనుస్తజనంబులుం బరివేష్టింపం జని
తనరాకకు నలంకృతంబును బ్రమోదచాపలసుభగజనంబును నైన పురంబు సొచ్చి
రాజమార్గంబున నరుగునవసరంబున మౌక్తికమిళితంబులు బహుగంధలుళితం
బులు నగునక్షతప్రకరంబులును బుష్పనికరంబులునుం జల్లుచు సంతసిల్లుచు
మ్రొక్కుచుఁ జొక్కుచు నిరుగెలంకుల రమ్యహర్మ్యంబులపై నిలిచి పొలిచి
కనుంగొనునంగనాజనంబులు తమలోన. 174

సీ. ప్రాణంబుతోఁ గూడ [4]రక్కసిచన్నులపాలు ద్రావినప్రౌఢబాలుఁ డితఁడె
వ్రేల్మిడిఁ జాణూరు విఱిచి లోకముల మెచ్చించినయాజగజెట్టి యితఁడె

---

1 వంశమునకుఁ దన, రాక. 2 బంధువిప్ర. 3 చేరువఁ దాను...బ్రమోదభాషల శుభకరంబును నైన. 4 పణఁతిరక్కెసచన్నుబాలు గ్రోలిన.

దుర్వృత్తుఁ డగుకంసుఁ దునిమి యాతనితండ్రిఁ బట్టంబు గట్టినప్రభు వితండె
సత్యభామకుఁ బారిజాతంబుపైఁ గలకోర్కి దీర్చినరసికుం డితండె
తే. వెన్నలును గోపికాచిత్తవృత్తములును
నరసి మ్రుచ్చిల నేర్చినహరి యితండె
శ్రుతిశిరోభాగములఁ దనసుభగచరణ
సరసిజామోదమును గూర్చుచతురుఁ డితఁడె. 175

వ. అనుచు నతికుతూహలంబున నవలోకింప నాబాలవృద్ధం బగుపౌరలోకం బాలో
కనకౌతుకంబునఁ దనరథంబు గదిసిన సందడి జడియువేత్రహస్తుల వారించుచు
నారాయణుండు సమ్మర్దమందగమనంబునం జని మణితోరణసుందరం బగు రాజ
మందిరద్వారంబు ప్రవేశించి కక్ష్యాంతరంబులు గడచి యేనుంగుమొగసాలఁ
జొచ్చి యరదంబు డిగ్గి యల్లన నడచునప్పుడంతకు మున్న యరిగి భీష్మద్రోణ
ప్రముఖు లగువారలు ధృతరాష్ట్రునిం బొదువ నతండుఁ బ్రత్యుత్థానంబు సేసి
విదురసంజయసహితంబుగా నెదురొక్కానం జేరి. 176

ఆ. అతనిఁ గౌఁగిలించి యచ్చటఁ గలవిదు,రాదిశిష్టజనుల నాదరార్ద్ర
[1]బంధుదృష్టిఁ జూచి పరిరంభసంభావ,నము లొనర్చి శౌరి ప్రమద మెసఁగ.

వ. వార లందఱికిను సాత్యకిని దగినసమాచారంబులు నడపం బనిచె నట మున్న
ధృతరాష్ట్రుపనుపునం దెచ్చి పెట్టిన నచ్చోటన యున్నయున్నతకనకాసనంబున
నతం డునుప నాసీనుం డయ్యె నవ్వాసుదేవునకు విహితానుష్ఠానపరాయణు
లగునగరిపురోహితులు రాజానుమతంబున నర్ఘ్యపాద్యమధుపర్కాద్యుపచా
రంబు లాచరించి యతనితమ్ముని నర్హాపీఠంబున నునిచి యర్చించిరి నరనాథుం
డును దొరలును నిజోచితాసనంబుల నుండిరి కొలు వెల్లను సూర్యోదయసమ
యంబునఁ గమలాకరంబువిధంబున [2]వికసించి యుండె నయ్యవసరంబునఁ
గృష్ణుండు ధర్మనందనువచనంబులుగా నాంబికేయునకుం దగువారలకుం బ్రణామ
పరిరంభణప్రముఖసముచిత సంభావనంబులు వలికి సంభాషణంబులకుం
జొచ్చి. 178

క. రాజునకుఁ దియ్య మెసఁగెడు, పూజావచనముల నెయ్యపుంబలుకులఁ [3]జే
రోజమెయి జంధుమిత్రస,మాజములకు మేలములఁ గుమారులకుఁ దగన్. 179

వ. ఇంపు వుట్టించుచుఁ గొండొకసేపు నిలిచి పుండరీకాక్షుండు విదురసదనంబు
నకుం జనియెద మటియుఁ బోవలయునెడలకుం బోయి వచ్చెద నని పలికి
యాంబికేయుననుమతి వడసి యరుగ విదురుండు ససంభ్రమంబునం గడచి
చని [4]మంగళోపచారసహితంబుగా నెదురొక్కని భయభక్తివినయస్నేహా

---

1 భావదృష్టిఁ జూచి. 2 విలసిల్లి యుండె. 3 జే, నోజనయి. 4 మంగళాచారసహి.

[1]నందంబులఁ గందళితుం డగుచు గోవిందునకు దేవోపచారంబుల ననేకప్రకారంబుల నర్చన లిచ్చి కౌంతేయులకుశలం బడిగిన నతనికి వారలవృత్తాంతంబు సమస్తంబును సవిస్తరంబుగాఁ జెప్పిన యనంతరంబ. 180

క. ముదమునఁ గృష్ణుఁడు గుంతీ, సదనమునకుఁ జనియె నపుడు సమ్మదమున నవ్విదురుం డోగిర మొనరిం,చెద ననుఁ తన్నడుగ నట్లు చేయుం డనుచున్. 181

వ. చని కాంచిన నద్దేవియు నతనితోడునీడయుంబోనితనకొడుకులం దలంచి యడలు పుట్టిన నమ్మాధవుమెడ వట్టికొని యెలుం గెత్తి యేడ్చిన నతండు సంబోధించి యూరార్పు నెట్ట కేలకు నుడిగి యాతనికి నాసనవిన్యాసనాద్యుపచారంబులు సేయించి తత్సమీపంబున నుచితపీఠంబునం గూర్చుండి గద్గదకంఠంబుతో నిట్లనియె. 182

సీ. నీశిక్షఁ బెరుఁగుట నీతిమంతులుఁ బుణ్యపరులు శూరులుఁగదా పాండుసుతులు
సుఖవృత్తిఁ బెక్కుండ్రసూరెలఁ గొలువ నుండెడువార లిడుములఁ బడుచు నిర్జనం బైనకాననలోనన యెట్లు నిలిచిరి ననుఁ బెట్టి [2]నాయెద గొనుచుఁ జనిరి యేను వడ్డింపంగ నిం పారఁ గుడిచి మెత్తనిశయ్య నిద్రించి వినుతభద్ర

తే. గానకరిబృంహితముల మేల్కాంచునట్టి
వారు కందమూలంబు లాహారములుగఁ
బొదలఁ బుట్టలఁ బడి యుండి పుట్టుఁగు మెకము
లఱవఁ మేల్కను చుండిరే యక్కటకట. 183

ఆ. తండ్రిలేనిప్రజలు దల్లిని బాసి పె,ద్దయునుగాల మివ్విధమునఁ బడిరి
భంగపాటు దుఃఖపాటును సంకట,పాటుఁ గలిగె విరటుపాలఁ బిదప. 184

వ. అని వెండియు. 185

ఉ. దానదయాపరుం డయినధర్మతనూభవునేమ మెట్లు పం
చాననవిక్రముం డగుబకారికి భద్రమె యస్త్రశస్త్రవి
ద్యానిపుణుండు క్రీడి సుఖయా వినయాభరణుల్ గవల్ సమా
ధానసమేతులే యకట ద్రౌపది సాధ్వి [3]సుఖంబె దానికిన్. 186

చ. కొడుకులకంటె నయ్యనుఁగు[4]గోడలి కెక్కుడు గూర్తుఁ గోడలుం
గొడుకులు నేయుభక్తి కట కోటిమడుంగులు భక్తి నాకు నె
ప్పుడుఁ దగఁ జేయుచుండు నది పుణ్యచరిత్ర కులాగ్రగణ్య కొ
త్తడి సకలంబుఁ జూడ సభ దైన్యముఁ బొందుట సూచి పొక్కితిన్. 187

తే. నాఁడు ద్రౌపది పడినబన్నములు సూడ
[5]నోర్చినప్పుడ యెండకు నోర్వఁ జెపుమ

---

1 నందకందళితహృదయుం డగుచు. 2 నాయండఁ గొనుచుఁ. 3 శుభంబె దానికిన్. 4 గోడలు నెక్కుడు గూర్చుఁ. 5 నోర్చునప్పుడె నెంతకు.

యంతగడచినదుగిఖంబు లనుభవింపఁ
గలవె లోకంబువారికిఁ గమలనాభ. 188

వ. అట్టియెడ. 189

క. విదురుం డొక్కఁడు దక్కఁగ, సదస్యు లెవ్వారును ధర్మసంక్షయ మిది గూ
డదు నార యతనిశీలమ,కుదు రీలోకమున కింతకుం దలఁపంగన్. 190

వ. అని ఇవ్విధంబునఁ గృష్ణుతోడఁ దనయుమ్మలికంబు లన్నియుఁ ద్రవ్వికొని శోకంబు
వెల్లిగొనఁ గొండొకదిగం బాఱెడుచిత్తంబుతో మఱియు నిట్లనియె. 191

క. ఇది యెల్లను నొకతల యా, పదుమూఁడేఁడులును నాకు బావకొడుకుచే
నదయ మఁగుకూడు గుడుచుట, యదియొకతల యయ్యె నేమి[1]యనఁగలదనఘా. 192

క. తన్నుఁ దనతమ్ములను నా, కన్నకొడుకులట్ల తలఁతుఁ గాని విభేదం
బెన్నఁడు నామదిలేమికి, వెన్నుఁడ వైవంబ సాక్షి వినుము పలికెదన్. 193

క. ఇది నిక్కం బగునేనియుఁ, దుది నీవుం బొండవులును దురితరహితు లై
ముద మందఁ జూడఁ గనియెద, నది దీనికి మందు సువ్వె యంబుజనాభా. 194

సీ బావ యొప్పం డనుపలుకుల నే మగు నాతనికొడుకుఁ గీడాడ నేల
కురువృద్ధుఁ డగుబాహ్లికుని దూఱ నేటికి భీష్మునిపైఁ బ్రయి వెట్ట నగునె
యిట్టికూరులయింటి కిచ్చినమనవారి నందుఁ గా కట్లు దా ననుట మేలె
యర్జునుపుట్టినయప్పుడు వీఁడు లోకము లెల్ల గెల్చు పొగడ్త మొగులు
తే. ముట్టునట్టిద యగు రణమున జయించుఁ, గౌరవుల సోదరులుఁ దాను భూరిరాజ్య
గౌరవముఁ బొందు నని యశరీరవాణి, వలికె నది దిట్టువడుఁగాక వలయునేని. 195

వ. ధర్మంబు గలుగునే నది నిక్కం బయ్యెడు దాని కెల్లను నిర్వాహకుండవు నీవు
గలవు గాదె సీమన్నించునెచ్చెలులకుం జ్వెపెడుమాటలు గలవు విను మయ్య
ధిష్ఠిరుతో నిట్లనుము. 196

క. వేఁడికొని కృపణు లై కను,పోఁడిమి యది యేల రాజపుత్రులు దమ్మై
వాఁడిమి దప్పిన నిప్పులు, వేఁడిమి సెడినట్లు జనులు విని యులుకుదురే. 197

వ. భీమార్జునుల కిట్లని చెప్పుము. 198

ఆ. కొడుకుఁ గాంచు రాచకూఁతు రెద్దానికి, నట్టిపనికి నుచిత మైనసమయ
మొదవేఁ దడయు టింక నొప్పదు జనములు, నట్లుగాని పురుషు లనరు మిమ్ము.

క. భుజబలమున జీవించుట, నిజధర్మము మెత్తఁబడుట నింద్యము మాద్రీ
ప్రజలకుఁ జెప్పుము ద్రుపదా,త్మజఁ గార్యం[2]బడుగు మనుము తగ నందఱితోన్.

చ. అలిగినభీమఫల్గునుల కడ్డము లేమి యేఱుంగు[3]దంతలం
తలు వడి వాని నీఁగ వలదా విను మాపని కెల్లఁ బొండుపు

---

1 యనఁ గల ననఘా ; దానన్. 2 బుడుపు. 3 దెంతలెం,తలు.

త్రుల్ కలవారు నీ కెటులు దోఁచిన నట్లులు సేయువారు గా
కలఘువిచార నాయలఁత యార్పుము నఁ గడతేర్పు మెమ్మెయిన్. 201

వ. అనినఁ గృష్ణుండు గొంతి ననునయించి యి ట్లనియె. 202

### శ్రీకృష్ణుఁడు గుంతీదేవి నూఱడించుట

చ. సుగుణవు పుట్టినింటికిని చొచ్చినయింటికిఁ దేజ మెక్కఁగాఁ
దగుచరితంబునఁ నడచుధన్యవు ధీరవు దేవి నీ వెడ
న్వగ లడఁగింప కున్న భువనంబుల నిం కిట నెవ్వ రోర్చువా
రు గలఁక దక్కు-మీ హృదయరోగము లన్నియుఁ బుచ్చి వై చెదన్. 203

క. తనయులుఁ గోడలు నేమం,బున నున్నా రధికభ క్తిపూర్వముగా దం
డనమస్కా-రంబులు నీ, కొనరించిరి కౌఁగిలించి [1]రుల్లములఁ దగన్. 204

క. నీకొడుకు లొండుసుఖములు, నేకొన రవ్వీరసుఖమ చి త్తములఁ గరం
బాకాంక్షింతు రలంతులఁ, బోక గలుగు నెట్టు లల్పబుద్ధులె వారల్. 205

క. ఉత్సాహంబున శత్రుకు,లోత్సాదనవిధి యొనర్చి యున్నతసామ్రా
[2]జ్యోత్సవము నొందుపుత్రుల, నుత్సుకతం జూతు గాక యూఱిడు మింకన్.

చ. అన విని మోము విచ్చుచు మురారికి ని ట్లనుఁ గుంతి పాండునం
దనులకుఁ దండ్రియుఁ గురువు దైవము నారయ నీవ కావె నీ
మనమున ధర్మముఁ హితము మంచిగఁ జూచి [3]విధించినట్లు చే
సి నెగడువారు గాక నినుఁ జేరిన నాపద లొంద నేర్చునే. 207

క. వారలకయేల మాధవ, కౌరవులకు మఱియు నీజగంబుల కెల్లం
జేరుగడ నీవ నీపలు, కారయ వేదంబ కాదె యఖిలంబునకున్. 208

వ. అనినం బ్రసన్నవదనుఁ డగుచు నద్దేవి గారవించి యామంత్రణంబు సేసి తదా
వాసంబు వెలువడి తనరాకకు నలంకృతం బైనదురోధనుమందిరంబునకుఁ గృ
తవర్మ సాత్యకిసమేతుం డయి పోవుగోవిందునిం గని తదీయద్వారపాలకులు
సంభ్రమంబునం బఱచి యతని కెఱిఁగించి తదనుమతంబునం బఱతెంచి యె
దురొక్కని కక్ష్యాంతరంబుల సందడి నెడ గలుగ జడియుచు వినయంబునం
దోడొక్కని చన నమ్మనుజవిభుండు శైలాసశిఖరాకారం బగుసౌధంబున బాహ్లీక
భీష్మద్రోణప్రభృతులును గర్ణశకునిసైంధవాదులును దుశ్శాసనవికర్ణదుర్ముఖప్ర
ముఖులును మఱియు ననేకదేశాధీశులునుం బరివేష్టింపఁ బేరోలగంబున సిం-హా
సనాసీనుం డై యున్నయెడకుం జనునప్పు డాసుయోధనుండు సపరివారంబుగాఁ
బ్రత్యుత్థానంబు సేయం జేర నరిగి యతనికిం దగువారలకు నాలింగనాద్యుప
చారంబులు దానుం దమ్ముండును నాచరించి. 209

---

1 రుల్లము చెలఁగఁ. 2 జ్యోత్స్నవముఁ బొందుపుత్రుల. 3 విధించితట్లు చేసి... జేరిన వారికిఁ గీడు గల్గునే.

క. అతఁడనుపఁగఁ గనకమయో,న్నతపర్యంకంబునందు నారాయణుఁ డూ
ర్జితమహిమ [1]నుండి యభ్య,ర్చితుఁ డయ్యెఁ దగంగ నతనిచే సత్కృతులన్. 210

శ్రీకృష్ణుఁడు దుర్యోధనునితో సంభాషించుట.

వ. సాత్యకియును సముచితప్రకారంబునం బూజితుం డయ్యెఁ దదనంతరంబ నిజాస
నాసీను లయి తనమొగంబునం జూడ్కి నిలిపి యున్న దుర్యోధనాదులతో
మాధవుండు మధురసంభాషణంబులు సేయుచుండె నట్టియెడ. 211

తే. సముచితంబుగఁ గూరలచంద ముగ్గ,డించి కుడుపు తెఱంగు వుట్టించి పలుకు
నాసు యోధనుతోఁ గృష్ణుఁడచటఁదాను, గుడువనొల్లకయునికియేర్పడఁగఁజెప్పె.

వ. చెప్పినవిని దుర్యోధనుండు సూర్యసూనువదనం[2]బవలోకించియల్లన యి ట్లనియె.

క. హరి పలికినవిధ మెంతయు, నెర వై యున్నయది వింటె యిమ్మాట తెఱం
గరయుదము తొలుత నీపెను, పరిచందం బెల్ల [3]నెఱుక పడియెడుఁ బిదపన్. 214

వ. అని యచ్యుతున కి ట్లనియె. 215

తే. వలయునన్న పానంబులు పలుదెఱఁగుల, నేర్చువిధముల నేమొడఁగూర్చి వేడ్క
నున్న నీ వుపయోగింప నొల్లకునికి, బాంధ[4]వమునకు నీతికి బాహిరంబు. 216

క. కౌరవులకుఁ బాండవులకు, నారయ నీ వొక్కరూప యసదృశధర్మా
చారుండవు రాజునకుం, గూరుతు గత మేమి యి ట్లగుటకుం జెపుమా. 217

క. అనుడు నుపేంద్రుఁడు మనుజేం,ద్రున కి ట్లను దూత లెందుఁ దొలిదొలి గుడువం
గొనఁ గట్టఁ [5]డొడఁగుదురె వ,చ్చినకార్యము దీర్చి పిదపఁ జేయుం డెల్లన్. 218

వ. అనిన గాంధారీనందనుండు దేవకీనందనున కి ట్లనియె. 219

ఆ. వేగపడుట మేలె వినుము కార్యము దీఱుఁ, దీఱ కుండ దాని తెఱఁగు దగిన
యప్పు డాడ రాదె యిప్పుడు ముకుఁద్రాటఁ, గాలు గ్రువ్వ నేల కమలనాభ.

వ. నీవు వచ్చినవాఁడవు మాయింటఁ గుడిచి కూర్చుండి యెల్లపనులుం జెప్పుట
యొప్పుఁగాక కుడువ నొల్ల ననం దగునె దీనికిం గారణంబు నాయెఱింగినయది
లేదు విచారింపక పలికి తనిన మందరధరుండు [6]మందస్మితంబుతో నందఱం
గలయం గనుంగొని ధార్తరాష్ట్రకరంబు గజంబు పల్లవం బల్లన తెమల్చులీలం
గేల నమర్చి యిట్టిమాటలు తేటపఱుప వలయు నేని వినుమని యతని కి ట్లనియె

చ. ప్రియ మెసఁగం దగం బిలిచి పెట్టెడుకూ డది లెస్సకూడు ద
క్కియనయహీనతం దమకు నాపద యైనెడ నిట్టు నట్టు నే
మియు నన [7]లేనికూ డెదిరి మేవడి యై చను నీవు మాదెసం
బ్రియుఁడవు గావు మాకు ధృతిపెం పఱి నాపద లే దొకింతయున్. 222

వ. ఱట్లుం గాక. 223

---

1 నెరసి యభ్య. 2 బునం జూడ్కి నిలిపి యి ట్లనియె. 3 నేరుపడియెడుఁ. 4 వంబున నీతికి; వంబున కిది సీతి. 5 ఁణఁగుదురె 6 మందస్మితవదనంబుతో. 7 లేమికూ డదియుఁ; డు దిన.

క. పగవారియింటఁ గుడిచిన, నగుఁ దమ కనుమాన మమృత మైనను దారుం
బగతురకుఁ గుడువఁ బెట్టఁగఁ, దగ [1]దొడళుల కెప్పు డెవ్విధము వాటిలునో.
వ. నేను బగతుండనె యంటేని. 225
క. అలుగుదు పాండవులకు వా,రలు నాకుం బ్రాణములు ధీరావల్లభ యి
ట్టలముగఁ దమ ప్రాణములకు, నలుగుజనులు పగతు రగుట యనుమానంబే 226
ఆ. కారణంబు లేక కౌంతేయులకు బాల్య, మాది గాఁగఁ గీడె యాచరింతు
పుణ్యపరులు దోడఁ బుట్టువు లార్యులు, వైర మెత్తఁ దగునె వారితోడ. 227
వ. ఇట్లున్న మీాయందఱియన్నంబులు దుష్టాన్నంబులు విదురుం డొక్కని య
న్నంబు భోక్తవ్యం బని నిశ్చయించితిఁ గావున నందుఁ బోయెద నని చెప్పి
యజ్జనపతి యనుమతిసేయఁ జనునప్పుడు తోడన బాహ్లికభీష్మాదికౌరవులును
గుంభసంభవప్రముఖు లైనమాన్యులును జని మాధవుతోడ మాయిండ్లు నెల్ల
ను గానిక లాయితంబులు నేసికొని నీవు విజయంచేయుటకు నెదుళ్లు చూచు
చున్నవార మని పల్కి ప్రార్థించిన నే నన్నిచోట్లకు వచ్చినవాఁడన యందఱి
యర్చనలుం గైకొంటిన మీరు నిలువుం డని వారల నిలిపి విదురుగృహంబు
నకుం బోయిన. 228
సీ. సంభ్రమస్నేహనిశ్చలభక్తియుక్తిఁ బవిత్రమజ్జనము గావించి విదురుఁ
డెల్లవంటకములు నేర్పడ బోనాలు [2]వేర్పింప నెంతయుఁ బ్రీతి ముంద
రోజమై బ్రాహ్మణభోజనం బొనరించి సపరివారముగ విశాలరమ్య
పూతస్థలంబునఁ బుండరీకాక్షుండు దమ్ముండుఁ దాను నుత్సవ మెలర్ప
తే. సరసరంజకమహనీయసంప్రయోగ, మగుచతుర్విధహృద్యాన్న మారగించె
లలితసంభావనామంజులంబు లైన, పలుకు లెడనెడ విదురున కెలమి యొసఁగ.
వ. అతండును. 230
క. [3]గోవింద సంభ్రమము సం,భావింపుము మాకు నిదియ పరమధనం బొం
డేవిధమున నీ కర్చన, గావింపం జాలువాఁడు గలఁడే యెందున్. 231
వ. అని మఱియు [4]నత్యంతవినయవాక్యముల నారాధించు చుండె నిట్లు కృతాహా
రుం డైనహరికిఁ జందనచర్చాద్యర్చనంబు లాచరించి యవ్విదురుండు కృతార్థుం
డై యుండఁ గవిగణికప్రముఖనిఖిలవిద్వజ్జనంబులు గాయకపాఠకవాంశికవైణి
కాది వినోదపాత్రంబులు నప్పరమేశ్వరుం గాన వచ్చి ప్రొద్దు పుచ్చి యభిమ
తార్థంబులు వడసి చనిరి రాత్రి యగుటయుం దగినయభ్యంతరమందిరంబున
హంసతూలికాతల్పంబున భుజంగతల్పు నునిచి యతనికడ నుచితాసనంబున
నుండి. 232

---

1 దొడ్లకు నెప్పు. 2 పెట్టింప...నత్సవ మొనర్ప. 3 గోవింద (సంభ్రమమె) నిన్ను నొగి సం. 4 నత్యంతవిమల.

ఆ. విదురుఁ డిట్టు లనియె నిదియొక కార్యంబు, గాఁగఁబూని [1]యిందు రాఁగఁ దగునె
దుష్టబుద్ధి నీచు దురోధనుండు నీ, మాట వినునె దురభిమానఘనుఁడు. 233

క. వచ్చినసైన్యంబులఁ గని, పెచ్చువెరిఁగినాఁడు ద్రోణభీష్ములలావుల్
[2]నచ్చియుఁ గర్ణుం డొక్కఁడ, యిచ్చుఁ దనకు విజయమనియు నెంతయుఁబొంగున్.

వ. నీ విట వచ్చుట వినినయప్పుడు ధార్తరాష్ట్రులందఱుం గూడం బాఱి తమలో నిశ్చయించినతెఱంగు నీశాసనం బుల్లంఘింపం గలవారు పాండునందనులకు నేమియు నీ కుండువారు దార యీథాత్రియంతయు బీఱు వోవ కుండ నేలువారు వారిం గూడినరాజు లెల్లను దిగ్విజయంబునాఁడు పాండవులచేత భంగపడినవారు గావునఁ గర్ణుతో నేకార్థుల మై చత్తుము గెలుతు మింతియ కాని యొండు లే దని నిశ్చయించికొని యున్నవా రట్లగుటంజేసి దురోధనుండు గండు మిగిలి యున్నవాఁడు సంధి గానేరదు వారల కందఱకు నిది ప్రాప్తకాలం బై యున్నయది యెట్లును నుడుగ నేర్చినవారు గా రిట్లు ద మ్మెఱుంగనిదు ష్టాత్ములనడుమం గూర్చుండుటయు నవ్వొంగలిఁ ద్తు లఱచువీఱిడియఱపులకు వంక లొ త్తి మాఱు నెప్పుటయు నొప్పక యుండు వెడంగు లగుటం గార్య వచనంబు లెఱుంగరు మొఱకు లగుటం బ్రతాపభాషణంబులకు వెఱవరు వారలతలంపులు గీడు నీమహనీయప్రభావబుద్ధిపారుషంబు లే నెఱుంగుదు నయినను బొండవేయులపై స్నేహంబునను నీమీఁదిభక్తినిం జెప్పెద నందుఁ బోవలవ దనిన వాసుదేవుం డతని కిట్లనియె. 235

తే. నీవివేకంబు నాప్తియు నెఱపి తీవు, తల్లిదండ్రులమాడ్కి హితంబు సెప్పి
తేను నారాక[3]తెఱఁ గెల్ల నేర్పడంగఁ, జెప్ప విని యేమి సెప్పినఁ జేయువాఁడ.

### శ్రీకృష్ణుఁడు విదురునితో సంభాషించుట.

క. ఎఱుఁగుదు నేను సుయోధను, కొఱగామియు నతనితోడఁ గూడిననృపు లం
దఱుఁ బగ మనముననిడికొని, యఱుముటయును సంధిపొసఁగదనియు మహాత్మా.

ఆ. పుడమియెల్ల [4]నొడ్డగెడ వయి గజవాజి, యుతముగాఁ గడంగి యుగ్రమృత్యు
ముఖము సొరఁగఁ దివురు మూర్ఖత మాన్చుట, యధిక మైనపుణ్య మనఘుచరిత. 239

వ. మానుషవచ్చునే యంచేని. 240

క. దొరఁకొని పుణ్యముఁ బొపము, నరుఁ డర్థిం జేయు చుండ నడమ నొకట న
వ్వార వెడలి తప్పినను ద,త్పరిణతిఫల మొందు నంద్రు ధర్మవిధిజ్ఞుల్. 241

వ. అట్లుం గాక.

తే. చుట్టములలోన నొప్పమి వుట్టినప్పు

---

1 యిట్లు రాఁగఁ. 2 నచ్చినఁ...విజయ మనుచు. 3 తెఱఁగెల్ల నేర్పరించి. 4 యొడ్డ గజవాజియుతముగాఁ, గడఁగి యుగ్రమృత్యుగతము గాఁగ, మృగము సొరఁగఁ.

[1]డడ్డపడి వారితోడఁ గోట్లాడి యైనఁ
దాని యుడుపంగఁ జొర కున్న వానిఁ గ్రూర
కర్ముఁ డని చెప్పుదురు కర్మ కాండవిదులు. 242

వ. కావున నీ రెండు దెఱంగులవారికి [2]శాంతి గావింపం బ్రయత్నంబు నేసెద ధర్మా
ర్థసహితం బైనతెఱంగుమాటలు మంత్రిజనసహితుం డైనసుయోధనునకుం
జెప్పెదఁ దనకుం బాండునందనులకు లోకంబులకు హితం బయినవిధంబు
వంచన లేక చెప్పెదునన్ను పాండవులవాఁ డని శంకించి యతండు నామాట
వినం డయ్యె నేనియు మేల కాక యిట్లు సొచ్చి చెప్పకున్న నన్నదమ్ములు దమ
లోనం బోరఁ గృష్ణుండు వారింపక యుపేక్షించెఁ దనచేతఁ జక్కంబడదా యని
యజ్ఞ సైనజను లాడుదు రెల్లభంగులం గార్యం బార్య లియ్యకొనం జెప్పుదు
ధార్తరాష్ట్రులుం దమకు బ్రదుకుతెరు వైన నాపలుకులు వట్టుదురు పట్టక
నీతలంచినచందమునం దులువ లై కలగంబొఱిన వారు నాముందర నిలువం
జాలుదురే యని పలికిన విదురుం డట్లకాక యని సమ్మతించి యామంత్రణంబు
నేసి నిజశయనస్థానంబునకుం జనియె ననంతరంబ. 243

ఆ. అతనివచనరచన యాత్మలోఁ దలపోసి, యిట్టివాఁడు గలఁడె యొందు ననుచుఁ
బాలికడలికడల పాటి యై యొప్పున,ప్పానప్పునందు శౌరి పవ్వడించె. 244

వ. ఇట్లు సుఖనిద్ర నేసి వేగుంబోకట మాగధమంగళగానంబుల మేలుకాంచి సమ
యకర్తవ్యంబులు సలిపె నట్టియెడఁ గృతవర్మయు సాత్యకియు వచ్చి పొడసూపి
నం బురుషోత్తముండు వారలు మొదలుగాఁ గలయిష్టజనంబులు పరివేష్టింప
నుచితప్రదేశంబున నున్నంత. 245

క. ఇనతనయశకునిదుశ్శా,సనసహితము గాఁగ నెలమిఁ జనుదెంచి సుయో
ధనుఁడు ప్రియోక్తులఁ దగువా, రును దానును వారిజోదరుం గొనియాడెన్.

వ. అతండును మధురసంభాషణంబులు నేయ వార లతనికి ధృతరాష్ట్రుండు బంధు
మిత్రాదిసమస్తపరిజనసమన్వితుం డయి పేరోలగంబున నునికి యెఱిఁగించినఁ
బ్రియంబునఁ గట్టాయితం బైనతే రెక్కి భేరీశంఖచామరప్రముఖభద్రచిహ్నం
బులతో వెడలి గరుడధ్వజంబు గ్రాలఁ గృతవర్మసాత్యకు లొక్కరథంబు
నను దుర్యోధనాదిదుష్టచతుష్టయం బొక్కరథంబునను బార్థ్వంబుల రాఁ
బోరులకుఁ గన్నులపండు వగుచు రాజమందిరద్వారంబు నేర నరుగునప్పటియు
లివునకుఁ గొలువువా రెల్ల నత్యుత్సుకులై యెదురుచూడ రథోత్తమంబు [4]నవత
రించి యరవిందనాభుండు. 247

తే. ఎదురువచ్చినవిదురునియిచ్చుకరముఁ, దమ్ముచేయును రెండు హస్తములఁ బట్టి

---

1 డడ్డవడి తాను వీరితో నాటలాడి, యైన నుడుపంగఁ. 2 సంధిఁ గావింపం. 3 కడలిపాన్పు (కడరఁబాటి) పాటియై యొప్పగు, పాన్పుమీఁద రౌరి. 4 నుత్తరించి.

నడచె ముందటఁ[1]గదియుసందడిఁగడంగి, కర్ణదురో ్యధనులుదొలఁగంగజడియ.248

వ. కృతవర్మాదియాదవులు లోనుగాఁగలయభ్యంతరు లైనబలుమానుసులు పొదివి కొని పోవఁ దనసమీపంబునఁ గౌరవులు రవిసన్నిధి తారాగ్రహంబులచందం బగుచుండం దేజో[2]రాశి యగురాజీవాప్తుండు సనితనకుఁ బ్రత్యుత్థానంబు సేసిన కురురాజును దొరలను నభినందించుచు. 249

క. తన కనిపెట్టినమణిమయ, కనకోన్నతపీఠమునఁ బ్రకాశంబున ని
ల్చినయెడఁ దోఁచిరి నారద, మునిప్రముఖు లంతరిక్షమున సుజ్జ్వలు లై. 250

వ. ఇవ్విధంబున సన్నిహితు లయినయమ్మహామునులం గురుపితామహునకుం జూపి నారాయణుం డిట్లనియె. 251

ఆ మనలఁ జూచువేడ్కఁ జనుదెంచినారు మ,హాత్ము లైననారదాదిమునులు
వీరి కర్ఘ్యపాద్యవిధు లొనరింపు మా,సనము లిడఁగఁ బనుపు సత్వరముగ. 252

వ. వీరలు సముచితాసనంబుల నుండక మనకుఁ గూర్చుండుట దగవు గా దనినం గొలువువారెల్ల సంభ్రమాశ్చర్యంబులతో మునులవలన చూచుచుండ భీష్ముండు పరిచారకులం బనిచి కనకమణిమయాసనంబు లనేకంబులు దెప్పింప వార లరుగుదెంచిన వారలకు నమస్కరించి యాసనార్ఘ్యపాద్యాదివిధులం బూజలు సేయించి కృష్ణుండు గూర్చున్న యనంతరంబ ధృతరాష్ట్రుండునుం దక్కటి వారును నుచితప్రకారంబున నమ్మునీంద్రులకు నభివందనంబులు సేసి నిజాసనా సీను లైరి దుశ్శాసనుండును వివింశతియును గద్దియ లిడ సాత్యకియుఁ గృతవర్మ యుఁ గృష్ణుం గదిసి యిరువంకలం గూర్చుండిరి కర్ణదురోధ్యనులుం జేరువ నొక్కగద్దియ నుండిరి విదురుండును మణిపీఠంబునఁ గృష్ణునివెనుకదెసఁ దదీ యోన్నతపీఠంబునఁ గరం బత్తమిల్లి యుండె గాంధారరాజు నిజపుత్రపరివృతుం డై యొక్కదిక్కున [4]నుచితపీఠాసీనుం డయ్యె నట్టిసమయంబున. 253

క. అంబుదశుభగాత్రుం బీ,తాంబరధరుఁ గమలదళనిభాక్షు హరిఁ జూ
డం బడసి లోచనము లమ్మృ,తం బొనినమాడ్కి సమ్మదంబునఁ దేలన్. 254

క. ఆకొలువువారు గర మచ, లాకృతి నొకపలుకు లేక యందఱు వింజం
బాఁ కిడినఁ గరణి నవశము, దాకారితచిత్తవృత్తు లై యుండంగన్. 255

శ్రీకృష్ణుఁడు ధృతరాష్ట్రునితో సంభాషించుట.

క. జలదస్వనగంభీరత, నెలుఁ గొప్పఁగ దంతదీప్తి లెసఁగ ముకుందుం
డలరుచెవుల నఖిలజనం, బులు విన ధృతరాష్ట్రభూవిభున కిట్లనియెన్. 256

క. జననాథ నీయెఱుంగని, పనులు గలవె యైనఁ దగవుఁ బరమహితంబుం
దనవారికిఁ జెప్పన తగు, ననివచ్చితి భారతాన్వయము ప్రియమొందన్. 257

---

1 నదియు (దగియుఁ) సందడిఁ. 2 రాజి యగువారిజాప్తుండు. 3 రింప నా, సనము. 4 నుచి (తపీఠస్థుం డయ్యె.) తాసనాసీనుం డయ్యె. 5 యట్లు శాకారికచిత్త.

క. క్షీరోదకగతిఁ బాండవ, కౌరవు లొడఁగూడి [1]మనికి కార్యం బది నీ
వారసి నడపుము వా రన, వీ రనఁ గురుముఖ్య నీకు వేఱుం గలదే 258

చ. భరతకులంబు ధర్మమును బాడియు సత్యముఁ [2]బొత్తుఁ బెంపునుం
గరుణయుఁ గల్గి యుండు ననఁగా నుతిఁ గన్నది యందు సద్గుణో
త్తరులరు నీవు నీయనుఁగుఁదమ్ముఁడు నీతనయుల్ యశోధురం
ధరశుభశీలు రీసుచరితక్రమ మిప్పుడు దప్ప నేటికిన్. 259

శా. ఈవంశంబున కెల్ల నీవ కుదు రిం దెవ్వారిఁ జందంబు లె
క్కి వ ర్తిల్లినఁ గీడు మేలుఁ దుది నీయం దొందెడుం గాన స
ద్భావం బారసి లోనిపొత్తు వెలివృత్తంబుఁ జనస్తుత్యముల్
గావింపం దగు నీక యెవ్విధమునం గౌరవ్యవంశాగ్రణీ. 260

చ. విసుము సుయోధనాదు లగువీరు [4]సధర్మ్యులుగాక కార్యము
ల్లోనక మహార్థసిద్ధి యొడలుం దమ కి ట్లన కన్వయంబువ
ర్తన మిది గాదు నాక బెడిదంపుఁదనంబున బంధుకోటికి
స్మనసులు నొవ్వఁగా నవగుణంబులకుం బుఱులోడ రేమియున్. 261

ఉ. కౌరవపాండవుల్ తెఱఁగు గైకొని శాంతతఁ బొంది యున్కి మే
లారయ నాకు నీకుఁ గుల మంతకు నీనృపకోటి కుర్వికిం
బోరిత మైన నింతకును బుట్టు మహాపద గావునఁ ధరి
త్రీరమణాగ్రగణ్య గణుతించి యవశ్యముఁ [5]బొం దొనర్పవే. 262

తే. నీకు వలసినఁ దీర్పంగ నేర వచ్చు, నధిప తెఱఁగు నీవశమునయదియ కాన
నీకు వీరలఁ దేర్చుట నెఱియ కాదె, సిద్ధ మెవ్వారిఁ దెలివొందఁ జేయ నేర్తు.

ఉ. అందు వృకోదరార్జునుల నాహవరంగమునంగు మాఱువా
రెందఱొ యెన్నుమా యిచట నీగురుభీష్ములఁ గ్రేణి సేయువా
రెందఱొ వారు వీరు నని నీల్గుటకంటె [6]భవద్బలంబు లై
యందఱుఁ గూడు టొప్పదె జనాధిప శాంతి యొనర్పు మెమ్మెయిన్. 264

తే. జగతిఁ గలజనపతులు నీచరణపీఠ, మర్థిఁ గొలువ సముద్రవేలావృతోర్వి
యెల్ల నేలుట యొప్పదే తల్లిప్రజల, యెడ విరోధంబు వాటించు టెంతమేలు.

క. నరనాథ నీ వుపేక్షిం, పరుఁడ వయినఁ గౌరవులక పాండవులక కా
దరయఁగ భూప్రజ కెల్లను, దురితం బొన[7]రించినట్లు తుదిఁ గీడు సుమీ. 266

క. కౌరవపాండవులం దె,వ్వారలకుం జావు నొప్పు వచ్చిన మే లు
ర్వీరమణ చిత్తమున నె, ట్లారయుమా నీకు దుగిఖ మగు నెట్లయినన్. 267

---

1 యనికి...నీ, వారిని నడపుము...గులముఖ్య. 2 బెంపు దాల్మియున్. 3 చిత్తఁబు. 4 సమర్థులు గాక ; (సు) నధర్మ్యులు గాక. 5 బొందు సేయవే. 6 భవద్విధేయు లై...గూడుటొప్పు హృదయంబున శాంతి. 7 రించుటదియె తుదిఁ.

ఉ. వీరును వారుఁ బండితులు విక్రమవంతులు బాహుగర్వదు
ర్వారులు లోనిరి త్తబలరంబున నాఁటఁడిఁ జావఁ బోవ నె
ట్లూరక యుండ[1]వచ్చు కడునొప్పెడు మేనులు వాఁడికై దువుల్
గూరఁగ నాటినం బుడమిఁ గూలుట కక్కట యోర్వ వచ్చునే. 268

ఆ. ఇట్లు గాక యుండ నీరెండుదెఱఁగుల, వారిఁ గాచికొనుము వసుమతీశ
నీమప్రాభవంబు నీతియు శాంతియు, నఖిలజనులుఁ బొగడునట్లు గాఁగ. 269

వ. అని చెప్పి వెండియు.

శ్రీకృష్ణుఁడు పాండవులు సెప్పినమాటలు ధృతరాష్ట్రునితోఁ జెప్పుట.

తే. పాండవులు దండ్రిసచ్చిన ప్రజలు వారి, నరసి ప్రోచితి శైశవ మాది గాఁగ
నడుమ నిష్కారణమ దిగవిడువఁ[2]దగునె, పార మొందంగ రక్షింపుగారవమున.

వ. పాండుకుమారులు నీకుం [3]బరమభక్తిం బ్రణమిల్లి యందఱు నొక్కమాటగా నీతోఁ జెప్పు మని నాకుం జెప్పినవిధంబు వినుము తనపంపునం బండ్రెండువత్సరంబులు వనంబున వసియించితిమి పదుమూఁడగునేఁడు జనపదంబున నజ్ఞాతవాసంబునుం జలిపితిమి మాతండ్రిసమయంబు పరిపాలించి యే మర్ధరాజ్యంబెట్లునుం బడయుదు మని కృతనిశ్చయుల మై పడితిమి తల్లియుఁ దండ్రియు నెల్లచుట్టంబులు నేడుగడయును మాకుఁ దాన మావలన నేరమి గల్గినం గినిసి యిట్లు గా దట్లని చక్కంబెట్టునది తనగలపదివేలేండ్లకుం దన్న కాని మఱి యెఱుంగ మెట్టివార మైనను మమ్మును దుర్యోధనాదులసుం దలంపరు తనయందుఁ దెఱంగు గలిగిన నెవ్వరు గొఱి గాకున్నను గులంబుపాడి సెడక చెల్లు నని రని పలికి మఱియు ని ట్లనియె. 272

ఉ. సారపుధర్మముఁ విమలసత్యముఁ బాపముచేత బొంకుచేఁ
బారముఁ బొంద లేక చెడఁ [4]బాఱిన ధైనయవస్థ దక్కు లె
వ్వార లుపేక్ష సేసి రది వారలచే టగుఁ గాని ధర్మని
స్తారక మయ్య సత్యశుభదాయక మయ్యను ధైవ ముండెడున్. 273

వ. అని యీసభ్యులకుం జెప్పు మనిరి నీవును సభాసదు లైనరాజులు నే మనియెద రనుం డేను ధర్మంబును నీతియును మున్నిడికొని మనోవాక్కాయకారంబు లేక రూపం బైనసత్యంబ కాఁ జెప్పితి నిత్తెఱంగు మీకు మేలు క్రోధమానమత్సరంబులు విడిచి యిట్లు సేయుండు. 274

ఆ. పాండవులకుఁ దగినపాలు మేదినిఁ బంచి, యిచ్చుకంటెఁ గార్య [5]మెద్ది గలదు
ధర్మ మెద్ది సముచితం బగువిధ మెద్ది, శక్య మెద్ది చెప్పుఁడ వాక్యవిదులు. 275

క. అని పలికి మహారాజా, విను మని ధృతరాష్ట్రుతోడ వెండియుఁ డా ని

---

1 ఁబోలు 2 నేల 3 బ్రణయభక్తిం...కృత నిశ్చయుల మైతిమి. 4 బాలిడి; బాటిలి: బాలిసి. 5 మేమి గలదు.

ట్లని చెప్పె వాసుదేవుఁడు, తనమది నఱ లేక కార్యదశ దెలియంగన్. 276

ఆ. వారితండ్రిపాలు వారికి నిచ్చి నీ, పాలు నీవుఁ బుత్రపౌత్రచయము
ననుభవించి సుఖుల రై యుండుఁ డిది బంధు,మిత్రసుజనకోటిమెచ్చుతెఱఁగు.

క. ఎఱుఁగవె యజాతశత్రుని, నెఱియును ధర్మంబు సత్యనిష్ఠయు మిము నె
త్తెఱఁగున ననువర్తించెనొ, యెఱుఁగవె [1]తగుచేవ గలుగు టెఱుఁగవెయధిపా.

వ. నీ [2]వెఱుంగు రైనను జెప్పెద విను మింద్రప్రస్థపురంబుననుండి పాండవాగ్ర
జుండు నీకుం బెంపుసుం బేరునుం జేయం గోరి. 279

చ. మద మడఁగించి భూపతిసమాజము నెల్లను నిన్నుఁ గొల్వఁ జే
యుదు నని పూని దిగ్విజయ మున్నతిఁ జేసి మహావిభూతితో
మదిమది నుండ [3]నీసుతుఁడు మంత్రులు సౌబలు జూద మార్చి సం
పద గొని యంతఁ బోవక సభక్ర ద్రుపదాత్మజ భంగపెట్టరే. 280

ఉ. దానికి నీ వొడంబడితి ధర్మజుఁ డంతయుఁ జూచి సత్యముం
బూని వృకోదరార్జునులు బొంగులుగాఁ బెడచేతఁ గన్ను నీ
రూనఁగ నొత్తుకొంచుఁ జని యుగ్రవనంబున దుఃఖమగ్నుఁ డై
దీనత నుండి పూన్కి- దగఁ దీర్చియుఁ గూడి మనంగఁ [4]గోరెడిన్. 281

క. తనుఁ దాన పోలుఁ గా కే, మన వచ్చు నజాతశత్రు నతిశాంతతయున్
వినయము [5]గౌరవమును నే, జనపతులకుఁ గలవు సెపుమ సౌజన్యనిధీ. 282

క. ఏ నిం తాడితి నీసం,తానం బిరుదెఱఁగునకు హితము గోరి భవ
త్సూనునిమతియతిలోభము, మానిచి పాండవులఁ దెమ్ము మనుజాధీశా. 283

ఉ. వారలు శాంతశూరులు భవచ్చరణంబులు గొల్వఁ బూని యు
న్నా రటుఁ గాక మీ కది మనంబున కప్రియమేని నింతకుం
బోరికి వచ్చుచుండుదురు భూవర రెండుదెఱంగులందు నీ
కారయఁ బథ్య మేది యగు నవ్విధ మేర్పడ నిశ్చయింపుమా. 284

చ. అనవుడు రోమహర్షణము లంగములం బొడమఁ గ సదస్యు లె
ల్లను బ్రియ మంది నెమ్మనములం బురుషో త్తముఁ డింత యొప్పుఁ బ
ల్కునె మఱుమాట లాడ నయకోవిదుఁ డెవ్వఁడు ధీరుఁ డెవ్వఁ డిం
దనువరి యెవ్వఁ డంచు నచలాకృతు లై నెఱి నూర కుండఁగన్. 285

వ. జామదగ్న్యమహాముని సుయోధనునితో ని ట్లనియె. 286

సీ. వినుము దంభోద్భవుం డసురాజు దన కెదు రెవ్వరు లేరంచుఁ గ్రొవ్వి నరుఁడు
నారాయణుం డనువారలు గంధమాదన మనునగమునఁ దపము సేయ
వారిపైఁ జని యాహవమునకుఁ బిలిసిన నమ్మునీంద్రులు వల దని యనేక

---

1 తగుచావు. 2 నెఱుంగవేయుఁ దెలియం జెప్పెద. 3 నీసుతుల మంత్రులు జూద మొనర్పఁ జేసి. 4 గోరెదన్. 5 సత్యము ము న్నే.

విధములఁ జెప్పంగ వెండియుఁ బో కున్నఁ గుశముష్టి నుజ్జ్వలవిశిఖవృష్టి
ఆ. గురిసి నరుఁడు సేనఁ గూల్చి యాతని భంగ, పెట్టి పట్టి విడిచె నట్టియమ్మ
హాత్తు లిపుడు పార్థుఁ డనఁ గృష్ణుఁ డనఁగ లీ,లార్థ కలితజన్మ లైరి సూవె. 287
వ. కావున నాదంభోద్భవుచందంబున నుద్ధతి వాటించుటయు నరనారాయణుల
తోడఁ దొడరుటయు మీఁద మే లయి యుండదు పాండవులతోడిపొందు మే
లనిన యనంతరంబ కణ్వుండు దుర్యోధనున కి ట్లనియె. 288

కణ్వుండు దుర్యోధనునితో గరుత్మంతుని వృత్తాంతంబు సెప్పుట.

క. అది వోలుఁ దన్ను నెదిరిని, మది నెఱుఁగక నిగ్రహించి మద మెత్తుట [1]యొ
ప్ప దహంకారం బొనరిం, పడె పౌరుషహానిఁ దొల్లి పక్షీంద్రునకున్. 289
వ. అది యె ట్లనిన. 290
సీ. అమరేంద్రరథసూతుఁ డైనమాతలి దనసుత గుణకేశికిఁ బతిఁ దగంగ
నారసి యార్యకుం డనుభుజంగాధిపుమనుమనిఁ జికురునితనయు సుముఖు
నర్థిమైఁ గోరిన నార్యకుం డుమ్మలికంబుతో ని ట్లను గరుడుఁ డితని
[2]తండ్రి వధించి యెంతయు నల్కమై వీని నిం కిట నెల సమయించువాఁడు
ఆ. గాఁగఁ బూని పోయెఁ గావున నే మియ్య,కొనఁగ నేర మనిన విని బలారి
నడిగి పడసి యిత్తు నాయువు రం డని, వారిఁ గొనుచు సరిగె సారథియును. 291
వ. వారలభాగ్యంబున నప్పు డింద్రుండును సుపేంద్రుండును నొక్కచో నుండం
గని మాతలి యక్కార్యంబు విన్నవించినం గరుణించి జిష్ణుండు విష్ణునకుం
జెప్పి చేయించువాఁ డై వైనతేయుఁ దెసకుం దాన చాలి సుముఖుం జిరాయు
రుపేతుం జేసిన. 292
క. మాతలి పాణిగ్రహణం, బాతనిఁ జేయించి యున్న నంతయు విని తా
నేతెంచి గరుడుఁ డతికో, పాతురుఁ డై రేఁగి పెలుచ నమరాధిపుతోన్. 293
వ. వాసుదేవుసన్నిధి ని ట్లనియె. 294
క. విను నీ వదితిసుతుండవు, వినతకొడుక నేను విఱ్ఱి వీఁగెడుమనకుఁ
జనకుఁడు గశ్యపుఁ డొక్కఁడ, దనుజుల శోధించి చంపుదమ యిరువురమున్.
క. ఏమిట నీ కేఁ దక్కువ, నా మేరకు నడ్డపడితి నావుడు నింద్రుం
డీమహనీయమహిమకును, [3]థామము విష్ణుండు గాక తక్కొరుఁ డగునే. 296
వ. అనినఁ గటకటంబడి గరుత్మంతుండు. 297
ఉ. తమ్ముఁడ నీవు నాకొలఁది తథ్య మెఱుంగక నాకు నీచభా
వమ్మగుభంగిఁ జేసితివి వాసవ యియ్యదితిప్రసూతవం

---

1 శశ్వదహం. 2 తండ్రిని వధియించి తడయక వీని నిం కిట నేల సమయించువాఁడు గాఁగఁ, బూని పోయెఁ గాన నే నియ్యకొన నేర, నసిన పని బలారి నడిగి యిత్తు, నరయ దాలఁ గలుగు నాయంవు. 3 దా మును.

శ మ్మఖిలమ్ము దాల్తు నొకసన్నపుటీఁకన యిట్టినన్ను నీ
విమ్మెయిఁ దూలపు త్తె యని యాక్షణరోచులఁ గెం పెలర్పఁగన్. 298
వ. ఉన్నం గనుంగొని కోపించి వాసుదేవుండు వెడనవ్వు నవ్వుచు. 299
క. నీవేటిమోపుకాఁడవు, నావెరవున నిన్ను నడపినను గర్వం బే
లా వెడఁగ యంచుఁ దనముం, జే వీఁపున నిడ సురేంద్రజిత్తు వికలుఁ డై. 300
క. ఎఱికలు విచ్చుచుఁ దుండము, దెఱచుచు వ్రేఁ గడరి సొగసి త్రెళ్లి వివశుఁ డై
యఱచిన నోడకు మని హరి, నెఱి సక్కఁగఁద్రోచియె త్తె [1]నెగయంగఁ గృపన్.
వ. ఇవ్విధంబునం గేశవుండు గరుణించి గరుడుని ననునయించి యింక నవుదానికి
నుద్ధతి మాని బుద్ధి గలిగి యుండు మని వీడ్కొలిపి పుచ్చినం బోయెం గావున
గర్వంబు గొఱఁ గా దింతయు నీమహానుభావుం డెఱుంగు నని నారదుం జూపి
యితండు మాతలికన్యాకార్యంబునకుఁ దోడై నడచె నడుగు మదియ కాదు
సర్వేశ్వరుం డగుమాధవుమాహాత్మ్యం బితనికిం గరతలామలకం బయియుండుఁ
బ్రభవిష్ణుం డగునాదివిష్ణుఁడు గదా యీకృష్ణుం డీతనిసహాయత్వంబు గల
కౌంతేయులతోడం గూడి మనికి కార్యం బనిన నారదుండు థార్తరాష్ట్రు
నాలోకించి. 302
క. బలవంతులబలములు న,గ్గల మగుబల మెదురఁ గలుగఁగాఁ గీడ్పడు నే
కొలఁదులవారికి గర్వము, నిలుచునె నయమార్గవృత్తి నిలిచినభంగిన్. 303
వ. అని వెండియు ని ట్లనియెఁ. 304
ఆ. ఇదియ కాని చేయ నెద్ది యే ననుచు ని,ర్బంధవృత్తిఁ దలఁపు వట్టికొనిన
నట్టివాని కెందు నలజడి వాటిల్లు, గాలవుండు గుఱియ కాఁడె [2]మనకు. 305
వ. వినుము విశ్వామిత్రుపాల విద్యాభ్యాసంబు సేసి గాలవుం డనుమునికుమా
రుండు గురుదక్షిణ యేమి సమర్పింతు నని యడిగిన నతం డేమియు [3]నేల యని
యుడిపిన నుడుగక యెన్ని సెప్పిన నన్నింటికి నన్ని సెప్పి నిర్బంధించినఁ గటు
కటంబడి యత్తపోధనవర్యుం డట్లని శుద్ధధవళవర్ణంబు లై యొక్కకర్ణంబు నీలం
బైన యుత్తమాశ్వంబు లెనమన్నూఱు దెచ్చి యి మ్మని పలికినం బోయి. 306
తే. గాలవుం డవ్విధము ఘోటకముల నెందుఁ
బడయ లేక చింతాభరభ్రాంతుఁ డగుచు
వెడలి యాహారనిద్రలు విడిచి తా మ
హాపథముఁ బోదుఁ గాకని యరిగి యరిగి. 307
వ. ఒక్కచో గరుడునిం గని బాలసఖుండు గావున నతనికిం దనవృత్తాంతంబు
సెప్పిన నతండు గరుణాభరితుం డై. 308
క. దేవతలు గాని యిట్టివి, గావింపం జాల రీసకలదిక్కులలో

---

1 నెనయఁగఁ గృపతోన్. 2 తలఁప. 3 లేమి.

దేవేంద్రుదిక్కు బహుదివి, జావాసం బందుఁ బోద మని మునిపుత్రున్ 309

క. అటికడ నిడి ప్రాజ్ముఖుఁ డై, తటిచి జలధిలోనఁ జదలఁ [1]బాఱెడునెడఁ జె
య్యఁటీ దప్పి నిలువఁ జాలక, యొఱగినగాలవుని డించె నొకగిరిమీఁదన్. 310

వ. ఇట్లు డించి డప్పి దేర్చి యందుఁ గశ్యపనందనుండు శాంతిలి యనునొక్క తపస్వి
శాపంబునఁ బక్షంబులు డుల్లి యనుగ్రహంబునం గ్రమ్మఱి వచ్చిన విషాదమో
దంబు లనుభవించి యట సనుట సాలించి మఱుడ మహితలంబునకు ముని
కుమారుం దెచ్చి యయాతి తననెచ్చెలి యని ప్రతిష్ఠానపురనాథుం డగు నతని
కడకు నాతనిం దోడ్కొని చని యగ్గాలవు తెఱుం గెఱింగించిన నతండు. 311

క. తన కట్టిగుఱ్ఱములు లే, కునికిని మాధవి యనంగ నొప్పెడుపుత్రిక
ను ని కొసఁగె దీనికై యే, [2]మనుజేశుఁడు నీఁడె హయసమాజము ననుచున్.

వ. ఇ ట్లొసంగినం దోడుకొని. 313

తే. ఇట్టిహయములు గలరాజు లెవ్వ రొక్కొ
యనుచుఁ దిరిగి యయోధ్యకుఁ జని తదీయ
నాథు నిక్ష్వాకుఁ గనిన నన్నరవరుండు
దనకు నిన్నూఱు కాని లే వనియె హరులు. 314

క. అన విని మాధవి ఋషి కి, ట్లను నొక్క-మహానుభావునతులవరమునం
దనకియవతి నయ్యె నేఁ గ,న్యన యగుదుం గాన నిమ్ము న న్నీతనికిన్. 315

వ. ఒక్క-సమయంబు సేసికొని యిచ్చి గుఱ్ఱంబులు వచ్చినవి యెల్ల రాఁ బుచ్చి
కొమ్మనిన గాలవుండు నవ్విధంబునకు సమ్మతించె నపత్యార్థి యై యిక్ష్వాకుండు
ను నయ్యింకువునకు భార్య యగుట పుత్రజన్మావధిగా నొడివి యశ్వంబుల
నొసంగి కన్యకం బరిగ్రహించి దానియందు వసుమనస్సుం డనుకొడుకుం బడసి
గాలవునకు నమ్మగువను మఱుడ సమర్పించినఁ జూచి యబ్భంగిం గలచోట్ల నెల్ల
నరసి తురంగంబులం గావించికొ మ్మని యతనికిం జెప్పి సుపర్ణుండు సనియె
మఱియు మహీతలంబునం గ్రమ్మరి యమ్మునికుమారుండు గందువ లెఱింగి
పోవం బోవ. 316

క. ఆసమయంబునను దివో,దాసుఁడు నౌశీనరుండుఁ దరుణకి నిన్నూ
ఱేసిహయంబుల నిచ్చి మ,హాసత్త్వుల సుతులఁ బడసి రధికప్రీతిన్. 317

వ. ఇట్లు క్రమంబునఁ గాశీశ్వరునకుఁ బ్రవర్ధనుని భోజపురనాథునకు శిబిం గనిన
యక్కన్యక గొని వెండియు వసుంధరం దిరుగుచుండ గరుత్మంతుండు గ్రమ్మఱి
వచ్చి యమ్మునితో నీ వింక జాలింబడ వలవ దొక్కకారణంబున నీరాజులు మ
వ్వారకు నివ్వాజులు గలిగె నింతియకాని యొండెడ నీచందంబున మొత్తంబు లై

---

1 బాఱుచెడం జె,య్యఁటి. 2 మనుజేశ్వరుఁ డీఁడు. 3 యంవతి.

దొరక నేర వియ్యారునూఱు గుట్టుంబులను గురునకు సమర్పింపు [1]మొక్క-
టి నెప్పెద వినుమని యిట్లనియె. 318

క. ఈమువ్వురఁ తెఱఁగునఁ దగ, నామునియుం గొడుకుఁ బడయునట్లుగ ని మ్మా
కోమలిని గొఱంతకు వి,శ్వామిత్రున కెట్టు లైన సంప్రార్థనతోన్. 319

వ. అని తానును దోడు సని యత్తపస్వీపాలికిం బోయి యత్తెఱం గెఱిఁగించి
గాలవుం గానిపించి యాతండు బొలుండు నీవు దయాళుండ వితనిం గృతార్థుం
జేయ వలయు నని ప్రార్థించి పఱిచర్యాకార్యంబు చక్కఁజేసి పోయిన. 320

క. మునివరుఁ డప్పకుఁ డనియెడు, తనయుఁ బడసి శిష్యునకు సుదతి నొప్పించెన్
వనితయుఁ దపంబు నేయుం, జనియెను గాలవున కిట్టి[2]చరితము గలిగెన్. 321

వ. కావున నెట్టివారికి నిర్బంధము దగదు దుర్జానంబు దుర్దశ నాపాదించు నయ్యా
యాతి దుర్జానంబునం గాదె పుణ్యలోకపరిభ్రష్టుం డై మాధవీపుత్రు లగునన్న
లువురు దౌహిత్రులకతంబున నూర్ధ్వగతి గనియె నట్లగుటంజేసి. 322

క. నిర్బంధము దుర్జానము, దుర్బుద్ధికిఁ గాక తగునె దుర్యోధన నీ
మార్బలమె పాండవులకున్, దౌర్బల్యము వాపు శుభము దలఁకొను సంధిన్.

వ. కృష్ణునిమాట విని నీ వికార్వాన్వయంబు రక్షింపు మనియె నివ్విధంబున
నమ్మువ్వురుమునీంద్రులు నెప్పినహితోపదేశంబుదెస ననాదరంబుసేసి గాం-
ధారేయుండు రాధేయుం గనుంగొని చే యప్పళించి నవ్వి వీర లింతవెట్టు లగు
దురే యని పలికి వారల నవలోకించి. 324

### దుర్యోధనుఁడు నారదాదిమునులమాటలు వినక నిరాకరించుట.

క. మునులార నన్ను విధి యే, [3]మని మును పుట్టించె నట్టు లయ్యెడుఁ గా కీ
వినఁ జవి గానిపలుకులకుఁ, బని గలదే యుడుగుఁ డింక బహుభాషణముల్.

వ. అనిన విని ధృతరాష్ట్రుం డమ్మహామునులతో ని ట్లనియె. 326

తే. మీరు నెప్పినబుద్ధులు గౌరవమునఁ, జేయఁ గాంచినఁ బుణ్యంబు సేయ నెట్లు
నాముఖంబునఁ గార్యంబు [4]నడవ దేమి, సేయువాఁడ నొం డెద్దియుఁ జెప్పలేదు

క. అని యతఁడు శౌరితో ని, ట్లను నిహముం బరముఁ గలుగునట్టివిధము నీ
వనఘా చెప్పితి నాకుం, [5]జన వేదియు లేదు దీని సన్మతి నడపన్. 328

ఆ. మందబుద్ధి నాదునందనుఁ డీవు పో, రానిచుట్టమవు మహానుభావుఁ
డవు దయార్ద్రచిత్తుఁడవు వీనిఁ దేర్పవే, యనునయించి యెట్టు లైనఁ గృష్ణ.

క. అనిన ముకుందుఁడు దుర్యో,ధనుతో ని ట్లనియె విమలతరవంశమునన్
జనియించి యెల్లగుణముల, ననూనుఁడవు నీకు నీదు రాగ్రహ మగునే. 330

చ. తులువలు గాక యిట్టిదొర దుర్నయవృత్తికిఁ జొత్తురయ్య వు

---

1 మే నొక్క-తెఱఁగు చెప్పెద వినుమని. 2 చందము గలిగెన్. 3 మని పుట్టించెఁ దగ నిట్టు లయ్యెదు. 4 నడపఁ డేమి 5 జనవు మనవు.

త్రులు ననుజస్తులుం జెలులు దుష్టపథంబునఁ బోవ కుండఁ జు
ట్టలుఁ దగువారుఁ దండ్రియు నొడంబడఁ జేయుము కార్య మల్పబు
ద్ధులవెడమాట లూఁకొనకు దోసము నేగియు వచ్చు నమ్మెయిన్. 331

క. 1పాండిత్యశౌర్యనిత్యులు, పాండుసుతులు వారిఁ గూడి బ్రదుకుట ధృతరా
ష్ట్రుండను బాహ్లికుఁడును భీష్ముండు గరుఁడు గోరుతెఱఁగు సూవె నరేంద్రా.

ఆ. వినుమసత్యలోభమున సిరి యగునె యూఁ,కొని ముసిండి దినిఁ గ్రొవ్వులావుఁ
గలుగునయ్య శకునికర్ణదుశ్శాసన, మంత్రితంబు గార్యతంత్ర మగునె. 333

శా. తోడం బుట్టినభీమపార్థులమహాదోర్దర్పముల్ లాఁతు లై
తో డంచుం 2బెఱవారి దుర్బలుల నెందుం జొచ్చి వైన్యంబునం
గూడం బెట్టెదు నీవ పాండుసుతులం గుందింపఁగా సత్యముం
బాడిం దప్ప రొకప్పుడుం గినియ రాబంధుత్వ మే లొల్లవో. 334

ఉ. వారును మీరుఁ 3బొంది జనవల్లభ లెల్లను భృత్యభావనం
జేర సమస్తనస్తువులుఁ జేకుఱఁగా బ్రదు కొప్పుఁ గాక నీ
కీరస మెత్తికోల్ గఱపి యిప్పుడు కార్యము దప్పఁ జూచునీ
వారలు ముట్ట వచ్చిన నవశ్యము నంతకుఁ జాలరుం జుమీ. 335

ఆ. వీర కారు పాండవేయులఁ బోర మా,ర్కొన సురాసురులకుఁ గొలఁది గాదు
గాన వారితోడికయ్యంబునకు నిర్ణ,యింప వలదు సంధిపెంపుఁ జేయు. 336

క. ఈయున్న రాజు లందఱు, 4వాయుసుతున కొక్కయెత్తు వాఁ డలిగిన శూ
లాయుధుఁడు వడఁకు నాకౌం,తేయులతోఁ బొడుచు టుడుగు ధీరవిచారా.

క. ఒకకార్యము సెప్పెద మీ, సకలబలమునందు సవ్యసాచి కెదురుగా
నొకరుఁడు గలిగినఁ గయ్యము,నకుఁ బూనుఁడు రిత్త బహూజనక్షయ మేలా.

క. వెక్కండ్రు గోవులం గొని, యుక్కు మిగిలి నడవ వెనుక నుద్ధవిడిం దా
నొక్కఁడ నరుఁ డేతెంచినఁ, జిక్కి సమస్తంబు నది ప్రసిద్ధము కాదే. 339

క. తోడుదొన లేనియప్పటి, క్రీడికొలఁది యట్టి దధిప కినియక విను మేఁ
దోడై రా నెదురుట గడుఁ, గీడు వలవ దుడుగవయ్య గెలు పరిది సుమీ. 340

తే. అనుజతనుజులుఁ జెలులు వియ్యములు నడుగు
మాలి పోదురు నీకుఁ గా మనుజనాథ
దొరకుఁ గులనాశనుం డనుదూఱు మేలె
పాండవులతోడ నొడఁగూడి బ్రదుకవయ్య. 341

ఉ. రాజ్యముభార మెల్ల ధృతరాష్ట్రునియంద వెలుంగు చుండఁ ద
త్పూజ్యకుమారపట్టమునఁ బొల్చి చరింపఁగ నీవు పాండవుల్

---

1 పాండిత్యసత్యశౌర్యులు : శౌర్యసత్త్వులు. 2 బెడబాపి... నెందుం దెచ్చి. 3 గూడి జన.
4 వాయుజు నని నోర్వ గలరె వాఁ. ర్కొన లేని.

సజ్యతఁ దండ్రిచిత్తము ప్రసన్నతఁ బొందఁగఁ గొల్చి యున్కి సా
మ్రాజ్యముగాఁ దలంతు రసురక్తమతిం దమకుఁ ధరాధిపా. 342
క. కౌరవనాయక పాండుకు,మారులు నీతోడిపొత్తు మనియెద మనఁగా
శ్రీ రా మోఁకా లొడ్డిన, వారివిధమ కాదె నీవు వల దను చెల్లన్. 343

భీష్మద్రోణులు దుర్యోధనునకు హితంబు చెప్పుట.

చ. అన విని భీష్ముఁ డిట్లనియె నాధృతరాష్ట్రుతనూజుతోడ నీ
జనకునిమాట వట్టుము ప్రసన్నమతిఁ మనవంశ మెల్లఁ బా
వనముగ నిందు వచ్చి బుధవత్సలుఁ డీహరి యిట్లు సెప్పఁగా
వినమిఁ గడుం జెడుండెరువు వీరలపం [1]పొనరింపు పెంపుగన్. 344
క. మానక ధృతరాష్ట్రుఁడు ప్రా,ణానం గలుగంగ బంధునాశము రాజ్య
శ్రీనాశము నుద్దామయ,[2]శోనాశముఁ జేయ నేల చూచెదు చెపుమా. 345
వ. కృష్ణార్జునులతోడివిరోధం బీబంధులోకంబునక కాదు లోకంబున నెవ్వారికినిం
జూడం బోలదు లోకంబులు రెంటికిని హానిం జేయక కూడి బ్రదుకుట మే
లనినఁ దదనంతరంబ ద్రోణాచార్యుండు దుర్యోధనున కిట్లనియె. 346
తే. పితృపితామహగురుల మై ప్రీతిఁ గోరు,చున్న [3]యట్టిమాపరమహితోపదేశ
వాక్యములు విని దుర్జనవచనరచనఁ,గొనక బంధులతో నొడఁగూడి మనుము.
ఉ. వెన్నుఁడు ప్రీతిఁ జెప్పినసవిస్తరవాక్ప్రచయంబుత్రోవఁ బో
వన్న కుమార యట్లయిన నాయువు శ్రీయును నీకుఁ గల్గు మా
కన్నులు సల్లగా నకట [4]గన్గొను చుండుదు మేము నట్లు గా
కున్నను నీవ నేర్తు నిను నొం డన నేరము నిండుకొల్వునన్. 348
చ. అనవును నాంబికేయుఁడు నిజాత్మజుదిక్కు మొగంబు నేసి యి
ట్లను హరి నాశ్రయించి భవదగ్రజుఁ బుణ్య నజాతశత్రునిం
గను మట వోయి దీన మనకార్యము లన్నియు సిద్ధిఁ బొందు నీ
తనిపలు కాదరింపమిఁ బదంపడి పాటిలు నెల్లచేటులున్. 349
వ. అనియె నట్టియెడ గురుభీష్ము లొత్తి చెప్పం దలంచి గాంధారేయునకిట్లనిరి 350
క. ఈకృష్ణునిసారథ్యము, నాకృష్ణునిగాండివంబు నై తోఁపక ము
న్నీకొలఁదిఁ జక్కఁబడి నీ, వీకురువంశంబు గావు మిభపురనాథా. 351
వ. అని పలికి మఱియు 352
సీ. ధర్మపుత్త్రునిపదద్వయమున కతిభక్తి నెఱిఁగిన నతఁడు ని న్నెత్తి గ్రుచ్చి
నిడుఁగేలఁ బెద్దయుఁ దడవ్రగాఁ గౌఁగిలింపఁగ భీముఁడును నీవుఁ బరమహర్ష
మునఁ జారుతరవటుములు సంగతములుగాఁ బరిరంభణం బొనర్పంగ నరుఁడుఁ

---

1 పొనరింపఁ బెంపగున్. 2 శోనాశన మేల నీవు సలిపెదు చెపుమా. 3 మాయట్టి వారిహితోప. 4 కన్గొన నే మును గంద మట్లు గా.

గవలును మ్రొక్కినఁ గర మర్థిఁ దిగిచి నీ వాలింగనంబు సేయంగ నిట్లు
తే. వారును మీరును దగ బాంధవమునఁ బొదలి
యింపు దళుకొ త్తఁ దామరతంపరై నఁ
జెలులుఁ జుట్టులుఁ గలిసి వేరెలమిఁ బొంది
యుల్లసిల్లంగఁ గుల మెంత యొప్పునొక్కొ. 353

క. సమరమునకు వచ్చినభూ, రమణు లుభయకటకములను బ్రమదం బెసఁగం
దమతమపురములకుం బో,న మహీజను లెట్టియుత్సవముఁ బొందుదురో. 354

వ. అని వెండియు ననేకవిధంబులం జెప్పి యీ రెండుదెఱంగులవారును బంచి కుడిచి సుఖం బున్న నఖిలభూప్రజకును బ్రమోదం బగుం గావున నట్లు సేసి యందఱచేత దీవనలు వడయవయ్య నీ వనిన విని దుర్యోధనుం డప్పుండరీకాక్షు వీక్షించి యి ట్లనియె. 355

క. గురుఁడును బితామహుఁడు నీ, నరనాథుఁడు నెల్లప్రొద్దు ననుఁ దూఱుదు రి
ప్పురుసున నీవును దామో,దర దూఱెదు గాని తగవుఁ దలఁపవు కంటే. 356

క. వనితం బఱిచి రరణ్యం,బున నిడుములఁ బడితి మనుచుఁ బోటరులై చం
పను [1]జెఱుపఁ దలఁచి మాదెస, గనలుదు రప్పాండుసుతు లకారణమ కడున్.

మ. అరయం దప్పాకయింత నావలన లే దాధర్మపుత్త్రుండు జూ
దరివెంటం దమకించి సౌబలునిచేత భూమి గోల్పోయి ము
ష్కరుఁ డై వెండియు నొడ్డఁగా నతఁడు నక్షప్రౌఢిమై గెల్చె నే
తెరు వైనం దనయిచ్చ [2]తోఁ బడియె నింతే కాక యేఁ బూఁటయే 358

తే. మాత్స్యపాంచాల[3]పాండ్యాదిమనుజపతులఁ
గూర్చికొని తార కయ్యంబు గోరి యెత్తి
విడిసి రింతియ కాక యివ్విధము నుగ్ర
కర్మమున కేము దొడఁగుట గలదె చెపుమ 359

క. ఉక్కఱతీ సురపతి కైనను, మ్రొక్కము నృపధర్మమూఁది మొనతలఁ బడినన్
మిక్కిలి పేరును నిట దివి, నక్కజముగఁ బెంపుఁ బడయ నగుట నుపేంద్రా. 360

చ. చిఱుతఁదనంబునం దగవు చిత్తమునం దలపోయ లేక ముం
దఱి యటు వోవ నిచ్చితిఁ బితామహుఁడుఁ జనకుండు నింకఁ గ్ర
చ్చఱి నిలఁ బంచి చక్కసగ మక్కడ నెవ్వరికేని మద్బలం
బెఱుఁగక యీఁ దలంచినను [4]నే నది యేటికి సమ్మతించెదన్. 361

తే. తొంటిచవి గని యిప్పుడుఁ దోఁచి పాండు
సుతులు రాజ్యంబు సేయంగఁ [5]జూచుకలుచ

---

1 జెఱుపను మాదెసఁ గడుఁ. 2 లో మెలఁగి రి తే. 3 యాదవమనుజ. 4 నే నట. 5 జూచు టరయ.

నాకు నీ దీఱునే యింక నాఁటిచూఱు
లెక్కఁడివి ద్రోణభీష్ము లీదిక్కు సుమ్ము. 362

ఉ. ఏమును వారుఁ బంచికొని యేలుట గల్గదు పల్కఁ కుండు మిం
కేమియు వాఁడిసూది మొన యించుక మోపినయంతమాత్రయున్
భూమి యొనర్చి పాండునృపపుత్త్రుల కిత్తునె యెవ్వ రైన సం
గ్రామమునఁ జయంబు గొని రాజ్యము సేయుట నిశ్చయించితిన్. 363

తే. అనిన విని కిన్కఁ బూనినయలఁతినగవు
చెలువు మొగమున కొకక్రొత్త[1]పొలు పొనర్పఁ
బుండరీకాక్షుఁ డగు నెల్లఁ బోయి యప్పు
డరుణకమలాక్షుఁ డగుచు మురాంతకుండు 364

శ్రీకృష్ణుఁడు దుర్యోధనునితో ము న్నతండు సేసినదుర్ణయంబు సెప్పుట.

క. మొనతలఁ బడియెదు నీచె,ప్పినయట్టుల తడవు లేదు బిరుదుల రై నీ
వును వీరు నిలువుఁ డిదె భం, డన మెల్లియ వచ్చె నూఱటలు గనుఁ డింకన్. 365

సీ. అభయంగఁ దప్పు లే దంటి నీవలనఁ గీ డొకనాఁడు సేసియు నొక్కనాఁడు
నేయవె నీజనించినయది యాదిగా నుడుగక పాండవేయులకుఁ జాల
నెగ్గు సేసితి విష మిడి పెనుఁబొములఁ గఱపించి నీరిలోఁ గట్టి ద్రోచి
లక్కయిల్ గాలిచి పెక్కుభంగులఁ జంపఁ దలఁచినఁ జావక ధర్మరక్షుఁ
ఆ. జేసి నెగడి రాచసిరి నొంది యున్నఁ జూ, సోప కీవు తీవ్రపాపబుద్ధిఁ
గనమి జూద మొకటి కల్పించి కపటంబు, సేయ దాననెల్ల చేటుఁ బుట్టె. 366
తే. అన్నదమ్ముల నెత్తంబు లాడి సతుల, తలలు వట్టి సభాస్థలంబులకు నీడ్చి
చీర లొలిపింతు రే యిట్టి[2]వారి నెందుఁ, దడవుమా నీ వొకండవు దక్క నధిప.

ఉ. అప్పుడు నీవుఁ గర్ణుఁడును నాడినమాటలు గొల్వులోపలం
జెప్పెదునట్టివే కులము శీలము గల్గినపుణ్యకాంత [3]క
ట్లొప్పమి నేయు నెల్లఁ గని యున్న జనంబులు వించు నుండఁగాఁ
దప్పాకయింత లే దనువిధం బది నీక చనుం గుమారకా. 368

తే. ఎత్తి విడిసినవా రని యెల్లతప్పుఁ, బొండవులమీఁదఁ బెట్టిన బ్రదుకు గలదె
ద్రోణభీష్ములుఁదండ్రియుఁదోడుతోడఁ, జెప్పుతగుమాట[4]లేమియుఁ జెవులుసొరవు.

క. శాంతిం బొందుట నీకుం, గుంతీపుత్త్రులకు మే లగుఁ దానిక యే
నింతయు నాడెద నది నీ, కెంతయు రుచియింప కునికి యెఱిఁగి యెఱిఁగియున్.

వ. అని యిట్లు నారాయణుండు నానాప్రకారంబులం జెప్పుటకుఁ గటకటం బడి

---

1 చెలు వొనర్పఁ...డును డిల్లఁ బోయి. 2 క్రూరు నెందుఁ. 3 న, ట్లొప్పమి...గని యోలిజనంబులు. 4 లింకేమి చెవులు.

యెడుదురో ్యధనునకు దుశ్శాసనుం డి ట్లనియె. 371

మ. జనకుండుఁ గురుభీష్ములుం దగినకర్జం బొప్పు లై నీకుఁ బ్రీ
తి నెఱిఁగించు తెఱంగు గాదు తమబుద్ధిం బోయి [1]సంధాన మి
ట్లొనరం జేయక యున్నఁ గృష్ణునకు ని న్నొప్పించువా రింతప
ట్టు నిజం బిచ్చట నింక నీయునికి నెట్లుం గీడు వుట్టుం జుమీ. 372

ఆ. అనిన బొప్లిాకాదు లగుకురువృద్ధుల, నాత్మజనకుఁ గృష్ణ నాదరింప
కతఁడు రాజసమున నప్పుడు దిగ్గన, లేచి పోయె సంచలించెఁ గొలువు. 373

తే. అతనివెనుకన కర్ణుండు ననుజగణము, శకునియును వారిపొం దై నజనపతులును
బోయి రమ్మెయిఁ జని యొక్కప్రోవు గట్టి, వేఱు యంతంత నుండిరి గోరడమున.

వ. ఇ ట్లున్నం గనుంగొని గాంగేయుండు. 375

చ. ఇతఁ డిది యేల క్రొవ్వి ధరణీశుఁడ నంచు వృథాభిమాని యై
మఱి నెడి లోభమోహమదమత్సరముల్ దనుఁ ద్రిప్ప ని ట్లసం
గతమునఁ బోయె వీనివెనుకం జని రేమి దలంచియో మహీ
[2]పతులును వీరు గొంద అతిభారపుమానుసు లేమి సేయుదున్. 376

తే. అని జనార్దనుఁ గనుఁగొని యకట కాల
పక్వ మయ్యె నీనరపతి[3]ప్రతతి యెల్ల
ననుడుఁ దగువారిదెసఁ గలయంగఁ జూచి
తగవు మెయి నిట్టు లనియె నన్నగధరుండు. 377

శా. ఈదురో ్యధనుఁ డింతగర్వి యగునే యీయున్నవా రెల్ల నా
చే దై న్యంబునఁ బొందు టొప్ప దని చర్చింపండ యీభంగికిఁ
లేదే యొండుదెఱంగు సత్కులముఁ బాలింపంగ వర్జింప రా
దే దుష్టాత్మకు నీచు నొక్కరునిఁ [4]బోదే భేద మీజాతికిన్. 378

ఉ. కంసుఁడు నిట్ల తండ్రిమది గందెడుచంద మొనర్చి ధర్మవి
ధ్వంసము నేసినం గులమువారలు నాకెఱిఁగింప నేను దు
ర్వాంసము గోయువైద్యునిక్రమంబున నాతనిఁ ద్రుంచి యన్వయో
త్తంసముఁ జేయనే జనకుఁ దద్వ్యథ మొప్పదె మీరుఁ జేసినన్. 379

ఆ. అంతతోడ నెల్లయాపదలును దీఱు, వంశ మధికగౌరవంబు నొందుఁ
గూడి మనుట గలుగుఁ గురుపాండవులకు ని, త్తెఱఁగుసూడ మీకు నుఱవకాదె.

వ. అనిన విని ధృతరాష్ట్రుం డుదరిపడి విదురున కి ట్లనియె. 381

ఆ. బుద్ధిమంతురాలు పొందుగఁ బలుకంగఁ, నేర్చు వచ్చి కొడుకుఁ దేర్చి పోవ్రుఁ

---

1 సంధాన మిం, పొసరం. 2 భృతులును...అతిబీరపుమానుసు. 3 ప్రచయమునకు; ప్రకరమునకు. 4 బొందే నీతి యీజాతికిన్; బొందే నీచుఁ డీజాతికిన్. * 'వ. అని మఱియుఁ గృష్ణుం డి ట్లనియె.' అను నొకవచనము గలదు.

గాన వేగ నీవు గాంధారిఁ దోడితె,మ్మనుడు నరిగి యతఁడు నట్ల చేసె 382

వ. అద్దేవియు 383

క. చనుదెంచి యుచితపీఠం,బున నున్నం గురువిభుండు వొలఁతుకతో ని
ట్లను నీతనూభవుఁడు దు,ర్వినయంబునఁ జనియె నిట్టివెంగలి గలఁడే. 384

క. నీ వైనఁ జెప్పి శాంతుం, [1]గావింపఁగ నోపదేనిఁ గౌరవకుల మీ
గోవిందుశాసనము సం,భావింపం గాంచి చెడక బ్రదుకుం జుమ్మీ. 385

తే. అనుడు నీపుత్రుఁ డవినీతుఁ డగుట యెఱిఁగి, యెఱిఁగి వానివశంబున నేలపోయె
దీవు పాండవులకు నేమి యిచ్చితేని, నడ్డపడ నెవ్వరికి వచ్చు నధిప చెపుమ. 386

క. అని గాంధారి పతియుఁ దా,నును విదురుం బనిచె నందనుం బిలువ నతం
డును మొగము జేవుఱింపఁగఁ, [2]జనుదెంచెను సభకు విదురసంప్రార్థితుఁ డై. 387

వ. మున్ను వనతోడం జనినవార లందఱు నచ్చోటన నిలువ నిట్లు వచ్చి సుయోధ
నుండు నిజాసనాసీనుం డై యున్నఁ జూచి తల్లి చిత్తంబున గర్వించుచు నతనికి
ధర్మంబును నీతియును జుట్టఱికంబును బ్రదుకుఁదెరువును నిజశక్తియు సహాయంబు
గొలందియుఁ గులజనచిత్తప్రకారంబును బొండుపుత్రులబలపరాక్రమంబులుఁ
దెలియునట్లుగాఁ దెఱఁగుపడం జెప్పి బుజ్జగించియుం గినిసియు ననేకవిధంబుల
నాడిన నమ్మాటలదెస ననాదరంబు సేసి యుద్ధతిం గ్రమ్మఱం జని యతండు కర్ణా
దులం గలసి వారునుం దానును దుర్మంత్రంబునకుఁ జొచ్చి. 388

దుర్యోధనాదులు శ్రీకృష్ణునిం బట్టికొని చెఱం బెట్టఁ దలంచుట.

క. హరితలఁ [3]పొప్పదు భీష్మునిఁ, గుసునిం గూర్చికొని మనలఁ గ్రొవ్వఱిఁ బట్టం
గర మొత్సహించు చున్నాఁ, డరయ నతనివచనరచన నంతయుఁ దెలిసెన్. 389

క. మును దాఁ గంసునిఁ బరిమా,ర్చినచందము వారి కెల్లఁ జెప్పెడుఁ దనకుఁ
మును మనము గడఁగి [4]వెసఁ బ,ట్టినఁ గార్యం బగుఁ జలంబు డింపకుఁ డింకన్.

తే. పట్టి యీతనిఁ జెఱఁ బెట్టి పాండవులకు, దిగులు వుట్టింత మంతటఁ దెగక యెత్తి
వచ్చి రేనియు నిర్జింప వచ్చుఁ గోఱ, లెల్లఁ బుచ్చిన నురగంబు లేమి సేయు.

వ. అని విచారించె నిట్లు దుష్కార్యాలోచనంబు సేసి దుర్యోధనదుశ్శాసనశకుని
కర్ణ లగుదుష్టచతుష్టయంబు మొదలుగాఁ గలయవినీతులు దై తేయమర్దను
మర్దింప నిశ్చయించి రయ్యవసరంబున. 392

చ అడఁకువ లేమి నల్క యురియాడఁట నొండొరుఁ గూడ కుండుటన్
బుడిబుడి మాటలాడుటను బోవుచు వచ్చుచుఁ [5]గ్రందు గ్రమ్మఱిం
బడుటను దెల్ల మైన మును పన్నుగఁ దాఁ బరికించి యున్కి న
ప్పుడు హరిఁ బట్టుసంకులము వుట్టుట సాత్యకి నిశ్చయించుచున్. 393

---

1 గావింపఁగఁ జాలితేని. 2 చనుదెంచెఁ మగుడ. 3 పొప్పెడు. 4 తనుఁ. 5 గ్రంద గ్రమ్మఱి, బడుటకుఁ దెల్ల.

తే. బఱటి కొనిపోయి కృతవర్మ ం [1]బన్న ం బనిచె, నీవు బలమును వాకిట నిలువు మేను
లోపలికి నెల్ల ం జాలుదు ం బొపబుద్ధు, లన్న దెస ం దప్పి రని నిర్భయమున ం జెప్పె.

వ. ఇట్లు పరమాప్తుం డగుహార్దిక్య నట వుచ్చి సాత్యకి సత్వరంబుగా ం జనుదెంచి జనార్దనునకు [2]నత్తెఱం గెల్ల నెఱింగించి తదనుమతిం గౌరవేశ్వరబాహ్లికభీష్మ విదురులతో ని ట్లనియె. 395

మ. అదె కౌరవ్య [3]లశ క్తదుర్జనత సేయం బూని పై ం బొఱ ం జూ
చెద రమ్మె దమచేత ం దీఱునె జయశ్రీకాంతు పైతాళ్యంతకుం
బొదువం దారు దలంచు నెల్ల ననలంబుం జీర బంధింప ం గా
మది నూహించినయట్ల కాక తమదుర్మంత్రంబులం బోవునే. 396

వ. అనిన విదురుం డదరిపడి వైచిత్రవీర్యున కి ట్లనియె 397

ఉ. భూవర నీతనూభవులు పుణ్య నగణ్యపరాక్రమ్ము హారిం
గేవలమర్త్య ం గా ం దల ంచి కిట్టిన ం బట్టిన ం దారు మంటపై
వావిరి ం గ్రమ్మునాశలభవర్గముచాడ్పున క్రుంది పోరె కా
లావధి [4]యయ్యె ం గావలయు నక్కట వారికి వారివారికిన్. 398

వ. అనుటయు గోవిందుం డందఱు విన నంబికానందనున కి ట్లనియె. 399

ఉ. రోషము నాపయిం గలిగి [5]క్రూరతం గౌరవు లింత సేత సం
తోషమ నీవు ప్రాభవముతో ం దగ నాకు ననుజ్ఞ యిమ్ము ని
ర్దోషత నేను నోపుగతి దోర్బలదుర్జయు లైనవారి వి
ద్వేషము ం జక్క ంబెట్టి జగతీవర యంతక పోయి వచ్చెదన్. 400

క. [6]అనుడు ససంభ్రమముగ న,జ్జనపతి దుశ్శాసనాదిసకలపరిజనం
బును నాదుర్జనునిం దో,డ్కొని రమ్మని విదుర ం బనుచుడుం జని యత ండున్.

వ. సపరివారంబుగా దురోధ్యనుం దోడ్తెచ్చినం జూచి యతనికి ధృతరాష్ట్రుం డి ట్లనియె. 402

చ. అలవి యెఱుంగ కిట్లు దనుజారికి ం గీ డొనరింప నీవు నీ
తులువలు నుత్సహించితిరి దుర్మతులార సమీరు మీకు ం [7]జో ం
కలవడి పట్ట వచ్చునె మహాద్రి ం గదల్వ ంగ ం బోలునే దవా
నలు ం జమరంగ శక్యమె వినాశము ం బొందెద రేమి సేయుదున్. 403

ఆ. అనిన విదురు ం డిట్టు లను సుయోధనుతోడ, బాలకేళి ం దొడ ంగి లీల ం గృష్ణు ం
డెచట నెచట నెవ్వ రెవ్వరి నేమేమి, నేసె వినవె యేల చెడియె దిట్లు. 404

---

1 బనిచె నీవు, బలములును గూడి వాకిట. 2 నకార్యంబు నల్లన నెఱింగించి. 3 లశ క్తి... బాఱుతెం. 4 యయ్యె నిప్పుడు దలంపగ వారికి 5 క్రూరత మూర్ఖుల కింత...యింతటం బోయి 6 అన విని సంభ్రమముగ. 7 జోం, కలవడ ; జే, నలవడ.

వ. అనియె నట్టియెడఁ గట్టెదుర నున్న యక్కురపతికుమారుం జక్కం జూచి యే
నొక్కరుండన యని తలంచియె దుర్మదంబునం బొదివి పట్ట నుత్సాహంబు సేసి
తనుచు దరహాసంబు సేయువాసుదేవునిఫాలప్రదేశంబున బ్రహ్మయు వక్షంబున
విరూపాక్షుండును వదనంబున వహ్నియుఁ బార్శ్వంబుల నింద్ర యమ వరుణ
కుబేరులు నాదిత్యమరుద్విశ్వేదేవాశ్వినులు నుద్భవించిరి హలగాండీవమండిత
బాహు లగుబలదేవార్జునులు సవ్యదక్షిణభుజంబులును నిజాయుధహస్తు లగు
యుధిష్ఠిరభీమనకులసహదేవులు వీఁపునను వివిధప్రహరణపాణులగుయదువృష్ణి
భోజాంధకవీరు లూరులను బ్రభవించిరి జనితనానాహస్తవిన్యస్తంబులయిశంఖచ
క్రగదాఖడ్గశక్తిశార్ఙ్గప్రముఖనిఖిలసాధనంబులు వెలిం గె నేత్రశ్రోత్రనాసావివ
రంబుల సధూమధూమకేతుజ్వాలాజాలంబులు నిగిడె రోమకూపకలాపంబులం
దరణికిరణనిభప్రభలు వెడలె నిట్లుదుర్నిరీక్ష్యం బగునత్తేజోరూపంబుఁ గనుంగొ
నంగొలఁదిగాక సకలజనంబులు నయనంబులు మొగిడ్చి యద్భుతభయానకరసం
బుల జొత్తిల్లు చిత్తంబులతోడం గదల కుండ నప్పుండరీకాక్షుండు నారదాది
మహామునులనలనను భీష్మవిదుర ద్రోణసంజయులయందును గరుణాతరంగితం
బగుకటాక్షవీక్షణం బొలయ వారలకు దివ్యదృష్టి యొసంగిన నాపుణ్యపురుషులు
సాంద్రానందంబునం దేలుచుండి రయ్యవసరంబున. 405

తే. దేవదుందుభివ్రాతంబు దివిరేఁ గల్ప,వృక్షపుష్పధారామయవృష్టి గురిసె
సిద్ధసాధ్యవిద్యాధరశ్రేణి భక్తి, నిచ్చుజయజయశబ్దంబు లెసఁగెఁ జదల. 406

వ. అప్పుడు ధృతరాష్ట్రుం డమ్మహాసంకులంబు [1]విష్ణుని దివ్యవిజృంభణంబు గావలయు
నని యూహించి. 407

క. కరుణింపును సంశ్రితభయ, హరణధురీణా సహింపు మజ్ఞానంబున్
శరణంబు వేఁడెద భవ,చ్చరణంబులు గనుఁగొనం బ్రసాదింపఁగదే. 408

చ. అనుడు దయార్ద్రచిత్తుఁ డగునప్పరమేశ్వరుఁ డిచ్చె దృష్టి య
జ్జనపతి కద్భుతం బడర సమ్మదపూరము గ్రమ్మ నాతఁడుం
గనుఁగొని భక్తి మ్రొక్కి నినుఁ గంటిఁ గృతార్థుఁడ నైతి నింక నో
ల్ల నొరులఁ జూడ లోచనములం బురుషోత్తమ సంహరింపవే. 409

క. అనినపలుకులకు నచ్చటి, జను లెల్ల నృపాలు సితవిశాలాక్షుఁ గనుం
గొను చుండి రపుడు దమనె,మ్మనమ్ము [2]లాశ్చర్యరసనిమగ్నంబులు గాన్. 410

వ. తదనంతరంబ దామోదరుండు ధృతరాష్ట్రు నభిమతం బొడఁగూడ నతని
కన్ను లెప్పటియట్ల కావించి నిజవిశ్వరూపప్రపంచంబు సుపసంహరించి మునీం
ద్రులనామంత్రణంబు సేయ నమ్మహాత్ము లంతర్ధానంబు సేసిరి దానును సమ్మోత్థా

---

1 కృష్ణుని (దివ్యనిరామయంవిజృం) విశ్వరూపదివ్యవిజృం. 2 లాశ్చర్యమానమగ్నం.

నంబు సేసి యంతకు మున్న సన్నిహితు లై యున్నకృతవర్మకరంబును సాత్యకి
హస్తంబును నవలంబించి యూరక వెడలె నని చెప్పిన. 411

ఆ. ఇవ్విధమునఁ గృష్ణుఁ [1]డేఁగినపిదపటి, కథ వినంగ నాకుఁ గౌతుకంబు
మనము నిండి గడలుకొనుచున్నయది విన,రించి చెప్పు మునివరేణ్య యనుడు.

ఉ. [2]భక్తమనఃప్రమోదకరపాదసరోజవికాస చేతనా
శక్తిమయప్రభావ మునిసంస్తుత సాత్యవతేయభారతీ
ప్రోక్త నిగూఢసంప్రకటభూమసమాశ్రయ వత్సలత్వసు
వ్యక్తకృపాభిరామ గుణవర్జన నిష్కల నిత్య పుష్కలా. 413

క. అవ్యయ [3]నిర్మలవిభవా, దివ్యప్రభవా సుఖైకదీప్తానుభవా
నవ్యత్వనిత్య యతిసం,సేవ్యసుసాంగత్య లోకజీవనకృత్యా. 414

మాలిని. రవిశశిమయనేత్రా ప్రస్ఫురత్కాంతిహృద్యా
నవజరఠవికారన్యాస లీనానవద్యా
వివృతనిగమశాఖావిశ్రుతాగ్రైకవేద్యా
వివిధ [4]నియతచర్యావిత్తచిత్తప్రసాద్యా. 415

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున నుద్యోగపర్వంబు
నందుఁ దృతీయాశ్వాసము.



---

1 డేఁగిన పిమ్మటి...వరేణ్య యిపుడు. 2 భక్తజన...భూరిసమాశ్రయ 3 నిర్మలభావా, సువ్యక్తసుఖైకదీప సుభవానుభవా. 4 నియమచర్యావృత్తచిత్త.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః

# శ్రీమదాంధ్రమహాభారతము

## ఉద్యోగపర్వము, చతుర్థాశ్వాసము

మత్తులసీ[1]పల్లవ
దామచ్ఛవిలబ్ధమరకతప్రతిమతోఁ
ద్దామప్రభాస్థిమాలా
శ్యామాయితవిపులవక్షు హరిహరనాథా. 1

కృష్ణుండు గుంతియింటికిం జని యాయమతోఁ మాటలాడుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియెఁ గృష్ణుం డత్తెఱంగున వెడ
లిన విస్మితయై గాంధారి యభ్యంతరమందిరంబున కరుగం గౌరవు లెల్లను
బంధుమిత్రసహాయసహితంబుగాఁ దనతోడన వెడల మొగంబు గంటు వెట్టి
కొని కక్ష్యాంతరంబులు గడచినప్పుడు దారుకుండు తేరినొగలపై నుండి పొడ
సూపి కేలు మొగిడ్చి ఫాలభాగంబునం గదియించినం దత్పదేశంబున నిలిచి
వారల దెస మరలి చూచి మీ రింక నిలువుం డని పలికిన నాంబికేయుండు
పుండరీకాక్షుం జేరి నిజతనూజుల నుపలక్షించి 2

ఉ. వీరును [2]బాండుపుత్రులును వేరము దక్కి పొసంగి మన్కిచే
పోరిత మాడి యే నటులు బుద్ధులు సెప్పినభంగియుం గులా
చారము నిర్వహింపఁ బలుచందములం దగ దుగిఖపాటు నీ
కౌరవజాతికిం దెలిసెఁ గాదె గదాధర నీదుసన్నిధిన్. 3

వ. అని వెండియు. 4

తే. నీకు శుద్ధుండ నగుటయ నిఖిలబంధు,మిత్రగురుజనకోటికి ధాత్రి కెల్ల
నంబుజాక్షు నిర్దోషుండ [3]నగుట గాన, నాతెఱంగు నీవెఱుఁగుట నాకుఁ జాలు.

వ. అనిన విని యచ్యుతుండు బాహ్లీకభీష్మద్రోణకృపప్రముఖనిఖిలవిశిష్టజనంబుల
నాలోకించి. 6

---

1 వల్లభ. 2 బాండునందనులు. 3 నట్లు గాన.

తే. ఇప్పు డీసభఁ బుట్టినయింతవట్టు, మీకుఁ దెల్లంబు గాదె యీ మేదినీవి
భుండు [1]దా నేమిటికిని ముఖ్యుండఁ గాను, దప్పు దనదెస లే దని చెప్పి విడిచె.
వ కావున నాకు నియ్యెడం దడయం బని లేదు పోయి వచ్చెద ధర్మపుత్రునకు నింత
వృత్తాంతం బెఱిఁగింప వలయు నని పలికి వారల నామంత్రణంబు సేసినవాఁ
డై రథారోహణంబు సేసి ధృతరాష్ట్రుండును నచటిజనంబులును వెనుకం జనఁ
జని కుంతీగృహద్వారంబున నరదంబు డిగ్గి. 8

క. వా రందఱుఁ దనతోడన, గారవమున నరుగుదేరఁ గాఁ జొచ్చి మహో
దారుఁడు గుంతీచరణాం,భోరుహముల కెఱఁగి వినయభూషణుఁ డగుచున్. 9

క. కౌరవసభఁ దా నాడిన, గౌరవవాక్యములుఁ గార్యఖడ్గ్రక్రమవా
క్పూరములు సుయోధను[2]దు,ష్పా్రరంభము నల్పవచనపద్ధతిఁ జెప్పెన్. 10

వ. ఇట్లు ధృతరాష్ట్రి్నికొలువునం బుట్టినవిశేషంబులు పాండురాజమహిషి కెఱిం
గించి మాధవుండు మఱియును. 11

తే. కురుకుమారులు దమయంతఁ గుడిచిక్రొవ్వి, మీఁదెఱుంగరు [3]మాకేమి మేలకాక
నాలుకలుగ్రోయు నర్జునానలము దగిన, యెర గొనంగని సంతృప్తియెసక మెసఁగు.

వ. పాండుకుమారులపాలికిం బోయి వచ్చెద వారికిం దగినబుద్ధు లానతి మ్మనిన
నద్దేవి విక్రమోపజీవిత లయినముచుకుందుండును సృంజయుండును నను
తొంటినరపతులచరిత్రంబులు యుధిష్ఠిరుండు వీరిని వినండో కాక యని పలికి
యెల్లవారును విను చుండ వెండియు ని ట్లనియె. 13

ఉ. [4]రాజుల కెందు నారయఁ బరాక్రమజీవనవృత్తి దక్క నొం
డోజ నిషిద్ధ మంద్ర మును లుత్తమసత్త్వులు వంశధర్మముల్
పూజితభంగిఁ జేయుదురు బుద్ధివిహీనులు వానిఁ దక్కి ని
స్తేజపుఁగూటి కియ్యకొని దీనతఁ బొందుదు రంబుజోదరా. 14

క. నీవియ్యంబులు సంధియ, కావింపం బడిరి వీరిఁ గలయుట కష్టం
బావెరవు దప్పుటయ మే, లై వచ్చెం బొమ్ము విడువు మనుమానంబున్. 15

మ. నిజవంశోచితవీరవృత్తమున కున్నేషంబుగా నాకపి
ధ్వజుఁ డుత్సాహము సేయ కున్న నకటా దైన్యంబు వాటిల్లదే
భుజదర్పోద్ధతుఁ డైనభీమునకు నీపాం దొప్పునే నీవు స
ర్వజగన్మాన్యుఁడ వందు రాఁ దగునె దైవం బిట్లు దప్పించునే. 16

వ. అని యంత నిలువక గొంతి యి ట్లనియె. 17

క. మఱిచిరె కొలువున ద్రౌపదిఁ, బఱిచినబన్నంబు ధర్మపథము దొఱఁగఁగ

---

1 నేనేమిటికిని...తప్పు (నా) తనమీఁద లేదని చెప్పికొనియె. 2 ద,ష్టారంభము నల్ప వచనగతితోఁ జెప్పెన్. 3 యెట్లైన మేలు. 4 రాజులకుం బరాక్రమము రాజసజీవనవృత్తి దక్క నొం. 5 మైనవృత్తమున.

వెఱచుట [1]కప్పటి కది దగుఁ, జెఱిచినచో వెదక వలదె చిరతరకీర్తిన్. 18

శ్రీ కృష్ణుఁడు కర్ణుఁ దనరథం బెక్కించుకొని కొన్నిరహస్యోక్తులు పలుకుట.

వ. అని పలికి పుండరీకాక్షుం గౌఁగిలించికొని [2]యచ్యుతుండు మ్రొక్కిన దీవించి యేను సుఖం బున్నదాన నని పాండవులకుం జెప్పుము చేతులలావునం గనిన జీవనంబున బ్రతుకుం డనుము పోయి రమ్మని వీడుకొల్పిన సింహగమనసుంద రంబుగా వెడలి తనతోడన గదలి వచ్చినధృతరాష్ట్రాదుల నిలువం బనిచి రథారోహణంబు నేసి గోవిందుండు కర్ణుదెసం గనుంగొని నన్ననిచి వత్తు గాని రమ్మని కరంబు సాఁచి చెయి వట్టి తనయరదం బెక్కించికొని సాత్యకి వేసరి నెక్కి కెలనం జనుదేరం గదలి చని యనుప వచ్చినకృతవర్మ నుచితప్రకారంబున సన్నేహంబుగా నిలిపి యరుగునవసరంబునఁ బౌరలోకంబు. 19

ఉ అక్కట వాసుదేవు[3]పను పాదరణంబునఁ జేయ రైరి వీ
రెక్కడిబుద్ధిమంతు లని నిందును నందును లోక మెల్లఁ బే
రుక్కున మ్రగ్గుటం దలఁప నొల్ల కపాయము నేసి రట్టి యా
యుక్కివు లెందునుం గలరె యొప్పుర వో ధృతరాష్ట్రనందనుల్. 20

వ. అని మఱియు ననేకు లనేకప్రకారంబులఁ బలుకుచు నిరుగెలంకులం [4]జూచు చుండఁ బుండరీకాక్షుండు పురంబు నిర్గమించె నిట ధృతరాష్ట్రుండును మగిడి కొలువుకూటంబునకు వచ్చి యొప్పటివారలు పరివేష్టింప నుండి కృష్ణునివలని మాటలాడుచున్నసమయంబున సుయోధనుతో భీష్మద్రోణు లి ట్లనిరి. 21

చ. పలుకునె యిట్లు గొంతి విని బమ్మెరపోయితి మింతబెట్టిదం
బు లగునె మాట లయ్యమయుఁ బుణ్యుఁడు గృష్ణుఁడు గార్యవాదముల్
[5]వలికెడువార లిట్లు దెగఁ బాఱిరి ధర్మజవారిరాశికిం
జెలియలికట్ట వాసె మనచే నగుకర్జముచంద మెట్టిదో. 22

వ. అని పలికి వెండియు. 23

శా. మాకుం జూడఁగఁ బోలు [6]కార్య మిది ధర్మప్రీతి నీ వేఁగి సు
శ్లోకుం డైనయుధిష్ఠిరుం గని జనస్తుత్యంబుగా శాంతిమై
నీకారవ్యుల నెల్లఁ గాచికొనవే యే పొప్ప దెందుం దుదిన్
శోకం బొందక వేగమైఁ గదలి కృష్ణుం గూడఁ బోవే నృపా. 24

వ. అనిన విని దుర్యోధనుండు మొగంబు రాజు చుండ నూర కుండె గాంగే యుండును గురుండును దిగ్గన లేచి యతని నవలోకించి. 25

క. కురునృప విను సంసారము, దరి ద్రొక్కిన[7]వార మింకఁ దలఁకెదమే సం
గరమునకు నేము నీకై, పొరలితి మె ట్లైన నగును బోయెద మనుచున్. 26

---

1 కవ్వరి కిందఱు, చెఱి. 2 యతండు మ్రొక్కిన. 3 పలు కా. 4 జనుదెంచఁ. 5 వలికెడు నట్టివారు దెగఁ బాఱిరి. 6 వాక్య మిది. 7 వార మేమున్.

క. అరిగిరి రాజును నభ్యం,తరమునకుం జనియె రాజతనయుండు బహిర్గ
పరివారముఁ బొ మ్మని మిత,పరిజనుఁ డై యేఁగె నాత్మ భవనంబునకున్. 27

తే. అంత నక్కడ నచ్యుతుఁ డరిగి యరిగి, యధికసంప్రీతి దలకొన నర్కతనయు
నాననంబు వీక్షించి యి ట్లనియె [1]నెమ్మి, నన్యు లెవ్వరు విన కుండ నతనితోడ.

సీ. నీవు వృద్ధజనోపసేవివి ధర్మసంవేదివి తెలియంగ వినుము సిద్ధ
మంత్రబలంబున మార్తాండువరమునఁ గన్నియతఱి గొంతి గన్న వాఁడ
వగుటఁ బొండున్యపాలనగ్రసుతుండవు ధర్మమార్గం బిది ధర్మతనయుఁ
డాదిగాఁ గలతములందఱు నాచేత నెఱిఁగి నీయడుగుల కెఱఁగి సకల

ఆ. పుత్రమిత్రబంధుభూరిసేనాసమ,న్వితము గాఁగఁ గొలిచి నిన్ను రాజ్య :
భారవహనమునకుఁ బట్టంబు గట్ట ను,జ్జ్వలుఁడ [2]వగుదు రమ్ము వారికడకు. 29

వ. ఏను నిన్ను సామ్రాజ్యంబునకు నభిషిక్తుం జేయుదు నీవు దొలుత వెడలునప్పటి
మహోత్సవంబునకు యువరా జై యుధిష్ఠిరుండు నీరథంబున నుండి నీకు ధవళ
చామరంబులు వైచు వాయుపుత్త్రుండు సితచ్ఛత్రంబు వట్టు సవ్యసాచి సార
థ్యంబు సేయు మఱియుఁ బొంచాలయాదవపాండవమాత్స్యులు లోసుగాఁ
గలరాజలోకంబుతోడఁ గవలు నభిమన్యుప్రభృతికుమారులు బెరయ నేమెల్లం
బలసి పరివేష్టించి వత్తు మిట్టిమహేంద్రవిభవంబున మహనీయుండ [3]వగుచు
మహీచక్రం బేలు మని మఱియును. 30

క. పాంచాలరాజపుత్రియు, నంచితముగ నిన్నుఁ బొందు [4]నార్యవరుసఁ
సంచితపుణ్యుఁడ వీ వొక, యించుకయును వేఱు సేయ కేతెం మ్మెలమిన్. 31

వ. ఇ ట్లనఁ గుంతికి సమస్తబంధుమిత్త్రులకుఁ బ్రియం బగు ననిన విని రహస్యం
బుగా రాధేయుండు మాధవున కి ట్లనియె. 32

కర్ణుఁడు శ్రీకృష్ణునకుఁ దగినమంత్రంబు లిచ్చుట.

చ. వెడవెడ యేనుఁ దొల్లి యిది వింటి ననుం గని [5]కుంతి యెంతయుం
జెడ నది వైచి పోయెఁ గృపఁ జేకొని సూతుఁడు దెచ్చి తాను ముఁ
గొడుకులఁ గాన కున్కిఁ బ్రియకుం దగ నిచ్చినఁ జేఁపెఁ జన్ను ల
ప్పుడఁతియు నప్పు డాదిగ శుభస్థితిఁ బెంచెఁ బ్రియాత్మశీల యై 33

క. మూత్రపురీషాదులు దమ, గాత్రములం [6]దింక వారు గారవ మెసఁగం
బుత్త్రుం డని సంవర్ధిత, గాత్త్రునిఁ గాఁ జేసి రింతకాలముఁ గూర్మిన్. 34

క. నేఁ డింక నెఱిఁగి యొరుపుల, [7]వాఁడఁ గదా యనుచు నేను వారిఁ దొఱఁగినం
బోఁడిమి సెడదే మదిఁ గడు, వాఁడి గలదె నీకు నకట వారిజనాభా. 35

---

1 సచట, సన్యు. 2 పగుము. 3 పగుము. 4 నాఁటవరుస. 5 కుంతి నిర్దయ, జెడ నటు వై చి. 6 దింకఁ బరమకారుణ్యముస ...డని ననువర్ధిత,...ఁగాలము నెమ్మి. 7 వాఁడఁ జుమీ

వ. వృద్ధోపసేవనంబును ధర్మసంవేదనంబునుం గలవాఁడ వని నన్ను నీవ చెప్పితివి రాధయు నధిరథుండును నాకు జాతకర్మాదిసమస్తసంస్కారంబులు నిజకులోచితంబుగా నాచరించి రట్టితల్లిదండ్రులకుఁ బుత్రకృత్యంబులు నిర్వర్తింపక వారలం బాసి యేను వచ్చుట ధర్మం బగునే యని పలికి వెండియు. 36

క. సోదరులుఁ [1]బ్రియులు ననుజులు, నా దెసఁ బెక్కండ్రు వారి నందఱి విడువం
గా దని యూహింపక దా,మోదర న న్నిట్లు పిలుచు టుచితమె చెపుమా. 37

వ. అదియునుం గాక. 38

ఉ. సూతసుతుండు వీఁ డనక సూనుల తమ్ములకంటె నాకు సం
ప్రీతి యొనర్చి తేజమును బెంపును నాఁటికి నాఁటి కగ్గలం
బై తనరార నన్నుఁ దనయంతటివానిసిఁ జేసి యుండ నే
నే తగ [2]పూఁది యాకురుకులేశ్వరుఁ బాయుదు మొట్ట వచ్చినన్. 39

క. నను నయ్యర్జునునకు నెదు, రని పెద్దయు నమ్మి యుండు నక్కట దురో
ధనుఁ డా[3]నమ్మిగ వమ్ముగఁ, జనునే పాండవులఁ గలయఁ జన నా కనఘా. 40

ఆ. ఏను నర్జునుండు నెక్కఁ బొక్కటి దల,పడక యున్న నగరె పుడమిజనము
[4]లందు నాదుపచ్చు టతనికి నపకీర్తి, యనిన నాకు వేఱె యడుగ నేల. 41

క. హిత ముపదేశించితి నీ, వతినిర్మలబుద్ధి వగుట నైనను నిది నా
మతి సొరదు రహస్యము ర,క్షితముగఁ బాటింపుమయ్య చిత్తములోనన్. 42

వ. అది యేమిటి కంటేని. 43

తే. ధర్మతనయుండు దానునాతమ్ముఁడగుట, యెట్టిఁగెనేనియు సామ్రాజ్యమేలపూను
నట్టిధార్మికుఁ డాధిపత్యంబుఁ జేయ, వలవదే శాశ్వతంబుగ [5]వసుధ కెల్ల. 44

క. అనుజులు ఋత్విజులుగ నీ, పని యిటు సేయు మని నీ వుపద్రష్టవు గా
విను కురుకులమాకపశువిశ,సనమున రణయజ్ఞ మతఁడు సమ్మతిఁ జేయున్. 45

వ. దానం బుణ్యభూమి యగుకురుక్షేత్రంబున మముబోం టెల్లను సద్గతి [6]వడయు
దుగాక యనిన విని వసుదేవనందనుండు సూతనందనున కిట్లనియె. 46

మ. [7]దయ నాయాడినమాట గైకొనవు సంతాపంబుఁ దెచ్చుం జుమీ
స్మయ మెట్లుం దుది నీకు నర్జునునితో మాత్సర్య మైనం బరా
జయ మొండెఁ మృతి యొండెఁ గాక గెలువఁ శక్యంబె పెక్కండ్ర కిం
తియకాలం బగునట్టి నీమనము శాంతిం బొందఁగా నేర్చునే. 47

క. గాండీవముఁ గవదొనలు న,ఖండితదివ్యాస్త్రములు నొగలపై నేనుం
జండ [8]భుజబలము నై యు,ద్దండత నరుఁ డడర నెదురఁ దరమే నీకున్. 48

---

1 ప్రియులు తనయులు 2 పేది. 3 నమ్మిక పమ్ముగ. 4 లందు నేను వచ్చు 5 వసుధయెల్ల. 6 వడయుదుముగాక. 7 దయచే నాడిన ; నే నాడిన...గైకొనక ; కొనమి...వచ్చుం జుమీ ; జేయుం జుమీ. 8 భుజబలముమై...గెలువఁ దరమే.

వ. ఎల్లభంగులం బొండవుల గెల్తు రది య ట్లుండె నీవు పో మ్మిప్పుడ పోయి సుయో
ధనునకును గురుభీష్ములకును మీకుం దోడు వచ్చినరాజుల కందఱకుం జెప్పు
మిమ్మాసంబు సౌమ్యం బై శీతోష్ణంబులు లేక పుష్పఫలోపేతంబును సమగ్ర
ధాన్యంబును సులభయవసైంధవంబును నగుచు నొప్పి యున్నయది యేడెని
మిదివసంబులకు నమావాస్య వచ్చు నది పుణ్యదినంబు నాఁడు భండనంబు
గావలయు ననినఁ గానీనుండు గమలనాభున కి ట్లనియె. 49

క. కలవు నిమి త్తస్వప్నం,బులు గౌరవపాండవులకుఁ [1]బో టగు దానఁ
గెలు పయ్యధిష్ఠిరునకును, గల దెఱుఁగుదు నీవు నెప్పుఁగా నేమిటికిన్. 50

వ. అట్లు గాన కడా యే నందు రా నని పలికి మఱియును 51

క. దీనికి మూలము శకునియు, నేనును దుశ్శాసనుండు నింతియ కుంతీ
[2]సూనుల వారలు గలసిన, రానేరఁగ వచ్చు నాకు రాజీవాక్షా. 52

వ. ఈసమరసముద్రంబు [3]దటియ నీఁది నిన్నుం గనియెదఁ గాదేని సూర్ధ్వలోకం
బునం గాంచెద నీ వింక నేమియుం బలుకకుము పనివినియెద ననిం కోఁగిలించు
కొనిన నట్ల కాక పో మ్మని విష్ణుండు వీడుకొలుప రాధేయుండు రథావతరణంబు
నేసి కనకరత్నమయం బగుతనయరథం బెక్కి కరిపురంబున కరిగె నచ్యుతుం
డును సాత్యకి దనరథం బెక్కించుకొని దారుకుం జూచి పద పద పో మ్మిమ్ము
పో ని మ్మని పలికి లలితాటోపకలితుం డగుచుఁ జనియె నట్టియెడ విదురుండు
విషాదంబుతోఁ బొండురాజమహిషిపాలికిం జని యి ట్లనియె. 53

ఉ. అక్కట కౌరవాన్వయమహార్ణవ మింకెడునట్లు [4]పుట్టె నిం
దొక్కరుఁ డైనఁ గేశవుహితోక్తికి మేకొనఁ డయ్యె నర్జునుం
డెక్కటి దాన చాలుఁ దము నిందఱిఁ దీవ్రశరాగ్నిఁ గాల్పఁ బెం
పెక్కినపాండునందనులయే డ్తెఱఁ దొల్లియుఁ దా రెఱుంగరే. 54

తే. [5]అన్ని వడియును బంధుటీయంబు నేయ, నొల్ల కెల్లవిధంబుల నుపశమంబ
కోరి రప్పాండవేయులు వారి కిట్టి, దొసఁగు వచ్చునె తులువలతోడఁ బుట్టి. 55

వ. అని వెండియు నివ్విధంబుమాటలఁ బొండవులకుఁ గయ్యంపుటలజడియైనవగపు
దోఁప నాడుచుం గొండొకప్రొద్దు నిలిచి నిజనివాసంబునకుం బోయినయనంత
రంబ కుంతి యి ట్లని వితర్కించె. 56

మ. తమవారిక్ సిరికై వధించు టిది సద్ధర్మంబె యక్లేశకృ
త్యమె తాఁ గయ్యము ద్రోణభీష్మకృపకర్ణాటోపముల్ మాన్పు ట
ల్పములం దీఱునె యందు నర్కజునియుల్లం బెప్పుడుం గ్రోధదీ
ప్తము [6]భీమాదులమీఁదఁ దక్కొరుల కుత్సాహంబు లే దాజికిన్. 57

---

1 బో రగు. 2 సూనులు వారలఁ గలయక, రా నా కెటు సంభవించు. 3 గడవ నీఁది...నే
మియు నానతీయకు. 4 దోఁచె. 5 ఆహవంబున బంధు. 6 భీమాదులయందుఁ.

వ. అని యిట్లెఱింగునఁ బెక్కులు చింతించి తలంచుకొని కర్ణునకుం బుట్టువు దెలిపి సహోదరస్నేహం బావహించెద నట్లయిన నాహవంబువలనికడంకయుడుగకుండు నె యని విచారించి యతనిపాలికిం[1]బోవ నిశ్చయించి యుచిత ప్రకారంబున వెడలి యతం డనుష్ఠానార్థంబు భాగీరథికిం జనుట విని తత్ప్రదేశంబున కరిగి యతనికి జపకాలం బయి యునికిం జూచి వెనుకవలనఁ గూర్చుండఁ గొండొకసేపునకు జపంబు దీటి గలయం గనుంగొని యమ్మహాదేవిం గాంచి కానీనుండు సంభ్రమ వినయంబులతోడం జేరి సూతగోత్రంబును రాధేయనామంబునుం జెప్పి యభి వాదనంబు సేసి నీవు విజయంచేసినకార్యం బేమి నాకుం జేయం గలపని యె య్యది యాన తి మ్మనినఁ గుంతి యేకాంతంబుగా ని ట్లనియె. 58

కుంతీదేవి కర్ణునకు నతండు దనపుత్త్రుం డగుట దెలుపుట.

సీ. వినుము సూతాన్వయంబున నీవు పుట్టుట బొం కేను మాకుంతిభోజునింటఁ
గన్నియనాఁడు భాస్కరుని [2]రావించితి వరమంత్రబలమున వచ్చి యతఁడు
సంప్రీతి నొసగంగ జన్మించినాఁడవు నాకుఁ గావునఁ బొండునందసుండ
వగుదు ధర్మస్థితి నట్టినీ వితరులఁ గొలువ నేటికిఁ గురుకులవరేణ్య
తే. ధర్మ తనయాదు లైనసోదరులకును, ధార్తరాష్ట్రులకును నీవ తగువిభుండ
వేలు మీలోక మెల్ల నీ కేల రాధ, కొడు కితం డనుతక్కువ కొడుకుఁగుట్టి 59

క. అని పలికినయవసరమున, నినబింబములోన నుండి యిది నిజ మిబ్భం
గిన నెగడ వన్న మే లగు, ననువాక్యము వెడలెఁ గర్ణుఁ డాకర్ణింపన్. 60

తే. దాని వినియును నపుడు రాధాసుతుండు, దిరుగఁబడనిమనంబుతో ధీరవృత్తిఁ
దల్లి కి ట్లను [3]నీమాట తథ్య మగున, యైన నొక్కటి నెప్పెద నవధరింపు. 61

క. క్షత్త్రియసంస్కారమునకుఁ, బాత్రముగా నీవు నన్నుఁ బాటింప విహా
ముత్రఫలములకు నీ కేఁ, బుత్త్రుఁడ నని వచ్చు [4]టింకఁ బొసఁగునె చెపుమా. 62

వ. సూర్యానుగ్రహంబునం జేసి నింద్యంబు గాక తక్కెనేనియు నాజన్మంబు పరమ రహస్యంబునై యున్నయది దీనిఁ బ్రకాశంబు [5]సేయుటమన కెంత మేలట్లుంగాక.

ఆ. విజయవిక్రమంబు విఖ్యాత మై యుండ, నేను గుంతికొడుక భానుజుండ
ననుచు నతనిఁ జేర [6]నరిగిన నతనికి, వెఱచి పోయె ననరె వేయు నేల. 64

క. కడిఁదిపగఱ నేఁ దెప్పగఁ, గడవంగా నీఁదఁ దలఁచు కౌరవనాథుం
జెడుఁ గాక యంచు నిత్తఱి, విడువఁ దగునె [7]యతనివలన వెలసినవాఁడన్. 65

క. కౌరవులచేతఁ [8]గుడిచిన, వారికి నిది సమయ మెట్టివారును సంగ్రా
మారంభంబునఁ బాయుదు, రే రాజులు మనలఁ దిట్టరే య ట్లయినన్. 66

---

1 బో నిశ్చయించి. 2 నారాధించ నంతర్బలంబున నతఁడు వచ్చి...వేలు భూలోక మెల్లను నేల రాధ. 3 తనమాట తథ్య మరయ. 4 టింకఁ బోలునె. 5 సేయ కుండుట. 6 నరిగిన నన్నుఁ దా. 7 యతనిచేత వెల. 8 వెలసిన, వారికి.

వ. ఏ నవశ్యంబును దురోధ్యధనునకై నీకొడుకులతోడం బెనంగుదు. 67

ఉ. నీపలు కెంత [1]వోలినను నిర్ణయ మిట్టిద కాని యెండు లే
దీపనిమీఁదిభారమున నీ విట వచ్చితి గాన పాండవుల్
సేపడి రేనిఁ జంప నటి నేయక చెప్పెద సవ్యసాచివైఁ
గోపము పెద్ద వాఁడు సమకూరిన బి ట్టటఁ జంపుదుం జుమీ. 68

ఆ. సవ్యసాచిచేతఁ జచ్చుటయును గీ ర్తి, కరమ యతఁడు లోనుగాఁ నేవు
రేను లోనుగాఁగ నేవురు గాని నీ, కొడుకు లార్వ్వ రనుట విడువు మింక. 69

చ. అనుటయు నప్డు గొంతి హృదయంబున శోకము నివ్వటిల్ల ని
ట్లను నిది దైవసంఘటన మక్కట యెట్లును దప్ప నేర్చునే
యనుపమసత్యవిస్ఫురణ నాడినమాట మటాకు మన్న నీ
యనుజుల నల్వ్వరం గడపు మర్జునుఁ జేతకు సమ్మతించితిన్. 70

ఆ అనుచుఁ గౌఁగిలింప నర్కజుం డట్లకా, కని ప్రియంబు మెఱయ వినతుఁ డైన
నరిగె సదనమునకు నద్దేవి యతఁడును, జనియె నిజనివాసమునకుఁ బ్రీతి. 71

వ. అక్కడ వాసుదేవుం [2]డుచితప్రయాణంబుల నుపస్థాప్యంబునకుం జని ధర్మ
తనయు చేతం బూజితుం డయి భీమసేనాదులు విరాట్ద్రుపదముఖ్యు లగుతగు
వారలుఁ దన్నుం గాంచిన వారి నెల్ల నభినందించి కొలువున నుండి యుధి
ష్ఠిరుతో ని ట్లనియె. 72

తే. ధార్తరాష్ట్రు లున్మత్తులు దగినసలుకు, లేల విని సంధి సేయుట కిచ్చగింతు
రెదిరిఁ దమ్మును [3]నెఱిఁగిర యేని వార, లంత లంతలు సేయుదు రయ్య నాఁడు.

వ. అని యెల్లవారును వినఁ దనపోయివచ్చినకార్యంబు తెఱం గెఱింగించి పథిశ్ర
మంబు వుచ్చువాఁ డయి పుండరీకాక్షుండు నిజసుందిరంబున కరిగె నాఁటి
రాత్రి ధర్మనందనుం డనుజసహితంబుగా నుచితప్రదేశంబున నుండి గోవిం
దుని రావించి నీవు సుయోధనుతోఁ బలికిన [4]చందం బెట్లు లతండు విని యెవ్వి
ధంబున నుత్తరం బిచ్చె నని యడిగిన నచ్యుతుం డి ట్లనియె.

### శ్రీకృష్ణుఁడు ధర్మరాజునకుఁ గౌరవసభం బుట్టినవిశేషంబులు దెలుపుట.

క. కయ్యము గాని తెఱంగున, నెయ్యం బగునట్లు గాఁగ నెఱిఁ బలికితి నే
నెయ్యది [5]సుఖంబు పథ్యం, బెయ్యది యెఱుఁగంగఁ దథ్య మెయ్యది దానిన్.

తే. బహువిధంబులఁ బలుకునాపలుకు లెల్లఁ, [6]జీఁదక న్నిడి తన పెడచెవులఁ బెట్టి
యాఱు తాఱులుమఱుమాటలిచ్చియపహ, సించెదురోధ్యధనుఁడు వేయుఁజెప్ప నేల. 76

క. అనన విని ధర్మజుం డి, ట్లను నప్పుడు దండ్రి యుచిత మాడఁడె భీష్మం
డును గురుఁడు విదురుఁడుం ద, క్కినపెద్దలుఁ బలుక రే తగినచందమునన్. 77

---

1 వోపినను. 2 డుచితప్రకారం. 3 నెఱిఁగినయేని. 4 చందం బెయ్యది యతం డేమివిధం
బున. 5 శుభంబు పథ్యం. 6 జీఁదకను పెట్టి ; జిఱుతకను పెట్టి.

క. నావుడు హరి యిట్లను స,ద్భావమున విచిత్రవీర్యతనయుఁడు దగ నా
నావిధములఁ జెప్పిన సం,భావన వినఁ డతఁడు వలుకుఁ [1]బ్రతికూలంబుల్. 78

సీ. శంతనుపుణ్యావంశం బంకురించినచందంబు నంబికానందనుండు
జాత్యంధుఁ డైయుండసామ్రాజ్యమంతయుఁ బాలించి పాండునృపాలుఁ డతనిఁ
గొలిచి యుండుటయును గురుకులంబున కెల్లఁ దేజంబుగా మీరు దిగ్విజయము
నేసి కావించినసిరి వారు వంచనఁ గొనుటయు సత్య మకుంఠితముగ

తే. నీవు సమయంబు నడపిన నెఱయుఁ దండ్రి,పాలుమీాకునీఁదగుటయుఁబాడిలేమి
[2]నడరఁ జెడుదురు కౌరవు లనియుఁ బెద్ద, లెల్లఁ జెప్పిరి మొగమోట యింతలేక.

క. అలయక యందఱుఁ జెప్పం, గలయంతయుఁ జెప్పి రతఁడు గటకటఁబడి య
క్కొలువు వెడలి పోయెం ద,మ్ములుఁ గర్ణుఁడు రాజలోకముం దో నరుగన్.

వ. ఇట్లు గొడుకు ముష్కరుం డై యరిగినధృతరాష్ట్రుండు గాంధారి రావించి

క. తగ [3]విదురుఁ బంచి యాతని, మగుడఁగఁ బిలిపించె నాయమయుఁ దనయునకున్
వగయును గూర్మియు వెరవును, మిగిలినవచనముల సంధి మెయికొనఁ జెప్పెన్.

వ. ఎవ్వ రెంత నెప్పినను నైకొనక కడంగి దురోధనుండు దనకుం గలవారల
నెల్లను గురుక్షేత్రంబునకు నడవుం డని చెప్పం బనిచె భీష్ముని సేనాముఖంబు
నేసికొని యెత్తి విడియం గలవాఁ డిది థార్తరాష్ట్రులనిశ్చయం బేనును నాయో
పినంత సామవాదంబు లాడితి నారదాదిమహాములనులను సుయోధనునకు బుద్ధు
లు నెప్పునట్లు నేసితి నేమి నెప్పినను నెంతటం బో కున్నం గినుక నెచ్చికొని
జంకించియు భంగించియు ధిక్కరించియుఁ దృణీకరించియుం జూచితిఁ గార్యంబు
భగ్నం బగుట కొల్లక వెండియు శాంతవచనంబులు వలికితి నతం డశక్తదుర్జనత
నేయం జూచిన నమానుషంబు లగువానిం గొన్ని వెడమాయలం బన్ని
పెక్కుపోకలం బోయితి నెన్నిభంగుల సంధియ కావలయు నని పౌరలం గల
యంతయుం బొరలితి నప్పాపాత్ముం డెట్లునుం జక్కంబడక తనచలంబుతోన
పొట్టువోర లయ్యుఁ గయ్యంబు వొడుచుంగాని యవశ్యంబును రాజ్యంబుపా
లిచ్చువాఁడు గాఁడు కౌరవులయెడ దండంబు దక్క నొం డుపాయంబు లేదు
మీాకుం బోలినతెఱంగు నేయుం డనిన ధర్మతనయుండు దమ్ములం గనుంగొని
యి ట్లనియె 83

క. కురుసభఁ బుట్టినచందము, హరి యంతయుఁ జెప్పె నింక ననుమానము లే
దరిమర్దనమున కయ్యెడు, వెరవుం జేవయును [4]మెఱయ వెడలుఁడు గడఁకన్.

వ. అని పలికి యజాతశత్రుండు కరుణాయత్తచిత్తుం డై యచ్యుతు నాలోకించి. 85

క. కురువంశము ద్రుంచుటకుం, జొరఁ జాలక నామనంబు సుడివడియెడు నే

---

1 బ్రతివచనంబుల్. 2 నరయఁ జెడుదురు. 3 విదురుఁ బుచ్చి; బిలిచి (పెట్టి) యాతని, మగుడఁగ రావించి యాయమయ్యఁ. 4 మిగుల

[1]వెరవును దొరకొనదు గదే, సరసీరుహనాభ పొందు సంపాదింపన్. 86

వ. నామనంబును దమ్ములతలంపును నీ వెఱుంగుదు ధార్తరాష్ట్రులచందంబును భీష్మద్రోణవిదురాదులచిత్తంబులును నెఱింగి వచ్చితి మాకు ధర్మచ్యుతి లేకుండునట్టి కార్యంబు నిశ్చయింపు మనిన నారాణుం డిట్లనియె. 87

ఉ. యుద్ధమ కాక [2]కార్యమును నొండొక యెద్దియుఁ గల్గనేర్చునే
బుద్ధులు సెప్పు వాక్యముల పోల వినం డన నేల యట్టిచో
బద్ధునిఁ జేయఁ జూచె ననుఁ బట్టి సుయోధనుఁ డింక నయ్యసం
బద్ధునితోడిసంధికి సుపాయము నామదిఁ దోఁప దెమ్మెయిన్. 88

వ. అని చెప్పి విదురుం డేకాంతంబున నాడినమాటలును భీష్మద్రోణబాహ్లికాదులగు పెద్దలకు ధార్తరాష్ట్రులదెసం బుట్టినమనగిఱిభంబును గుంతి గౌరవులు వినం బలికినపలుకులుం బ్రకటించి ధర్మపుత్రుపైఁ బాపంబు లే కునికిఁ దెలిపి సమరం బవశ్యకర్తవ్యంబుగా నిశ్చయించె నట్టియెడఁ దమ్ము లన్న మొగంబునం జూడ్క నిలిపి యూరకుండి రతండు [3]వారలం గలయం గనుంగొని యిట్లనియె.

ఉ. కౌరవకోటిచేత మనకష్టపుఁబాటు దలంపు వచ్చినం
గ్రూరవిచేష్టితంబునకుఁ గొంతి యొడంబడె బంధువర్గమున్
ఘోరముగా వధించుటకుఁ [4]గోలొకున కున్నది బుద్ధి మీరు ని
ర్ధారణ సేయుఁడా హితము ధర్మము నయ్యెడువృత్త మెట్టిదో. 90

వ. అనిన విని యర్జునుం డతని కిట్లనియె. 91

చ. హితమును [5]ధర్మముం దగవు నిట్టిది నా మన మేమి నేర్తు మ
చ్యుతుఁడు సమస్తధర్మపరిశోధకుఁ డావిదురుండుఁ బొండుభూ
పతిసతియుం దగం బలుకుపల్కుల సందియ మెల్లఁ బాసె ని
ట్లితఁడు రణంబు సేయుఁ డన నింక విచారము లెల్ల నేటికిన్. 92

ఆ. అనిన నట్ల కాక యఖిలధర్మజ్ఞాన, ఘనుఁడు మనకు నేడుగడయుఁ దాన
శౌరి నిశ్చయింప సంశయం బేటికి, సంఘటింపుఁ డుగ్ర [6]సమరవిధము. 93

వ. అని యుధిష్ఠిరుండు [7]దమ్ములతో నెట్టకేలకుం దెగువ సెప్పి 94

క. బాహాగర్వము వివిధ, [8]వ్యూహవిధిజ్ఞతయుఁ గలిగి యొకరుం డే డ
ఢోహిణులు నడపి భీష్మో, త్సాహంబున కోర్చుచాపధరుఁ డెవ్వఁ డొగో. 95

వ. అట్టివానికి వాహినీనాయకత్వం బిచ్చి యభిషేకంబు సేయ వలయు. 96

తే. అనిన సహదేవుఁ డిట్లను [9]నధిప పుత్ర,పౌత్రసోదరచంతుండు బాహువీర్య

---

1 వెరవున దొరకొనఁ దగదే. 2 కార్యమును...టెయ్యది గల్గుఁ జెప్పుమా...జేయఁ జూపెదను...దోఁచ దేమియున్. 3 వారల వలనకుఁ. 4 నూలొకున ; గూరొకున ; గోరక. 5 ధర్మమున్ మనకు. 6 సమరమునకు. 7 దమ్ములకుం గొడుకులకుఁ దేఁటపడం జెప్పి 8 వ్యూహవిదగ్ధతయుఁ. 9 నధిక.

ఘనుఁడు మన కాశ్రయం బయి మనిచె మత్స్య
దేశపతి గాఁడె సేనాపతిత్వమునకు. 97
వ. అనవుడు నకులుండు. 98
చ. [1]బలఁగముఁ బెంపుఁ దేజమును బాహుబలంబును నగ్గలంబు పె
క్కు లెఱుఁగుఁ గార్యఖడ్గములకుం దగుత్రోవలు ద్రోణులందు భీ
ష్ములదెసఁ గోపముం గలఁ డమోఘపరాక్రమశాలి నీబలం
బుల కధినాథుఁ గా ద్రుపదభూపతిఁ బట్టముఁ గట్టు కొట్లొకో. 99
వ. అనుటయుం దదనంతరంబ ధనంజయుండు. 100

ధృష్టద్యుమ్నాదులకు సేనానాయకత్వంబు నిర్ణయించుట.

సీ. అగ్నికుండమున ద్రోణాచార్యునకు నాశ మొనరించుదానికై యుద్భవించె
రథరథ్యములు ధనుర్బాణంబులును దనుత్రాణఖడ్గములు నుద్దామలీలఁ
దనతోన జన్మించె దహనశిఖామూర్తి భుజవీర్యవిక్రమస్ఫూర్తిశాలి
సైన్యనాథుండు ధృష్టద్యుమ్నుఁ డగు నని తలఁచెద నాతఁడు దక్క నొరులు
తే. [2]భీష్ముతాఁ కోర్వ రుగ్రంపుబిరుదు ధైర్య,ధనఘసుండు శిఖండి భీష్మునకు మృత్యు
వై జనించినవాఁడు మహాబలుండు, దండనాయకుఁ జేయ నతండు దగును 101
వ. అనవుడు ధర్మనందనుండు గోవిందుం జూపి యితండు సకలచరాచరతారత
మ్యసంవేది విశేషించి మనకు నితనిమాటయ విజయమూలంబు గావున నిమ్మ
హాత్ముండు నిరూపించినవాఁడు వరూథినీముఖ్యుండు. 102
క. అనుటయు దామోదరుఁ డి, ట్లను ధృష్టద్యుమ్నుఁ డస్మ్ఞాఁ డగునభిషేకం
బొనరింపుము పేరోలగ,మున నఖ్యోహిణుల కెల్ల [3]ముఖ్యుఁడు గాఁగన్. 103
క. సురగంధర్వఖచరకిం,పురుషాదిసమస్తదివ్యభూతంబులబం
ధురభూరిపుష్పాహంబుల, విరచనముల నెఱుఁగు నతఁడు వీరోత్తముఁడున్. 104
క. [4]నీయొద్దిరాజు లందఱు, ధీయుక్తులు విక్రమప్రదీప్తుల యైనఁ
వే యేటికి ధృష్టద్యు,మ్నాయత్తము సేయు సైన్య మంతయు నధిపా. 105
వ. అనిన విని యుధిష్ఠిరుం డఖ్యోహిణులకుం బ్రత్యేకనాయకులను నీవ నిర్దేశింపు
మనుటయు నతండు. 106
తే. సేన దమకును గలవారు లేనివారు, ననక తగువారిఁ జెప్పెద నఖిలసమర
పండితుల నేరి వారి నీబలము లేదు, నడపఁ జాలించి యభిషేచనం బొనర్పు. 107
వ. అనిన నట్ల చేయుదు వా రెవ్వ రెవ్వరు నిరూపింపు మని యడిగినఁ గుంతీనంద
నునకు దేవకీనందనుం డి ట్లనియె. 108
సీ. పటుపరాక్రమనిధి పాంచాలపతియు నమానుషతేజుండు మత్స్యవిభుఁడు

---

1 బలమునుఁ. 2 భీష్మనోర్వరు (రుక్మకృష్ణ) సంగ్రంపు...బాహుబలుండు దగఁడె.
3 ముఖ్యుఁ డగుటకుఁ. 4 నీయోధవీరు లందఱు...విక్రమైకదీప్తుల. 5 పరాక్రమశాలి.

శత్రు భీకరమూ ర్తి సాత్యకియును జరాసంధా గ్రతనయుండు శౌర్యఘనుఁడు
సహదేవుఁడును ధై ర్యశాలి యాదవశిరోమణి చేకితానుండు మహితవిభవ
ఖని యగుశిశుపాలతనయుండు దోర్దర్పధుర్యుండు ధృష్టకేతుండు సమర

తే. లంపటుండు శిఖండియు లావు వెరవుఁ, గలరు నీయెడ ననుర క్తి గలరు సాలఁ
బెంపు గలరుక్కు ముట్టిన తెంపు గలరు,కోరి పతులుగఁ జేయు మఁహోహిణులకు.

వ. అని దండనాథుల నిశ్చయించి వెండియు. 110

క. కురుసైన్యము నిస్సారం, బరయఁగ మనబలము లెల్ల నతిదృఢములు నీ
వరవాయి గొనక నడపుము, ధరణీశ్వరసేన మొగము దైవమ నీకున్. 111

క. నీయనుజులు దివిజులకు న,జేయులు ధృతరాష్ట్రసుతులఁ జెఱుచుట వ్రేఁగే
తోయజనాశము గజలీ,లాయ త్తము గాదె యెత్తు మాహవమునకున్. 112

వ. అని నిర్ణయించి నారాయణుండు నిజనివాసంబునకుం జనియె ధర్మతనయుండు
దమ్ములుం బ్రియం బంది యారాత్రి సుఖనిద్రసేసిరి రేపకడయ పాండవాగ్రజుం
డనుజతనుజదనుజాంతకసామంతమంత్రిపురోహితసహితంబుగాఁ బేరోలగంబున
నుండి సమస్తపరివారంబును వినఁ గార్యంబునిశ్చయంబుఁ దెలియం బలికి తగు
వారలతో సముచితసంభాషణంబులు సేసి మహనీయమహిమ వెలయం బుండ
రీకాఱుండు పనిచినట్లు పాంచాలనాథప్రముఖుల నఁహోహిణులకు నధిపతులుగా
వేరువేర యభిషేకించి శ్వేతవంశజాతుం డగుటంజేసి శ్వేతుం డనం బ్రఖ్యాతుం
డగుధృష్టద్యుమ్ననకు నుత్కృష్టప్రకారంబున నభిషేకం బొనర్చి సర్వసేనాధి
పత్యంబునకుం బట్టంబు గట్టి యయ్యోనమంత్రను దక్కటిదొరలను గనుంగొని
మధురవాక్యంబుల నగ్గించి కౌరవులతోడికయ్యంబునకుం గురుక్షేత్రంబునకు
విడియం బోద మని చెప్పి వారి నెల్ల ధనంజయునకుం జూపి. 113

ఉ. ఎప్పుడు నెయ్యెడం బొదివి యిందఱకుం దగ నీవు కంటికిఁ
జెప్పయుఁ బోలె మా టయి నెఱిం బను లారసి యొజ్జచాడ్పునం
జెప్పుచు [1]వీరబుద్ధి గొని చేయుము కార్యము నీకు రక్ష దా
నిప్పరమేశ్వరుండు గలఁ డిచ్చు శుభం బని చూపెఁ గృష్ణునిన్. 114

వ. ఇట్లు గాంభీర్యమాధుర్యధుర్యం డైనయుధిష్ఠిరుండు వరిష్ఠప్రభువులచిత్తంబు
[2]లారాధించి సర్వజనసమ్మతంబుగా సమరోత్సాహంబు సేసి మహోల్లాసంబునం
బ్రస్థానభేరి పఱవం బంచిన. 115

సీ. [3]బీఱెండతాఁకున బీటలు వాఱిన పచ్చిగోడలమాడ్కిఁ బగిలె దిశలు
కాఁగినయెసరులకరణిఁ బొరిందొరి శరనిధు లుప్పొంగి పొరలఁ బడియెఁ
గలముపైఁ గీలించి గాలి కెత్తినచాఁప వోలె మిన్నంతయు బూరటిల్లెఁ
గులపర్వతావళి గులిశభయంబున బెదరి వాపోవున క్లైదురు సెలఁగె

---

1 వీరిఁ బట్టుకొని. 2 లారసి. 3 బిఱ్ఱెండతాఁకున...వాసిన.

తే. ధాత్రి కుమ్మరిసారెవిధమునఁ దిరిగెఁ, జిత్రరూపులభంగి నిశ్చేష్టితంబు
లయ్యె సర్వభూతములుఁ బ్రయాణభేరి, భూరినిష్ఠురఘోరభాంకార మడరి 116

పాండవులు గౌరవులతోడి యుద్ధంబునకు వెడలుట.

వ. ఇట్లు ప్రస్థానభేరి సెలంగిన సకలసైన్యంబులు దండనాథసహితంబుగా సన్నద్ధంబు లయ్యె మఱునాఁడు. 117

ఉ. భూరివిభూతిఁ బెండ్లికిని బోవు తెఱంగునఁ బాండునందనుల్
దారును బుత్రులుఁ హరియుఁ దమ్ముఁడు నుజ్జ్వలచారులీల శృం
గారము సేసి [1]సమ్మదవికాస మెలర్పఁగ వీరసంభ్రమో
దారసముద్ధతిం జనిరి ద్రౌపది యున్నెడ కందఱుం దగన్. 118

వ. ఇట్లు సని యమ్మహాదేవి నామంత్రణంబు సేసి తత్పరిభృతిపుణ్యస్త్రీకరకలితలలి
తాక్షతంబులు గైకొని విప్రాశీర్వాదంబు లాదరించుచు భద్రపాఠకశ్లోకంబు
లాకర్ణించుచు శోభనపదార్థంబులు గనుంగొనుచు నాంగికమాంగల్యసూచ
కంబులు సేకొనుచు వెడలునప్పుడు. 119

క. [2]తగుశంఖకాహళాదిక, మగుమంగళతూర్యసంచయము గంభీరం
బుగ మ్రోసె జయముఁ దెలుపుచు, జగతీశ్వరమ్రోల నాకసము దీటుకొనన్. 121

క. మనుమనిజయప్రయాణం, [3]బనుమోదింపంగ నాసుధాంశుఁడు సనుదెం
చినకరణి గొడుగు కుంతీ, తనయాగ్రజమ్రోల నతిసితప్రభ నొప్పెన్. 121

వ. అట్టియెడ నమ్మహీవల్లభుండు. 122

క. [4]ఉచితగతిఁ జేరి వంది, ప్రచయము గీర్తింప నెక్కి రథమం దొనరన్
ఖచియించినవజ్రంబుల, రుచులను బొలుపారుసీవిరులు చెరయంగన్. 123

వ. తదనంతరంబ. 124

సీ. వక్షస్థలంబున వనమాల గ్రాలంగ వెలిమావుగెడలవాగెలు ధరించి
నొగలపై హరి యొప్ప నగచరకేతువు మెఱయంగ నరదంబు మెఱుఁగు లడర
దివ్యకిరీటంబు దీప్తులు భూనభోంతర మెల్లఁ గలయంగఁ బరఁగుచుండ
గాండీవతూణయుగ్మములు పూర్వాపరభాగంబులకు నవాభరణములుగఁ
తే. దెలిమొగంబుతో నల్ల నేతెంచి యొక్క
పార్శ్వమునఁ బొడసూపి భూపతికి మ్రొక్కి
దేవదత్తంబు పూరించె దేవదేవు
పాంచజన్యంబు మున్నుగా ఫల్గునుండు. 125

శా. భీముండుం గవలుం గుమారులును సంప్రీతిఁ గదాద్యాయుధో
ద్దామస్ఫీతరుచుల్ వెలుంగ రథసంతానంబు రమ్యోజ్జ్వల

---

1 సంతసవికాస మెలర్పఁగ...సమున్నతిం. 2 తగ. 3 బనుఘోషింపంగ. 4 ఉచిత గతి నేఁగి.

[1]శ్రీమీఅం దగ వచ్చి శంఖములు గర్జిల్లంగఁ బూరించుచుఁ
భూమీశుం గని యగ్రభాగమున కొప్పుం బెంపునుం జేయుచున్. 126

క. నిలిచిరి దక్కటిదొరలును, బలుమానుసులును మహోగ్రభంగి సవరణల్
సెలు వొంద నధిపుచుట్టుల, నలంకరించిరి విభూషణాంశుచ్ఛటలన్. 127

వ. అప్పుడు పాండవాగ్రజున కభిముఖంబుగాఁ జనుదెంచి. 128

క. సాష్టాంగ మెఱఁగి సమరా, [2]వష్టంభం బొప్ప దివ్యవాహనలీలో
త్కృష్టగతిఁ ముంగలి యై, ధృష్టద్యుమ్నుండు వొలిచెఁ దేజోమహిమన్. 129

వ. ఇవ్విధంబునం జారుభీషణంబుగా సన్నద్ధుండై యుధిష్ఠిరుండు గదలి శుభసూచకంబులు గైకొనుచు నడచె నట్టిసమయంబున నెల్లవారిపరిచారకులును శకటాదిసకలసాధసంబులును బటగృహంబులును మొదలుగా వలయుసమస్తవస్తువులొడఁగూర్చి వెడలినదండు పఱి పై సముద్రంబు గాఁ బ్రవోవుచందం బయ్యె ని ట్లరిగి ధర్మపుత్త్రుండు కురుక్షేత్రంబు దటీయం జొచ్చి ఋష్యాశ్రమంబులకు దేవతాయతనంబులకు నలజడిగా కుండం బరిహారంబు సేయుచుం జని తృణకాష్ఠజలసమృద్ధం బై తగియెడుసమస్థలంబున హిరణ్వతి యనుపుణ్యసదిపొంత విడిదలగా నిరూపించి యచ్చో నిలిచెఁ దదనంతరంబ. 130

తే. విడియుటకు సూచకంబుగ విష్ణుఁ డొత్తెఁ, బాంచజన్యంబు ధర్మజ పార్థ లాది
గాఁగఁ దమతమవీరశంఖంబు లెల్ల, దొరలు నొత్తిరి దివిమ్రోఁతఁ[3]దూఁటుగట్ట.

వ. తదనంతరంబ యొక్కరమ్యప్రదేశంబున రాజమందిరంబును నుచితస్థానంబుల సమస్తజననివాసంబులు నై రమణీయబంధురంబును సింధురాశ్వశాలామాలికామనోహరంబునుం గా వీ డెల్ల విడిసె వీటిచుట్టునుం దిరిగి ధృష్టద్యుమ్నుండు సురక్షితంబు [4]చేసి వచ్చె రాజును దొరలును దమ్ములును సకలపరివారంబును దగినతెఱంగున నుండిరి నానావస్తుబహుళసంభారంబుల మహోదారం బగుచుఁ బొండవస్కంధావారంబు మహనీయాకారంబున నొప్పెనంత నక్కడ. 132

క. చారులచే నంతయు విని, కౌరవపతి వినని యట్ల కర్ణాదులతోఁ
బేరోలగమున విగతవి, కారుం డై యిట్టు లనియె గర్వ మెలర్పన్. 133

క. తనవచ్చినకార్యము మన, మనుకూలతఁ జేయ కున్న హరి యలుకమెయిన్
జని యప్పాండుతనూజులు, మనములఁ [5]గిను కూనునట్టిమాటలు సెప్పున్. 134

చ. మును మనచేత భంగపడి ముచ్చిరి యుండుటఁజేసి పాండునం
దనులును నెత్తి వత్తు రుచితంబుగ సంగర మెట్లుఁ గల్గుఁ బే
ర్చినబహుసైన్యముల్ బయలఁ జేరఁ దగన్ విడియింత మెల్లి దం

---

1 శ్రీమై లీలఁగ. 2 వష్టవ్యం బొప్ప దివ్యబాణసలీలో. 3 దూదుకట్ట. 4 ఁజేయించు. 5 గిను పూనునట్టి.

డని పురిఁ జాటఁ బంచి దొర లందఱకుఁ బడి సేయుఁ [1]డే డ్తెఱిన్. 135

వ. మనకు విడిదల కురుక్షేత్రం బని పలికి దుశ్శాసనుం జూచి నీవును గర్ణుండును గాంధారపతియును సమస్తంబును సమకట్టుం డనుటయు వారలు ప్రియంబునం బని పూని వెడలి [2]దండు సాటించి తగువారల కెల్ల నెఱిఁగించి పుచ్చిన సకల పరివారంబును బ్రమోదంబు నొందె భూవల్లభుండును గొలిచి యున్న వారలం బోవం బంచి వలయునెడకుం జని తగినవర్తనంబున నుండె నట్టి సమయంబునఁ బ్రయాణోచితంబు లగుబహుప్రకారవ్యాపారంబులయందుఁ దత్పరు లయిన దొరలనానాచేష్టితంబులను గరితురగరథంబులకు సవరణలు సమహార్చు చతురపరిచారకులసంభ్రమంబునను వివిధాయుధంబులు రవణం బులుగా నాయితంబులు సేయఁ బ్రవర్తించుపదాతివర్గంబుల సంరంభంబునను నయ్యెసరకులు పయనంబున కనువు సేయుబలుమానుసులతిరుగుడువడఁటనుం బురంబు సనుగోత్సాహచంద్రోదయంబునకు మహార్ణవం బై ఘూర్ణిల్లు చుండె నపరదినముఖంబున. 136

క. త్వరితగతి సమయసముచిత, శరణీయము లాచరించి కమనీయాలం
కరణోజ్జ్వలుఁ డై యెలమిం, గురురా జేతెంచెఁ గొలువుకూటంబునకున్. 137

వ వచ్చి దుశ్శాసనప్రముఖనిఖిలసహోదరపరివృతుం డై యుండి. 138

దుర్యోధనుఁడు ద్రోణప్రభృతుల సేనాపతులం జేయుట.

సీ. అరిభయంకరుఁడు ద్రోణాచార్యుఁడు సురణోత్సాహలంపటుఁడు రాధాసుతుండు
శరతత్త్వవేది యశ్వత్థామయును భూరిబాహావిలాసుండు బాహ్లీకుండు
శౌర్యవైభవశాలి శల్యుండు ధైర్యసంపన్నిధి గృపుఁడును బ్రకటశక్తి
సారదుర్జయమూర్తి భూరిశ్రవుండును దరోజ్జ్వలుఁడు గాంధారపతియు
తే. నుగ్రతేజుండు గృతవర్మయును బ్రతాప
ఘనుఁడు గాంభోజుఁడును బరాక్రమధనుండు
సింధురాజును బతులుగాఁ జేయఁ గోరి
కొనఁగ దగువార లగుదు రక్షోహిణులకు 139

చ. అని మది నిశ్చయించి తగ నందఱఁ బిల్వఁగఁ బంచి వారితో
ననిపని మాటలాడి వినయంబునఁ బ్రార్థన సేసి మీర లీ
యెనరినసైన్యముల్ పదునొకొంటికిఁ బ్రాభవ మాచరింపఁ జో
చ్చిన సకలంబు నొప్పు నభిషేకము గైకొనుఁ [3]డుత్సవంబుగన్. 140

క. అనవుడు నందఱు నోఁ గా, కని సంతస మంద నధిపుఁ డభిషేకించెన్
జను లెల్ల సంప్రమోదం,బునఁ బొందఁగ నప్పు డతి[4]విభూతిం బ్రభులన్. 141

వ. ఇట్లు మహామహిమ వెలయ నక్షోహిణీనాయకుల సమకట్టి రారాజు పితామ హుపాలికి వారిం దోడ్కొని చని సవినయంబుగా నతనికిఁ బ్రణామంబు సేసి

1 డిత్తటిక్. 2 దండు సాగించి. 3 డుత్సపంబుగ్. 4 విభూతిప్రభలన్.

వారలం జూపి వీరల మనయఱోహిణులు పదునొకొంటికిం బతులఁ గావించితి
నిన్నిసైన్యంబులు నొక్కలావున వర్తించుచందంబు సూచికొన వలయు నని
చెప్పుచుఁ జేతులు మొగిచి యి ట్లనియె. 142

చ. నెఱిఁ బడి యాజి నీమొనలు నేరవు గూడి తగం జరింప నిం
దఱమన సొక్కఁ డై చనక తప్పుఁ గదా బహుదేశవాసు లం
[1]ద ఱొకటి నేయుచో వెరవు దప్పక చెల్లుట యొట్లు గల్గు ని
త్తెఱఁ గొకచాలువానిబలుతీర్పునఁ గాక పొసంగ నేర్చునే 143

ఆ. అమరసేనలును దమంతన వర్తింప, నేర కునికి నాకుమారు మొగము
గా నొనర్ప వలసెఁ గాదె సమస్తసే,నలను నీవ యరసి నడప వలయు. 144

క. తారలకుం జంద్రునిగతిఁ, గౌరవులకు మేటి వీవ [2]కావున నీ వీ
భారంబు బూని మముఁ గడ, చేరుపఁ దగు నెమ్మెయిం బ్రసిద్ధచరిత్రా. 145

తే. సర్వసేనాధిపత్యంబు నిర్వహింప, నీవు దక్క నిం దొక్కరు నీవ యరసి
చెప్పుమా కలఁడేని రక్షింపు మమ్ముఁ,బూని పట్టంబుదాల్పుము పొడిచిగెలుము. 147

వ. అనిన విని గాంగేయుండు గాంధారేయున కి ట్లనియె. 147

ఆ. మీరుఁ బొండుసుతులు నారయ నా కొక్క,రూప కార్యమున్న రూపు వలుక
వలయుఁ గయ్య మైన వత్తు మీలోననా,యునికిచందమునకు నుచిత మిదియ.

క. సేనాధిపత్యమును దగఁ, బూనెద ననుఁ మార్కొనంగఁ బురుషుల నుర్విం
గానఁ గిరీటికి నొక్కని, కే నోర్వ నతండు శరము[3]లెక్కఁ డెఱుంగున్. 149

క. పెఱవారి నెల్లఁ దర మిడి, నఱకుదుఁ బొండుఁడు తీశనందనులను రూ
పఱి సేయం జేయాడదు, దఱుమరు నామోఁద నత్యుదగ్రత వారున్. 150

వ. అప్పటికిఁ దగినభంగి యయ్యెడు నది య ట్లుండె నని పలికి మఱియు ని ట్లనియె.

ఆ. మున్ను కర్ణునొండె ననొ్నండెఁ గయ్యంబు, సేయఁ బనుపు మిట్లు సేయువాఁడ
వైనఁ గాని సకలసేనాధిపత్యంబుఁ, బూన నేరఁ జుమ్ము [4]భూపతనయ. 152

వ. అనినం గర్ణుండు కౌరవపతితో ని ట్లనియె. 153

క. ఇప్పుడు గ్రొత్తగ దీనిం, జెప్పంగా నేల మున్న చెప్పితిఁ గాదే
యెప్పుడు భీష్ముఁడు వడు నే, నప్పు డనికి వచ్చువాఁడ నని సభలోనన్. 154

ఆ. అనిన నట్లు కాక యని సర్వసేనాధి
పత్యభారపట్టబంధమునకు
నియ్యకొనియె భీష్ముఁ డయ్యగ్గలికఁ గొని
యాఁడె విభుఁడు ప్రముదితాత్ముఁ డగుచు. 155

క. భేరీమృదంగశంఖకు,లారవములు సెలఁగఁ జేయుఁ డని పనిచి మహో

---

1 దఱి కని సేయుంచో. 2 కావున ననికిఁ. 3 లెక్కఁ డెఱుంగుటఁ. 4 భూవరేణ్య.

5 శంఖము, హారవములు...పనిచె.

దారపతాకాద్యుత్సవ, గౌరవములు నడపె నెల్లకడలం బురిలోన్. 156

వ. ఇట్లు పట్టణాలంకారంబు సంఘటించి రత్నకాంచనకలధౌతమయంబు లగుకల శంబులఁ దీర్థజలంబులు దెప్పించి మణిప్రకరంబునఁ గుసుమనికరంబున [1]మంగళ తరుత్వక్ప్రవాళచయంబున మహౌషధినిచయంబున విహితమంత్రంబుల నుచితతం త్రంబుల ఋత్విక్పురోహితసహితుం డై తత్సంస్కారప్రకారం బాచరించి.

క. గురుఁడును గృహుఁడును[2]లోనగు, గురు లనుమోదింపబాహ్లికుండు మొదలుగాఁ
గురుజాతి యెలర్పఁగ న,న్నరపతి భీష్మాభిషేచనం బొనరించెన్. 158

తే. ఇవ్విధంబున నభిషేక మెలమిఁ జేసి, పరమభక్తి సఖ్యోహిణీపతులఁ జూపి
వీరికిని సైన్యములకును మీర యొడయ, లనుచుఁబట్టంబుగట్టి[3]శంతనుతనూజు.

క. అత్తఱిఁ బాషాణంబులు, నెత్తురు నెమ్ములను గురిసె నిష్ఠురనినదా
యత్త మయి నభము పిడుగుల, మొత్తంబులు వడియె నగరమున నెల్లెడలన్.

క. దానికి జను లుత్సాహవి,హీనతఁ బొందంగఁ గౌరవేంద్రుఁడు నానా
దానాదు లయినశాంతివి,ధానము లొనరించి యానతత్వరమతి యై. 161

క. తల్లియుఁ దండ్రియు [4]వెఱఁగునఁ, బుల్లపడఁ వారికడకుఁ బోయి తడయఁగా
నొల్లక పయనపువీడ్కొ, లెల్లను వనయిచ్చు నడపి యేడ్తెఱ వెడలెన్. 162

తే. వెడలి తమ్ములుఁ దగువారు వివిధభృత్య
గణముఁ దానును నేలగ్రక్కదలఁ గదలి
రాజరాజు గాంగేయుఁ బురస్కరించి
కొని సముద్ధతి నడచె దిక్కులు వడంక. 163

వ. నడచి కురుక్షేత్రంబు దటీయం జొచ్చి యం దొక్కరమణీయప్రదేశంబు విడి దలగా నిరూపించి నిలిచి భానుసూనుండును దానును మెలంగి యెల్లవారిని విడియించి నడుమ నిజనివాసంబు గావించినఁ గౌరవేశ్వరస్కంధావారంబు వారణపురంబున నెవ్వ రెయ్యెడ వసియింతు రాచందంబున నందంబై యొప్పె నిట్లు రెండువీళ్లును సన్నద్ధంబు లైనసమయంబున. 164

ఉ. సంధికి నేఁగి కార్యము పొసంగక కృష్ణుఁడు రాకయుఁ సుహృ
ద్బాంధవసంఘయుక్తముగఁ బాండవకౌరవవీరు లష్టది
క్సింధురకంధరంబు లడఁగించుబలంబులపెల్లుతోడ గ
ర్వాంధత [5]నాజి కెత్తుటయు నాబలభద్రుఁడు విన్కి నార్తుఁ డై. 165

### బలరాముఁడు పాండవుల వీడ్కొని తీర్థయాత్ర పోవుట.

వ. కతిపయపరివారంబు పరివేష్టింప రయంబునం జనుదెంచి సముచితప్రకారంబున ధర్మనందనుం బేరోలగంబునం గని సంభ్రమాలింగనాసనార్ఘ్యపాద్యంబుల నతని

---

1 మంగళతరుత్వక్ప్రవాళప్రచయంబున. 2 లోనుగ. 3 శంతన. 4 మనమున. 5 నాజి కెక్కుటయు...డెతింగి యార్తుఁ డై.

చేత సంభావితుం డయి దామోదరభీమార్జుననకులసహదేవుల యభివాద
నంబు లాదరించి పాంచాలవిరాటప్రముఖు లగుతగువారలవినయంబుల నభి
నందించి యాదొరలతో దత్కాలయోగ్యమితసంభాషణంబులు సేసి యనం
తరంబ వారల కిట్లనియె. 166

క. కౌరవపాండవు లెంతయుఁ, గ్రూరత వాటించి బంధుకోటికి నిఖిలో
ర్వీరమణులకుం జేటుగఁ, బోరికిఁ దెగి రిట్టిఘోరపుంబని [1]యగునే 167

తే. ఇట్టిదానికి నోర్వక యెన్నఁడేనిఁ, గృష్ణుతోడ నేఁ జెప్పితిఁ గినిసి యిరుదె
ఱంగువారికిఁ దగఁ జెప్పి సంగతంబు, సేయు మని యెంతసెప్పినఁ జేయఁడయ్యె.

క. పలుకులపొం దెఱుఁగనివా, రలఁ బూజావాక్యములఁ దిరంబై తనకుం
[2]దెలువం దగదే యే మని, యలుకమెయిఁ సంధి సెఱిచి హరి యేతెంచెన్.

తే. వీరు వారును సంబంధవిషయబంధు, లగుట సరి గాదె హరికిఁ దా నర్జునునకుఁ
బక్షపాతంబు సేయుటఁ బాండవులను, [3]బెట్టుచోటులు గానక పట్టిక్రాలు. 170

ఉ. కావున వీరికిఁ జయము గల్గుట నిశ్చయ మెల్లభంగులం
జావు నిజంబు వారికి నసంశయ మై యిటు లుండ దీని నె
ట్లే వినఁ జూడ [4]నేర్తుఁ దగ నింతప్రవీణుల నేన చేసితిం
జూవె సుయోధనుం బవనసూనుని నొండొరుఁ జంపఁ జూతునే. 171

క. హరి యెఱుఁగనిచక్కటియుం, బురుషార్థము నా కెఱుంగఁ బోలునె యీని
ష్ఠురత వినఁ జూడఁ జాలక, సరస్వతీతీర్థమునకుఁ జనియెడుబుద్ధిన్. 172

వ. మీకుం జెప్పి పో వచ్చితిఁ బోయి వచ్చెద ననిపలికి బలదేవుండు వాసుదేవ
ధర్మపుత్ర లొడంబడి యనుపఁ దీర్థయాత్ర వోయెఁ దదనంతరంబ. 173

## అరుష్మవృత్తాంతము.

సీ. కృష్ణునిదేవి రుక్మిణిసోదరుఁడు రుక్మి [5]యనువాఁడు బలవిక్రమాన్వితుండు
శార్ఙ్గగాండీవవిజయములు నాఁ గలదివ్యచాపములఁ దృతీయ మైన
చాపంబు గలవాఁడు సైన్యసమేతుఁ డై చనుదెంచి ధర్మజుఁ గని తదీయ
సత్కారములు గాంచి సముచితాసనమున నుండి యక్కొలువున నున్నవీరు

ఆ. లెల్ల వినఁ గిరీటి కిట్లను సమరంబు, నేయ వెఱచితేనిఁ జెప్పు నాకు
నెదురు లేరు జగతి నెవ్వరు నీకుఁ దో,డ్పడి జయింతు నెట్టిపగఱ నైన. 174

వ. అని తన్ను నాక్రమించి తనతోఁబుట్టువు రుక్మిణిం గొని వచ్చినయాకృష్ణునన్ని
ధిన సిగ్గు లేక యాడినమాటలు విని చిఱునవ్వు నవ్వుచుం గవ్వడి యతనియా
ననం బాలోకించి.

తే. చెనసి గంధర్వసేన నిర్జించునపుడు, మత్స్యనాథుగోవర్ధంబు మరలఁ దెచ్చు

---

1 గలదే. 2 దెలుపంగఁ దగదె. 3 పెట్టుపాటులు గానక. 4 నేర్తు గద నెంత.
5 యనురాజు.

[1]నెడను దప్పె నీకందువ యెఱుఁగనైతి, నింక నేఁ గాని తోడు గ మ్మెచటికైన.
వ. అని [2]యతనియు త్తరమునకుఁ దగినయట్ల పలికి మఱియును. 177
క. ము న్నే నసహాయుఁడ నై, [3]చన్నకడం జనఁగ నైనచందం బయ్యెఁ
వెన్నుఁడు దోడు గలఁడు వెఱి, పెన్నండును వలవ దింక నేమిటికైనన్. 178
చ. వెఱచితి రాఁ గదే యనిన వెండికదా పగఁ దీర్తు నీవు నా
వెఱి పెటు లున్న నీరథికవీరులు [4]వాపెద రొల్ల నిన్ను నీ
యెఱుకడ కేఁగి తోడుపడు మొడ్లకు నెవ్వరికేని నన్న నే
ర్తెఱి నతఁ డేఁగి కౌరపపతిం గని యట్టుల బెట్టు వల్కునన్. 179
క. ఆతఁ డివి యేటిమాటలు, నీతో డగు టొల్లఁ బొ మ్మనిన రుక్మి వృథా
[5]యాతాయాసవిషణ్ణుం, డై తనపురమునకు మగుడ నరిగెం బెలుచన్. 180
తే. ఇట్లు బలదేవరుక్ముల కిద్దఱకును, గయ్యమునకు సన్నాహంబు గలుగదయ్యెఁ
గాని తక్కులోకమ్మునఁ గలుగునృపతి, కోటి యిరువాఁగునందును గూడె ననికి.
వ. అట్టియెడ నిశాసమయంబున ధృతరాష్ట్రుండు సంజయు రావించి యి ట్లనియె.
క. బవరము గీ డని యెఱుఁగుదు, నవిసీతుం డైనకొడుకు నదలిచి యుడుపం
దివిరియు నోరాడమి నై, నవశం బప్పనికి మనకు వగ పిం కేలా. 183
క. ఎయ్యదిగా సున్నది యది, యయ్యెడుఁ జేయునది గలదె యవనీశులకుం
గయ్యానఁ జచ్చుటయు మే, లయ్యెప్పుట లెస్సగాక యది యట్లుండెన్. 184
వ. రెండువీళ్లును గురుక్షేత్రంబున విడిసిన పిదపం బుట్టినవిశేషంబులు గల వేని
నెఱింగింపుము 185

సంజయుండు ధృతరాష్ట్రుని కులూకుఁడు పాండవుల కాడినమాటలు సెప్పుట.

తే. అనిన సంజయుఁ డిట్లను నకట కొడుకు, మీఁదఁ దప్పువెట్టెదవు నీమీఁదికొఱఁత
నీకుఁ గానంగ వచ్చునె నీ వెఱుఁగ, కుండఁ బఱచెనె యాతండు పాండుసుతుల.
వ. ఆపని గడవంబడియె వార్తలు వినియెద వేని వినుము దుర్యోధనుండు దుశ్శా
సనశకునికర్ణులతో విచారించి యులూకుం బిలిచి నీవు వోయి పాండవులం గని
వాసుదేవుసన్నిధిని బొంచాలవిరాటప్రముఖులు వినఁ బలుకు మని పరుసని
మాటలు గఱపి పుచ్చిన నతండును 187
క. చని కొలువున ధర్మసుతుం, గని దుర్యోధనుఁడు సెప్పఁ గా నను నియమిం
చినమాటలు గొన్ని గలవు, విను మలుగక యనిన నతఁడు విని యి ట్లనియెన్.
ఆ. నీకు వెఱువ నేల [6]నిన్ను నాబుద్ధిమం, తుండు సెప్పు మనినతులువమాట
లెన్ని గలవు వాని నన్నింటి ననుమాన, మింత లేక యాడు మెల్ల వినఁగ. 189
వ. అనిన నులూకుం డి ట్లనియె. 190

---

1 నపుడు దప్ప...యరయ నైతి. 2 యతనితరమునకు. 3 చన్నకరణి. 4 దీర్చెద. 5 యాతా యాతవిష. 6 నాకార్యవంతుండు, నిన్నుఁ జెప్పుమనిన నీతిమాట.

సీ. కయ్యంబునకుఁ బెద్దకాల మేనియుఁ బూఁచి పట్టి వచ్చితి కడుబరవసమున
సంజయుతో మీరు శంక లే కాడిన యొక్కుడుమాటలు పెక్కు గలవు
భూమిభాగము గోలుపోయినయలుకకు ద్రౌపదిఁ [1]బఱచినదైన్యమునకుఁ
దగ మంచిబంట వై తఱి యిది బాహుబలాస్త్రవిద్యలు సూప నని తలంచి
ఆ. నిలువ వలయు నీకుఁ గలవారి నెల్లను, గూర్చి మోహరించికొని కడంగి
నడవు సమరమునకు [2]వెడ జంకఁ బో దింకఁ,దప్ప గ్రుంక లేదు తఱికిఁ జొరుము.

క. ఆతతబలుఁ డగుభీష్ముని, చేతి[3]బలువు ద్రోణునంపసెల లవియుటయుం
జూతు రటు రండు కృష్ణుని, చేతన సకలంబుఁ జక్కఁ జేసికొనుండీ 192

క. వారిద్దఱవాలమ్ముల, బారిం బడి యర్జునునకు బ్రదు[4]క వశమె మీ
వా రెల్ల నెఱుంగరె య, వ్వీరులదివ్యాస్త్రశస్త్రవిభవసమృద్ధుల్. 193

వ. అని భీమసేనుం జూచి. 194

క. ఈవాయుపుత్రుఁ డాజిం, ద్రావుదు నే దుస్సనేసురక్తం బనియెం
ద్రావఁగ శక్యం బేనిం, ద్రావు మనక [5]రాదె యింకఁ దడ వేమిటికిన్. 195

క. వినుఁ డాతికప్పవిధమున, నిను నీవ యెఱుంగు దెఱుఁగ నేరవు గర్వం
బున [6]నావలికొలఁది రణం,బున నొకమరి పెట్టు వడక పో నేర్చెదవే. 196

వ. అని పలికి సవ్యసాచిం జూచి. 197

తే. వినుము గాండీవ మనునొకవిల్లు దాటి
పొడవు గలిగియుఁ గృష్ణుండు పూని తోడు
గూడుకొని వచ్చుటయు నెఱుంగుదుము వీని
కెల్ల శంకించి భూమి పా లీము గాని. 198

క. పవనజుగదయును నీగాం,డివమును నెట వోయె నంగడికిఁ బొంచాలిం
దివిచికొని వచ్చునెడఁ బరి,భవ మెఱుఁగవె బీర మేల పలు[7]కుదు తోడ్తోన్. 199

చ. పలలుఁ [8]డనక విరాటుకడ వంటలవాఁ డయి భీముఁడుఁ బృహ
న్నల యన నాఁడుపేడి వయి నాన యొకింతయు లేక నీవు న
గ్గల మగుదైన్య మొంది కడఁ గాఱియ వొందితి రర్వి యేలునా
సలఁ బడి సవ్యసాచి యిది శౌర్య మొ బాహుబలంబొ చెప్పుమా. 200

ఉ. మాయలు నింద్రజాలములు మాధవుఁ డిందును గొన్ని వన్నిన
వాయువురజ్జు లెప్పుడు నవారణ నీ వెటు లాడి తేనియున్
వేయును నేల పార్థులును విష్ణులు [9]నేఁబదివేలు వచ్చినం
జేయుదు మేము గయ్య మొకచీరియు సంపదఁ బంచి యిత్తుమే. 201

---

1 బన్నంబు ద్రైన్య. 2 వెడఁ జంకెఁ బోటింక. 3 బరువు. 4 కఁగ వశమే, మీరెల్ల. 5 గాదె. 6 నాగద. 7 కం దోడ్తోన్. 8 డ నావిరాటునకు వంటకుఁ దా నయి. 9 వేపదివేలు...జేయుదు మేను...యిత్తునే.

వ. * అనిన భీమార్జుననకులసహదేవు లొండొరులం జూచుచు నాసనంబులు చలింప మొగంబులు జేవుఱింపఁ గ్రోధాయత్తచిత్తులై యున్నం గనుంగొని నవ్వుచు నారాయణుం డులూకున కిట్లనియె నీవు వోయి సుయోధనుతో నెల్లవారురు విన నిట్లనుము. 202

తే. బవర మెల్లియ బిరుద వై బరవసంబు, గలిగి [1]చావుము చావక తొలఁగ రాదు
కృష్ణసారథికం బగుజిష్ణురథము, దొడరి నీ వెందుఁ జొచ్చినఁ దోన దొచ్చు. 203

క. రిత్తలు [2]రజ్జెడువాఁడే, మత్తగజాయుతబలుండు మారుతి యని ను
ద్వృత్తుఁ డగుదుస్సనేనుని, నెత్తు రురము వ్రచ్చి క్రావు నీవుం జూడన్. 204

వ. అని యిట్లు హరి పలికినయనంతరంబ యర్జునుం డులూకున కిట్లనియె. 205

క. వారు గలరు వీరు గలరు, పోరికి నని చెప్పె దీవు పొంగారుచు మీ
వారిని మిమ్మును రేపు గ,దా రూ పేర్పడఁగఁ [3]జూచెదం గితవసుతా. 206

చ. తనభుజశ క్తి లేక యొరుదర్పమ యూఁది పరాక్రమింప వ
చ్చిన నది సెల్లునే కులవిశిష్టుని సువ్రతు వృద్ధు [4]నార్య భీ
ష్మునిఁ నెసకొల్పి సేనలకు ముఖ్యుఁడ వీ వని యుబ్బఁ జేసి యీ
సునఁ దల పెట్టి చంపికొనఁ జూచె సుయోధనుఁ డింత నే మగున్. 207

చ. తనతలఁ [5]పెట్లు భీష్మభుజదర్పము లోకముకంటె నెక్కు డీ
తని నొకభంగి నండ గొని తప్పుదు చావున కంచు నున్న వాఁ
డనిఁ దొలుముద్ద గొందుము రయంబున నాతని వెండి ద్రోణులం
దునుముదు మప్డు సూతసుతుఁ దోలుదు మంతట నాస మా లెడున్. 208

క. అనుజులతనుజులచావులు, గనుఁగొని మతి తాను భీముగదచే నిలఁ గూ
లినయప్పుడైన దురోధ్య,ధనుఁడు మదిం దలఁచుఁ గాక తనదుష్కృతముల్. 209

వ. అది యట్లుండె నీవు వేగపోయి రేపకడయ మీరాజుం గలనికి నడపింపు మనియె నప్పుడు ధర్మనందనుం డులూకునకుం దాంబూలాభరణంబు లిచ్చి వీడుకొలిపి ధృష్టద్యుమ్ను నవలోకించి యెల్లి గయ్యం బని మనస్సైన్యంబుల కెఱింగించి సర్వసన్నాహంబులు సమకట్టు మని పనిచి కొలువువిరిసి చనియె ధృష్టద్యుమ్నుం డును ద్రోణులం దొడరం బడసితి నని యుబ్బుచు వెడలి భీష్మం దలపడఁ గంటి

---

* ఈ వచనమునకు 201 వ పద్యమునకును సమమ వ. అని సకులుం జూచి.

క. దామ గ్రంథి యనంగ, మో మిడికొని విరటుగట్టిముల బట్టుచు నీ
వామెయి నుండితి రాజ్యము, పైకుమతను గాక నీకుఁ బౌరుష మేదీ.

న. అని సహదేవుం జూచి.

క. వెడ తంత్రీపాలుం డనఁ, గడుహీనత నిరటుసుతులఁ గాచితి వౌ నీ [గానివీంచెడి.
పుడమి గల్ల దేమొ యను మా, సడి కోర్చితి గాక నీకు శౌర్యము గలదే" అని కొన్ని ప్రతుల

1 పాడువుము. 2 బలికెడువాఁడే,...యత్తబలుండు. 3 జూచెదవు. 4 నాజి...దెస. 5 పిట్లు.

నని పొంగుశిఖండి దోడు గా రాజు శా సనంబు నిర్వ్యర్థించె నిట యులూకుండు వచ్చి దురో్యధనుం జేరోలగంబునం గని యతనికిఁ గృష్ణార్జునులపలుకు లున్న రూపు విన్నవించిన నతండు కర్ణుదెసఁ గనుంగొని సమ స్తసేనలకు రేపు బవరం బని చెప్పి పుచ్చుము సకలసాధనంబులు నాయితంబులు సేయు మని పనిచిన నతండు నట్ల చేసె ని ట్లుభయకటకంబులు రణంబునకు నుత్సహించి విజృంభించి యుల్లసిల్లె ననిన ధృతరా ష్ట్రుండు సంజయున కి ట్లనియె. 210

క. వినుము హరితోడు గలయ,ర్జును గెలువ [1]నదీసుతునకుఁ జొప్పడునే యా
పని నిలుపు ములూకునిచె,ప్పినమాటల కేమి యనిరి పిదపఁ గొలువునన్. 211

వ. అనిన విని యంబికానందనునకు సూతనందనుం డి ట్లనియె. 212

ఆ. అయ్యులూకుపలుకు లన్నియు విని భవ, త్తనయుతోడ నిట్టు లనియె భీష్ముఁ
డేను గలుగ [2]వెఱవ నేటికి సేనలఁ, గాతు నీవు మెచ్చుఁ గౌరవేంద్ర. 213

క. నడిపింపఁగఁ బొడిపింపఁగ, నెడమడు వై కలఁగినప్పు డేర్పఱుపఁగ నేఁ
గడు నేర్తుఁ జేర్చునాదగు, కడిమియ నీసైన్యమునకు [3]గౌసెన గాదే. 214

క. అనినం గురురా జి ట్లను, వినుము పితామహ మహాస్త్రవి త్తము లనఁగాఁ
జనునీవును నాచార్యం,డును గలుగఁగ నాకు నెన్నఁడును వెఱ పేలా. 215

తే. ఏను గంధర్వకిన్నరదానవాది
దివ్యభూతంబులకును భీతిల్ల ననినఁ
బాండుపుత్రులమాత్రకు భయము నాకు
నెక్కుడిది [4]వ్రేల్మిడిన వారియుక్కు మడఁతు. 216

భీష్ముఁడు గౌరవసేనలో నతిరథమహారథాదుల నిరూపణంబు సేయుట.

వ. అని పలికి మఱియు ని ట్లనియె. 217

క. నీయందు వారియందుం, జేయం గలమానుసులవి శేషంబులఁ జి
త్తాయ త్తంబుగఁ జెప్పుము, నీయెఱుఁగనియవియు లేవు నిక్కపుఁదరముల్. 218

క. అనవుడు నీ వి ట్లడిగిన, విని యూరక యుండఁ దగదు విను మేర్పడ [5]నె
ల్లను నున్నరూపు నెప్పెద, మనవారల వారివారిమానము లధిపా. 219

వ. అని గాంగేయుం డి ట్లనియె. 220

సీ. నీ వతిరథుఁడవు నీతమ్ము లందఱు సమరథశ్రేష్ఠులు సమరమునకుఁ
బరుసనివీరులు పాంచాలసేన నిర్జింతురు ననుఁ నేన చెప్పికొనఁగ
నేర నాయేడ్తెఱ మీ రెఱుంగుదురు భోజాగ్రణి కృతవర్మ యతిరథుండు
దృఢవేధి యీతండు దీర్ఘ నెంతటిపని యైనఁ గైకొని శల్యుఁ రతిరథుండు
ఆ. వాసుదేవుతోడియీసువాఁ డల్లుర, విడిచె నిన్నుఁ గూడి విక్రమమునఁ

---

1 పితామహు... పెద్ద కొలువునన్. 2 నీకు...నీసేన 3 గవిసెన. 4 వారివ్రేల్మిడి నుక్కడంతు. 5 నొయ్యన...రూపు.

బేరుకొనఁగఁ జాలు భూరిశ్రవుం డతి,రథుల మొదలి యనికి రక్కసుండు. 221

క. విను సైంధవుఁడు మహారథుఁ, డనిఁ బోక పెనంగు నతని నాద్రౌపదికై
పెను పఱిఁ బఱిచిరి కుంతీ, తనయులు వారల కెదుర్వఁ దపముం జేసెన్. 222

వ. కాంభోజరా జగుసుదక్షిణుండు సమరథుం డితనిపాల రథబృందంబులు మేలు గలుగుఁ బాండవబలంబులం గలంచు మాహిష్మతీపతి యగునీలుం డర్థరథుం డితనికి సహదేవునకుఁ దెగనిపగ యై యుండు డానం జేసి యాలంబున నోల మాసగొనం డవంతిదేశాధీశు లగువిందానువిందు లర్ధరథులు పరస్పరస్నేహం బున సాహసికు లై యొకల్లొకిల్లఁం బెట్టిపోవక పోరుదురు త్రిగర్తపతులు దో డంబుట్టువు లేవురును మహారథులు గోగ్రహణంబునం బడినబన్నంబుఁ బాపి కొనం గడంగుదురు వీరికి భుజబలం బగ్గలం బై యుండు. 223

క. సమరథుఁడు బిరుదు లక్షణ, కుమారకుం డేచి మొనలఁ గోల్తల [1]నేర్చున్
మిము నెల్ల మిగులుభుజగ,ర్వము మదముం గలఁడు కొనఁ డరాతుల నధిపా.

వ. బృహద్బలుండు సమరథుండు గోసలబలంబులతోడం గడంగి చిచ్చునుం [2]గరువలి యునుం గొని తాఁకు దండధారుఁడు సమరథుండు సేనపఱపు గలండు బెట్టి దంబు గాఁ గయ్యంబు సేయు. 225

తే. అతిరథోత్తముఁ డివ్వీటియందు మేటి, కృపుఁడుతన పెంపువాటించి గెలుచుఁజచ్చుఁ
గాని నాలుగు దెఱఁగులసేనలకును, దివియఁ డించుకయును నరదేవముఖ్య. 226

క. శకుని విను సమరథుఁడు పాం,డుకుమారులతోడ నెప్పుడుం బగ గొని వా
రికిఁ గీడ రోయు భృత్యులు, ప్రకటబలులు గలరు నేర్చు బవరంబునకున్. 227

మ. వరదివ్యాస్త్రవిదుండు బాహుఘనుఁ డశ్వత్థామ గాండీవితోఁ
బురుడింపం దగువాఁడు వీని కెన యీభూలోకసంచారు లె
వ్వరు లే రీతఁడు బ్రాహ్మణుం [3]డననిభావం బూనఁగా నోర్వమిం
దర మూహింపఁగ లేద కాని జమచందం బయ్యెడుం బోరులన్. 228

సీ. అతిరథోత్తముఁడు ద్రోణాచార్యుఁ డందలియిందలివిలుకాండ్ర కెల్ల గురుఁడు
హితుఁడు నీకెంతయు [4]నేర్చిన మొన లితం డడరినఁ జమరినయట్లు మ్రందు
వృద్ధని యతని భావింప రా దనిలోన నంగవిస్ఫురణంబుభంగి సూడ
నర్జునుపైఁ గూర్మి నతని నో నేయఁడు సచరాచరం బైనజగము లెల్ల
తే. నొక్కమొగ మై కడంగినఁ జిక్కువఱుచు, దివ్యబాణజాలంబుల దీటుకొలిపి
ప్రాణములు డాఁపఁడీతనిపాటిదొరలఁ, గాన మేరాజ్యములయందుఁగౌరవేంద్ర.

క. అతిరథుఁడు బాహ్లికుఁడు విను, మతులితబలుఁ డితనియట్ల యాత్మజుఁడును వి
శ్రుతశక్తి సోమదత్తుం, డితనికి నీతనికి సమర మెన [5]పెండిలికిన్. 230

---

1 సేయఁ. 2 గొనక...దండధారుం డర్థరథుండు. 3 డనినభావం. 4 నేచిన. 5 ఁబెండిలితోఁ.

క. అసురవరుఁ డీహలాయుధుఁ, డసమానబలుండు సమరథాగ్రణి విను పాం
డుసుతులయెడ రోషము గలఁ, డసంఖ్యమాయాబలమున[1]నరులఁ గలంచున్.

తే. వినుము ప్రాగ్జ్యోతిషాధీశుఁ డసుపమాన, శక్తి యీభగదత్తుండు సమరథుండు
గజము నెక్కి తా నేనికకయ్య మైన, నేర్చు నై రావణమువీఁదియింద్రుఁబోలి.

### భీష్ముఁడు ధర్మసూనుని సర్థరథుం డని చెప్పుట.

వ. గాంధారరాజు లగు [2]వృషకుండును నచలుండును సమరథులు మానిసితనంబును
మానుసులుం గలవారు వీరిసమరోపాయం బజేయం బై యుండు. 233

సీ. నీఱఁ బ్రెగ్గడయును నెయ్యంపుఁ జెలియు నై కయ్యంబునకు నెప్డుఁ గాలుద్రవ్వుఁ
బాండుపుత్త్రులతోడిపగకు ని [3]న్నెసకొల్పుఁ గొలువున రజ్జులు వలుకు నట్టి
రాధాసుతుం డర్ధరథుఁడు గుండలములుఁ గవచంబుఁ బోవుట కారణముగ
బీఱువాఁటినవాఁడు వీఱేఁడి కృపఁ బెద్ద పరశురాముండు శాపమున వీని
తే. యస్త్రవీర్యంబుఁ జెఱిచె న ట్లగుట వీఁడు
పార్థు మార్కొని మానంబుఁ బ్రాణములును
దనకు సొమ్ముగఁ దక్కించుకొనఁగ లేమి
యెల్ల వారికి నెంతయుఁ దెల్ల మధిప. 234

క. అనవుడు గురుఁ డి ట్లనుఁ గ,ర్ణునిచందము మున్ను గడఁగు రోయఁడు [4]పాఱ
విను మేమఱి యుండుం గా,వున నీతం డర్ధరథుఁ డవుం దలపోయన్. 235

వ. అనిన విని రాధేయుండు గ్రోధతామ్రాక్షుం డగుచు గాంగేయున కి ట్లనియె.

క. [5]ఒంటమిని లేనియొంటక, మింటరములు వల్కఁ టుచిత మే యర్థరథుం
డంటి నను నేమితక్కువ, గంటి చెపుమ దీన నీవు గన్నది గలదే. 237

తే. నొవ్వఁ బలుకుదు సభలోనఁ జివ్వకొల్ల, కేను గురుపతిఁ జూచి సహించి పోదు
సురనదీపుత్ర విను నాకుఁ జూడ నర్ధ,రథుఁడ వగు దీవు లావు బీరంబు నరయ. 239

వ. అని పలికి కొలువుఁ గలయం గనుంగొని

చ. హితుఁ డని నమ్మగాఁ దగునె యీతనిఁ గార్యపుమాట లిట్టివే
పతిదెసకూర్మి వాపుటకుఁ బట్టుగ నెక్కువ తక్కువ వంచు ను
న్నతు లగుమేదినీశులకు నానగఁ బల్కుట గాక యిట్టివా
రితవులు తండ్రికిఁ సుతుల కే మన నేర్తుము పెద్దరాజులన్. 240

వ. అని దుర్యోధనుం జూచి యి ట్లనియె. 241

ఉ. కర్జము దప్పె నీయెదురఁ గష్టపుమాటల కేల యోర్తు రీ
దుర్జనుఁ డైనశాంతనవుదోర్బల మేటిది యీతఁ డొక్కఁడుఁ
వర్జితుఁ డైన నేమి నృపవర్యము గుందుట యొంటఁ బాయునే

---

1 లడరుచు నుండుఁ; నమరులఁ గలఁచుఁ. 2 వృత్తుండును. 3 న్నెసకొల్పి. 4 బోరఁ.
5 ఒంటికి లే వెవి యొంటర.

యర్జునపక్షపాతి యితఁ డాలము మేకొని చేయఁడుం జుమీ. 242

తే. చాలఁ గాలంబు వోవక చతురు లైన, వృద్ధజనములబుద్ధులు విండ్రు గాక
[1]ముదియ మతి దప్పి నోరికినొదవినట్లు, పలుకువెడఁగులమాటలు పాటియగునె.

క. సేనమొగ మీతఁ డైనం, బూని మహీశ్వరులు నీకుఁ బొడిచెదరే దు
ర్శాని యని కాదె యీతని,తో నడచుట కొల్ల నైతి దురమున కధిపా. 244

వ. అనిన భీష్ముండు సూతసూనున కిట్లనియె. 245

చ. ముదుకఁడ నైననాదుబలముం జలముఁ వివిధాస్త్రశస్త్రసం
పదయును బోయి నీగురుఁడు భార్గవుచే విను మాజిభూమి నా
కెదిరినవారు పెక్కెడల నే మయిరో యెఱుఁగుఁ జగంబు నా
[2]ముదిమియు నీకుమారుతనముఁ వరుసఁ విజయుం డెఱిఁగెడున్. 246

క. అనుమానింపక సభలో, ననుఁ నేఁ జెప్పికొన వలసె నా కిమ్మెయి దు
ర్జనితుఁడ వగునీయెడ నీ,సున [3]నా కిటు వలుకవలసె సూతతసూజా. 247

తే. కార్యమును ఖడ్గమును నింత గలుగునీవు, గలుగఁ జేటువాటిల్లె నిక్కారవులకు
దీని మముబోఁటు లెల్లను దీర్ప నెట్లు, సాలెదము మంచిబంటవు సక్కనగుము.

చ. నెప మిడి మోహటించి యిటు నీవు దొలంగినఁ బోవ వచ్చునే
కుపితమనస్కుఁ డై నరుఁడు గూల్పఁ గ్రమంబున దొడ్డ లెల్లఁ జ
న్న పిదప నెట్లుఁ [4]జొచ్చెదు రణంబున నప్పుడు సావ కున్న వై
న్యపుఁబరివారముం బతియు నైన నెఱింగెద రెల్లచందముల్. 249

వ. అని పలికి దుర్యోధను నుపలక్షించి కర్ణుతో వెండియు. 250

ఆ. సూతపుత్ర యితఁడు నాతలఁ బెద్దమో, పెత్తి నమ్మి యున్నయట్టిచోటఁ
గ్రందు సేయ నాకుఁ గా దని సైరించి, యున్నబ్రదికి తింక నూర కుండు.

వ. అని యాడి మొగంబు గంటు వెట్టికొనియున్న సురనదీసూనుదిక్కు మొగంబై
సుయోధనుండు నీకుం గోపింప నగునె నన్నును గార్యభారంబునుం జూచి నా
బ్రతుకునకై సర్వంబును సహింప వలయు నని తేర్చి యంగరాజుం గనుంగొని
మీ రిద్దఱు నొక్కటి యై భరంపడి యిప్పని సక్కంజేసి కాక మీలోన నిట్టియె
రవుమాట లేల యని పాండవపక్షంబువారల తార
తమ్యంబులు వినువాఁ డై యమ్మాట వుట్టించిన నతనికి భీష్మం డిట్లనియె. 252

తే. పాండుపుత్రుల [5]నద్దెస దండిమగలఁ, గలనిజం బేను జెప్పినఁ గర్ణుమనసు
నొచ్చు నీచిత్త మెట్లగునో యెఱుంగ, నాకు నిది యేమి పని రి త్తనడుమనుండి.

వ. అనిన మఱియు దుర్యోధనుండు [6]దటేమి యడుగుటయు ని ట్లనియె. 254

---

1 ముదిత. 2 ముదియును నికుమారతయుం మువ్వరుసఁ. 3 నినుఁ జెడనాడ నేల. 4 జచ్చెదు. 5 యద్దెస. 6 దటేమితటేమి.

భీష్ముండు పాండవవీరులం దతిరథమహారథాదుల నిరూపించి చెప్పుట.

తే. అతిరథుండు యుధిష్ఠిరుం డగ్నికల్పు, డాహవంబున నప్రతిహతుఁడు భీముఁ
డతిరథశ్రేష్ఠుఁ డతనిమహాబలం బ,మానుషము విక్రమం బసమాన మధిప. 255

క. సమరథులు గవలు భుజగ,ర్వము పటువిక్రమము దుర్ని వారంబులు వా
రిమనంబులు నిర్భయములు, దమ మొనలకు మించి [1]బెట్టు దాఁకుదు రధిపా.256

సీ. వా రందఱును ధర్మవైభవంబునఁ దపస్సంపద నెక్కుఁడు జనుల కెల్ల
ధనువునాఱంగంబులను బరిణతులు దాఁ కోర్తురు పరులకు నోర్వరాని
కోల్తల గలరు పెక్కులు పరాక్రమములు వేర్వేఱ చేసిన వీరు లొక్క
మొగ మయి తాఁకిన వెగ డంద కుండునే మనసేన మున్నవమానపాటు
ఆ. దుగిఖపాటు గలిగి తొడరంగ వచ్చిన, వారు గాన యలఁతిఁ బోగు ప్రాణ
మాసపడక యోపినంతయుఁ బెనఁగుదు, రది సహించి నిలుచు టరిది మనకు. 257

మ. నరుఁ డీమానమువాఁ డనంగ వశమే నా కంతవా రెందు నె
వ్వారు లేరింకను [2]బుట్ట రాపులికి దుర్వారోద్యముం డైనయా
హరియుం దోడఁ బ్రళ యేమి చెప్పుదు నతం డాసేనలం గాచు నొ
క్కఁడుఁడుం గీ టడఁగించు నీబలములఁ గాండీవదుర్దాంతుఁ డై. 258

వ. అనిన విని యక్కొలువున నున్న రాజులమనంబు లెల్లను జేవ సెడియె భీష్ముండు
వెండియు ని ట్లనియె. 259

సీ. ద్రౌపదేయులు మహారథు లేవురును వారి తరమ యుత్తరుఁడును ధరణినాథ
యతిరథవర్యుఁ డయ్యభిమన్యుఁ డర్జునవాసుదేవుల కెన వచ్చువాఁడు
లఘుచిత్రములు నేర్చులావునుదాల్మియుఁ గలఁడు తండ్రులపాటుదలఁచుచుండుఁ
గావున బెడిదంబుగాఁ బోరు సాత్యకి యతిరథోత్తముఁడు శౌర్యాన్వితుండు
తే. పాండవప్రేమాసక్తుఁ డై యుండుఁగాన, యలుకమనమీఁదఁ బెద్దయుఁగలిగి పెనఁగు
వీర లిరువురుఁ బరుసనివారు [3]సమర, పరుల నొప్పింతు రీయోధవరుల నెల్ల. 260

మ. అలతిం బోరు మహారథుల్ ద్రుపదమత్స్యాధీశు లుద్యద్భుజా
జలశౌర్యాఢ్యులు పాండురాజసుతసంబంధప్రియస్నేహముల్
గలిమిం జేసి తదీయ [4]సైన్యమునకుం గా నొచ్చియుం జచ్చియుఁ
గెలిపింపం దమకించి చొత్తు రని కేకీభూతచేతస్కు లై. 261

ఆ. వీరగుణము బలము వీఁకియు గలఁడు మ,హారథుఁడు శిఖండి యతనితమ్ముఁ
డతిరథుండు దర్పయుతుఁడు ధృష్టద్యుమ్నుఁ, డుగ్రతేజుఁ డనికి నుగ్రునట్లు.
క. అతనిసుతుఁ డర్ధరథుఁ డా, ధృతవర్ముఁడు పిన్నవాఁడు త్రిమ్మటకాఁ డై
మతిహీనత శస్త్రాస్త్ర, ప్రతతిపరిశ్రమము లేక పాలసుఁ డగుటన్. 263
ఆ. చేదిభూవిభుండు శిశుపాలతనయుండు, ధృష్టకేతుఁ డధికధీరమతి మ

---

1 బిట్టు. 2 బాప నాతనికి. 3 సమద. 4 సైన్యములకుం,

హారథుడు భోజుఁ [1]డజుఁ డనురాజులు, నట్టివార తెంపు నలవుఁ గలరు. 264

వ. ఉత్తమౌజుండును యుధామన్యుండును క్షత్ర దేవుండును జయంతుండును నమి తౌజుండును విరాటుండును సత్యజితుండును ననం బరఁగు పాంచాలకులప్రదీప కులు మహారథులు మత్తమాతంగబృందంబుచందంబునం బ్రతిబలంబుపయిం గవిసి కోలాహలబహుళంబుగాఁ గలంపం జాలుదురు కేకయపతు లేవురు సహో దరులు మహారథులు గడిందిమగలు గెంపురథంబుల మొత్తంబులతోఁ గార్చిచ్చు పగిదిం బొదువుదురు కాశీశుండు నీలుండు సూర్యదత్తుండు మదిరాక్షుండు శంఖుండు విరాటజ్ఞాతులు మహారథులు వివిధాయుధవిద్యావిశారదులు వారి పోరు భరంబై యుండు. 265

సీ. చిత్రాయుధుండును జేకితానుండు మహారథు లిద్దఱు నర్జునునకుఁ
గూర్తురు కయ్యాన కోర్తురు నేర్తు రాయుధముల కెల్ల నత్యగ్ర లవ్వి
ధమువార చంద్రదత్తవ్యాఘ్రదత్తులు వినుము నేనాబిందుఁ డనునృపాలుఁ
డతిరథోత్తముఁడుమారుతపుత్రునెన యతం [2]డొక్కరుండును వారియుతోదిలావు

ఆ. పాండ్యుఁ డతిరథుండుబలఁగంబుగలవాఁడు, సమరథుండుగాశ్యుఁడమితబలుఁడు
కుంతిభోజుఁ డాజికోవిదుఁ డతిరథుం, డతనియొద్దిజోదు లధికబలులు. 266

వ. రోచమానుండు మహారథుండు దేవసమానుండు. 267

తే. అతిరథుల కెల్ల [3]దల దండ్రియట్టివాఁడు
యసురవిభుఁడు ఘటోత్కచుం డాహిడింబ
కొడుకు మాయాబలంబున నొడుచుఁ బగఱ
నతనికడ దానవానీక మగ్గలంబు. 268

వ. తోఁచినవారిం బేరుకొంటి నింతియ కాని రెండుసీళ్లను మంచిమగలు పెక్కుం డ్రు గల రని చెప్పి గాంగేయుండు. 269

క. పాండవుల[4]దిక్కువీరు ల,ఖండితబలు లైన నా మొగంబునఁ బడి యు
ద్దండత చూపఁగ లేరు శి,ఖండిని నొక్కరునిఁ జంపఁ గాని కుమారా. 270

క. అనవుడు దుర్యోధనుఁ డా,తని మీరు పధింపమికిఁ గతం బేమి యొకో
వినఁ దగునేనిం జెపుడా, యనుటయు ని ట్లనియె భీష్ముఁ డతనికి నెమ్మిన్. 271

వ. ఏ నాశిఖండిని జంపమికి మూలంబు సాలం గలదు తత్ప్రపంచం బంతయు వివ రించెద నాకర్ణింపుము.

భీష్ముఁడు దుర్యోధనున కంబోపాఖ్యానంబు సెప్పుట.

సీ. శంతనుషిమ్మట సత్యవతీదేవి యనుమతితోడఁ జిత్రాంగదునకు
సామ్రాజ్యపట్టంబు సమ్మతిఁ గట్టితి నల్పకాలంబున నతఁడు దీఱెఁ

---

1 దనుజులు దనుజులు. 2 డొక్కండు వారియందుం గలండు ;...రుండును సేనయంతక్క వుడఁచు 3 దలితండ్రులట్టివాఁడు ; దండ్రి యైనట్టి 4 దిక్కరథికుల

దత్పరోక్షావస్థఁ దదనుసంభవుని విచిత్రవీర్యుని రాజుఁ జేసి పెండ్లి
సేయంగఁ దివిరి కాశీపతికూఁతులు కన్యలు మువ్వుర గలుగుటయును

తే. నాతఁ డర్థిఁ దవీయస్వయంవరమున, కఖిలనృపతులఁ బిలిపించె [1]ననియు నెఱిఁగి
దల్లికెఱిఁగించి యొంటిమ్మెఁ దత్పురమున, కాయితం బయి పోయితి నరద మెక్కి.

వ. ఇవ్విధంబునం జని యమ్మహోత్సవంబున నలంకృత లై యున్న యంబయు నంబి
కయు నంబాలికయు ననుముద్దియల మువ్వురం బట్టి రథంబుపయిఁ బెట్టికొని
రా నచ్చటిరాజు లెల్లను జతురంగబలంబులతో వచ్చి నన్నుం బొదివినఁ బటు
విశిఖానలశిఖా[2]కలాపంబున వేఁడిమి సూపి వారి నిలువరించి యరుగుదెంచి
సత్యవతికి నప్పాలంతుల నొప్పించిన నద్దేవి విచిత్రవీర్యునకు వారలవివాహంబు
సేయ నుద్యోగించె నట్టియెడ నమ్మువ్వురయందుం బెద్దయది యైనయంబ యను
కన్యక నాతో ని ట్లనియె. 274

తే. సౌంభపురవల్లభుం డైనసాళ్వుమీఁదఁ, దలఁపుగలదు నాకతఁడును దగులుగలిగి
యుండు నాదెస నీవు ధర్మోత్తరుండ, వతనిపాలికిఁ దగ నన్ను ననుపవయ్య. 275

క. అన విని సత్యవతికిఁ జె,ప్పిన నాయమ వనుప నంబఁ బెంపుగ వృద్ధాం
[3]గనలం దోడఁగ నప్పుడ, పనిచి యనిచితిని జనంబు ప్రస్తుతి సేయన్. 276

వ. ఇట్లు పనిచి తక్కినకన్నెల నిరువురం బాణిగ్రహణంబు సేయించితి. 277

క. అంబయు నట సాళ్వునికడ,కుం బోయిన నతఁడు భీష్ముకొనిపోయినదా
[4]నిం బరచుం గైకొన ధ,ర్మంబే కన్యాత్వ మెడలె మగువా నీకున్. 278

వ. ఇంక నిన్ను భార్యఁ గా వరియింపం దగునే యనినఁ గామశరపీడిత యగుచు
నక్కామిని యతని కి ట్లనియె. 279

తే. తమ్మునికిఁగాఁగ భీష్ముఁ డుద్యద్గవృత్తిఁ, గన్నియలఁ గొనిపోయెడుఁ గాన బలిమి
నన్నుఁగొనిపోయె నాచేత నిన్నువినిన, యపుడె పుత్తెంచెదూషింపననఘుతగునె.

వ. మాతండ్రి యెఱుంగక స్వయంవరాలంకారంబు నాకుం జేయించినకతంబున
నింత పుట్టె భీష్ముండు నాచెలియండ్రం దనతమ్మున కిచ్చి నన్ను నీకడకుం దగ
ననిచె దీన నేమిత ప్పని మఱీయు ననేకప్రకారంబులం బలికిన వినక తన్నుం
జేకొనక సాళ్వుండు. 281

క. కరుణంబుగ నేడ్చుతలో,దరిఁ బో పా మ్మిచట నింకఁ దడయకు మని మం
దిరము వెడలంగ [5]నడిచిన, నరిగె నదియు నార్తచిత్త యై వికలగతిన్. 282

వ. చని చని యవ్వెలంది యి ట్లని వితర్కించు. 283

తే. సాళ్వునకుఁ గానియపుడ సంసారమునకుఁ, బాసితిన యింక భీష్మునిపాలి కేల
యరుగ నాతండు మూల మీహానికెల్ల, గాన యాతని సాధింతుఁగాక యేను.

---

1 నది యెఱిఁగి. 2 కలాపంబుల. 3 గనలఁ దగుదోడు. 4 నిం బరచ గైకొనుట యుచి, తంబే...తరుణీ నీకున్ : బరగఁ గైకొనుట ధ,ర్మంబే. 5 ననిచిన.

క [1]గాంగేయు గెల్వ నెవ్వరి,కిం గొలఁదియె తపము పేర్మి గెలిచెదఁ గా కం
చుం గాంత సనియె సంయమి, పుంగవు లొకఁగొంద ఱున్న పుణ్యస్థలికిన్. 285

వ. చని వారలకుం దనవృత్తాంతం బెఱిఁగించిన వా రిది రాజులు సేసినపని సాధుల
చేతఁ జక్కఁబడునే యనిన నవ్వనిత దపశ్చరణంబునకు వచ్చితి ననుటయు
నీవు సుకుమారవు నీ కిది సొప్పడునే తండ్రిపాలికిం బో మ్మిదియ పరమధర్మం బని
పలికిన వారి కన్నారీరత్నం బి ట్లనియె. 286

క. ఎవ్వరు నెఱుఁగక యుండఁగ, నివ్వనమునఁ దపము సేఁత యిది నిర్ణయ మే
నెవ్వారికడకు నే మని, [2]యెవ్విధిఁ బో నేర్చెదాన నేటికి బంధుల్. 287

వ. అని చెప్పుననసరంబున నయాశ్రమంబునకు హోత్రవాహనుం డనురాజర్షి వ
చ్చిన నమ్మును లభ్యాగతపూజలు సేసినయనంతరంబ యంబం గనుంగొని యిక్క-
న్నియ యెక్కడిది దీనివిషాదంబునకుం గారణం బే మని యడిగి వారివలన దాని
జన్మప్రకారంబును దద్వృత్తాంతంబును విని తనకూఁతుకూఁతు రగుట యెఱింగి
యయ్యంగన వినం తపస్విజనంబులకుం జెప్పి యప్పాలంతిం దనయంకతలం
బున నునిచికొని వెండియు నడుగ సవిస్తరంబుగా నచ్చోడియ నెప్పిన విని శోకించి
యవ్విషమప్రకారంబునకు [3]నిస్తారంబుఁ జింతించి 288

ఉ. నీ కిది యేటికిం దప మనింద్యచరిత్రవు నీవు నిన్ను నేఁ
జేకొని కాతు నొక్కగతిఁ జెప్పెద భార్గవరాము నాశ్రిత
శ్రీకరుఁ గాన్పు మాపదలు సెందఁగ నీఁ డతఁ డాశ్రయించినఁ
శోకము [4]దక్కు మన్న విని సుందరి యల్లన యత్తపస్వితోన్. 289

ఆ. పరశురామునఁ గానఁ బడయుట యొక్కఁడఁ, గలుగు నాతఁ డెట్లు కరుణ సేయు
[5]ననఁ దపస్వి యిట్టు లను మహేంద్రం బను,పర్వతమునఁ జేయుఁ బరమతపము.

వ. నన్ను మన్నించుం గావున మదీయదౌహిత్రి వగుట యెఱింగిన నిన్ను రక్షించు
నందుఁ బొ మ్మనుసమయంబునం బరశురామశిష్యుం డగునకృతవ్రణుం డను
మునివచ్చి యతిథిసత్కారంబులం బూజితుం డై యున్నఁ బ్రియపూర్వకంబుగా
నాహోత్రవాహనుండు భార్గవుం డెయ్యెడ నున్నవాఁ డని యడిగిన నతం
డి ట్లనియె 291

క. తనప్రియసఖుఁడవు నీ వని, మునిజనులకుఁ జెప్పు చుండు ముదమున నిన్నుం
గనుఁగొనఁగ నెల్లి యిచటికిఁ, జనుదెంచు ననేకశిష్యసంఘముతోడన్. 292

తే. అనిన విని యెల్లవారును నధికహర్ష
మెసఁగ నున్నంత మఱునాఁడ యేఁగుదెంచె

---

1 గాంగేయుఁ జెనయ. 2 యెవ్విధమునఁ బోవు దాన...బుద్ధుల్. 3 విస్తారంబు చింతించి. 4 దక్కు మీ వనిన...యి ట్లను న. 5 ననఁ దపసి యిట్టు లనియె మహేంద్ర మ, న్నర్వ ...బరఁగు.

భార్గవుం డమ్మునీం ద్రులు పరమభ క్తి
నర్చ లిచ్చిరి హోత్ర వాహనుఁడుఁ గనియె 293

వ. కని పరశురామునిసంభావనంబును సంభాషణంబును బడసి కాశిరాజకన్యకం
జూపి యిది నాదౌహిత్రి దీనివృత్తాంతం బంతయు విను మని యమ్మానినిం గాని
పించిన నదియును. 294

చ. కనుఁగవ నశ్రుధార లొలుకం [1]జరణానత నైన రాముఁ డి
ట్లను విను హోత్ర వాహనునియట్టుల యేనును నీకు నీమనం
బునఁ గలనింత యంతయును బుచ్చెద నాకడఁ జేరి తింక నీ
వనటఁ దొలంగఁ బెట్టి గరువంబుగఁ జెప్పుము దీనిమూలమున్. 295

వ. అనిన విని యమ్మహాత్మునకు నంబ దనవృత్తాంతం బంతయు సవిస్తరంబుగాఁ
జెప్పి నీ వార్తశరణ్యుండవు [2]నాపరిభవంబు దీర్చి నన్ను రక్షింపు మనవుడు
నతం డి ట్లనియె. 296

క. పరిభవము రెండుదెఱఁగులఁ, దరుణీ తోఁచినది సాళ్వుఁ దగఁ [3]దేర్తునొ యు
ద్ధురుఁ డగుభీష్మునిఁ దేర్తునొ, కరముప్రియం బెద్ది హృదయగతముం జెపుమా.

చ అనవుడు నింతి యి ట్లను మహాపురుషా నను సాళ్వుఁ డింకఁ గై
కొనఁ డది సాలు భీష్ముదెసఁ గోపము నామదిఁ గల్గి యుండు నా
తని వధియింపఁ బూని యిటు తాపసవృత్తికి వచ్చి యిచ్చటఁ
నినుఁ గని యీపరాభవము నీఁగఁగ నీశరణంబుఁ జొచ్చితిన్. 298

తే. అనిన నాచెప్పినట్ల గంగాత్మజుండు, నేయుఁ జేయక తక్కిన శితశరముల
నతనిఁ బడవైతు నూఱండు మబల నీకుఁ,దపము నేయంగ నేటికిఁ దనువు డయ్య.

పరశురాముఁ డంబ దోడుకొని భీష్మునియొద్దకు వచ్చుట.

క. అని పలికి పరశురాముఁడు, సనుదెంచెను మునిజనంబు సమ్మదమునఁ దో
జనుదేరఁ గురుక్షేత్రం,బున కుద్ధతిఁ గాశిరాజపుత్రిం గొనుచున్. 300

వ. వచ్చి సరస్వతీతీరంబున విడిసి తనరాక నా కెఱిఁగించిన నేను ఋత్విక్పురో
హితప్రభృతివిశిష్టబ్రాహ్మణసమేతంబుగాఁ బూజాద్రవ్యంబులు గొని తత్ప్రదే
శంబున కరిగిన నమ్మహాత్ముండును మిదీయభక్తివినయసంభ్రమంబులు సంప్రీతి
నభినందించి యర్చనలు గైకొని కాశిరాజకన్యకం జూపి నాతో ని ట్లనియె. 301

తే. బలిమి మున్నేల తెచ్చి తిప్పడఁతి మగుడఁ
ద్రోచి పుచ్చుంగఁ దగునయ్య నీచవృత్తి
వచ్చె దీనిఁ దమ్మునికి వివాహ మింక
నైనఁ జేయుము చెఱుచుట యనుచితంబు. 302

---

1 శరణాగత...వాహనుని యి ట్లను. 2 నాపరిరంభంబు. 3 గూర్తునొ...భీష్మునిఁ దీర్తునొ; దీర్తునొ...భీష్మునిఁ దీర్తునొ.

క. అనుటయు నసఘూ తెలియక, విను మిది నాతోడ సాళ్వవిభునకుఁ నేఁ గూ
ర్చినచాన నతనిపాలికి, ననుపుము న న్ననినఁగాదె యనిచితి మగుడన్. 303

తే. ఇంక నాతమ్మునికి దీని నెట్లు పెండ్లి, సేయ [1]నేరుతు ననుడు నాచెప్పినట్లు
సేయ వై తేని నిన్ను నీచెలులఁ జుట్ట,ములను జంపుదు ననియె నమ్మునివరుండు.

వ. ఏను వినయంబు వదలక వినతుండ నగుచు వివిధవాక్యంబులం దెలుప నంత
కంతకు నతనికిఁ గోపం బగ్గలం బైన వెండియు 305

ఆ. గురుఁడ వై సమగ్రకోదండవిద్యామ, హత్వ మిచ్చినాఁడ వలుగఁ దగునె
కారణంబు లేక యీరస [2]మెత్తి యి,ట్లనినఁ బరశురాముఁ డాగ్రహమున. 306

చ. గురుఁ డని న న్నెఱుంగు దనఘుండవు నావచనంబునం దనా
దరణము సేసి తెన్నియొ విధంబులఁ బల్కెదు భక్తితోడ నీ
వెరవులు దక్కు మీాయబల వేగమ పెండిలి సేయు మంతతో
మరలు మదీయకోపశిఖి మానదు [3]వేఱొకవేయుఁ జేసినన్. 307

వ. అనిన విని [4]ధర్మాచరణంబున కింత వట్టి పెనంగ నగునె పరానురక్తచిత్తయగు
మగువ నిల్లాలిం జేయువారుం గలరె యిట్టియకృత్యం బాచరించుకంటె నీ
చేత నె ట్లయినను లెస్స తొల్లి పెద్దలు సెప్పినచొ ప్పవధరింపు మని యి
ట్లంటి. 308

తే. గర్వి యై కార్య మిట్టి దకార్య మిట్టి, దని యెఱుంగక లోకంబుచనుపథమునఁ
దిరుగ [5]కున్మదవృత్తి వర్తించునట్టి, వాని గురునైన దండింప వలయు నండ్రు.

క. అనుమాటకుఁ గాలానల, మునుబోలెను మండి కయ్యమున కాయిత మై
మొన[6]లేర్చి వేగ యిచటికిఁ, జనుదెమ్మని భార్గవుండు సంరంభమునన్. 310

వ. పలికిన నేనును. 311

క. అలుకఁదనంబున విప్రున, కలుగంగాఁ [7]దగదు గురుఁడు నై యున్నాఁ డం
చలయక తలఁచితిఁ గా కిటు, నిలుమీా నీరణము సేత నిజ మగునేనిన్. 312

క. క్షత్రియులఁ దొల్లి యలుకకుఁ, బాత్రముసేసితఁ డె నాఁడు బలియుఁడు గంగా
పుత్రుఁడు వుట్టమిఁ గా కిది, యీాత్రయి [8]నికేల చెల్లు నెఱుఁగవె నన్నున్. 313

క. ఏ నొకరుండన వచ్చెదఁ, గాని బలము దేను నీవు గఱపినశస్త్రా
స్త్రానేకవిధ[9]పిలాసము, దాన వలయునేన గాదె తథ్యం బరయన్. 314

వ. అని పలికి యతనికిం బ్రణమిల్లి చనుదెంచి సత్యవతి కింతయు విన్నవించి యద్దేవి
యనుమతి వడసి సర్వసన్నాహసమేతం బగురథం బెక్కి విప్రాశీర్వాదంబులు
సెలంగ వెడలి వచ్చి కురుక్షేత్రంబు దటీయం జనునెడ భాగీరథి భామినీరూపం
బున నరుగుదెంచి త న్నెఱింగించి మదీయభక్తి నభినందించి యే నాయితం బై

---

1 నేర్తునె యనుఁడు. 2 మెత్తితీ, రసిన. 3 వే ఱొకటెన్ని. 4 యథర్మా. 5 కున్మత్త.
6 వేర్చి. 7 దగునె. 8 నీకేల చెల్లు. 9 పిలాసము, గానఁగవలె.

పోవుటకుఁ గారణం బడిగి నాచేత నత్తెఱం గెఱింగినది యై నన్నుం గినిసి భార్గ
వ్రపాలికిం జని నీశిష్యుండు నిరపరాధుండు నాకొఱకుకున కలుగం దగునే యని
చెప్పి యతనియందుఁ [1]బిక్కుగానక మగుడ నేతెంచి నావలనను మెత్తంబా
టు లేకున్నం జనియె నప్పుడు సిద్ధవిద్యాధరమునిగణంబులు గౌతుకంబునం
గనుంగొను చుండ నేను జమదగ్నితనయున కనతిదూరంబునం దేరు డిగి విన
తుండ నై నిలిచి నీవు భూచారి వై యున్న వాఁడవు రథికుండ నైననాకు నీతోడ
సమరంబు సేయ నగునే యనిన యనంతరంబ యతండు దివ్యంబు లగురథరథ్యం
బులు శస్త్రాస్త్రంబులునుం గలిగి యకృతవ్రణుండు సారథిగా సమరసన్నద్ధుం
డై తోఁచినం జూచి రథారోహణంబు సేసి శంఖంబు పూరించి గుణంబు సారిం
చి సూతు నగ్గించి తనకు నమస్కరించి కడంగిన నప్పరశురామదేవుండు. 315

### భీష్ముఁడు పరశురాముఁనితో యుద్ధంబు సేయుట.

క. శరవర్షము నామోఁదం, గురిసిన నే [2]నాకసమునఁ గుదియించితి నా
యరచంబుపొంతకును న, చ్చెరువుగ నొకబాణ మైనఁ జేరక యుండన్. 316

క. ఒకమొగి నఱువదియమ్ములఁ, బ్రకటబలుం డైనపరశురాముఁడు నాయం
గకములు దాఁకఁగ నశ్వ, ప్రకరము నో నాఁట సూతుపైఁ బడ నేసెన్. 317

క. దానికి నవ్వుచు వేగం, బే నొకభల్లంబు దొడిగి యేసితి సాంద్ర
జ్యానాదభరితరోదసి, యైనతదీయోగ్రచాప మతిముఁదునియన్. 318

ఉ. ఒండొకవిల్లు వుచ్చికొని యుజ్జ్వలరోషమనోనలార్చ్చ లొం
డొండ మొగంబుపై నెగయ [3]నుర్వి చలింప గుణధ్వనిం సము
ద్దండతఁ దీవ్రమార్గణశతంబున నాయరదంబు మించె రా
ముండు వియచ్చరప్రకరముల్ వెఱఁ గందుచుఁ బ్రస్తుతింపఁగన్. 319

క. ఉఱుక మదీయాంగంబులు, గిఱిగొన న ల్లేయుటయును గినుక గదిరినం
మెఱుఁ గారునారసమ్ములు, దఱుచుగ నించితిఁ గడంగి తద్ధాత్రమునన్. 320

తే. ఉచ్చి పోయిన[4]యేటులనొలుకుశోణి,తమునసర్వాంగకంబులుఁ దడిసియొప్పెఁ
జిగురుఁదఱుచునఁ గెంజాయమిగిలిచెలువు, వడయుక్రొమ్మావిచాడ్పునభార్గవుండు.

క. నెత్తురు వడిసిన మూర్ఛ్ఛ,యత్తుం డై సొగయుటయును నాతనిఁ గని యు
ద్వృత్తక్షత్త్రియధర్మ్మో,పాత్తం బగుతేజ మొల్లఁబా యై తోఁచెన్. 322

వ. అప్పుడు మనంబున నన్ను నేన గర్హించుకొను చుండితి. 323

ఆ. అంతఁ దెలిసి రాముఁ డతికుపితాత్ముఁ డై, యేటు వాటు తెంచు నెసకమెసఁగ
నప్రమేయశరము లడరించె నవి సత్త్వ,రముగ నేను బ్రతిహతములు సేసి. 324

క. మరుదస్త్రమేయ గుహ్యక, శరమున వారించె నతఁడు సరభసముగ ను

---

1 బక్కు; పక్కు (బలుకు). 2 నారసమున. 3 నుర్వి సలింప...బిచ్చలింపఁగన్. 4 గం
టను నొలుకు ; నట్లను.

ద్ధురశిఖబాణం బేసిన, గురుఁడు వరుణవిశిఖనిహతిఁ గుదియం జేసెన్. 325

క. ఇమ్మెయి నతఁడును దివ్యా,స్త్రమ్ములు నామీఁద నేయ రయమునఁ బ్రతిఘా
త మ్మొనరించితి దివిజగ,ణ మ్మంబరవీథిఁ గీర్తన మ్మొనరింపన్. 326

తే. రాముఁ డంత్యకాలానలోద్దామలీల
మండి నాయురస్త్రాలి యొక్కమార్గణమున
నేసె నంతంత నున్నమునీశ్వరులును
గాశిరాజకన్యకయును గడఁగి యార్వ. 327

క. ఆవిశితాస్త్రం బెయ్యది, యో నాకుం దెలియ దది మహోగ్రత నాఁటం
గా నొచ్చి పడితి నరదము, పై నప్పుడు సూతుఁ డచటు వాపె రథంబున్. 328

తే. చేతనుఁడ నయి యేను మత్మూతుఁ గినిసి,రాముఁ డున్నెడ కప్పుడు గ్రమ్మఱంగ
రథముఁ దోలించి బాణపరంపరాని,మగ్నుఁ జేసితి నంబనెమ్మనము దలఁక. 329

వ. ఇట్లు బహుప్రకారంబులం బోరుచుఁ బ్రొద్దు గ్రుంకినప్పుడు రణం బుపసంహా
రించుచు రేపకడ దొడంగుచుం బెనంగ నిరువదిరెండుదినంబులు చెల్లిన
మఱునాఁటికయ్యంబున నేనునుం గడంగి. 330

క. కడు బెట్టిదముగఁ గదియం,బడి హయములు నొవ్వ ధనువు భగ్నంబుగఁ జే
డ్పడి సారథి దెరలఁగఁ దన,యొడలు [1]సిరుఁగ నేసినను మహోద్ధతి గురుఁడున్. 331

క. ఒకశక్తి వైవ నఱికితి, [2]నకుటిలముగ శక్తిదశక మడరించిన స్రు
క్కక త్రుంచితి బహుశక్తుల, నికరము వరఁగించినం దునిమితిం బెలుచన్. 332

క. విస్మయము నొందుభార్గవు, నస్మత్కర మపుడు లాఘువారూఢముగా
సస్మితుఁ డగుచుం బటుదీ,ప్తిస్మేరాస్త్రముల [3]నేసితిం బరపశుఁగాన్. 333

వ. ఇ ట్లుతండు మూర్ఛిల్లిన మునిజనంబులును నంబయు సధికశోకసమాకులత్వంబు
నొంది హాహాకారంబులు సెలంగఁ బొదివి రంత. 334

ఆ. తెలిసి భార్గవుండు దృణతీవ్రనారాచ, పంక్తి గురిసి నన్నుఁ బారవశ్య
మంది నేల కొఱగునట్లుగాఁ జేసి మ,త్మూతుమస్తకంబుఁ దునియ నేసె. 335

వ. అట్టియెడ నెనమండ్రువిప్రులు సమానవయోరూపంబుల నొప్పువారలు నన్నెత్తి
సేదదేర్చి రథంబుపయిం బెట్టి గగనగమనంబునం బోయి రంతకు మున్న
మందాకిని మున్ను నాకన్నచందంబున నొగలపయినుండి మదీయరథ్యంబుల
పగ్గంబులు ధరియించి యున్నయది యేనునుం గనుంగొని నమస్కరించిన దీవించి
చనియె వెండియు. 336

క. సారథ్యంబును జేయుచు, ధీరత వాటించి రామదేవునితోడం
గ్రూరాస్త్రంబులఁ జతురవి,హారం బొనరించితిని సురావలి వొగడన్. 337

1 సినుగ. 2 నకుటిలమతి. 3 జేసితిం బర.

భీష్మునకు వసువులు స్వప్నసాక్షాత్కారంబున మోహనాస్త్రం బిచ్చుట.

వ. ఇవ్విధంబునం బోరి సూర్యాస్తమయం బగుటయు నెప్పటియట్లు చని యే నా
రాత్రి యేకాంతంబున దర్భశయనంబున నుండి సురభూసురవర్గంబులం దలంచి
భక్తిం బ్రణామంబులు సేసి పరశురాముని జయింప రాదయ్యెడు దినంబులు
పెక్కులు సనియె నతని నాజి జయించుట గలుగునేని మీరు నాకుం దోఁచి
యూఁఱడింపవలయు ననిప్రార్థించి నిద్రించు చుండం బవలు న న్నెత్తి రథంబు
పయిం బెట్టిన యెనమండ్రునుం బ్రభాతసమయంబునం గలలోన వచ్చి. 338

తే. నీవు నేమును నొక్కటి నీకు వెఱవ, నేల గాంగేయ రాము జయించునట్టి
శరము సు మ్మని మోహనాస్త్రంబు నాకు, నిచ్చి పోయిరి క్రమ్మఱ [1]నెక్కడేని.

వ. ఏను మేలుకాంచి సంతోషించి తన్మంత్రస్వరూపంబును ప్రయోగోపసంహార
ప్రకారంబులును జిత్తంబున నిలిపికొనుచుఁ గాలోచితకృత్యంబు లాచరించి
యొక్కసారథి నంగీకరించి యరదంబు పూన్పించి సన్నద్ధుండ నై సత్వరంబుగా
సమరంబున కరిగినఁ బరశురామదేవుండు. 340

క. నిన్న నఱ సచ్చి పోయితి, వున్న యఱయు నేఁడు దీర్చియుడిపెద నీగ
ర్వోన్నతి యిం కెట [3]వోయెదు, నన్ను నెఱుఁగ వెట్టు లనుచు నాపైఁ గవిసెన్.

క. కవిసినఁ గడంగి [3]యేనును, గవియించితి నంపవెల్లిఁ గడుఁ గ్రూరత భా
ర్గవుఁడును మద్దాత్రంబున, వివిధాస్త్రప్రతతి నించి వెగ డొందించెన్. 342

వ. ఏనుం గోపించి. 343

తే. రయము మెఱయంగ నొక్కనారసము ఫాల
దేశమునయందు నాఁటించి తీవ్రశక్తి
సురము వైచినఁ దూఁగాడి [4]యొఱగ నూఁది
పట్టి యకృతవ్రణుఁడు దేర్చెఁ బరశురాము. 344

క. అప్పుడు దెప్పిఱి కన్నుల, నిప్పులు రాలంగ నన్ను నిశ్చలదృష్టిం
దప్పక చూచి యలఁతిన, వొప్పుగ బ్రహ్మాస్త్ర మాతఁ డుగ్రత నేసెన్. 345

క. తెగ గొని బ్రహ్మాస్త్రము యేఁ, దగ నేసిన నొకటి నొకటి దారొక్కవి రెండుఁ
గగనం బంతయుఁ [5]దేజ, స్థగితముగాఁ జేసె సురలు దైత్యులుఁ దలఁకన్. 346

తే. సకలభూత[6]సంక్షోభసంజనక మైన, యట్టియెడఁ గని యిది దఱి యని తలంచి
మోహనాస్త్రంబు నంచితావాహనంబు, నేయుటయుసజరాచరశ్రేణి మ్రొగసె.

వ. తదవసరంబున. 348

క. ఉడు గుడుగు మోహనాస్త్రము, విడువకు మనునెలుఁగుతోడ వేగంబున న

---

1 నెచటికేని. 2 పో నగు, న న్నెఱుఁగవె యనుచు వచ్చి. 3 పెల్లుగ...గుప్పి, (గ్రుచ్చి) పగడొందించెఁ. 4 కొగల 5 జేజస, మగణితముగ జేసి...మునులు దలంకఁ. 6 విక్షోభ.

యెయ్యెడ కేఁగుదెంచి నారదుఁ, [1]డెడపడు టించుకయు లేక యిట్లను నాతోన్.

క. గురునకు నవమానము ని,ష్ఠురవృత్తిం జేసె దీవు సూచితిమే యి
ప్పరుసునఁ బరుసపునడవడిఁ, గురువంశప్రవర యిట్లు గూడునె చేయన్. 350

వ. అని సువ్యక్తంబుగాఁ జెప్పి. 351

క. వీరె సుర లాకసంబున, గారవమున బుద్ధి సెప్పఁగా నీకడకుం
దా రేఁగుదెంచి రని క, న్నారంగాఁ జూపె నాకు నయ్యెనమండ్రన్. 352

వ. ఇవ్విధంబున నెప్పటివిప్రవరులు సన్నిధి సేసి నన్నుం జూచి నగుమొగంబులతో నెఱుఁగనివారపోలె ని ట్లనిరి. 353

క. నారదమునిత్రైలోక్యస,మారాధ్యుం డితనిపలుకు లాగమవాక్యో
దారములు వినుము వీనిం, గ్రూరత వాటింపఁ దగదు గురువిషయమునన్. 354

వ. అనిన విని యేను సమ్మోహనాస్త్రం బేయుట యుడిగి బ్రహ్మాస్త్రంబు దీపింపఁ జేసితి నప్పుడు జామదగ్న్యుం డది యెల్ల నెఱింగి యోటమి యెక్కించుకొని చలంబు మిగిలి యున్నం దజ్జనకుండు జమదగ్నియుఁ దదీయపితృవర్గంబును నతనికి సన్నిధిసేసి వేఁడికొని [2]శాంతవచనంబులం దేర్చి యి ట్లనిరి. 355

క. వినుము వసుమూర్తి యీతం, [3]డనన్యసామాన్యతేజుఁ డాహవభూమిన్
మనకు జయింప వశమె భీ,ష్ముని విప్రున కగునె రోషమును మత్సరమున్. 356

తే. సమర ముఖగు నాదినారాయణసఖుఁడు నరుఁడు
సవ్యసాచి నా నిం కొకజన్మ మొంది
యితని వధియించుఁ గాని తక్కితరజనము
లకు నసాధ్యుండు భీష్ముఁ డాలంబులోన. 357

వ. అనిన నతండు వోక పెనంగిన వెండియు ననేకప్రకారంబులం జెప్పి యమ్మునులు నాకడకుం జనుదెంచి యుపశమనవాక్యంబులు వలికి జామదగ్న్యతోడం దమయాడినమాటలు దేటపఱిచి యప్పుడు పొడసూపినజాహ్నవియుం దారు బహువిధంబుల నన్ను ననునయించి భార్గవుపాలికి సమ్మోహదేవిం దోడ్కొని యరిగియుం గ్రమ్మఱ మత్స్యమాపంబునకు వచ్చియు నెట్ట కేలకుం జలం బుడిపిన నే మిరువురమును దివ్యాస్త్రంబు లుపసంహరించి సమరం బుడిగితి మట్టియెడ నయ్యెనమండ్రు విప్రులుం జేరి నాతో ని ట్లనిరి. 358

ఆ. గురుఁడు బ్రహ్మవిదుఁ డకుంఠితతేజుండు, పరశురాముఁ డతనిపాలి కీవు
భక్తిమెఱయ నేఁగి ప్రణమిల్లి తదనుగ్ర,హంబు వడయ వలయు ననఘ యిపుడు.

వ. అని చెప్పి యతనికడకుం దారును నారదమునీశ్వరుండును జమదగ్నిప్రముఖులును భాగీరథియును జని నీశిష్యుండు దేవవ్రతుండు వానియెడ నలుగందగునె వాఁడు దగవు మాలినపనిఁ జేయంజాలక పెనంగె నింతియ కాని విరోధి గాఁడు

---

1 డెడఁబడు; డెదమడు. 2 సాంత్వ (సాత్విక.) 3 దమాన.

[1]వానిం గరుణింపు మని తెలిపి నన్నుం బిలిచినం బోయి యే నమ్మహాత్మునకు సాష్టాంగదండప్రణామంబు సేసిన నతండు దీవనతో గ్రుచ్చి యెత్తి కౌగిలించి కొని గాంగేయా నీశక్తికి భక్తికిం బ్రీతుండ నైతి నని సస్నేహంబుగా సంభావించి యంబ నవలోకించి నన్ను భీష్ముండు గెలిచె నావలన నయ్యెడుపని యింతియ నీవింక నీకుం జూడం బోలినగతిం బొమ్మనిన నమ్మానిని దేవా యిది యిట్టిద నీయోపినంతయుం జేసితి నీచేతం బోకున్న నేమి సేయుదు నేను దపంబు పెంపున భీష్ముని వధించెద జన్మాంతరంబున నైనను జలంబు సాధ్యంబు సేయుదు నటు సూడు మని పలికి పోయెఁ దదనంతరంబ యమ్మునిజనపితృదేవతా సమూహంబును భృగునందను నన్ను నామంత్రణంబు సేసి యంతర్ధానంబు సేసె భార్గవుండును నన్ను వీడ్కొలిపి మున్ను దనతో వచ్చినతపోధనవర్గముం దానును మహేంద్రశైలంబునకుం జనియె నేను మగిడి యెడ నెడ నుర్వీసురుల యాశీర్వాదంబులు సంభావనవచనంబులుఁ బ్రస్తుతివాక్యంబులుఁ గర్ణంబుల కింపు సేయ నిట వచ్చి సత్యవతికి నమస్కారపూర్వకంబుగా నంతయు నెఱిం గించిన నద్దేవి యభినందించి. 360

### ◆ నారదుఁడు భీష్మున కంబవృత్తాంతం బంతయుఁ జెప్పుట. ◆

తే. అంబవృత్తాంత మరయంగ ననుదినంబుఁ
దగినవారలఁ బుచ్చుచుఁ దలఁకు చుండు
నేను నది యాదిగాఁ జింత నేపు దక్కి
స్రుక్కి యుండియు రాజుల నుక్కు మడఁతు. 361

వ. ఒక్కనాఁడు పారాశర్యనారదులం గని యక్కార్యంబు భయంబు దోఁప విన్నవించిన వారలు దైవాధీనం బగుదాని మానుషంబున మానిపింప వశం బుగా దాచింత విడువు మని రందు నారదుం డక్కాశీశ్వరకన్యక తెఱంగు విను మని యి ట్లనియె. 362

సీ. ఆతన్వి యమునానదీతీరమున కేగి యత్యుగ్ర మగుతప మాచరించి
యందుండి కౌశికునావాస మాదిగాఁ గలుగుసిద్ధాశ్ర[2]మంబులకు నెల్లఁ
జని చని తత్పదేశంబుల నిష్ఠురవ్రతములు సలుపంగ వచ్చి నీదు
జనని జాహ్నవి యిట్లు వనితల కతిదుష్కరము లగుబహునియమములు నీకు
తే. నడపఁ గత మేమి యనుఁడు నన్నాతి వలుకుఁ
దద్ద యవమాన పడితి శాంతనవుచేత
నపరజన్మంబునం దైన నతనిఁ జంప
నేను జాలుట కై యిట్టిదాన నైతి. 363

వ. అనిన విని భాగీరథిగుటిలప్రచార వగుట నీ వీతనువు విడిచి యేఱియి పాఱంగల

---

1 వానికిం...మని తేర్చి. 2 మములకుఁ బోర్చి, జని...జాహ్నవి చు చి.

దాన వింతియ కాని యొండు గా నేర వనిన నవ్వొలంది నవ్వుచు సరకు సేయక తిరిగి తొంటికంటెను దీవ్రం బగుతపశ్చరణంబునం బ్రవర్తిల్లుచు [1]మత్స్యదేశ వాసిని యై యుండి యొక్కనాఁడు నిజవ్రతఫలంబులో సగంబున నంబ యను పేర నది యై యమ్మండలంబునం జరఁగి యున్న సగంబునను దనరూపు సెడ కుండవహించికొనిజాహ్నవీప్రభావంబు నాత్మీయప్రభావంబున గెలిచి వెండియు.

క. పుణ్యాశ్రమదేశముల న,గణ్యం బగుతపము సేయఁ గా రుద్రుఁడు గా
రుణ్యము వాత్సల్యము దా,ఋణ్యము మెఱయంగ నింతికిం బొడసూపెన్. 365

క. మును లచ్చెరు వంది కనుం, గొన శంభుఁడు నిల్చి వరముఁ గోరు మనుడు భీ
ష్ముని నాకుఁ జంపఁగా దొర,కొనునట్లుగ నొసఁగు మనియెఁ గోమలి యెలమిన్.

వ. అనవుడు నద్దేవుం డట్లు [2]కాక యని యనుగ్రహించిన నంబ యొత్తెఱంగున నది యయ్యెడు నని యడిగిన. 367

సీ. ఈమేను విడిచి నీ వేఁగినయప్పుడు ద్రుపదభూవిభునకుఁ దొల్ల పుత్రి
వై పుట్టి పిదపఁ బుత్రాకృతిఁ [3]గాంచి శిఖండినామమున నుద్దండబాహు
బలమునఁ గోదండపాండిత్యమును బటుశౌర్యంబు నొప్పఁ బ్రశస్తి కెక్కి
యనిఁ జంపఁ గలదాన వాతని నామాట దప్ప దూఱిడు మని చెప్పి హరుఁడు

తే. సనియె నాప్రొద్దు సమిధలుసాలఁ గూడ,వైచి యనలంబు గూర్చి యవ్వనితక్రోధ
దీప్తమూర్తి యై భీష్ము వధించుదాన,ననుచు సొదసొచ్చెమునులకు నద్భుతముగ.

వ. అట్టియెడ ద్రుపదుం డనపత్య యగుతనమహిషివిషాదంబు దీర్పం దివురుటను గాంగేయుతోడిదోషంబుననను శివుని నుద్దేశించి తపంబు సేసిన నద్దేవుండు ప్రత్యక్షుం బయి వరంబు వేఁడు మనిన భీష్ము వధియించునట్టివాని నొక్క పుత్రుని నొసంగవలయు ననుడు. 369

తే. కూఁతు వైపుట్టి [4]పదపడి కొడుకుఁదనము, గాంచి భీష్ముని నాజిరంగమునఁజంపు
నట్టియుజ్జ్వలాపత్యంబు వుట్టు నీకుఁ, దప్ప దిది యని రుద్రుండు సెప్పి చనియె.

వ. ద్రుపదుండును బ్రీతుం డయి నిజప్రియకు నవ్విధం బెఱింగించెఁ దదనంతరంబ కాశీశ్వరకన్యకచైతన్యం బుదరంబు ప్రవేశించిన. 371

క. పాంచాల[5]రాజభార్య స,మంచితగర్భంబుఁ దాల్చి మఱువడఁ గూఁతుం
గాంచి నిజపతియుఁ దానును, వంచనఁ గొడు కనిరి యెల్లవారును వినఁగన్. 372

వ. ఇట్లు వుట్టినబిడ్డకుఁ బుత్రప్రకారంబున జాతకర్మాదికృత్యంబులు నిర్వర్తించి శిఖండి యనుపేరు వెట్టి [6]యతిప్రచ్ఛన్నంబుగాఁ బెనిచి రహస్యంబు లెఱుం గాకన్ని యకుం జెప్పి యక్షరశిక్షాదు లాచరించి ద్రోణాచార్యకడ శస్త్రాస్త్రపరిశ్రమంబు నేయించు చుండ జవ్వనంబు చొరవకుం దటి యగుటయు నమ్మగువం జూచి

---

1 వత్సదేశ (తత్సమీపదేశ) నివాసిని యై. 2 యగుంగాక. 3 దాల్చి. 4 యది మఱి కొడు కుఁ. 5 రాజపత్ని. 6 యతిప్రయత్నంబుగాఁ బెంచి.

వగచి తల్లిదండ్రులు దమలో విచారించి వేగంబ వివాహంబు నేయవలయుఁ బరమేశ్వరువరంబుకొఅంత దననెఱిసినప్పుడు నెఱియుం గాక యని నిశ్చయించి దశార్ణదేశాధీశుం డగు హేమవర్మ యనురాజకన్యకం దగినతెఱంగునఁ బాణిగ్రహణంబు నేయించి తెచ్చి యున్నంత. 373

ఆ. అక్కుమారి చతుర యగుట శిఖండివ, ర్తనమునెడఁ బ్రమాదమున నెఱింగి
యుగ్గడింప నొల్లకహారక యెఱుఁగని, యదియపోలె నుండె నాత్మ [1]నొచ్చి. 374

వ. ఇట్లు దశార్ణవిభుపుత్రి యెఱింగి శిఖండి పురుషుండు గామి దనదాసికిం జెప్పిన నదియు నప్పు డన్నరనాథున కెఱింగించి పుచ్చిన నతండు విషాదరోషంబుల నొంది దూతం బుత్తెంచిన వాఁడు వచ్చి పాంచాలపతిం గాంచి యిట్లనియె. 375

చ. కొడు కని [2]తెచ్చి యిట్లగునె కూఁతు వివాహము నేయ దీన నీ
పడసినలాభ మేమి నగుఁబా టగు నింతియ కాక యెల్ల నే
ర్పడ నెఱుఁగంగ వచ్చితి నరాతిభయంకరు హేమవర్మ నా
గడమున గాసిచేసితి మగంటిమి నీడెస నైనఁ జూపుమా. 376

ఆ. [3]అనిన నగుచు వాని కను ద్రుపదుం డివి, యేటిమాట లిట్టు లేల చేయ
వచ్చు నింతవెఱ్ఱివారును గలరె యి, త్తెఱఁగు వొసఁగ కునికి యెఱుఁగ రాదె.

వ. అని వెండియు నేర్పునం దీర్పుమాట లనేకంబు లాడి నిక్కం బరయం జూచిన వానికిం జొరవ యీక త్రోపుసేసి వీడొక్కలిపి పుచ్చినం బోయి వాఁడును నిజనాథున కవ్విధంబు విన్నవించిన. 378

క. కోపోద్రేకంబున నతఁ, డాపాంచాలపతిమీఁద నతులితసైన్యా
టోపమున వచ్చి పురిపరి,ఖాపరిసరతలముచుట్టుఁ గైకొని విడిసెన్. 379

వ. ఇట్లు విడిసిన. 380

ఆ. పట్టు [4]వడ్డమ్రుచ్చుపగిదిఁ బాంచాలభూ,నాయకుండు దనకు నానచేటు
రాక కుమ్మలించి యే కాంతమునఁ బత్తి, యొక్కతియఁను గొల్వ నూరకుండె. 381

వ. తదీయదండనాథులు సమరోత్సాహంబునం బ్రవర్తిల్లి రంత సూర్యాస్తమయ సమయం బగుటయు రెండునీళ్లును భండనంబుతోడివేడుకంజేసి వేగుటయ వేచియుండె. 382

క. అప్పుడు శిఖండి మరణము, [5]దప్పఁగ సడి కొండుప్రతివిధానము సేయం
జొప్పడమిఁ దలఁచి యొరులకుఁ, జెప్పక వెస నరిగెఁ బురముచెంత యడవికిన్.

### శిఖండి యక్షునివలనఁ బురుషత్వంబు నొందినవృత్తాంతము.

వ. అవ్విపినంబు స్థూలకర్ణుం డనునొక్కయక్షునికి నివాసం బై యునికిం జేసి నిర్జనం

---

1 నొర్చి. 2 చెప్పి కూఁతునకుఁ గూఁతు...టెంతియు. 3 ఆ. అనిన నగుచు ద్రుపదుఁ డదియేటిమాట లి, ట్లేల చేయవచ్చు నింత వెఱ్ఱి, వారు గలరె యెట్టివారికి బుద్ధి యి, త్తెఱఁగు. 4 పడ్డమృగము. 5 దప్పను దన కొండు.

వై యుండు శిఖండియు నత్తెఱం గెఱుంగుం గావున నతని నుద్దేశించి యందుఁ
జొచ్చి తత్ప్రదేశంబున మహనీయసుందరం బగుతదీయమందిరంబున కరిగి
యచ్చటఁ బ్రాణవియోగం బగువిధం బాచరింపం బూనిన. 384

ఉ. [1]యమ్ముఁ డెఱింగి వచ్చి యిటు లాఱడి చావఁగ నేల చెప్పు మ
బ్బాఁటి భవన్నఖోరుజకు నౌషధ మే నొనరింతు నన్న ఫా
లాక్షుఁడు దక్క నొడ్డకును నాపని సేయఁగ రాదు నాదుచి
త్తక్షతి పుంస్త్వ మేను దగఁ దాల్పక మానదు గుహ్యకోత్తమా. 385

క. అని తనవృత్తాంతం బా,తని కెఱిఁగించుటయు నతఁడుఁ దన దగుచిత్తం
బునఁ గరుణ పుట్టి యెంతటి, పని యిది యే నిత్తు సమయపరిపాలనతోన్. 386

క. నాపురుషత్వము గైకొని, వే పోయి దశార్ణపతికి వెలయించిన మీ
యాపదలు దొలఁగి చనఁ బొడ, సూపుడు పదినాళ్లయంతసూన్యత మొప్పన్.

క. అం తవునంతకు నీ దగు, కాంతారూపంబు నేను గైకొనియెద ని
శ్చితంబున మగుడఁ జను మని, యింతికిఁ బురుషత్వ మిచ్చి నెంతయు వేడ్కన్.

తే ఇచ్చి తాను భామాకృతి నెలమిఁ [2]దాల్చి
వీడుకొల్వ శిఖండియు వీటి కేఁగు
దెంచి నిజమందిరంబు సొ త్తెంచి తలి
దండ్రులకు మ్రొక్కి నిలిచి ముదం బెలర్ప. 389

క. తనతెఱఁ గంతయు నెఱిఁగిం,చిన నద్భుతహర్ష మగ్న చేతసు లై త
జ్జననీజనకులు బహువిధ, వినుతులఁ గొనియాడి రంత వేకువ యయ్యెన్. 390

వ తదనంతరంభ సూర్యోదయం బగుటయుఁ గాలోచితకరణీయంబులు నిర్వర్తించి
పాంచాలవిభుండు సంబంధితో వలయుమాట లాడం దగువారలం బనిచి
రావించి సంభ్రమంబు లేక వేగిరపడక నాగరికప్రకారంబున శిఖండిపురుషత్వంబు
దేటపఱచి యతనిమాట గీడ్పఱచి సపరివారంబుగా నద్దశార్ణపతికి విందువెట్టి
[3]కట్నంబు లిచ్చి యతనియనునయాలాపంబు గైకొని యనిచి పుచ్చిన నతండు
తన్నుం దాన నిందించుకొనుచు నిజపురంబునకుం బోయె నట్టియెడ నయ్యచ్యుతవరు
మందిరంబు చక్కటికిం గ్రీడార్థంబు గిన్నరవిభుండు విమానారూఢుం డయి
చని దానియెప్పు గనుంగొని యగ్గించుచు నిల్చి యొక్కింతసేపునకుం జుట్ట
నున్న గుహ్యకులతో ని ట్లనియె. 391

క. మన మిచట నిలిచి యుండఁగ, మనమున శంకింప కిట్లు మసలినవాఁ డీ
తనిగర్వ మేల యిక్కడఁ, [4]జనుదేరఁగ నిచ్చు నెట్లు సైఁపఁగ వచ్చున్. 392

వ. అని పలికి యలుక[5]మొగంబున ముడివడ నున్నంతఁ గిన్నరు లాగుహ్యకు నరసి

---

1 యమ్ముఁడు వేగ...సేయఁగఁ గాదు...త్తక్షుభి. 2 దాల్చి, వేడ్కతోడ. 3 కట్ట నిచ్చి.
4 జనుదేరక నిల్చు టెట్లు. 5 మనంబున,

తద్వృత్తాంతం బంతయు నెఱిఁగించి దేవా సిగ్గు పెంపున రా నేర కున్నవాఁ
డని విన్నవించిన. 393

ఆ. అయిన నేమి పిలువుఁ డని పిలిపించిన, వచ్చి మ్రొక్కుటయును వనిత యైన
యతనిఁ జూచి [1]యింక నవుదాని కిట్టుల,యుండుఁ గాక యని విభుండు పలికెఁ.

స్థూలకర్ణునకుఁ గుబేరునివలన స్త్రీత్వము గలుగుట.

వ. స్థూలకర్ణుండును దలరి దండప్రణామంబులు సేసి యుండె నప్పుడు గొలిచియున్న
[2]దొరలు ధనదునకుం గృప వుట్ట నల్లన తెలిపిన నట్లేని వీఁడు శిఖండి యాయువు
గలంతకాలంబును గాంతాకృతి యై యుండి పదంపడి నిజరూపంబు దాల్చుంగాక
యని యనుగ్రహించి యరిగిన. 395

తే. గుహ్య[3]కుండు విషాదంబు గూరి యుండ
నచ్చటికిఁ గొన్ని దినముల కరుగుదెంచెఁ
దల్లితండ్రుల కెఱిఁగించి తగవు మెఱయ
సమయనిష్ఠ వాటించి పాంచాలసుతుఁడు. 396

క. వచ్చినఁ గనుఁగొని నీదెసఁ, బొచ్చెము లే దిట్లు మగిడి పో మ్మిది విధి నీ
కిచ్చినరూ పని గుహ్యకుఁ, డచ్చుపడం బలికి యెల్ల నతనికిఁ జెప్పెన్. 397

వ. చెప్పి పీడుకొలిపిన శిఖండి యత్యంతప్రమోదంబునం దండ్రికడకు వచ్చి యత్తెఱం
గెఱిఁగించిన నాతండు ప్రీతుం డయి దేవగురుద్విజపూజనంబు లాచరించి
ద్రోణాచార్యపాల సవిశేషంబుగా శిష్యభావంబు ప్రతిష్ఠించె. 398

క. అని చెప్పి నారదుఁడుఁ దా,నును సత్యవతీసుతుండునుం దమయిచ్ఛం
జనిరి శిఖండిచరిత్రము, జనకర్ణపరం[4]పరం బ్రశస్తం బయ్యెన్. 399

వ. ఇవ్విధంబునఁ గాశీపతికన్యక సిద్ధమూర్తి యయి నెగడె నేను నంగనల నంగనా
పూర్వ్యల నంగనాభిధానుల నంగనాకారులను వధియింప కుండ వ్రతంబు
పూనినవాఁడం గావున నంగనాపూర్వ్యం డగుశిఖండి నాకు భండనంబునం
గోదండపాండిత్యంబు మెఱిసినను జంపను నొంపనుఁ గడంగితినయేని నింత
కంఱె దుర్యశంబు గలదె యెట్లయిన నగుదుం[5]గాని భగ్నవ్రతుండ నగుట
కోర్వ నిది నా తెఱంగు 400

క. అని చెప్పిన దేవవ్రతు, వినుతవచనములు విభుండు విని తనచిత్తం
బున నొక్కింత వగచి యా,తనికి మగతనంబుపూన్కి దగు నని పలికెన్. 401

వ. తదనంతరంబ కొలువునం గలయ సమరవిషయంబు లయిన సల్లాపంబులు సెల్లు
చుండఁ గొండొకనేపు వినుచుండి సుయోధనుండు సురనదీసూనున కిట్లనియె.

---

1 యుంకనొదాని కే నిట్ల; నొదాని కీ విట్ల యుందుఁగాక. 2 వ రలు. 3 కుఁడు...బునఁ గూలి యుండ. 4 పరాప్రశస్తం. 5 గాదని భగ్నవ్రతుండ.

ఆ. పాండవులకుఁ గలుగుబలము లన్నియు సమ,యింప [1]నీకు దినము లెన్ని వట్టి
గురుఁడుగృపుఁడు గురునికొడుకుఁగర్ణుండు నెం, తెంతమానమునవధింతురనఘ.
వ. అనిన విని గాంగేయుం డతని కి ట్లనియె. 104
క. అనిఁ బాండవసేనలఁ జం,పను [2]జెఱుపను నేము సాలుభంగుల నీ కి
ట్లనుమానము వాయఁగ నడు, గన తగుఁ గడు లెస్స విందు గాక నరేంద్రా
వ. ఏను [3]నాసాలెడుకొలంది సెప్పెదఁ దక్కటివారుఁ దమతమచాలుటలు దార
చెప్పెద రది యెల్లను బిదప విందు గాని మున్ను నీ కొక్కబాస యిచ్చెద
నాకర్ణింపుము. 406
క. [4]మీఁటు గలరాజరథికుల, నాఁటికి వేవుర వధింతు నరుశరములు నో
నాఁటి పడ వైచునంతకు, వేఁ టాడెదఁ బ్రతిబలంబువీరుల నెల్లన్. 407
వ. అట్లుగా నాకయ్యంబు సేయుదివసంబులోన. 408
క. పదివేలఁ జంపఁగా నో,పుదు నే ననునెత్తికోలు పుట్టినయది నీ
పదునొకఁడఁకోహిణులను, జదురున నడఁపింతు [5]నెదిరిసైన్యము గ్రలఁతున్. 409
వ. అని పలికి వెండియు. 410
క. నీ వడిగినపని యేర్పడఁ,గా విను మే నొక్కనెలఁ దెగం జేయుదు నా
నావిధదివ్యాస్త్రంబుల, లావున నప్పాండవులబలంబుల నెల్లన్. 411
వ. అనపుడు గురుకృపాశ్వత్థామకర్ణులం గనుంగొని గాంధారీనందనుండు మీమీ
చందంబు లె ట్లనిన నాచార్యుండు మందస్మితాననుం డగుచు ని ట్లనియె. 412
తే. ఏను ముదిసినవాఁడ మహీశ యెట్టు, లయిన నోపినభంగి నీయనుఁగుఁదాత
సాలి నన్నిదినంబులఁ [6]జాల వచ్చు, నబ్బలంబుల నని సమయంగఁ జేయ. 413
క. అనినఁ గృపాచార్యుం డీ,యనుమడిదివసములఁ దీర్ప నే నోపుదు నా
విని గురుతనూభవుఁడు పది, దినములఁ గడతేర్తు ననియె ధీరవిచారా. 414
వ. అందఱుపలుకు లాకర్ణించి కర్ణుండు. 415
క. నానాస్త్రశస్త్రచయబడ, బౌనలముం గవియఁ జేసి యత్యగ్రత నే
నేనాళ్లన యప్పాండవ, సేనాసాగరము [7]నివురఁ జేయుదు నధిపా. 416
వ. అని ప్రతినసేసినఁ గలకల నవ్వి గాంగేయుండు 417
చ. పలికిన నేమి యన్నియును బల్క నగుఁ మనరాజునొద్ద మా
ర్పలికెడువారు లేరు విను పాండవమధ్యముగాండివంబు దీ
ప్తుల మిఱుమిట్లు గొన్నకనుదోయి గుణధ్వని ప్రయ్య లైనవీ
నుల [8]నయినఁ బలే పలుకు నూలొక్కనకుండుదు సూతనందనా. 418

---

1 నీడు దినము...గర్ణుండు నెం, తెఱమాత్రమున 2 నొంపను...సాట. 3 నాచేతం జా లెడు. 4 నీటు గల; మేటు లగు. 5 నెనురు...గాతుఁ. 6 జాలనోర్తు, నరిబలంబుల పని. 7 నీఱు సేయుదు; నింకఁ జేయందు. 8 నయనంబు లైపలుక...కుండుట.

వ. అనియె నివ్విధంబున నీకొడుకుకడం బుట్టినవి శేషంబులు ధర్మతనయుండు చారుల
వలన విని తమ్ముల రాఁ బనిచి వారలతో ని ట్లనియె 419

సీ. మనచారు లిప్పుడు సనుదెంచి రా వీట నుండి దుర్బుద్ధి సుయోధనుండు
గొలుపున గాంగేయకుంభసంభవకృపాశ్వత్థామకర్ణులవలను సూచి
యనిఁ బాండవులబల మంతయు సమయింపఁ జాలుదు నెంతేసికాలమాన
మున నన్నభీష్ముండు దన కొక్కనెల వట్టు నని యాడె ద్రోణుండు నట్లు పలికెఁ

ఆ. గృపుఁడు రెట్టి సెప్పెఁ గృపికొడు కోపుదుఁ,బదిదినముల ననియె బాహువీర్య
ఘనుఁడు గాన సూతతనయుఁ డేనాళ్లన, [1]తీర్పనేర్తు నని ప్రతిజ్ఞ సేసె 420

వ. అని చెప్పి యర్జునుం గనుంగొని వారు దమతమ యోపినచందంబులు సెప్పిరి నీ
చేతం గౌరవబలంబు నెంతదడవునకుం [2]దెగు నాకుం జెప్పుమనిన నతం డిట్లనియె

తే. వారలంతకుఁ జాలనివారె నీబ,లముల సమయింపఁ జాలెడులాఘవ మెరవుఁ
గలర కాక యారాజుతోఁ బలికి బాస, దప్ప వచ్చునె వారికి ధరణినాథ. 422

వ. అని దరహాసోల్లాసభాసితవదనుం డై. 423

మ. అనుమానం బది యేల నీమదిమదీయస్థిరబాహాబలం
బు నిరూపింపఁ దలంచితేని వినుమేపుం జేవయుం జూపి కృ
ష్ణునితోడ్పాటునఁ బేర్చి యేఁ గడఁగినం జూర్ణంబు గావింతు నొ
[3]క్కొనిమేషంబున దేవదానవులతోఁ గూడం ద్రిలోకంబునున్. 424

వ. అది యెట్లంటేనిఁ గృత్రిమకిరాతుం డైనపశుపతి మెచ్చి జగత్సంహారసమ
యంబునం దాను ప్రయోగించునట్టిపాశుపతమహాస్త్రంబు నా కిచ్చె నది
నాయందు సన్నిహితం బయియున్నయది గావున శత్రునిరాసం బనాయాసం బై
యుండు నపాశుపతంబు మహనీయప్రభావంబు [4]భీష్ముండున్నరూపెఱుంగఁడు
ద్రోణకృపాశ్వత్థామలు నెఱుంగరు కర్ణున కెఱుంగ నెంతద వ్యట్టిఘోరసాధనం
బున సమస్తంబును సమయించుట యుక్తంబు గాదు తక్కినయాయుధంబులం
బోరి వైరులం బరిమార్చినం బౌరుషంబు దీపించు ననితలంచెద నప్పటికి వలయు
విధం బయ్యెడునది యట్లుండె నీవా రక్కడివారికిం దక్కువవారె భీమసేనుండు
గవ లభిమన్యుండు ద్రౌపదేయులు సాత్యకి విరాటద్రుపదులు ధృష్టద్యుమ్నుండు
శిఖండి యుత్తమూజుండు యుధామన్యుండు ఘటోత్కచుండు [5]జెట్టాన
జెట్లున్నవారు మఱియు ననేకులు వీరలయట్టివార యందఱుం జెప్ప నేల
యేనుంగువోలె నీలావు నీ వెఱుంగవు దివిజులకు నజేయుండవు నీయొక్కనికిఁ
ద్రిభువనంబు నెదురె నీవు నిక్కం బలుగవు గాక నీ వలిగిన నెవ్వ రెట్లయ్యె
దరో యటు సూడుము నీసైన్యంబుల నెవ్వరికి నేమి సేయ వచ్చు మనకు విజ

---

1 దీర్ప వచ్చుటకుఁ బ్రతిజ్ఞ. 2 దెగు మఱి మాతము నాకుం. 3 క్కనిమేష...గానీత్రిలో.
4 భిష్మం డెఱుంగఁడు. 5 జగజెట్లు.

యానందంబు సులభంబ యని పలికె నని సంజయుండు ధృతరాష్ట్రున కెఱిం
గించె నని వైశంపాయనుండు జనమేజయునకుం జెప్పుటయు. 425

చ. కమలభవాదిదైవతముఖస్ఫుటనిర్గళితప్రశస్తవా
గమృతరస[1]ప్రసారకలితాంచితసేకవిధిప్రకర్షసం
గమసముదీరితోల్లసనకందళితప్రహసద్దయాలతా
సుమహదుపాశ్రయప్రమదశోభితవిశ్వజగన్మధువ్రతా. 426

క. సమయబహుత్వారణ్య, భ్రమణపరిశ్రామ్యదంతరంగనితాంతో
[2]త్తమసరళమార్గదర్శన, సమర్థపుణ్యాభిధానసక్కదుచ్చరణా. 427

మాలిని—

అవగమితరహస్యాష్టాంగసమ్యక్ప్రికారో
త్సవగురుకరుణావిస్తారగాఢప్రశాంతి
ప్రవణహృదయపద్మోద్భాసివిజ్ఞానసారా
వ్యవహితపరమానందానుభూత్యేకరూపా. 428

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున నుద్యోగపర్వంబునందు
సర్వంబును జతుర్థాశ్వాసము.

శ్రీమదాంధ్రమహాభారతము
ఉద్యోగపర్వము సమాప్తము.
ఆదిపంచకము సంపూర్ణము

1 ప్రపూరకవిధాంచిత...సంగమవిత్రతోల్లసన్నయన ; ముందితోల్లసన్నయన. 2 త్తమపర
మార్గదర్శన.

# ఆంధ్రగ్రంథములు

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| శ్రీమదాంధ్రభారతము, పద్యకావ్యము:- | | |
| 7 సంపుటముల ప్రతి 1-కి రూ. | 28 | 0 |
| 3 సంపుటముల ప్రతి | 26 | 0 |
| శకుంతలాపరిణయము, కృష్ణకవిది | 1 | 0 |
| భాస్కరరామాయణము, చక్కని కూర్పు అత్యుత్తమప్రతి | 6 | 0 |
| కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటి కృతము | 0 | 12 |
| లంకావిజయము, (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలు లక్ష్మణకవిది | 1 | 8 |
| ఉత్తరరామాయణము, కంకంటి పాప రాజప్రణీతము, చక్కనిప్రతి | 4 | 0 |
| రంగనాథరామాయణము, ద్విపద | 5 | 0 |
| గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యము, కవనము మిక్కిలి సొంపు, పీఠిక అతివిపులము | 15 | 0 |
| మొల్లరామాయణము, చిన్నసైజున పెద్దక్షరములతో ముద్రితము | 1 | 8 |
| అచ్చతెనుగురామాయణము | 1 | 8 |
| మార్కండేయపురాణము, మారన కృతము | 3 | 0 |
| ప్రభావతీప్రద్యుమ్నము | 1 | 4 |
| ఆంధ్రభాగవతము, పోతనామాత్య ప్రణీతము, ఇదివఱకు ముద్రితమైనప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది | అచ్చు | |
| ,, 2 సంపుటములు | ,, | |
| ,, 3 సంపుటములు | ,, | |
| హరిశ్చంద్రనలోపాఖ్యానము, సటీక, పీఠిక అతివిపులము | 4 | 0 |
| వసుచరిత్ర, సవ్యాఖ్యానము | 6 | 0 |

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| మనుచరిత్ర, సటీక, వావిళ్ల రామస్వామి శాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్న సైజునమేలుకాకితములమీఁద స్ఫుటమైన అక్షరములతోచక్కగముద్రించి యున్నాము | 5 | 0 |
| వసుచరిత్రవిమర్శనము, శ్రీచినసీతారామస్వామిశాస్త్రికృతము, అత్యద్భుతములగు క్రొత్తవిషయములనేకములిందు గలవు | 1 | 8 |
| ఆముక్తమాల్యద, వావిళ్ల రామస్వామి శాస్త్రిగారి వ్యాఖ్యానముతో మేలుకాగితములమీఁద చక్కగ మరలముద్రించియున్నారము | 6 | 0 |
| కళాపూర్ణోదయము, దళసరికాగితములు | 3 | 0 |
| రాఘవపాండవీయము, సటీక | 3 | 0 |
| అథ్యాత్మరామాయణము, పద్యము | 2 | 0 |
| అప్పకవీయము, శ్రీగిడుగు రామమూర్తి పంతులుగారి విమర్శతో చక్కగముద్రితము | 4 | 0 |
| ఆంధ్రభారతవిమర్శనము | 0 | 8 |
| ఆదిపర్వము, పెద్దచ్చు, చిన్నసైజు | 1 | 8 |
| చెన్నబసవపురాణము | 1 | 8 |
| దశావతారచరిత్ర, క్రొత్తకూర్పు | 3 | 0 |
| ధ్రువోపాఖ్యానము, సటీక | 0 | 10 |
| నిర్వచనోత్తరామాయణము | 1 | 8 |
| బ్రహ్మోత్తరఖండము | 1 | 8 |
| రామరాజీయము, చక్కనిప్రతి | 0 | 12 |
| రుక్మాంగదచరిత్రము | 1 | 0 |
| వీరభద్రవిజయము | 1 | 8 |
| శతకంఠరామాయణము | 1 | 0 |
| సానందోపాఖ్యానము, శివరామకవి | 1 | 8 |

# ఆంధ్ర గ్రంథములు

| | ప్రతి | రూ. | అ. |
|---|---|---|---|
| హరివంశము, ఎట్టాప్రగడ | | 5 | 0 |
| భక్తిరసశతక ప్రథమసంపుటము | | 3 | 0 |
| ,, ద్వితీయసంపుటము | | 3 | 0 |
| ,, తృతీయసంపుటము | | 3 | 0 |
| నీతిశతక ప్రథమసంపుటము | | 3 | 0 |
| శృంగారనైషధము, శ్రీనాథకవిది | | 1 | 8 |
| కాశీఖండము, చక్కనిప్రతి | | 2 | 8 |
| కవికర్ణరసాయనము, మాంధాత చరిత్రము | | అచ్చు | |
| హరవిలాసము | | 1 | 4 |
| సారంగధరచరిత్రము, చేమకూర వేంకటకవికృతము | | 1 | 0 |
| విజయవిలాసము | | 1 | 4 |
| నరసభూపాలీయము | | 1 | 4 |
| రంగరాయచరిత్ర, దిట్టకవి నారాయణ కవిప్రణీతము | | 1 | 0 |
| రామాభ్యుదయము, అయ్యలరాజు రామభద్రకవికృతము | | 1 | 12 |
| నిరంకుశోపాఖ్యానము, రుద్రకవిది | | 0 | 8 |
| నీలాసుందరీపరిణయము, కూచిమంచి తిమ్మకవికృతము | | 0 | 8 |
| శివలీలావిలాసము | | 0 | 8 |
| పారిజాతాపహరణము | | 1 | 0 |
| హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవి ప్రణీతము | | 1 | 4 |
| అనిరుద్ధచరిత్ర, కనుపర్తి అబ్బయామాత్య ప్రణీతము | | 1 | 0 |
| విక్రమార్కచరిత్ర, జక్కనకవి ప్రణీతము | | 1 | 8 |
| భోజరాజీయము, అనంతామాత్య కృతము | | 1 | 12 |
| బసవపురాణము, పిడుపర్తి సోమనాథ ప్రణీతము | | 3 | 0 |

| | ప్రతి | రూ. | అ. |
|---|---|---|---|
| రాజయోగసారము, ద్విపద | | 0 | 6 |
| వేంకటాచలమాహాత్మ్యము, తరికొండ వెంకమ్మది, చక్కనికూర్పు | | 2 | 0 |
| పంచతంత్రము, నారాయణకవిది | | 1 | 0 |
| డిటో వేంకటనాథకవిది | | 1 | 8 |
| సీతారామాంజనేయసంవాదము, సటీక, అనేక నూతనాంశములు చేర్చి చిన్నయ్యసూరిచే సైజున ముద్రించినారము టీక, వివరణము మిక్కిలివిపులము. ఇదివరకు ప్రకటితమైన ప్రతులకన్న బాగుగనున్నది. మేలుప్రతి | | 4 | 8 |
| జైమినిభారతము, అశ్వమేధపర్వము, చక్కనికూర్పు | | 1 | 8 |
| నృసింహపురాణము, ఎట్టాప్రెగడ | | 1 | 8 |
| వైశ్యపురాణము | | 1 | 8 |
| ఉత్తరహరివంశము, నాచన సోమనాథ కృతము | | 2 | 0 |
| ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు—టీకానుక్రమణికాసహితము | | 2 | 0 |
| అనంతునిచందము, చందోదర్పణము | | 1 | 4 |
| రుక్మిణీపరిణయము, శుద్ధప్రతి | | 1 | 0 |
| రసికజనమనోభిరామము | | 1 | 8 |
| రాజశేఖరవిలాసము | | 1 | 0 |
| సహస్రకంఠరామాయణము | | 1 | 0 |
| సులక్షణసారము, సటీక | | 1 | 0 |
| ఆంధ్రభాషాభూషణము | | 0 | 6 |
| ఆంధ్రచంద్రాలోకము, సటీక | | 0 | 12 |
| ఆంధ్రభాషార్ణవము | | 1 | 4 |
| వేమనపద్యములు, చక్కనికూర్పు | | 0 | 12 |
| డిటో బ్రౌనుదొరగారి ఇంగ్లీషుతో | | 1 | 8 |

# ఆంధ్ర గ్రంథములు.

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| వేమనపద్యములు(2769)పద్యములు2 | | 8 |
| ,, (2769) ఆంధ్రతాత్పర్యము | 5 | 0 |
| భాగవతసప్తమస్కంధము | 0 | 6 |
| సప్తమస్కంధము, సటీక, చిన్న నైజు | 1 | 12 |
| గజేంద్రమోక్షము, సటీక | 0 | 10 |
| కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతములోనిది) | 0 | 6 |
| నీతిపద్యసంగ్రహము, సటిప్పణము | 0 | 6 |
| రుక్మిణీకల్యాణము, సటీక కాలికో | 0 | 10 |
| అంబరీషోపాఖ్యానము, సటీక, (భాగవతములోనిది) | 0 | 6 |
| నలోపాఖ్యానము, సటీక | 0 | 8 |
| శశిరేఖాపరిణయము, అప్పప్పకవిది | 1 | 0 |
| విదురనీతి, సటీక, (ఆంధ్రభారతము లోనిది | 0 | 6 |
| చాటుపద్యమణిమంజరి 1-నభాగం | 1 | 8 |
| నలచరిత్ర, ద్విపద | 2 | 0 |
| ఆనందరంగరాట్ఛందము, కాలికో | 2 | 0 |
| కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవి విరచితము | 0 | 8 |
| విష్ణుపురాణము, వెన్నెలకంటి సూరనార్యప్రణీతము, లఘుటిప్పణీ సహితము, క్రొత్తకూర్పు | 3 | 8 |
| గయోపాఖ్యానము | 0 | 12 |
| చిత్రభారతము, చరిగొండ ధర్మవరపులేము | 1 | 4 |
| శిశుమారచరిత్రము కేతనకవి | 1 | 8 |

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| యయాతిచరిత్రము, పొన్నిగంటి తెలగనార్యప్రణీతము | 1 | 0 |
| వసిష్ఠజనకసంవాదము, యామున జాల శేషయ్యకవి | 0 | 8 |
| వివేకసింధువు, కొండనార్యప్రణీతం | 1 | 0 |
| శేషధర్మము, తామరపల్లి తిమ్మయ్య | 1 | 0 |
| సమీరకుమారవిజయము | 1 | 8 |
| ఆంధ్రశ్రీమద్రామాయణము, కావ్యస్మృతి తీర్థ జనమంచి శేషాద్రిశర్మకృతము. 3 సంపుటములు | 15 | 0 |
| డిటో 7 సంపుటములు | 18 | 0 |
| అడవిమల్లెలు | 0 | 8 |
| కవిత్వతత్వవిచారవిమర్శనము | 1 | 8 |
| చెన్నపురీవిలాసము | 0 | 8 |
| దశావతారచరిత్ర | 3 | 0 |
| పల్నాటివీరచరిత్రము | 3 | 0 |
| వాసిష్ఠరామాయణము, ద్విపద | 1 | 4 |
| వేంకటాచలమాహాత్మ్యము | 2 | 0 |
| శుకసప్తతి, కదిరీపతికృతము | 1 | 8 |
| సీతారామరామాయణము | 1 | 0 |
| సుదక్షిణాపరిణయము, తెనాలి అన్నయకవి (క్రొత్తకూర్పు) | 1 | 0 |
| బాలవ్యాకరణము, చిన్నయసూరి | 1 | 4 |
| ,, దూశిరామమూర్తిగారిటీకతో | 3 | 0 |
| బాలసరస్వతీయము | 1 | 8 |
| ఆంధ్రసంస్కృతవ్యాకరణము, ప్రథమ శిక్షోత్తకము, వేదము సూర్యనారాయణశాస్త్రిగారిది | 1 | 4 |

ఇవిగాక అనేకసంస్కృతాంధ్రగ్రంథములు, వావిళ్లవాచకములు, గణిత ములు, నాగలిపిగ్రంథములు, అరవగ్రంథములు, మాయొద్దదొరకును.

V.R NARLA MEMORIAL LIBRARY
V.R NARLA P.R.I.
Acc. No.

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి.

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనావళిక

| పుస్తకం సంఖ్య | AOUA103B115 |
|---|---|
| పుస్తకం పేరు | శ్రీమదాంధ్రమహాభారతము విరాటోద్యోగపర్వములు03 |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | No |
| వెనుక అట్ట | No |
| మొత్తం పేజీలు | 339 |
| పద్య పైజా పేజీలు | No |
| ఖాళీ పేజీలు | No 166 |
| లేని పేజీలు | No |
| శయూరు చేసినది | Bhargavi |
| పేజీలు విడదీసినది | Vaishnavi |
| స్కాన్ చేసినది | Saranya |
| పరీక్ష చేసినది | SARANYA |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| వంపిక | good |